THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY
OU_204372
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

T 349.545/V28R Accession No T4655.

వరదరాజ కవి. కళ్యా.

రాజనీతి వ్యవహారాలు (కళ్యా) Vol. I 1950.

book should be returned on or before the date last marked below

-2.63

1716

A JUL 1997 17

01

T l-

1980

MADRAS GOVERNMENT ORIENTAL SERIES.

Published under the authority
of the
Government of Madras.

General Editor:
T. CHANDRASEKHARAN, M.A., L.T.,
Curator, Govt. Oriental Manuscripts
Library, Madras.

No. L.

శ్రీ రా మా య ణ ము

కట్టావరదరాజ కృతము.

(బాలాయోధ్యాకాండములు.)

1950

Checked 1959

Checked 1965

T 4655

T 349.545.

V 28 R Vol 1

SRI RAMAYANAMU

BY

KATTA VARADARAJU.

(BALA AND AYODHYA KANDAS)

CRITICALLY EDITED WITH INTRODUCION AND NOTES

BY

Sri N. VENKATA RAO, M. A.,
Senior Lecturer and Head of the Telugu Department,
Madras University, Madras.

Published by
SRI S. GOPALAN, B.A., B.L.,
Hony. Secretary, for the Administrative Committee.
T. M. S. S. MAHAL LIBRARY, TANJORE.

Price Rs. 10-0-0.


Printed
at the
Rathnam
Press,
Madras-1

INTRODUCTION

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like Philosophy, Medicine, Science, etc., early in May 1948. Important manuscript libraries in the Madras Presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication. The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Sarasvathi Mahal Library, Tanjore, alone complied with this request. This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts Library, were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made. The Government in their Memorandum No. 34913/48-10, Education, dated 4-4-1949, constituted an Expert Committee with the Curator of the Government Oriental Manuscripts Library, Madras, as the Secretary, for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publication.

The following are members of the Committee:—

1. Sri T. M. Narayanaswami Pillai, M.A., B.L.,
2. ,, R. P. Sethu Pillai, B.A., B.L.,
3. ,, C. M. Ramachandra Chettiar, B.A., B.L.,
4. ,, R. Krishnamoorthy, (Kalki)
5. Dr. N. Venkataramanayya, M.A., Ph.D.,
6. Sri M. Ramanuja Rao Naidu, M.A., L.T.,
7. ,, V. Prabhakara Sastri.
8. ,, N. Venkata Rao, M. A.,
9. ,, H. Sesha Ayyangar.

10. „ Masthi Venkatesa Ayyangar, M.A.,
11. Sri M. Mariappa Bhat, M.A., L.T.,
12. Dr. C. Achyuta Menon, B.A., Ph.D.,
13. „ C. Kunhan Raja, M.A., D. Phil.,
14. „ A. Sankaran, M.A., Ph.D., L.T.,
15. Sri P. S. Rama Sastri,
16. „ S. K. Ramanatha Sastri,
17. Dr. M. Abdul Haq, M.A., D.Phil. (Oxon),
18. Afzul-ul-Ulama Hakim Khader Ahamed,
19. Sri P. D. Joshi,
20. „ S. Gopalan, B.A., B.L.,
21. „ T. Chandrasekharan, M.A., L.T.,

The members of the Committee formed into Sub-Committees for the various languages, Sanskrit, Tamil, Telugu, Kannada, Malayalam, Mahrathi and Islamic Languages. They met during the month of May, 1949, at Madras and Tanjore to examine the manuscripts and make a selection. The recommendations of the Committee were accepted by the Government in G. O. No. Mis. 2745 Education, dated 31-8-1949 and they decided to call these publications as the "MADRAS GOVERNMENT ORIENTAL SERIES," and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras, as the General Editor of the publications.

The following manuscripts have been taken up for publication during the current year :

"A" FROM THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

TAMIL

1. Kappal Śāṭṭiram.
2. Anubhava Vaidya Murai

3. Āttāṉakōlāhalam
4. Upadēśa Kāṇḍam
5. Cōlaṉ Pūrva Paṭṭayam
6. Koṅga Dēśa Rājākkaḷ
7. Śivajñāṉa Dīpam
8. Sadāśiva Rūpam, with commentary.

TELUGU

1. Saṅgītaratnākaramu
2. Auṣadha Yōgamulu
3. Vaidya Nighaṇṭu
4. Dhanurvidyā Vilāsamu
5 Yōga Darśana Viṣayamu
6. Khaḍga Lakṣaṇa Śirōmaṇi

SANSKRIT

1. Viṣanārāyaṇīyam
2. Bhārgava Nāḍikā
3. Hariharacaturaṅgam
4. Brahmasūtravṛtti—Mitākṣarā
5. Nyāyasiddhānta Tattvāmṛtam

MALAYALAM

1. Garbha Cikitsā
2. a. Vāstulakṣaṇam
   b. Ṣilpaśāstram
   c. Śilpaviṣayam.
3. Mahāsāram
4. Kaṇakkusāṟam
5. Kriyākramam

KANNADA

1. Lōkōpakāra
2. Raṭṭamata
3. Diksabodhe

4. Aśvaśāstram
5. a. Auṣadhagaḷu
   b. Vaidyaviṣaya
6. Saṅgītaratnākara
7. Sūpaśāstra.

ISLAMIC LANGUAGES

1. Jamil-Al-Ashya
2. Tibb-E-Faridi
3. Tahqiq-Al-Buhran
4. Safinat-Al-Najat

"B" FROM THE TANJORE MAHARAJA SERFOJI'S SARASVATHI MAHAL LIBRARY, TANJORE

TAMIL

1. Sarabhēndravaidya Murai (Diabetes)
2. Do (E.N.T.)
3. Agastiyar 2000
4. Koṅkaṇarśarakku Vaippu
5. Tirucciṟṟambalakkōvaiyār with Padavurai
6. Kālacakram
7. Tāḷasamudram
8. Bharatanāṭyam
9. a. Pāṇḍikēli Vilāsa Nāṭakam
   b. Pūrūrava Cakravarti Nāṭakam
   c. Madana Sundara Vilāsa Nāṭakam
   d. Percy Macqueen's Collection in the Madras University Library on Folklore.
10. Rāmaiyaṉ Ammāṉai
11. Tamil Pāṭalkaḷ including Paṭṭiṉattār Veṇbā and Vaṇṇaṅkal

TELUGU

1. Kāmandakanītisāramu
2. Tāḷadaśāprāṇapradīpika
3. a. Raghunātha Nāyakābhyudayamu
   b. Rājagōpāla Vilāsamu
4. Rāmāyaṇamu by Kaṭṭa Varadarāju

MAHRATHI

1. Nāṭyaśāstrasaṅgraha
2. a. Book of Knowledge
   b. Folk Songs.
   c. Dārā Darun Vēṇi Paddhati
   d. Aśvāsa Catula Dumaṇi
3. a. Pratāpasimhendra Vijava Prabandha
   b. Śarabhēndra Tīrthāvaḷi
   c. Lāvaṇi
4. Dēvēndra Kuṛavañji
5. Bhakta Vilāsa
6. Slōka Baddha Rāmāyaṇa

SANSKRIT

1. Aśvaśāstra with Tricolour Illustrations
2. Rajamṛgāṅka
3. Cikitsāmṛtasāgara
4. Āyurvedamahodadhi
5. Gīta Govinda Abhinaya
6. a. Copamūcal
   b. Sāhendra Vilāsa
7. Dharmākūtam - Sundara Kāṇḍa
8. Jātakasāra
9. Viṣṇutattvanirṇaya Vyākhyā
10. Saṅgīta Darpaṇa
11. Bījapallava

It is hoped that the publication of most of the important manuscripts will be completed within the next four years.

Some of the manuscripts taken up for publication are represented by single copies in the Library and consequently the mistakes that are found in them could not be corrected by comparing them with other copies. The editors have, however, tried their best to suggest correct readings. The wrong readings are given in round brackets and correct readings have been suggested in square brackets. When different readings are found, they have been given in the foot-notes except in the case of a few books, in which the correct readings have been given in the foot-note or incorporated in the text itself.

The Government of Madras have to be thanked for financing the entire scheme of publication although there is a drive for economy in all the departments. My thanks are due to the members of the Exper- Committee who spared no pains in selecting the manuscripts for publication. I have also to thank the various editors, who are experts in their own field, for readily consenting to edit the manuscripts and see them through the press. The various presses that have co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the correct tions made in the proofs.

Govt. Oriental Manuscripts Library, Madras.
15—8—1950.

T. CHANDRASEKHARAN,
General Editor.

PREFACE.

The Saraswathi Mahal Library in Tanjore is the result of the fusion of three different cultural influences, the Tamilian Cholas, the Telugu Nayaks and the Marathas, finally enriched by the impact of the west. The Manuscripts in the Library are in the respective languages of the rulers, Tamil, Telugu and Marathi. But it is a remarkable lesson to us in tolerance that under the reigns of the three different dynasties, the successor evinced no hostility to the language of the predecessor. On the other hand, we find evidence of remarkable linguistic experiments, like Tamil manuscripts in Telugu script, Telugu and Tamil manuscripts in Nagari Script written under the Maratha rulers, and Sanskrit manuscripts in Telugu Script. Each ruler collected works in many languages and many subjects, until in the time of Serfoji, the Great Maratha king, we find the Saraswathi Mahal well established as a centre of research and learning.

Although the Sanskrit collections in the Library are by far the most voluminous, still the Telugu works in our archives are of supreme interest to the student of Telugu literature. The Telugu Nayāk Kings of Tanjore were great patrons of learning and themselves talented writers; and their period witnessed splendid achievements in Tulugu literature, including the works of Kings and Princes and the famous minister, the Great Govinda Dikshita. Rich harvests in Telugu started by the Telugu Kings continued under the Maratha Kings, some of whom like Shaji

were great Telugu scholars and authors. In fact the Tanjore school of Telugu literature still remains a rich source of research for the Telugu student.

The work published in the follwing pages is a rare and unique achivement of KATTA VARADARAJU a royal poet, who flourished in A. D. 1650. Only two of the Cantos, namely BALA and AYODHYA Kandas, could be published this year. The distinguished Editor of the work, Mr. N. Venkata Rao M. A., Senior Lecturer and Head of the Telugu Department of the Madras University, has given us a clear idea of the merits of the work and of the peculiar place of its author in Telugu literature. He is particularly competent to tell the Telugu world that it is time that the Telugu works in the Saraswathi Mahal are brought to light and given their proper place in Telugu literature. There is no doubt that this able edition of this great work will serve to rouse keen interest among Telugu scholars and that there will be wide demand for the publication of the remaining Cantos.

We are gratfeul to the Goverment of Madras for the timely financial help given to us to publish the rare treasures in our archives.

Tanjore
15-8-1950.

S. GOPALAN.
Honorary Secretary,
Saraswathi Mahal Library Committee.

INTRODUCTION.

The *Rāmāyaṇa* by *Kaṭṭā Varadarāja Kavi* presented to the Telugu public for the first time is a unique production of *Dwipada Kāvya* literature in general and *Rāmāyana* literature in particular. The Telugu *Dwipada Kavya* belongs to *Dēśi* or indigenous literary compositions like the *Udāharaṇa*, *Yakshagāna*, *Śataka*, *Daṇḍaka*, *Vachana*, and *Sankirtana*. They exhibit the genius and individuality of Telugu in south Indian literatures more vividly than the so called classical types of Prabandha and Purāṇa. But *Dēśi* literature has not been properly studied by scholars and has remained an unexplored and neglected field for a long time. It is only during the last two or three decades that through the incessant and earnest efforts of research scholars, [1] literateurs began to realise the importance of these types of literature for the evolution of Telugu poetry Among these types, *Dwipada* stands most prominently as the basis of

1. (i) *Udaharana* literature. This was first brought to the notice of scholars by the present Editor by the publication of *Tripurantakodaharanamu* of Tippana from the original manuscript copy obtained from the Tanjore Library in 1937. A complete history of this Literature with original texts has just been published by him.

(ii) *Yakshagana* Literature · Introduction of Sri V. Prabhakara Sastri to *Sugriva Vijayam*--a Yakshagana.

(iii) *Sataka* Literature: Late Vanguri Subba Rao through *Sataka Kavula Charitra*

(iv) *Dwipada* Literature : This branch of literature is now being worked at by the present Editor. A bibliography of all the Dwipada works has already been prepared with full particulars of works and authors. Lives of many unknown Dwipada Kavya writers have been brought to light, and chapters relating to the technique, and critical notes on Dwipada works are under preparation. The other types are still to be worked at.

subsequent types of literature, and after the publication of the two first great Dwipada works *Basava Purāṇamu* and *Panditārādhya Caritra* of *Palkuriki Sōmanātha*, with critical introduction, this has now become a recognised type and a subject of advanced study and research in academic circles.

Varadarāja's *Rāmāyaṇamu* is not only the biggest Dwipada work but also the first of the available exact translations (*Yathā vālmīkamu*) in Telugu Dwipada Kavya literature. It was written immediately after the age of Kṛṣṇadēvarāya. Fortunately for us, the only manuscript copy of this work is preserved in the Tanjore Library.[1] (The Tanjore Maharaja Serbhoji Saraswati Mahal Library.) No other copy of this rare work seems to be available in any of the Manuscript libraries in and outside the Telugu country. It is therefore a matter of sincere gratification that this great work is published by the authorities of the Tanjore Palace Library under the patronage of the Madras Government.

The present publication of the first two Kandas viz., *Bāla* and *Ayōdhya*, are important from another point of view. It helps us to settle the correct text of *Ranganātha Rāmāyaṇamu*, the most popular Dwipada work which preceded Varadarāja by three centuries.

---

1. Vide Telugu Catalogue No. 351 pp. 111-121. Description of the manuscript —" M. 6 S-18 x 1¾. L 412 11-8 G. 19776. Complete. Mode of writing good, but not free from mistakes. There are lucane in some places. Condition slightly injured."

In 1942, the Andhra University brought out a critical edition of *Ranganātha Rāmāyaṇamu* edited by the well known Telugu scholar Sri V. Prabhakara Sastri. In that edition two appendices are given besides the text :—

(1) additional passages in the printed text and found in manuscripts.

(2) additional passages found in manuscripts only.

Incidentally, on examining the above excerpts, I found that many of the additional passages are from Varadaraja's *Rāmāyāṇamu* especially in the *Ayōdhya Kāṇḍa*. There are also slight differences in the readings of those portions and the present printed text. I presume that if a thorough examination of all the available manuscripts of *Ranganādha Rāmāyaṇamu* is undertaken, it will not only help in the comparison of the readings of Varadāraja's work, but also help to determine the advisability of retaining the present eliminated portions of *Ranganādha Rāmāyaṇamu* as for example, the story of Sulōchana.

The author Varadarāju though not mentioned in the usual "lives of Poets", is already known to the literary world through the efforts of research scholars[1]

---

1. (i) M. Ramakrishna Kavi M.A., *Andhraraja Kavulu* (Telugu Royal poets) First Andhra Patrika Annual 1910.

   (ii) N. Venkata Rao M.A. "Forgotten Telugu poets. Katta Vardaraja Kavi" Bharathi 1930.

   (iii) Do. Katta Varadaraja Kavi and Dwipada Ramayana 1940 Andhri (Pithapuram)

and through the publication of his Prabandha [1] *Srirangamāhātmyam* in 1921. He is a *Kshatriya* of the solar race and a descendent of the famous Karikāḷa Chōḍa, who constructed the anicut (*Kaṭṭu* in Telugu) on the *Kāvēri*, from which his house or family name Kaṭṭā is derived. He is the son of Haridāsarāju and Kṛṣṇāmba and his grandfather was Rangappa Raju, an ally of Rāmadēvarāyulu of the Aravidu dynasty. The latter ruled at Chandragiri from 1614 to 1633 and is a cousin of our Varadarāju. An inscription [2] states that Varadarāja's father was living in 1637 A. D and hence it can be said that Varadarāju was living about 1650 A. D. This is confirmed from another source. The last Telugu poet whom Varadarāju mentions is Allasāni Peddana the poet laureate in the time of Krishṇa Dēvarāya (1509—30), and one verse from Varadaraja's work is quoted by Gaṇapavarapu Venkatakavi who was a protege of Muddalagiri, the Madura Nayaka Prince who ruled in 1674 A. D. [3]

Varadarāju is a staunch vaishnavite and a disciple of one Etirājāchārya. He is a sincere devotee of God Sri Venkateswara of Tirupati, and the following are his works that have come to our knowledge;—

---

1. Printed as No. 8 of Amudritandhra grantha Sarvaswamu series, Sri Rama Vilasa Press, Chitrada (East Godavari Dist.)

2. Vide Dr. N. Venkataramanayya M.A., Ph.D, "Main literary trends in 17th Century Telugu literature" – Bharathi

3. N. Venkatarao M.A. *Vidyavathi Dandakamu* of Ganapavarapu Venkatakavi dedicated to Muddalagiri. Edited for the first time in the Bulletin of the Govt. Oriental Manuscripts library. Vol. I No. 1. 1948 Madras.

(1) SRIRANGA MAHATMYAM:

As has already been referred to, this is a printed work and is a translation of *Satādhyāyi* from *Gāruda Purānamu* describing the greatness of the shrine at Srirangam. In this, the story of Ramayana is incidentally referred in connection with the establishment of Vaishnava faith by Vibhīṣhaṇa. It is in ten cantos and written in classical style which is much appreciated by scholars.

(2) PARAMA BHĀGAVATA CHARITRA:[1]

This is also a Prabandha in 8 cantoes and deals with the lives of the 14 devotees (Parama Bhakthas- *Prahlāda, Nārada, Parāśara, Puṇḍarīka, Vyāsa, Ambarīṣa, Śuka, Śaunaka, Bhīṣma Dālbhya, Rukmāngada, Arjuna, Vaśiṣṭha.* and *Vibhīṣaṇa*). Unfortunately the whole work is not available and the Āśvāsas dealing with the lives of *Rukmāngada* and *Puṇḍarīka* are alone available in the Tanjore Palace Library. Even these two cantoes contain good poetry.

(3) DWIPADA RĀMĀYAṆAMU.

The *magnum opus* of Varadarāju is *Rāmāyaṇamu* which is an ever-flowing fountain of poesy in Telugu. No theme or story has attracted the attention of Telugu poets more than the story of Rāma as narrated by

1. In the Telugu catalogue of the Tanjore library, the above two cantoes are given separate numbers as 177 *Parama Bhagavatha Charita* and 183 *Pundarika charitra* in the pages 41 and 47. This separation led some scholars to presume that *Pundarika charitra* is a different work from *Parama Bhagavata Charitra*, but in fact they are one and the same.

Sri *Valmiki* and as embodied in the various recensions of the first bard of the divine muse. Rāmāyaṇa occupies the foremost place in Telugu literature and we have more than three to four hundred works relating to Rāmāyaṇa and the story is represented by every branch of Telugu literature like *Kāvya*, *purāṇa*, *Prabandha*, *Dwipada*, *Śataka*, *Vachana*, *Yaksagāna*, *Daṇḍaka*, *Pada*, *Gēya* and *Sankirtana* i. e., from the highest classical type of Maha Kavya to the ordinary folk-song sung by the unlettered women and children. From the literary point of view, Ramayana literature began from the 13th century and the bulk of it is produced in the succeeding centuries which is in no small measure due to the propagation of Rāmabhakthi through the earnest devotion of Bhadrāchala Rāmadāsa and the divine music of Tyagarāja

The story is of abiding interest through all ages and climes, and even in these days of modern disintegration in Telugu literature, the greatest modern poets [1] have been handling the time-honoured old theme in classical model with great success which shows how strong is the hold of Rama cult on the Telugu mind and Telugu genius.

I. (i) Sri Venkata Parvatiswarakavulu - the harbingers of the modern era; and they are twin poets, who have aptly chosen Ramayana of Valmiki to sing in Telugu verse like Kusa and Lava who first sang in Sanskrit.

(ii) Sri Visvanatha Satyanarayana the many sided modern poetical genius has just finished Sundarakanda.

(iii) Sri K. Aswatha Narayana Rao of Kalugodu, Bellary district, recently wrote the Ramayana in the biggest Dandaka type.

There are many Ramayanas in Telugu before the the present work both in Dwipada and Champu but Varadarāju has not made mention of any of the previous Rāmayaṇa writers. The following are the particulars of those works that are known to us from the latest researches.

1. *Ranganādha Rāmāyaṇa.* (Dwipada) by Gōna Buddhā Reddy. The work is already referred to and needs no introduction to the Telugu public. It is much appreciated for its racy *Dēśi* style and also quoted by Laksaṇakāras. The date of the work is 1270-1280 A. D.

2. *Dwipada Rāmāyaṇamu.* Tāllapāka Annamayya (1408-1503 A. D.) Tāḷḷapāka Chinnanna in the biography [1] of his grand-father states that Annamayya, the first great Sankirtanācharya of Tirupati wrote a Dwipada Rāmāyaṇa in Telugu, but the work is not available now. A portion of the work however seems to be preserved in the Tanjore Library in number 335 styled as "Rama Katha." [2] It may also be surmised that some of the additional portions in the appendices of the Andhara University edition of *Ranganatha Rāmāyaṇa* may also contain the Dwipadas from Annamaya's lost work.

Among Campu Kavys *Bhāskara Rāmāyaṇmu* is a well known and oft-quoted work written at the

---

1. Vide *Annamacarya Caritra* edited by Sri V. Prabhakara Sastri. Sri Venkateswara Oriental series, Tirupati Page 46.

2. Catalogue of Telugu books in the Tanjore Manuscripts library. page 117

beginning of the 13th century. This is not a true translation of *Vālmīki Rāmāyaṇa* and corresponds in many places with *Ranganātha Rāmāyaṇa.*

(2) Errā Pregada *Rāmāyaṇa.* This is the first attempt of an exact translation in verse which however is not available now and is only known through the quotations from Lakshana Granthas. The date of the work is about 1310 A. D.

(3) Koravi Satyanārana alias Bhīmana. Koravi Gōparāju the brother's son of Bhimanna states that Satyanarana wrote a Ramayana in verse, but it has not also come to light. This may be a later contemperaneous work, with the above.

(4) *Sakalavarṇana Pūrṇa Ramāyaṇāmu.* By Chitrakavi Ananthakavi (not available.)

(5) *Rāmābhyudayamu.* Ayyalarāju Ramabhadra Kavi wrote the story of Rama as a Kavya in 8 cantos, and the style is greatly admired.

It may not be out of place to state here that there are only two more Dwipada Kavyas in Telugu after Varadarāju, One by Bhōsala Ekōji [1] who ruled at

---

1. Vide catalogue of Telugu books Tanjore library page 121. It is wrongly stated in the catalogue that the Ekoji is the half-brother of the famous Shivaji and ruled at Tanjore from 1676-1683. I have corrected this mistake 15 years back and stated that the author of this Ramayna is Ekoji II, the son of Tuljaji, and not Ekoji I as can be known from a study of the introduction of the work This author Ekoji known as Bava Sahib ruled from 1735-36 and hence should not be confounded with the first ruler of Tanjore - Vide My Telugu article on Tanjore Maharatta Princes and Telugu literature - Chandrika (now defunct)

Tanjore in 1735 to 36, and the other by Chēḍa Rāghavareddi a poet of Telingana, who lived about 1780 A. D. (Manuscript in the Library at Anumakonda, Nizams Dominions) Vide Golukonda Kavula Sanchika, P. 406

CONTENTS AND STYLE.

Varadarāju has closely followed the original, but in one or two places has shown traces of having seen the other Ramayanas in the field before him.

(1) In *Rāmāvatāra Ghaṭṭa*, the name of the weekday of Rama's birth is given as Budhavāra (Wednesday). But in the original no mention is made of the weekday of the birth of Rama. Our author evidently took this either from Ranganātha or Bhaskara in both of which this is given.

2. In *Ahalya Śāpa Vimōchana Ghaṭṭa*, the author has followed the original, in Gautama cursing Ahalya to lie down on a heap of ashes (*Bhasma Śāyinee*) and not to be seen by others. But Varadarāju has also added that Gautama cursed Ahalya to be a stone (Pāśāṇa). This was evidently been taken from *Bhāskara Rāmāyṇa* which makes a statement to the above effect. But apart from these apparently small alterations, the main trend of the story in carefully handled by Varadarāju who carries away the reader with his wonderful power of narration.

Varadarāju is a Royal poet, and like his illustrious prodecessor Krishna Dēvarāya, depicted in his work the political, social and economic conditions of the age in which he lived. The facility with which he clothes his thoughts in Sanskrit and in Telugu clearly reveals his mastery over both the languages. He commands

a well-balanced even style, and employs very aptly the Dwipada metre which can be easily sung so as to correspond with the original conception of the Sanskrit work as a *Gēya Kavya*. There are many words, phrases, idioms and grammatical peculiarities which are only to be known from this work and which deserve the immediate attention of every Telugu scholar. If the remaning Kandas are also published, the work will open a plethora of material for linguistic and literary research. (For details relating to the above, please refer to my Telugu introduction).

It has not been possible for me to deal with higher literary criticism in a work which is partly published. The study of Ramayana has been undertaken by both Oriental and Occidental scholars, on modern lines, and it is in the light of modern thought and cultural environment that we have to interpret the first great classic. Subjects like 'the place of Ramayana in the assimilation of Aryan and non-aryan cultures', have necessarily to be discussed specially when the work has been translated or adopted in the Dravidian languages. I hope to give a complete criticism of the Telugu Ramayana from both the subjective and objective view-points, and to append an exhaustive bibliography of Rāmāyaṇa literature in Telugu, when the rest of the work comes out in complete form.

This Ramayana contains 15600 Dwipada lines and I have taken every possible care to preserve the text which had to be determined solely with the aid of a single copy. All the headings given in the Telugu work are taken from the orginal Sanskrit work according to sargas, to facilitate scholars in comparing

with the original for literary criticism. Owing to innumerable scribal errors in the orginal, and in the absence of another mannscript for comparison, it is regretted that inspite of great care bestowed in correction of the proofs, some errors have crept in, for which I crave the indulgence of the reader.

In connection with this publication, I have first to thank most sincerely the Syndicate of the Madras University for having so graciously granted me permission to edit this great work. Secondly, I have to acknowledge, specially, with thanks the timely assistance rendered and the very many facilities given to me in lending the manuscript by the Hony. Secretary S. Gopalan, B. A., B. L., whose keen and lively interest in the progress of the publication has been a source of great inspiration to me; and it is due to this that I was able to finish this heavy task in the specified time. Lastly I have to make mention of Sri N. Sivasundareswara Rao Ex. Pandit of the Government Oriental Manuscripts Library for going through the proofs and assisting me in the completion of the work.

Madras
15—8—'50
(Independence Day)

N. VENKATA RAO, M. A.,
Head of the Department of Telugu,
University of Madras.

ప్రీ ఠి క.

మదరాసురాష్ట్రీయప్రభుత్వమువారి సమాదరణమున నేఁడు తంజావూరి శ్రీశరభోజీసరస్వతీమహల్ గ్రంథాలయము వారిపక్షమున ప్రకటితమై శ్రీకట్టా వరదరాజకవి కృతమైన ద్విపద రామాయణము తెనుఁగుభాషయందలి ద్విపదవాఙ్మయశాఖకే గాక, రామాయణవాఙ్మయమునకు ప్రత్యేకవిశిష్టత చేకూర్చిన మహాగ్రంథము. ద్విపదవాఙ్మయశాఖలో గ్రంథపరిమాణమున దీనిని మించిన గ్రంథములేదు. రామాయణద్విపదలలో నధిక వ్యాప్తిగల రంగనాథరామాయణమునకు కాలక్రమము ననుసరించిన నిది ద్వితీయమేయైనను యథావాల్మీకముగ మూలగ్రంథము ననువదించుటలో నిది యద్వితీయమని చెప్పనొప్పును. మఱియు కవిరాజశిఖామణి నన్నెచోడ మహాకవి మొదలునిన్నటి వఱకు కీర్తిమూర్తులై వెలయుచున్న ఆంధ్రరాజకవులలో నగ్రగణ్యుఁడగుకట్టా వరదరాజకవి కవితావైశద్యము నెఱుకపడుటకును, నపరిశీలితమగు దేశీయద్విపదవాఙ్మయమున నీరాజకవీంద్రు నకెట్టి యున్నతస్థానముకలదో నిరూపించుటకును నీరామాయణ గ్రంథము విశేషముగ తోడ్పడును. కావుననిట్టి భాషావాఙ్మయ చారి త్రోపకారకమగు గ్రంథమును ముద్రించిన తంజావూరి పుస్తకభాండాగారము వారికి నాంధ్రవిద్వల్లోక మెంతయేని కృతజ్ఞత చూపఁదగియున్నది.

వ్రాతప్రతి వివరణము.

నేఁడు ముద్రితమైన బాల, అయోధ్యాకాండములు గల భాగమునకు మాతృక సరస్వతీమహల్ గ్రంథాలయమున 351 సంఖ్యగల సంపూర్ణరామాయణతాళపత్రగ్రంథము నుండి

గ్రహింపబడినది. ఆ మూలగ్రంథములో 412 తాటియాకులు గలవు. ఒక్కొక్కయాకు పొడవు 18 అంగుళములు. వెడల్పు 1 3/4 అంగుళములు. ఆకునకు సెనిమిదిపంక్తులుగలవు. వ్రాత సామాన్యముగనున్నను స్ఫుటముగనున్నది. లేఖనదోషములుకూడ సామాన్యములే. అచ్చటచ్చట యక్షరములు, కొన్నియాకులు చివఱ పంక్తులలో భాగములు క్రిమిదష్టములైనవి. వ్రాయసకాని పేరుగాని గ్రంథమువ్రాసిన కాలముగాని వివరింపబడకున్నను గ్రంథము యొక్క ప్రాతదనమునుబట్టి యిప్పటికి రెండువందలయేండ్లక్రింద టిలేఖనమని చెప్పనొప్పును.

ఈగ్రంథమునకు వేఱొక తాళపత్రప్రతి యెచ్చటను లభించుటలేదు. కావున నీయేకైకప్రతి నాధారము చేసికొనియే, దీనిని సంస్కరింపవలసిన యావశ్యకత యేర్పడినది. కాబట్టి గ్రంథము ముద్రించునప్పుడచ్చటచ్చట లోపములస్థ్లె చుక్కలమూలమున సూచితములైనవి. పాదపూరణము లేవేని యున్న నవి కుండలీకరణము చేయబడినవి. తక్కినయక్షరదోషములు శబ్దస్వరూపమునునితరకవి ప్రయోగసరళియు, భాషా తత్త్వ సంప్రదాయముల ననుసరించియే సవరింపఁబడినవి.

కృతికర్త

ఈ మహాగ్రంథరచయిత కట్టావరదరాజు. [1]ఈ రాజకవి. కవులచరిత్ర కెక్కకపోయినను, శ్రీరంగమహా

---

1. ఈకవినిగూర్చి తొలుత తెనుఁగువారికితెలిపిన యశస్సు విద్వద్వ్యత్యులు మా. రామకృష్ణకవిగారిది. క్రీ. శ. 1909-10 ఆంధ్రపత్రిక మొదటి సంవత్సరాది సంచికయందు "ఆంధ్రరాజకవులు" అను సమాల్యవ్యాసమున వీరవరరాజును గూర్చివ్రాసిరి, తరువాతవారి కందఱికి నీవ్యాసమే యుపజీవ్యము,

త్న్యము[1] అను పద్యకావ్యమువలన వాఙ్మయపరిశోధకులకు పరిచితుఁడు. ఈతఁడు సూర్యవంశక్షత్రియుఁడ. కావేరికి నానకట్ట కట్టించి, దక్షిణహిందూదేశమున చోళరాజులకు మూలపురుషుఁడగు కరికాలచోళుని వంశమున జన్మించినవాఁడు. ఈ మూలపురుషుఁ డానకట్ట కట్టించుటచే నీవంశమువారు కట్టావారైరి. వరదరాజు తెనుగుబిడ్డలుని తరమునుండిరి. తనవంశవృత్తము దెలిపి రామాయణమును తాను రచించుటకు గలయధికారము, తాను కథానాయకుఁడగు సూర్యవంశీయుఁడునునగు శ్రీరామచంద్రుని వంశమువాఁడగుట చేతగలిగినదని యీక్రిందివిధముగఁ జెప్పియున్నాఁడు.

"ఇనకులంబున వేంకటేశుండు మున్ను
జనియించి తనపుణ్య చారిత్రమెల్ల
బోయ కులంబునఁ బుట్టు వాల్మీకి
నేయ నందు బ్రమోద చిత్తుండుగాక,
అర్క-వంశమున నీవై జనియించి
తార్క్ష-ణగాఁగనే తత్క-థామృతము
రచియింపుమనియె శ్రీరామచంద్రునకు
నచలిత ప్రీతిగదా నిజాన్వయము
తనచరిత్రంబు కీర్తన సేయవినుట (అవతారిక)
తనయులచేఁ గాదె తా మున్ను వినియె" 150-160 పంక్తులు

---

1. ఈ ప్రబంధము తూర్పుగోదావరీ మండలములో క్రీ.శ. 1921లో శ్రీరామ విలాస ముద్రాక్షరశాలలో ముద్రితమైంది. కావ్యనిధి కీర్తిశేషులు, చెలికాని లచ్చారావుగారి వలన అముద్రితాంధ్రగ్రంథనర్వస్వము అను కావ్యమాలలో నాఱవపుష్పముగ వెలువడినది.

2. చూడుఁడు నా వ్యాసము "ప్రాచీనాంధ్రకవులు కట్టావరదరాజకవి" భారతి (ధాతజ్యేష్ఠము) ఈ రామాయణమును గూర్చి కవినిగూర్చి విపులముగ 'ఆంధ్రి' పత్రికలో క్రీ. శ. 1940 లోనే తెలిపియుంటిని. చూడుడు మిత్రులు శ్రీడాక్టరు వేలటూరి వేంకటరమణయ్యగారి. "ఱవ శతాబ్ది నాటి ఆంధ్ర వాఙ్మయ విశేషములు" (భారతి పార్థివమాఘము)
(పుటలు 112-114)

వరదరాజు వంశ వృక్షమిది.

తండ్రివంశము :—

కరికాలచోడుఁడు

|

అతనిసంతతి

|

తెలుఁగు బిజ్జలుఁడు

|

తాతన

|

రంగరాజు

|

కట్టరాజు పెద్దిరాజు హరిదాసరాజు రఘునాథరాజు లచ్చిరాజు

(భార్యకృష్ణాంబ)

|

రామరాజు వరదరాజు తాతన

(గ్రంథకర్త)

తల్లివంశము :—

బోచిరాజు సింగరాజు

|

భర్త -(కూతురు) కృష్ణమాంబ. ఓబమాంబ (కూతురు-భర్త

కట్టరంగరాజు ఆరవీటి రాజవంశీయుఁడగు

కుమారుఁడు శ్రీరంగరాయలు

హరిదాసరాజు క్రీ. శ. 1614 - 1618

|

వరదరాజు రామదేవరాయలు

క్రీ. శ. 1618 - 1630

ప్రథమమున నీవరదరాజునుగూర్చి తెలిపినపుడు శ్రీరామకృష్ణకవిగారి రామదేవరాయలను నళియ రామరాయలుగా భావించి వరదరాజును నళియ రామరాయలును పినతల్లి పెదతల్లి బిడ్డలని వ్రాసియున్నారు. చాలకాలమువఱకు నీయభిప్రాయమే వాడుకలోనుండెను. కాని శ్రీనేలటూరి వేంకటరమణయ్యగారి యంశమును పూర్తిగ విమర్శించి, శాసన ప్రమాణములను చూపి, యిందుపేర్కొనిన రామదేవరాయ లళియరామరాజు కాఁడని నిర్ధారణచేసిరి. వరదరాజు పేర్కొనిన శ్రీరంగరాయలు అళియరామరాయల తండ్రియే యైనచో, నతనికి ఓబమాంబ యనుభార్యలేదు. మఱియు నళియ రామరాయలకు రామదేవ రాయలను నామాంతరము లేదు. కావున వరదరాజు పేర్కొన్న రామదేవరాయలు రామరాజు కాఁడని స్పష్టముగ తెలియుచున్నది

—: కాలనిర్ణయము :—

పైరీతిని కవిగారు రామరాజభాంధవ్యమును పురస్కరించుకొని వరదరాజు క్రీ. 1561 ప్రాంతమువాఁడని వ్రాసిరి. శ్రీరంగమహాత్మ్యము పీఠిక యందును, నా వ్యాసములయందు నీకాలమే పేర్కొనబడినది. కాని పూర్వ ముదహరించిన శ్రీవేంకటరమణయ్యగారి వ్యాసము ననుసరించి యీతని కాలము క్రీ. శ. 1650 ప్రాంతమని చెప్పనొప్పను రామదేవరాయల పరిపాలన కాలము క్రీ. శ. 1615-30 ప్రాంతమేకాక, కట్టా వరదరాజు తండ్రి హరిదాసుదాజు దానశాసన మొకటి యీ సందర్భము మనకు తోడ్పడుచున్నది. ఇది కడపజిల్లాలో మాధవపుర గ్రామమున హనుమంతరాయని ఆలయమున నున్నది. ఇందు పేర్కొనిన సంవత్సరము 1636-37. కావున వరదరాజు నీకాలము వాఁడేయని చెప్పనొప్పను.

వేఱొక విధమున గూడ పైకాల నిర్ణయము సమరింప వచ్చును. వరదరాజ కవి శ్రీరంగ మహాత్మ్యములో నాంధ్ర కవి స్తుతిలో నీక్రింది వారినిఁ బేర్కొనినాఁడు.

ఉ. నన్నయభట్టు ప్రెగ్గడను నాచన సోమని సార్వభౌముఁ ది
క్కన్నను పెద్దిరాజు మొదలైతగు నంధ్రకవీంద్రముఖ్యులన్
సన్నుతిచేసి వారిరచనల్ పొసగించిన త్రోవఁగాంచియా
యెన్నిక నేను కొంతరచియించుట కున్మది నుత్సహించితిన్

పైపద్యమున ప్రెగ్గడ అనగా ఎఱ్ఱాప్రెగ్గడ. సార్వభౌముఁడు శ్రీనాథుఁడు-పెద్దిరాజు అల్లసాని పెద్దన-పైని పేర్కొనవారిలో కాలక్రమమున కడపటివాఁడు పెద్దన-క్రీ. శ. 1565 వఱకును జీవించియుండెను. కావున వరదరాజకవి యీ నెనుకవాఁడు. ఇంతియే కాక నీతని శ్రీరంగ మహాత్మ్యమునుండి యీక్రింది పద్యమును, గణపవరపు వేంకటకవి తన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసమున[1] సంగ్రహించి యున్నాఁడు.

మ. ఎకతాళంబున వీరమద్దెలరవం బేకంబుగా నట్టువల్
ధికతోంతత్తక ఝుంకుఝుంకు కిణుతాంధిత్తాంగి నాలోధికం
ధికతె త్తైయ్యధి ధిక్కుధిక్కుధికతా ధిత్తాధి తాళంబులన్
కకుబంతంబుల మాఱుబల్కు కొనగోల్కశ్యంద మున్నాడగన్.
(4-161)

గణపవరపు వేంకటకవి క్రీ. శ. 1674 ప్రాంతమున తంజావూరిని పరిపాలించిన ముద్దళగిరి యాశ్రితుఁడై యాతని కంకిత

1. ఆముద్రిత గ్రంథ చింతామణిలో క్రీ. శ. 1892లో ముద్రితము. అత్యావశ్యకముగ ముద్రింపఁదగిన ప్రాచీనకృతులలో నిదియొకటి.

ముగా విద్యావతీ దండకమును[1] చెప్పెను. కావున యీతడు 17 వ శతాబ్ది ద్వితీయార్ధమున నున్నవాడు వరదరాజు గ్రంథమునుండి యీతడు పద్యము గ్రహించుటచే వరదరాజు 17 వ శతాబ్ది మధ్యనున్న వాడని నిశ్చితముగా చెప్పవచ్చును.

—: రచనలు :—

వరదరాజు నైష్ణవమతాభిమాని. యతిరాజాచార్యుల శిష్యుడు.[2] శ్రీ వేంకటేశ్వరుఁ డీతని యిష్టదైవము. కావున నీతని రచనలన్నియు వేంకటేశ్వరాంకితములై యుండును — వీనిలో మొదటిది.

—: పరమ భాగవత చరిత్ర :—

ప్రహ్లాద, నారద, పరాశర, పుండరీక, వాల్మీకి, వ్యాస, శుక, శౌనక, భీష్మ, డాల్భ్యాయన, రుక్మాంగద, అర్జున, వసిష్ఠ విభీషణులను పదునలుగురు పరమభాగవతుల చరిత్ర పద్యకావ్యముగా రచియింపఁబడినది. ఇది యెనిమిదియాశ్వాసముల కావ్యము శ్రీవేంకటేశ్వరస్వామి కంకితము. గ్రంథాంతగద్య యిట్లున్నది.

"ఇది శ్రీమదలమేలుమంగాసనాథ తిరువేంగళనాథ కటాక్షరక్షిత సకల సామ్రాజ్య వైభవ కట్ట హరిదాసరాజతనూభవ సాహితీభోజ వరదరాజప్రణీతంబైన పరమభాగవత చరిత్రం బను మహాప్రబంధమునం దష్టమాశ్వాసము."

ఈ గ్రంథము తెనరచనలు కన్నిటికిని మున్నైనట్లు కవి తన శ్రీరంగమాహాత్మ్యమునందే యిట్లు చెప్పినాఁడు.

---

1. Edited by me for first time in the Bulletin of the Government Oriental Manuscripts Library Vol I. No.I.

2. రతిరాజు సుకృపాపాత్రుడు విజిత రతిరాజు యతిరాజుదాసుడు యతిరాజయోగి మదాచార్యచరణ శతపత్ర.

శ్రీవేంకటేశ్వరస్వామి కలలో నీతనికిఁ బ్రత్యక్షమై :—

"మున్ను నాపేర నంకితంబుగ నొనర్చితవనిలోఁ బొగడొంద భాగవతచరిత మిపు డొనర్చుప్రబంధమ్ము నిమ్ము నాకు, నంకితమ్ముగ శ్రీవేంకటాధిపతిని" అని పలికెను.

రామాయణమున స్వప్నసందర్భమునసే యవతారికయందు :—

"నిను మెచ్చి వచ్చితి నీతలం పెఱిఁగి,
ననుఁ దిరువేంగళనాథుగాఁ దెలియు
పద్యకావ్యముఁ జేసి 'పరమభాగవత,
హృద్యచరిత్రంబు' నిచ్చితి మాకు
మంగళప్రద మసామ్యము శతాధ్యాయి,
రంగమాహాత్మ్యంబు రచియించినావు
మాపేర నిపుడు రామాయణద్విపద,
యేపుమీఱఁగ రచియింపు మింపలర."

పైయుద్ధృతాంశములఁబట్టి వరదరాజకవి తొలుత పరమ భాగవతచరిత్రమును నావెనుక శ్రీరంగమాహాత్మ్యమును నాపైని శ్రీరామాయణమును రచియించె ననియు నందు పరమ భాగవత చరిత్రమే యాతనితొలిగ్రంథ మనియుఁ దెలియుచున్నది.

కాని యీగ్రంథమున పుండరీక, రుక్మాంగద, చరిత్ర ములుగల రెండాశ్వాసములు మాత్రమే లభించుచున్నవి, గాని తక్కినగ్రంథము పూర్తిగ లభించుటలేదు – పైరెండు కథలు గల భాగములు తంజావూరి పుస్తకశాల గ్రంథవివరణ పట్టికలో రెండుప్రత్యేక గ్రంథములుగా పేర్కొన్నారు[1]; దీని ననుసరించియే

1. పుట, 41 పరమభాగవతచరిత్ర. రుక్మాంగదచరిత్ర సంఖ్య 177
పుట. 47 పుండరీకచరిత్రము సంఖ్య 189

వరదరాజకవి. పరమ భాగవతచరిత్ర, పుండరీకచరిత్ర శ్రీరంగ మహాత్మ్యము. రామాయణము అను నాలుగు గ్రంథములు వ్రాసెనని శ్రీ వేంకటరమణయ్యగారి వ్యాసమున గలదు. కాని యివియొక్క గ్రంథభాగములే యని యెఱుంగునది.

—: శ్రీరంగమాహాత్మ్యము :—

ఇది పదియాశ్వాసముల పద్యకావ్యము. గరుడపురాణ మందలి శతాధ్యాయి శ్రీరంగ మహాత్మ్యమునకుఁ దెనిఁగింపు. ఈగ్రంథమందుఁ గలగద్య పరమభాగవత చరిత్రగద్యకంటె కొంచెము మార్పుతో నిట్లున్నది.

"ఇది శ్రీవేంకట వరప్రసాదాసాదిత చాటుధారా నిరాఘాటసరస చతుర్విధ చతుర కవిత్వరచనా చమత్కార సకల విద్వజ్జనాధార కట్ట హరిదాసరాజ గర్భాబ్ధిచంద్ర వరదరాజేంద్ర ప్రణీతంబైన గారుడపురాణ శతాధ్యాయి శ్రీరంగమహాత్మ్యం బనుమహా ప్రబంధంబునందు సర్వంబును దశమాశ్వాసము."

వరదరాజకవి శ్రీరంగమాహాత్మ్యమును తనకన్న మున్నె వరు వ్రాయలేదని యిట్లు చెప్పియున్నాఁడు.

ఉ. చేయరె తొల్లి సత్కవు లశేషపురాణములున్ దెనుంగునం
దీయితిహాస మెందు రచియింపమి తావకపుణ్య మెంత యీ
మ్నాయచతుష్క సారము సనాతనగారుడ సంహితాశతా
ధ్యాయి తెనుంగు సేయనొకఁ డవ్వుడ నేటికవీంద్రకోటిలోన్.

•కాని నేఁడు పరిశోధనము సేయఁగా వరదరాజకన్న మున్నిరువురుకవులు శ్రీరంగ మాహాత్మ్యమునను రచియించి నట్లు తెలియుచున్నది. వీరియిరువురును శైవులు. ఒకఁడు చెన్న

మల్లు శ్రీగిరి * ఈతఁడు శ్రీరంగ మాహాత్మ్యమునేగాక నవనాథ చరిత్రపద్యకావ్యమును, శ్రీగిరి శతకమును రచియించియున్నాఁడు ఈతఁడు నవనాథ చరిత్ర ద్విపదగ రచియించిన గొరనకుఁ బూర్వుఁడు. గొరన తనద్విపదకావ్యమున నీతని పద్యకావ్యమును బేర్కొనియున్నాఁడు. ఈతని శ్రీరంగ మాహాత్మ్యమునుండి నాలుగు పద్యములను జగ్గన ప్రబంధరత్నాకరమున నుద్ధరించి నాఁడు. ఈతనికాలము పదుమూఁడవ శతాబ్ది.

రెండవకవి భైరవుఁడు. శైవుఁడే-ఈతఁడు శ్రీరంగమాహాత్మ్యమే కాక, రత్నశాస్త్రమును, కవిగజాంకుశమును రచియించి యున్నాఁడు. ఈతనిగ్రంథము లన్నియు ముద్రితములైనవి. కవి పదునాల్గవ శతాబ్దివాఁడు. వీరిరువురును వరదరాజునకుఁ బూర్వులేగదా!

శ్రీరంగ మహాత్మ్యమునందలి కవితారచననుగూర్చి శ్రీ రామకృష్ణకవిగారి యభిప్రాయము నుదహరించుట కర్తవ్యము.

"భైరవుండను విప్రకవియు శ్రీరంగ మహాత్మ్యమును రచియించెను, దుష్టకవిఘోర పిశాచముల నదల్చు గురుభైరవుండగు భైరవుని కవితాప్రవాహమున కిక్కవి వాక్పుష్పదామములు నిలువఁ జాలకున్నను, వర్షాంతపునది వోలెనది నీరసమగుచుండ నిత్యపరిమళ శోభితంబగు వరదరాజకృతి సరసమై పండితభృంగముల కాకర్షణ యంత్రమువలె నున్నది."

(ఆంధ్రపత్రిక. ప్రథమ సంవత్సరాది సంచిక)

---

* ఈతనిఁగూర్చి భారతిపత్రిక ధాతృజ్యేష్ఠము సంచికలో యీపీఠికాకర్తయిన వ్యాసముచూడుఁడు.

ద్విపద రామాయణము

వరదరాజకవి ద్విపదరామాయణమునకు ముందుగా నీ క్రింది ద్విపదరచనములు వెలసినవి వీనిలో కాలక్రమము ననుసరించిన ద్విపదకృతులలో రంగనాథ రామాయణము మొదటిది. దీనిరచనాకాలము. క్రీ. శ. 1280 ప్రాంతము కాదగును. లాక్షణికులచే నుదాహృతమై, పెక్కు తడవలు ముద్రణమునంది బహుళప్రచారముననున్న యీ ద్విపద కావ్యమును గుఱించి విశేషముగ ప్రస్తావింప నవసరములేదు.

2. తాళ్లపాక అన్నమయ్యగారి ద్విపదరామాయణము.

తిరుపతి దేవస్థానమున సుప్రసిద్ధ సంకీర్తనాచార్యులును, పదకవితా సార్వభౌములును, సుహృద్భక్తులునగు అన్నమయ్యగారు ద్విపదలో రామాయణమును రచియించినట్లుగా, వారి మనుమఁడు చిన్నన్న అన్నమాచార్య చరిత్ర యందిట్లు చెప్పియున్నాఁడు.

అన్నమాచార్య రచనలు

ద్వి. యోగమార్గంబున నొక కొన్నిబుధులు
రాగిల్లశృంగార రసరీతికొన్ని
వైరాగ్యరచనలో వాసింపఁగొన్ని
నారసనేత్రుపై సంకీర్తనములు
సరసత్వమునఁదాళ సముఖముల్ గాఁగ
పరమతంత్రములు ముప్పదిరెండువేలు
ప్రవిమలద్విపద ప్రబంధరూపమున
నవముగా రామాయణము దివ్యభాష
నావేంకటాద్రి మహాత్మ్య మంతయును

గావించిరచుల శృంగారమంజరియు
శతకముల్ పదిరెండు సకలభాషలను
ప్రతిలేనినానా ప్రబంధముల్ చేసి "

అన్నమాచార్యచరిత్ర పుట 46, 47

((శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యవిద్యాలయము వారిచేఁబ్రకటితము)
((శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే సంపాదితము.)

పైనుదహరించిన యంశములనుబట్టి సంకీర్తనములు, శృంగారమంజరి మొదలగువానిని రచియించిన అన్నమయ్యగారే రామాయణమును ద్విపదరూపమున రచియించినట్లు స్పష్టమగుచున్నది, నవముగా ననుటచే నంతకుమున్ను రంగనాథ రామాయణము వెలయుచుండగా గ్రొత్తగాదీని నన్నమాచార్యుఁడు రచియించెనని చెప్పనొప్పును. నేఁడుగ్రంథమంతయు కానరాకున్నను యుద్ధకాండ భాగము లభ్యమగుచున్నది. తంజావూరి పుస్తకశాలలో 8156 సంఖ్యగల రామకథయను ద్విపదభాగ మీయన్న మయ్యగారి ద్విపదరామాయణములోనిదికాదగును. మఱియు ముందువివరింపబోవు రీతి, వరదరాజు రామాయణము నందలి ద్విపదలు రంగనాథ రామాయణమున కెక్కినట్లుగా, అన్నమాచార్యుల ద్విపదరామాయణ రచనలు నందు చేరియుండును. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వారుముద్రించిన రంగనాథ రామాయణములోని అనుబంధములలో రెండవ యనుబంధములోని హెచ్చుగానున్నపంక్తులు వరదరాజు రామాయణ పంక్తులతో దీనిపోల్చనున్నాము. అట్లే మొదటి యనుబంధములోని హెచ్చుగానున్న ద్విపదలు అన్నమాచార్య రచిత రామాయణము నుండియే గ్రహించినారని మనము నిశ్చితముగ చెప్పనొప్పును. అన్న

మాచార్యునివెనుక రచియించిన ద్విపద రామాయణము ప్రస్తుతము ముద్రితమైన

3. కట్టా వరదరాజు రామాయణము.

దీనినిగూర్చి ముందు తెలుపుచున్నాఁడను యుంటిని. ఆ వెనుక ద్విపదకావ్యము.

4. భోసలయేకోజీ రామాయణము.

ఈద్విపద రామాయణము పూర్తిగ లభ్యమగుచున్నది. జన్మముచే మహారాష్ట్రులయ్యు. పాలించినదేశము ద్రవిడదేశమయ్యు నీరాజులు సంస్కృతాంధ్ర భాషాపాండిత్యము సంపాదించి కవులగుట విశేషము. ఈరామాయణమును రచియించిన యేకోజీ క్రీ. శ. 1676 నుండి 1683 వఱకు తంజావూరిని పాలించిన ఏకోజీ (శివాజీ సవతిఁ తమ్ముఁడు) యని తంజావూరి తాళపత్ర తెనుఁగు పుస్తక వివరణమున వ్రాయబడినది. ఈ రామాయణమును రచియించిన యేకోజీ ఆతఁడు కాఁడనియు, రామాయణమున నిచ్చిన వంశ క్రమమును బట్టి యీతఁడు క్రీ. శ. 1729-36 వఱకు పాలించిన తులజాజీ కొమారుఁడనియు, నీతనికే బావాసాహేబు అను నామాంతరము గలదనియు నీతడు 1735-36 లో నొక సంవత్సరము మాత్రమే రాజ్యము పాలించెననియు నీవఱకే నిర్ణయించి నాఁడను. ఇది యముద్రితముగానున్నది.

ఈ రామాయణము నందలి ద్విపదలు రంగనాథరామాయణమున చేరినట్లు లేదు. కాగా, రంగనాథ రామాయణాను

---

1. తంజావూరి మహారాష్ట్రిరాజులు - సంస్కృతాంధ్రివాఙ్మయము - అను వ్యాసము చంద్రిక. 1 సం॥ సంచిక 6. ఈపత్రిక యిప్పుడు లేదు.

బంధములలోని యధిక భాగములు, వరదరాజు రామాయణము లోనివి పోగా మిగిలినని అన్నమాచార్య కృత రామాయణము లోనివే యని గట్టి నమ్మకము గలుగుచున్నది. భాస్కర రామాయణమువలె, రంగనాథ రామాయణముయొక్క తాళపత్ర ప్రతులన్నింటిని సమీకరించి, సూక్ష్మముగా పరిశీలింపవలసి యున్నది. కూలంకషముగ నిట్టి పరిశీలన జరిగిన, అన్నమయ్య కృత ద్విపద రామాయణమును కొంతవఱకు సుద్ధరింప గలుగుదుము.

5. రాఘవరెడ్డి—ద్విపదరామాయణము.

తెలింగానాయందు దమ్మ్మరావుపేట నివాసియగు చేడ రాఘవరెడ్డి అను నాతఁడు ద్విపదలో రామాయణము రచియించినట్లు అనుమకొండ పరిశోధక మండలియందు గలదని గోలుకొండ కవులసంచిక యందువ్రాయఁ బడినది.

—: రంగనాథరామాయణము-వరదరాజురామాయణము :—

పైని చెప్పినరీతి కట్టా వరదరాజునకు ముందుగల ద్విపద రామాయణములలో రంగనాథ రామాయణము ప్రఖ్యాతమైనది ఆవెనుక తిరుపతి క్షేత్రమున సంకీర్తనాచార్యులగు తాళ్లపాక అన్నమయ్యగారి ద్విపద రామాయణ మొకటికలదు. కాని నేడది లభ్యముకాలేదు. వరదరాజు తన కృతిలో రంగనాథుని పేర్కొనలేదు-కవిస్తుతిలో 'నన్నయభట్టారకాది' కవులను మాత్రమే పేర్కొన్నాడు. రంగనాథ రామాయణ ప్రశంస యీ రామాయణమున కానరాక పోయినను, నారామాయణ స్వరూపములను వరదరాజు గుర్తించియే యున్నట్లు తని భాషాంతరీకరణపథకమే తెలుపు చున్నది. రామాయణ పద్యకృత్యులలో భాస్కర

రామాయణము సవాల్మీకములైన కొన్నిఘట్టములు చేరినందున, కవిత్రయములోని వాడగు నెఱ్ఱాప్రెగ్గడ "వాల్మీకి భవువచోవై ఖరి రామాయణంబు నాంధ్రప్రబంధంబు"[1] చేసినట్లే, రంగనాథ రామాయణము సందలి యవాల్మీకములైన ఘట్టములను తిలకించి, యథావాల్మీకముగ నీకృతిని రచియించి యున్నాడు. గ్రంథావతారికలో, తన కిష్టదైవము గు శ్రీవేంకటేశుడు ప్రత్యక్షమై

"ద్విపదఁ గావింపుము తేలతెల్లమిగ
నిపుణత శ్రీరాముని కథాక్రమంబు
వాలాయమిది యథా వాల్మీకముగను
చాలసోఁకోర్చి రసస్థితుల్ మెఱుఁగు
నీవుగా కితరులు నేరరు పూని
ఏవం విధంబుగాఁ గృతి నిర్వహింప"

అనిచెప్పటయే పైయభిప్రాయమునకుఁ బోషకమగు చున్నది

వరదరాజు రంగనాథ రామాయణమును జూచినను చూడకపోయినను, తరువాత ద్విపద రామాయణ లేఖకులు మాత్రము రంగనాథ రామాయణ ప్రతులలో వరదరాజు కృత రామాయణ ద్విపదలను చేర్చిరి. ఈ విషయము క్రీ శ. 1942 లో బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి చరణులచే పఠిమ్కృతమై, ఆంధ్రవిశ్వకళా పరిషత్తు వారిచే ప్రకటితమైన రంగనాథ రామాయణమునుండి స్పష్టపడు చున్నది. వారి ముద్రిత ప్రతిలో రెండను

---

1. చదలువాడ మల్లన విప్రనారాయణ చరిత్రము అవతారిక పద్యము.

బంధములు చేర్చఁ బడినవి. మొదటి యను బంధమున వ్రాఁత ప్రతులందు గానరాక, పూర్వ ముద్రణమునందు మాత్రముగాన వచ్చునధిక భాగమును, రెండవ యనుబంధమున పూర్వముద్రణములలో గానరాక వ్రాఁతప్రతులలో రచించిన యధికభాగములును, పూర్వముద్రణమునఁ గొన్నింటికి రచనాంతరములును గలవు.

రెండవ యనుబంధములో పరిష్కర్తలు చూపిన యధిక భాగములలో నయోధ్యాకాండమున నీక్రిందిభాగము లన్నియు కట్టావరదరాజు రామాయణములోనివి.

అనుబంధములు. పుట. 701 పుట.1 30 – 23 పంక్తి

"అననందులో వృద్ధులైన బ్రాహ్మణులు
వెనుకొనిరాముండు వినినట్టులనిరి
రథమునగట్టు తురంగంబులార!
పృథువేగమున మీరు పోయెదరేల
.....
.....
స్థావరజంగమాత్మక మైనధరణి
దేవ! నీరాక యర్థించె మాకరణి
ననియని పలుకుచు"

ఈ పంక్తులు వరదరాజు గ్రంథమున 435 పుట. 468. పంక్తినుండి 438 పుట. 4752 పంక్తివఱకు గలవు.

రంగనాథ రామాయణము	భరద్వాజ రామాయణము
పుట - పంక్తి	పుట - పంక్తి
131 - 11. ఎంతదవ్వికి మనమేగు కాఱడవి ...ఏవగఁ బదునాలుగేండ్లు సైరించు	446 - 4982, 4940
131 - 13. కాంచనదళా...లలామంబుజూచి యాలక్ష్మణాగ్రజుఁడు	448 - 4983, 5012
131 - 20. శ్రీరాముఁడెడబాసి..... కైకసై వులకు శోకింప	443 - 4852, 4901
151 - 9. ఎచ్చుసొమ్ములొసంగి యిరువదివేల నొకదిప్పగనుపట్టె నూరుగాయలను	588 - 8374, 592 - 8472
153 - 21 బలపరాక్రమశాలి కొని...పోవవచ్చెనొ కోజనకుండు	605 - 8800, 608 - 8856
154 - 4. నారచీరలు...ధనుర్వేదపారగుని	612 - 8952, 8963
154 - 21. అనిపలుక భరతుఁడత్యాపన్నుఁడగుచు...పలెక్కినపుడు	613 - 8995, 9014
155 - 2. ఆనురక్తులై...కూర్మిఁజేరఁగ నీవె కొలువులోపలికి	617 - 9084, 9116
155 - 26. ఈవీరశేఖరుండడలుచుఁబలికె ...మనలను నెడవాసి మరణంబునొందె	626 - 9308, 9346
157 - 12 అరయదై వాధీనుఁడస్వతంత్రుండు ...చూడఁడేమియును	638 - 9608, 9640
157 - 21 దండకావని...పరంపరలయందు	647 - 9823, 9836
161 - 9. అలరాహు ముఖమున హరిణాంకు ...సూర్యప్రభవోలె	669 - 10342, 10374

ప్రస్తుతము ముద్రితమైన రెండుకాండములే పరిశీలించితిని గాని తక్కినకాండములు పరిశీలించిన నీగ్రంథమున ద్విపదలే తక్కిన కాండములలో జేరునని నిశ్చయింపవచ్చును. పై'వానిలో నేటి ముద్రిత ప్రతికిని విశ్వకళాపరిషత్తు ప్రతిలోని భాగములకు నచ్చ టచ్చట పాఠభేదములు కన్పట్టుచున్నవి. ఈపరిస్థితి పట్టి చూడఁగా రంగనాథ రామాయణ ప్రతు లామూలాగ్రముగ పరిశోధింప వలసియున్నదనియు, నట్టిపరిశీలన జరిగినచో నందలి ప్రక్షిప్త భాగములనునవి (సులోచనవృత్తాంతము మొదలైన యవాల్మీక భాగములు) మూలగ్రంథములోఁ జేర్పఁదగిన యవకాశము కలదనియు, వరదరాజు రామాయణమునకు కూడ సరియగు పాఠములు లభించుననియు స్పష్టముగ విశదమగుచున్నది.

వరదరాజు గ్రంథమున బాలకాండయందు 5846 ద్విపద పంక్తులును అయోధ్యాకాండయందు 10738 పంక్తులును మొత్తముమీఁద 16584 పంక్తులు (అనగా 8292 ద్విపదలు) కలవు. రంగనాథ రామాయణమున నీరెండు కాండములయందును 7570 పంక్తులు మాత్రమేగలవు, అనగా సగముకన్న తక్కువగనున్నది. దీనిని బట్టియే సంపూర్ణగ్రంథ పరిమాణ మూహింపవచ్చును.

గ్రంథవిషయము - కవితారీతులు.

ఈగ్రంథము మూలానుసారముగ నున్నదని చెప్పుటకు గ్రంథమున సంస్కృత రామాయణమున నున్నసర్గల ననుసరించి చేసినవిషయ విభాగమే చెప్పకచెప్పుచున్నది. వరదరాజు రాజకవి గాన, పెంపుచేయవలసిన చోట్ల జాతివార్తా చమత్కారముల

తోడ, ఆనాటి రాజకీయసాంఘిక పరిస్థితుల విశేషముల తోడను మేళవించి నీరామాయణమును రసవత్తరముగా రచియించి యున్నాఁడు.

వరదరాజు మూలము నెట్లనుసరించినదియుఁ జూపుటకు రెండుఘట్టముల నుదాహరించుచున్నాను.

మూలము

''యథామృతస్య సంప్రాప్తిర్యథోడర్వ మనూదకే
యథా సదృశదారేషు పుత్రజన్మా ప్రజస్యచ
ప్రణష్టస్య యథో లాభో యథా హర్షోమహోదయే
తథైవాగమనం మన్యేస్వాగతం తే మహామునే
కంచతే పరమం కామం కరోమి కిము హర్షితః
పాత్రభూతోఽసిమే బ్రహ్మన్ ! దిష్ట్యా ప్రాప్తోఽసి కౌశిక
అద్య మే సఫలంజన్మ జీవితంచ సుజీవితమ్
పూర్వం రాజర్షిశబ్దేన తపసా ద్యోతితప్రభః
బ్రహ్మర్షిత్వ మనుప్రాప్తః పూజ్యోఽసి బహుధామయా
తదద్భుత మిదం బ్రహ్మన్ పవిత్రం పరమం మమ
శుభక్షేత్రగత శ్చాహం తవసందర్శనా త్ప్రభో
బ్రూహి యత్ప్రార్థితం తుభ్యంకార్య మాగమనంప్రతి
ఇచ్ఛా మ్యనుగృహీతోఽయం త్వదర్థపరిసృద్ధయే.''
(బాలకాండ 18 వ సర్గ, శ్లో. 52...68)

(ఆంధ్రీకరణము)

''భోరుననిర్జల - భూమిఁగురియు
ధారాళమగు నమృ - తపువాన రీతి
తగినదంపతులకుఁ - దనయులు గలిగి

యగణిత సంతోష – మందించి నటుల
యెన్నేనినాళ్లఁబో – యిన సొమ్ములఁబల
కన్నులముందరఁ – గనుపించుకరణి
గొరికతారేఁగి – కొలుచు నవ్వేల్పు
వారకయెదురుగా – వచ్చినమాడ్కి–
మునినాథ! నామనం – బునకు నీరాక
యనుపమ సంతోష – మందించె నిపుడు.
ఎంతకల్యాణము – యెన్నను నేటిదివస
మింతటివేడుక – యెల్లువాగొందు
ఫలియించెనాదు త – పంబులన్ని యును
సులభంబుగా మిమ్మఁ – జూడంగఁగల్గె
యేనుచేసినభాగ్య – మెవ్వరుఁజేయ
రానందమగ్నుం – డనైతి నివ్వేళ
రాజర్షివయ్యును – బ్రహ్మర్షినైతి
లే జటీంద్రులకైన – నీశక్తిగలదె?
నీవువచ్చుటఁ జేసి – నేఁడు నాభూమి
పావనంబయ్యెనా – భాగ్యనైఖరిని
నాకేశవందిత! – నాకిట్టిమేలు
చేకూరఁదలఁచి వి – చ్చేసితి రిటకు
నేమివేఁడిననిత్తు – నెటుసేయుమనిన
తామసింపకొనర్తు – తప్పదీమాట
అవుగాము లెన్నక – యనుమానముడిగి
ప్రవిమలాత్మకనన్నుఁ – బనిగొనుమిపుడు"

పై భాగము రంగనాథ రామాయణమున లేదు. భాస్కర రామాయణమున నీభాగమెట్లు మార్పుల బొందినదియు నీక్రింది పద్యమువలన తేటపడగలదు.

సీ. ' అమృతంబు సంప్రాప్తమైన చందనంబున మహిభూమి
నురువృష్టి గురిసినట్లు
నిరుపేద కర్థంబు నెఱయఁ గల్గినభంగి నంబురాశికిఁ బర్వ
మైనకరణి
ననురూపసాధ్వియం దనపత్యునకుఁ బుత్త్రజనన మబ్బిన
మాడ్కి మునివరేణ్య!
నీశుభాగమనంబు నేఁడు నాకిటఁ గల్గెగాన ధన్యుఁడనైతిఁ
గంటిఁ గీర్తి ;
తే. యెల్లపుణ్యభోగములు నాకెదురువచ్చె, శుభచరిత్రుండ
వతితపశ్శుద్ధమతివి
పరమపాత్రుఁడ వగు నీకు భక్తితోడ, నేమి యడిగిన
నిచ్చెద నెలమి వేఁడు''

ఇట్లు మూలశ్లోకములయం దున్నయర్థమును జాలభాగము విడిచి దానలేని యర్థమును మఱికొంతఁజేర్చి తెనిఁగించి యున్నాఁడు.

వరదరాజు మూలములోని శబ్దములనుగూడ యట్లే ప్రయోగించుట విశేషము.

మూలముకంటె కొంచెమధికముగఁ జేర్చినవాని కుదాహృతులు

శ్రీరామావతారఘట్టము.

"తత శ్చ ద్వాదశే మాసే చైత్రే నావమి కే తిథౌ
నక్షత్రేఽదితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు
గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతౌ విందునా సహ
ప్రోద్యమానే జగన్నాథం సర్వలోక నమస్కృతమ్
కౌసల్యాజనయ ద్రామం సర్వలక్షణసంయుతమ్
విష్ణో రర్ధం మహాభాగం పుత్ర మైక్ష్వాకువర్ధనమ్
కౌసల్యా శుశుభే తేన పుత్రే ణామితతేజసా
యథా వరేణ దేవానా మదితి ర్వజ్రపాణినా
భరతో నామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః
సాక్షా ద్విష్ణో శ్చతుర్భాగ స్సనైవ్ సనుముదితో గుణైః
అథ లక్ష్మణశత్రుఘ్నౌ సుమిత్రాఽజనయ త్సుతౌ
వీరౌ సర్వాస్త్రకుశలౌ విష్ణోరర్ధసమన్వితౌ
పుష్యే జాత స్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః
సార్పే జాతౌ తు సౌమిత్రీ కులీరేఽభ్యుదితే రవౌ."

(బాల. స. 18. శ్లో. 7...15)

"నెలలొకపండ్రెండు - నిండంగదాల్చి
సులలిత మధుమాస - శుక్లపక్షమున
నవమిఁ బునర్వసూ - నక్షత్రమునను
ప్రవిమల బుధవాస - రమున నుచ్చమున
గ్రహములైదుండఁ - గర్కటకలగ్నమున
నహమునఁ జంద్ర బృ - హస్పతుల్ గూడి
యుదయించి శుభ - దృష్టినుండఁ గౌసల్య
సదయాత్మ్మ శ్రీరామ - చంద్రునిం గనియె.
దివ్యలక్షణయుతు - దేవతానాథు

నవ్యయు నింప్రప న - య్యదితి గన్నట్లు
సర్వగుణాఢ్యుఁ బు - ష్యమునఁ గైకేయి
సర్వేశ్వ రాష్టమాం - శంబున భరతు
లాలితంబుగ మీన - లగ్నంబునందు
భూలోకమందాతుఁ - బుణ్యాత్ముఁ గనియె.
శ్రీమించు నట్టి యా - శ్లేషకర్కటక
నామలగ్నంబున - నలిన బాంధవుఁడు
నుచ్చస్థితుండయి - యుండ సుమిత్ర
సచ్చరిత్రులను ల - క్ష్మణుని శత్రుఘ్నుఁ
గనియెను చుక్క-ల - కరణితేజమునఁ
దనరి సుజ్జ్వలమూర్తి - దశరథాత్మజులు"

పై యాంధ్రీకరణములో వరదరాజు శ్రీరాముడు జన్మించిన వారము బుధవారముగాఁ జెప్పియున్నాఁడు ఇది యీతఁడు భాస్క-ర రామాయణము ననుసరించి చెప్పినట్లు తోచుచున్నది, అందిట్లున్నది.

సీ. "వెలయఁ బంచ్రెండవ నెలయందుఁ జైత్రపునర్వసుబుధ
శుద్ధనవమినాఁడు
పంచగ్రహంబులు పరఁగ నుచ్చస్థానగతులుగా గురు సు
ధాకరులుగూడఁ
గర్కటకాఖ్య లగ్నమునందుఁ గౌసల్యహారికర్ధమగు
రాము నమరఁగనియె
గురువారమునఁ జారుతరమీన లగ్నంబునను బుణ్యదశమి
దినమునఁ గైక

తే. పద్మనాభు నంశంబున భరతుఁ గనియెఁ, గర్కటకలగ్న
మాశ్లేషకావ్యవార
మమర నేకాదశిని విష్ణునంశమున సుమిత్ర లక్ష్మణు
శత్రుఘ్నుఁ మెఱయఁగనియె.''

పైపద్యములోఁ గవి రామాదులు జనించిన వారాది విశేషములు మఱికొన్నింటిఁ జేర్చియున్నాఁడు.

దీనినిబట్టి వారములు శ్రీరామాదులు నల్వురికి నిందు చెప్పఁబడగా వరదరాజు రంగనాథ రామాయణము ననుసరించి మూలముకంటె నధికముగ నీవార విషయమును జేర్చెనని యెన్ననగును.

2. అహల్యా శాపమోక్షణములో

''తదా శప్త్వా సనై శ్చక్ర మహల్యామపి శప్తవాన్
ఇహ వర్ష సహస్రాణి బహూని త్వం నివత్స్యసి
వాయుభక్షా నిరాహారా తప్యంతీ భస్మశాయినీ
అదృశ్యా సర్వభూతానా మాశ్రమేఽస్మి న్నివత్స్యసి
యదా చైత ద్వనం ఘోరం రామో దశరథాత్మజః
ఆగమిష్యతి దుర్ధర్ష స్తదా పూతా భవిష్యసి.''

గౌతముఁడహల్యను పాషాణము గమ్మని శపించినట్లు పై శ్లోకములలోలేదు. ఈవిషయమును భాస్కర రంగనాథ రామాయణముల నుండి వరదరాజు గ్రహించి యధికముగ నిందు జేర్చెను. పై యుదాహృతులను బట్టి వరదరాజు తనగ్రంథములో భాస్కర రంగనాథులను వేర్కొనక పోయినను వారిగ్రంథములనుఁ జూచినట్లు చెప్పనొప్పును.

వరదరాజు మూలములోలేని పట్టుల జాతివార్తా చమత్కారములచే నింపునింపినాఁడు.

1. అయోధ్యాపుర వర్ణమున "జబురు జంగులాశ్వరులు దంచనపుఁజేతులు"

2. సీతాకల్యాణమునకు ముందు జనక మహారాజు దశరథునికి బంచిన శుభలేఖ, విజయనగర సామ్రాజ్యమున రాయసములవారు వ్రాసెడు పద్ధతిని ననుసరించినది.

రాయసములవారు అందుక

"శ్రీమన్మహామండలేశ్వరేందుకులోత్తమాహీనప్రతాపజనక మహారాజచంద్రులంగారు మనువంశ దశరథు మనుజేశునగరిచాలు మానసులకు సంప్రీతిఁ బంపుమేలు వార్త నిరుద్ధమతమున కేమునందఱుఁ బరిణామచటి మీరాజునందు యోగక్షేమ మప్పటప్పటికి వ్రాసి యంపునది.

మావైదేహి పెండ్లిచేసెద మిపుడు మీ శ్రీరామునకును మీ రాజువారును మీ పురోహితులు చారు నైఖరులఁ గాసల్యాది సతులు రావలెనని తమరాజుతోఁ దెలుపగావలె" అనెడి పద్ధతిఁ జదివిరి.

(వరదరాజు రామాయణము పుట 203, 204 పంక్తులు 4906-20)

3. జనకుఁడు సీతా వివాహ ప్రయత్నమునకు ముందు చెప్పినమాటలు :—

"అట్లైకానిమ్మని యా జనకుండు
అయింటి కీయింటి కరమరయేది ?

ఆ యయోధ్యయు విదేహము మీకు సరియె
నీవు వసిష్ఠ మహాఋషియు విచారించి
కావలసిన పనుల్ గావించుకొనుఁడు
మాకు నొక్కస్వతంత్రమా ? అన్ని పనులు
మీకెట్లు సరిపోవు మేలవిమాకు
నొప్పనే నెవ్వఁడ నొక ముహూర్తమున
నిప్పుడ నలువుర కిత్తుఁ గన్నియల"

216 పుట 5214/5224

4. నామతీర్థాదికములు తీర్చుట. వైష్ణవ సంప్రదాయము.

పుట 312

5. అంతఃపురములోనికి రాజు వచ్చునప్పుడు రాజుగారి రాక తెలుపుచు బిరుదు గద్యలు చిలుకలు చదువుట

పుట 284

6. రాజు నిద్రనుండి లేవఁగానే పరిచారకులు దర్పణములు దాల్చి నిల్చుట. "పరిచారకులును దర్పణములు దాల్చి"

(పుట 308)

చూడుఁడు రాయవాచకము "దర్పణముఖావలోక నానం తరంబున"

7. వనమార్గమును చక్కఁబఱచుటకు వలయు పారలు మొదలగు సాధనములు.

పుట 560

8. అవసరముల వాహు - అంగరక్ష - సువారంబువాహు-సం బళ బత్యంబులు - పంపుడుమూక - క్షీతకాండ్రు - డెబ్బది

రెండు నియోగములవారు – ఒంటర్లు – కైకానుక – మొదలగు రాజకీయపారిభాషిక పదములు వరదరాజు కాలమున ప్రచారములో నున్నవి. శాసనములలో, కైఫీయతులలో, సాహిత్యములో విరివిగా వాడుకలో నున్నవి.

9. అరవ రాజ్యముఁబోలె యందఱు సిగల విరులు చుట్టుట.

10. భరద్వాజాశ్రమున, సాంగు బళానులాపములు
కొలవణి, కోలాటము పేరణి, కోలచారిణి – చిందు
గుజ్జరి – దేశినాట్యములు – మద్దెల, తాళములు
రావణహస్తము – దండి – మొదలగు నుపకరణములు.

వరదరాజు రసోచితముగ నచ్చటచ్చట వ్యవహారములో నుండు పదము లుపయోగించినాఁడు. మచ్చునకు :—

1. కిటుకులు దీరు – రహస్యములుబయలుపడు–కిటు కంతా। అని వ్యవహారము

2. అద్దిరాయీ బాపనాస.

3. ఆలి పొంతనము.

4. అవనిజగూడి, పొటిలంబుగాఁబోయి చెక్కు చెదరక

ఎంత పనిచేసిన శ్రమలేకున్నట్లుండుట. ఎంత పనిచేసిన పొల్లెము (పొటిలము) గా నున్నదని వాడుక

5. గ్రామసింహములు – కుక్కలు—

ఇవి యీనాడును మాండలీయకములుగా కళింగ ప్రాంతముల వాడుకలో నున్నవి.

6. ఈ బందయె తీరుట – ఈ చికాకేతీరుట

7. నిబద్ది – నిజము

వరదరాజు విపులముగ జాతీయములను సామెతల నుప యోగించినాడు, తన్నుగట్టబ్రతాళ్లు తాడెచ్చినట్లు – కత్తిమీది సాము–మిన్నువిజిగి పై బడినట్లు – ఆవదిన్నటుల – గుటికబ్రమింగిన సిద్ధుడు–వింజమాకిడినట్లు – పుట్టెడు కన్నీరు–కందుగుందు – గువ్వ కరిగొని యడుగు–మొదలగునవి.

శబ్దవిశేషములు

1. దుక్కంబు – దుఃఖశబ్దతద్భవము.

2. నికేతము – గృహము – నిఘంటువులలో నికేతనము గలదుగాని నికేతము లేదు.

3. అజారము – హజారశబ్ద రూపాంతరము

4. మచ్చులు – మీపకట్టడము లేని మిద్దెటిల్లు

5. తన్నీరుతిత్తులు – మంచినీటితిత్తులు

6. పెద్దరాణివాసము – పట్టపుదేవి

7. యతనమున – కుదాహరణము – యకారయతి

8. గరివించి – గర్వించి రూపాంతరము

9. డోయిట – దోయిట రూపాంతరము

'(డోయిట.....వేపచెట్లుకు)'

10. దిందు – డిందు (దీక్ష...దిందుయతి)

11. అక్కటికించి – కరుణించి

12. ఉక్కోలు – ఉక్కు – *కోలు – ఉక్కుగొన్నట్లుగా. మిక్కిలి బలముతో విజృంభించుట

13. గడిరాజు – శత్రురాజు

14. కడిరాజు – మిత్రుఁడైనరాజు. పంక్తిభోజనము చేయురాజు

15. కడివాడు – పంక్తిభోజనము గలవాడు

16. కబ్బికావ్యము-కవికావ్యము. కవిశబ్దభవము కబ్బి. ఇట్లే కబ్బిజేడు – కవిరాజు

17. అంబకములు – కన్నులు – "పడయుదునింక నంబకములీ (క్షణమ" పండితా. చ.)

18. చింద్రెంబు – సిందూరము

19. కదిసించు – ఎదిరించు

20. సజ్జారములు – సామజాగారములు. ఏనుగులు నివసించు దోటు – దీనిసంప్రదాయమిది.

ప్రాచీనకాలమున రాజనగరులలో రాత్రులు రక్షణఁగా నాలుగు జాములు నాలుగు ఏనుగులను నగరివాకిలియందుకాపు నుంచెడివాడు. వానికే 'యామకుంజరము' 'లనిపేరు-ఆయేనుగు' లుండు ప్రదేశమునకు నావెనుక నగరునకుకూడ సజ్జారము అను పేరువచ్చినది. సామజాగారము. సజ్జాగారము సజ్జారము అని దీని రూపావతారము – ప్రాకృతభాషలలో సకారము హకారముగా మారుటచే, సజ్జారముహజ్జారము – హడారము అయినది. చూడుఁడు. సింధు – హిందు హజారము. తెనుఁగున 'అజారము' అను నజాది పదమైనది. "సింగంపుగద్దె యుంచితిమజారమున"

(పుట 551. పంక్తి 7638.)

వ్యాకరణవిశేషములు.

1. 'నా' అనుటకు 'తన' అను సర్వనామమును ధారాళముగఁ బ్రయోగించుట.

2. చేతుఱు, కోతుఱు, పట్టుక, చేసుక-యిత్యాది ప్రయోగ ములు పెక్కు-సాధులు గలవు.

3. ఈ ప్రొద్దు కుపవాసము - కుషష్టి.

4. చేయుధాతువునకు 'చేసు' ప్రయోగము
కౌసల్య...రాఘవుఁడు నాయందు
జేసు మిక్కిలి ప్రీతి
ఇట్లే అంగరనృసింహకవి రాజరాజ్యాభిషేకమున.
మొదటిపద్యము-శ్రీసతి...వ్రాసుటకున్ - (ప్రాస)

5. కర్తయ్య-తత్సు మాకారసంధి (కర్తయయ్య అనవలెను)
బహువచనంబున 'ఱు' గాగముఁరాఁగా

6. బాలులును జ్వరితులు నింతులును గోచరింప "లు" యతి

7. అర్ధరాత్రివేళ-అర్ధరాత్రము అనవలయును

8. ప్రథమావిభక్తి 'డు' ప్రత్యయలోపము
తన చెంగటికి సుమంత్రునిఁ జేరఁ బిలిచి

9. వేదాదిశబ్దంబుల "రాలు" ప్రత్యమున హల్లునకు యతి

రమణి నీవుప్రసన్నురాలవు గమ్ము - చిన్నయసూరిసూత్ర మున నచ్చు కేయతి వచ్చునుహల్లు నకు రాదు—

10. వైరిసమాసము
పృథుల పెన్నెఱిగుంపు.

11. ఆగమాన్యచకారమునకు పూర్వముఁరాఁగా
"కించవైతివి విలోకించ నోరుతుమె"

రచనానైపుణి

వశ్యవాక్కగు వరదరాజు యొక్క ద్విపదరచన మతిసర
ళమై, సర్వజన సులభగ్రాహ్యముగ నుండును. కవితా శిల్పమున
కమనీయ రచనా సౌందర్యమున, నిది రంగనాథ రామాయణ
మునకే విధమునను దీసిపోదు – నన్నయభట్టారకునివలె వరద
రాజు సంస్కృతాంధ్ర భాషాశైలి బహుప్రసన్నత గలది. సం
స్కృత సమాసరచన వర్ణనల యందే వరదరాజు చేయును.

కాంచన దళరత్న కందళకర్ణి
కాంచిత కమలవనాభి శోభితము
మకరంద రసలోల మదచంచరీక
నికర గాయన గాన నిబిడీ కృతంబు
శౌనకాదిమ మహా సంయమి శ్రేష్ఠ
మానితాశ్రమ లసమాన కూలంబు
మానిత సురత సంభ్రమ రణదివిజ
మీనేక్షణా మణీ మేఖలారవము
కలితలతా డోలికాలోల మూని
కులకన్యకాతులాకోటిస్వనంబు
పనస రసాల రంభానారికేళ
తినిశక్రముకవరోత్కీర్ణ రోదంబు
వారికేళీలోల వైమానికాభి
సారికావీక్షామృషా మీనబలము
యాజన హోమధూమా కాండజలద
రాజకాచ్ఛన్న తరంగ మాలికము
కారండవమరాళికాప్లవీభూత
గౌర సారస పరాగ ప్రపంచంబు,

తెనుఁగుశైలికి ద్విపద రచనలో నుండెడి యవకాశము లను కవి పూర్తిగ వినియోగించు కొన్నాఁడు. ఏ ద్విపద కాద్వి పద విడివడి నట్లుగ రచించుట, యేగాక, పాదాంతమున నను ప్రాసముల నుపయోగించి, చదువరుల చెవులకింపు నింపినాఁడు. ఒక్కొక విభక్తి ప్రత్యయముతోడనే ద్విపదలు విస్తరింపఁజేసి ననునవి విసువుపుట్టింపవు ఉదాహరణము. శ్రీమించురత్నకిరీ టంబుతోడ, అనునది 12 పంక్తుల వఱకు నడచినది. భరతుఁడు చేసిన శపథములు షష్ఠీవిభక్తిలో.

" ఇదినేఁదలంచిన నినమండలంబునె
నెదిరిచూడఁగ నిష్ఠుఁడేఁగెడి గతికి
నిదురించు నావు దన్నినవానిగతికి " అయోధ్య-7260

అనునిట్టిపంక్తులు నూఱుగలవు.

భరతునికి రాజనీతి బోధించుపట్ల రఱిఁతె, నేయుదువె మొదలగు ప్రశ్నార్థక క్రియలతో 250 పంక్తులు గలవు. ఇట్ల య్యీనుచదువువాని కేపాటి వాచకతయున్న నవి చదువవలయు ననియే యుండునుగాని చర్విత చర్వణముగా నున్నట్లు కన్పట్టవు.

తెనుఁగురచనకు మచ్చుతునక

" రవిలేనిదినము సారథిలేని రథము
కవిలేనికీర్తి యంకము లేనిపోటు
ప్రతిలేనివాదు తీర్పరిలేనిసేన
ధ్వనిలేనితెగువ కూరిమిలేనిచెలిమి
దొరలేనిసీమ చంద్రుఁడులేనిరాత్రి
తరిలేనిసంధ్య మంత్రములేనిజపము

సతిలేనిగృహము వాసనలేనివూవు
భృతిలేనికొలువు కోయిలలేనివనము
శ్రుతిలేనిపాట శూరులులేనికోట
కథలేనిరచన నిల్కడలేనిమాట ”

ఇది శ్రవ్యకావ్యమేయైనను, వరదరాజు సహజప్రతిభా విశేషముఁజూపి దృశ్యకావ్యములైన నాటకముల యందువలె, ఇందలి పాత్రలను సజీవములై నట్లు చిత్రించినాఁడు. అందు ముఖ్యముగ సీతా, రామలక్ష్మణ భరత సంవాదము లెంతయు రసపూరితములై ప్రజాసామాన్యమును, పండితలోకమును గాకే విధముగ రంజింపఁ జేయుచున్నవి.

మూలగ్రంథము “పార్శ్వగేయోచమధురమ్” అని ప్రఖ్యాతివహించినది గావున పాటగా పాడుట కనువగునట్లుగా ద్విపదలో దీనిని రచియించుట విశేషము. ద్విపద మధురకవితా శాఖకుఁ జెందినది. సంస్కృతమున మధుర మధురాక్షరములతో వాల్మీకి కోకిల రామాయణము గానము చేసినట్లు వరదరాజు మధురకవితా శాఖపై, దేశభాషలలో మధురాతి మధురమగు తెనుగులో నీకావ్యము కంఠమెత్తి గానమొనర్చినాఁడు. కథ రామకథ, కవి రాజకవి. కృతి ఐహికాముష్మికద్విపదహేతువగు ద్విపద, కావున తెనుగువారన్ని విధముల దీని నాదరింపఁ దగినది. ఇందలి కవితా విశేషములను గ్రహింపవలెనన్న, గ్రంథమంతయుఁ బూర్తిగ ముద్రణభాగ్యము నందవలెను. ప్రస్తుతమీ రెండు కాండములను ముద్రించి, ఆంధ్రమహా జనులకు వరదరాజ కవితా

మృతమునుఁ జవి చూపించిన శ్రీతంజావూరి శరభోజీ సరస్వతీ పుస్తక భాండాగారము వారి నాంధ్ర విద్వల్లోకమెంతయో ప్రశంసింప వలసియున్నది.

తక్కిన గ్రంథభాగములుకూడ త్వరలో ప్రకటింపఁజేయు భార మాంధ్ర మహాజనులపై నిలిచియున్నది.

ఈ మహా గ్రంథమునకిదియే ప్రథమ ముద్రణము. ఇంతే కాక, ఏకైకప్రతి సహాయముగ జరిగినగ్రంథ సంస్కరణము మూలమున నిండెన్నియేని లోపములుండవచ్చును. అచ్చుతప్పులను సాధ్యమగు నంతవఱకు సవరించితిని. ఇంకను నచ్చటచ్చట నిలిచియుండవచ్చును. వానిని సవరించి చదువుకొందురుగాక యని ప్రాజ్ఞులకు విన్నవించుచున్నాను.

ఇట్టి గ్రంథమునకు సంపాదకత్వము వహించుటకు నాకనుమతి నొసఁగిన మదరాసు విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక వర్గమువారికి నామనఃపూర్వక కృతజ్ఞతాపూర్వక నమస్కారము లర్పించుచున్నాఁడను. ఈ గ్రంథముద్రణ ప్రారంభము నుండియు నత్యంతశ్రద్ధవహించి, మూలతాళపత్ర ప్రతినొసంగి, సంస్కరించుటకు ననుకూల పరిస్థితులను గల్పించి నన్ననేక విధముల ప్రోత్సహించిన, తంజావూరి పుస్తక భాండాగార గౌరవకార్య దర్శులు శ్రీ యస్. గోపాలకృష్ణారి సహృదయత్వమును, నాదరాభిమానములను నేనెన్నఁడును మఱువఁజాలను. వారికి నాహృదయపూర్వక కృతజ్ఞత.

అచ్చు మొదలిడిన నాఁటనుండి యామూలాగ్రముగ మూలతాళ పత్రప్రతితో దీనిని పరిశీలించి, ప్రూఫులు దిద్దుట యందును గ్రంథ సంస్కరణమునందును నాకు చేదోడువాదోడు గానున్న చిరంజీవి శివసుందరేశ్వరరావునకు నాయాశీస్సులు

గ్రంథరత్నమగు నీకృతి, రత్నము ముద్రాక్షరశాలలో ముద్రితమగుట సమంజసమేగదా! ముద్రణమును సకాలములో నింతచక్కఁగ సంతరించిన మదరాసు రత్నము ముద్రాక్షర శాలవారికి నాధన్యవాదములు.

ఇతిశివమ్.

స్వాతంత్ర్యదినము
15-8-50

ఇట్లు
విద్యారత్న ;
నిడుదవోలు వేంకటరావు ఎం. ఏ,
మదరాసు విశ్వవిద్యాలయాంధ్ర
శాఖాధ్యక్షుఁడు

తప్పొప్పులపట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
24	585	వుంజూడ	వుఁజూడ
35	847	పుప్వు	పువ్వు
46	1101	పువ్యు	పువ్వు
47	1129	వేరెఁగిం	వేరెఱిఁగిం
50	(వేరు)	శ్రీరాయా	శ్రీరామా
52	1257	బాగ్యముల్	భాగ్యముల్
72	1752	తొడ	తోడ
74	1793	యెసేని	యెస్నేని
75	1807	టఁజెసి	టఁచేసి
	1825	యాగంబొ సాగనీక	యాగంబొనర్చెదనసు... .. దైత్యులుసాగనీక
76	1844	సంతోమంబు	తోషంబు
77	1857	సాఁక	సోఁక
	1867	అక్షోహాణి	అక్షోహిణి
78	1880	పరికీఁపం	పరికింపఁ
	96	వెర్తు	వేర్తు
103	2488	వీచొపు	వీచోపు
212	5130	సేసితివో	సేసితివొ
213	5155	నకుకీఁగీర్తి	నకుఁగీర్తి
232	5584	విసయ	వినయ
235	5682	నెయెడ	నేయెడ
	87	కొపించి	కోపించి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
237	5730స	ఁడో	సంతో
238	5759	సున్నవు	సున్నపు
239	5779	సాఁకొర్చి	సోఁకోర్చి
240	5808	గాంచమణి	గాంచనమణి
245	43	సహనాసు	సహవాసు
	52	క్రోధంబు	క్రోధంబు
246	58	గాంభిర్య	గాంభీర్య
250	167	దఱువిని	దఱనువిని
	172	మొప్ప	మొప్పఁ
253	240	యిప్పుడె	యప్పుడె
256	309	యొసంగి	యొసఁగి
261	444	తెల్వంగ	తెల్పంగ
262	461	యుండ	యండ
265	547	నంబువు	నంబవు
266	549	సన్నిది	సన్నిధి
	556	గావింప	గావింప
268	608	యొసంగె	యొసఁగు
269	638	విన్నఁచాలుగన	విన్నఁజాలున
	641	నీకిత	నీకింత
	643	పూఁబొణి	పూఁబోణి
270	658	నెటింగింప	నెటిఁగింప
273	739	రాని	చాని
	744	నేయిదుమొ	నేయుదుమొ
274	756	దలంపుని	దలంపుమి
275	787	గర్తయ్యో	గర్తయ్యు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
276	808	అశ్వినీ	అశ్వినీ
	813	శత్రుఘ్ను	శత్రుఘ్ను.
277	827	కాతేని	కాదేని
278	849	య్యిది	నెయ్యిది
	864	యుద్ధమి	యుద్ధము
279	885	మఱచితివే మొ	మఱచితివే మొ
		మగుతురె.	మఱతురె
280	902	గైకొను	గైకోను
281	933	దొరుకొల	దోరుకొల
287	1071	జూడంగ	జూడఁగ
293	1214	దెయోయని	దెయియని
314	1735	వెనకకు	వెనకు
323	1972	మేరుగ లు	మెదురులు
328	2100	ప్రొద్దె	ప్రొద్దె
358	3307	దెయెమేర	దేమేర
493	3363	దేతెర	దేతేర
384	3432	నొసఁగి	నొసఁగి
415	4198	వకతుఁడై	వంతుఁడై
429	4530	నీధిలో	పీఠిలో
451	5059	గూహుఁడు	గుహుఁడు
453	5097	తనవునం	తనువునం
464	5366	భాధ	బాధ
482	5815	తల్లిలోడ	తోడ
484	5857	రొక్క-	రొక్క
486	5909	తాడము	తాడనము

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
489	975	నొర్వ	నోర్వ
492	6452	యయ్యై	యయై
507	6420	చుఁయ	చుఁదా
515	6612	జాలంగ....పశ్చమ	జీలంగ....పశ్చిమ
		మాహా	మహా
535	7095	యుదు	సేయుదు
569	7932	ముఁ	మున
577	8113	దగుసెక	దగుసేయుఁక
587	8368	గాక	జోక
621	9 9ర	పనిని	పనిగొని
624	9274	నర	భర
655	10011	దేశికకుంద్రార	దేశికుఁడైనయట్టి
685	10705	టూఢ్రి	టూఢ్రీ

విషయానుక్రమణిక

బాలకాండము

విషయము	పుట
ఇష్టదేవతాస్తుతి	1
గ్రంథరచనోద్దేశము	3
స్వప్నవృత్తాంతము	4
కవివంశవర్ణనము	7
సంక్షేపరామాయణము	10
కథారంభము	34
అయోధ్యాపురవర్ణనము	35
దశరథుని రాజ్యపాలనము	37
మంత్రి వర్ణన	39
దశరథుఁడు పుత్రకామేష్టిఁ జేయ యత్నించుట	40
ఋష్యశృంగుని కథ	43
పుత్రకామేష్టి	54
దశరథుం డశ్వమేధయాగము చేయుట	57
దేవతలు బ్రహ్మతో సంభాషించుట	62
దేవతల ప్రార్థనమున విష్ణువు మనుష్యావతారమెత్తుట	63
దశరథునకుఁ బ్రాజాపత్యపురుషుఁడు పాయసము నిచ్చుట	66
దేవతలయంశముల వానరాదులు పుట్టుట	68
శ్రీమద్రామచంద్రావతారి ఘట్టము	69
దశరథునికడకు విశ్వామిత్రుఁడు వచ్చుట	73
రామునిఁ దనతోఁగూడఁ బంపుమని విశ్వామిత్రుఁడు దశరథునడుగుట	75
విశ్వామిత్రునివెంట రాముని బంపుటకు దశరథుఁడు చింతించుట	77
వసిష్ఠుఁడు విశ్వామిత్రునిమహిమ రాజునకుఁ జెప్పుట	80
రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట నరుగుట	83
విశ్వామిత్రుఁడు రామునకు బలాతిబలలను విద్యల నిచ్చుట	85

విషయము	పుట
అంగదేశవృత్తాంతము రామలక్ష్మణులకు విశ్వామిత్రుడు చెప్పుట	87
మలయ కరూశదేశవృత్తాంతము	88
తాటకావృత్తాంతము	91
తాటకావధ	92
రామునకు విశ్వామిత్రుడు దివ్యాస్త్రము లిచ్చుట	98
ఉపసంహారముల రాముని కుపదేశించుట	100
వామనమూర్తి చరితము	102
రామాదులు సిద్ధాశ్రమమును జేరుట	105
రాముడు మారీచాది రాక్షసుల జయించుట	106
కుశ కుశనాభులవృత్తాంతము	112
బ్రహ్మదత్తుని చరిత్రము	117
విశ్వామిత్ర కౌశికీనదుల వృత్తాంతము	118
గంగాపార్వతుల జన్మవృత్తాంతము	121
కుమారస్వామి జననము	123
సగరచక్రవర్తి చరిత్రము	125
భగీరథుడు గంగకై తపంబొనర్చుట	133
గంగావతరణము	134
బ్రహ్మ భగీరథునికడకు వచ్చుట	139
విశాలాపుర వృత్తాంతము	140
పాలసముద్రమునుమథించుట	141
ధన్వంతరి పుట్టుట	142
పుత్రశోకాతురయైన దితి తపంబుచేయుట	144
సప్తమరుత్తుల చరిత్రము	146
విశాలపురవృత్తాంతము	147
అహల్యావృత్తాంతము	150
రాముడహల్యకు శాపవిముక్తి సమగ్రహించుట	152
రామాదులు మిథిలం జేరుట	154
కౌశికుండు రామలక్ష్మణులవృత్తాంతము జనకునకుం జెప్పుట	156

విషయము	పుట
విశ్వామిత్ర చరిత్రము	158
కామధేనువు నిమ్మని విశ్వామిత్రుండు వసిష్ఠునడుగుట	161
కామధేనువు విశ్వామిత్రుబలంబులం దునుమాడుట	164
విశ్వామిత్రుండు తపంబున కరుగుట	168
విశ్వామిత్రుండు వసిష్ఠునిపై దండువెడలుట	169
విశ్వామిత్రుండు రాజర్షియగుట	171
త్రిశంకుని చరిత్ర	172
వసిష్ఠపుత్రులు త్రిశంకుని నిరాకరించుట	173
త్రిశంకునిమిత్తము విశ్వామిత్రుండు యజ్ఞప్రయత్నముచేయుట	175
త్రిశంకువుకొఱకు విశ్వామిత్రుండు స్వర్గమును నిర్మించుట	177
శునశ్శేపు నంబరీషుండు పశువుగాఁ గొనుట	180
విశ్వామిత్రుండు మహర్షియగుట	188
మేనక విశ్వామిత్రుకడకు వచ్చుట	188
విశ్వామిత్రుండు రంభను శపించుట	191
విశ్వామిత్రుండు బ్రహ్మర్షియగు విధము	192
శివధనుఃప్రభావమును జనకుఁడు చెప్పుట	197
రామచంద్రుండు శివునివిల్లు విఱచుట	199
జనకభూపతి యయోధ్యకు దూతలఁబంపుట	202
దశరథుండు మిథిలాపురికింబోవుట	205
ఇక్ష్వాకువంశక్రమమును వసిష్ఠుఁడు జనకునకిఁ జెప్పుట	208
జనకుండు వసిష్ఠునితోఁ దనవంశక్రమమునుజెప్పుట	217
దశరథుఁడు గోదానాదులు చేయుట	217
సీతాకళ్యాణము	218
దశరథాదు లయోధ్యకుఁబోవుట	227
పరశురామ సందర్శనము	229
శ్రీరాముని పరశురాముఁడు తిరస్కరించుట	230
పరశురాముని గర్వభంగము	234
దశరథాదు లయోధ్య కరుగుట	237

విషయము	పుట
గద్య	240
ఫలస్తుతి	241

అయోధ్యాకాండము

రామగుణవర్ణనము	244
దశరథుఁడు ప్రజలతో రామాభిషేకవిషయమును ముచ్చటించుట	249
పట్టాభిషేకమునకు వలయు వస్తువులం కూర్చుట	252
దశరథుఁడు రాము నభిషేకమునకుఁ బ్రోత్సాహపఱచుట	257
వసిష్ఠుండు రాము నుపవాస ముండుమని చెప్పుట	263
రామపట్టాభిషేక ప్రయత్నము	265
కైకకు మంథర గురోధనము చేయుట	267
దశరథుఁడు కైకేయిని జూడవచ్చుట	284
కైకేయి దశరథుని వరములడుగుట	290
కైకమాటలకు దశరథుండు శోకించుట	292
దశరథుండు పరితాపమునొంది శోకించుట	304
రాజు రాము నడవికిం బంప నిశ్చయించుట	308
సుమంత్రప్రేరితుండై శ్రీరాముఁడు కైకేయి కడకు వచ్చుట	319
రాముఁడు తండ్రియొద్దకు వచ్చుట	321
కైక రామునితోఁ దన యభిప్రాయమును జెప్పుట	324
కైకతో రాముఁ డడవికి బోయెదనని చెప్పుట	329
కౌసల్యతో నడవికిఁ బోయెదనని రాముఁడు చెప్పుట	334
కౌసల్యను లక్ష్మణుఁ డామూఁడించుట	339
లక్ష్మణుని రోషమును రాముఁడు పోగొట్టుట	346
దైవబలముకన్నఁ బురుషకారమే ప్రబలమని లక్ష్మణుండు చెప్పుట	349
రాముఁ డడవులకుంబోవ గౌసల్య యంగీకరించుట	354
కౌసల్య శ్రీరాముని దీవించుట	357
రాముఁడు సీతకడకు వనగమనముఁ జెప్పబోవుట	360
అడవికి రావలదనఁగా సీత కోపమొందుట	363
సీతకు రాముఁడు వనవాసకష్టములఁ జెప్పుట	366

విషయము	పుట
సీతభర్తతో నడవులకు రాక తప్పనని నొక్కిచెప్పుట	369
సీత రాము నాక్షేపించుట	372
రాముఁడు వనములకు రావలదని లక్ష్మణునకుం జెప్పుట	378
రాముఁడు దానములు చేయుట	383
సీతాలక్ష్మణులం దోడ్కొనిపోవ ననుజ్ఞవేఁడ రాముఁడు తండ్రికిడకు బోవుట	389
శ్రీరాముఁడు మరలఁ దండ్రికడకు సెలవు పుచ్చుకొనుట	392
సుమంత్రుండు కైకను నిందించుట	397
సిద్ధార్థుఁడు కైకకు నీతిఁజెప్పుట	405
రామాదులు కైకయిచ్చిన నారచీరలు ధరించుట	407
దశరథుఁడు సీతకు నారచీరలు వలదని కైకనివేఁడుట	410
రాముని వనగమనమునకు దశరథుఁ డనుమతించుట, సుమంత్రుఁడు రథమునుదెచ్చుట	413
రాముఁడు వననివాసమునకుఁ బ్రయాణమగుట	418
రాముని వనగమనమునకై యంతఃపురస్త్రీలు శోకించుట	423
దశరథుని విలాపము	426
కౌసల్య విలపించుట	430
కౌసల్యను సుమిత్ర యూఱడించుట	432
రాముఁడు తనవెంటవచ్చు పౌరుల నూఱడించుట	434
రాముఁడు తమసానదియొడ్డున విశ్రమించుట	438
పౌరులు రామునిఁగానక యయోధ్యకు మరలిపోవుట	441
రామునిగూర్చి పౌరులు దుఃఖించుట	442
వేదశ్రుతి, గోమతు లనునదుల రాముఁడుదాటుట	445
రాముఁడు గంగాతీరముఁజేరుట	447
గుహుఁడు లక్ష్మణునితో సంభాషించుట	452
రాముఁడు గంగనుదాఁటఁ బ్రయత్నించుట	454
సుమంత్రునికిం జెప్పఁదగు సందేశముల రాముండుచెప్పుట	455
రాముఁడు పరితపించుచు లక్ష్మణుని నింటికిఁబొమ్మనుట	462

విషయము	పుట
రాముఁడు భరద్వాజాశ్రమున కరుగుట	466
చిత్రకూటాశ్రమగమనము, యమునానదినిదాటుట	470
రామాదులు వాల్మీకి యాశ్రమమునకుం బోవుట	474
సుమత్రుఁ డయోధ్యఁ జేరుట	478
రామునివార్తల సుమంత్రుఁడు దశరథునకుఁ జెప్పుట	481
కౌసల్య శోకింపఁగా సుమంత్రుఁ డూఱడించుట	487
రామవనవాసమున గూర్చి కౌసల్య భర్తతోఁ జెప్పి దుఃఖించుట	489
దశరథుఁడు మూర్ఛపోవుట	491
కౌసల్య భర్తనూఱడించి మన్నింపుమని వేఁడుకొనుట	492
రాజుకౌసల్యతోఁ దాను మున్ను మునికుమారునిం బ్రమాదంబునం జంపినవార్తఁ జెప్పుట	494
దశరథుఁడు రామునిం దలఁచుకొనుచు మ్మతినొందుట	506
రాజపత్నులు దశరథుమృతికై విలపించుట	508
కౌసల్యవిలపించుట	510
రాజపత్నుల విలాపము	511
మార్కండేయులు వసిష్ఠునితో నరాజకమునుజెప్పి వేఁడుట	512
భరతునిఁ దోడ్కొనివచ్చుటకై వసిష్ఠముని దూతలం బంపుట	514
భరతుఁడు తనదుస్స్వప్నమును మిత్రులతో జెప్పుట	517
భరతుఁ డయోధ్యకుఁ బ్రయాణమగుట	520
కైకభరతునితో జరిగిన వృత్తాంతముఁజెప్పి రాజ్యమును బూనుమనుట	527
భరతుండు కైకను నాక్షేపించుట	533
భరతుఁడు కైకను నిందించుట	535
భరతశత్రుఘ్నులు కౌసల్యను జూడఁబోవుట	539
భరతుఁడు శపథములుచేయుట	541
భరతుండు తండ్రికి సంస్కారము చేయుట	547
భరతుండు శ్రాద్ధములఁ జేయుట	550
వసిష్ఠుండు భరతునికి బోధించుట	553
శత్రుఘ్నుఁడు మంథరను శిక్షించుట	,,

విషయము	పుట
భరతుండు రామునియొద్దకుఁబోవ మార్గములు చక్కఁజేయ నాజ్ఞాపించుట	557
వనమార్గమును చక్కఁబఱచుట	559
భరతుండు శోకించుట	561
భరతుఁడు పౌరులతోఁగూడి రామునికడకుఁ బ్రయాణమగుట	562
భరతుఁడు పయనమయిపోయి గంగాతీరంబు చేరుట	564
గుహుఁడు భరతుని సత్కరించుట	568
భరతుని గుహుఁ డూఱడించుట	570
గుహుఁడు భరతునకు రామవిషయిక వృత్తాంతములఁ జెప్పుట	573
రాముఁడు జలము లాహారములుగా గారచెట్టు క్రిందబండుకొనిన వృత్తాంతము గుహుఁడు చెప్పుట	575
సీతయాభరణములలోని బంగరుపొడి గారచెట్టుక్రింద రాలియుండుటకు భరతుఁడు శోకించుట	576
భరతుఁడు భరద్వాజునితో మాటలాడుట	580
భరద్వాజముని భరతాదుల కాతిథ్య మొసఁగుట	583
భరతుఁడు చిత్రకూటమునకుఁ బ్రయాణముచేయుట	594
భరతుఁడు చిత్రకూటప్రాంతవనమును బ్రవేశించుట	596
రాముఁడు పర్వతశృంగారమును సీతకుం జెప్పుట	598
రాముఁడు సీత నుపలాలించుట	601
అడవిమృగములు భయపడి పాఱుటఁజూచి రాముఁడు తమ్ముఁడగు లక్ష్మణుని జూడమనుట	602
రాముండు లక్ష్మణుని కోపమును శాంతినొందించుట	605
భరత శత్రుఘ్నులు గుహాగులును రామాశ్రమమును వెదకుకుట	608
రాముఁడు భరతునిఁ గుశలప్రశ్నముచేయుచు రాజనీతి బోధించుట	613
రామునకు భరతుండు తండ్రిమృతి నెటింగించుట	625
రాముఁడు తండ్రికైశోకించి తర్పణ మొనర్చుట	626
కౌసల్యాదులు రాముని దగ్గరకువచ్చుట	630
భరతుఁడు రాజ్యముఁ గైకొనుమని రాముని వేఁడుట	633

విషయము	పుట
తండ్రియాజ్ఞ శ్రేష్ఠమని రాముఁడు చెప్పుట	635
రాముని రాజ్యమును గ్రహింపుమని మరల భరతుండు ప్రార్థించుచు మాటలాడుట	637
రామునిభరతుఁడు మరల యుక్తియుక్తముగఁ బ్రార్థించుట	642
భరతుఁడు దశరథుఁడు కామమోహితుండని నిందింపఁగా రాముఁడు కాడనిచెప్పుట	645
చార్వాకమతము నవలంబించి జాబాలి రాముని రాజ్యముజేయుమని చెప్పుట	649
జాబాలిమతమును నిరాకరించి రాముఁడు వైదికమతమునుస్థిరపఱచుట	652
వసిష్ఠుడు రామునికోపమును దేర్చి హితముపదేశించి రాజ్యముఁ గొనుమని చెప్పుట	656
వసిష్ఠుఁడు గురుమతమునుం విడినాడరాదని రామునకుఁ జెప్పుట	657
రాముఁడు గురువుమాటకంటెఁ దండ్రిమాటయే శ్రేష్ఠమని చెప్పుట	659
భరతునకు సమాధానముచెప్పి రాముఁ డయోధ్యకుఁ బంపుట	662
భరతుం డయోధ్యం జేరుట	666
భరతుఁ డయోధ్యనుజూచి శోకించుట	669
భరతుఁడు నందిగ్రామమున రామపాదుకలఁ బురస్కరించుకొని రాజ్యమును బాలింపఁబూనుట	672
శ్రీరాముఁడు చిత్రకూటమును విడిచి వేఱొకయాశ్రమముఁ గరుగుట	675
రాముఁ డత్రియాశ్రమముఁ జేరుట	677
సీత యనసూయతోఁ బాతివ్రతధర్మములఁగూర్చి ముచ్చటించుట	680
రాముఁ డత్రియాశ్రమమునుండి దండకారణ్యముకుం బోవుట	683

శుభమస్తు.

శ్రీ రా మా య ణ ము

—: ఇష్టదేవతాస్తుతి :—

శ్రీకరభోగీంద్ర – శిఖరవిహారి
లోకరక్షణకళా – లోకప్రచారి
కలశాంబునిధిరాజ – కన్యాపనోది
అలఘుస త్త్వవిహంగ – హయవరసాది
వేదవేదాంతార్థ – విద్యానువాది
ఆదిమధ్యాంతక్రి – యాపరిచ్ఛేది
నవరత్నమయభూష – ణప్రభావిభాసి
రవికోటిసంకాశ – రమ్యవిభాసి
సకలకల్యాణా – జగ్గుణాకరుఁడు
వికచాబ్జనయనుండు – వేంకటేశ్వరుఁడు 10
ధారుణిపారిజా – తంబుమాకిపుడు
కోరికలెల్లఁజే – కూరుచుంగాత.
అలకనిర్జితభృంగ – అతికృపాపాంగ
అలఘుహేమాభాంగ – అలమేలుమంగ
మాయింటిలోన స – మస్తశోభనవి
ధాయినియగుచు ని – త్యమునుండుఁగాత.
వీణాంకుశాభయ – వికచారవింద
పాణి ఘనశ్రోణి – భ్రమదికానీల
వేణి కోకిలవాణి – వినుతగీర్వాణి
వాణి మజ్జిహ్వపై – వసియించుఁగాత. 20

ధన్యమానసుఁడు నూ – త్రవతీవిలాసి
సైన్యనాయకుఁడు వి – శ్వక్సేనుఁడెపుడు
నేనొనరించు భూ – మిష్టకావ్యంబు
పూనిక నెఱవేర్పు – ఁబూటయౌఁగాత.
శేముషీకలనావి – శేషుండు శేషుఁ
డామరస్తుతిశాలి – యండజ మేఁళి
వైనతేయుండు మ – ద్వచనసంగతికి
నానందరసదాత – లవుదుఱుగాత.
లోకపరిత్రాణ – లోలయైవాణి
ఆకసమ్మ్ననుండి – యవనికిదిగఁగ 30
నాదిపాదమ్మ్మున – నవలిద్వితీయ
పాదంబునెడ మెుర – పఁగుసరాఁగిం మ
మాణిక్యమంజీర – మధురస్వనంబు
నాణెమా రామాయ – ణమును భారతము
కావించు వాల్మీకి – కవివర వ్యాస
భావముల్ నాయందు – పనిగొనుఁగాత.
రతిరాజగురుకృపా – రాజితు, విఁత
రతిరాజు యతిరాజ – రాజదాకారు
యతిరాజయోగి మ – దాచార్యచరణ
శతపత్రములు స – హచరములౌఁగాత. 40
పుట్టతేనియ యొండు – పులినభాగమునఁ
బుట్టినయమృతంపు – బుగ్గ యొండనఁగఁ
బరగు రామాయణ – భారతంబులకు
సరససారస్వతా – మృధరసంబులకు
చెవులుజిహ్వాలు చాల – సెలలిచ్చి ధన్య

భవులైన నన్నయ – భట్టాదికవుల
నైపుణి నాకబ్బి – నాకబ్బికావ్య
రూపమై వేంకటేం – ద్రు వరించుఁగాఁత.
తెలియనివెల్ల సు – ధీనిధుల్ దెలుపఁ
దెలిసికొందురుగాని – తెకతెకమీఱు 50
గ్రక్కునం దప్పన – రాదు మీకనుచుఁ
దక్కువారలును కొం – త రచింత్రుగాఁత.
అనుచు నభీష్ట దై – వారాధనంబు
చనువున నుభయభా – షాకావ్యనుతియు
నాచార్యభజనంబు – నన్యాపదేశ
వాచాలతయుఁ జూపి – వెలయునైఖరిని

—: గ్రంథ రచనోద్దేశము :—

నేకధరచియింప – నిహపరసౌఖ్య
నాకల్యఫలము లి – చ్చావిధేయములు
ఏపురాణమొనర్ప – నెల్లపుణ్యముల
తేపయై భవవార్ధి – తీరంబుఁ జేర్చు 60
నేకావ్యముపచింప – నెలమి నాచంద్ర
లోకలోచనకీర్తి – లోకంబునిండు
నేయితిహాస మూ – హించికావింపఁ
గాయంబు శ్రేయోని – కాయమైపోయు
నట్టియాదిమకావ్య – మందమైతేట
వుట్టంగ నవరసం – బులు పిచ్చిలంగ
జల్లిమాటలునప – శబ్దముల్ జజ్జ
టల్లికల్ ప్రావలం – దదుకుఁబల్కులును

పునరు క్తములు వట్టి – పూదెలు కాకుఁ
దెనుఁగు లీఁచలును సం – దిగ్ధముల్ ప్రాలు 70
మాలికల్ కటువులే – మఱుపులు కొసరు
లాలంబములు వెట్టి – యతకడంబులును
చాయ లెత్తుట లర్థ – చౌర్యముల్ పెట్టు
బాయలులేక ల – క్షణసమ్మతముగ
నందమై సుకవులౌ – రాయన చెవుల
విందుగాఁ గపురంబు – వెదచల్లినట్లు
ధ్వనులు వ్యంగ్యములు విం – తలు వాసనలును
మినుకులు జిగిఁ; – మెరవడుల్ జాతి
వా ర్తలు నుపమలు – వర్ణనాంశములు
మూ ర్తిమద్వాక్యముల్ – ముద్దులుచూప 80
నొకమాటకన్న వే – ఱొకమాటవింత
యొకపాదమునకన్న – నొకపాదమొఱపు
నొకదళంబునకన్న – నొకదళంబంద
మొకయు త్తరము మించ – నొకయు త్తరంబు
వెలయంగ ద్విపదఁగా – వింప చి త్తమునఁ
దలఁచి యేనొకశుభో – త్కటదినంబునను

—: స్వప్నవృత్తాంతము :—

సుఖనిద్రితుఁడనైన – చో పూర్వపుణ్య
సఖమైన యొకసుఖ – స్వప్నంబునందు
కలకలనవ్వు చ – క్కనినెమ్మొగంబు
గిలగిలమొరయు బ – ల్కెంపుటందియలు 90

తళతళ మెఱుచు బి – త్తరిఁదాల్చునురము
జలజలచిం(ద్రెంబు – చల్లు వా తెఱయు
మినమినచామన – మిసిమి నెమ్మేను
కనఁగనవెలుఁగు చొ – క్కపుకిరీటంబు
లివలివలాడు మే – లిమికుండలములు
రవరవల్గనువ్రాంచు – రత్నహారములు
నిగనిగల్మను పైఁడి – నిగ్గుచేలంబు
ధగధగలీను సు – దర్శనకరము
చకచకల్గల పాంచ – జన్యంబునమరు
నొకదివ్యమూర్తి నా – యొద్దఁజూఁటి 100
జలదగంభీరని – స్వనముతో నపుడు
పలికెనిట్లని శ్రోత్ర – పర్వంబుఁగాఁగ
నినుమెచ్చివచ్చితి – నీతలంపెఱిఁగి
ననుఁ దిరువేంగళ – నాథుఁగాఁదెలియు
పద్యకావ్యము చేసి – పరమభాగవత
హృద్యచరిత్రంబు – నిచ్చితి మాకు
మంగళ ప్రదమసా – మ్యము శతాధ్యాయి
రంగమాహాత్మ్యంబు – రచియించినాఁపు
మాపేరనిపుడు రా – మాయణద్విపద
యేపుమీఱఁగ రచి – యింపు మింపలర 110
రాజులు సత్కవి – రాజు లందందు
నీజగతీఁదిలఁప – నెందఱోగలరు
రాజవు సత్కవి – రాజవు నీవె
యీజగతిసమా ను – లెవ్వారుగలరు?
కావ్యంబులం దాది – కావ్యంబు సకల

సేవ్యంబు భువనప్ర – సిద్ధంబు సుజన
భాగధేయంబు శో – భనకరం బఖిల
భాగవతానంద – పదవియు నైన
వల్మీకతనయ కా – వ్యసుధారసంబు
కల్మషాపహము భా – గ్యవశంబుచేత
నీకులభించె దీ – ని తెలుంగుచేసి
ఆకల్పమైన వి – ఖ్యాతి గైకొనును.
ద్విపదగావింపుము – తేట తెల్లముగ
నిపుణత శ్రీరాము – ని కథాక్రమంబు
వాలాయమిదియథా – వాల్మీకముగను
చాలసాఁగోర్చి ర – సస్థితుల్ మెఱయ
నీవుగా కితరులు – నేరరుపూని
యేవంవిధంబుగా – గృతినిర్వహింప
నీకవితంబునై – నిర్దోషమగుచు
మాకునంకితము రా – మాయణంబైన
బంగరుపుప్పుల – పరిమళమ్మై పొ
సంగి జాజులును ప్ర – సాదమ్మునట్లు
కరమొప్పు నీవట్ల – కావింపుమనుచు
తిరువెంకటేశుఁ డ – దృశ్యుఁడైనంత.
వేకువ కలగాన – వేడుకయెల్ల
చీకటుల్ విరియింప – చిత్తాంబుజంబు
కడువికసింప మే – ల్కనిప్రభాతమున
దడయక సమయోచి – తక్రియల్ దీర్చి
రాజులుదొరలుఁ బౌ – రాణికుల్ సుకవి
రాజులు మంత్రులు – రసికులుఁగొలువ

గొలువుండి వారిఁ బో - రొక్కాని యబ్బురముఁగ
కలతెఱుంగెల్లను - కలతెఱుంగెల్ల
తెలివిడిగాఁగన - ద్దేవునూ క్తములఁ
దెలుపవారలు ప్రమో - దించి యిట్లనిరి.

—: కవివంశవర్ణనము :—

అవధరింపుము దేవ! అచలితభ క్తి
నవనిఁబెంపొందు నీ - యంతరాజునకు
విహితంబకాదె శ్రీ - వేంకటేశునకు
సహజంబు స్వప్నసా - క్షాత్కారలీల 150
నినకులంబున వేంక - టేశుండు మున్ను
జనియించి తనపుణ్య - చారిత్రమెల్ల
బోయకులంబునం - బుట్టు వాల్మీకి
సేయ నందుబ్రమోద - చిత్తుండుగాక
అర్క-వంశమున నీ - వై జనియించి
తార్క్ష్యగాఁగ నే - తత్కథావిధము
రచియింపుమనియె - శ్రీరామచంద్రునకు
నచలితప్రీతిగ - దా నిజాన్వయుఁడు
తనచరిత్రంబు కీ - ర్తనసేయ వినుట
తనయులచేఁగాదె - తామున్నువినియె 160
నుచితోపయోగ్యమీ - యుత్తమకావ్య
సుచరిత్ర మీవొన - ర్చుట విహితంబు
సామాన్యమే రామ - చంద్రకీర్తనము
లేమేమి పుణ్యంబు - లీవుచేసితివొ
సీతల్లిదండ్రు లె - న్నిభవంబులందు

భూతలంబున నిట్టి – పుత్రుండుగలుగ
నేమేమి నోచిరో – యింతియకాన
యీమేటిపుణ్యంబు – లేలసిద్ధించు
కలియుగరామ – జగద్విదితంబు
తలఁప నీవంశమెం – తకృతార్థమయ్యె 170
శ్రీకరుండై ధరి – త్రీచక్రమేలె
నాకల్పవిఖ్యాతుఁ – డగుచోళవిభుఁడు
ఆకరికాళచో – ళాధీశుకీర్తి
యాకర్ణనీయమి – య్యవని నెయ్యెడల
అతఁడుకావేరిక – ల్లన కట్టఁగట్ట
నతిశయించెను తదీ – యాన్వయమున
పుట్టిన రవివంశ – భూభుజావళికి
కట్టాన్వయుఁబనంగఁ – గలితతేజమున
అందులో తెలుఁగుబి – జ్జానవీవిభుఁడు
కుందేందుమందార – గురుకీర్తిశాలి 180
వార్తగా హత్తుము – వ్వరగండబిరుద
కర్తహాన్నిబ్బర – గండవిక్రముఁడు
వేఁడికిగండండు – వీరాగ్రయాయి
వాఁడికిగండం డ – నార్యదోర్బలుఁడు
లీల బారామండ – లీకరగండ
నాళీకతాటకీ – నారాయణుండు
దళితారి నవలక్ష – దళవిభాళాంక
కలితుండు మీసర – గండసాహసుఁడు
కీర్తిమంతుఁడు పాట – కీపుత్రబిరుద
కర్త బిజ్జలుమహీ – కాంతుండువెలసె, 190

ఆసంతతినిఁబుట్టె – నహితగజేంద్ర
కేసరితాతన – కేసరి యగుచు
కొట్టి చంగఁగఁదోలి – కుటిలారివరుల
మట్టిరంగని దాన – మహిమచే మించె
నిట్టిరంగమటంచు – నెల్లరుఁబొగడ
కట్టరంగఁడుమా – కాంతశేఖరుఁడు
అరాజదేవేంద్రు – నాత్మజుండయ్యె
హరాజభామినీ – హరియగుండు
పరవధూద్రవ్య – చాపల్యదూరుండు
హరిదాసరాజైన – హరిదాసరాజు 200
అంగనాభూషణం – బగు పోచిరాజు
సింగరిరాజన్య – శేఖరసుతను
శాళివై కృష్ణమాం – బను వరియించె
నాలేమతోఁబుట్టు – వగు నోబమాంబ
అర్ధశ్రీరంగరా – యలు నాల్గుపూరు
షార్ధములొగలుగ క – ల్యాణమై మించె
ఆయశోనిధిసుతుం – డై రామదేవ
రాయలు మారట – రాముఁడై వెలసె
హరిదాసరాజు కృ – ష్ణాంబయందులను
హరిసుదర్శనమూ ర్తి – యగురామరాజు 210
రాజభగీరథు – రవితేజు వరద
రాజును నిను దాత – రాయనిఁగాంచె,
రచియింపుమీవు శ్రీ – రామాయణంబు
ప్రచురంబుగా తొల్లి – ప్రాచేతసుండు
శ్రీతిమీఁదనుంచుని – ష్టంబు లోక

హితముగా నది దీర - దితరులచేత
అన వాదివాక్యంబు - లౌఁగాక యనుచు
తనకేమి యీ యసా - ధ్యప్రయత్నంబు
కడతేర్పనున్నాఁడె - కా వేంక టేశుఁ
డొడబడి యెపుడు నా - యుల్లంబులోన 220
ఆ దేవునికె భార - మని యే రచించు
నాదికావ్యారంభ - మదియెట్టులనిన

—: సంక్షేపరామాయణము :—

వసుధను త్తమతప - స్స్వాధ్యాయ నిరతు
నసమవాక్చతుర మ - హామునిశ్రేష్ఠు
నారదమౌని యీ - నసము వీక్షించి
కోరి వాల్మీకి పే - రొక్కని యిట్టులనియె.
మునినాథ! యీ లోక - మున నెల్లవారి
మనుకులు గరతలా - మలకముల్ నీకు
నెవ్వండు గుణవంతుఁ - డెవ్వండు శూరు
డెవ్వండు ధర్మజ్ఞుఁ - డెవ్వఁ డుత్తముఁడు 230
తలఁపనెవ్వాఁడు కృ - తజ్ఞుండు నిజము
వలయువాఁడును దృఢ - వ్రతుఁడునెవ్వాఁడు
ఎవ్వాఁడులోకైక - హితుఁడు విద్వాంసుఁ
డెవ్వాఁడునేర్పరి - యెవ్వఁడన్నిటను
కన్నులవిందన - కనుపట్టు నెవ్వఁ
డెన్నఁగైర్యంబుచే - నెసఁగునెవ్వాఁడు
కోపమెవ్వాఁడుఁగై - కొనఁడుతేజమునఁ
జూపట్టునెవ్వఁ డ - సూయ యెవ్వనికి

పొడమ దెవ్వనికోప – మునకు దేవతలు
గడగడవడఁకుచుఁ – గలన నోడుదురు 240
అట్టివాని వచింపుఁ – డడుగఁగవేడ్క–
పుట్టైనాకనఁ బుట్ట – పుట్టు నత్తపసి
యన్న త్రిలోకజ్ఞుఁ – డైననారదుఁడు
యిన్ని హెచ్చుగుణంబు – లెంతైనఁగలవె?
ఇట్టిగుణంబుల – కిరవు దాశరథి
పుట్టె నిక్ష్వాకుభూ – భుజునివంశమున
రాముఁడందురు మనో – రాముండు ధీరుఁ
రాముండు తేజోభి – రాముండు ధైర్య
విభవంబుగలవాఁడు – విజితేంద్రియుండు
త్రిభువనోన్నతుఁడు బు – ద్ధియు సీతి నేర్పు 250
నైశ్వర్యమునునంత – రరిజయస్ఫురిణ
శాశ్వతంబులుగ ని – చ్చలునందువాఁడు
ఎగుభుజంబులవాఁడు – హీనబాహుండు
నగుమోమువాఁడు చిం – దపుమెడవాఁడు
తళుకుఁజెక్కులువెడం – దయురంబుగలిగి
బలువైనవిల్లు చే – బట్టినవాఁడు
కోమరొప్పుమూళియు – నూఁపుఁబత్రులును
నమరులలాటంబు – నడుగులనాభగు
చామననిమ్మేను – చక్కందినంబు
తామరకన్నులు – తనరు నంగములు 260
మంగళాయతన క్రో – మలముఖాంబుజము
రంగైనవాఁడు ధ – ర్మజ్ఞభావసుఁడు
పరమసత్యాత్ముండు – ప్రజలకు నిహముఁ

బరము లీనేర్చు శో – భనకీర్తిశాలి
జ్ఞానాధికుఁడు సర్వ – సముఁడు వశ్యుండు
దీనులఁబోషించు – ధృఢమానసుండు
జగములునిర్మింప – సంరఱ్ఱు సేయ
జగమెల్ల భరియింపఁ – జాలినవాఁడు
రఱ్ఱుకు ండఱ్ఱుల ధ – రాజీవములకు
రఱ్ఱుకుండెప్పుడు ధ – ర్మవిధానమునకు 270
నిజధర్మపాలన – నిపుణుండు మిగుల
స్వజనరఱ్ఱుణమున – సరిలేనివాఁడు
వేదవేదాంగసం – వేది కోదండ
వేదపారగుఁ డస్త్ర – విద్యావినోది
సర్వశాస్త్రార్థ ని – శ్చయసూనసుండు
సర్వజ్ఞుండాత్మవ – శంబగువాఁడు
మఱపెఱుంగనివాఁడు – మనుజులు తనకు
పరిణామమాసింపఁ – బరగెడువాఁడు
వగపెఱుంగఁడు, సాధు – వర్తనవాఁడు
పగయెఱుంగఁడతిప్ర – భావుఁడు త్రిమూఁడు 280
సదయాత్మకుఁడు విచ – క్షుణుఁడు సజ్జనులు
కదిసి పాయక కొల్వఁ – గరమొప్పువాఁడు
జలరాశినదులలో – సరివొత్తుగలియుఁ
గలయికనిబుధ సం – గతిఁ బేర్చువాఁడు
కలిమిగల్గినవాఁడు – ఘనుఁడు పూజ్యుండు
పలుమారుచూడఁ జూ – పట్టినవాఁడు
చక్కనివాఁడు కౌ – సల్యాకుమారుఁ
డెక్కుడుగుణమున – కీరవైనవాఁడు

కడలేనిగుట్టున – కలశాంబురాశి
తొడరుస్థైర్యంబునం – దుహినాచలంబు
గరుడకేతనుఁడు వి – క్రమసమున్నతిని
హరిణాంకుఁ డాలోక – నానందరచన
కదిసి కోపించిన – కాలాగ్నినిభుఁడు
వదలనితాల్మి – సర్వంసహాదేవి
కలిమి నుదారవై – ఖర్జూహయవాహుఁ
డలఘుస త్త్వమున రెం – డవ ధర్మమూ ర్తి
దశరథాత్మజుఁడు స – త్యపరాక్రముండు
దశరథరాజనం – దనుల శ్రేష్ఠుండు
ఉ త్తమసుగుణసం – యుక్తుఁ డా రాము
వృ త్తంబు దశరథో – ర్వీజాని యరసి
ధరణిజనాళి చి – త్తముల సమ్మతము
పరికించి యువరాజ – పట్టంబుగట్ట
నాలోచనముచేసి – యప్పుడయోధ్య
చాలఁగాంగై సేము – చందంబుచూచి
వోవక మందర – యుపదేశ మొసఁగ
నావేళ విభుదేవి – యైన కైకేయి
వరము వేఁడిన ధర్మ – వ్రమహాపాశ
పరివృతుండై కైక – పట్టిని భరతుఁ
బట్టంబుగట్టను – పట్టి శ్రీరాముఁ
గట్టడితనమునఁ – గానలకనుప
వరమిచ్చుటయు తండ్రి – వచనంబుచేసి
విరచితస్నేహుఁ డి – వినయభూషణుఁడు
అనుఁగుఁదమ్ముఁడు సుమి – త్రానందకరుఁడు

ఘనుఁడు లక్ష్మణుఁడును – కల్యాణి సీత
దేవమాయోపము – దేవేరి వెంట
రా వనంబునకేఁగె – రాముచంద్రుండు
సర్వలక్షణగుణ – సంపన్నశీల
సర్వమంగళపుణ్య – సాధ్వి యా సీత
ప్రాణముప్రాణమై – హరిణాంకు వెంటి
రాణించు రోహిణీ – రమణిచందమున 320
ననుసరింపగ పోరు – లందఱు వెంటఁ
జనుదేర దశరథ – జనపతిరాఁగ
శృంగిబేరపురంబుఁ – జేరి యెల్లఁ అను
గంగాతటంబున – కనురామికదలి
గుహుఁ డోడగడప ము – గ్గురు నేరుఁదాఁటి
బహుళవనంబునఁ – బాదచారమున
నేరులునడవుల – నేకముల్ దాఁటి
వారలచ్చట భర – ద్వాజులంగాంచి
యావహాని యనుమతి – నలచిత్రకూట
భూమిధరమున న – ప్పుడు పర్ణశాల 330
తమ్ముఁడు గట్టినం – దరుణియుండగను
సమ్మతిశ్రీరామ – చంద్రుండు నిలిచె,
తనయులంబెడఁబాసి – దశరథవిభుఁడు
ఘనమైన పుత్రశో – కమునసీల్గుటయు
భరతుండుతండ్రికి – పరలోకవిధులు
స్థిరభక్తిఁజేసి వ – స్థిష్ఠుడౌ తన
మునులుప్రార్థింప రా – మునిఁదోడితెత్తు
తనతోటిరాజ్యమి – త్తరిసని కదలి

చిత్రకూటనగంబు – చేరిరాఘవుఁ ప
విత్రపాదములు భా – వించిసేవించి
రమ్మని ప్రార్థింప – రఘువీరుఁ డాద
రమ్మున పితృవాక్య – రక్షణశాలి
ఊరడింపుచు పర – మోదారుఁడతి కృ
పారూఢమై తన – పాదుకాద్వయము
పాలించుకొమ్మన – భరతుండు మఱలి
ధీలాలితుండు నం – దిగ్రామమునను
అన్నసేమము పున – రాగమనంబు
మన్నించి యాత్మలో – మఱువకయుండె.
రామలక్ష్మణులు ధ – రాతనూజాత
యామేరనుండక – యవ్వలఁగదలి
దండకారణ్యంబు – దరియు విరాధు
డుండి యచ్చట రాము – నుగ్రబాణముల
మృతినొందె శరభంగు – నీక్షించిరాముఁ
డతనివీడ్కొని సుతీ – క్ష్ణాశ్రమంబునకు
జని యగస్త్యమునియా – శ్రమముదర్శించి
జననాయకుం డగ – స్త్యప్రభృతఁగాంచి
అలయగస్త్యునిచేత – నైంద్రమైనట్టి
యలఘుకోదండంబు – నక్షయాస్త్రముల
కవదానలు నిశాత – ఖడ్గంబు నందు
ప్రవిమలదండకా – రణ్యవాసులకు
మునులకు నభయమి – మ్మలనిచ్చి యెల్ల
దనుజులందునుమ సం – ధాఘూఢిఘ్నుని
అగ్నిసమానమ – హాస్త్రసాధ్వ

సాగ్నులంజల్లార్చి – యులరుచున్నంత
పాపంబుదలంచి శూ – ర్పనఖవచ్చుటయు
నాపాలఁతినిఁబట్టి – యాజ్ఞసేయింప
నది విరూపంబుతో – నడలుచుఁబోయి
విది తమ్ముపెకలించు – విధమునందెలుప
ఖరదూషణాదులు – కదనంబుఁజేసి
మఱల కొక్క-ముహూర్త – మాత్రంబులోన 370
పదునాల్గువేవురుం – బడిరిశ్రీరాము
పదనుటమ్ములచే సు – పర్వులుపొగడ
అదిచుప్పనాతిచే – నరసి రావణుఁడు
మదిఁగొల్చిమారీచు – మాటలువినక
అతనిఁదోడ్కొ-ని దండ – కారణ్యమునకు
జతగూడివచ్చి యా – చాయ మారీచు
మాయామృగంబు గ – మ్మాయన్నయట్లు
సేయనాతఁడురఘు – శ్రేష్ఠుబేల్పఱచి
లక్ష్మణు వంచించి – లంకావిభుండు
లక్ష్మీసమాన ని – లాసుతబలిమి 380
జెఱపట్టుకొనిపోవ – సీతావరుండు
సరగున తమపర్ణ – శాలకువచ్చి
తమ్ముఁడుదాను సీ – తనుఁగానలేక
నుమ్మలికింపుచు – నల్లంబులోన
వనముల వెంబడి – వచ్చి యచ్చోట
దనుజేంద్రహేతిచే – ధరణి(పై)ద్రెల్లి)
యున్నజటాయువు – సూక్తులచేత
విన్నవారైరి త – ద్వృంత్తాంత మెల్ల

కామిని తెఱఁగుఁబై – కార్యంబు దెలివి
రామకార్యార్థక – ల్యాణముల్ నుడువ 390
శోకించి రఘుపతి – శూరుఁ బక్షీంద్రుఁ
జోసి యు త్తర – శ్రీలాచరించె (?)
విశినభూముల సీత – వెదకుచువచ్చి
యపుడొకచో వికృ – తాకారుఁడైన
భయదవిగ్రహుని క – బంధునిఁగాంచి
జయశాలి యొక దివ్య – శరమునం దునిమి
అతనినింద్రునివీటి – కనిచి తదూర్ధ్వ
గతములౌ కోనలఁ – గానలయందు
జాయనువెదకుచు – శబరియున్నెడకు
బోయి యా వనితచేఁ – బూజలుగాంచి 400
పంపాతటంబునఁ – బవనూనతనయు
సంపూర్ణజవస త్త్వ – శాలిఁజేపట్టి
యతఁడు దెల్పినరీతి – నర్కతనూజు
క్షితిపతి పహ్నిసా – క్షిగఁజెల్మిసేసి
ధరణిజ తెఱఁగుఖే – దమునంది యామె
చెఱఁగున భూషణ – శ్రేణివెచుటయు
విినయునుఁగనియు ని – వ్వెఱనొంది రామ
జనపతి వాలిని – సమయింతుననుచు
ప్రతినచేసిన మహా – బాహుస త్త్వంబు
మతి నమ్మలేక రా – మన్నపాలుకునకు
ననసూతి బలుగొండ – కెనయైనయట్టి 410
ఘనమైన దుందుభి – కాయంబుఁజూపఁ
గోమలంబైన యం – గుష్ఠాంచలమునఁ
2

దా మీఁట నదిగూలె – దశయోజనములు
సుగ్రీవునమ్మమి – చూచి శ్రీరాముఁ
డుగ్రసాయకమేర్చి – యొక్కట వింట
సంధించి యేసిన – స ప్తసాలములు
బంధురగతి ద్రుంచె – పర్వతంబొకటి ,
చొచ్చియవ్వలదూరి – క్ష్మోణిలోనాఁటి
వచ్చెఁగ్రమ్మర రఘు – వరుతూణమునకు 420
నదిచూచి యలరొందు – నగచరవిభుని
కదనంబు వాలితోఁ – గావింపుమనుచుఁ
బనిచిన నాతండు – పర్వతగుహలఁ
దనగర్జితమునిండ – దరసి కిష్కింధ
చెంతనిల్చిన వాలి – చీరికిఁగొనక
యెంతయునెదురుగా – నేతేఱఁ దార
వలదన్నవినక గ – ర్వమున సుగ్రీవుఁ
దలపడిపోరుచో – దశరథాత్మజుఁడు
బలువింటనొకకోలఁ – బడనేయ వాలి
యిలవ్రాలె తారాదు – లెల్ల శోకింప 430
నపుడు కిష్కింధకు – నభిషిక్తుఁజేసి
తపనజుఁబట్టంబు – తాఁగట్టఁబనిచి
వాన కాలముగాన – వలనుగాకునికి
మానవేంద్రుఁడు నిల్చె – మాల్యవద్గిరిని
తరువాత సుగ్రీవుఁ – దమ్మునిచేత
నరపతి పిలిపించ – నాల్గుదిక్కులకు
సీతనువెదకఁబం – చిన కపులెల్ల
నాతతభయభక్తి – నందంద సనిన

దక్షిణంబున మాఱు - తకుమారకుండు
పక్షినాయకుని సం - పాతినింజూచి 440
యతఁడువచ్చినజాడ - నతిజవశక్తి
శతయోజనాయత - జలరాశిదాఁటి
రావణభుజపరా - క్రమపాలితంబు
గావుననమరు లం - కాపట్టణంబు
చొచ్చినల్దిక్కులు - చూచితా వెదకి
యచ్చోనశోకవ - నాంతరసీమ
రామునిఁదలఁచి వి - రాలిఁజింతిలుచు
సామైన యాసీత - చందంబుచూచి
మ్రొక్కితన్నెఱిఁగించి - ముద్రికయిచ్చి
యక్కన్నెతలమిన్న - యందిమిన్నంది 450
వనపాలకులఁగొట్టి - వన మెల్లఁబెఱికి
తనివోకతోరణ - స్తంభముల్ విఱిచి
సారదిరావణుమంత్రి - సుతులనేడ్గురను
దొరలనేవురగొట్టి - తొంపరలాడి
అక్షునిఁబొరిగొని - యలయింద్రజిత్తు
రాక్షసేంద్రుఁడు వంప - బ్రహ్మాస్త్రమేయ
తాఁగట్టువడి ధాత - తనకిచ్చువరము
చేఁగట్టులూడ్చి య - జేయసాహసుఁడు
చిఱుతపగ్గంబుల - చేఁగట్టువడిన
తెఱఁగున లంక భీ - తిదొఱంగికాల్చి 460
సీతసేమముచూచి - సింధువుదాఁటి
యాతటి జాంబవ - దాదులతోడ
కాకుస్థకడకేఁగి - కంటిజానకిని

కైకొమ్మురమ్మనఁ – గాఁగిటఁజేర్చి
హనుమంతు లాలించి – యర్కజముఖులు
వెనుకొనిడెబ్బది – వేల్గపుల్ గొలువ
జలధితీరముచేరి – శరములువఱిసి
జలరాశిగరువంబు – చాయకుండెచ్చి
నలుఁడుసేతువుగట్ట – నలినాప్తకులుఁడు
బలిమితోలంకపై – పాశెంబుడిగ్గి 470
రావణకుంభక – ర్ణప్రముఖులను
కావరంబులుమాన్చి – కలనిలోగెలిచి
శరణుచొచ్చిన విభీ – షణునిఁగారుణ్య
పరతచే లంకకుఁ – బట్టంబుగట్టి
అనలుచే పరిశుద్ధ – యైనజానకిని
వినువీథి నింద్రాది – విబుధులుపొగడ
వరియించెదేవతా – వరమునఁగపుల
మఱులంగ్రబతికించి – మానినితోడ
సైన్యంబుతోడ పు – ష్పకముపై మఱలి
ధన్యాత్ముఁడౌభర – ద్వాజునాశ్రమము 480
నిలిచి పావనిఁబిల్చి – నిజవిజయంబుఁ
దెలుపనంపుటయు నం – దిగ్రామమునకు
నతఁడేఁగి వినిపింప – నలరి యాభరతుఁ
డతిశయప్రీతియై – యపుడెదుర్కొనఁగఁ
దారుణచ్చటికేఁగి – తలముల్లు నార
చీరలునూడ్చి రం – జిల్లఁగైసేసి
ఆస్థ్వనిధి యయో – ధ్యాప్రవేశంబు
చేసి సుమంతవ – సిష్టాదులైన

పరమా ప్తజనులుచేఁ – బట్టాభిషేక
పరమోత్సవమునొంది – ప్రజలఁబాలించి
ధార్మికుఁడై పుష్టిఁ – దనరి సంతుష్టిఁ
బేర్మిగైకొని రోగ – బృందంబునణఁచి
భయములు దుర్భిక్ష – భయములు నగ్ని
భయములుఁదస్కర – భయములు లేమి
భయములు వాతజ – భయములు జంతు
భయములులేక శో – భనమై భవముల
ధనధాన్యపశువ స్తు – తరుణికుమార
కనకభూషణ వాహ – గణములంగలిగి
పతులఁబాసినయట్టి – భామినీమణులు
సుతశోకముల మను – జులునెందులేక
కృతయుగమర్యాద – నెల్లపుణ్యముల
క్షితినెలయంగఁబో – షింపుచు నతఁడు
హయమేధశతకంబు – నయుతగోదాన
నియమముల్మిగులఁబూ – ని చరించిమించి
జనములనేకాద – శసహస్రవర్ష
దినములుపాలించి – దివ్యులుపొగడఁ
గైవల్యమునఁకేఁగుఁ – గావునన్నిట్టి
రావణాహితుబాల – రామాయణంబు
ధరణిసురులు విన్న – ధర్మబోధంబు
నరపతుల్వినిన నా – నారాజ్యములును
వణిజులు వినిన స – వస్తులాభంబు
గుణులుశూద్రులు విన్నఁ – గోరుకోరికలు
గలుగునంచును రామ – కథ బాలకాండ

వలనొప్పనాదికా - వ్యముగ నారదుఁడు
వాల్మీకివేఁడిన - వాక్యరూపముగఁ
దాల్మిసంక్షేపక - థావిధానంబు
వాకొని యమ్మునిఁ - బరుపూజలంది
నాకంబునకు నేఁగె - నారనుఁడపుడు

—: కథారంభము :—

పరమధార్మికుఁడైన - ప్రాచేతసుండు
కరమొప్పుచున్న గం - గానికేతమునఁ 520
తమసమీపమున ను - త్తమసత్వరాశి
దమితసంసారాంధ - తమసయా తమస
నీలంపునిగ్గుల - నిగనిగల్ దేఱి
చాలంగ తేటలై - సరళప్రవాహ
విలసితమాతీర్థ - విభవంబుఁజూచి
కైలనశిష్యునితోడఁ - గీర్తించిపలికె
తాపసో త్తమ! భర - ద్వాజ! చూచితివె!
యీపుణ్యవాహిని - నిదియొక్కఁ జేవు
కలుగనినీట న - కల్మషంబగుచు
నలరె సజ్జనమాన - సాబ్జంబుఁబోలి 530
స్నానంబు సేత మి - చ్చటనీదుచేతఁ
బూను కమండలం - బు ధరిత్రినుంచి
నారచీరలుదెమ్ము - నావుడునట్ల
గా రానతండు వ - ల్కలములొసంగ
వలువలందుక తన - వలసినయెడల
మెలఁగుచోనొక్కభూ - మీరుహాగ్రమున
చంచూపుటంబుతోఁ - జంచుపుగూర్చి

క్రౌంచముల్ కవగూడె – కలకలధ్వనుల
వీనులచొక్కింప – వినితేరిచూచు
మానినాయకుని స – మక్షంబునందు
నొకబోయ కనికరం – బొకయింతలేక
యొకయమ్ముచే క్రౌంచ – మిర్వియ్యగూల
వేసిన నెత్తురుల్ – వెడలవాతెఱను
మూసినకన్నుల – ముద్దయ్యెపడిన
కరుణాసముద్రుఁడా – క్రౌంచంబునందు
తరుశాఖపై క్రౌంచి – తల్లడమంది
పలవరింపుచుపొక్కి – పడితొక్కలార్చి
కలఁగుచుఁగాలూఁదఁ – గానకయొడల
తొగరుదేఱెడుజుట్టు – తో మెఱుఁగెక్కు
పొగరునెమ్మోనితోఁ – బొరలుప్రాణేశుఁ
జూచివందురుచున్న – చోపఱిఁదేరఁ
జూచికిరాతుపై – సోర్వకతఁడు
ఓరినిషాద! నీ – యొడలుర్విమీఁద
నేరదుకొన్నాళ్లు – నిలిచివర్తిలఁగ
నేమికార్యంబుగా – నేసితిక్రీడ
నేమరియున్నట్టి – యీపఱిఁబడఁగఁ
గొంచకనాత్మోలఁ – గొంచఁడ్రెల్లించి
కించనైతివి విలో – కించనోరుతుమె?''
అనియిట్లుశపియింప – నాశాపవాక్య
వినుతాక్షరములొక్క – వృత్తరూపమునఁ
బరగిననాశ్చర్య – పరవశుండగుచు
మరియునుమరియునె – మ్మదిఁజర్చచేసి

తనశిష్యుఁడగు భర – ద్వాజునితోడ
వినుమునితన శాప – వృత్తంబుదెలిపె
మానిషాద/ ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచ మిథునా దేక మవధీఃకామమోహితమ్
ఈ లీలశపియింప – నీశాపవాక్య
మేలకో శ్లోకమై – యెసఁగె నివ్వేళ 570
జంత్రగాత్రములకు – జతగూడె పాడ
తంత్రీలయసమన్వి – తంబయిమించె
ఛందోనిబద్ధమై – చరణముల్ నాల్గు
నందమై యిదివింత – యయ్యెనెమ్మదికి
శోకంబునఁగిరాతుఁ – జూచి తిట్టినను
శ్లోకరూపంబయ్యె – చోద్యమైయునిన
ఆమాటవిని మది – నాభరద్వాజుఁ
డామోదమునునొంది – యదిపఠియించి
యిరువురు నలరొందు – నెడ భరద్వాజుఁ
డురుభక్తిదత్పరా – మోదకంబులను 580
గురునితోఁగ్రుంకిడి – గురుఁడేఁగవెంటఁ
గరమున జలపూర్ణ – కలశంబుదాల్చి
తమయాశ్రమముచేరి – తచ్ఛాపవాక్య
విమలార్థమాత్మభా – వించునవ్వేళ
లోకేశుఁడఖిలైక – లోకనిర్మాత
నాకుసంభవుంజూడ – నలినసంభవుఁడు
వచ్చిననెదురుగా – వచ్చివాల్మీకి
యచ్చపుభక్తితో – నర్ఘ్యపాద్యముల

నొసఁగి యుర్వాసనం – బునిచిన దాన
వసియించి ధాత యూ – వాల్మీకిఁజూచి
యుచితస్థలమునఁగూ – ర్చుండనేమింప
విచలితాత్మకుఁడౌచు – విన్నఁబోవుచును
పాపాత్మనిశపింపఁ – బరుషోక్తి శ్లోక
రూపమైయునికి యూ – క్రోశించిక్రొంచి
విలపంబులకు బోయ – ప్రేటునక్రొంచ
మిలఁగూలె ననన్యాయ – మిటులనివగచి
వగనున్నమునిఁజూచి – వనజసంభవుఁడు
నగుమోముతోడ నా – నతియిచ్చెనపుడు
ఏలయ్యమునినాథ! – యీశాపవాక్య
మూలమై వాణి నీ – ముఖమునని ల్చె
చింతిల్లనేటికి – శ్రీరామచరిత
మంతయునీవు కా – వ్యముగా రచింపు
నారదుం డేతీరు – న వచించె నీకు
నారీతిఁజేయు రా – మాయణరచన
తెలిసియుఁదెలియని – దేవాదిదేవు
లలితచారిత్రలీ – లాస్వరూపగుణులు
రావణాసురముఖ్య – రాక్షసకృత్య
భావముల్సీతాప్ర – భావచర్యలును
నెఱుఁగనివెల్ల నీ – హృదయంబులోన
నెఱుఁగంగనగు నీకు – నెద్దితోఁచినను
సత్యమై యాగమ – చయముచందమున
నిత్యమై నీవాణి – నిలుచునెల్లపుడు
నమ్మనోహరకావ్య – మద్రులు నదులు

నిమ్మహిగలనాళ్ల - కిమ్మయివెలయు
నెన్నాళ్లు భువినుండు - నిమ్మహాకాన్య
మన్నాళ్లు నీవునీ - యవనివర్ధిలుము.
ఆవెన్కయేనుండు - నన్నాళ్లునాదు
క్రీవనుండుము జగ - ద్ధీతవర్తనల
ననుచునంతర్ధాన - మందె పద్మజుఁడు
మునివరుండాశ్చర్య - మునఁ దేలుచుండి 620
తనశిష్యులను భర - ద్వాజాదులైన
మునులెల్ల నాశ్లోక - ము పఠింపుచుండ
వినియిట్టి సమవర్ణ - వృత్తములఁ గూర్చి
తనసేయు కావ్యమం - తయుఁబూనఁదలఁచి
సర్వసంపద్గుణ - సామగ్రిగలుగు
సర్వోన్నతము రామ - చరితమంతయును
వస్తువుగాఁగ భా - వములోననిల్పి
స్వస్తికాసనమున - స్వస్థుఁడై నిలిచి
వారిపూరమ్ములు - వలకేలనంటి
తూఱుపుఁగొనలపొం - దుగదర్భలునిచి 630
అంజలితోఁగూడ - నందువసించి
రంజిల్లుమదిని శ్రీ - రామాయణంబు
గావింపఁదలచి రా - ఘవుల వర్తనము
భావించి దశరథ - పతిచరిత్రంబు
కౌసల్య మున్నగు - కాంతలనడక
లాసన్నమైన రా - మాత్మవర్తనము
నతనితమ్ములజాడ - లాసీతవలని
కతలును వారల - కల లక్షణములు

నగపులు మాటలు - నడుపులుంగ్రియలు
తగవులు హృదయవ - ర్తనములిచ్చలును 640
వనములలో రఘు - వరునిచెయ్యిములు
అనిమిషారాతుల - యూగడంబులును
కరతలామలకంబు - గాఁజూచినట్లు
వరుస జి త్తగువున - ర్వాసినయట్లు
కన్నులఁగట్టిన - కరణిఁజి త్తమున
నన్నియు నొకకోవ - ర్తై గోచరింప
రత్నంబులన్నియు - రాసిగాఁగూర్చు
రత్నాకరంబున - శ్రవణపర్వముగ
ధర్మార్థదము కామ - దము మోక్షదంబు
శర్మదంబును పుణ్య - సారంబుగాఁగ 650
శౌర్యంబు సత్యంబు - సౌమ్యవ ర్తనము
ధైర్యంబు శాంతియు - దాంతియువెలయ
రాముని జననంబు - రఘువీరు వేఁడ
కామించి వచ్చిన - కౌశికస్థితియుఁ
దాటకహరణంబుఁ - దపసిజన్నమున
మేటిరిక్క-సులఁబో - మొటికెల్చుటయు
జనకుజన్నము చూడఁ - జనుచోట గౌత
ముని యహల్యకుశాప - మోక్షమిచ్చుటయు
మిథిలా (పురంబున - మేటిరా)ఘవుఁడు
పృథుశ క్తిహరువిల్లు - పేర్చిత్రుంచుటయు 660
సీతావివాహంబు - సీతతోపురికి
నేతేర భార్గవుం - డెదిరియూఁగుటయు
నతనిభంగము నయో - ధ్యాప్రవేశంబు

శ్రీతిపతి రామాఖి - ఫీకవా ర్తయును
కైకవరంబు బొం - కక దశరథుఁడు
మేకొనియునికియు - (మిథిలాతనూజ)
సౌమిత్రియును వెంటఁ - జనుదేర వెడలు
రాముని భీకరా - రణ్యయాత్రయును
గుహునిఁజూచుటయును - గుహుఁడోడగడప
గహనంబులందులఁ - గడచిపోవుటయుఁ 670
జిత్రకూటనగంబు - చేరిరాఘవుఁడు
తొత్రవై ఖరి పర్ణ - శాలనిల్చుటయుఁ
బురిలోన దశరథ - భూపతి శోక
భరముచే స్వర్గతిఁ - బాటిల్లుటయును
భరతుండు తండ్రికిఁ - బరలోకవిధులు
గరిమఁ జేయుటయు రా - ఘవుఁడోడి తేర
వనులకేఁగఁగభర - ద్వాజుఁడెల్లరకు
వినయవ ర్తనముల - విందొనర్చుటయు
డాసి యాచిత్రకూ - టముమీఁదభరతుఁ
డే సేరఁగని రాము - నీక్షించి (తమదు) 680
పురికి రమ్మనుటయుఁ - బోకరాఘవుఁడు
భరతునకును తన - పాదుకాయుగము
నిచ్చిపొమ్మనుటయు - హితమతి మరలి
వచ్చియాభరతుఁ డు - ర్వరయెల్ల రామ
పాదుకాధీనమై - పరగించి ప్రజల
నేది నందిగ్రామ - మిరవుసేయుటయు
రాముఁడు దండకా - రణ్యంబుచేరి
యామేర మునులకు - నభయమిచ్చుటయు

శరభంగుని సుతీక్ష్ణ - సంయమిఁజూచి
యరిగి యగస్త్యుని - నాశ్రయించుటయు 690
నతఁడొసంగంగ విల్లు - నమ్ములు నసియు
నతిభక్తినంది యు - య్యనుమతంబునను
పంచవటిస్థలిఁ - బర్ణశాలను వ
సించుచున్నెడ వారి - చేత శూర్పనఖ
ముక్కు-నుఁజెవులు-ను - మొదలంటఁబోయి
దుక్కంబుతో ఖర - దూషణాదులకుఁ
దెలుపుటయును వారు - దిక్కయి వచ్చి
చలమున రాఘవా - స్త్రమ్ములచేత
పదునాల్గువేలకా - ల్బలముతోవారు
కదన నీల్గిన దశ - కంధరుండెఱిఁగి 700
మారీచుఁడును తాను - మనుజేశుఁడున్న
యారామమునకేఁగ - నపుడురావణుని
యనుమతినొకమృగ - మై రామచంద్రుఁ
గనుఁబ్రాముటయు వాఁడు - కడతేఱుటయును
రావణుండపుడు ధ - రాతనూజాతఁ
గావరంబున చెఱ - గాఁబట్టుటయును
మరలువేళ జటాయు - మరణంబు వాఁడు
పురికినేఁగి యశోక - భూజంబుక్రింద
సీతనుంచుటయును - శ్రీరామచంద్రుఁ
డాతని వైదేహి - నరసికానమియు 710
వచ్చి జటాయువు - వచనసంగతిని
చిచ్చఱయమ్మున - చేతులుందునిమి
షఱు తెంచునట్టి క - బంధుఁద్రుంచుటయు

హరిణాక్షిశబరిచే – నర్చలందుటయుఁ
బంపాతటంబునఁ – బవమానతనయుఁ
సంపూర్ణజవసత్త్వ – శాలిఁగాంచుటయు
మారుతతనయునా – మతమునం జేరఁ
జేరి సుగ్రీవుతోఁ – జెలిమిఁబూనుటయు
వాలిసుగ్రీవుల – వైరవర్తనము
వాలినిఁగెలుచు స – త్త్వముగనుపింపఁ 720
గడకుఁబో దుందుభి – కాయంబుమోతి
తడయకప్పుడు సప్త – తాళముల్గూల్చి
నమ్మించుటయు భూమ – నాయకుండపుడు
సమ్మతి వాలితో – జగడించుటయును
వాలిఁగూల్చుట రఘు – వరుఁడు కిష్కింధఁ
బాలింప సుగ్రీవుఁ – బతిఁజేయుటయును
వానకాలము మాల్య – వంతంబునందు
తా నిల్చుటయు భానుఁ – తనయు నవ్వెనక
ఁపింపుటయును ధ – రాతనూజాత
నెప్పువానరులచే – నెమకఁబంపుటయు 730
బవనందనుఁడు సం – పాతివాక్యముల
జనమున జలరాశి – చొక్కళించుటయు
సామిరి లంకలోఁ – జానకివెదకి
యేమేరఁగానక – యిచ్చఁగుందుటయు
శోకంబునొంది య – శోకంబుక్రింద
నాకొమ్మవసియింప – నరసిచేరుటయు
వ(రలు నుంగ)రమిచ్చి – వనమెల్లఁబెఱికి
సరగ నక్షాదులఁ – జమరిచైచుటయుఁ

జిట్టకంబుల నింద్ర – జిత్తుచేఁజిక్కి
నెట్టుకయాలంక – నీఱుసేయుటయు 740
మరలి యంబుధిదాఁటి – మనుజేశుఁగాంచి
వరబుద్ధినేఁగంటి – వై దేహి ననుట
రాముఁడేపున వాన – రబలంబుఁబోవ
నామేర జలరాశి – నాక్రమించుటయు
శరణుజొచ్చినవిభీ – షణునకు రాము
నరపతి యభయదా – నంబు సేయుటయుఁ
బ్రాయోపవేశంబు – బడఁగాఁ విజయ
సాయకంబులవార్ధిఁ – జాలఁగ్రోల్చుటయుఁ
గడలిపై సేతువు – గట్టివానరుల
విడియించి యాలంక – వీటిఁబుచ్చుటయు 750
రావణకుంభక – ర్ణవధక్రమంబు
దేవతల్మెచ్చఁబొం – దిన విభీషణుని
పట్టంబుగట్టించి – పావకశిఖల
ముట్టిన జానకి – ముదమురెట్టింప
విబుధానుమతిమున – వేడ్కఁజేపట్టి
సబలుఁడై పుష్పక – స్థలి వసించుటయు
మరలివచ్చుచును రా – మవిభుండు మౌని
వరుఁడగు నాభర – ద్వాజుఁగాంచుటయు
మానవపతి హను – మంతునిఁబిలిచి
పూని నందిగ్రామ – మునకుఁబంపుటయు 760
భరతుఁడెదుర్కొనఁ – బార్థివో త్తములు
పొరిఁబొరి వల్కలం – బులు దొలంగుటయు
సకలభూషణసము – జ్జ్వలులై యయోధ్య

వికసింప మతులు ప్ర – వేశించుటయును
శ్రీ.....భవము
చేరినదొరలఁగై – సేసి పంచుటయు
జగతి తా నేకాద – శసహస్రవర్ష
మగుదినంబులు ప్రజ – నరసిప్రోచుటయు
నడవులకును సీత – నంపుట సీత
కడుపున కుశలవుల్ – గలుగుట యునెడి
కతలమీరుచు నాలు – కాండముల్ గాఁగ
జతగూర్చియేనూరు – సర్గముల్ గలుగ
.....వదినాల్గువేలు
సదమల గ్రంథవి – స్తరమై యెసంగ
నొనరించిపై కథ – లుత్తరకాండ
మునఁజెప్పె వాల్మీకి – మునినాథుఁడపుడు
కుశలవు లత్యంత – కుశలమానసులు
దశరథపౌత్రులు – దార శేముషులు
వచ్చిన నిగమముల్ – వారికినేర్పి
వచ్చినతరవాత – వాల్మీకిమూని
.....లు జతగూడియున్న
కరణులు బుద్ధినై – ఖరులుర క్తియును
రాగశిక్షయుఁజూచి – రామాయణంబు
బాగుగా వారికి – పఠియింపఁజేసె
గాంధర్వ మధుర సం – గతుల వీశియలు
సంధించి గాంధార – షడ్జనిషాద
ధైవత ఋషభ మ – ధ్యమ పంచమములు
తారులు మంద్రమ – ధ్యమతారకముల

వెలయువారలకథ – వినుపింపఁ జూచి
చెలువముల్ నడుపులు – సింగారములునుఁ 790
పలుకులు నాజాను – బాహువుల్ చెవుల
వెలుపాటియురములు – వెడఁదకన్నులును
చూచిమానులువారి – సొబగుశ్రీరాముఁ
జూచి యచ్చునఁదీర్చు – చోద్యమై యుండ
బింబంబు తత్ప్రతి – బింబంబు లటుల
నంబకంబులకు న – త్యానందమెసగ
నున్న వారలచంద – ముర్వీజనంబు
విన్నవించిన రామ – విభుండు హర్షించి
చూచువేడుకనుండు – చో నాశ్రమమున
వాచంయములు వారి – స్వరవిశేషములు 800
విని సభయై కూడి – వికచాననములఁ
గనుదామరల నశ్రు – కణములురాల
నానందములనొంది – యూనయ్య! మేలు!
గానమా సరిసాటి – గాన మెయ్యెడల
రాగమేళన ననురా – గంబులొంది
బాగయ్యెశ్లోకార్ధ – భావంబులనుచు
మెచ్చియందొకమాని – మేలిమిఁగొంచు
లిచ్చెదండెపుగోల – యిచ్చెనొక్కఁడు
.....యి – చ్చెనొకండుదాత
తానయై గోపిచం – దనమిచ్చెనొకఁడు 810
భూపింప వల్కలం – బులొసంగెనొకఁడు
కాషాయవస్త్రముల్ – గప్పెనొక్కఁడు
.....ంగ్గనమోద – మొదనమ్మెను

లిచ్చునీవులకు - వారిచ్చలనలరి
ఆయుష్యమును నితి - హాసముఖ్యంబు
శ్రేయస్కరము - కవిజీవనౌషధము
శ్రుతులసారమ్ము తే - జోలాభకరము
నతులంబునైనరా - మాయణంబిట్లు
వినుపింప నిచ్చలు - విని మునిరాజు
తనవెంటసీతనం - దనులఁదోడ్కొనుచుఁ 820
దమ్ములుగొలువ ర - త్నమయాసనమున
సమ్మతిరాజులు - సచివులనడుమఁ
గొలువున్నశ్రీరాము - కొలువులోపలికిఁ
గళుకువీణెలు పు స్త - కమ్ములు పూని
మునుకొని వచ్చురా - ముని బాలకులనుఁ
గనుఁగొనిలక్ష్మణ ! - కంటివే వీరి
జోడుగూడినయట్టి - శ్రుతులవియ్యంబు
పాడెడుచందంబు - పలుకులందములు
మహనీయరాజకు - మారలక్షణము
లహహా ! నామదికిప్పు - డానందమయ్యె 830
వినుమనికొలువులో - విభులెల్లవినఁగ
జనకుఁడుశ్రీరామ - చంద్రుండువలుక
మునియెచ్చరింప రా - మునికథ సుతులు
వినుపించు తత్కథా - విధమెట్టిదనిన

— కథాప్రారంభము —

మనువంశనృపులచే - మహనీయ్యమగుచు
ననుపమంబయ్యెరా - మాయణరచన

సగరులచేనైన - సాగరంబనఁగఁ
దగునదిలోనైక - ధర్మసాగరము

— అయోధ్యాపుర వర్ణన —

సరయువుపాంతకో - సలదేశమునను
ధరణిఁ జెన్నగునయో - ధ్యాపట్టణంబు 840
నొండ రెండునునైన - యోజనంబులకు
నిండినవెడలుపు - నిండుపండ్రెండు
యోజనంబుల పొడ - వొప్పుపట్టణము
రాజితంబుగమను - ప్రభుండునిర్మించె
రాజమార్గంబులు.....
రాజిల్లుమణిమయ - రంగవల్లికలు
పువ్వుమేల్కట్టుల - బ్బురపుమేడలును
పువ్వులతోఁటలు - భువనేశ్వరములు
మకరకేతనములు - మణిగవాక్షములు
చకచకల్ వెదచల్లు - చంద్రశాలలును 850
కోటలునట్టళ్ళుల్ - కొత్తళంబులును
నీకైనయంగళ్లు - నిబిడయంత్రములు
రం.....లుజబురు
జంగులాశ్వరులుదఁ - చనపుఁజేతులును
నరిభీమతేజంబు - లగుసామజంబు
లరయఁబాయురయంబు - లగుహయంబులును
రత్నసౌధములు కి - రాటయూధములు
రత్నాకరానుశా - రము లగడ్తలును

సావళ్లుఁ బసిఁడిహ - జారముల్ కడల
కావళ్లుఁగాచువి - క్రమవీరభటులుఁ 860
గేళీవనమ్ములుఁ - గృతకాచలములు
బాలికాలంకార - పణ్యవీథులునుఁ
బరపుచప్పరము లు - ప్పరిగెలు సాము
గరుడులు వైభవా - గతవిమానములుఁ
జెఱుకుఁదోఁటలు - మిన్నుచెనకుకోటలును
విరులుఁగదంబముల్ - విలుచుఁ బేటలును
దేవాలయములు భూ - దేవవీథులును
బావుకదుందుభి - ప్రణవఘోషములు
వీణాపణవశంఖ - వేణుమృదంగ
రాణాతిమధురధ్వ - రధ్వానములును 870
నరిమనోదరదంబు - లగునరదములుఁ
బరికింప విక్రమో - ద్భటులైనభటులు
వేదశాస్త్రార్థకో - విదులైనద్విజులు
నాదిరాజనయజ్ఞు - లైనరాజులునుఁ
గలిమిఁగుబేరునిఁ - గైకోనివణిజు
లలరవిప్రులఁగొల్చి - యమరుశూద్రులును
మకరతోరణములు - మహనీయకేతు
నికరముల్‌నిర్మల - నీరదీర్ఘికలు
గోపురంబునుమించు - గోపురంబులును
కోపనానూపుర - కోలాహలంబు 880
నలరొందియింద్రుని - యమరావతియును
జలరుహగర్భుని - సత్యలోకంబు
యుక్తలోకేశ్వరు - నలకాపురంబు

నఖీణశమనసం – యమినీపురంబు
గెలుచునానాగుణ – కీర్తనల్గాంచి
యలరునయోధ్యామ – హాపట్టణంబు

— దశరథుని రాజ్యపాలన —

పాలించుసకలభూ – పాలశేఖరుఁడు
శీలవివేకదా – క్షిణ్యభూషణుఁడు
వరమతియిక్ష్వాకు – వంశవర్ధనుఁడు
స్థిరధైర్యనిధి జితేం – ద్రియుఁ డుదారుండు 890
ధార్మికాగ్రణి దీర్ఘ – దర్శి యత్యంత
నిర్మలచిత్తుండు – నిపుణమానసుఁడు
బలవంతుఁ డతికృపా – పరుఁడు పుణ్యాత్ముఁ
డలఘుకీర్తివినోది – శ్వైశ్వర్యఘనుఁడు
సత్యసంధుఁడు సర్వ – సముఁడర్థులకును
నిత్యదాతత్రికర్మ – నిరతుఁ డుత్తముఁడు
నతిసాహసుండ స – మాధికవైరి
నతరాజిలోకుఁడు – న్నతభుజాబలుఁడు
దశదిశల యశప్ర – తాపముల్ గాంచు
దశరథుండలరునా – ధన్యరాజ్యమున
నప్రసిద్ధుఁడపూజ్యుఁ – డలసమానసుఁడు 900
నప్రయోజకుఁడు న – నాచారపరుఁడు
నపకారి నాస్తికుం – డవివేకి మూర్ఖు
చపలచిత్తుండు దు – ర్జనుఁడు కొండియుఁడు
పాపాత్మకుఁడు మధు – పాని దుర్జనుఁడు
కోపి జాల్మఁడు కృత – ఘ్నుండు కాముకుఁడు

దారిద్ర్యవైరూప - ధరుఁడు కురూపి
జారుండు చోరుఁ డ - జ్ఞాని లోభియును
వెదకినలేక కో - విదులు ధార్మికులు
సదయాత్మకులు సత్య - సంధు లాఢ్యులును 910
బరమపుణ్యులుఁ గీ ర్తి - పరులు కారుణ్య
నిరతులు నిజకార్య - నిర్వాహకులును
నన్యోన్యహితులు ద - యాళువుల్ సుజన
మాన్యులు సకలస - మ్మతులు ధీరులును
నుపకారులును, వైభ - వోన్నతుల్ వీత
కపటమానసులునై - కడుఁగూడుఁగలిగి
పితృవాక్యపాలన - ప్రియకుమారకులు
పతియు దైవంబని - పాటించుసతులు
నతిథులందనియించు - నన్నదాతలును
వ్రతముగా నిజధర్మ - వశులై నజనులు 920
మీఱియవ్విభుఁడుధా - ర్మికుఁడై నకతనఁ
జాలులు సకలశో - భనసమృద్ధులును
మణికుండలములు భ - ర్మకిరీటములును
ప్రణుతవిభూషణాం - బరవితానములుఁ
బువ్వులుపూఁతలు - భోగభాగ్యములు
నవ్వమోముల లల - నారత్నములునుఁ
బాఁడియుఁబంటయు - బహుపదార్థములఁ
బోఁడిమియునుఁగల్గి - పొదలుచునుండ
నగరంబువెలి సత్య - నామయై చాల
నగణితంబైన ము - ఖ్యప్రదేశమున 930

తగవింధ్యహిమవన్మ - తంగశైలముల
నెగడి దా నంబువుల్ - నిబిడముల్ గాఁగఁ
గట్టుకంబముల ని - గళములుగదియఁ
బట్టు కుముదసార్వ - భౌమాంజనాది
కులములుంగల దంతి - కులము సజ్జార
ముల నడగొండల - మురువున మెఱయ
శక పారశీక భో - జ వనాయు సింధు
కుకురు బాహ్లీకహట్ట - శూర్పోట్టాణజములు
హాళి ద్వియోజనా - యతమైన వాజి
శాలలహాయముల - చడితీలు మెఱయ 940

— మంత్రివర్ణన —

నింగితజ్ఞులు నతి - హితులు మంత్రజ్ఞు
లంగీకృతాన్యోన్య - లనురక్తులైన
సిద్ధార్థ విజయదృ - ష్టి జయంత్ర మంత్ర
సిద్ధ సాధకజయ - స్థిర సుమంత్రులును
మఱి యశోకుఁడునెన - మండ్రప్రధాను
లరయనవ్విభునిఁబా - యకఁగొల్చియుండ
వరపుణ్యులు వసిష్ఠ - వామదేవాఖ్య
లిరువురు హితపురో - హితులైవసింప
వెలయుచు ధర్మపో - విదులు జితేంద్రి
యులు ననాగత కార్య - యోజనపరులు 950
రాజానుమతులు ప - రస్పరస్నేహ
రాజితుల్ చారవా - ర్తావిలోకనులు
సర్వసమానులు - శ్వాహసమేతు

లుర్వీహితులు చతు - రోపాయమతులు
సంధివిగ్రహాముఖ - మడ్డుణోన్నతులు
సంధాప్రతిష్టితుల్ - సామాదిరతులు
నై నమంత్రుల కిర - ణావళిచేత
భానుఁడొప్పెడురీతి - ప జ్జిరథుండు

— దశరథుఁడు పుత్రకామేష్టిఁజేయ యత్నించుట —

తావెలసియును సం - తానంబులేని
యీవిచారంబుతో - నశ్వమేధంబు 960
గావింపఁదలఁచి యా - గమవేత్తలైన
పావనాత్మకులను - బ్రాహ్మణోత్తముల
వామదేవసుయజ్ఞ - వత్సజాబాలి
జైమినిభరతకా - శ్యపముఖ్యఋషుల
నాత్మపురోహితుం - డైనవసిష్ఠు
నాత్మజహీనతఁ - బ్రాప్తమైనట్టి
ఖేదంబుఁదెలుప నుం - కింప యమ్మాను
లాదరంబున విన - నతఁడిట్టులనియె
అఖిలంబునెఱుఁగుదు - రాత్మజుల్ లేక
సుఖమెట్లు గల దెందుఁ - జూచిననాకు 970
నేతదర్థంబుగా - నే నశ్వమేధ
మీతరింగావింప - నిచ్చయించెదను
యీకోర్కిలీడేర్పుఁ - డింతటివారు
నాకుఁగల్గి యుపేక్ష - నాయమే ? నేయ
నరువదివేలేండు - లఖిలభోగముల
ధరణియేలితిని ది - క్తకురిక్తచనియెఁ

గాలంబు మీరలీ - కార్యంబుఁదీర్పు
నాలోచనముసేయుఁ - డనినవా రెల్ల
మీలు! నృపాలక! - మీహృదయంబు
కీలెఱుంగకమాకుఁ - గిమ్మనరాదు
ఎఱుఁగకయున్నార - మీ భావికార్య
పరిణామ మది కాల - పక్వంబు చేత
నెన్నడులేనట్టి - యీచింత యింత
సన్నమె పొడము - టీశ్వరునాజ్ఞఁగాక
కడతేర్తు మట్లనే - కావింపు మఖమును
విడిపింపు తురగంబు - విధ్యుక్తముగను
యాగోపకరణంబు - లఖిలవస్తువులు
వేగఁదెప్పింపుఁడు - వేదులమర్చి
సరయూతటో త్తర - స్థలమున శాల
విరచింపఁజేయుఁడు - వివిధనైఖరుల
నన నట్లకాగ న - య్యశ్వరత్నంబు
ఘనలక్షణంబుల - గలదాని వెదకి
దురితంబులణఁగఁగొం - తులుహోమములును
స్థిరమతిఁజేసి ఋ - త్విక్కులంజూచి
తప్పులురాకయ - థావిధిగాఁగ
కప్పుకయందఱుఁ - గనుకల్గియొకట
కొదవలురానీక - కొనసాగ యాగ
మిదినెరవేర్పుఁడెం - తే యెచ్చరిల్లి
ఛిద్రముల్ వెదకుచుఁ - జేరుదురపుడు
భద్రకశ్మీతరుల్ - బ్రహ్మరాక్షసులు
అందుచే యజమాన - హానియాగాన

నందఱునందుఁ ప్ర – యత్నముల్ గలిగి
సకలసామగ్రుల – సమవదానములఁ
బ్రకటింపుఁడన వారు – పార్థివునాజ్ఞ
నటులకావింపుదుమని – యిండ్లకరుగు
పటమీఁద మంత్రులు – నందఱుంబనిచి
నగరిలోపలికేఁగి – నరపతి తనదు
మగువలతోడ కు – మారులవేఁడి
దాను తురంగమే – ధముసేయుదీక్ష
పూనినచందమ – ప్పుడుదెల్పుటయును 1010
ప్రాభాతికంబులౌ – పద్మినులట్ల
సౌభాగ్యవతుల యూ – స్యంబులువొందలి
యానందములంబొంది – రమ్మహినాఁడు
మానవేంద్రుఁడు మహో – మహిమగొల్వుండి
పుత్రులపైయాస – పురికొల్పవేడ్క-
మత్రాధికముగ సు – మంత్రుఁడిట్లనియె
దేవ! పూర్వమున ఋ – త్విక్కులచేత
నేవిన్నయర్థంబు – హృద్గతంబగుచు
బొసఁగియున్నది నీ – దుప్రానికెకిపుడు
సుసరంబుగాఁగల్గు – సుతలాభమందు 1020
నాముదిదొంటి స – నత్కుమారుండు
సేనుంబు నీకురా – జెప్పినమాట
అదియెట్టులనిన కా – శ్యపకుమారకుఁడు
సదమలవిజ్ఞాన – సంపన్నమూర్తి
ఆతనివిభాండకుం – డందుదుపేరు
సుతుఁడాతనికిజన – స్తుతచరిత్రుండు

గుణనిధిఋశ్యశృం – గుఁడనంగఁగలఁడు
గణుతింపనమ్మునిని – గణికానుర క్తి
తావచ్చిరోమపా – దనృపాలునగర
దేవీయుతముగవ – ర్తించునెవ్వేళ 1030
నసముతోదశరథుఁ – డశ్వమేధాంగ
మెసగంగఁబుత్రకా – మేష్టి సేయించి
అమ్మునికృపచేత – నాత్మనందనుల
నమ్మాధవాంశజు – లైనట్టివారి
నలువురఁగాంచున – న్న తెఱుంగునాదు
తలఁపున కొనఁగూడె – తప్పదీమాట
అనవిని యెవ్వరా – యనఋశ్యశృంగుఁ
డనుమానియేమిటి – కై యంగరాజు
రప్పించె భోగము – రమణు లేమాయఁ
గప్పి తెచ్చిరి యట్టి – కథయేర్పరింపు 1040
మనినసుమంత్రుఁడ – య్యవనీశుఁజూచి
వినయంబుతోడన – ద్విధమెల్లఁబలికె

— ఋశ్యశృంగుని కథ —

నరవరో త్తమ! విభా – ండకకుమారకుఁడు
చిరతపోనిధి ఋశ్య – శృంగుండు రెండు
బ్రహ్మచర్యంబులఁ – బదిలుఁడై నడపు
బ్రహ్మరతుండుపూ – ర్వమహాశ్రమమున
నాశ్రమంబునఁదండ్రి – కగ్నిహోత్రునకు
శుశ్రూషలాచరిం – చు నలంత లేక
అనుదినం బీరీతి – నన్యమేమియునుఁ

దనమది నెఱుఁగక – తపముఁగావింప
నతనికెగ్గొనరించు – నట్టినోపంబు
ప్రతిపన్నమై యంగ – రాజ్యంబునందు
వానలుగురియక – వసుమతి జనులు
దీనులై కుయ్యిడఁ – దెలియంగలేక
రోమపాదుఁడునుఁబు – రోహితామాత్య
సామంతులకు నీప్ర – సంగంబుఁదెలిపి
విజ్ఞాననిధులైన – విప్రపుంగవులఁ
బ్రాజ్ఞులనాగమ – పారంగతులను
వీక్షించి యీ యనా – వృష్టినోపంబు
దఱుములుమీర లిం – దఱుఁ గలిగియును
నారాజ్యమునఁగల్గ – నాయమే ? దీని
నేరీతివారింతు? – నెద్దికారణము ?
భావించి మీరలు – ప్రతిచింతసేయ
కీవేళనురకొందు – రే యనుటయును
వినివిప్రులెల్లనా – విశ్వేశుఁజెంతఁ
బనివచ్చుచెల్లవి – భాండకసుతుని
యెడఁజేయుమేవిధి – నేని యమ్మానిఁ
దొడుకతెచ్చిన నీతి – దోషముల్దొలఁగు
ననవారిఁగాంచియ – య్యవనీశుఁడనియె
మనయింటికాతఁడే – మతమునవచ్చు
నెద్ది యుపాయమిం – కెటుల రప్పింత
మెద్దిసాధక మాన – తిండనిపలుక
రాజేంద్ర! యమ్మాని – రాజాత్మజునకుఁ
బూజసేయుచుఁదాన – ప్రొద్దుపోకలను

మెలఁగుటేకానియే - మియు నన్యమెఱుఁగ
డిలనొక్క-పురమైన - నీక్షింపఁబోవ
డంగనాపురుషరూ - పాంతరంబరయుఁ
డంగాధివర ! యింద్రి - యనిరోధనమున
నున్నవాఁడటుగాన - నొగపరి వయసు
కన్నెలంబనిచినఁ - గనునంతలోన 1080
కమలాక్షుఁడున్నాఁడె - కామనపాల
కమలాస్త్రీడున్నాఁడె - కాకామినులకు
విషయాతురుండగు - వెలఁదులచూపు
విషముసోఁకిన నెట్లు - వివశుండుగాఁడు
పనుపుఁడిప్పుడె - పణ్యభూమినీమణుల
ముని యంతరాక కా - మునిలోకగాక
అనఘనియోగాగాక - నాప్రధానులనుఁ
బనిచినవారలు - పడవాళ్లచేత
వీటిలో వెలజాతి - వెలఁదులనెల్లఁ
జాటించి పిలిపించి - సవరణల్ చేసి 1090
వలయుసామ్ములొసంగి - వనితలవెంట
నెళవుదెల్పఁగవిప్ర - నికరంబుఁగూర్చి
పంచినవారువి - భాండకాశ్రమము
నంచుల నొకగుమి - యైవిలాసినులు
దండెయుఁగిన్నెర - తంబురా వీణె
యొండొండసుతి గూర్చి - హాయలుమార్గమున
వింతరాగంబుల - వీనులు చొక్క
పంతుమార్గమ్మునఁ - బదము లేర్పఱచి
పాటల నాటల - పంచసాయకుని

వేఁటకుదీముల్తై – వెలపువ్యఁబోండ్లు 1100
మానిమూశ్రమమున – మలయుచోఁదండ్రి
స్నానార్థముగనేఁగు – సమయంబుగాన
నొక్కండు పర్ణశా – లోపాంతసీమ
దక్కరాయితఁడను – తరి గోచరింప
నున్నయమ్మునిం జూచి – యొద్దిక సాని
కన్నియల్ మరుమాయ – గతిఁబడుననుచు
గిలకిలనవ్వుచు – కిన్నరల్ మొరయఁ
తళుకుఁజూపులనుబి – త్తరములు మెఱయ
గణగణమొలనూలి – గంటలు మొరయ
ఝణఝణమంజీర – చయముషూషింప 1110
కంకణమ్ములుమ్రోయఁ – గమ్మలుగదల
బింకెపుగుబ్బల – బిగువురెట్టింపఁ
గడులేఁతనడుములు – గడగడవణఁక
అడుగులఁబోషిత – భ్రూస్వముల్ గదియ
వెలలేనినవ్వుల – వెన్నెలల్ గాయ
పలుకులఁగపురంపు – పలుకులురాల
నంగముల్ తళుతళు – క్కని మించులీన
బంగరుకాశలఁ – బసి నిగ్గుమీఱ
జడలనల్లినపువ్వు – సరులు గమ్మనఁగ
విడిగెంపుమోవుల – విన్నాణమెసఁగ 1120
నవయవచాకచ – క్యములురాణింప
నువిదలందఱుమాని – యోలంబుచేరఁ
జూచి దిగ్భ్రమనొంది – చోద్యంబువెనిచి
లేచి దిగ్గన మూను – లే వీరలనుచు

నందఱవదములఁ – నందంద్రవాలి
చిందులాడుచు వాఁడు – చెదరి కేడింప
కరములు మొగిచిచెం – గటవినయమునఁ
బరువడి నర్ఘ్యములఁ – పాద్యంబులొసఁగి
ఎవ్వాఁడవెద్దిపే – రేఁగింపుమనుచు
జవ్వనులడుగ – నోసంయములార ! 1130
నాజనకుఁడు విభాం – డకుఁడు మన్నామ
మీజగతిని ఋష్య – శృంగుఁడటండ్రు
మీయాశ్రమంబెద్ది – మీ రేమివేఁడి
యేమెడకేఁగుచు – నిటచేరినారు
అనిన మహాత్మ! మా – యాశ్రమంబిటకు
ననతిదూరము చేర – నగునేఁటిలోన
తడవుగాఁగాడి ప – దక్రమంబుననుఁ
గడుమెచ్చ శుద్ధమా – ర్గమునమీఱుదుము
జలజాంబకు కథాప్ర – సంగముల్ నేర్చి
వలవనియాస నె – వ్వరిఁ జేరఁబోము 1140
మందులలోఁ జేయు – మతముమాతలంపు
లందుతక్కుమహా త్వ – మడుగనేమిటికి
రవణతో శుకవచో – రచనలుచూప
భువి మమ్మఁబోల స – త్పురుషులు లేరు
ఆ ప్తమర్మమెఱుంగ – నగుయోగ్యఁబిలిచి
ప్రా ప్తసంగతి బట్ట – బయలుసేయుదుము
మానినాయక! విను – మా!వనితలము
కానసెన్నడు విని – కని పుట్టుమొదలు
నావలపులజాడ – లరయవుగాక

నీవు మమ్ములఁబాసి - నిమిషమోర్తువె 1150
చక్క-నికొమ్మల - చందంబుచూచి
చొక్కున మరలిరాఁ - జూతువే యిటకు
మామోవిపండ్లకై - మనసూరనట్టి
మామానులున్నారె - మేదినియందు
కలహంసగమనాను - కారచేష్టలును
నెలకొను కీరవాణీ - విలాసములుఁ
గలకలాయిత రవ - కంఠరవంబు
తలంపనియీ రిత్త - తపమేల ? నీకు
కొమ్మాస్వాదింపు కై - కొనుమనిచెలులు
కమ్మక గోదుమ - కజ్జముల్ మేప 1160
మెండుగా మెసవ్రచు - మీయాశ్రమమునఁ
బండునే యిటు - వంటిపండ్లని మెచ్చి
యలరి యీపాదకే - శాంతంబుగాఁగఁ
గలవాణులను చ - క్కఁగాఁ దేటిచూచి
పూనుమీశివలింగ - ములకేల లేవు ?
పానవట్టములంచు - పాలిండ్లనివుడు
తుమ్మెదగుంపులఁ - గోలెదననుచు
కొమ్మననుదుటిముం - గురులంటిత్రోచు
వేలిమిఁగోం క్లింత - వింతాయెననుచు
తేలిక కస్తూరి - తిలకముల్ మెచ్చు 1170
స్వాదుగా గమగమ - వలచునెచ్చోటి
బూదియోయని గంద - మొడికేలనంటు
యీవింత ముంజిత్రా - ళ్లెక్కడివనుచు
తా వేడు మేఖలా - ధామముల్ చూచి

యేసీమపటికంబు – లిట్లుండుననుచు
గాసిల్ల వజ్రాల – కడియముల్ ద్రిప్పు
నేచెట్టులనుఁబుట్టు – నీవల్క–లంబు
లీచాయనవి వల్వ – లెగనెత్తి చూచు
మంచివె రుద్రాక్ష – మూలిక లనుచు
శాంచి నీలపుసరుల్ – కన్నులనద్దు 1180
రేకమించఁగ ను త్త – రీయంబులందు
చేకమండలువు లుం – చితిరంచునవ్వు
చిగురాకులా యివి – చిదుముదమనుచు
తొగరుఁగెమ్మోవులం – దుకగిల్లఁజూచు
నిటులున్నయమ్మాని – నింతులలోనఁ
గుటిలకుంతలమోహ్ర – గొబ్బునఁగదిసి
రమ్మనిమాని క – రమ్మచేఁబట్టి
సమ్మతినొకమ్రాని – చాటుననిలిచి
జిగిబిగిచన్నుల – చిఱుతసోఁకులను
గగురుఁదాల్పఁగ మేను – కౌఁగిటచేర్చి 1190
కరయుగళంబుపైఁ – గదియించివచ్చి
చుఱుచుఱుక్కు–ననోరు – సోఁకులంటించి
చెవిచెంతనెమ్మోము – చేర్చిమ్రాగ్గన్ను
హవణింపఁజేసి పం – చాస్త్రమంత్రములు
కలరవకలరావ – గళనాదభేద
కలనలచేత నం – గము మఱపించి
కొనగొమ్మునాఁటునో – కోమలపాణి
యనుచు చేకాచి కా – యజునిమేల్కొల్ప

తజ్జనకునిభీతిఁ – దరుణులఁగూడి
అజ్జసేసుకపోయి – రవ్వనీవనికి 1200
పొయినం గళవళిం – పుచుఁదెల్వినొంది
మాయలాఁడులమీఁది – మమతలం దగిలి
పసవువాడెల దిమ్మ్ని – పట్టినమీరి
కసిగాటుపెనకువఁ – గనువేఁదురె త్తి
యెందువోయిరొహనూ – లిందఱుగూడి
కందునొకో వాఁడీ – గనుఁబండువులుగ
మీసలుమొలవని – మెచ్చులవయసు
మోసెత్తు వేడబం – బులబ్రహ్మచారి
యొక్కండునునుబాటు – కోరి.....
.....తని నిండుఁ – జందురువంటి 1210
మొగమునామొగముతో – మొలకలేనవ్వు
చిగురొ త్తన త్తించి – చేవింతచేర్చి
యొకమనోహరశబ్ద – ముపదేశమిచ్చె
సకలావయవములు – ఝుల్లుమనంగ
నమ్మనోహరశబ్ద – మవ్యక్తమధుర
మమ్మునిబాలు జి – హ్వించలసీమ
జనియింప విని జన్మ.....
.....మృత – విభవంబుగాఁగ
నాదంబునుండి క – ర్ణరసాయనముగ
నాదుడెందము నిజా – నందకందముగ 1220
నందుచే నేఁదన్మ – యావస్థనొంద
నెందువోయెనొచూడ – కెట్లుండనేర్తు
నెటకుఁబోయిరో మీను – లేవారిఁజేరి

యెటువోయినను వెంట - నే మెలంగుదును
అనియెంచి..... - యక్కిణులందు
వనితలేగినజాడ - వచ్చెనచ్చటికి
వచ్చినవెదురుగా - వచ్చి నెచ్చెలులు
పచ్చవిల్తునిపూజ - బాణంబులనఁగ
మెలఁగెడుతొలుకారు - మెఱుపులరీతి
మలయుఁచుఁజిక్కి - గు - మ్మడటంచునలరి 1230
వనిత లారత్నకం - బళముపైనునిచి
పనివానిఁబిలిపించి - బవిరి ద్దిద్దించి
చలువలుగట్టించి - గన్నపునామ
ములుదీర్చి వలచుగం - బుర విడెమిచ్చి
చవుకళలిడి జీని - సరిపెణల్ వైచి
రవణగా కర ముంగ - రంబులు దొడిగి
పరిమళంబులుఁబూసి - పరువంపువిరులు
కుఱుచకొమ్మున దిండు - కొనసాగఁజుట్టి
బురుసారుమాలు సొం - పుగఁగట్టి యిల్లు
మఱపించి నడపు నే - మము వీటిఁబుచ్చి 1240
యెలయించుకొని యొక్క - యెలనాఁగచేత
దలిరుకేంగెలఁగై - దండయొసంగి
గిలుకుపావాలుద్రొ - క్కించిరాజసము
తులకింప రోమపా - దపురంబుఁజేర్పఁ
నానరపతిమానను - లాప్తులు సకల
సేనలుగొలువ వ - చ్చినమస్కరించి
పల్లకిలోన న - ప్పరమ మునీంద్రు
నుల్లంబురంజిల్ల - నునిచి యాచుట్టు

భోగినీరత్నముల్ - బొదివి నానాని
యోగవై ఖరులచే - నుడిగముల్ సేయ
గాంధర్వమేళంబు - క్రందుగామొరయ
సింధురహయబలు - శ్రేణి మున్నాడ
పాదచారంబున - భక్తితోరోమ
పాదుండు మానివెం - బడివచ్చి తనదు
నగరిలో నునుప తి - ణంబులో నతని
జగతిపై వానలు - జడివట్టికురియఁ
బ్రజలెల్లనారోగ్య - భాగ్యముల్గనిరి
రుజలెల్లమాసెనా - రోమపాదుండు
ఆశాంతరాశస - మంచితకీర్తి
కాశాంతకునకు మ - హితపోనిధికి
నాశాంతకులమణి - యాత్మజయైన
యాశాంతనొసంగిక - ల్యాణంబుచేసి
నమ్మానియున్నవాఁ - డతనిగేహమున
నిమ్మహిం బతనిచే - నీడేరఁగలదు
కరుణాకరులు వంశ - కరులు శ్రీకరులు
పురుషో త్తములునైన - పుత్రులఁగనుము
అంగాధిపతిచెల్మి - యాశింపుమాతఁ
డంగీకరింప నీ - వమ్మానిఁదెమ్ము
మారులేదు సనత్కు - మారు పల్కులకు
ప్రారంభ మొనరింపు - మనదశరథుఁడు
ఆనందమున వసి - ష్ఠాను మతంబు
తోనమ్మహాత్ముండు - తోడనేతేర
సరణిఁబల్లకుల కా - సల్యాదులైన

తరుణులు రా సుమం - త్రసుయజ్ఞముఖులు
ననుచరులును చతు - రంగబలంబు
తనవెంటఁగొలిచిరా - దశరథేశ్వరుఁడు
పయనరీతుల రోమ - పాదపురంబు
రయమునఁజేర నా - రాజన్యుఁడపుడు
ఎదురుగావచ్చి య - నేకసత్కృతుల
మది మొదలించి య - మ్మనువంశనిధిని 1280
నాతులతోఁదన - నగరిలోనుంచి
యేతరి నరమర - లించుక లేక
బహుమానముననుంపఁ - బదియేనునాళ్లు
విహితవై ఖరినుండి - విందులఁదేలి
భానువంశుఁడు రోమ - పాదునితోడ
తానువచ్చిన ప్రయ - త్నమునకిట్లనియె.
ధారుణినాథ! శాం - తాదేవితోడ
నారూఢభక్తిని - యల్లునిఁ గూర్చి
మాపురంబునకు ని - మ్మనవియాలించి
జేపె నావెంటవా - రినిఁబంపవలయు 1290
కల దిమ్మహాత్మునిచేఁ - గార్యంబుమాకు
వలదనరాదువే - వత్తురుమరల
అననట్లయగుఁగాక - యనిబుశ్యశృంగుఁ
దనపుత్రికనుఁగూర్చి - దశరథువెంట
ననుపుటయును తాను - నతఁడంప మరలి
అనురాగమున నయో - ధ్యాపురంబునకు
నొక్కయందలమున - నువిదయుమునియు
నెక్కిమున్నుగఁ జోవ - హెచ్చాశెలులియ

కనకతప్పెటలు శం - ఖములును ధార
లును నాగసరముల - ల్లుకమ్రోల మొరయ
కామినుల్ హస్తకం - కణములు గదల
హేమచామరయు - గం బిరుగడ వేయ
తనబలంబునుఁదాను - దశరథనృపతి
వెనుకొనివచ్చియ - విమలాత్మఁదెచ్చి
నగరంబులోతన - నగరిలోఁగొంత
నగశేర్పరించి శాం - తాసమేతముగ
నింద్రవైభవముతో - నెల్లరుమూని
చంద్రునియుడుగులఁ - జాగిలిమ్రొక్కి
నునిచిపూజించిరా - జోపచారముల
ననురాగమొందింప - నంతఃపురమున
దశరథసతులుశాం - తనుఁజూచిపొగడ
దశవారములు మహో - త్సవముననుండె.

— పుత్రకామేష్టి —

అంతసుమిత్రనా - నాగమాంతంబు
సంతోషితస్వాంత - జలజకుంతంబు
అతులప్రకాశమా - నాంశుమంతంబు
ప్రతిపన్నవిధస - ర్వర్తుకాంతంబు
పవనకిశోరశో - భననిశాంతంబు
నవనవవాసనో - న్నత లతాంతంబు
వొసఁగెమారుతనిబలం - బునకు పంతంబు
లెసగొనిధరణి - నెల్లెడ వసంతంబు

ఆవేళమఖము సే - యఁగ మదిఁదలఁచి
ధీవిశాలునిదివ్య - తేజోవిలాసు
గుణనిధిఋశ్యశృం - గునిఁబూజచేసి
గణుతించి యాచార్యు - గా నొడఁబఱచి
పరికరమ్ములును సం - భారముల్ గూర్చి
తురగంబువలయు కం - దువఁబోవఁబనిచి
యానుమంత్రునిఁజూచి - యఖిలఋత్విజుల
వాసోవిభూషణో - జ్జ్వలులఁగావించి
రప్పింపుమనినవా - రలనట్లకూర్చి
నప్పుణ్యనిధి వసి - ష్ఠాదులైనట్టి 1330
వారలంబూజించి - వారితోధర్మ
సారవాక్యములదీ - ఱి వహించియుండి
సంవత్సరంబిట్లు - చనుటయు శాస్త్ర
సంవేదిమఱుల వ - సంతకాలమున
సవనశాలాప్రవే - శమొనర్చి యందు
సవనేశ్వరుఁడు వసి - ష్ఠాదిమానులకు
నాచార్యునకుమ్రొక్కి - యాగంబుకొఱఁత
లేచాయలేకుండ - నీడేర్పుఁడనిన
నటులకావింపుదు - మనిపురోహితులు
పటుమతి వఱంగి - పనులవారలను 1340
పారలవారిని - బలిమిమానసుల
గారలు సొదపనుల్ - గావించి వారి
చిత్తరువులవారి - శిల్పిశాస్త్రములు
నుత్తములగువారి - నుప్పరవారి
కరణంబులను నధి - కారులఁబనుల

నెఱవాదులను గ్రహ - నిర్వాహకులను
యిసుమును సున్నంబు - నిటికెలు గడమ
రసవర్గములు దెచ్చు - ప్రజలనుఁగూర్చి
రాజులకును బంధు - రాజికి దిశల
రాజులకును సుమం - త్రప్రముఖులకు 1350
విడుదులు నులుపాలు - వేర్వేఱఁదగిన
యెడలనేర్పఱిపించి - యెల్లరఁగూర్పఁ
నా నుమంత్రునిఁజూచి - యనియె వసిష్ఠుఁ
డోసచివో త్తమ! - యు త్తమశీలుఁ
భావనజ్ఞానసం - పన్నుని జనక
భూవరుఁడో తెమ్మ్ - పో రానిసఖుని
కాశేశుమామఁగే - కయు ధారుణీ త
లేశునిం దో తెమ్ము - హితబంధులైన
కోసలమగధులం - గొనిరమ్ము నీవె
వాసిగానీధరా - వరుల సీమలకు 1360
పోయితోడుక తెమ్ము - భూంతలనృపుల
రాయభారులనంపి - రప్పింపు వేగ
ననుమాటకుసుమంత్రుఁ - డందఱిబిలువఁ
జనువారిఁబనిచితాఁ - జనిజనకాది
నృపతులుబిలిచిన - నిఖిలభూపతులు
నుపదలతోడ - నయోధ్యలోపలికిఁ
గొన్నిదినంబుల - కునుఁజేర పతికి
విన్నవించినవారి - విడుదులయందు
తరతరంబ యమర్చి - దశరథవిభుఁడు
గురునాజ్ఞఋశ్యశృం - గుని యనుమతిని 1370

— దశరథుం డశ్వమేధయాగము చేయుట —

నగణితయాగ శా – లావాసుఁడగుచు
తగురీతినశ్వమే – ధ ముపక్రమించె.
సంవత్సరమునిండ – సవనహయంబు
సంవిధానంబుగా – శాల ముందటికి
జేరినయాబుశ్య – శృంగునియాజ్ఞ
మీరకపరమధా – ర్మికులు యాజ్ఞికులు
అర్పించి పగటసా – యంసమయమున
నేర్పుమీఱఁగహోమ – నియమముల్ దీర్చి
వరుసఁబూర్వాహ్ణప్ర – వర్గ్యంబుచేసి
హరిహయప్రీతిగా – హవియంశ మెలమి 1380
నాదినంబులలోన – నలసినవారిఁ
బేదల ననదల – బీదల జడుల
రోగుల యాతులఁ బొ – రుల శిశువులను
యోగుల వృద్ధుల – నుపవాసపరుల
నలసినవారిని – నా కొన్నవారి
నలఁగినవారిన – నాథల నెల్ల
యిష్టమృష్టాన్నంబు – లిడిపదార్థములఁ
దుష్టినొందించి బం – ధుల వెంటవారి
నుపచరింపుచు విని – యోగజనంబు
నిపుణులై వడ్డించి – నెవ్వలుదీర్వ 1390
నన్నపర్వతములు – నాజ్యవాహినులు
వన్నెమీఱుపసిండి – వన్నెసూపములు
ఫలములుకజ్జముల్ – పాయసాన్నములు
కలవంటకములూహఁ – గాయ లంబళ్లు

పచ్చల్లపెరుగును - పాలుతేనియలు
నిచ్చలుగా భుజి - యించి యాజకులు
సవనావసరముల - శాస్త్రప్రసంగ
నివహముల్ గెలుచుపూ - నికలవాదింప
నాగమనిధులుష - డంగపారీణు
లాగమాంతార్థజ్ఞ - లైనఋత్వీజులు
నుచితాసనంబుల - నుండి యయ్యాగ
మచలితక్రమముతో - నాచరింపంగ 1400
యిరువదియొకమూర - లెనిమిదిమూల
లిరుగేలుసోకఁజో - టిచ్చుమందములుఁ
గలిగిబిల్వములాఱు - ఖదిరంబులాఱు
ముదురుమోదుగ్రలాఱు - మొదలింటిదొకటి
దేవదారువొకండు - తీర్చినవిఱుగు
చేవమ్రానొకటికై - చేసి యూపములు
నాటించియూపంబు - నకునొక్కనూత్న
సాటిగాననిన్నింట - సరవిగాఁజుట్టి
అమరస్తర్షుల - నాకాశమట్లు
సమయూపముల యాగ - శాలశోభిల్లి 1410
తగుయాగమునకుఁ ద - త్తద్దైవతాక
ముగయాగపశువులు - మున్నారమర్చి
పశ్చులుగ్రూరస - ర్పంబులమీఁద
నీక్షింపనెడమీక - యిటుకలువఱచి
గారుడచయనంబు - గానేర్పరించి
వేరుపడగనశ్వ - విశసనవేళ
జలచరంబుల నెల్ల - సవరించితెచ్చి

యేలమితోఁబశువుల - నెల్లఁబట్టించి
కౌసల్యమును దురం - గమపరిచర్య
చేసినవెనుకన - సిత్రితయమున 1420
చేరియశ్వమునఁబట్టి - ఛేదించిరాత్రి
యూరామతురగంబు - నాలింగనంబు
చేసుకశయనింపఁ - జేసినాఁడెల్ల
కౌసల్యయట్లుండ - గా మఱునాఁడు
మేకొని యయ్యశ్వ - మునుసుమిత్రయును
కైకయు నట్లన - శావింప చారి
వేకంబులాడుచు - వేగిననంత
అశ్వంబునుప ఋత్వి - గావళిచేసి
శాశ్వతుండగు హుతా - శనుకీలలందు 1430
పరిపక్వమగుడు వ - పాహోమపుణ్య
పరిమళంబునరాజు - పాపంబులణఁగ
అపుడాస్వదింపన - య్యాజికుల్ హాయము
విపులశత్రుముల వే - ర్వేరభాగించి
పదియునాఱంగముల్ - పావకునందు
చెదరకహోమంబు - చేసి రీరీతి
యిమ్మఘం బిటుచెల్లు - నితరముల్ జుఫ్వి
కొమ్మయైనను ప్రబ్బ - కొమ్మదానైన
యొక్కయూపంబుచే - నొనరుజన్నములు
పెక్కుయూపములిందుఁ - బెనుపొందుఁగాని 1440
మునుపుచతుష్టోమ - మునువెన్క వృద్ధ
మును నతిరాత్రంబు - మూఁడునాళ్లకును
దినమొక్కహోమమ - ర్థినివేల్చియిట్టి

యనఘయాగము - నకు నంగంబులై న
నతిరాత్రమాయువు - నభిజిత్తు విశ్వ
జితియు జ్యోతిష్టోమశి - వనామకంబు
నరయ నప్తోర్యామ - మను షడంగముల
మెఱయుయాగము లశ్వ - మేధంబులందు
నొనరించి యీరీతి - హోతకుం దూర్పు
తనరంగ బ్రహ్మకు - దక్షిణోర్వియును 1450
నరనాథుఁడధ్వర్యు - నకుఁబడమరయుఁ
గరిమ నుదీచి యు - ద్గాతకునొసంగె
నజపుత్రుఁడా సము - ద్రాంతమాజగతి
యజునికట్టడదక్షి - ణార్థంబుగాఁగ
నపుడుబుత్విక్కులా - యవనీశుఁగాంచి
యపరిమితప్రీతి - నందియిట్లనిరి.
రాజన్య ! యేమెల్ల - రాజ్యంబుసేయ
నేజాడనేర్తుమే - యింతియెకాక
స్వాధ్యాయమో? తీర్థ - యాత్రలో? కాక
యధ్యాత్మచింతయో - యవనియేలుటలు 1460
తాపనోత్తము లేడ? - ధరయేలుటేడ?
యోపమీ గొడవల - కొకమాటవినుము
క్రయమిచ్చిమాచేతఁ - గైకొనుమిర్వి
రయమున నన దశ - రథమహీవిభుఁడు
కోటియావులుపది - గోటుల టంక
వాటంబులట్టిద్ర - వ్యము నలుమడిగ
పెండియందుకురెట్టి - వివిధరత్నముల
పెండియువస్తువుల్ - పెలగొనొసంగి

ధరణిఁగైకొమ్మన్న - ధారుణీసురలు
గురుఁడునుబుశ్యశృం - గుఁడునున్నయెడకు 1470
వచ్చి తెల్పినవారి - వారికింబంచి
యిచ్చివారలఁదని - యించినయపుడు
గోరెడువారికిఁ - గోటిరొక్కంబు
భూరిగానొసఁగ న - ప్పుడుపేదయొకఁడు
జనపతిచేతిప - చ్చలకడియంబు
గనివేఁడనవ్వ మొ - గంబుతోనొసఁగె
నందరకపుడుసా - ష్టాంగంబుఁగాఁగ
వందనంబొనరించు - వసుధేశుఁజూచి
దీవెనలొసఁగభ - క్తినిబుశ్యశృంగు
భావించియిట్లని - పలికెనవ్విభుఁడు. 1480
తనయులవేఁడితి - తాపసవర్య
నినుపుత్రులనొసంగి - నెగులువారింప
తానుతురంగమే - ధమునేయుటెల్ల
మానీంద్ర నినుఁబిల్వ - మతియించిసుమ్ము
నినుఁదోడితెచ్చుట - నిజముగాదనకు
తనయులవేఁడ - చిత్తముగల్గిఁమీవె
ఆలస్యమేల ? య - య్యత్నంబుచేసి
మేలెంచుమనిన న - మ్మేధావియనియె
ధారుణినాథ! యీ - ధర్వణమంత్ర
వారముల్గలవందు - వలనఁజేయింతుఁ 1490
బుత్రకామేష్టి యి - ప్పుడ యందువలన
బుత్రులఁబడయుము - పుణ్యవర్తనుల
ననుచుబుత్రేష్టి నే - యఁగహోమకుండ

మొనరించివహ్నినా - హుతులిచ్చునపుడు
పావనతరహవి - ర్భాగంబులకును
దేవతల్ గగనవీ - థినివచ్చినిల్చి
సమయంబుగావున - సకలలోకేశు
కమలసంభవుఁజూచి - కదిసియిట్లనిరి.

— దేవతలు బ్రహ్మతో సంభాషించుట —

దేవ! నీవరములొం - దినకావరమున
రావణుం డఖిలవి - ద్రావణుండిపుడు 1500
యతులనంగోలి వి - ధ్యాధరావళిని
శిక్షించి దివి - జులం జీకాకుచేసి
పన్నగకోటుల - బాధించి గరుడ
కిన్నరశ్రేణులం - గీడ్పడందరిమి
గంధర్వులనుఁగొట్టి - ఖచరులనణఁచి
బంధురోన్నతిని ది - క్పాలురగెలిచి
గర్వాంధుఁడైకన్ను - గానకయెందు
సర్వంకషంబైన - సాహసోద్ధతిని
నందనకాన నాం - తరపారిజాత
చందనకల్పక - చ్ఛాయలయందు 1510
మెలఁగెడు దేవతా - మినాలోచనలఁ
జలమునజెఱపట్టి - తనియె లంకకును.
అతనియాజ్ఞచలింప - నంబుధివెఱచు
వెతలరాపడిగాలి - విసరంగవెఱచు
నాళీకమిత్రుఁడెం - డలుగాయవెఱచు
కీలి నాలుకలు మి - క్కిలిఁజాఁపవెఱచు

వెఱతురందఱుమమ్మ్మ - వెఱవకుమనెడు
దొరలెందులేదనీ - దు పదంబులాన
కావుమమ్మనవిని - కమలాసనుండు
దేవతలకుఁ గృపా - దృష్టినిట్లనియె. 1520

ఏగల్గియును - వెర పేటికినింక?
లోఁగునే మీకుఁ ద్రి - లోకకంటకుఁడు
వరములునాచేత - వాఁడొందునపుడు
నరులఁదలంపఁడు - నాసముఖమున
నందుచే నిలమాన - వావళిచేతఁ
బొందువాఁడపజయం - బు నిజంబుగాఁగ
మనుజులకునుఁదర - మా! వానిగెలువ
వనమాలిమనుజుఁడై - వచ్చినఁగాక
శరణుచొ త్తముపంక - జవిలోచనునకు
కరుణింప రక్షింపఁ - గ ర్తయెయొకఁడు 1530

ననుచునందఱుభావ - నాయత్తులగుచు
కనుఁదామరలతోడఁ - గరములుమొగిచి
తలఁచినంతసమ స్త - దాసకోటులకు

—: దేవతలప్రార్థనమున విష్ణువు మనుష్యావతారమెత్తుట :—

సులభుఁడైనట్టికొ - స్తుభవిభూషుఁడు
శ్రీమించురత్నకి - రీటంబుతోడ
చామననెమ్మేని - చందంబుతోడ
వర్ణితదరహాస - వదనంబుతోడ
కర్ణకుండలవిభా - కళికలతోడి

కరములుశంఖ చ - క్రంబులతోడ
నురముమీఁదవసించు - నొయ్యారితోడ 1540
గైవేయమణిమయాం - గదములతోడ
సౌవర్ణకటితటి - శాటికతోడ
హారకంకణమేఖ - లావళితోడ
కారుణ్యరసవిలో - కనములతోడ
భువనపావనపదాం - బుజములతోడ
రవికోటిశతభాసు - రద్యుతితోడ
మెఱుఁగుఁదెక్కలతోడి - మేరువుమీఁద
మెఱుపులతోనీల - మేఘమోయనఁగ
వైనతేయస్కంధ - వర్తితపీఠి
దీనకోటులభాగ - ధేయమానతఁడు 1550
అరవిందభవముఖ్యు - లగువేలుపులకు
హరిసర్వమయుఁడు ప్ర - త్యక్షమైనిలచె.
నిలిచిన నిఁద్రాది - నిర్జరు లజుఁడు
సలలితభక్తితో - సాగిలిమొక్కి
నాళీకనయన! య - నంతశయాన!
నీలనీరదగాత్ర! - నిత్యకల్యాణ!
కరుణాసముద్ర శా - ర్ఙ్గదాసిభరణ!
శరణాగతత్రాణ - శరనిధివాస!
సాధురక్షణ! భక్త - జనపారిజాత
మాధవ! దానవ - మదనిరాకరణ! 1560
నారాయణ! యనాథ - నాథవిశ్వాత్మ
ధారుణీభారని - స్తారకదేవ!
శరణుచొచ్చితిమి నీ - చరణాబ్జములకుఁ

గరుణింపు కావుము - కావుము మమ్ము
నభయుదానమొసంగి - యూర్తులఁజూచి
సభయుల రక్షించి - జగతి వాలింపు
రావణకుంభక - ర్ణ నిశాటవహుల
లావుచే జగము లె - ల్లను దీలుపడియె
నీచేతఁగానియ - న్నిచులం దునియు
నోచక్రి! యెవ్వహు - నోపరెయ్యెడల 1570
మానిమిత్తంబుగా - మానవాకృతిని
మానితపుణ్యుఁడౌ - మనువంశనిధికి
నీదశరథునకు - హ్రీ శ్రీ సుకీర్తి
లీదేవులనమించు - నృపునికాంతలకుఁ
బుట్టుము నాల్గు రూ - పులమాకు మాట
పట్టిమ్ము సకలభూ - భారమ్ముమాన్పు
యక్షగంధర్వవి - ద్యాధరాదులను
రక్షింపు త్రిభువన - రక్షఁగావింపు.
నీవెదిక్కనవుడు - నిండినకరుణ
నావేలుపులపై క - టాక్షంబు నిలిపి 1580
యందఱువిన దర - హాసముఖార
విందుఁడైయపుడు గో - విందుఁడిట్లనియె.
ఇచ్చితివరము లిం - తేలచింతిల్ల?
వచ్చితి మిమ్ముఁగావ - వలసియిచ్చటికి
దశరథసుతుఁడనై - ధరణిజన్మించి
దశకంఠుఁబుత్రమి - త్రయుతంబుగాఁగ
దనుముదు మిమ్ముఁగా - తను విచారములు
మనముల మాని నె - మ్మదినుండుఁడనుచు

నంతర్హి తుండయ్యె - నపుడుభూపాలుఁ
డెంతయుఁబుత్రకా - మేష్టిగావింప. 1590

—: దశరథునకు ప్రాజాపత్యపురుషుఁడు
పాయసము నిచ్చుట :—

వలమానశిఖలతో - వహ్నితీండ్రింప
నలఘు తేజుండు మ - హాపురుషుండు
నల్లనివాఁడులే - నవ్వుచెన్నెలలు
చల్లెడువాఁడు వి - శాలనేత్రుండు
బలవంతు డరుణితాం - బరుఁడు కెమ్మోము
గలవాఁ డుదాత్తశం - ఖధ్వనివాఁడు
రుచిరకేసరి తనూ - రుహసటజాలుఁ
డుచితాభరణలతి - నోపేతమూ ర్తి
పర్వతాకారుఁడు - పావకతపన
సర్వస్వతేజోవి - శాలుఁ డుత్తముఁడు 1600
గంభీరయానుఁడో - క్కఁడువచ్చి శాత
కుంభభాజనముగై - కొనిదాని నిండ
పాయసాన్నమమర్చి - పత్నిజేఁపట్టి
మాయగాపతివచ్చు - మార్గంబుఁజోఁప
చుట్టును వెండియం - చు లమర్చుపసిఁడి
మిట్టపళ్లెరమున - మెఱయు పాయసము
కొమ్మిది యజుఁడు నీ - కు నొసంగుమనియె
నిమ్మనీపట్ట పు - టింతులకెల్ల
యిది దేవనిర్మితం - బిదిపుత్రలాభ
మొదవించు నిదియె యు - ద్యదయకారణము 1610

సేవింపనిమ్మనీ – సీమంతినులను
భూవర! కనుము స – త్పుత్రలాభంబు
అనినదగ్గినలేచి – యంజలిచేసి
జననాయకుఁడుపాయ – సపుఁబల్లిరంబు
రెండుచేతులనంది – ప్రీతిఁజండాంశు
చండప్రకాశ వి – శాలుఁడైనిట్టి
ఘనుసకుతావల – గావచ్చియతఁడు
కనుచాటునొంద – వేగమున దివ్యాన్న
సంపూర్ణకనక భా – జనము భారమున
వంపుగాతనకర – వారిజయుగము 1620
చంద్రదీధితినాక – సంబొప్పుగీతి
చంద్రాననాముఖ – చంద్రరోచులును
పొలుపగు తన యంతి – పురమునకేఁగి
యలతఁగౌసల్యక – య్యన్నంబు సగము
నిచ్చియున్నసగంబు – నిరువాగుచేసి
యిచ్చెనుమిత్ర కం – దేకభాగంబు
కడమయన్నము రెండు – గాఁబంచి యొకటి
యిడియొగ్గి కేయికి – ట్లిచ్చి శేషించు
పాయసాన్నాష్టమ – భాగంబు మఱియుఁ
జేయి చాపంగ ని – చ్చెను సుమిత్రకును. 1630
దివ్యతేజోబలా – ధికపాయసంబు
లవ్యాహతములింతు – లట్లు భుజించి
గర్భముల్ దాల్చినం – గని రాజమణికి
నిర్భరానందంబు – నివ్వటిలంగ
నమరావతీపురం బ – మరేంద్రుఁడేలు
క్రమమునసంతోష – కలితుఁడైయుండె,

—: దేవతలయంశమున వానరాదులు పుట్టుట :—

హరిపుట్టునట్టికా – ర్యమెటింగిదాత
గరుడవిద్యాధర – గంధర్వసిద్ధ
చారణయక్షో – చరకిన్నరులను
స్వారాజుముఖదేవ – సమితినచ్చరల 1640
నందఱుజూచి మీ – యంశంబులందు
నందితసత్వస – న్నాహులం గపులఁ
బుట్టింపుఁ డే మున్నె – పుట్టించినాడ
నెట్టుక జవస త్త్వ – నిధి జాంబవంతు
నన నట్లకాకని – యుంగదజనకు
ఘనువాలి నింద్రుఁడు – గల్పించెమొదట
తపనుండు సుగ్రీవు – కాతుని గురుఁడు
నవుడనలుఁడు నీలు – నలవిశ్వకర్మ
నలుని నశ్వినులమై – దద్విదులను
బలదిరాజసుషేణు – శరభాంగుశరభు 1650
పర్జన్యుడలకాది – పటి బాహు బలస
మర్జితుండగు గంధ – మాదను ధీరు
నురుస త్త్వప్రజకా – యునిమనోవేగ
గరుడునిమేరు శం – కాశశరీరు
రుద్రతేజునిఁగామ – రూపసంచారు
భద్రాత్మజహనుమంతుఁ – బవనుండుగాఁగ
బొడమించి రున్న వే – ల్పులుగల్గఁజేసి
రడవులయందు ని – జాంశ వానరుల
నందఱుఁజవశాలు – లందగుధీరు
లందరుగామరూ – పాతి విక్రములు 1660

గోపుచ్ఛములు సెలుం - గులు వానరములు
నాపూర్ణసత్త్వాధ్య - లరిజయోన్నతులు
శైలభూరుహానఖ - శస్త్రా స్త్రదంత
వాలాయుధులు భూమి - ప్రయ్యలుసేయు
జలధులుగలఁప న - త్రములో రాల్వఁ
గులగిరు లగలింపఁ - గుప్పింప శరధి
మిన్నుల నెగయంగ - మిహిరుగ్రహింప
నన్నిటనేర్పరు - లావనేచరులు
వాలినిసుగ్రీవు - వాలితనూజు
గాలిపట్టిని తారు - గంధమాదనుని 1670
నలుని సుషేణు మైం - ద ద్వివిదులను
కొలిచి కొండలుపనుల్ - గుహలును దరులు
సంకేతములుగాఁగ - జగమెల్లనిండి
యంకిలిలే కద - శాననహరణ
కారణుండగురామ - కార్యనిర్వహణ
భారకులగుచు న - ప్పగిదినున్నంత.

—: శ్రీమద్రామచంద్రావతార ఘట్టము :—

కరమర్థితోఁబుత్ర - కామేష్టియందు
పరగవేల్పులుహ వి - ర్భాగంబులంది
యందరుఁదమయిచ్చ - నరిగినయంత
పొంది నయోధ్య య - ప్పుడు దశరథుఁ 1680
అంగరాజ్యముపకు - నబలతో ఋశ్య
శృంగుఁడుచనిదెమ - హీశుండువసూప
రాజులందరు దశ - రథుఁడంపఁజనిరి.

రాజసంబున నిజ - రాజ్యంబులకును
నాత్మవొంగఁగఁజేరె - నమ్మహీనాథుఁ
డాత్మగేహినులతో - నంతఃపురంబు
జనపతి యంత పుం - సవనాదికంబు
లెనయు వేడుకఁజేసి - యెదురులుచూడ
నెలలొకపండ్రెండు - నిండంగదాల్చి
సులలిత మధుమాస - శుక్లపక్షమున 1690
నవమిఁబునర్వసూ - నక్షత్రముననను
ప్రవిమలబుధవాస - రమున నుచ్చమున
గ్రహములైదుండఁ - గర్కటకలగ్నమున
నహమునం జంద్ర బృ - హస్పతుల్ గూడి
యుదయించిశుభ - దృష్టినుండఁగౌసల్య
సదయాత్మ్మశ్రీరామ - చంద్రునింగనియెఁ.
దివ్యలక్షణయుతు - దేవతానాథు
నవ్యయు నింద్రు న - య్యాదితి గన్నట్లు
సర్వగుణాఢ్యుఁబు - వ్యమునఁగైకేయి
సర్వేశ్వరాష్టమాం - శంబున భరతు 1700
లాలితంబుగమీన - లగ్నంబునందు
భూలోకమందాతు - ఁబుణ్యాత్ముఁగనియె.
శ్రీమించుసుట్టియా - శ్లేషకర్కటక
నామలగ్నంబున - నలినభాంధవుఁడు
నుచ్చస్థితుండయి - యుండ సుమిత్ర
నచ్చరిత్రులను ల - క్ష్మణుని శత్రుఘ్నుఁ
గనియెను చుక్కల - కరణితేజమునఁ
దనరి హుజ్జ్వలయూథి - దశరథాత్మజులు

ఆవేళభువినిండె – నలఱులవాన
దేవతాదుందుభుల్ – దివినెల్లమొరసె 1710
పాడిరిగంధర్వ – భామినుల్మింట
నాడిరి లాస్యంబు – లప్సరాంగనలు
మలసె వాసనలతో – మలయమారుతము
వెలసె వేలుపుల దీ – వెన లాకసమునఁ
బురజను లానంద – మునఁదేలిరపుడు
ధరణీశుతపము నెం – తయు నిండఁబండె
పొంగెనువిల్లెత్తు – పొడవుధరిత్రి
శుంగళా లంకారమయ – మయ్యెఁబురము
దశరథుఁడపుడుగో – దానసహస్ర
దశతులాపూరుషా – ద్యము లొనరించి 1720
భూరిసువర్ణముల్ – భూరిగానొసఁగి
పౌరులు ద్విజులు తె – ప్పలఁదేలనిచ్చి
సేమంబున వసిష్ఠు – చే జాతకర్మ
నామక్రియాదులు – నడపించి యతఁడు
తనయులునలువురు – ధార్మికాగ్రణులు
జనలోకవినుతు లా – జానుబాహువులు
చక్కనిచారు వి – శాలలోచనులు
మిక్కిలిమగటిమి – మించినవారు
సత్యసంధులుసర్వ – సములుఁబుణ్యాత్ము
లత్యుదారులు విన – యవివేకపరులు 1730
వారలందఱిలోన – వర్ణింపరాదు
శ్రీరాముగుణము లా – శేషునకైన

రథములమీదసార - థులమెచ్చింప
బృథులాశ్వముల - నెక్కి-యెన్నికకెక్కఁ
గరివరారోహ సంగ - తులఁజరింప
వెరవుతోఁకానల - వేఁటలాడంగ
గరిడీలు సాదనల్ - గావింప వెఁట
దొరలు రావాహ్వళిఁ - దులకించి మఱల
నెరవాదులయి కవల్ - నెమ్మితోఁగూడి
సరవితోఁరామల - క్ష్మణులొక్క-జతయు 1740
భరతశత్రుఘ్నులే - ర్పడి యొక్క-జతయు
నొరిమతోనన్యోన్య - ముద్దులుగూడి
వెలయుచోసౌమిత్రి - విలువిద్యవేర్మి
సలలితపితృభక్తి - సమతానిరూఢి
పెనుపొంద రాముపై - పిన్నటనాఁట
మునుకొనినెయ్యంబు - మొలపించు మదిని
రామచంద్రుఁడును ని - ద్రల భోజనముల
సాములచదువుల - సవరణలందు
నీరాడునెడఁ జాల - నెనరువాటిల్ల
నారసితనయుల్ల - ననుజునినడపు. 1750
ధరణీశ్వరుండిట్టి - తనయులఁగూడి
హరిదేవతలతోడ - సమరినజూడ
సకలలోకములకు - స్వామియౌనజుని
యకలంకసంతోష - మనుభవింపుచును
తనయులకెల్ల ను - ద్వాహముల్ సేయ
తనగురుండునుఁదానుఁ - దలంపుచున్నంత.

—: దశరథునికడకు విశ్వామిత్రుడు వచ్చుట :—

యిచ్చమీదటికార్య - మెల్ల నెటింగి
వచ్చెనచ్చటికి వి - శ్వామిత్రమౌని
దా వారికులతోడ - తనవచ్చురాక
యా వేళ నెఱిఁగింపుఁ - డనవారుభీతి 1760
విన్నవించెను మహీ - విభుఁడు తానున్న
యున్న తాసనము కా - లూఁదక డిగ్గి
యింద్రుండుబ్రహ్మకు - నెదు రేఁగుమాడ్కి
సాంద్రభ క్తిని వసి - ష్ఠసమన్వితముగ
గాధేయుకడ కేఁగి - కాంచి యమ్మునికి
సాధువై ఖరినమ - స్కారంబొనర్చి
యతిభ క్తినర్ఘ పా - ద్యంబులొసంగ
అతఁడమ్మహిపాలు - నాశీర్వదించి
" నేమమీరాజ! వ - సిష్ఠభద్రంబె ?
భూమీశ! లెస్సలె - పుత్రులకెల్ల ? 1770
కుశలమే ? నీరాష్ట్ర - కోశంబులకును
దిశలభూవరులు వి - ధేయులేనీకు ?
సుఖమె మీప్రజలకుఁ - జుట్టంబులకును ?
సఖులెల్లనానంద - సహితులై నారె ?
పరిణామమా నీదు - పడఁతులకెల్ల?
దొరసియుందురెగడి - దొరలునీయాజ్ఞ
సామంతులెపుడు - చనువుగొందురె?
నేమముల్ నడుచు - నే నీయాశ్రితులకు ?
నడపుదేరాష్ట్రికంట - కశోధనంబు?
కడతేర్చినావెసం - గరమున రిపుల? 1780

మాననీయమై ధర్మ – మార్గంబు? దేవ
మానుషకర్మముల్ – మఱినడుపుదువె?''
అనిన ''నీదయచేత – నంతయు లెస్స''
లని యందరును స – భ్యాయతనంబుచేరి
యున్నతాసనముల – నుచితనైఖరుల
మున్నువసిష్ఠు న – మ్మునిరాజునునిచి
యారాజుసింహాస – నా రూఢుఁడగుచు
గౌరవంబుగఁ జూచి – కౌశికుఁబల్కె.
''భోరుననిర్జల – భూమినిఁగురియు
ధారాళమగునమృ – తపువానరీతి 1790
తగినదంపతులకుఁ – దనయులుగలిగి
యగణితసంతోష – మందించినటుల
యెనేనినాళ్లఁబో – యిన సొమ్మ్మమఱల
కన్నులముందరఁ – గనుపించుకరణి
కొరికతారేఁగి – కొలుచునవ్వేల్పు
వారకయెదురుగా – వచ్చినమాడ్కి
మునినాథ! నామనం – బునకునీఁరాక
యనుపమసంతో – షమందించెనిపుడు.
ఎంతకల్యాణమ – య్యెనునేటిదివస
మింతటివేడుక – యెట్లువాకొందు 1800
ఫలియించెనాదు త – పంబులన్నియును
సులభంబుగా మిమ్ముఁ – జూడంగఁగల్గె
యేనుసేసినభాగ్య – మెవ్వరుఁజేయు
రానందమగ్నుం – డనైతి నిప్పేళ
రాజర్షివయ్యును – బ్రహ్మర్షివైతి

నే జటీంద్రులకైన - నీశక్తిగలదె?
నీవుచచ్చుటఁజెసి - నేఁడునాభూమి
పావనంబయ్యెనా - భాగ్యవై భవిని
నాకేశవందిత! - నాకిట్టిమేలు
చేకూరఁదలఁచి వి - చ్చేసితిరిటకు 1810
నేమివేఁడిననిత్తు - నెటుసేయుమనిస
తామసింపకొనర్తు - తప్పదీమాట
అవుగాముఁలెన్నక - యనుమానముడుగి
ప్రవిమలాత్మకనన్ను - ఁబనిగొనుమిపుడు.
అనుచువీనులకు నా - త్మాంబుజంబునకు
ననురాగకరమైన - యధిపతిమాట
వినివసిష్ఠాదులు - వినుచుండవేఁడు
జననాథుఁజూచి వి - శ్వామిత్రుఁడనియె.

—: రామునిఁదనతోఁగూడఁ బంపుమని విశ్వామిత్రుఁడు దశరథు నడుగుట :—

"ఈమాటవలికితి - విక్ష్వాకుతిలక!
యేమహిశులు సాటి - యేనిన్నుఁబోల్వ 1820
బుద్ధిమంతుడ వె - పుడునువసిష్ఠు
బుద్ధియూహించ నె - ప్పుడునీకుఁదొడవు
పలికినపలుకు త - ప్పకసత్యకీర్తి
నిలుపుమునూ ృత - నిరతుండవగుము
యాగంబొనర్చెద-ఁనసుదైత్యులుసాగనీక
మాంసలచిత్తులై - మదిఁగ్రొవ్విర క్త
మాంసముల్ సవన ని - ర్మలవేదియందు

కురియింపుచున్నాడు - కోపించి వారి
బొరిగొనఁజాలుదుఁ - బొలివోవుతపము 1830
ననియెంచివార్పైఁ - నలిగి శపింప
మినిరామునిదియేని - మి త్తంబుగాఁగ
తొడుకొనిచను బుఁ - ద్ధితో వచ్చినాఁడ
కొడుకనిచూడక - కువలయాధీశ !
కరుణాభిరాము సం - గర రంగభీము
నరవిందహితధాము - నతిపుణ్యనాము
వరగుణైకలలాము - వైదిరాము
చిరయశోధనకాము - శ్రీరాముఁగూర్చి
అనుపుమునావెంట - నాత్మీయతేజ
మునఁగాతు నతని న - మ్మము నాదుపల్కు 1840
చంపింతు నతనిచే - సవనభూతకుల
సంపూర్తి గావింతు - సవనంబునేను
ముల్లోకమునకీర్తి - మొనయింతునీకు
నెల్లసంతోషంబు - లీయఁజాలుదును
రామునిచేఁగాని - రాక్షసులితర
సామాన్యనృపులచే - చావకురారు
పాపాత్మకులు కాల - పాశసంయుక్తు
లీపుణ్యచేఁగాక - యేలత్రుంగుదురు
పుత్రమోహముమాని - భూప ! నీజ్యేష్ఠ
పుత్రునినావెంటఁ - బొమ్మనిపనుపు 1850
యేనెఱుంగుదు నిది - యీవసిష్ఠాదు
లైనపెద్దల కభి - వ్యక్తమిత్తెఱఁగు
వేఱొండుతలఁపులు - విడిచినావెనుక

మీరామునంపించు - మీ యనిపలుక
ధర్మార్థకామహి - తంబులౌ పరమ
ధార్మికుండైనయా - తపసిపల్కులకు
శోకంబుభయమును - సాఁకనేమియును
వాఁకొనలేక భా - వముపల్లటిల్ల
మ్రానురీతి మూహూర్త - మాత్రంబునిలచి
మేనుపడంకయే - మియుఁదెల్విగాక 1860
ఊరక తానుండి - యొకకొంతఁదెలిసి
యీరెలుంగున నమ్మ్ - నీంద్రునకనియె.

—: విశ్వామిత్రునివెంట రాముని బంపుటకు
దశరథుఁడు చింతిల్లుట :—

"యేమిపల్కుదు? బది - యేనేండ్లవాఁడు
రామచంద్రుండు సా - రసపిలోచనుఁడు
యేజాడనంపుదు - యేఁజూచిచూచి
రాజధర్మములనే - రఁడు పోరొనర్ప
అక్షౌహిణీబలం - బతిశౌర్యసార
మఱియం బదిగొల్వ - నరుదెంతునేను
నావారునేనుదా - నవ్వులఁద్రుంపుదుము
పావనాత్మ! శరీర - పర్యంతమునకు 1870
యాగంబునెఱవేస్తు - నప్పసిబిడ్డ
యాగడంబులుగాక - యనిసేయఁగలఁడె?
చిప్పకూఁకటులనా - శ్రీరామచంద్రు
నొప్పనే పట్టి దై - త్యులపాయఁద్రోయ
వివిధమాయోపాయ - విధులు రాక్షసులు

దివిజులనైన సా – ధింపనోపుదురు
అట్టివారలగెల్చు – ననిరామచంద్రు
కట్టు వేడితిరి? నో – రెట్లాడెమీకు?
జగడంబులెఱుఁగునో – స్వబలంబు తెఱఁగు
పగవారిబలమని – పరికింపంగలఁడొ 1880
బాలుఁడస్త్రకళాప్ర – భావంబు లెఱుఁగఁ
జేలయ్యనీబుద్ధి – యీచందమయ్యె?
నేరాము నెడబాసి – నిమిషమాత్రంబు
నేరుతునె మేన – నిలువఁబ్రాణముల
రామచంద్రుఁడెనాడు – ప్రాణంబు రాముఁ
గామించుబలము ని – క్కమయేని నీకు
యేనునాసైన్యంబు – లెల్లను వెంట
మానీంద్రవత్తునీ – మఖముచెల్లింతు
నరువదివేయేండు – లాత్మజుల్ లేక
దరిద్రొక్కియున్నయి – త్తరిబుత్రులనుచు- 1890
కలిగినా రిందులో – కల్యాణశీలుఁ
డలరాముఁడొకఁ – డె నాప్రాణాధికుండు
యెవ్వరారాక్షసు – లెవ్వాఁడువనిచె?
నెవ్వనితనయు లా – హీనమానసులు?
నేపాటివారు వా – రేర్పడఁబల్కి?
నీపూనిక నెరవెర్తు – నిజముగాననిన''
నతనిమాటలువిని – యలఁతినవ్వొలయ
క్రతురక్షణార్థియా – గాధేయుఁడనియె.
''లోకకంటకుండు త్రి – లోకభీకరుఁడు
ప్రాకటభయశాలి – రావణాసురుఁడు 1900

బ్రహ్మవరంబునఁ - బ్రబలినవాఁడు
బ్రహ్మసంతతివాఁడు - పరమసాహసుఁడు
ప్రౌఢయశుండువి - శ్రవసునందనుఁడు
గూఢమిఁజుఁగఁ గుబే - రునికిన్నగజుఁడు
నాసవనంబు వి - ఘ్నముసేయుఁగర్త
యాసురారాతి - నానాసురభర్త
నతని పంపునవచ్చి - నట్టిదుర్జయులు
ప్రతిభమారీచ సు - బాహులన్వారు
దశరథభూప! యా - దానవాధములు
దశక్రతవనమేఁ - దలకొనిసేయఁ 1910
జేతురు విఘ్నముల్ - శ్రీరాముఁబనుపు''
మీతఁడొక్కఁడు సమ - యించువారలను.
అవివిని గుండియ - యవిసి శరీర
మనశంబుగా నాల్క - నటతడిలేక
నడుములువిఱిగి ద్రై - న్యంబుతోమెడలు
నడి కొశికమునీంద్రు - పదములవ్రాలి,
''బ్రదికింపవయ్యయో - పరమమునీంద్ర!
యిదె తనూభవదాన - మీవయ్యతండ్రి
తల్లియును గురువునుఁ - దండ్రియైనంబు
లెల్లరునా పాలికిఁ - దె నిక్కువము 1920
రావణునకునంద - రమువణంక్కుదుము
నేవెరతును రాము - ని గణింపనేల?
మనుజులనెల్లనో - మనఁబూఁపలట్లు
కనిమ్రింగువాని నే - గతిగెల్వవచ్చు?
శాలుండువానితోఁ - గలహింపతెఱుఁగు

కాళియైననువానిఁ - గనియోడిపరచు
వానిపంపునఁబూని - వచ్చినవాఁడు
సూనుల సుందోప - సుందదైత్యులకు
నేమెల్లనోపుదు - మీ వాఁడెనక
మాముందరసుబాహు - మారీచులనుచుఁ 1930
బలుకకుఁడొకఁడైన - బలముతోఁగూడి
చలమునం బోరుదు - సాధింతువాని
నెటులైనమేలునీ - వింకిటమీఁద
జటి వర్య! మారామ - చంద్రునిమాట
తలఁపకు " మనవ్రుఁడు - దశరథవిభుని
పలుకులకునుసెయ్యి - పై వేఁచినపుడు
భగ్గునమండిన - పావకురీతి
దిగ్గునలేచిగా - ధేయుఁడిట్లనియె.

—: వసిష్ఠుఁడు విశ్వామిత్రునిమహిమ రామునకుఁ జెప్పుట :—

తగునయ్యయిటులాడి - తప్పరాఘవుల
కగునయ్యయిటువంటి - యసృతవాదంబు 1940
నీచేత నీకార్య - నిర్వాహభక్తి
చూచికాదనిన - చో సూయేమిగొఱత
మంచిది యిందుచే - మాకేమిమ్రోయుఁ
గాంచెదు నాదు యా - గముచిక్కువడిన
నెఱుఁగకయున్నా - రమే వచ్చినట్టి
తెఱవుమాకేమిం - తతీరనిపనియె.
చుట్టాలునీవును - సుఖముననుండు
పట్టభద్రుండవై - పదివేలువచ్చె

రాముని మేమునే - రక తలంచితిమి
మామీదినేరంబు - మదిసహియింపు
మనునంత గడగడ - నల్లాడె ధరణి
వనధులు పిండలి - వండుగాఁగలఁగె
జలజలరాలె న - క్షత్రగణంబు
కలఁగి భీతిల్లి ది - గ్గజములుమ్రొగ్గె
గ్రక్కునసెల్లెడఁ - గావిరుల్గప్పి
దిక్కులన్నియును వి - దిక్కులైతోఁచె
నావేళభానువం - శాచార్యుఁడైన
ధీవిశాలుఁ డమంధ - తీవ్రాణవిభుఁడు
మానినోపము రాజు - మాటతెఱంగు
పైనగుకార్యంబు - పరికించి పలికె.
"భూమీశ! మీవంశ - మునరాజులెల్ల
తాముపల్కిన మాట - తప్పరెవ్వరును
ధర్మస్వరూపుఁడు - దారమానసుఁడు
ధార్మికాగ్రణి చిరం - తనతపోరాశి
యితనితోమును మించ - నిందఱువినఁగ
ప్రతినలుచేసి ద - బ్బరలాడనగునె?
వలదీ యధర్మప్ర - వర్తనంబింత
సులభుఁడే మనకు నీ - సుజ్ఞానధనుఁడు
చేసెదనని పల్కి - సేయనివాఁడు
చేసినయట్టియ - శేషపుణ్యములు
బూదిలో హూమమై - పొలియుఁగావునను
కాదుసుమీ మీఱి - గాధేయునాజ్ఞ
పావకపరిధిచ్ఛే - బదిలమై, యరిభ

యావహంబగునట్టి - యమృతంబుగీతి
నీమునివెంటబో - యిన నెల్లనాడు
రాముని కేల కొ - ఱంతరానేర్చు?
యకృతాస్త్రుఁడైన నీ - యనపంపువలన
సకలశాత్రవులను - సమయింపనేర్చు
ఘనపుమీకౌశిక - పరిపాలితునకు
మనరామునకుసామ్య - మా? జగత్త్రయము 1980
యీమానివరుఁవెంట - నేఁగినజాలు
రాముతోనెదురువా - రా? నిశాచరులు
శౌర్యోన్నతుఁడు సత్య - సంధుఁడత్యంత
ధైర్యమానసుఁడుశాం - తవివేకధనుఁడు
ననఘుఁడు దివ్యశ - స్త్రాస్త్రకోవిదుఁడు
ఘనతరబుద్ధిమా - ర్గవిశారదుండు
కౌశికుఁడపె రఱు - గావించువాఁడు
ఘీశాలిమరి కల - ఁడే విచారింప
గరుడగంధర్వరా - క్షస యక్ష ఖచర
సుర సిద్ధ చారణ - స్తోమంబునందు 1990
తెలియరెవ్వరును గా - ధేయుదివ్యాస్త్ర
బలము భృశాస్యుని - భార్యలైనట్టి
జయయు సుప్రభయు ద - క్షతనూజ లట్టి
దయితల యందు పు - త్రశతంబుగాంచె
నొక్కొక్కసతియందు - నొకయేఁబదేసి
లెక్కఁబుత్రకులు గ - ల్గిన భృశాస్యునకు
జయకునేఁబది మహా - స్త్రములుప్రయోగ
నియతంబునైయుండు - నిఖిలయుద్ధముల

నుపసంహరింపంగ - యోగ్యంబులయ్యె
నపుడుసుప్రభగాంచు - నిన్నియస్త్రములు 2000
నివియెల్లనేరుచు - నీకౌశికుండు
వివిధంబు లితరాస్త్ర - విద్యలునెఱుఁగు
నేరుపు నిన్నియు - నీకుమాఱునకు
శ్రీరాము నిమ్మని - సింహాన కిమ్మ్ని
వలసినయపు డపూ - ర్వములుగల్పించు
దెలియరెవ్వరును గా - ధేయునిమహిమ
యీతండు విల్లండె - నేనిదేవతలు
భీతిఁబాఱకదండ - వెట్టంగలేరు
వచ్చెను కీర్తిదే - వలసియిచ్చటికి
నిచ్చెదనని బొంక - నెట్లగునీకు 2010
ననుమానములుమాని - యనుపుశ్రీరాము
జననాథ! లక్ష్మణ - సహితంబుగాఁగ
బిలిపింపు" మన గురు - ప్రియవచనములు
తలమోఁదనుంచి సం - తసమందిరాజు

— రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంటనడుచుట —

రప్పించుటయు రఘు - రాముండు ముదము
ముప్పిరిగొనఁగ త - మ్ముఁడుఁదానుఁగదలి
తల్లులకెల్ల వం - దనములుచేసి
తెల్లముగా వారు - దీవెనలొసఁగ
వామదేవాదులు - వలగొనిమ్రొక్కి
సేమమా వారియా - శీర్వాదములను 2020
చేరితండ్రికిమ్రొక్క - చిన్నిబాలకుల
గారామ్ముతోనెత్తి - కౌగిటఁజేర్చి

కన్నులబాష్పాంబు – కణములురాల
నన్నువబిడ్డల – నంకపాళికల
ముద్దాడిశిరములు – మూర్కొనిమమత
గొద్ది కన్నులఁజూచి – కూఁకటుల్ దువ్వి
యిరువురచేతులు – నిరుగేలఁబట్టి
నరపతి గాధేయు – నకు నొప్పగించె.
తనకుమొక్కినయట్టి – దశరథుపట్టిఁ
గని వసిష్ఠుఁడురాము – కరముల నిమిరి 2030
సకలాంగరక్షకై – చాలమంత్రించి
యకలంకమతిగొల్వుఁ – డనిపనుచుటయుఁ
గైకొనివారలఁ – గౌశికుఁడమర
లోకంబునకు నాత్మ – లోఁదీఱె భయము
శుభశకునంబులు – చూచుచు రామ
విభుఁడువెంబడిరాఁగ – వెనకలక్ష్మణుఁడు
కవదొనల్ జోడుసిం – గాణులుదాల్చి
యవిరళప్రీతి పం – చాననుండైన
శేషునికైవడి – చెలువొప్పువారి
వేషముల్ కన్నుల –విందొనరించె. 2040
అసములు బద్దగో – ధాంగుళీత్రాణు
లసిధరుల్ శాకప – క్షాంచితులగుచు
నల యజుంగని కొల్చు – నశ్వినులనఁగ
నలరి రమ్మునివెంట – నక్కుమారకులు
శంకరువెనకవి – శాఖకుమారు
లంకిలిలేకపా – యకకొల్చురీతి
అర్థయోజనమాత్ర – మరిగి రాజన్య
మూర్ధన్యతోడ న – మ్మునియిట్టులనియె.

—: విశ్వామిత్రుడు రామునకు బలాతిబలలను విద్యలనిచ్చుట :—

"రామసింపకుఁడు చే - త జలంబులంది
యామేరసంధ్యశు - ద్ధాచమనములు
చేయుఁడుమీరన" - చెప్పినయట్ల
సేయువారలఁజూచి - చిరతపోధనుఁడు
సకలమంత్రకియా - స్పదములై యెలమిఁ
బ్రకటించుబల యతి - బలయునావెలయు
నుత్తమంబగువిద్య - లుపదేశమొసఁగె.
అత్తరి భావికా - ర్యంబు లూహించి
యారెండువిద్యలు - నాకలిడప్ప
లేరాఁపసులమాయ - లిచ్చలభయము
మఱపులు రావని - మహిమమూల్ దెలిపి
"సరిలేరుమీకుభు - జాశౌర్యములను
నతులంబులైన వి - ద్యలునేర్చుకతన
సతతవిజ్ఞానవా - సనఁబొయకుండు
పుట్టెనీవిద్య లం - భోజగర్భునకు
పట్టఁగాదెల్పితి - పాత్రముల్గాన
తలఁచుకార్యముల సా - ధనములన్నిటను
వెలయుఁడిందుల లో క - వినుతవర్తనల"
ననుచునాదేశింప - నమ్మంత్రయుగము
వినివాహనేర్చి భా - వించికౌశికుని
గురునిఁగానాత్మఁగై - కొనిసేయవలయు
పరమశిష్యవిధాన - పరిచర్యసేసి

రామచంద్రుండు శ – రత్కాలతపన
రామణీయకమహో – రాశియైమించె.
ఆరాత్రిసరయూత – టావనియందు
నారాఘవులును మ – హితపోనిధియుఁ
దృణశయ్యలందు ని – ద్రించివేగుటయు
గుణశాలియాకౌశి – కుఁడు కోసలేంద్ర
కన్యకాగర్భము – క్తాఫల! రాగ
దన్మయతను ప్రభా – తంబయ్యెనిపుడు
తావితోనురలుబ్బుం – దారకాస్యముల
తో వికసిల్లె ని – ద్దుర మేలు కొనుము! 2080
శ్రీరామ! మునికోటి – చింతతోఁదమము
దూరమై తొలఁగె ని – ద్దుర మేలుకొనుము!
బలురక్కసులప్రతా – పంబులతోడఁ
దొలఁగెతారకలు ని – ద్దుర మేలుకొనుము!
మొగిసెను రక్కస – ముదితలకన్నుఁ
దొగలతోఁదొగలు ని – ద్దుర మేలుకొనుము!
దశరథరాజను – ధాపయోరాశి
శశధర! నిద్దుర – చాలింపవయ్య!
భరతాదిసోదర – భావమిళింద
సరసీజ! నిద్దుర – చాలింపవయ్య! 2090
మాయానిశాచర – మదవన్మరాళ
తోయద! రామ! ని – ద్దుర లేవవయ్య!
పర్జన్యముఖదేవ – పాలనశౌర్య
దుర్జయ! రామ! – నిద్దుర లేవవయ్య!
మలసియగస్త్యాశ్ర – మంబుఖేదములఁ

తొలంగింపవలయు ని - ద్దుర లేవవయ్య!
సరణిలోనర్థయో - జనమాత్రఁజిన్న
దురమున్నదొకటి ని - ద్దుర లేవవయ్య!
చెనకి నాజన్నంబు - చెఱుచుదానవులఁ
దునిమింపవలయు ని - ద్దుర లేవవయ్య!'' 2100
అనుచు మేల్కొలుప నో - య్యన లేచియతని
యనుమతిఁగాల్యసం - ధ్యాదులుఁదీర్చి
మునిరాజువెంట త - మ్ముఁడుఁదానుఁగదలి
యొనరుగంగాసర - యూసంగమమున

—: అంగదేశపు వృత్తాంతము రామలక్ష్మణులకు
విశ్వామిత్రుఁడు చెప్పుట :—

పుణ్యాశ్రమమొకండు - పొడగని ''మునివ
ర్యా! యీవనమెవ్వ - రిది?'' యంచునడుగ
నచటివృత్తాంతమా - ద్యంతంబుఁదెలియ
వచియించెఁబ్రీతివి - శ్వామిత్రుఁడంత.
''హరుఁడుపార్వతిఁబెండ్లి - యై మూనివరులు
సురలునుఁగొల్వని - చ్చోనుండునపుడు 2110
దర్పంబుచేతఁగం - దర్పుండుగినిసి
నేర్పుచాలకతోడ - నె యనంగుఁడయ్యె
నందుచే నంగరా - జ్యమనంగవెలసె
నిందుశేఖరవాస - మిమ్మహాశ్రమము.
ఆదేవుఁశిష్యులీయ్య - ఖలసంయములు
పోదమచ్చటి'' ఖని - పోయిరచ్చటికి
అవనసీమది - వ్యజ్ఞాననిధులు

పావనాత్ములు మది - భావించిచూచి
యెదురుగాఁజనియమ్మ్ము - నీంద్రుసేవించి
పదములకర్ఘ్యంబు - పాద్యంబునొసంగి 2120
శ్రీరామచంద్రుఁబూ - జించిసౌమిత్రి
నారూఢభ క్తితో - నర్చించి వారి
వేడుకముప్పుర - వేడుక యుచట
నాడెల్ల నిలువవి - న్నపమాచరింప
నియమముల్ దీర్చిమూ - నియుఁదారునచట
శయనించిరప్పుడి - క్ష్వాకువంశజులు
మునివరబహుమాన - ములను గాధేయ
ముని కథావృత్తాంత - ముల నాటిరేయి
యచ్చటనుండివా - రమ్మఱునాఁడు

—: మలయకటకూశ దేశ వృత్తాంతము :—

మచ్చికమీర న - మ్మానిపుంగవులు 2130
తెప్పించునోడ గా - ధేయాన్వితముగ
నప్పుడువారెక్కి - యలఘుత్పవాహ
రంగ త్తరంగప - రంపరాపూరి
తాంగజారాతికే - శాంతరంబైన
గంగాస్రవంతినిఁ - గడచుచో శ్రవణ
మంగళప్రదమైన - మధురస్వనంబు
వీతేర విని రఘు - వీరుఁడీమోఁత
యేతోయమనమూని - యెఱిఁగి యిట్లనియె.
"కైలాసగిరిమీఁదఁ - గలదుమిక్కిలి వి
శాలమై మానస - సరసినాఁగొలను 2140

అజునిమానసమున – నదిజనియించె
నజపాత్రయట్టి మ – హాసరోవరము
జాలె త్తిప్రవహించి – సరయువై మించె.
భూలోకముననిట్టి – పుణ్యంపు టేరు
సాకేతపురిచుట్టి – జాహ్నవియందు
నేకీభవింపన – య్యిరువాగుఁగూడి
సంధించునెడల త – త్సంగమజనిత
బంధురధ్వనియిది – భక్తినీక్షింపు
సేవింపు'' మనవారు – చేయె త్తిమ్రొక్క-
నావల గంగామ – హానదిదాఁటి 2150
దరిజేర్చెమము గా – ధితనయుఁడన్నట్లు
దరిజేరియవ్వల – దక్షిణదిశను
శరభవరాహకా – సరిబుుక్షభల్ల
రురుసింహగవయశా – ర్దూలమాతంగ
కాకఘూకారవ – కంకవిరావ
భీకరంబైన య – ఘోధ్యకాననము
దవ్వులఁగనుఁగొని – తాపసనాథ!
యెవ్వరినెలవది – యెటిఁగింపుమనిన
నివిదివ్యదేశంబు – లినవంశ! మొదట
యవి మలదముకరూ – శాఖ్యమైవెలయు 2160
వృత్రాసురునిఁజంప – వెనువెంట హత్య
సుత్రామునుఁబీడింప – సురలుమానులును
నిచ్చోట కుండల – నెల్లతీర్థములు
తెచ్చిస్నానమొనర్పఁ – దీరెపాపంబు
అగవై రినిర్మలుం – డైనట్టికతనఁ

దగనొండుమల - దాభిదానంబుచేత
నచ్చోటనాఁకలి - యణఁగినకతన
యిచ్చెఁగరూశాఖ్య - యింద్రుఁడమ్మహికి
నతిశయశ్రీలచే - నమరునిందు
గతకాలమున వెన - కనుయఱుజాతి 2170
భామిని సుందుని - భార్యమారీచ
నామంబులగల యట్లు - నకు దల్లియగుచు
కొడుకునుఁదాను నుఁ - గూడియీసీమ
నడవిగాఁజెఱిచి యా - తాయాతజనులు
సమయింపుచుండు ని - చ్చటికర్థయోజ
నము మేరనుండుఁ దా - నవి యున్నచెంకి
దానినిమిత్తమై - దారుణంబైన
యీనట్టడవిత్రోవ - నేతేరవలసె
యిట్టిరక్కసిఁద్రుంచి - యీరాజ్యమునకుఁ
గట్టడసేయు మ - కంటకశ్రీలు 2180
యీత్రోవరానేర - రింద్రాదిసురలు
నీతోడుగలనాకు - నిశ్శంకమయ్యె.
పాపాత్మురాలిది - పట్టి వధింపు
మాపూర్ణవిఖ్యాతు - లందుము నీవు
యెచ్చరించితిననన్న - యెంతయుమదికి
నచ్చెరువుగ రాముఁ - డమ్మానినిఁనియె.
''ఆఁటది యబల యు - క్తొంగనయిట్టి
మేటిసత్త్వముదీని - మేనికెట్లొదవె?
యఱుభామినియయ్యు - నదియేల? ఘోర
రాక్షసకర్మము - రంభిణియయ్యె? 2190

వివరింపు" మన రఘు – వీరునిమాట
చెవిసోకిపలికె కౌ – శికమునీంద్రుండు.

—: తాటకా వృత్తాంతము :—

అదియందు సుకేతుఁ – డను యక్షవరుఁడు
గాదిలబిడ్డలఁ – గానక వగచి
ధాతనుఁగూర్చి – తపమాచరింప
నాతరింబ్రత్యక్షు – మై పద్మభవుఁడు
వెయ్యేనుగల లావు – వెలసియట్టి
తొయ్యలినిత్తు పు – త్రునొసంగనీకు
పొమ్మన్నయక్షుండు – పుత్రికంగాంచి
యిమ్మన్నసుందుల – కిచ్చెభార్యగను. 2200
మారీచు వాని కు – మారుండువాఁడు
ప్రారబ్ధమైన శా – పము ప్రాప్తమగుట
దానవుఁడయ్యెనం – తటసుందుఁడీల్గ
వానిభామిని కామ – వశ్యాత్మయగుచు
గట్టివాతనమున – కాఁకచేనొడలు
పట్టఁజాలకవెట్టి – వట్టినయట్ల
తపముసేయుననగ స్త్య – తాపసుఁజూచి
కృపతోడనన్ను వ – రింపు మీవనుచు
వలవంతచే పయి – వ్రాలఁజేరుటయు
కలశజుం డలిగి రా – క్షసివి గమ్మనుచు 2210
శాపమిచ్చిన నిశా – చారిణీయగుచు
రూపింపుదారుణ – రూపంబుతోడ
యిటులగస్త్యుండు శాప – మిచ్చునేయనుచు

నటపట్టి యయ్యా శ్ర – మావాసులైన
యతులఁబీడింపుచు – న్నది దానిఁదునిమి
వెతలెల్లమాన్పు మ – ద్విమలాత్మకులకు
నిపుడుగోబ్రాహ్మణ – హితమాచరింపు
ముపకారమొనరింపు – ముర్వికినెల్ల
నీవెకా కితరులు – నిర్జరులైన
లావునందీని వ్రే – లనుఁజూపలేను 2220
యిదియాఁడుకొల – యనియెంచకు నీదు
మదిలోనరాజ ధ – ర్మమువిచారింపు
శిష్టరక్షణమును – శ్రీరామచంద్ర!
దుష్టనిగ్రహము నీ – దుష్ప్రవర్తనము
తరుణి విరోచను – తనయ మందరను
గిరిభేదివధియించి – కీర్తిగైకొనియె.
ఇలయెల్లఁదొల్లియ – నిద్రంబుసేయఁ
దలఁపవిష్ణువు శుక్రు – తల్లినిఁదునిమె
మఱియుధార్మికులైన – మనుజనాయకులు
పఱచుటింతులఁ జంపి – పావనులైరి. 2230
నామాటచేదీని – నాతిగా యనుచు
నీమదిఁగొంకక – నేఁడె దండింపు
మను మాట విని యప్పు – డంజలిచేసి
వినయంబుతోరఘు – వీరుండిట్లనియె.

—: తాటక వధ :—

అంపుమనుచుముందె – యడిగితిననున్ను
నంపె మాతండ్రి – నీయడుగులవెంట

నలవసిష్ఠాదుల - యనుమతిసేయ
వలసి నీవెనువెంట - వచ్చినవాఁడ
చెప్పినబుద్ధులు - శిరసావహించి
యప్పుడె మీచిత్త - మలరించువాఁడ 2240
అలయగస్త్యాదులై - నట్టిమానులకు
నిలవేలుపులకునే - హితమొనరింతు
ననుగులక్ష్మణుచేతి - యమ్ములవిల్లు
మునిచూచిమెచ్చ రా - ముఁడుకేలనంది
నారిసారించి గు - ణధ్వనిసేయ
భోరుకలఁగెను - భువనంబులెల్ల
కంటకారులఁగూర్చు - గల స్వయంవరణ
ఘంటాధ్వనులు దేవ - కామినులకును
నార్తరక్షణకథా - యతవందిబృంద
కీర్తనల్ రాఘవాం - కితబాణములకు 2250
సంతతాహ్వానముల్ - సంగరాహార
చింతఁగ్రుమ్మరుమని - శ్రేష్ఠవీనులకు
రాజితజలధరా - రావముల్ దైత్య
రాజన్యచేతోమ - రాళంబులకును
ఆధ్వని విని తాట - కాసురి చాల
సాధ్వసంబున గుండె - ఝల్లుమనంగ
దిగులుచే నేమియుఁ - దెలియకఁగడుపు
పగిలి చెమర్చికం - పమునంది భ్రమసి
భ్రమానుగంట ముహూర్త - మాత్రంబునేల
యూనుక కరములు - నూరటనొంది 2260
ధిటదెచ్చుకొనిక్రొత్త - తెలివితో నాధ

మెట్టనుండివిననయ్యె - నెట్టిదోయనుచు
నాత్రిమోతఁవచ్చుచా - యనెవచ్చుదాని
భీమారుణేక్షణ - భీకరాకారఁ
జూచి కాటుకకొండ - చొప్పగుమేను
యేచిపై పొడవుగా - నెత్తుఁజేతులును
మెఱుపులువెదచల్లు - మెఱుఁగుకోరలును
హరిగెల రీతి న - ల్లాడుఁజన్నులును
వివృతాస్యగ ర్తంబు - వెళపై నకకడుపు
గవని వాకిళులట్లు - కరమొప్పుఁజెవులు 2270
వంకరముక్కు గ - వ్వలవంటిపండ్లు
సంకుకామాక్షులు - జగజంపుజడలుఁ
గలిగి పై వచ్చుర - క్కసిఁజూచినగవు
సెలవులం దులకింప - శ్రీరాముఁడనియె!
"కంటివె లక్ష్మణ! కై - కోదు మనల
దంటరక్కసి దీని - దాని యచ్చెరువు
పెనుఁగొండవలె నిది - పెరిగిపై రాఁక
కనసెంతవారికి - గర్భముల్ గలఁగు
మోడుసేసెద దీని - ముక్కునుఁజెవులు
చూడు నీవెన్నడు - చూడవింత 2280
బుద్ధిరాఁజేతు ని - ప్పుడ నిశాచరికి
వద్దేలమనకు స్త్రీ - వధమాచరింప"
అనసంత తాటక - యట్టహాసమున
బెనుఁగొండయోయనఁ - బేర్చిపై రాఁగ
దిగులొందివెఱచిఁగా - ధేయుండుదాని
నగణిత టంకాక్కార - మడర్చినిలిషి

వెఱపు లేకుండదీ – వించియెవ్వరికి
వెఱవని రఱుగా – వించెరామునకు
నాలోన వివిధది – వ్యాస్త్రములు దుమ్ము
రాలును మీదవ – ర్షముగాఁగఁగురిసి 2290
తాటకరాఁజూచి దశర – థాత్మజుఁడు
హాటకపుంఖంబు – లై నబాణముల
నన్నియుఁబోవై చి – యర్ధచంద్రాస్త్ర
మెన్నికసంధించి – యె త్తినరెండు
చేతులు మొదలంట – చిదిమివై చుటయు
భీతిలే కదిచేరఁ – బ్రియసహోదరుఁడు
సౌమిత్రిచూచి యు – స్త్రంబులురెంట
తామక్కుఁజెవులు చి – త్రంబుగాఁదుని మె.
చెవులుముక్కునుఁబోయి – చేతులుందునిసి
భువియెల్లనిండనా – ర్చుచునోరుఁదెఱచి 2300
మ్రింగెద ననిచూచి – మించి రాలేక
యంగంబుకనుపింప – కాదుష్టబుద్ధి
మింటికినెగసి యే – మియుఁగోఁచనీక
కంటికి తనయున్కి – గనుపింపరాక
మాయగల్పించియా – మారీచుతల్లి
పోయఁబొమ్మనిపంచి – పోకకేడించి
మెఱయించు నొకచోట – మెఱపులగుంపు
కురియించు నొచ్చోట – ఘోరవర్షంబు
రాలించు నందంద – రాలబల్ జడలు
తూలించు విషమవా – తూలముల్ విసరి 2310
రప్పించు మధ్యసింధు – రంబులందంద

తెప్పించు మీఁద న – దీప్రవాహములు
కదియించు నలువంక – కాఱుచిచ్చులను
చదియించు దరులపై – శైలముల్ వైచి
నిండించు పాముల – నేకముల్ చుట్టు
చండించుపోకపి – శాచవేషముల
నీరీతిమాయల – నేకముల్ సేయ
నా రాఘవులు చాల – యలజడినొంది
కాలునుఁగేలునుఁ – గదలింపలేక
యాలోచనలుసేయు – నపుడుఁగౌశికుఁడు 2320
"భయమంది, రఘురామ! – పాపాత్మరాలిఁ
జెయిగాచునేరమిఁ – జింతిల్లవలసె
యాఁటదియనియెంచి – యక్కటికించి
గాటంపుమాయల – గాసినొందితిరి
చాలును సంధ్యావ – సరముగావచ్చె
నీలోనె దీని మా – యింపకయున్న
దానికి బల మనం – తంబగు నేరి
చేనైనఁ గినిసి శి – క్షింపంగరాదు
తునుము వేగమె దీని – తోఁబోరుచాలు
పని లేనివాఁడవే – పట్టిపాలార్ప 2330
"నన విని రఘురాముఁ – డన్నిదిక్కులను
కనుఁగొని మింటనె – క్కడమాయచూపె
నాదిక్కుచూచి మా – యలుమాయ శబ్ద
భేదిసాయకముల – బెగడుపుట్టింప
నదివచ్చి యిలనిల్చి – యాగ్రహంబొప్ప
నెదిరింప సాయుకం – బేర్చిరాఘవుఁడు

నారితోఁగూర్చియు - న్నారిపేహరము
దూర నేయఁగనది - దూరిపాఱుటయు
నాయమ్మదానవి - యాయమ్మనాఁటి
కాయమ్మవ్రయ్యలు - గావించునంతఁ 2340
గూలెనుకాటుక - కొండయోయనంగ
నేలవ్రేఁగణఁగియు - నిండువ్రేఁకమున
పిడుగునకైవడివచ్చు - భీమరాక్షసినిఁ
బడవైచి తముఁగాచె - భళిభళియనుచు
దివినుండి యింద్రాది - దివిజులువచ్చి
భువనవందితు గాధి - పుత్రు నీక్షించి
"కలపురాఘవులకుఁ - గార్యములొమ్మొద
బలియురతోఁజేయు - బవరంబులితఁడు
సామాన్యుఁడే! దివ్య - శస్త్రాస్త్రజాలఁ
మేమెఱింగినవి నీ - వెఱిఁగినవెల్ల 2350
నేరుపు మీతండు - నీవెంటవచ్చు
శూరుండుపాత్రుఁ డి - చ్చోటమాకొఱకు
రాఁజేయు" ననవుఁడు - రఘురాము మోము
తాఁజూచి గాధినం - దనుఁడుదీవించి
"శిరముమూర్కొని - యలసితి రన్నలార!
యరమరల్ దీర నీ - యాశ్రమంబునకుఁ
దొరసినైత్రరథంబు - తోఁదులఁదూఁగి
గరిమఁగైకొనియె నీ - కాననంబిపుడు
తాటకవోవ ని - ద్రలెఱింగిమనిరి
యీచెంకినున్నమా - నీంద్రులందరును 2360

యీ ప్రొద్దుకిచ్చోట - నే యుండిమనము
రేపుపోవుదముచే - రిక మదాశ్రమము
యిచటికిదవ్వులే - దేలవేగిరము
సుచరిత్ర! యీవన - క్ష్మోణులయందు
వసియింత మని'' తగు - వై ఖరినుండి
అగమతపోనిధి - యమ్మరునాఁడు
రాజసూనుల నిద్దు - రలు మేలుకొల్పి
యాజటివర్యుఁడి - ట్లని పలికెనపుడు.

—: రామునకు విశ్వామిత్రుఁడు దివ్యాస్త్రముల నిచ్చుట :—

''శ్రీరామ నిన్నుఁజూ - చి మనంబులోన
మీఱెసంతోష మే - మి హితంబొనర్తు ? 2370
నేఱుపువాఁడ నే - నేరిచి నట్టి
యీరూఢదివ్యశ - స్త్రాస్త్రమంత్రములు
ఆదరం బమర నిం - ద్రాదుల నిన్ను
కొదండదీక్షాది - గురుఁడనిపింతు
నీవు విల్లంది న - ఖిలలోకములు
లావునగెలుచు ను - ల్లాసమేనిత్తు
దేవగంధర్వాది - తేయరాక్షసులఁ
జేవాఁడిజయమందఁ - జేయుదునిన్ను
శుచివి గమ్మని'' తాను - శుచిప్రాఙ్ముఖుండు
నచిలితాత్మకుఁడునై - యాదేశమొసఁగె 2380
దండచక్రంబును - ధర్మచక్రంబు
చండాంశునిభకాల - చక్రంబు చక్రి
చక్రంబు నైంద్రమా - చక్రంబు రౌద్ర

చక్రసాధనము వ – జ్రంబు శైవంబు
రుద్రంబు బ్రహ్మశి – రోనామకంబు
కాద్రవేయము నైపి – కము పినాకంబు
పాశి పాశము ధర్మ – పాశంబుఁగాల
పాశంబు బ్రహ్మాస్త్ర – పావకాస్త్రములు
మోదకిశిఖరి నా – ముసలంబు లశని
భేదద్వయంబు – కౌబేరకాస్త్రంబు 2390
రాక్షసంబును శిఖ – రంబు క్రౌంచంబు
నక్షయనారాయ – ణాస్త్రవజ్రములు
హయశిరఃకంకాళ – మనెడి శక్తులును
భయదవాయువ్యకా – పాలాస్త్రములును
కంకణంబును నంద – కము మధనంబు
శాంకరం బసిరత్న – శస్త్రదైత్యములు
సంతాపనంబు శో – షణము తర్పణము
శాంతంబు శౌర్యప్ర – శయనాస్త్రములును
సైంధవమానవా – స్త్రవిలాపనములు
గాంధర్వమోహన – కందర్పములును 2400
సామనశరీబు ప్ర – స్వాపనాస్త్రంబు
తామససత్యవిద్యా – ధరాస్త్రములు
మాసల సంవ ర్త – మాయాధరములు
శాసకఘోరపై – శాచకంబులును
మదనదారుణసుదా – మని సితేషువులు
నదయతేజములు సో – మాస్త్రంబుననఁగ
అతులప్రయోగది – వ్యాస్త్రముల్ నేర్చి
యతఁడుమార్గంబున – నథగుచుఁబల్కె–,

"అస్త్రములన్నేర్చితీ - వనఘ! నావలన
నస్త్రోపసంహార - మరయంగవలదె 2410

—: ఉపసంహారముల రామున కుపదేశించుట :—

పలికెద యివినేర్చి - పనిగొమ్మ్మభక్తి
వెలయ నారాధింపు - వేర్వేర" ననుచు
సత్యవంతము రభ - సంబు దృష్టంబు
సత్యకీర్తి ధనంబు - సర్వనాభంబు
ప్రతిహారలక్ష్మీకర - ముల వాజ్మ్మఖము
ప్రతిపన్నకామరూ - ప పరాజ్మ్మఖములు
నావరణము జృంభ - కాస్త్రమోహాములు
నావల సంతాన - హరణధాన్యములు
కామరూపంబును - కరవీరరుచిర
భీమవిధూతక పి - తృసామనములు 2420
నైరాస్యవిమలసు - నాభముల్ జ్యోతి
షారంభములు సుద - శాననపద్మ
నాభాస్త్రములు దృఢ - నాభంబు దుండు
నాభశస్త్రము మహా - నాభంబు వృత్తి
మంతంబు నల ధృతి - మంతంబు నర్చి
మంతంబు కృశనంబు - మధనంబు యోగ
ధర దశాక్షులు హరి - ద్రము విషమంబు
హరణశస్త్రంబుల - క్షోక్షరాస్త్రంబు
దశవక్త్రమును ప్రశాం - తము దశాక్షరము
దశశీర్షము ననంగ - ధగువిద్యలొసంగి 2430

కామరూపమును సు - ఖస్వరూపములు
శ్రీమూ ర్తిమంతముల్ - శ్రీకారణములు
జపియింపు'' మనుచు వి - శ్వామిత్రుఁ డనిన
జపియించె శ్రీరామ - చంద్రు డన్నియును.
ఆ వేళ నస్త్రంబు - లాకృతుల్ దాల్చి
పావకమూర్తు లు - పాటిల్లఁగొన్ని
నీలనీలప్రభా - న్వితములై ఁగొన్ని
జ్వాలలతోఁగొన్ని - సమదాట్టహాస
కలనలఁగొన్ని భీ - కరములై గెలుపు
పలుకులతోఁగొన్ని - పగ్గెలఁగొన్ని 2440
యంగారసదృశంబు - లై కొన్నిధూమ
లాంగంబులై ఁగొన్ని - యర్క తేజమునఁ
గొన్ని చంద్రప్రభఁ - గొన్ని యీరీతి
నన్నియు వెలుఁగుచు - నంజలుల్ చేసి
''పనిగొమ్ము మమ్ము నీ - పనుపుచేసెదము.
మునినాథుఁడొనఁగె మ - మ్మునుబరిగ్రహింపు
దాసుల మేము నీ - దలఁచుఁగార్యములు
చేసివచ్చెదము నీ - శీంపుమమ్మ'' నిన
శ్రీరాముడన్నియుఁ - జేపట్టినాడు
వారలై యేను గా - వలసిన యపుడు 2450
రండు మీరు మదంత - రంగంబులోన
నుండుడంచును పర - మోదాహుఁడై న
యారామవిభుఁడు - భృశాశ్వపుత్రులను
నూరుగురిని లక్ష్మ - ణునికితానేర్పి
యవ్వలంజనుమ న - త్యాశ్చర్య మొకటి

దవ్వులంజూచి సం – తసముతోబలికె.
"అల్లదె మిన్నుల – నంటి కన్పట్టి
నల్లనై మదికి నా – నందంబుచేసి
నీలనీలాంబుధ – నిభమై యుపాంత
శైలమై కలకల – స్వనపరిష్కరణ
విహగమై హరిణాది – వివిధమృగాది
బహుళమై సకలతా – పసవేదఘోష
నిబిడమై యాహవ – నీయాదివహ్ని
నిబిరీసధూమమా – నితగంధమైన
యీయాశ్రమంబుపే – రెయ్యది? దీన

—: వామనమూర్తి చరితము :—

నేయతీంద్రులు వసి – యించి యుండుదురు?
మీయాగశాల యే – మేర యెవ్వారు
దాయ లీ సవనవి – ధానవైఖరికి
నీప్రొద్దు మనముంద – మీ యాశ్రమమున
నేపణఁగింతుమీ – కెగ్గొనరించు
దనుజులనొక ముహూ – ర్తమున విచ్చేయు
డ"ను మాటవిని తన – యాత్మనుప్పొంగి
శ్రీరామచంద్రుని – చెక్కులు నిమిరి
గారవనంబమరంగ – గౌశికుండనియె.
"ఇదివైష్ణవస్థాన – మిందువిష్ణుండు
ముదముతోబహుకాల – ము తపంబుచేసి
నండుచే నిది వామా – నాశ్రమంబయ్యె.
చెందు నిచ్చటసర్వ – సిద్ధులెల్లరకు

సిద్ధాశ్రమంబని – చెప్పిరిదాన
సిద్ధులకును తప – స్సిద్ధి గల్గుటను
బలియను రాక్షస – పతి పట్టణంబు
తొలుతనీదేశంబు – దుర్జయుండతఁడు
దితిజుల నేలి యా – దిత్యులఁదోలి
శతమఖాది దిగీశ – జాలంబుఁదరమి
మూల్లోకముల తన – ముద్రచెల్లించి
బల్లిదుండైహవి – ర్భాగంబులెల్ల
సురలకీయక రా – క్షసుల పాలుచేసి
సురసతుల్ కేలన వీ – చోపులు వీవ
మత్తుఁడై తానొక్క – మఖముగావింప
నత్తర వహ్నిము – న్నగువేల్పులెల్ల
వైకుంఠమునకేఁగిన – వనమాలిఁగాంచి
లోకేశ! యాశ్రిత –లోకమందార!
పుండరీకాక్ష! యం – బుజగర్భవినుత!
అండజరాడ్వాహ! – యాద్యంతరహిత!
విశ్వభావన! విశ్వ – విభవవిశ్వేశ!
విశ్వాత్మ! విశ్వాభి – వృద్ధిప్రచార!
పాలింపు మమ్ము నీ – పాలింటివారి
నేలింపు నాకంబు – నింద్రాదిసుగల
కలిగింపు మాకు యా – గముల భాగములు
తొలగింపు మిలకు – దైత్యులచేతిపొడు
రక్షింపు మిపుడు గో – బ్రాహ్మణశ్రేణి
శిక్షింపు మదమత్త – చిత్తరాక్షసుల
యాలింపు మామొర – యంతరంగముల

పాలింపు మేదీని – భారంబుమాన్చి
మాయింపు బలిదైత్య – మదగర్వరేఖ
సేయింపు మముఁ బున – ర్జీవులఁగాఁగ
విడివింపు చెఱనున్న – విబుధకామినుల
నడపింపు ధర్మంబు – నాల్గుపాదముల
పుట్టుమిప్పుడు కశ్య – పుని భార్యయందు
కట్టు మనాధరక్షణ – కంకణంబు 2510
నుడుగుము పటుఁడవై – నూతనదాన
మడుగుము బలినిమూఁ – డడుగులనేల
పట్టు మిర్వీయు నింగి – పదములురెంట
మెట్టుము వానిభూ – మినణంగిపోవ
కరమిమ్ము మాకు నేఁ – గాఁచెద ననుచు
వరమిమ్మికాశ్యపు – వద్దికిఁబోయి
పన్నించు గరుడనిఁ – బల్లనగట్టి
మన్నించు మమ్ము ర – మ్మా! యనిపలుక
మొర యాలకించి య – మ్మురభేదిసురల
గరుణించి పొమ్మని – కాశ్యపుఁజేరి 2520
తనయులకై నీవు – తపమాచరింప
నినుమెచ్చివచ్చితి – నీకుజన్మింతు
నని యదితికి వామ – నాకృతిఁబుట్టి
దనుజేంద్రుఁడగు బలిఁ – దాఁజేరఁబోయి
యాగంబుసేయుచు – సర్థులువేఁడ
చాగంబతఁడొసంగు – సమయంబుచూచి
స్వస్తివాదమొనర్చి – జగతిమూఁడడగు
లస్తోకమతివేఁడి – యతనిచే నంది

మురవై రిముల్లోక - ములు నిండఁబెరిగి
ధరయెల్లనొక్క పా - దంబునఁగొలిచి
యాకాశ మదియొక్క - యడుగుగొననుంచి
పైకొనిబలిఁద్రొక్కి - పాతాళమునకు
నాకైవడి నుపేంద్రుఁ - డన్నయైనట్టి
నాకీశునకు భువ - నము లెల్లనిచ్చి
యతులతపోనిష్ఠఁ - డై యుండునునికి
నతనిచే నిదివామ - నాశ్రమంబయ్యె.
చేరుదమివ్వన - సీమకు" ననుచు
నారాఘవులతో మ - హాతపోధనుఁడు.

—: రామాదులు సిద్ధాశ్రమముఁ జేరుట :—

ప్రాలేయమని పున - ర్వసుఁగూడివచ్చు
లాలితశ్రీల క - ళానిధియనఁగ.
వచ్చుచోనచ్చటి - వాచంయమీంద్రు
లచ్చపుభక్తితో - నర్ఘ్యపాద్యములు,
కౌశికునకు యిచ్చి - కరమర్థివచ్చి
దాశరథులకు స - త్కారముల్ చేసి
యాతిథ్యమొసఁగిన - నచోటివాఁడు
ప్రీతివసించి యో - రేయి నిద్రించి
మఱునాఁడు రామ - లక్ష్మణులు ప్రభాత
కరణీయములుదీర్చి - గాధేయుఁజూచి
"సిద్ధసంకల్ప! యీ - సిద్ధాశ్రమమున
సిద్ధంబుగాయాగ - సిద్ధిఁగైకొనుము.

దీక్షనహింపు దై - తేయులాఁగినను
శిక్షించెదము శర - శ్రేణులచేత"
అనిన జితేంద్రియుం - డై దీక్షవార్చి
మునులెల్లఁ దత్కర్మ - ములఁబవర్తిల్ల
యాగమారంభించి - యస్మ్మయునాడు
వేగిన నగ్నులు - వేల్చిరాజిల్లు
మునిశిఖామణికి త - మ్మ్రుఁడుదానుమ్రొక్కి
వినయంబునను రఘు - వీరశేఖరులు
దేశకాలంబునుఁ - దెలిసియిట్లనిరి.

—: రాముఁడు మారీచాదిలాక్షసుల జయించుట :—

"కౌశికమునినాథ! - క్రతువిఘ్నకరులు 2560
యెప్పుడువత్తురో - యిషుపరంపరల
నప్పుడె వారలహతి - యొనర్చెదము."
అని దొనల్ సవరించి - యమ్ములేర్పరచి
ధనువులెక్కిడు కొని - ధట్టీలుకట్టి
కవచముల్ దొడిగి యా - గవిశాలశాల
సవిధదేశమునను నె - చ్చరికనున్నంత.
సంతోషమున మౌని - చయము రాఘవుల
నెంతయు నుతియించి - "యీతపోధనుఁడు
దీక్షచేమానవృ - త్తివహించినాఁడు
రక్షింపుఁడిఁక నారు - రాత్రు లిమ్మఘము 2570
కనకల్గి గురవక - కాచియీడేర్పుఁ"
డనివారు సవనక్రి - యలునిర్వహింప.
ఆఁకలిడప్పియు - నలయికల్ లేక

సాఁగోర్చిదిక్కు-ల - చూపులునిల్పి
నిద్దురమానికం - టికితెప్పగాచు
పద్దున రేయును - పగలునేమరక
యెక్కి-డునట్టి విం - డ్లెక్కి-డినట్లు
త్రొక్కి-నమెట్టులు - త్రొక్కి-నయట్లు
పట్టినశరములుఁ - బట్టినయట్లు
కట్టినధట్టీలు - కట్టినయట్లు 2580
తమలోనఁ దారన్న - దమ్ములొండొరులు
సమయముల్ దెలుపుచు - జతనముల్ గలిగి
యాతరివర్తింప - నాఱవనాఁడు
హోతల వివిధమం - త్రోరు నాదములు
సామాదినిగమవి - స్తారఘోషములు
నామోదకర దేవ - తాహ్వానరవము
రాఘవజ్యాలతా - రావంబు నెనసి
మోఘంబుగాక క - మ్మకఘూర్ణిలంగ
విని యాగ్రహమునభౌ - వించిరాక్షసులఁ
బనిచి మారీచసు - బాహులాయాగ 2590
శాలలో రక్తమాం - సంబులుగురియ
నాలోచనల్ చేసి - యనిచి వెంబడిని.
మెఱుపులతోవచ్చు - మేఘంబులనఁగఁ
బరగి మారీచసు - బాహుదానవులు
అసిలతాయుగళమ - ల్లార్చుచుమింటి
దెసఁదోఁచుటయును ఋ - త్విజులు భీతిల్లి
''శ్రీరామచంద్ర! వ - చ్చిరినిశాచరులు
వీరె నెత్తురుజల్లు - వేదికమీఁదఁ

గురియుచున్నారని - కూయికినంత
శరమును విల్లు హ - స్తములఁగీలించి
దుర్వృత్తులును మదాం - ధులుక్రూరులైన
శర్వరిచరుల ల - క్ష్మణునకుఁజూపి
"చూడుము పిడుగుల - చొప్పునవీరు
జోడుగాఁగూడిన - చ్చు దురాత్మకులను
పావనాస్త్రంబుచేఁ - బవమానుచేతఁ
బోవు మబ్బులరీతిఁ - బోవనేసెదను."
అనునంతలో నుర్వి - నాజానుబాహు
లును ధనుర్ధరులు బా - లులు నీల హేమ
గాత్రులునైన రా - క్షుపుల దానవులు
మిత్రచంద్రులు పుడ - మినిఁ గాచినట్లు
సవనంబుగాచు నె - చ్చరికలుచూచి
తవిలి విఘ్ను మొనర్చు - తలఁపునరాఁగ
దారుణమానవా - స్త్రంబు సంధించి
మారీచును రమురా - మవిభుండునైవ
నాఁటుతోడనె యోజ - న శతంబునకును
మీటినచందాన - మింటిపైత్రోవ
వోగడాకు గొనిపోవు - నోజమున్నీట
మొగముక్రిందుగనైవ - ముచ్చమునింగి
పడునంత దశరథు - పట్టి సుమిత్ర
కొడుకునె మ్మొగ - న్గొనియిట్టులనియె.
"మానవాస్త్రంబు ల - క్ష్మణ! యెంతమంచి
పూనికచెల్లించె - పొలియింపకతని
దూరంబుగాఁగ పా - థోరాశిలోనఁ

పారంగవై చెసు – బాహుఁబోనిక
పొరిగొందుచూడు మి – ప్పుడె" యనిపిడుగు
సరియైనపావకా – స్త్రంబుసంధించి
గురిసేసివేసిన – కుంభినిమ్రాఁదఁ
దెరలె కాటుకకొండ – ద్రెల్లినయట్లు
బాహుశౌర్యమున సు – బాహునిఁద్రుంచి
సాహసోన్నతుఁడు కా – సల్యాసుతుండు 2630
వారిరాక్షసుల నె – వ్వరిఁబోవనీక
మాయతా స్త్రముపై చి – మహిఁగూలనేసె.
అజనంబు నెఱనేర్చి – యమరేంద్రుమాడ్కి-
విజయంబుగైకొని – విల్లెక్కుఁడించి
సౌమిత్రి చేతి కొ – సంగె దండప్ర
ణామంబు గాధేయు – నకుఁజేయునంత
కురిసె మిన్ననుండి – కుసుమవర్షములు
మొరసెను నిర్జర – మురవారవములు
గంధర్వగాయన – గానంబులెసఁగె
సంధించెపవమాన – శాబంబులపుడు 2640
కౌశికమూని రా – ఘవునిదీవించి
"యో శౌర్యభూషణ! – హోమకార్యములు
కడతేఱెనొక్క- వి – ఘ్నము లేకమాకు
నెడపని సంతోష – మెచ్చెనీయందు
పితృవాక్యమును మాకుఁ – బ్రియమునుఁజేసి
యతిశయవిఖ్యాతు – లందితివీవు"
అనునంతనచటి సం – యములెల్లరాము
నసుపమప్రీతితో – నాశీర్వదించి

సాధారణుఁడుగాఁడు – సత్యసంధుండు
గాధేయమౌని రాఘు – వ వంశతిలక! 2650
అమ్మునీంద్రుఁడునిన్ను – నర్థించుకొల్ల
నిమ్మఘుం బీడేర్ప – నెంచియకాదు
పరమకల్యాణలా – భములెల్లనతని
కరుణచే నటమీఁదఁ – గైకొనఁగలవు
పాయనిదై తేయ – బాధలుమాన్పి
మాయాశ్రమంబక – ల్మషముచేసితివి.
ఏమేల్లదీవెన – లిచ్చుటఁగాక
యీమెచ్చుమెచ్చియే – మీయఁజాలుదుము
సుఖివి గమ్మ'' నునంత – సూర్యుండు చరమ
శిఖరిఁ చేరెనుముని – శ్రేణులతోడ. 2660
ఆరాత్రివసియించి – యమ్మఱునాడు
శ్రీరామవిభుఁడుకౌ – శికున కిట్లనియె.
''ఓమునీశ్వర! నీకు – నొనరింతు నతులు
కామించి మమునీవు – కార్యాంతరములు
పనిగొమ్ము మీరెందు – పనిచిన నటకు
జనివేఁడునర్థంబు – సమకూర్పఁగలము
దాసులు (దుష్టకృ – త్య) విధానములకు
నోసరిల్లము మాకు – నూరటల్ దగునె
నావుఁడు గాధి నం – దనుఁడుశ్రీరామ
యావలనొకకార్య – మిచ్చనెంచితిని. 2670
ఆనఘుఁడుమిథిలాపు – రాధినాథుండు
జనకుండు యాగంబు – సలుపుచున్నాఁడు.
అచ్చటికేఁగి యా – యజ్ఞంబుచూడ

వచ్చితిమునిబల - వ త్తరంబైన
కోదండమొకటి యా - క్షోణీశునింట
నాదిత్యఖచరవి - ద్యాధరాదులును
మొక్కిడఁగాలేని - యీశుండుదాల్చు
నొక్కవిల్లున్నదా - యుర్వీశ్వరునకు.
యాగఫలంబైన - యదిసునాభంబు
యాగంబునకు మెచ్చి - యయ్యీశుఁడొసఁగె. 2680
అదినాటనుండియు - నతనిదేహమున
సదమల గంధపు - ష్పములఁబూజింప
నున్నది నీవట్టి - యుగ్రకార్ముకము
కన్నులఁజూతువు - గాక రమ్మనుచు''
పయనమై మునులు వెం - బడిరాఁగఁగదలి
జయకారణములైన - శకునముల్ గనుచు
నరవిందనయన పా - దాబ్జమరంద
గరిమంబుఁగన్న గం - గకు నుత్తరమున
సరణినేఁగుచు నను - సారి మానులను
హరిణాదిమృగ వి - హంగావళి నెల్ల 2690
యిమ్మహాశ్రమమునిమా - రేవేళఁగాచి
సమ్మతి నుండుడు - చనుఁడనిపల్కి.
అందరనునిచియా - హైమాచలంబు
పొందికదక్షిణం - బునఁజుట్టివచ్చి
యావెన్కఁధనదుని - యాశఁ బట్టిసుము
త్రోవను కమల బం - ధుఁడు పశ్చిమాద్రి
కూటంబునకు హేమ - కుంభమైవెలయు
పాటికి రఘువంశ - బాలకుల్ మునియు

శోణాస్రవంతినిఁ - జూచి రాఘవుఁడు
పాణియుగ్మముమోడ్చి - భక్తినిట్లనియె.
"ఈభూమిఁగనుఁగొంటి - రే! మహనీయ!
నైభవంబు సమృద్ధ - వనశోభితంబు
లోచనానంద మా - లోకింపఁదగియె
వాచంయమీంద్ర! యె - వ్వరినివాసంబు
పలుకు? మీవన", రఘు - ప్రవరునీక్షించి
కలతెఱుంగెల్లను - గాధేయుఁడనియె.

—: కుశకుశనాభుల వృత్తాంతము :—

ఉత్తమకులజాతుఁ - డురుగుణాధికుఁడు
నుత్తారిరాజదు - ర్మానభంజనుఁడు
దశదిశాలంకార - ధవళయశుండు
కుశభూవరుఁడు నిరం - కుశ పరాక్రముఁడు
వైదర్భియను గుణ - వతి యందునతఁడు
గాదిలితనయులఁ - గాంచెనల్వురను.
బోధముల్గలకుశాం - బుఁడు కుశనాభుఁ
డాధూర్తరజనుఁడు - నవ్వసునృపుఁడు
జనియింప నపుడు కు - శక్షితీశ్వరుఁడు
తనయుల నల్వురం - దాఁజూచిపల్కె.
"పాలింపుఁ డఖిలభూ - భాగంబుమీరు
తూలింపుఁ డెపుడు శ - త్రునృపాలకులను
ధర్మ మేమఱకుఁ డే - తరిని యాగాది
కర్మముల్నడపుఁడా - గమవే త్తలైన

యవసీసురలఁ బ్రోవుఁ – డనదలఁగావుఁ
డవధానముల నుండుఁ – డని పనుపుటయు,
ఘనుఁ డాకుశాంబుండు – కౌశాంబిపురము
తనపేరనిర్మించి – తానేలుచుండె.
పొలుచు మహోదయ – పురము గావించి
యిలయెల్లఁ గుశనాభుఁ – డేలుచునుండె.
ఆధూర్తరజుఁడు ధ – ర్మారణ్యపురము
సాధువర్తనఁజేసి – జగతి వాలించె.
వసువిభుఁడా గిరి – వ్రజముఁ గావించి
యసమవిక్రమ చేత – నవని వాలించె. 2730
"ఇది యావసునృపాలుఁ – డేలెడిపురము
మదనారివిక్రమ! – మాకుఁగాణాచి
కొండలైదును వీటి – కోటయై పరిఘ
యుండు నెవడి చుట్టు – నొక పూవుదండ
నైచినతెఱఁగున – వర్ణింపఁదగియె.
చూచువారలకు నీ – శోణాస్రవంతి
మాగధ నిధి సంగ – మమున నీసీమ
మాగధదేశనా – మమున రంజిల్లె.
నలువురలోఁ గుశ – నాభుండు వేల్పుఁ
దలిరాకుబోఁడి ఘృ – తాచిఁ జేపట్టి 2740
దానికి నూహ్యరు – తనయులఁగాంచె.
ఆనెలంతలు యవ్వ – నారంభమునను
వనకేళి నుద్యాన – వనము లోపలను
మనసిజు వలకారి – మాయలో యనఁగ
నందెలు ఘలుఘల్లు – మని మొరయంగ

చిందులాడుచు సన్న – జిలుఁగుఁబయ్యదలు
జాఱి దళాయను – జక్కవ కవల
మీఱుగుబ్బలు మిఱి – మిట్లు గొనంగఁ
బరువులువాఱు ని – బ్బరమునఁజీర
నెరికె లట్టిటుపడ – నిగనిగమెఱుచు 2750
తొడల చక్కదనంబు – తులకింప లేత
నడుములు నవ్వుల – నకనకలాడ
పేరాస నధరబిం – బీఫలంబులకుఁ
గీరముల్ వలగొనఁ – బ్రాగేళ్లుదాఁటుచును
తొంగలిరెప్ప సం – దులఁ బుటమెగసి
నింగిఁబేరెమువారు – నిడువాలుఁజూపు
బోడసదాఁటుల – పిఱుఁదువేఁకములు
వాడని విరులు రు – వారించు జడలు
సంకుమదంబు పి – సాళించు అవికె
కుంకుమలను మేన – ఘుమ్మని వలచు 2760
పరిమళమ్ముల ముద్దుఁ – బలుకుల రత్న
వరభూషలకు వన్ను – (వను)వెట్టు మేని
చకచకలను వనీ – సరణుల మెలఁగు
మొకరిపాయపు రాచ – ముద్దుగుమ్మలనుఁ
బవనుండు చూచి ద – ర్పకునకు లోఁగి
యవల నిల్చి వసంతుఁ – డడపంబుఁ గట్ట
చక్కని రాజవే – షమునఁ గన్పట్టి
యక్కన్నెలకు దన – యూసదెల్పుటయు
నభిమానవతులైన – యంబుజేక్షణలు
సభయులై చందనా – చల(మందు)జొచ్చి 2770

"సకలాంతరాత్మవు - సాక్షి వెల్లఱకు
నకట! మాచిత్త మీ - వరయకున్నావె?
మమ్ముఁ గావలసిన - మాతండ్రి నడిగి
సమ్మతించి యతండొ - సంగ వఱించి
కామోపభోగముల్ - గైకోక యురకె
కామింప నీయంత - ఘనుకునగునె?
ఒల్లము పొమ్మ"న్న - నూరకే పోక
పల్లవాధరలపై - పవమానుఁడలిగి
వారల లోఁజొచ్చి - వారి యాకార
గౌరవంబుల కోర్వఁ - గా లేక యప్పు ఱ 2780
మరగుజ్జులనుఁజేసి - మంచిరూపములు
చెఱిచినఁ గన్నీరు - చింద నందఱునుఁ
దమతండ్రిఁ గుశనాభ - ధరణీశుఁజేరి
తమచందములకు నెం - తయు వెఱగందు
నతనిపాదములపై - నడలుచుఁబొరలు
సుతల నెమ్మోములు - చూచి యిట్లనియె.
"ఏమి నిమిత్తమై - యెలనాఁగలార!
నీమీర పిఱిమూరెఁ - జేసి యంగములఁ
గొఱమాలితిరి మిమ్ముఁ - గోపించియిట్టి
కొఱత యెవ్వఁడుచేసె? - కులధర్మసరణి 2790
తప్పితి" రోయను - తండ్రినీక్షించి
యప్పువ్వఁబోణు లి - ట్లనిరి ఖేదమున.
"మాచెల్వుచూచి కా - మవికారమగ్నుఁ
డై చేరి పవమానుఁ - డాసించియడుగ
మాతండ్రి యనుమతి - మమ్ము వరింపు

మీతలంపులు మాను - మీవని పల్కఁ
గోపించి మాకు'' నీ - గుజ్జురూపములు
శాపించి నటులిచ్చి - చనియె నటన్న.
వినియంతలోచాల - విస్మితుఁడగుచుఁ
దనమదిలో మెచ్చి - తనయులఁ జూచి
''మీలుమే లతుల ధా - ర్మికుఁడయ్యుఁ నింత
పాలుమాలునె మిమ్ము - పవనుండుచూచి
మీకతంబునకీ ర్తి - మించితి నేను
నా కులం బతిపావ - నంబయ్యె నేఁడు
దివిజులయెడ నింత - దీపసం బునుచు
నువిద లెచ్చటనైన - నున్నారొ జగతి
మెలఁతల కభీమాన - మే భూషణంబు
వలదె యీనిలుకడ - వారిజాక్షులకు
ఱేమయె సత్యంబును - ఱేమయె ధర్మంబు
ఱేమయె కులంబును - ఱేమయె వ ర్తనము
ఱేమయె మోక్షంబును - సకలార్థములకు
ఱేమఁబోల సాధనాం - శము లెందుగలవు?
మీ యీలువులె యెందు - మీకంగరఱే
యేయెడలనుఁ బ్రోవ - నీశుఁడున్నాఁడు
పొండ'' ని తనమంత్రి - పుంగవు లండ
నుండంగ వారితో - నొకమాటవలికె.
''కన్నియలను దేశ - కాలపాత్రంబు
లెన్ని యొక్కరుఁబిల్చి - యిచ్చుట యొప్పు
వలయుఁజేయంగ ను - ద్వాహముల్ వీరి
వలదింట నునుప జ - వ్వనులైన వారి

—: బ్రహ్మదత్తుని చరిత్రము :—

చూళినా నొక మునీ – శుఁడు నియమంబు
చాలంగఁబూని ప్ర – శాంతచిత్తమున
నతఁడూర్ధ్వరేతుఁడై – యరిదితపంబు
కతిపయదినములు – గావింపుచుండ
నొకకొమ్మ గంధర్వ – యూర్మిళ యనెడి
సకియకు తాతనూ – జాత యైనట్టి
సోమద యను రామ – చూళినిఁ జేరి
యామేర పరిచర్య – లాచరింపంగ
చూచి యందుకు మెచ్చి – సోమదం బిచ్చి
యాచూళి యేమిత్తు – నడుగు నీవనిన 2830
"బ్రహ్మనిష్ఠుని ధర్మ – పరుని నీయట్టి
బ్రహ్మైకనిధి నాకు – పట్టిగానొసఁగు
నొకనాడు పురుష సం – యోగ మే నెఱుఁగ
నొకని యధీననై – యుండుటలేదు",
అన విని యమ్మాని – యనుమోద మంది
తనదు మానసపుత్రుఁ – దరుణికి నొసఁగె.
బ్రహ్మతేజోనిధి – పాలించు సుతుని
బ్రహ్మదత్తునిఁగాంచి – పడఁతియునరిగె.
"అగణితశ్రీలతో – నమరేంద్రుమాడ్కిఁ
బొగడొందు కాంపిల్య – పురి నున్నవాఁడు 2840
నమ్మహాత్మునకు క – న్యాశతకంబు
సమ్మతినిత్తు ని – చ్చటికిఁ బిల్పించి"
అనుచుతోడనె కమ్మ – లంపి రప్పించి
తనయల నందఱఁ – దా ధారవోసె.

ఏణాంకవదనల – నెల్లఁబె ర్వేర
పాణిగ్రహ మొనర్చి – బ్రహ్మదత్తుండు
నతని కేల్నీఁకిన – యంతలో కన్య
లతనుని సమ్మోహా – నాస్త్రంబు లనఁగ
మొదటిచక్కదనంబు – మొదటిచి న్నెలును
మొదటిజవ్వనములు – మొలిపించినట్లు 2850
శశిరేఖలనఁగ మిం – చఁగ సంతసించి
కుశనాభుఁ డా ముద్దు – కూఁతులఁ జూచి
యందలంబుల నుంచి – యరణంబు లొసఁగి
యందఱ దీవించి – యల్లుని వెంటఁ
బనిచిన సోమద – పరమహర్షమున
తనదు కోడండ్ర లం – దఱ గారవించి
కాంపిల్యపురిలో ను – ఖస్థితినుండె.

—: విశ్వామిత్ర కౌశికీనదుల వృత్తాంతము .—

సంపూర్ణకాముఁ డ – జ్జన నాయకుండు
గోత్రాభివృద్ధికై – కుశనాభుఁడెంచి
పుత్రులఁ గామించి – పుత్రకామేష్టి 2860
పూని కావించు న – ప్పుడు పద్మగర్భు
మానసపుత్రుఁ డౌ – మౌని కుశుండు
"వచ్చినీకొసఁగితి – నంశవర్ధనుని
యిచ్చితి" ననిమౌని – యెఱిగిన యంత.
ఆనరపతి గాధి – యను మహారాజు
మానితపుణ్యుఁ గు – మారునింగనియె.
"గాధిరాజునకు యే – గలిగితి రాఘు

వాధీశ! యిదియె మా - యన్వయక్రమము
నాకు తోఁబుట్టువు - నాకన్నఁబెద్ద
యాకన్నె వెలయు స - త్యవతీ సమాఖ్య
ఏము రుచీకున - కిచ్చిన వాఁడు
భూమినుండఁగ రోసి - పుణ్యదంపతులు
యీశరీరములతో - నేఁగిరి దివికి
కౌశికి యందురా - కన్నియ పేరు
హిమవన్నగము పొంత - నీయుర్వీమీఁద
నమలాంగి తనకీర్తి - యతిశయిల్లుటకు
దివిజులు పొగడ న - దీరూప యగుచుఁ
బ్రవహించె కౌశికి - ప్రఖ్యాతిఁగాంచె.
ఏనాఁటి నుండియు - నిచట వసింతు
నానందకర వామ - నాశ్రమంబునను
సిద్ధాశ్రమంబు ప్ర - సిద్ధాశ్రమంబు
సిద్ధంబు మీరు వి - చ్చేసిన కతన
ప్రొద్దుగూఁకియుప్రొద్దు - బోయెను మీకు
నిద్దుర లేకున్న - నేరరు జెపు
పయనమై రా నిందు - పవళింపుఁ డబ్బ
నయనముల్ ముగుడించి - నాసమీపమున
చూడుమల్లపుడె ప - క్షులు గూళ్లుచేరె
నీడద్రుమంబుల - నిద్రింపవయ్య!
కొమ్మలు వ్రేల నా - కులు మునిగించె
నెమ్మిమైఁ దరువులు - నిదురింపవయ్య!
గగనంబు మేనెల్ల - కన్నులో యనఁగ
నెగడె తారకములు - నిదురింపవయ్య!

మెండుగా దిశల నే – మియుఁ గాననీక
నిండెను చీకటుల్ – నిదురింపవయ్య!
ఎచ్చోట వెన్నెల – లెసఁగించి కలువ
నెచ్చెలి పొడ గూపె – నిదురింపవయ్య!
దుర్జయుఁడై చరిం – తురు రాత్రులెల్ల
నిర్జరారాతులు – నిదురింపవయ్య!
ధారాళమకరంద – ధారల నీల
నీరజంబులమించె – నిదురింపవయ్య! 2900
పొగరు వెన్నెలలాని – పొట్టలనిండ
నిగుడెఁ జకోరముల్ – నిదురింపవయ్య!
పావన రఘురామ! – బడలిక ల్దీర
నీవును తమ్ముండు – నిదురింపరయ్య!”
అని రాము నూరార్చి – యా తపోధనుఁడు
కనుమొగుడింప రా – ఘవులు నిద్రింప
నచ్చోటఁగల మౌను – లందఱుఁగూడి
ముచ్చట గాధేయ – మునిచరిత్రంబు
విందుగా వీనుల – విని సమీపముల
నండఱు నిద్రించి – రమ్మఱునాఁడు, 2910
శోణాపగాంచల – క్షోణులం జనుచు
వేణాంకధరమూర్తి – ఋషిచక్రవర్తి
గనుఁగొని “యేచాయ – గడత మీయేరు?
కనరాదు తేవన” – గాధేయుండనియె.
“నా వెనకనె రమ్ము – నరవర! వారె
పోవుచున్నారు ము – న్పుగ తపోధనులు
నెళవరులందఱు – నే నేఁగుజాడ

తొలఁగక" రండ ని - తోకొనిపోయి
యవ్వలం జనుచు మ - ధ్యాహ్నసంగతికి
దవ్వుల జాహ్నవి - దర్శించి చేరి
యన్నదిదీర్థంబు - లాడి కర్మంబు
లన్నియుఁగావించి - హవిరన్న మెలమి
భుజియించి యొక రమ్య - భూమిఁగూర్చుండి
విజయలోలుఁడు రఘు - వీరుఁడిట్లనియె.
"మునినాథ! యీయేఱు - ముల్లోకములను
తనచేత పావన - త్వమునొందఁజేసి
జలధిగామిని యైన - చందమేలాగు?
తెలుపుమీ? వనిన" గా - ధేయుఁడిట్లనియె.

—: గంగా పార్వతుల జన్మకథ :—

"హిమవన్నగేంద్రుండు - హేమాచలంబు
కొమరిత దాను గై - కొని మనోరమను
వరియించి యయ్యింతి - వలన యీగంగ
తరవాతఁ బార్వతీ - తాఁగని పెనుప
తన తపంబున నుమా - తనుణి మెప్పించి
యెనసి యీశ్వరు వరి - యించె నాసాధ్వి
నగకన్యఁబెండ్లియై - నాగికంకణుఁడు
పగలును రేలెడ - బాయని రతుల
సడలక దివ్య వ - ర్షశతంబు ప్రేమ
లెడపకఁగ్రీడింప - నెల్ల దేవతలు
నజుని మున్నిడుకొని - యచటికి వచ్చి
"గజచర్మధర! శైల - కన్యయు నీవు

నీలీలఁగ్రీడింప – నీతేజమోర్వఁ
జాలునే యీసర్వ – సచరాచరంబు
మానిమి త్తంబుగా – మానుము నీవు
మానిన యెడనతి – మాత్రతంబు
లోకోపకారార్థ – లోలచి త్తమున
నీకార్యమునకు మీ – రియ్యకోవలయు.
తీరునే నీదివ్య – తేజంబుఁ దాల్పఁ
నేరికి భువనంబు – లెల్ల రక్షింపు
దంపతుల్ కామ తం – త్రంబు చాలించి
యింపుతో తపముల – కేఁగుఁడు మీరు'' 2950
అన''నట్లు కాకని'' – హరుఁడాత్మతేజ
మొనర తేజము నందె – యునుపుదు నిపుడు
జారినయట్టి తే – జము దాల్పనొకరి
మీరేర్పరింపుఁ – డిమ్మేదిని నన్న
మేదినియేకాక – మిగిలినవార
లోదేవ! ధరియింప – నొక్కఁడున్నారె?
నిలుపు ముర్వర'' నన్న – నీలకంధరుఁడు
వెలువరించిన విశ్వ – విశ్వంబునిండి
యతుల ప్రవాహమై – యద్రులు నదులు
క్షితియు నేకముగ ముం – చిన వేల్పులెల్ల 2960
వనలుని ధరియింపు – మనిరి పావకుఁడు
తనశక్తిచేత రే – తము ధరియింప
నదికాఁకచే ముద్ద – యై మిన్నుమోచి
వదలక శ్వేతప – ర్వతము చందమునఁ
బావకాదిత్యప్ర – భారూఢి వెలుఁగ

నాపీర్యమనలుండు – నాపంగలేక
తోడ్తెన వాయువు – తోఁగొంచు వచ్చి
వీడని కసువులో – విడిచె రేతంబు.
అప్పుడు తనసౌఖ్య – హాని గావించు
తప్పుచే శైలనం – దన కోపగించి
వేలుపులనుఁగాంచి – వెతనొందుతన్నుఁ
బోలబిడ్డలులేక – పొమ్మని పలికి
పుడమి గనుంగొని – పుత్రులు లేక
యడలుచు బహునాట – కాధీనవగుచు
చరియింపు" మనియల్క – శపియించి తుహిన
ధరణీధరముచేరి – తపమాచరింప.
తనపతిఁదోడ్కొని – తానేఁగె గంగ
వినుత చారిత్రంబు – వినుపింతు మీఁద.

—: కుమారస్వామి జననము :—

తమబలంబుల కెల్ల – దళవాయి లేక
నమరులు పద్మజు – నడుగుల వ్రాలి
దేవసేనాని న – ర్థించి యేమెల్ల
భావించి శంకరుఁ – బ్రార్థింప నతఁడు
"పార్వతియెడఁ బుట్టు – పట్టిని మీకు
సర్వసైన్యమునకు – స్వామిగా నిత్తు"
ననిపల్క తపమునే – యఁగఁ బోవహరుఁడు
"వనజసంభవ! మాకు – వలయు సేనాని
కరుణింపు" మనిన నా – కంజాతభవుఁడు
సురలఖేదంబులు – చూచియిట్లనియె.

"తనపట్టి యని గంగ – తనయు భావించి
మనసులోపల నర – మర యుంచుకొనదు. 2990
శైలజగాన త – జ్జారరగోళ
లాలితపిండ మ – ల్లన వహ్నిచేత
తెప్పించి గంగాన – దీ సలిలముల
నిప్పుడే యనుపు డ – హీనసాహసుఁడు
సైన్యాధిపతి మీకు – సమకూడు"ననిన
మాన్యుఁ బావకు పవ – మానునిఁ గూర్చి
నగజ దాల్చినతేజ – మపుడు దెప్పించి
గగనగంగనుఁ దాల్పఁ – గా నొడఁబఱచి
యునిచిన గంగ య – య్యుగ్రతేజంబు
తనయందు నుంచి సం – తప్తతేజంబు 3000
ధరియింపఁ జాలక – తనతండ్రి పొంత
శరవణంబునఁ దెచ్చి – నడలించి చనియె.
ఆరుద్రతేజస్స – మా కలనమున
భూరి మయంబయి – పొలిచె పర్వతము
నీరెల్ల బంగారు – నీరయ్యె నదుల
భూరుహంబులు స్వర్ణ – భూజంబులయ్యె
ధాతువులయ్యె నం – దలి ఫలములు
జాతరూపాఖ్య గాం – చన మిట్లుమించె.
ఆరెల్లుగుట్టలో – నప్పుడుపుట్టె.
వీరాగ్రణి కుమార – విఖ్యాతుఁ డొకఁడు 3010
చనుఁబాలుగ్రోలింప – షట్కృత్తికలనుఁ
బనిచిరి వేల్పులా – బాలుని యెడకు
నాఱుల స్తన్యపా – నం బొనరింప

నాఱుమోముల మించె – నక్కమారుండు
కృత్తికల్ వెనుప ధా – త్రి నతండు గాంచె
నత్తఱి గార్తికే – యాఖ్యగర్భమున
స్కన్నుండుగావున – స్కంధనామమున
వన్నియె గాంచె ను – ర్వర షణ్ముఖుండు.
అతనిసేనానిఁగా – నాదిత్యులెల్ల
హితమతిఁబ్రార్థించి – యిడిరి పట్టమున 3020
నీ కుమారాఖ్యాన – మెవ్వరుపినిని
శ్రీకరులైశుభ – శీలనొందుదురు.

—· సగరచక్రవర్తిచరిత్ర :—

గంగభూమికి వచ్చు – కత యేర్పరింతు
మంగళాకరమని – మఱియు నిట్లనియె
"తామ్రలిప్తాభో నయో – ధ్యాపట్టణంబు
పాలించి సగర – భూపాలశేఖరుఁడు
నిండువేడ్క – నర్హ – నేమి బిడ్డలను
రెండుపెండ్లిండ్లు ధా – ర్మి కుఁడాతఁడొడె
నెనరుమీరఁగఁ గోరి – నీ సుమతులను
మనుజేశుఁడతఁడు స – మంబుగా నేలి 3030
హిమవంతమున కేఁగి – భృగువునుఁగూర్చి
ప్రమదలుఁదాను త – పంబుగావింప.
అమ్మునిప్రత్యక్ష – మై మహీవిభుని
కొమ్మకొక్కఁ తె కొక్క – కొడుకు నొక్కఁ తెకు
నరువదివేవుర – నాత్మనందనులఁ

గరుణించివేఁడు ఁడీ – గతి నిత్తునని న
చాలునొక్కఁరుఁడె వం – శకరుండు తనకు
నేలపెక్కఁండ్రని – యెంచి నెమ్మదిని
వరముగా కేశిని – వాకొన్న సుమతి
యరువదివేవుర – నడిగె నందనుల 3040
భృగుఁడట్లవారల – కిచ్చిపోవుటయు.
సగరభూపతివచ్చె – సాకేతపురికిఁ
దానడిగినకోర్కె – తప్పక మొదటి
మానినీమణి యస – మంజునిఁ గనియె.
అరుదుగారెండవ – యంగన సుమతి
అరువదివేవుర – నర్థించి కనియె.
ఒక్కమావిని లోకు – లుప్పతింపంగ
నెక్కొన్నతనయుల – నేతికుండలను
నునిచిపెంపఁగవార – లొండొరుఁగడవ
ననిచినరేఖల – నానాఁటఁబెరుగ 3050
నసమంజుఁడును బాల – కావళి నెల్ల
మసలక సరయువు – మడువు లోపలను
త్రోయుచు నుండ నం – దుకు సగరుండు
కూయిడు జనుల నం – క్షోభ మాలించి
నట్టేటఁద్రోయుచు – న్నాఁడు బాలకులఁ
బట్టివీఁడును తన – పట్టిగా యనక
నడవులఁద్రోపించె – నంశుమంతుండు
కొడుకాతనికి సర్వ – గుణసమన్వితుఁడు
తనయులు మనుమండు – తనచిత్తమునకు
ననురాగమొనరింప – నమ్మహీవిభుఁడు 3060

శాశ్వతంబగు కీర్తి – నవరింపఁబూని
యశ్వమేధము సేయ – నాత్మలో దలఁచె.”
అనవిని దీప్తాన – లార్క-సంకాశు
మునిఁజూచె పల్కె– రా – ముఁడు సంతసమున.
“మాకులఁబునఁబుట్టు – మానవాధిపుల
శ్రీకరచరితముల్ – చెవి నాలకింప
సంతసంబయ్యె నా – సగరువృత్తాంత
మంతయు నెఱిగింపు” – మన మౌనిపలికె
హ్రాలేయనగ వింధ్య – పర్వతసంధి
నాలింపుభూమి యా – ర్యావర్తమండ్రు. 3070
ఆచ్ఛోటమఘము సే – యఁగ నియమించి
వొచ్చమ్ము లేని య – శ్వోత్తమంబేర్చు
బలముతో నస్త్రాస్త్ర – పాణియై వెంట
నల యంశుమంతుఁ బో – మ్మని విడిపించి
దీక్షితుండై యుండ – దేవేంద్రుఁడలిగి
రాక్షసుఁడై యశ్వ – రత్నంబుఁబట్టె.
మాయచే హరియింప – మది సగరుండు
సేయు తెఱంగేది – చింతిల్లుచుండఁ
బలికిరి ఋత్విజుల్ – పర్వకాలమునఁ
దొలగించు గుట్టుపు – దొంగను వెదకి 3080
పట్టి తెప్పించ నీ – పట్టున యాగ
మెట్టును కొఱఁతయౌ – నింతియె కాక
యజమానునకు హాని – యగుఁగాన తగిన
ప్రజనంపి నీయాగ – పశువుఁదెప్పింపు”
మనవుఁడు తనయుల – నరువదివేల

జనపతి పిలిచి దీ – క్ష వహించి నాఁడ
నాకుఁబోరాదునా – నాప్రయత్నముల
మీకుఁదోఁచిన యట్ల – మేదిని యెల్ల
యోజనంబున కొక్కఁ – డోడక వెదకి
తేఁజఁదెచ్చినఁగాక – తిరిగిరావలదు. 3090
మాయొద్ద నీయంశ – మంతుఁ డుండెడును
పోయిరండని'' పల్క – భూపాలుఁడనుప.
సగరులువచ్చిభూ – చక్ర మంతయును
తగుగీతి వెదకి వృ – థా ప్రయత్నములఁ
గసికలు పారలు – గడ్డపారలును
ముసలముల్ దాల్చి – కమ్మిక పరిగట్టి
యిలయెల్లఁద్రవ్వుచు – నెదురైనచోట
బలురక్కసులను స – ర్పములను ద్రుంచి
కొండలతోఁగూడ – కుంభినియెల్ల
చండించి త్రవ్వి దు – స్సహ వృత్తి మెలఁగ 3100
భూతకోటులు పరా – భూతులై చాల
భీతిల్లి కూయిడ – బెగడి దేవతలు
ధాతసన్నిధికేఁగి – ధరణికినైన
యీతిదెల్పిన వారి – కిట్లని పలికె.
''తురగంబుఁ గొనుచు నిం – ద్రుడువోయి కపిలు
మఱిగునఁగట్టి నె – మ్మది నిల్లుచేరె.
ఈజగద్రోహు లా – యిరవున కేఁగి
యాజటివర్యుకో – పానలార్చులకు
నిగురుగానున్నారు – నిమిషంబులోన
సగరుల కవసాన – సమయంబు వచ్చె 3110

మీకేల చింతిల? – మిన్నకయుండుఁ
డీకార్యమెల్ల నే – యెఱిఁగి యున్నాఁడ
వొమ్మన్న సురలెల్లఁ – బోయిరి నగరు
లిమ్మహి వెలయులో – నెచ్చోటు వెదకి
కానక తమతండ్రి – కడకేఁగి హయము
గానలేమని పల్కఁ – గన్నెఱ్ఱఁ జేసి
"తురంగంబుఁ దేక వ – త్తురె పొండుపురల
ధరయెల్లఁద్రవ్వి పా – తాళంబు వెదకి
యీ రసాతలవిశ్వ – మంతయుఁ జూచి
ధీహులై తురగంబుఁ – దెండు పొండ"నిన 3120
నందరు ధరణి వ – య్యలుగాఁగఁద్రవ్వి
యెందుఁజూచిన జీవ – హింస సేయుచును
పాతాళమునఁ బూర్వ – భాగంబు నందు
నాతరి భూభార – మూదలఁదాల్చి
యమరు విరూపాక్ష – మను దంతిఁ గాంచి
తమరందు తురగ ర – త్నము గానలేక
దక్షిణంబునకేగి – దర్పంబు మెఱసి
యక్షీణబలులు మ – హాపద్మగజముఁ
గాంచి యచ్చట వాజిఁ – గానక తామ
సించక పడమర – చేరి యచ్చోట 3130
సౌమనసం బను – సామజోత్తమము
భూమిఁదాల్పఁగఁజూచి – పోయి యవ్వలికి
నుత్తరంబునను పాండు – రోరుగాత్రంబు
మత్తంబు భద్ర సా – ముగజంబుఁగాంచి
వేలుపుమూల ద్ర – వ్వి రసాతలంబు

నాలోకనముసేయ – నల్దిక్కునందు
తపనతేజుని సనా – తను వాసుదేవు
కపిలుని తురగంబుఁ – గాంచి హర్షించి
"ఓరిగుజ్జుపుదొంగ! – మోడకనీవు
గీరుబు తోడ మి –క్కి– లి మానిఁబోలి
పొడకట్టితివి నిన్నుఁ – బోనిమ్ము కట్టి
పొడవక పోకుము – పోకు" మనంగఁ
గాంచి యమ్మాని హుం – కారం బొనర్ప
నంచితరోషాన – లాభీలశిఖలఁ
బాపాత్ము లన్యాయఁ – బరులొక్కఁడైన
రూపేర్పడక సగ – రులు భస్మమైరి.
అరువదివేవురు – నణఁగిపోవుటయు
తురగంబు వోయిన – త్రోవ గానమియు
జాలచింతలు వెంప – సగరుండు తాల్మి
మాలి యప్పుడె యంశు – మంతునిఁ బిల్చి
"మతిమంతుండగు బుద్ధి – మంతుఁడ వార్య
హితుఁడవు నీరుల – కెల్ల నగ్రణివి
తురగంబుఁ తే లేదు – తోతెరఁబోయి
తిరిగిరారైరి యే – తెరువునఁజనిరో?
ఎచ్చోట పినతండ్రు – లేఁగిరి నీవు
నచ్చోటికరిగి మే – లరసిరమ్మ"నుచుఁ
గైదువు శరములుఁ – గలన మేలిచ్చు
కోదండమునుకేలఁ – గొమ్మనియొసఁగి
యెచ్చరిక మెలంగు – మెందు బూజ్యులను
మచ్చికతోఁగొల్చి – మన్నన గనుము

యనుమని యాతఁడ – మ్మనుమని భ క్తిఁ
దనర దీవించి – ఖేదమునఁ బంపుటయు
నంశుమంతు రీతి – నలఘుతేజమున
నంశుమంతుఁడు తండ్రు – లరిగిన జాడ
ధరఁద్రవ్వివాహ పా – తాళంబుచొచ్చు
తెరువునవచ్చి దా – దిగ్గజోద్రములు
పర్వంబులను శిరో – భాగంబు లూఁప
నుర్వియెల్లఁజరించు – నుదుస త్త్వధనులఁ
గాంచి తండ్రులఁ దుర – గము వేరువేరఁ
గాంచితిరే యన – గజరాజులెల్ల 3170
పోయిరిత్రోవగాఁ – బొమ్ము నీవచటి
కా యశ్వరత్నంబు – నం దెచూచెదవు
బొమ్మన్న వలవచ్చి – పూజించి యతఁడు
నమ్మ త్తగజముల – నన్నిటిమీఁది
రాసులై యొరుమూలఁ – బ్రబలుమంటలను
భాసితాంగములతో – భస్మమైపడిన
జనకులంగని మదిఁ – జాల శోకించి
మునిచెంతతమయశ్వ – ము మెలఁగఁజూచి
కైకొని సగరసం – ఘమునకు వార
లేకడ నొసఁగంగ – నిచ్చఁజింతించి 3180
జలము లెచ్చటలేక – చాలశోకించి
నల యశుమంతు తో – నండజస్వామి
సగరునిభావ కా – శ్యపుఁడు పక్షీంద్రుఁ
డగణితప్రీతితో – నటపొడసూపి
వై నతేయుఁడను మీ – వా రెల్లఁదనకు

మేనల్లు వారల – మ్మేయ నాహనులు
తగునె సాధరణో – దకదాన మొసఁగ
సగరులీ లాకిక – జలములచేత
కడతేర నేర్తు రే! – గంగాప్రవాహ
మడరించి తిలదర్ప – ణావలియొసఁగు 3190
కపిలకోపాగ్ని ద – గ్ధశరీరులైన
విపులపాపాత్ముల – వే దరిజేర్పు
మంచివాఁడవు నీవు – మఖవాజిఁగొనుచు
సంచితపుణ్య మీ – సవన మీఁడేర్పు
మరుగు మయోధ్యకు – నన్నపఁకీంద్రు
చరణంబులకుఁ మ్రొక్కి – చయ్యనఁగదలి
తనపితామహునిఁ బో – తండ్రుల తెఱఁగు
వినతాసుతుని మాట – వినుపించుటయును.
కడలేనిదుఃఖ సా – గరములోమునిఁగి
యడలుచు నెరవేర్చి – యశ్వమేధంబు 3200
గంగనుర్వికిఁ దెచ్చు – క్రమమాత్మలో నె
ఱంగక యాత్మసా – మ్రాజ్య మేలుచును
ముప్పదివేలెండ్లు – మునుముట్ట బ్రదికి
ముప్పున సురలోక – మునకేఁగెనతఁడు.
అతనికి తరువాత – నంశుమంతుండు
క్షితియెల్లఁ దా నభి – షిక్తుఁడై ప్రోచి
ఘనుని దిలీపుని – గాంచి యావెనక
తనరాజ్యమెల్ల నం – దనునకు నిచ్చి
వెలయ ముప్పదిరెండు – వేలేండ్లు గంగ
నిలకుఁ దేరఁగ మది – నెంచి కాసలను 3210

వింతతపంబు గా – వించి చేఁగాక
యంతట దివమున – కరిగె నవ్విభుఁడు.

—: భగీరథుఁడు గంగకై తపంబొనర్చుట :—

ఆ దిలీపుఁడు పది – యాఱ్వురై నట్టి
యాదిమరాజుల – యందొక్కఁడగుచు
ధరణి యంతయు సము – ద్ర పరీతముగను
పరిపాలనముచేసి – పావనచరితు
సుతు భగీరథుఁ గాంచి – కుక్షిరభోగ
వితతిచే ముప్పది – వేలేండులుండి
ఘనమైన ఋజఁగాలు – గతినొందిఁజనియె.
అనిమిషపురమున – కా తరువాత 3220
రాజన్యుఁ డా భగీ – రథుఁడు సాకేత
రాజధాని మహావి – రాజితుండగుచు
పాలింపుచును గం – గా పావనశ్రీల
భూలోకమునకుఁ – దేఁబూనియుఁ దనకు
కొడుకుల వేఁడియు – గోకర్ణమునకు
వెడలి తపంబు – గావించె రాజ్యంబు
సచివులు పాలింప – సుకట్ట నియతి
నచలుఁడై ఘోర పం – చాగ్ని మధ్యమున
యినునిపై తనచూడ్కి – యిడి రెండుచేతు
లును మోడవెత్తి కా – లు ధరిత్రిమోప 3230
మోపక యంగుష్ట – మున నిల్చి నెలకు
నాపోశనవ్రత – మాచరింపుచును
తపమొనరింప ప – ద్మభవుండు మెచ్చి

యపుడుప్రత్యక్షమై – తనతనికిట్లనియె.
"అనఘ! మాసాహసి – వై యిట్టి భీమ
వనిలోన వేయెండ్లు – వదలని తపము
చేసితి మెచ్చి వ – చ్చినవాఁడ నిన్ను
వాసిగాఁగోరిన – వరము లిచ్చెదను
నడుగు మీవన" "దేవ – యడిగెద మిమ్ము
కొడుకులఁ గామించు – కోరిక యొకటి 3240
మావంశజులకు గ – ర్మంబులు దీర్ప
దేవతానది నిధా – త్రికిఁదెచ్చుటొకటి
కోరితి"నన "నీదు – కోరికల్ రెండు
కూరిమినొసఁగితి – కొడుకులం గనుము
గగనవాహినిఁ దెమ్ము – కరమర్థి మీదు
సగరుల కొసఁగుము – స్వర్గభోగములు
గంగను ధరియింపఁ – గానొక్క సర్వ
మంగళావిభుఁడె స – మర్థుండుగాక
యెవ్వరు నోప ర – య్యీశునిం గూర్చి
యెవ్వేళ గావింపు – మీవృతపంబు" 3250
ననిపల్కి గంగతో – ననుమతి యొసఁగి
చనియె వేల్పులు గొల్వ – జలజసంభవుఁడు.

—: గంగావతరణము :—

మొదలింటి గతి నుగ్ర – ముగ తపం బతఁడు
మదనారిఁగూర్చి భీ – మ వనంబులోన
గావింపుచుండగఁ – గరుణశంకరుఁడు
దేవి యుతంబుగా – దివిజులు గొల్వ

సన్నిధిచేసి యొ – సంగెద కోర్కె–
నన్ను వేఁడు మనంగ – నరనాథుఁడనియె.
"దేవ! ధాత్రికి వచ్చు – దివిజ స్రవంతి
నీవది తలఁదాల్చి – నిలుపంగవలయు 3260
నెవ్వారిచేఁ దీర – దెదిరించి నిలువ
నివ్వరం బిమ్మన – నిచ్చితి ననిన
తలఁచు భగీరథు – తలఁపు వెంబడినె
యల మంచుమలపట్టి – యాకాశగంగ
హరునిఁగూడఁగ సచ – రాచరంబైన
ధరణియెల్లను రసా – తలముతోఁగూర్చు
ననుచు నుత్కటవేగ – మమరంగ నొక్క–
మెనువెల్లియై గంగ – పృథివికి దుమికె.
ఆగర్వమెఱిఁగి పు – రారి యట్టిట్టు
సాగనీయక హిమా – చలదరీనిబిడ 3270
భీకరారణ్యాళో – భితము లౌజడలు
జోకగా దిక్కు–లు – చుట్టి రాఁబఱచి
నటియించు నెడమహా – నటజటాటవినిఁ
బొటమరింపఁగలేక – పొంగెల్ల మాని
సుడివడి నదియున్న – చొప్పు నేర్పడక
సడలి యేసందున – జారి పోరాక
యిందాఁకఁజూచితి – యెక్క–డఁ బోయ
బృందారకాపగ – పేరైనలేక"
యనుచు భగీరథుం – డచ్చోట గొన్ని
దినములుచూచి య – ద్దేవు భావించి 3280

యతఁడువెండియు తప - మాచరింప
నతికృపాపరుఁడై మ - హాదేవుఁడపుడు
జడచుట్టు వదలించి - జగతిపై కొంత
సడలినంతన బిందు - సరములోపలను
గుభులు గుభుల్లని - ఘూర్ణిల్లి దాఁటి
త్రిభువనంబులను ప్ర - తిధ్వనులీయఁ
బ్రబహిం•ప యవియె స - ప్తప్రవాహముల
నవతరించెను భువ - నాశ్చర్యముగను
ప్రాచుర స్రోదిని - పావని నలిని
యైచెన్నుమీఱె మ - హాపగల్మ్రాడు 3290
సీతయు చక్షువు - సింధువు ననఁగ
ఖ్యాతిగాఁపడమర - యై మూఁడునదులు
ప్రవహించె నాభగీ - రథునిస్వాంట
నవనిభేధిల్ల మ - హానది యొకటి
అమ్మహారథు రథం - బరిగినత్రోవ
గ్రమ్మ్రకయు త్తర గా - మిని యగుచు
కారండవ క్రౌంచ - కలహంస చక్ర
సారసకలకల - స్వనశోభితంబు
కమరకుళీరన - క్రగ్రాహభయద
తిమి తిమింగిల సము - త్కీర్ణాంతరంబు 3300
కనకాబ్జకల్హార - కైరవప్రసవ
వినుతమాధ్వీ రసా - వితషట్పదంబు
అభ్రంలిహోర్మికా - ప్రాంచలచార
శుభ్రడిండీరవి - శ్రుతదిశాముఖము
బహుతదావర్తాన - పాయచంక్రమణ

మహనీయతరతరు – మధ్యమానంబు
నగుచు మిన్ననుండి – యభ్రయానముల
నిగనిగమెఱుచు మ – ణిభూషణముల
నాదిత్యరుచులతో – నధినుతుల్ సేయు
నాదిత్యకోలాహ – లానువాదముల 3310
శరదభ్రముల యాక – సంబు చందమున
హరిణపక్షులైన – హంసపోతముల
దొరయుచునిలకెల్ల – దొడవుకై వడిన
వరనదీరత్న ము – ర్వరవచ్చుగపుడు
మలకలై దిక్కుల – మలయు నొక్కెడను
చులకనై వేగంబు – చూపు నొక్కెడను
తగునశ్వముల రీతి – దాఁటు నొక్కెడను
నిగుడక యందంద – నిలుచు నొక్కెడను
గజములోయన నొక్క – కడమందమంద
నిజగమనము చూపు – నిలుచు నొక్కెడను 3320
లహరీపరస్పరో – ల్లాసఘట్టనల
విహితాట్టహాసముల్ – వెలయించు నొకట
సమరలోకముఁబాసి – యవనిపైఁబుట్టు
నమరుల మరలంగ – ననుపు నీరార్చి
తొలఁకుల నెగయు లే – దుంపురులంటి
పొలయుగాడ్పులఁ బాప – ములుఁబాఅమీటు
యిరుగడ నింద్రాదు – లెల్ల సేవింప
గరుడగంధర్వ య – క్షప్రభుల్ గొలువ
వచ్చినదీ నద వన – పర్వతములు
గ్రొచ్చుచు నన్ని ది – క్కులునాక్రమించి 3330

నాచాయనొకజహ్నుఁ – డనుముని యాగ
మాచరింపఁగద్రవ్య – ములర తోఁగూర్చి
శాల యువ్వెత్తుగాఁ – జరుముక పాఱ
నాలోన జహ్ను మ – హామహాని యలిగి
పోనీక యయ్యేరు – పుడిసెండునీరు
గానుంచి యొక్క – గ్రు – క్క – నె పట్టిమింగె.
అదిచూచి విబుధులా – హా నినాదముల
నదలక యమ్మునిని – వర్ణ్యఁగీర్తింప
గంగ! నీ తెఱఁ గెఱుఁ – గంగలేనైతి
భంగమందితి ''నని – ప్రార్థింపుచుండ 3340
చింతచేఁదిరిగి చూ – చి భగీరథుండు
చెంతలఁ బ్రణమిల్లి – చేరి ప్రార్థింప
నా రాజ జటివర్యుఁ – డై నజహ్నుండు
భోరున తనకర్ణ – పుటములవెంట
పొమ్మన్ననతనికిఁ – బుట్టితి ననుచు
సమ్మతితోగంగ – జాహ్నవియనఁగఁ
బేరుఁబెంపునుఁగల్గి – పెల్లుబ్బెదిశల
మీరుచు పరమధా – ర్మికవర్యుఁడనఁగ
వెలయు భగీరథు – వెంబడివచ్చి
జలరాశిచొచ్చి ర – సాతలంబునకు 3350
దుమికి పాతాళంబు – దూరి యాసగర
సుసుహితభస్మరా – సులునీటఁగలయ
కాపిలకోపాగ్నిఁ – గ్రాఁగినవారి
పాపంబులెల్లను – పైపయిఁదొలఁగఁ
బ్రవహించుటయు భగీ – రథునిదీవించి

దివికినేఁగిరివాహ - దివ్యవేషముల
నపుడబ్జభవుఁడుప్ర - త్యక్షమై నిలిచి.

—: బ్రహ్మ భగీరథుని కడకువచ్చుట ;—

యపరిమితప్రీతి - నాభగీరథునిఁ
గాంచియుర్వికిని గం - గాప్రవాహంబు
పెంచి పావనత గ - ల్పించితి వీవు 3360
నందఱునుఁ గృతార్థ - లైరి మీవారు
నందన నీకు నీ - నాకస్రవంతి
యవని భాగీరథి - యనుపేరువెలయు
తవిలియున్నది జగ - త్త్రయిఁబవహించి
త్రిపథగా నామ మం - దెను మీకులంబు
నృపవర్య లపవర్గ - నిత్యభోగములు
యెందాంకజలరాసు - లీయేఱునుండు
నందాక నెమ్మది - ననుభవింపుదురు
కావింపు వీరికి - గంగాజలములు
పావనవృత్తి త - ర్పణముఖక్రియలు 3370
యసమానుఁడు దీలీపుఁ - డంశుమంతుఁడు
నసమంజనుఁడు సగ - రావనీవిభుఁడు
పూని చేతనుఁగాక - పోయిరి గంగ
దేనేర కీరీతిం - దెచ్చితి వీవు
సేయునట్టి ప్రతిజ్ఞ - చెల్లించుకొంటి
వాయతవిఖ్యాతు - లందితివీవు
ధార్మికుండవు వీనఁ - దానమొనర్పు
కర్మముల్ నడుపుము - కనుము నందనుల"

ననుచు దీవించిరా – యంచపై నెక్కి–
చనియె పద్మభవుండు – సత్యమార్గమున.
ధాతయూనతి చేతఁ – దండ్రికిఁదనదు
తాతకు సగరుని – తరము రాజులకుఁ
దిలతర్పణములిచ్చి – తీర్చికర్మములు
విలసితాలంకార – విధిశోభనంబు
చేసొని జనులెల్ల – సేవింపవచ్చె
నాకల్పయశుఁ డయో – ధ్యాపురంబునకు
ధరణిజనంబుల – ధర్మమార్గమునఁ
బరిపాలన మొనర్చి – పరగఁటంజేసి
గంగావతరణంబు – కథవిన్నఁగలుగు
సంగరవిజయంబు – సకలధర్మములు
పితృదేవతాప్రీతి – ప్రియవధూలబ్ధి
హితకార్యసిద్ధి యు – నేకపుణ్యములు
గలిగి పాపంబులు – కడతొసరించి
వెలయును రటుగాన – వివరింపవలసె.

— విశాలాపుర వృత్తాంతము —

సాయంసమయమయ్యె – సంధ్యాదివిభులు
సేయుండు నా నట్లు – చేసెరాఘవుఁడు
సౌమిత్రియునుఁ దాను – సంయమినాథ!
నీమృదూక్తులచేత – నిమిషమైతోఁచె
యీరేయియొకనిద్ర – నేతెల్లవాఁటె
చేరెఁబూర్వాచల – శిఖర మధ్యంబు

నోడయూరేవున - నున్నదిమునులఁ
గూడి పోదము రమ్మ - గొబ్బునవెక్కి-
యని యుత్తరంబుగా - నయ్యేఱుదాఁటి
మును లెదురొక్కనుచు త - మ్మబహూకరింప
నావలఁజనుచోట - నతిరమ్యమగుచు
దేవలోకముమాడ్కి - దివ్యసంపదల
సమధికంబైన వి - శాలాపురంబు
రమణీయతకుమెచ్చి - రాఘవుండనియె.
"ఎవ్వరుగావించి - రెయ్యది నామ
మెవ్వరుందురుదీన - నెఱింగింపుమనిన"? 3410
విని విశాలపురి ప్ర - వృత్తంబు గాధి
తనయుఁడు రఘువరో - త్తమున కిట్లనియె.
"ఇంద్రుని చారిత్ర - మిది వినుపింతు
చంద్రసన్నిభ! రామ - చంద్ర! ఆలింపు
సకలసురాసుర - సంఘంబు బుద్ధి
నొకచింతయిడి కృత - యుగవేళయందు
జరయు నాఁకలియునుఁ - జావునులేక
పరిణామముననుండు - పరమౌషధంబు
క్షీరాంబురాశి ద్ర - చ్చి గ్రహింత మమృత
పూరంబు జనియించు - బుగ్గచందమున 3420
నది తెచ్చి సేవింత - మని మందరాద్రి
వదలకజలధిఁ గ - వ్వంబుగానునిచి

—: పాలసముద్రమును మథించుట :—

వాసుకి తరిత్రాడు - వలె దానఁజుట్టి
యాసురాసురలు స - వ్యాపసవ్యములఁ

దనువంగ వాసుకి - దంష్ట్రీమూలముల
గరళంబు జలరాసిఁ - గాలకూటంబు
పేరిట జనియించి - పృథివి నింగియును
స్ఫారవిషానల - జ్వాలలచేతఁ
గమలింప సురలు శం - కరు పాలికరిగి
తమ కభయము వేఁడు - తరి నచ్యుతుండు 3430
వనజాక్షుఁ డప్పుడు - వచ్చి యీగరళ
"మనఘ! నీ వగ్రపూ - జార్థంబు గొనుము
కాలకూటంబు క్రిం - గక యుంటిపేని
తాళఁజాలక జగ - త్త్రయము నశించు
నేమరకు" మటంచు - నీశుతోఁ బలికి
తామరసాక్షుఁ డం - తర్ధానమంద,
అమృతోపమంబుగా - హాలహాలపాన
మమరహితార్థియై - హరుఁడు గావింప
మున్నిట్టి చందాన - మున్నీటిలోనఁ
బన్నగ రజ్జుసం - పన్నమందరము 3440
వైచి సురాసురల్ - వరుస మథింప
నాచాయ తరికొండ - యడుగు వట్టుటయు
దితి కొడుకులు నది - తికుమారకులును
నెతలతో మొఱ - వెట్ట విన్నవీఱించి

—: ధన్వంతరిపుట్టుట :—

యందరు మెచ్చఁగా - ర్మావతారమున
మందరం బెగనెత్తి - మత్తుగా ననిచి
దేవతలును పూర్వ - దేవతావళియు

లావఱిబద్మప – లాశనేత్రుండు
వారధి వేయిండ్లు – వరబాహుశక్తి
భారకుండై మథిం – పఁగ నందువలన
మానితాయుర్వేద – మయుఁడు ధార్మికుఁడు
పూని ధన్వంతరి – పుట్టె నవ్వెనక
నచ్చరల్ జనియించి – రమరదానవులు
వచ్చి వారెవ్వరి – వంతుగాకున్న
వలయు కైవడినుండ – వాకొనుటయును
వెలజాతి వారైరి – విబుధలోకమున
తరవాత జలరాశి – తరువ నన్నడుము
వరుణనందన యైన – వారుణిపుట్ట
నామద్యము గ్రహించి – రమరులు గాన
నాసయిం గనిరి సు – రాసురత్వములు
నుచ్చైశ్రవము పుట్టె – నొడిచె నయ్యింద్రుఁ
డచ్యుతుండు హరించె – నట్ల కౌస్తుభము
సమృతంబు పుట్టె దై – త్యాదిత్యవరులు
తమలోన జగడించి – దర్పంబు లెంచి
కలహింపు చుండంగఁ – గమలేక్షణుండు
నిలిచె నప్పుడు మోహి – నీ స్వరూపమున
మాయదైత్యులఁ గను – మాయించి మించి
గాయకంబున సుధా – కలశమంకించి
ఇంద్రాదులకుఁ బంచి – యిడియెవేల్పులకు
నింద్రునితో కల – హించి రాక్షసుల
పొలిసిన తరివేలు – పుల తోడఁగూడె
నెలమి త్రిలోకంబు – నేలె వాసవుండు

సిద్ధచారణుల ర - క్షించె శరీర
సిద్ధిగైకొనిరి ని - శ్చింతతో సురలు.

—: పుత్రశోకాతురయైన దితి తపంబుసేయుట :—

ఆదిత్య లీరీతి - నమరులొకొంతే గి
యాదితి శోకభ - యార్తయై కలఁగి
ప్రాణనాథుని కశ్య - ప బ్రహ్మఁజూచి
పాణియుగ్మముమోడ్చి - పలికె నిట్లనుచు.
" అనఘాత్మ! ఆదిత్యు - లమృతంబుఁ గ్రోల
తన తనూజలనెల్ల - తవిలివధించి 3480
యున్నవా రింద్రుడు - లొకఁడైన యేను
గన్నవారల పరా - క్రమశాలిఁ గాన
నాయింద్రుఁజంపింతు - నాత్మజుంగాంచి
యీయభిమతము నా - కీడేర్పవలయు "
నన నట్లు యిచ్చితి - నశుచి రాకుండ
వినుతశీలమున నే - వేళకన్నల్లి
తపము గావింపు మ - బ్దసహస్రదినము
లపుడు నీకు జనించు - నతఁ డింద్రుఁజంపు
పొమ్మని తనకరు - బున నింతిమేను
సమ్మతంబున ముట్టి - చనియె కశ్యపుఁడు. 3490
పతినిఁ గూర్చి కుశ - ప్లవనంబునందు
దితి యుగ్రతపము భ - క్తినొనర్పుచుండ
యీ తెఱఁ గాత్మలో - నింద్రుండు దెలిసి
భీతిల్లి గురుండు చె - ప్పిన యుపాయమున
వంచనచేత న - వ్వనిత యున్నెడకు

మంచివాఁడునుఁబోలి – మఱుదల్లి యగుట
నిజముగా నడచువా – ని తెఱంగుఁగోప
భుజియించువేళ మై – పూఁతలవేళ
జలకంబువేళ వ – స్త్రము లందువేళ
మెలఁగువేళల నిద్ర – మేకొనువేళ 3500
నేమేమి వలయుఁ దా – నెటులుండవలయు
నేమిసేయుటయొప్పు – నెయ్యవి వేఁడు
నన్నియు నొనగూర్చి – యరలేకసవతిఁ
గన్నబిడ్డఁడు తన్నుఁ – గాచుకయుండ
" మది తొమ్మనూటతొం – బదియేండ్లు చనియె
బదియేండ్లు వెలితి నా – పతివరంబునకుఁ
గొడుకు పుట్టిన నింద్రు – గుణవంతుఁడెట్లు
తొడఁ బడఁజంపింతు – దోసంబుగాదె ".
అనియింద్రు పరిచర్య – లాత్మలో మెచ్చి
కనికరంబున పూర్ణ – గర్భిణిపల్కెఁ. 3510
" వాసవ ! మీతండ్రి – వరమిచ్చినాఁడు
నాసుతుఁడొకరుఁ డు – న్నత బాహుబలుఁడు
జనియించు నీక దశ – సంవత్సరముల
నినువంటి యున్నవా – నికిఁ గల్గినాఁడు
యిరువురు నేకమై – యీజగత్త్రయిని
సరిలేని యట్టి భు – జాశౌర్యములను
ఎల్లలోకంబుల – నేలుండు కడుపు
చల్లగా మిముఁజూతు – సవతియునేను
నీ యంతవాఁడగు – నినుఁగెల్వఁగలఁడు
నీయనుజుఁడు డాప – నీతోడఁదగదు. 3520

కనియెదు, సుఖముందు – గాకనీ" వనుచు
వనిత కంటికి నిద్ర – వచ్చినచ్చైన
తనకాళ్లు చాఁపుచో – తలవీడ నొఱిగి
మనసులో నేమఱి – మధ్యాహ్న వేళ
నశుచియై శయనించు – నవసరంబెఱిఁగి
యశనిచే యోగవి –ద్యాబలంబునను
కామరూపము దాల్చి – కడుసంతసమున
సోమరియగు నిండు – చూలాలిఁగాంచి

—: సప్తమరుత్తుల చరిత్ర :—

కడుపులోనికిఁ జొచ్చి – గర్భపిండంబు
తొడిఁబడ నతఁడేడు – తునియలుగాఁగ 3530
కడుపులో శాలుఁ డు – త్కట రోదనంబు
లడరింప భయద వ – జ్రాయుధాహతిని
మానక "మారుద – మారుద" యనుచు
తోనె యొక్కటి యేడు – దునియలుసేయ
నంతట మేల్కొని – యా దితితనదు
సంతును "చంపకు – చంపకు" మనుచు
వాపోవు నెడల వె – ల్వడి వజ్రహస్తుఁ
డై పెదతల్లికి – సాష్టాంగ మొరిగి
చేతులు మొగిచి "ర – క్షింపుము నన్ను
నాతి! నీ తనయుండు – నాపగవాఁడు 3540
నను గెల్చునట్టి యు – న్నతసత్త్వశాలి
జనియించు ననుమాట – సహియింపవెఱచి
తునిమితి నే నేడు – తునియలుగాఁగ

కనికరంబున ననుఁ - గావుమీ" వనిన
నా మాటవిని దితి - యాత్మఁజింతించి
యా మఘువునిఁ జూచి - యప్పుడిట్లనియె
"నీకేఁటి నేరము - నిర్జరాధీశ !
నీకు నేర్పరచు నా - నేరముగాక
మదిమదినుండి ను - మాళించి మర్మ
మిది దెల్పఁగా వచ్చు - నిదిదెల్పరాదు 3550
అనక వావెట్టినై - యట మించ నాడి
యనుభవించితి యట్టి - యవివేకఫలము
తునియ లేదును మరు - త్తులు గాఁగనుండు
రనిశంబు నీవార - లై మెలంగుదురు
సకలలోకములు ని - చ్చకు వచ్చినట్లు
సుకరులై మెలఁగఁగఁ - ద్రుక నడపింపు
దేవతలై వాయు - దేవతాఖ్యలను
నీవు వెట్టిన పేర - నే మెలంగుదురు
మారుతులై" యన్న - మాటకు మెచ్చి
స్వారాజువల్కె "నీ - వచనసంగతిని 3560
అమ్మ ! నీసుతులట్ల - యమరులై లోక
సమ్మతి మారుత - స్కంధంబులందు
వసియింతు రే బోయి - వచ్చెద "ననుచు
కొనరులన్నియుఁదీరి - కుధరారి చనియె.

—: విశాలాపుర వృత్తాంతము :—

ఆ యింద్రుఁడున్నట్టి - యవని యిచ్చోటు
యీయర్క సంతతి - నిక్ష్వాకునృపతి

తా నలంబనయను - తరలాక్షీయందు
పూని విశాలాఖ్య - పుత్రునింగనియె.
అతని పేటిట నిమ్మ - హాపట్టణంబు
క్షితి విశాల యనంగ - సిరులతోవెలసె. 3570
అతఁడు ధూమ్రాశ్వ నా - యన శృంజయాఖ్య
జిత్వరి నృపులఁగాం - చిరి సహదేవు
అతనికి హేమచం - ద్రావనీశ్వరుఁడు
సుతుఁడయ్యెను సుచంద్ర - శుభనాము నతఁడు
నా రాజుఁగనియెఁ గు - శాశ్వుఁ డాతనికి
శూరోత్తముఁడు పుట్టె - సోమదత్తుండు
కలిగె వాని కతండు - కాంచెఁగకుస్థుఁ
డలరాజు సుమతి నా - మాత్మజుఁగనియె.
అతఁడివ్విశాలామ - హారాజధాని
హితుఁడై జనులకెల్ల - యేలుచున్నాఁడు. 3580
ఈవిశాలావురం - బేలినకతన
నావిభుల్ వైశాలి - కాహ్వయులైరి.
అందరు నుత్తము - లందరు శూరు
లందరు ధర్మజ్ఞ - లాయురున్నతులు
నీరాజకులము నా - రిచ్ఛోట మనము
నీరేయి వసియించి - యెల్లి వైదేహి
పురి కేఁగుద మటంచుఁ - బోయినాఁడచట
ధరణీశసుతులతోఁ - దాపసోత్తముఁడు
వచ్చిన నెదురుగా - వచ్చియాసుమతి
యచ్చపుభక్తితో - నర్ఘ్య పాద్యముల 3590

గాధేయుఁబూజించి – "కనుఁగొంటి మిమ్ము
నేథన్యుఁడ నమాను – లెవ్వారునాకు
వీరు నాయనుజులు – వీరు నందనులు
వీరుప్రథానులు – వీరా ప్తజనులు
యిది సైన్య మిదిపురం – బిట్టిసామ్రాజ్య
పదవియెల్లను మీకృ – పాపాలితంబు
వీరులు దేవతా – వీరవిక్రములు
(వీరిరువురుఁజూడ – విష్ణుఁ బోలుదురు)
గజసింహగమనులు – కంజాతపత్ర
విజయావలోకులు – విండ్లునమ్ములును 3600
దొనలుఁగైదువులు నం – దుకవచ్చువారు
చను నశ్వినులవంటి – చక్కనివారు
జోడుగూడినవారు – సూర్యచంద్రులకు
జోడైన పరమతే – జోవిరాజితులు
కొమరుఁబాయపువారు – కూడియిద్దరును
సమచిత్తవృత్తు లై – సంగినవారు
భూమికి డిగినవే – ల్పులరీతి రూప
సామగ్రిచూడఁ బొ – సంగినవారు
తలిరుటాకులను కెం – దమ్ములమీఱ
గల పదంబులవారు – కరకురానేల 3610
రానేల? వీరలే – రాజనందనులు?
పూనికె యెయ్యడ – పోవుటెపుడ?
వీరలపేరెద్ది – వినుపింపు" మనిన
నారాజుఁజూచి మ – హామునిపల్కె
"రాజన్య! దశరథ – రాజనందనులు

రాజీవనేత్రులు – రామలక్ష్మణులు
ఆసురిఁదాటక – నణఁగించి మించి
నాసవనముఁగాచి – నన్నుమన్నించి
జనకు జన్నము చూడఁ – జనుచున్నవారు
కని వీరిఁబూజింపు – కరమర్థి" ననిన 3620
నా రాజువారల – నర్థించి నిలుప
నారాత్రి యతని గే – హమున వర్తించి
మఱునాడు గదలి – యమ్మౌనీంద్రువెనక
(.....)
మిథిలాపురము చూచి – మెచ్చుచుఁ జేరి
మిథిలోపవనములో – మెఱయు నాశ్రమము
జంతుశూన్యంబు వి – జనము నై నొక్క-
కాంతార మొఁత్తించి – కౌశికుఁ జూచి
"మెవ్వరి యాశ్రమం – బిది యిందుఁగాన
మెవ్వరి?" నన మౌని – యిట్లనిపల్కె. 3630

—: అహల్య వృత్తాంతము :—

"గౌతమాశ్రమ మిది – కాకుస్థతిలక!
ఆతని సతి నహ – ల్యా దేవియండ్రు
దంపతు లీచ్చోటఁ – దపమాచరించి
రింపు వుట్టింప న – నేక వర్షములు
నావేళ తరిచూచి – యమరనాయకుఁడు
తావచ్చెనటకు గౌ – తముని వేషమున
నపు డహల్యనుఁ జేరి – "యతివ! నీకడకు
నిపుడు వచ్చినకాక – యెఱిఁగింతు వినుము

అతివలఁ గామించు – నట్టివారెందు
ఋతుకాలమనరు కో – రికగల్గనేని
ప్రొద్దున్న దివుడు సం – భోగేచ్ఛ నీదు
వద్దకీఁజేరితి – వనిత! రమ్మ్మ'' నిన
'' ఆతలోదరి నన్ను – నరసేయనేల!
యే తెమ్మ్మ తెలిసితి – నింద్రుండవగుదు
కోరివచ్చిన వారి – కోరికల్ దీర్ప
నేరని సతులకు – నిష్కృతుల్ లేవు
రమ్మ్మని యింద్రునా – రాటమ్ముదీర్చి
పొమ్మ్మ నిన్నును నన్నుఁ – బోషించు కొనుము
కనుకల్గి మీఁదటి – కార్యమూహింపు
మెనయునే? జారుల – కిట్టితామసము'',
అని యహల్యా యత్త – మగుపర్ణశాల
యనిమిషస్వామి స – య్యన నిర్గమించి
వచ్చుచో భువనపా – వనుని గౌతముని
సచ్చరిత్రుని నదీ – స్నానార్ద్రవసను
ననలసంకాశు దే – వాసురారాధ్యు
ఘను సమిత్కుశపాణిఁ – గని చాలవెఱచి
'' తోలఁగునీమది మది – ద్రోహి దుర్మార్గు
నలిగి కోపించి య – హల్యనీవేళ
భోగించి నాదురూ – పున వచ్చినట్టి
రాగాంధుండవు సుర – ప్రభుఁడవానీవు?
నీవృషణంబులు – నేలపైఁబడక
కావరంబును కాము – కత్వంబుఁజెడదు
పడుఁగాక పొమ్మ''న్న – పడిపోవ నట్లు

తడ ము కహల్య గా – తముఁడు వీక్షించి
"నీకు నాహారంబు – నిద్రయు సుఖము
లేక తపించి ధూ – ళిమునింగి యొరులు
గనరాక పాషాణ – గతిని వేయేండ్లు
చనిన యవ్వెనక కా – నల్యాసుతుండు 3670
రాముఁడు వచ్చునా – రాధిపు మతని
నీమేను దాల్చినా – నెలవుగోరెదవు".
అనుచు శపించినీ – హారాద్రి కరిగి
మునినాథుఁ డచ్చోట – మునిచర్యనుండె.
అమరేంద్రుఁ డఫలుఁడై – యధికదైన్యమున
నమరులఁ జూచి యి – ట్లనిపల్క లేక

—: రాముఁ డహల్యకు శాప విము క్తినను గ్రహించుట :—

" గౌతముఁడు తపంబు – గావింపుచుండ
నాతపోనిధి తపో – హాని గావింప
దేవకార్యార్థ మ – ద్దేవి నహల్య
నేవంచన మొనర్చి – యీలువుచెఱిచి 3680
యూగౌతముని శాప – మందితి నిట్లు
ఆగడంబయ్యె నా – యత్న మంతయును
నతఁడు గోపించి య – హల్యనుఁ దిట్టె
నతని తపంబెల్ల – నాఱడిఁబోవ
మీ నిమిత్తంబు నా – మేనికి కొదవ
రా నిట్లు చూచి యూ – రక యుండఁదగునె?
మతియింపుం డిందుకు – మార్గాంతరంబు
హితమన్న పితరుల – నీక్షించి సురలు

మీరు మేషాండములో – మెలఁకువఁదునిమి
స్వారాజు కటిసీమ – సంధింపవలయు. 3690
పొట్టేళ్ల నిది మొదల్ – పుడమి జన్నములఁ
బట్టి వధింపరు – పశుకర్మమునకు
మీ నిమిత్తంబది – మేకొనవలయు
మా నిమిత్తంబున – మారాడవెఱచి
వారట్ల సేయ నె – వ్వరు యజ్ఞములకు
దేరు మేషముల పి – తృప్రీతికొఱకు
నిది గౌతమాశ్రమం – బిచట నహల్యాని
సుదతియున్నది పోయి – చూతము రమ్ము ”
అనుచు ముందర మౌని – యరుగ వెంబడిన
యినకులోత్తములు రా – నెట్టి చిత్రంబొ 3700
మఱుగుగానున్న ధూ – మమువాయఁద్రోచి
కరమొప్పు పవనస – ఖజ్వాలయనఁగ
వ్యాకీర్ణమైన నీ – హారంబు ద్రోచి
రేకమించిన చంద్ర – రేఖ యోయనఁగ
జలములలోఁ బ్రతి – చ్ఛాయ గన్పట్టు
జలజభాంధవుదీ ప్తి – సరణియోయనఁగ
మహనీయపుణ్యాశ్ర – మంబులో నలఘు
మహామఁగ్రుమ్మరు దేవ – మాయయో యనఁగ
నలఘు తపస్విని – యైన యహల్య
తలనాఁడు వొందు గా – తమునిశాపంబు 3710
పోఁబెట్టి తనదైన – పూర్వవేషమునఁ
బూఁబోణియై వచ్చి – పొడకట్టుటయును
తనకు ప్రొక్కిన రఘూ – త్తముని దీవించి

మనములో గౌతము – మాటలు దలఁచి
యారామచంద్రుని – యర్ఘ్య పాద్యములఁ
నారాధనము సేయ – నమరవాటికను
ధిమ్మని మొరసెను – దివిజదుందుభులు
ఘుమ్మనమారుతాం – కురములు వొలసె
కురిసె నల్దిక్కులఁ – గుసుమవర్షములు
నెరసెను సురకామి – నీనర్తనములు 3720
నాతరి రామస – మాగమం బెఱిఁగి
గౌతమముని వచ్చి – కాకుస్థుఁజూచి
పూజలుచేసి య – ప్పుణ్యాశ్రమమున
నాజటివరుం డహ – ల్యానుఁగూడియుండె.

—· రామాదులు మిథిలఁజేరుట :—

మునివెంట తానుఁ ద – మ్ముఁడును రాఘవుఁడు
చని మిథిలాప్రవే – శంబు గావించి
ఆ పురినీశాన్య – మైన దిక్కునను
చూపట్టు నమ్మహీ – శుని యజ్ఞశాల
గనుఁగొని గాధేయ! – "కంటిరే మ్రోల
జనకుని మఖవాటి – చక్కదనంబు 3730
పావనశ్రీల వి – ప్రనికేతనముల
దేవతాహ్వాన సం – దీప్తరావంబు
సవనహుతాగార – శకటపంక్తులును
ప్రవిమలతర ముని – ప్రవరవాటికలు
మెచ్చొనరించె ని – మ్మిథిలాపురమున
నెచ్చోట నసియింతు – మెఱిఁగింపుఁ" డనిన

"అల్ల జలాశయం - బరుత చూచితివె
చల్లనై యొకపర్ణ - శాల చూపట్టె
అం దరుగుదమన్న" - నక్కు-మారకులు
కొందఱు మునులతోఁ - గూడి కౌశికుఁడు 3740
తారును వసియించు - తరి జనకుండు
చారుల వలన వి - శ్వామిత్రు రాక
నెఱిఁగి యప్పుడె పురో - హితు శతానందు
నెఱిగించి యతనితో - నేఁగె నచ్చటికి
అప్పుడు ఋత్విక్కు - లా గాధితనయు
నొప్పుగా జనక ని - యోగంబుచేత
పూజించు పూజలఁ - బొదలి యజ్ఞనక
భూజాని సంప్రశ్న - ముల నాదరించి
అతఁడొసఁగిన కన - కాసనాగ్రమున
హితమతి వసియింప - నెల్లవారలును 3750
ఉచితాసనంబుల - నుండ నవ్విభుఁడు
సుచరిత్రు నమ్మునిఁ - జూచియినిట్లయె.
" ధన్యుండనైతి నా - తపము లీడేరె
మాన్యుండ నేఁజేయు - మఖము ఫలించె
నీ రాకచేత ఫు - ణీతుండనైతి
నారయ నేనె కృ - తార్థుండ జగతి
తీరును పదిరెండు - దినముల కింక
ప్రారంభమొనరించు - నాత్మీయమఖము
వచ్చినవారు స - ర్వము నెరవేర్చి
విచ్చేయుఁ డిదియె నా - విన్నపంబ"నుచు 3760

నంజలిచేసి య - య్యనఘుని చెంత
రంజిల్లు చున్నట్టి - రామలక్ష్మణులఁ
జూచి " వీరెవ్వ రె - చ్చోటికేఁగెదరు
రాచకుమారులే - రాజనందనులు
వీరి పేరెయ్యది ? - వినుపింవు "డనిన

—: కౌశికుఁడు రామలక్ష్మణుల వృత్తాంతము
జనకునకుం దెల్పుట :—

యారాజుఁ జూచిమ - హాముని వల్కె-
వరమతు లిక్ష్వాకు - వంశవర్ధనులు
కరుణాకరులు ధైర్య - గాంభీర్యనిధులు
రాజతేజులు దశ - రథకుమారకులు
రాజీవనేత్రులు - రామలక్ష్మణులు 3770
నా వెంటవచ్చి దా - నవిని తాటకిని
దేవతల్మెచ్చ ధా - త్రినిఁద్రెళ్లనేసి
బలిమి మారీచ సు - బాహులగెల్చి
యెలమి నాపూనిక - యీడేర్చి మఖము
కడఁక మైఁగాచి మా - ర్గమున శాపంబు
తడకట్టు దీర్చి గౌ - తము నిల్లునిల్పి
నీవీటిలోపల - నీలకంధరుని
చేవిల్లు దాఁచియుం - చిన తెఱంగెల్ల
వినిచూడవచ్చిరి - వీరశేఖరులు
కొనితేరఁబనుపుము - కోదండమిపుడు". 3780
అనిన శతానందుఁ - డమలినానంద
మున నాకుమారుల - మొగములు చూచి

వీరలే మాపాలి - వేలుపులైన
శ్రీరామలక్ష్మణుల్ - స్థిరశౌర్యనిధులు
కాంచెనే మాతల్లి - గౌసల్యపట్టి
కాంచెనే శాపమో - తీమహాల్యనేడు
కనియెనే యీరాము - గౌతము సాధ్వి
వినియెనే వీరల - వృత్తాంతమెల్ల
చేతుల నంటి పూ - జించెనే యితని
ప్రీతునిఁగావింప - శ్రీపాదయుగము 3790
తావచ్చెనయ్య? గా - తమముని యటకు
దేవితోఁగలిసియం - దె వసించి నాఁడె?
ఆదంపతుల నేము - మరసివచ్చితిరె?
నీదుమాటల చేత - నీఁగ ఖేదములు
తలఁచిరె నన్ను మా - తలిదండ్రులపుడు
పలికిరె నాకు దె - ల్పఁగ మేలువార్త"
అనిన విశ్వామిత్రుఁ - డన్నియు నతని
మనసురంజిల నాల్గు - మాటలఁబలికె
తగి రేఁబుకాజమ - దగ్గులం బొల్చి
మగువ తా గౌతము - మనికి వాకొనిన 3800
యాశలెల్ల ఫలించి - యారామునుఁజూచి
యాశతానందుఁ డి - ట్లనిపల్కెనపుడు.
నాపుణ్యమున వచ్చి - నార లిచ్చటికి
తాపసో త్తమువెంట - దశరథుండనుప
నీతండు మునిమాత్రుఁ - డే? తపోమహిమ
రాతిగుండియగల్గ - బ్రహ్మర్షియయ్యె
సాధారణుండె యీ - సత్యాత్ముఁడైన

గాధేయు నావేల్పు – గాఁగనెంచితిని
యీతండె గతి నాకు – నెల్ల కార్యముల
యీతపోనిధి సేవ – నీవుష్ణ్యుఁడవు
వినుపింతు నిమ్మాని – వృత్తాంత మెల్ల
వినుమని యందఱు – వినఁగనిట్లనియె.

—: విశ్వామిత్ర చరిత్రము :—

"పరమధార్మికుఁడు కృ – పా పరాయణుఁడు
శరజాలసంవేది – సాహసాధికుఁడు
దాక్షిణ్యశాలి ప్ర – తాపభూషణుఁడు
దక్షుండు నిరుపమ – ధర్మవర్తనుఁడు
కుశుఁడనొక రాజు – కుంభినివెలసె,
కుశనాభుఁడతనికిఁ – గొమరుఁడై మించె
గాధి యవ్విభునకుఁ – గలిగె నాయనకు
గాధేయుఁ డీ పుణ్య – ఖని జనియించె
నితఁడురాజ్యముచేసి – యెల్లరఁబ్రోచి
క్షితియెల్లఁదనయాజ్ఞ – శిరసావహింప
నక్షోహిణీబలం – బరుదేర వెంట
నీక్షోణిఁజరియించు – నెడనొక్కనాఁడు
వేఁటవెంబడి వన – వీధులవచ్చి
గాఁటుప్పుఁజెండల – గాసిలి యలసి
పనస రసాల నిం – బ కదంబ వకుళ
ఘనసార చందనా – గరు శోభితంబు
కురువకమల్లికా – కుంద చాం పేయ
మరువక మల్లికా – మానసీయంబు

నాహవనీయమ - ఖానలధూమ
సాహాయ్య జలధర - శతసమన్వితము
కారండవక్రౌంచ - కమల కల్హార
సారస కుముదకా - సార శోభితము
హరిణాది నానామృ - గాకీర్ణ మూని
నరగృహోపాంత ప - ల్వల సమన్వితము
ఘనవాలఖల్య వై - ఖానసప్రముఖ
మునివరస్వాధ్యాయ - ముఖరీ కృతంబు
అనఘ పుణ్యపురాణ - హరికథాశ్రవణ
మనన పారగ ధరా - మరకదంబకము 3840
పావనతర హవి - ర్భాగాను యాత
దేవ పరంపరాం - తిమ దిశాముఖము
నైన వసిష్టమ - హామూనిచంద్రు
మూనిత పుణ్యాశ్ర - మంబు వీక్షించి
కడువేడ్క-మూనికిఁ - గౌశికవిభుఁడు
తడయక సాష్టాంగ - దండ మర్పించ
దీవించిన యరుంధ - తీ ప్రాణవిభుని
భావుక ప్రశ్నముల్ - పరిపాటినడుగ
ధార్మికు ల్మీయట్టి - ధరణీశులుండ
శర్మంబులకు నేమి - చదువుల కేమి 3850
యాగంబులకు నేమి - యధ్యాత్మనిరత
యోగంబులకు నేమి - యొకవె ల్తిగలదె?''
అనుచుదీవించి ఫ - లాంబుముఖ్యముల
ననుపమ ప్రీతితో - నాతిథ్య మొసఁగి
యాసనంబిచ్చి హి - తానులాపముల

నానందమీంద్రుఁడి – ట్లని పలికినపుడు.
"మీకు లెస్స లె? సర్వ – మేదినీ నాథ!
ఏకడధర్మంబు – నెడవాయె కుందె?
పాలింతువే? నీవు – పరిజనంబులను
మేలుగోరుదురె? భూ – మీజనుల్ నీకు 3860
విజయంబుగాంచితే – విమతులంగెల్చి
భజియించితే గురు – బ్రాహ్మణో త్తముల
సప్తాంగములకు లె – స్స లెకదా? మహికి
ప్రాప్తులే నీ పుత్ర – పౌత్రాదులెల్ల
నరసిపోషింతువే – యనదలఁజూచి
పరిణామమేనీదు – బాంధవావళికి?
నేమమే? నిన్నుఁ గొ – ల్చినరాజులకును
భూమి యకంటకం – బుగనేలినావె?
సంతోషమా నీకు – సచివులకెల్ల
యింతులఁగోరిక – యిచ్చియేలుదురె? 3870
సకలంబుసేమమే? – జననాథ!" యనిన
ముకుళిత హస్తుఁడై మునిఁ – జూచిపలికె.
"మీకటాక్షమున భూ – మిజనంబు నేము
నేరొఁతయులేక – యెలమి నుండి తిమి
మాయేలుబడియైన – మహానుందురట్లె
మీయంతవార లే – మి విచారమింక"
అని పరస్పరము వా – రాత్మల ముదము
ననలొ త్త సంభాష – ణములవ ర్తిల్లి
మాయింటభుజియించి – మను జేశ! వెనుక
మీయూరికరుగఁగ – మేరొనవలయు 3880

రాజ్యాధిపతివి ధ -ర్మస్వరూపుఁడవు
పూజ్యుండవటుగాన - పోరామి మాకు
"అనిన విశ్వామిత్రుఁ - డనియె మామీఁద
ననుకంప మీరుంచు - నంతయె చాలు
భుజియింపు మెంతయు - పోయి వచ్చెదము
నిజముగా మఱువక - నిలుపుండికరుణ
మదిలోన" నన విని - మఱియు నమ్మాని
సదయుఁడై "మాయెడ - చనువుచెల్లించి
త్రోచిపోవకయున్న - తోయమాత్రంబు
మాచేత భుజియింపు - మాకుగారవము 3890
పోవల"దన గాధి - పుత్రుండునట్ల
కావింపుఁడని పల్క - కామధేనువును
రప్పించి నందిని - రాజకుంబ్రజల
కిప్పుడు నీవు విం - దిడి పంపుమనిన

—: కామధేనువు నిమ్మని విశ్వామిత్రుఁడు
వసిష్ఠు నడుగుట :—

బంతులుసాగిన - పరివారమునకు
సంతసంబున నొక్క - సరియగుచుండ
లీల బంగారుప - ల్లెరములు వారి
మ్రోల గిన్నెలతోడ - మొలపించి యుంచి
కలిగించె నందుల - కలమాన్నరాశి
మొలపించె బహుసూప - ముల కన్నదనియ 3900
పెరిగించెఁజుట్టును - పెక్కుశాకములు
పరగించె మితి మీఱ - పచ్చళ్లగుంపు

జాలెత్తఁజేసె నా – జ్యప్రవాహములు
తేలించె తెప్పల – తేనె కాలువలు
వెలయించె నేచాయ – వింతకజ్జములు
కలయించె నెడమాక – కలవంటకములు
ప్రవహింపఁజేసెను – పాయసాన్నములు
నవని నిండించె ర – సావళ్లచేత
పులసులు షడ్రసం – బులు వారివారి
తలఁపులఁదలఁచునం – తకు మున్నుగాఁగ 3910

ఘుమ్మనితావులు – గుమ్మరింపంగ
కమ్మందనంబు లా – కసమెల్లనిండ
దొరలతో నాలుక – త్రుప్పుడుల్ దీఱ
పరిజనుల్ కుత్తుక – బంటిగా నపుడు
భుజియించి వార్చి తాం – బూలంబులంది
సుజలును మానస – రుజలును మాని
వలసిన తరుల్రాకే – వల నీడలందు
చలువపట్టు సుఖ – శయనులై రంత.
పల్లకీలునుఁ దాను – భక్ష్యభోజ్యములు
నుల్లముల్ రంజిల – నొకపొత్తుగలసి 3920

యారగించి నృపాలుఁ – డామేలు మఱచి
"వీఁడెఁడిమై యావు – విందొనర్చుటకు
ములుచతనంబున – మునులకునేల?
వెలలేనియీ యావు – వింతలుగాక
రాజయోగ్యంబిది – బ్రాహ్మణులేడ?
యీ జీవధనరాజ – మేడ?" యటంచు
మునిఁజూచి "నాకు ని – మ్మొదవుఁబాలింపు

మనఘాత్మ ! వలసిన - యూవులిచ్చెదను
యేమివేడినిత్తు - ని"మ్మన్నవిప్ర
"యోమహీశ్వర ! యూవు - లొక్కటియేల ? 3930
యిలఁగల సొమ్ములన్ని - నిచ్చెద నన్న
వెలయూనె యొక దీని - వెంట్రుకకైన ?
స్థిరధైర్యశాలి కం - చితకీర్తి యుటుల
యరయంగ మాకునీ - యూవు నిత్యంబు
మాహావ్యకవ్యహో - మక్రమంబులకుఁ
దా హేతువగు దీనిఁ - దగునయ్యయడుగ ?
మంచిసొమ్ములుదెచ్చి - మాకు నర్పించి
మంచివారగుట ధ - ర్మంబు రాజులకు
మాయూవుఁగనికని - మంచిదియనుచు
మీయంతవారికి - మేరయే యడుగ ? 3940
దీనియధీన మా -త్మీయ జీవనము
దాన శరీరయా - త్రయు నడపుదుము
కాన మీరడుగుట - గాదు మాహోమ
ధేనువు మాకీయఁ - దీరదు మాకు
పురికేఁగుఁ "డన గాధి - పుత్రుండు గనలి
మఱుపడఁ గోపంబు - మటియు నిట్లనియె,
బాగొప్ప నిలువెల్ల - పసిఁడియూ గంధ
నాగంబులొక పదు - నాలుగువేలు
లాలితమణిమయూ - లంకారరథము
లీ లోకమునలేని - వెనిమిదినూర్లు 3950
నవనవఖండ స - న్నాహంబులైన
పవనజవాశ్వములో - పదినొండువేలు

నాపాదశృంగ భూ – మాయ త్తకనక
నూపుర కపిలధే – నువు లొక్క-కోటి
వలసినయట్టి సా – వర్ణ రాసులును
వెలగాఁగ నిత్తు ని – వ్వేల్పుటాపునకు
నిమ్మని " పల్కిన – " నిదియేఁటిమాట
యిమ్మహిఁబులకు నా – యిట్టిసంతతికి
నాతిరువారాధ – నమున కెమ్మొదవు
సీతోడు వలయు దీ – ని నొసంగఁజాల 3960
వట్టిమాటలు మాని – వచ్చినత్రోవ
పట్టిపో " మ్మనిన వి – శ్వామిత్రుఁడలిగి

— కామధేనువు విశ్వామిత్రుబలంబులఁ దునుమాడుట :—

తనబలంబులఁ బిల్చి – "దానెనత్రాళ్లఁ
గొని కట్టి తెండుకై – కొండుప్రియంబు
వీరింటి ముంగిటి – వెల్లావు" నన్న
వారలు వలెత్రాళ్లు – వై చిబంధింపఁ
బలుపుచే బిగియించి – పట్టుక యొడ్చి
బలవంతులై పోవు – పట్టునవారు
చిక్కి వారలచేత – చింతిల్లి నన్ను
తెక్కలికాండ్రెల్ల – తెగిపట్టిరొక్కొ- 3970
యపరాధమేమి సే – యఁగ వసిష్ఠుండు
కృపలేక వీరల – కిచ్చెనోనన్ను
ఏమినేరము చూచి – యీవీరభటులు
బాములకెల్లలోఁ – బఱచెనోనన్ను
నెఱుఁగవే కేమియు – నేఁజేరఁబోయి

మొఱసేయ నమ్మహా – ముని యానతిచ్చు
కరుణాసముద్రుఁ డీ – గాధేయుపాల
చెఱఁబెట్టు నేయేమి – సేయుదునింక?
నరయుదుఁగాక యే – నతని చిత్తంబు
పరికింప నాపాలి – భాగ్యమెట్టిదియొ”
యనుచుఁదన్నరికట్టి – నట్టి దుర్జనులఁ
దనశక్తిచేత నం – దఱఁబడనిచ్చి
విదిలించుకుని తపో – విజ్ఞానరాశి
సదయాత్మ్యున వ్వసి – ష్ఠమునీంద్రుఁజేరి
“పరమధార్మికుఁడవు – బ్రహ్మపుత్రుఁడవు
కరుణానిధివి రమా – కాంత కల్పుఁడవు
శాంతమూర్తివి – సర్వసముఁడవు నేర
మెంతసేసిననన్ను – నిటుసేయనగునె?
ఏలయ్య? వీరిచే – నిటులీడిపించి
కాలికి మెడకంటఁ – గట్టించినావు
తెగి యిట్లు నామీద – తెంపుచేసినను
తగినదండము సేయఁ – దగుఁగాదె మీకు
నీదుపాదంబుల – నీడయేకాక
యేదిక్కుఁగలదు నా – కెన్నిచూచినను”
ననుచుఁగన్నుల వెంట – నశ్రువుల్గుర్వియఁ
దనచెంతవిలపింపఁ – దాఁదేఱిచూచి
చెంగట తోఁబుట్టు – చెలియలి దుఃఖ
మంగదపడి చూచు – నన్నయుంబోలి
దూరుచుండెడు కామ – దుఘమునుఁజూచి
చేరంగఁ దిగిచి వ – సిష్ఠుఁడిట్లనియె.

''వారికి నిచ్చిన - వాఁడను గాను
నేరమించుకయైన - నీయెడ లేదు
రాజు గావున నపా - రబలంబు వెంట
లేజాడఁ గొలువ దం - డెత్తి మామీఁద
నక్షోహిణీబల - మతనికిఁగలుగ
దక్షుఁడైనిన్నును - దండంబుసేసె
బలవంతుండాతఁడు - బ్రాహ్మలమేము
బలముగల్గిన నిన్నుఁ - బట్టుకపోవ
నూరకుందునె వాని - కొప్పనచేసి
కరుణించు నతఁడు వే - గ పడంగనేల'' 4010
అన వినయంబుతో - నాయావు పలికెఁ
''ననఘ! దివ్యంబు బ్ర - హ్మబలంబు మీది
క్షత్రబలంబెంత - కావున భువన
పాత్రంబు సరిలేని - బలము మీబలము
బలవంతుఁడన నేల - భవ్యాత్మ! నీదు
బలము చేతనె వాని - బలమడం చెదను
నాకు నానతి యిమ్ము'' - నావుఁడునట్ల
కాక పొమ్మన కామ - గవి మై విదిర్చి
హుంభారవమొనర్ప - హూణ పుళింద
పుంభావశౌర్యద - ర్పులు కీకటులునుఁ 4020
దనదుకన్నులమ్రోలఁ - దరమివెన్నాడి
తనబలంబులఁగృతాం - తపురంబుఁజేర్ప
కోపించి యా కౌశి - కుఁడు వారినెల్ల
రూపణఁగించె నా - రూఢ శౌర్యమున
పవివిభాంగుల నుప - ప్లవులఁగీకటుల

యవనుల శకుల న – య్యావుగల్పింప
వారలు కింజల్క – వర్ణులై యెల్ల
మేరలు బొదివి దొ – మ్మిగఁజుట్టుముట్ట
వివిధాయుధంబుల – వివిధవస్త్రముల
వివిధభూషల మహా – విలయాగ్నిరీతి 4030
గాధేయుబలము నొ – క్కఁడుఁబోవనీక
యోధులై సమయింప – నుగ్రసాహసుఁడు
కౌశికుఁడు నిశాత – కాండవహ్నులకు
నాశౌర్యనిధుల పూ – ర్ణాహుతిచేసి
సేనలుపోవఁజూ – చి వసిష్ఠమౌని
"ధేనువుఁబిల్చి నీ – దేహంబువలన
సృజియింపు మిప్పుడ – జేయసాహసుల
ప్రజల నున్నత భుజా – బలుల" నావుఁడును
కొమ్మల ముక్కొన – గొరిజల చెవుల
హుమ్మను నూర్పుల – నొడిని వాలమున 4040
కన్నులం బొదుగున – కడుపున మెడను
చన్నుల కాళ్ల గ – జ్జల మూఁపునందు
శక కీకట పులింద – సంవీర హూణ
కురురు కాంభోజ ము – ఖ్యులఁగిరాతులను
నేలయీనినమాడ్కి – నిండఁబుట్టింప
కాలుబలంబెల్ల – కాలుబలంబు
గాధేయజననాథు – కడ దండిభాసు
యోధులఁదలపడి – యుర్విపైఁగలప
వారలం దరమి వి – శ్వామిత్రసుతులు
నూహగు రుగ్రధ – నుర్బాణులగుచుఁ 4050

జేరిన యంత వ – సిష్ఠ హుంకార
మారుతాహతిచేత – మ్రగ్గిరందఱును.

—: విశ్వామిత్రుఁడు తపంబునకరుగుట :—

పుత్రులుబలములుఁ – బోయినంజూచి
మాత్రాధికంబైన – మదిలోనిభీతి
చింతిల్లి మిక్కిలి – సిగ్గుతోవేగ
మంతయు పోలిఁబోవు – నంబుధియనఁగ
కోఱలువెడికిన – కోపంబుచెడక
సారె గుందుచునున్న – సర్పంబుమాడ్కి
నుగ్రతేజమున రా – హుగ్రహగ్రస్త
విగ్రహుండైనట్టి – విమలార్కుఁడనఁగ 4060
తొక్కలువితెగి ధ – రిత్రిఁబోలేక
చిక్కినయట్టి ప – క్షీవరేణ్యుఁడనఁగ
హతశేషుండైనట్టి – యాత్మజు నొకని
నతనిరాజ్యమునకు – నభిషిక్తుఁజేసి
హిమవంతమునకేఁగి – యీశ్వరుఁగూర్చి
ప్రమదంబుతోడఁ ద – పంబాచరింప
హరుఁడు ప్రత్యక్షమై – యతనిఁగావలయు
వరములిచ్చెద” నని – వచియింప నలరి
దేవదానవులైన – దివిరి నాతోడ
లావున గెలువఁ జా – లక యోడిపఱవ 4070
కార్ముకాగమము సాం – గంబుగానేర్చి
ధర్మదివ్యాస్త్ర శ – స్త్రములునాకిమ్ము”

అన నట్లయిచ్చితి - నని యాగుఁ డరుగ
జననాయకుఁడు పర్వ - జలరాశివోలె

—: విశ్వామిత్రుఁడు వసిష్ఠుని పైఁదండు వెడలుట :—

నుప్పొంగి గర్వించి - యుగ్రబాణములు
కప్పి వధింతు వే - గ వసిష్ఠుననుచు
నతనియాశ్రమమున - కరిగిబాణాగ్నిఁ
బ్రతిలేక వనమెల్ల - భస్మీకరింప
మునులుశిష్యులు మృగ -ములుఁబక్షికులము
ఘనసాయజాగ్ని శి - ఖాపరంపరల 4080
గ్రాఁగి యాశ్రమ మూష - క క్షేత్రమైన
వేఁగి యెల్లఁడు మూని - వెనకచొచ్చుటయు
వెఱవకుమని మంచు - విరియించునట్టి
తరణికై వడి వీని - దర్పంబుమాన్తు
కనుఁ " డనివచ్చి యా - గాధేయుఁజూచి
కినిసి "మూఢాత్మ! - యీకీడులనీకు ?
చిరకాలముననుండి - చెడనియాశ్రమము
చెఱిచి నీవెక్కఁడ - చేరుదువింక "
ననుచు కాలాగ్ని యో - యన దండధరుని
యనువున బ్రహ్మదం - డాన్వితుఁడగుచు 4090
రాఁ జూచి "నిలునిలు - రారాదు నీకు
పోఁజూచి ననుపారి - పోనీయ నిన్ను"
ననుచు నాగ్నేయాస్త్ర - మతఁడు సంధించి
కనలివైచిన ముని - గ్రామణివలికె.
"ఋత్రియాధమ! నీదు - సామర్థ్యమున్న

త్రోత్రంబుఁ జూపుము – సంహరించెదను
నాబ్రహ్మబలముచే – ననుమాఱొక్కన్న
నాబ్రహ్మ రుద్రాదు – లడ్డమై రేని''
అనుచునంబువు చల్లి – యగ్నిచల్లార్చు
ననుపునబ్రహ్మాదం – డాగ్రంబువలనఁ 4100
బావకాస్త్రమడంప – పరమదివ్యాస్త్ర
కోవిదుఁ డతఁ డస్త్ర – కోటులన్నియును
నొక్కమొత్తంబుగా – నోడకవ్రేయ
నక్కజపడిమెచ్చి – యమ్మునివరుఁడు
తనబ్రహ్మదండ మిం – త గదల్పుచుండ
పొనిఁగి యన్నియు రిత్త – వోయినంజూచి
బ్రహ్మాస్త్రమతఁడు వం – పఁగభీతినొంది
బ్రహ్మాదినురలెల్లఁ – బలవరింపంగఁ
జీరీకిగొనక వ – సిష్ఠుఁడుకేల
దారుణంబగు బ్రహ్మ – దండంబుఁదాల్చి 4110
భీకరాకారుఁడై – పేర్చిదండమున
లోకేశనస్త్రంబు – లోఁగొనునంత
నమ్మహామూని కో – పానలంబాత్మ
నిమ్మిచాలక మేన – నెల్లెడవెడలి
రోమరంధ్రంబుల – ధూమమై జ్వాల
లామీద నిగిడి కా – లాగ్నియవోలె
కౌశికుతోడ జ – గత్రితయంబు
ప్రాశించు గతిమిన్ను – లంటినంజూచి
''చాలుఁజాలువ – సిష్ఠ! చాలింపుకోప
మేల? యెల్లరఁద్రుంప – నీతనికొఱకు 4120

సీయంగమతి కౌద్ర - నిబిడతేజంబు
గాయుచున్నది మాన్పఁ - గలఁడెయొక్కఁడుఁడు.
ఉపసంహరింపు మీ - యుగ్రతేజంబు
తపియించె నిదె చతు - ర్దశభువనములు
చాల మాయందుఁబ్రబ - సన్నుండ వగుము
మేలొందు'' మన శాంతి - మేకొనునంత
తీరెబ్రహ్మాదుల - దిగులెల్లభీతి
పారె కౌశికుఁడు కో - పము పీటిఁబుచ్చి
'' బలమన్నయది బ్రహ్మ - బలమె , క్షత్రియుల
బలమేలదానిఁగా - ల్పనె '' యంచురోసి 4130
చెల్లరె యీతని - చే యీఁతకోల
యెల్లదివ్యాస్త్రంబు - లిటు మ్రింగిపోవ
యీవిల్లు తనకేల ? - యీయమ్ములేల ?
యీవిరోధంబేల ? - యిఁకఁజాలుతనకుఁ
బగదీర్పఁజాలు త - పంబుచేసెదను.

—: విశ్వామిత్రుఁడు రాజర్షి యగుట :—

జగతిబ్రహ్మణ్యంబు - సంతరించెదను
కానకయితనితో - కలహించుపొందు
మానభంగంబెల్ల - మాయఁజేసెదను''
అనిమదిఁదలఁచి జా - యాసమేతముగఁ
దనయేలుబడిగాని - దక్షిఁదిశకుఁ 4140
బోయి ఘోరారణ్య - భూములందపము
సేయుచునుండె కౌ - శికనృపాలుండు.
అనఘ హవిష్యందుఁ - డామథుష్యందుఁ

డును మరి దృఢనేత్రుఁ – డును మహారథుఁడుఁ
గలిగిరి తనయులు – కౌశికమునికి
నెలమిఁదపంబువే – యేఁడులు చెల్లె
నపుడు సన్నిధిచేసె – నబ్జగర్భుండు
తపముచే రాజర్షి – ధర్మమొసంగె.
పోయెఁగ్రమ్మర వేలు – పులుగొల్వఁగాత
ఆయెడ గాధేయుఁ – డాత్మఁజింతించి 4150
లెస్సగాఁజేసితి – లే తపంబేను
లెస్సగా తమ్మిచూ – లియు వరంబిచ్చె
రాజనేనట నన్న – రాజర్షి యనుచు
రాజీవభవుఁడాడి – రసికుఁడై చనియె.
యెవ్వరిఁచేఁగాని – యింతటివరము
నవ్వుబాటుల కోర్చి – నాతోడఁబలికె.
పోయినం బోనిమ్ము – భూరితపంబు
సేయుదుబ్రాహ్మణ్య – సిద్ధియౌటకును''
ననుచు గ్రమ్మర నుగ్ర – మైనతపంబు
వనిఁజేయుచుండె వి – శ్వామిత్రుఁడపుడు. 4160

—: త్రిశంకుని చరిత్ర :—

వసుమతి యేలు ని – క్ష్వాకు కులీనుఁ
డసమానుఁడు త్రిశంకుఁ – డను మహీవిభుఁడు
బొందితోడ నెని నాక – మునకేఁగదలఁచి
యందుకై యొకయజ్ఞ – మాచరించుటకుఁ
బూనివసిష్ఠ త – పోనిధిఁజేరి
తానాత్మదలఁచు య – త్నము విన్నవింప

నాయన చేతగా – దనినఁ దత్క్షణము
పోయి తపోనిష్ఠ – పూనియున్నట్టి
ధన్యాత్ముల వసిష్ఠ – తనయుల భువన
మాన్యులఁజూచి న – మస్కృతిఁజేసి
తలవాంచి వినయ వ – ర్తనముతో తనదు
తలఁపు వసిష్ఠుఁడు – తప్పించుకొనుట
వివరించి, ''యిక్ష్వాకు – విభులకు నెందు
నవుఁగాములకు క – ర్త లైనట్టివారు
మీరుపురోహితుల్ – మీకన్నసొరులు
వేరి! మాకునుగతి – వెదకికూచినను
మీకన్నమరి మాకు – మేలుకార్యములు
వాకొనఁ డొనఁగూడు – వారి నొక్కరిని
నన్నుఁజేకొని మీరు – నాకోర్కెదీర్పుఁ''
డన్ననూర్వురనవ్వి – యతనికిట్లనిరి.

—· వసిష్ఠపుత్రులుత్రిశంకుని నిరాకరించుట :—

''తగునె వసిష్ఠనం – తటిమహామహుఁడు
విగణించి నీచేత – విని తనచేత
కాదనునటె యిట్టి – క్రతువొక్కరుండు
కాదనక యెనర్పఁ – గలడెధరిత్రి?
కోరిన పని బ్రహ్మ – కొడుకుచేఁగాక
తీరిననవ్వులఁ – దీరనేరుచునె?
సత్యసంధుని వసి – ష్ఠమునీంద్రుమాట
సత్య మీపనికొన – సాగదునీకు

పొమ్మన్న గోపించి – పోకత్రిశంకుఁ
డమ్మునిసుతులతో – నంజక పలికె. 4190
"గురువుగాదని పల్క – గురుపుత్రులయిన
స్థిరమతి నామాట – చెల్లించవలయు
నందఱుఁ గాదన్న – నవ్వలమాకు
మందయి వోయిరె – మూనిశేఖరులు
వేఱెయొక్కరిఁజేరి – వేడి నా మఖము
తీఱుతు మీరు చిం – తిలిచూచుచుండ"
నన విని శక్తి ము – న్నగువార లెల్ల
జననాథుఁజూచి – "యీచార్యాంతరంబు
చండాలుఁడేకాక – సలుపునె? కాన
చండాలుఁడవుగమ్ము – చను" మంచువారు 4200
శపియించు నంత త్రి – శంకునిమీఁద
నపుడ చండాలత్వ – మావేశమయ్యె.
నల్లనిదేహంబు – నలఁగినచీర
పల్లవెంట్రుకలు కం – బళివలెవాటు
యినుపసొమ్ములు మేన – నెట్టిగంధంబు
గనుకులేనడ మట్టి – కుళ్లాయి నీలి
దట్టియు కేలిబె – త్తపుబొందెకోల
పట్టినకొఱడును – పంగనామములుఁ
గనుపట్ట మెవ్వరిఁ – గనిమొక్కలిడుచు
మనసులోనొదుగుచు – మత్తాయి గొనుచు 4210
పౌరుల మంత్రులఁ – బాసిపోవుటయు
వేఱొక్కటను దిక్కు – వెదకినలేక
వచ్చియల్లంత వి – శ్వామిత్రుఁగాంచి

ముచ్చటమోకాళ్లు - ముణిచిమొక్కుటయు
కరుణించి యేమని - గాధేయుఁ డడుగ
చరణముల్ చూచి త్రి - శంకుఁడువల్కె
"గురుఁడును గురుపుత్ర - కులు చేతఁగాక
పరిహరించిన యేను - పట్టినపూన్కి
వేఱొక్కమానుల - వేఁడి యావెలితి
తీరుతుననన్న నెం - తే కోపగించి 4220
"మాలవుగమ్మ" ని - మదిలోనకరుణ
మాలి శపింప ని - మ్మాలవాటిల్లె.
నోచి యేఁజేసితి - నూఱుజన్నములు
ప్రోచితి నీతిచేఁ - బుడమియంతయును
పారంగఁగోలితి - పరిపంథినృపుల
భూరివైభవరాజ్య - భోగముల్గంటి
కొలిచితి భక్తిచే - గురుదైవతముల
వెలయని యత్నముల్ - వృథగాఁగఁజనియె.
తనయదృష్టంబుచే - దైవయత్నంబు
"కొనసాగె విధిప్రతి - కూలమా కతన 4230
కౌశిక! నాదుదు - ష్కర్మానుభవము
నీశక్తిఁబ్రోచియీ - నెగులు వారింపు
దైవంబు గెలువుము - దయఁజూడు మనిన"
భూవరుతో గాధి - పుత్రుఁడిట్లనియె.

—: త్రిశంకు నిమిత్తము విశ్వామిత్రుఁడు
యజ్ఞప్రయత్నముఁ జేయుట :—

యేనున్నవాఁడ నీ - కేలభయంబు ?
మానుము నీయభి - మానఖేదములు

పరమధార్మికుండవు – బ్రహ్మర్షివరుల
సరవితోఁనేఁగూర్తు – జన్నమిఁడేర్తు
గురుశాపమునఁజెందు – గుట్టితాంగమున
సురపురికిందఱుఁ – జూడఁబంపుదును 4240

యీమేనితోడ నీ – విం(ద్రు సన్నిధిని
సేమంబుతోనుండఁ – జేయుదునిపుడు.”
అని తనపుత్రుల – నందఱఁబిలిచి
జనపతియజ్ఞంబు – సలుపుచున్నాఁడు
సవదరింపుఁడు వస్తు – సామగ్రిమీరు
జవమున నీ శిష్య – జాలంబుఁజూచి
“పొండుమీరేల్లనీ – పుణ్యాశ్రమముల
నుండెడు మునులనా – యొద్దకుఁదెండు
సవన కర్మమున కా – సంయములందు
నవివేకివై యొక్కఁ – డవ్వఁగాదటన్న 4250

నామాట వివరింపుం – డని పంప వారు
నామునీం(ద్రులంబిల్వ – నందఱువచ్చి
నిలువ శిష్యులు చెంత – నిలిచి కేల్మోడ్చి
యిలఁగల్గు మునులెల్ల – నేతెంచి రిపుడు
తగదని యస్మ్మహో – దయుఁడురాఁడయ్యె
పగవారు వసిష్ఠు – పట్టులందఱును
అనరానిమాటగా – ననిరి పోనాడి
వినుఁడెట్టులన్ననా – వృత్తాంతమెల్ల
“ యాగంబుసేయించు – నతఁడుక్షత్రియుఁడు
యాగంబు చండాలుఁ – డఁటసేయువాఁడు ? 4260

వింత యీసభలో హ - విర్భాగములకు
వంతు వెంబడి సురల్ - వచ్చుట లాగొ ?
ఆ సవనమున బ్రా - హ్మణులు భోజనము
చేసి యేగతికేఁగఁ - జింతించినారొ?
బొందితో నంపక - పోఁడులే గాధి
నందనుఁడిట్టి చం - డాలుఁజేపట్టి"
అని మహోదయునితో - ననిరి వాసిష్ఠు
లన విని కౌశికుఁ - డట్టిట్టువడుచు
నెలకొన్నతపముచే - నిర్దోషినగుచు
వెలసిన నన్నుని - ర్విధమునఁబలికి 4270
"రెవ్వరు దూషించి - రెప్పు డవ్వారు
క్రొవ్వెటి భస్మమై - కుమిలిపోఁగలరు.
బారిగా యమపాశ - బద్ధులై యేఁడు
నూఱుజన్మముల యందు - ను సతుల్ సుతులు
శునకమాంసములు దిం - చును దయాహీను
లును ఘోరచండా - లునుఁగ్రూరులగుచు
నుందురుగాక మ - హోదయుం డార్తి
నందుచు బోయవాఁ - డై పోవ్ఁగాక"

—: త్రిశంకుకొఱకు విశ్వామిత్రుఁడు స్వర్గమును నిర్మించుట :—

అని సభలో నిల్వ - నాడి "త్రిశంకుఁ
డనఘుఁ డిక్ష్వాకువం - శాగ్రణి పరమ 4280
పావనుం డేను చే - పట్టినవాఁడ
యీవిభుండిప్పుడె - యీమేనితోడ

సురలోకమున కేఁగఁ – జొప్పడు మఖము
పరికించి సేయుఁ – డీ పట్టున ''ననిన
మునులెల్లనొండొరు – మొగములు చూచి
అనుమానముఁ మాని – యాత్మఁజింతించి
కాలాగ్నికల్పుఁడీ – కౌశికమూని
చాలఁగోపించిన – శపియించు మనల
నితని చేఁజిక్కి తి – మేమనవచ్చు
నితని చండాలు న – య్యింద్రునిపురికి 4290
నంప యాగముసేయుఁ – డను చున్నవాఁడు
అంపరాదని పల్క – నాపదవచ్చు
నాడి నట్లాడుద – మని మహామునులు
కూడి ఋత్విక్కు–లై – కొనసాగ మఖము
కర్మముల్ నడపుచో – గాధేయమూని
యర్మిలి యాజకుం – డై నేల్చునపుడు
మొదల హవిర్భాగ – ములకు రమ్మనిన
త్రిదశులు రాక గా – ధేయునిందింపఁ
గోపించి యాకౌశి – కుఁడు స్రుచంబొప్పు
టేపారుచెయి చాఁచి – యిట్లని పల్కె. 4300
''రమ్ము త్రిశంకు భూ – రమణ! నామహిమ
నిమ్మేనితో దివి – కేఁగింతు నిన్ను
చూడుమీవ ''ననంత – చోద్యంబుగాఁగ
యేడ తొక్క–లు మొల్చె – నే పీనికనఁగ
మునులెల్లనాశ్చర్య – మునఁ జూచుచుండ
ననిమిషవాటికి – నరిగె నవ్విభుఁడు.
వచ్చినయాతని – వదనంబుచూచి

"పచ్చిమాలవు నీవు - పాపాత్మ ! యోరి
గురుశాపహతుఁడవు - కొంక కేరీతి
నరుదెంచినావు నా - యాస్థానమునకు ? " 4310
ననుచు మోదించి పొ - మ్మనిపించు నింద్రు
కినుకకోర్వక తల - క్రిందుగా నతఁడు
మొఱవెట్టుచును మెర - ములు వింతవింత
తిరుపులు దిరుగుచు - " దిక్కు-గావఁయ్య
నమ్మితిఁ గౌశిక ! నాకుఁ - జేయిచ్చి
యిమ్మహిఁబడనీక - యెత్తుకోవయ్య "
అన మొఱయాలించి - " యట నిల్వు నిలువు
జననాథ ! పడవు వి - చారమేమిటికి ?"
అన దక్షిణాశ న - య్యాకాశవీథి
జననాయకుని నిల్పి - స్వర్గంబు బదులు 4320
స్వర్గంబు సురలు న - క్షత్రరాసులును
భార్గవగురు బుధ - భౌమార్క-ముఖులు
సరసిజాసనుఁడెట్టి - జాడసృష్టించె
నదిసృష్టిగావేరె - జతయేఱుపరచి
కల్పించి యింద్రునొ - క్కని తనమహిమఁ
గల్పింతు నేనట్లు - గాదె నీమహిమ
లేకుండఁజేతు నీ - లేఖవల్లభుని
కాకున్న నను నెఱుం - గరు వేల్పులనుచుఁ
దలఁపుచోదివిజు లు - త్తమ ఋషీశ్వరులు
కలఁగుచువచ్చి యా - కౌశికుఁజూచి 4330
గురుశాపదగ్ధుఁడీ - క్ష్మోణివిభుండు
సురలోకమున నున్నఁ - జూతురె నీవు

యీయనకొఱకునై - యింద్రుని మీఁద
నీయత్నమూహింప - నేల ? చాలింపు
తగునిది తగదని - తలఁప కీర్తి
తెగి తపోహాని చిం - తింప వయ్యెదవు"
అన వారితో నిటు - లనియె కౌశికుఁడు.
వినుఁడు ! చేసితిని యి - ష్వాభునితోవ్రతిన
స్వర్గంబునందు నుం - చఁగ యే నొనర్చు
స్వర్గంబు సకల న - క్షత్రాదికములు 4340
అలధాత సృష్టి యు - న్నంతగాలంబు
నిలువనున్నగ్రహ - నియతులుగండు
చనుఁడున్న వారువై - శ్వానర మార్గ
మునకులోగాని యి - మ్మున నభోవీధి
నీవు సృష్టించు ని - న్నిటి నట్టనడుమ
నీవిభుండమరుల - కెనయైన మహిమ
తలక్రిందుగానుండఁ - దలఁచి యిందఱము
నిలిపినారము ప్రీతి - నీనిమిత్తంబు
పూని యెంతటికార్య - మును నిర్వహింప
మానులులోని స - మానులుగలరె ? 4350

—: శునశ్శేపు నంబరీషుఁడు పశువుగాఁ గొనుట :—

పోయి వచ్చెదమని - పోయిరాదిత్యు
లాయెడ కౌశికుం - డాత్మఁజింతించి
యిచ్చోట విఘ్నంబు - లెనై ననఁగూడి
వచ్చుచున్నవి తపో - వ ర్తనంబులకు
వేఱొక్కచోటఁగా - వింతుఁదపంబు

ధీరవై ఖరినని – తెలిపె మౌనులకు
దక్షిణంబున కేగి – తపము గొన్నాళ్లు
దీక్షగావించి గా – ధేయుండువెనక
పడుమర పుష్కర – ప్రాంతంబునందు
తడవుగా నత్యుగ్ర – తపముఁగావింప 4360
నాకాలమున నయో – ధ్యానాయకుండు
శ్రీకరుండగు నంబ – రీషుఁడా రాజు
సవనంబుసేయుచో – శతమన్యుఁ డలిగి
సవనాశ్వమునుఁగొంచు – జనియె వంచనను
సేయించు ఋత్విజుల్ – చింతలనొంది
యీ యాగపశువు వో – యిన యట్టికతన
నీదుర్ణయమ్ము గ – ల్పించనెల్లరకు
కాదు దీనికి శాంతిఁ – గావింపకున్న
పశురక్షకుఁడుగాని – పార్థివో త్తముని
విశద దోషంబులు – వెంటాడి చెఱచు 4370
నిందుకు నరపశు – వివుడు దెప్పింపు
మందుచేఁ దీఱునీ – మఖము లన్నియును
నన నంబరీష మ – హారాజు భీతి
గనకరథం బెక్కి – కదలిదేశములు
పుణ్యాశ్రమంబులుఁ – బురములు వనులు
పుణ్యభూములు రయం – బున వెదకుచును
భృగుతుంగమను గిరి – బిడ్డలతోడ
మగువతోవసియించు – మౌని ఋచీకుఁ
గని యంజలి యొనర్చి – కలసేమమడిగి
తనరాక విఫరించి – ధరణీశుఁడనియె. 4380

" ఏమూహవేలావు - లిచ్చెద నీకు
సూనులందొకని ని - చ్చుటగల్గెనేని
దేశంబులెల్ల నుఁ - దిరిగితి పశువు
నాశించి యొనగూడ - దయ్యెనెయ్యెడను
నొకచిన్నవాని ని - యొసఁగదే వెలకు ?
నకలంకమతి " నన్న - నమ్మూని పల్కె-
" నేపెద్దటికమైన - నియ్యంగఁజాల
నాపెద్దసుతుని మా - నవనాథ ! నీకు
అనిన నాయన యింతి - నట్లనె యడుగ
ననియె నక్కొపులి - యంబరీషునకు 4390
యీఁబోలిన కుమారు - నిచ్చు నమ్మూని
నేఁబిన్నకొడుకుని - నీఁజాలననియె.
కోరికెతో పెద్ద - కొడుకుల మీఁద
కూరిమి తండ్రుల - కునుఁ గల్గియుండు.
ధారుణీఁగడగొట్టు - తనయుల మీఁద
కూరిమి తల్లుల - కునుఁ గల్గియుండు
అటుగాన తలిదండ్రు - లాడినమాట
లటువిని మధ్యస్థుఁ - డైన బాలకుఁడు
వంతుకురాక యె - వ్వరి వాఁడుగాక
యెంతయు నడుమంత్ర - మేలయ్యె ననుచు 4400
నపుడు శునశ్శేపుఁ - డనునట్టివాఁడు
నృపతిఁ గన్గొని చాల - నెగులుతోఁబల్కె-.
" నన్ననిచ్చిరి నీకు - నాతలిదండ్రు
లిన్నియూరక - నేల? యే వెంటవత్తు
పశువుగాఁగొని పొమ్ము - పలికినయట్టి

పశువుల నిమ్ము తా - పసవరేణ్యునకు
వ్యర్థశరీరిగ - వాని నీరీతి
నర్థించి నన్నుఁ గృ - తార్థుఁజేసితివి
బలితంపులేమిచేఁ - బలికిరిగాక
తలిదండ్రులొల్లని - తనయులుంగలరె ? 4410
వారలలేములు - వారించి నీదు
కోరికచెల్లింతు - కొనుకొమ్ము నన్ను"
అన నగ్నిసహితులై - నట్టిదేవతలు
మనములమెచ్చి యు - మ్మానిబాలునకు
స్వర్గనైభవము లొ - సంగిరి ధేను
వర్గంబుఁదెప్పించ - వసుమతివిభుఁడు
నరపతిఁజూచి శు - నశ్శేపుఁడనియె
తరమైన క్రయమీక - తానేలవత్తు
రత్నరాసులు సువ - ర్ణంబొకకోటి
నూత్నంబుగాఁగ ధే - నువు లొక్కలక్ష 4420
నా వారికిమ్మన - నరపతి యట్లు
యీవిమలాత్మకుం - డడిగిన విచ్చి
తనరథంబునమీని - తనయునెక్కించి
చనియె సంతోషిత - స్వాంతుఁడై యతఁడు.
గమనవేగమున పు - ష్కరతీర్థమునను
విమలచిత్తంబుతో - విడిసియున్నంత
నాశునశ్శేపుఁడ - ర్యాపన్నుఁడగుచు
కౌశికమీని సా - క్షాదుమానాథుఁ
దనమేనమామ న త్తరిఁ - జూచి విభుని
యనుమతంబున నమ్మ - హామహుఁజేరి 4430

తనదు కన్నీట నా - తనిపాదయుగళ
వనజముల్ గడిగి కై - వారంబుచేసి
అంబరీషునిరాక - యడిగిన తెఱఁగు
నంబయుగురుఁడుఁ ద - న్నతని కిచ్చుటయు
విన్నపంబొనరించి - విశ్వామిత్రుఁడవు
సన్నుతకీర్తివి - సత్యసంధుండవు
నాకీవుప్రాణదా - నంబు గావింపు
నీకుమేనల్లుండ - నీవాఁడనేను
శరణుచొచ్చితి మీదు - చరణంబులకును
కరుణింపుమన్ను వి - ఖ్యాతిఁగైకొనుము 4440
యీరాజు సవనంబు - నీడేర్చినన్ను
చేరఁదీసుక పున - ర్జీవితుఁజేయు
చేపట్టి నన్ను ర - క్షింపవేతండ్రి!
నీపాలనిడుకొని - నెనరువాటిల్ల"
ననిలేపకున్నచో - నడుగులమీఁది
తనమేనయల్లు నెం - తయుఁగటాక్షించి
యూరడించి సమంచి - తోపగూహనము
చేరఁజీఱఁగఁజేసి - చిత్తంబుగరఁగ
"నన్న! నీకేల భ - యంబు నేఁగలుగ?
నిన్నుఁగాచుటయెంత - నెగులొందనేల? 4450
వెరవకు" మనుచు న - వ్వేళకారుణ్య
శరధియైనట్టివి - శ్వామిత్రమూని
తనతనూభవుల నం - దఱిబిల్చిపల్కె.
తనయులుగల్గుట - తల్లిదండ్రులకుఁ
బరలోకహితమైన - ర్వఁగఁగదా యిదియె

పరలోకసుఖము నా - పాలికెన్నఁగను
వీడు మేనల్లుండు - వీనిరక్షింప
వేఁడెద మిమ్మ్ము న - ద్విభునికిచ్చుటకుఁ
జావునకోడి నా - శరణంబుచొచ్చె
నే వీని కభయంబు - నిచ్చినవాఁడ 4460
యిందులోపల నొక్కఁ - డేర్పడి మాని
నందనుప్రాణంబు - నకు నడ్డపడుఁడు
యాగంబునకుఁపశు - నైనవానికిని
వేగంబె యేనిత్తు - విబుధలోకంబు
యిదె సమయంబునా - కిదియె సుపుత్ర
పదవి చేలభీయించు - పరమలాభంబు
ఏరధర్మమును పితృ - వాక్యపాలనము
శరణాగతత్రాణ - సంపత్తి సకల
దేవతాతృప్తి పి - తృప్రీతియిట్టి
పావనశ్రీలుచే - పట్టడొక్కఁడుఁడు." 4470
అనిన గర్వంబుతో - నలఁతి నవ్వాలయ
జనకునిఁజూచి వి - శ్వామిత్రులనిరి.
" గారవించుటయు శృం - గారించి భక్తిఁ
దేటిచూచుటయొ చే - తికి పండు ఫలము
యిచ్చుటో పెండ్లి - నేయించుటో చదువు
వచ్చెనా యనివిని - వారి మెచ్చుటయొ
క్రతువులు సేయించి - కలిగినసొమ్ము
హితబుద్ధితోఁబంచి - యిడుటయో యాత్మ
బోధంబుపిలిచి తె - ల్పుటయొ సద్వృత్తి
బోధించుటో నీవు - పుత్రులంజూచి 4480

పట్టుచుఁబట్టి యీ – పాపంబుమాట
యెట్టాడితిరి చావ – నేఁటికితమకు
నొనరునె యిట్టాడ – నొక్కనిచావు
తనమీదఁదెచ్చుకోఁ – దలఁచునె యొకఁడు ?
నొప్పుగాదిది తన – యుల ప్రాణములకుఁ
దప్పి చావుండను – తండ్రిగలాఁడె?
ఆడక నీకేమి? – యీమాటవినఁగ
కూడదుగాక మా – కనువెట్టితండ్రి!
మహిభోజనము లశ్వ – మాంసంబు సటుల
విహితంబుగా దిట్టి – విధమునఁబల్క– 4490
యీ మునిబాలకుం – డెటులోయనేమి ?
యీ మహీవరు యాగ – మేమైననేమి ?
మీమాట మాతల – మీఁదటనున్న
దీ మొల్ల'' మనిన మా – నీంద్రుఁడిట్లనియెఁ
''ఓరి! వాసిష్ఠుల – యొద్దిక దుర్వి
చారులై శునకమాం – సంబులఁదినుచు
వేయేడులుండుఁ డి – ర్విపినభూములను
పాయక '' యనుచు శా – పంబిడియపుడె
''రమ్ము ! శునశ్శేఫ ! – రక్షింతునిన్ను
నమ్ము మెల్లరు మెచ్చ – నాశక్తిఁజూచి 4500
జయమందు '' మనుచు ర – క్షాబంధ మునిచి
పయనమై పొమ్మని – పశువిధానమున
శాల పవిత్రపా – శముల బంధించి
నాలోన రక్తమా – ల్యంబులునైచి
యొనరిన వైష్ణవ – యూపంబుతోడ

''నినుఁగట్టునపుడు వ - హ్నిఁదలంచుకొనుము
యింద్రు నుపేంద్రుని - హృదయంబులోన
సాంద్రభక్తిఁదలంచి - జపవిధానముల
రెండుమంత్రము లుచ్చ - రింపు మవ్వేళ
నొండురక్షించుని - ర్ణాక్కటి మఘము 4510
కడతేర్చు'' ననుపల్కు - కౌశికుమాట
కడునమ్మి యుత్సాహ - కలితుఁడై వచ్చి
''తామసింపక రమ్ము - ధగణీత వేశ !
సేమంబు నైకొమ్ము - చెల్లింపు మఘము
పొదఁడన్న'' మాటక - ప్పుడు వెఱఁగంది
మదిమెచ్చి రథముపై - మానిబాలకుఁడు
అంజక రా నయో - ధ్యాపురిలోన
రంజిల్లుశాల చే - ర ననంతరంబ
తనయూపమునఁగట్టు - తరి మానిబాలుఁ
డొనరంగ నమ్మంత్ర - యిగమాత్మలోన 4520
జపియించి యింద్రుని - జలజపత్రాక్షు
నపుడు పావకు నుతు - లాచరింపుచును
నున్నిడ నింద్రుఁ ''డో - హో! నిల్వుమనుచు''
మన్నించి యూరాజు - మఘశాల నిలిచి
''వలవదు మునిబాలు - వధియింపవిడువు
వెలుతులన్నియుఁదీతె - వెలసె నీ మఘము
యాగఫలంబిత్తు'' - నని శునశ్శేపు
నాగోత్రవైరిద - యాళుఁడై పనిచి
అంబరీషుని కోర్కె - లన్నియునొనఁగి
యంబరంబునఁగేగె - నట గాధిసుతుఁడు. 4530

—: విశ్వామిత్రుఁడు మహర్షి యగుట :—

వేయేండ్లుతపము గా – వింపుచు నుండ
నాయెడనమరులై – న్యముచుట్టుఁగొల్వ
నజుఁడెంత ఋషివైతి – వని వచ్చిపల్కి–
నిజధామమునకేఁగె – నిష్ఠఁగౌశికుఁడు
అపుడు ఘోరంబుగా – నాశ్రమంబునను
తపము పుష్కరము చెం – త నొనర్చుచుండ

—: మేనక విశ్వామిత్రుని కడకు వచ్చుట :—

అచ్చర మేనక – యనునది యటకు
వచ్చినెచ్చెలులతో – వనకేళిస లుప
గాధేయుఁడా యింతిఁ – గనుఁగొని భ్రమసి
''యీధవళాక్షితో – నెనసినఁజాలు 4540
తపములు ఫలియించె – ధన్యుఁడనైతి
నిపుడుగా'' దా కోర్కి – లీడేఱె ననుచు
నడుపుల మురిపెంబు – నగవుల తేట
తొడలచక్కదనంబు – తుఱుముఁ బ్రేకంబు
కలికిచూపుల బాగు – గబ్బితనంబు
కులుకులుఁజూచి సం – కోచంబుమాని
తొయ్యలి గాదిది – తొలుకారు మెఱుపు
వెయ్యేలయిదినాకు – వెలఁది యీనేని
యేలనే భువనంబు – లేల? నేఁజేయు
గాలి యీవటముల – గాలించ పోవ 4550
తపమునేయఁగఘోర – తపన ప్రచండ
విపులాతపముల ని – ర్వీపులాటపులను''

అని చేరఁగావచ్చి - హస్తంబుచాఁచి
వనితామణికి స్వస్తి - వాదంబొసంగి
"యీరామముల నొంటి - నలసినవాఁడ
నోరామ! నీచెంత - నునిచి లాలింపు
తీఱనియూఁకలి -తీఱంగనీవు
పారణయిడుము బిం - బఫలాధరమునఁ
బంచాగ్నిమధ్య త - పశ్శాంతి నీదు
మించుకొఁగిటలో శ - మించంగఁజేయు 1560
మేనితాపముదీఱు - మీనాంకుకేళి
నాసందరసవార్థి - యందుఁదేలింపు
నాయాశ్రమంబులో - నాదానవగుచు
నోయిందువదన! నీ - వుండినఁజాలు
యెవ్వారిచేఁగాని - యేకొర్కులైన
నెవ్వెళగోరిన - నేనెత్తునీకు
మరునిశాఱికిలోఁగి - మానంబువదలి
శరణుచొచ్చితినీదు - చరణంబులకును
బంటనయ్యెద నన్నుఁ - బనిగొమ్మువాలుఁ
గంటి! వేఁడిన యూడి - గములుచేసెదను" 1570
అని ప్రియంబులు వల్క - నయ్యెలనాఁగ
తనలోనమెచ్చి యెం - తయుసమ్మతించి
గాధేయుతపమెల్లఁ - గట్టి పెట్టించి
బోధంబుసెడఁగ న - మ్మునియాశ్రమమున
పదియేండ్లు క్రీండింపఁ - బావనుండతఁడు
మదిలోన నిది దేవ - మాయగానెఱిఁగి
అచ్చపలాక్షి యిం - ద్రాదులు వనుఫ

వచ్చినదనుచు భా – వమున నెఱింగి
తనయపరాధంబు – తాళుకొమ్మనుచు
వనితవేడిన వెఱ – వకుమని కాచి
యనిచి యుత్తర దిశ – నైమాచలంబు
మునిశిరోమణి చేరి – మొదలింటిరీతి
కౌశికీనది పొంత – ఘనమైన తపము
కౌశికుఁ డొనరింపఁ – గడచె వెయ్యేండ్లు.
అప్పుడు దేవత – లమ్మహాతపము
చెప్పినధాత కా – శికు పాలికరిగి
అనుపమంబైన మ – హత్వంబుగలుగ
''ననఘ! మహాఋషి – వైతివొమ్మనిన
బ్రహ్మయిట్లూఁడల్ – పరగునె? నన్ను
బ్రహర్షియనుదాఁక – పరగినపూనిక
యేమాన నన్నుజి – తేంద్రియుండనుము
నీమది మెచ్చుట – నిజమగునేని''
అనుటయు నైనప్పు – డనియెదుగాని
పనివడియేనెట్లు – బ్రహ్మర్షి వందు
కావనిపల్క యు – క్కములజూడరుగ
నావేళనూర్ధ్వ మ – హాభాహుఁడగుచు
ఆలంబహీనుండు – ననిలాశనుండు
కీలికీలాసము – తీక్ష్ణుండునగుచు
వేసవి పంచాగ్ని – విమలమధ్యమున
మూసికన్నులు వర్ష – ముల బట్టబయట
జలములలోనుండి – చలికాలములను
తలఁకక యత్యుగ్ర – తపము గావింప

వేయేండ్లు చనునంత వి – బుధనాయకుఁడు
సేయుఁగార్యము మదిఁ – జింతించిచూచి

—: విశ్వామిత్రుఁడు రంభను శపించుట :—

రంభనురావించి – "రంభ! కౌశికుండు
కుంభినిపైనతి – ఘోరతపంబు
చేయుచున్నాఁడది – చెఱిచిరావలయు
పోయిరమ్మన "వుఁడు – పోవ శంకిఁంచి
"కోపకాఁడల కౌశి – కుఁడుచేర వెఱతు
నీపాదమాన పో – నేరనచ్చటికి 4610
నాచేతఁదీఱు దు – న్నదిహేమ యూహ్మ
తాచి యుర్వశి తిలో – త్తమ మంజుఘోష
హరిణి ప్రమ్లోచి వీ – రందు నొక్కఁ తెను
సురనాథ! పనుపు ము – చు "ను రంభవలుక
వెఱపేల? యేవత్తు – వెంబడినీకు
మరుఁడుఁజంద్రుండును – మలయమారుతము
క్రీరంబు లామని – కేకులుఁ దేటి
భారులు నీయా ప్త – బలమయిరాఁగ
నీచక్కఁదనముపై – నిండుశృంగార
మాచరించి మనోహ – రాంగములొలయ 4620
భామ్మెంతవాఁడు నీ – భ్రూవిలాసముల
నమ్మని కింకరుఁ – డై యుండఁగలఁడు"
అని స్వకార్యనిమి త్త – ముచేంద్రుఁడనుప
మునిచెంగటికి జగ – న్మోహినివొలె
భాడకట్టునంత య – ప్పుడు దేటిచూచి

సడలిపోసీక వి - శ్వామిత్రుఁడవుడ
"ఓసి! యింద్రుఁడ వంప - నుప్పొంగివెట్టిఁ
జేసినా తపమెల్లఁ - జెరివిపోవలసి
మాయలాఁడితనాన - మసలవచ్చితివె?
ఆయింద్రుఁడోఁడి? నీ - కడ్డమాఁగాక 4630
వింటివె యొక పది - వేలేండ్లు నీవు
కండకాటవులందు - కఠినభావమున
పాషాణరూపమై - పడి యటమీఁద
యీషణత్రయ దూఁర - డిచ్చావిహారి
యొకమునికృప మోక్ష - మొందెదు నీవు
తెకతేర విధి నిన్నుఁ - దెచ్చెనాకడకు
శతమఘుఁరూపమై - చనుమన్న" శాప
హతిచేతఁ బాషాణ - మై యుండెరంభ.
అదిచూచి భీతిచే - నన్నిదిక్కులకు
మదనాదులైన ది - మ్మరులు వాఱుటయు 4640

— విశ్వామిత్రుఁడు బ్రహ్మర్షి యైన విధము —

కౌశికుండంతలో - కడుచింతనొంది
"యేశాంతి వహియింతు - నింతటనుండి
కటకటా! చేసిన - కడిఁదితపంబు
చిటికవేసినయంత - క్షీణింపసాగె
కోపంబుచేనింకఁ - గ్రోధంబు మాని
యూపిరి విడువక - యూర్ధ్వరేతమున
నే జితేంద్రియుఁడనై - యెన్నేండ్లకైన
భోజనంబనక యే - ప్రొద్దుహానమున

నాకుబ్రాహ్మణ్యమె - న్నడు వచ్చునట్టి
యాకల్ప పర్యంత - మైన నట్లుండి
ప్రతిన చెల్లింతు త - ప్పక మేనఁబ్రాణ
వితతి రక్షింతు ని - ర్విఘ్నతపంబు
నేయుదు ననుచు వీ - క్షించి గాధేయుఁ
డాయతధైర్య స - హాయుఁడై యుండె.
అచ్చోటవేయేడు - లనశనం డగుచు
నుచ్చరించుటలేక - యుగ్రతపంబు
చేసి తూర్పునకేఁగి - చీమలు చొరక
వేసిన యినుక యు - ర్విని రాలసీని
కారడవినిఁ దాను - కాష్ఠంబు రీతి
యూరుపుసడలక - యుద్గీర్ణుఁడగుచు
చేతులుచాఁచి య - చేతనవృత్తి
రాతికైవడి ది వా - రాత్రముల్ నిలిచి
యొకనాడు భుజియింప - నుద్యుక్తుఁడగుచు
సకశంకమగు హవి - రన్నభాగంబు
ముందరనుంచుక - మునియారగింప
ముందరఁగా పులో ము - ని కన్యమగఁడు
అతిథియైవచ్చి తా - నాతిథ్యమడుగ
నతనికి నయ్యన్న - మంతయుఁబెట్టి
ఉరకుండి క్రమ్మర - నుగ్రతపంబు
కొఱఁడుకైవడి నుండ - కొన్ని నాళ్లకును
భోగలెగసెను శిరం - బున నటమున్న
ధిగిధిగమంటలు - దివినల్లుకొనియె.
క్రాఁగెలోకములు మం - గలములమాడ్కి

వేఁగె లాజలరీతి - వివిధజంతువులు
పెనుఁదాపములఁబొర్లి - పెదవు లెండంగ
ననిమిషులెల్ల న - త్యాపన్నులగుచు
కమలజు కడకేఁగి - కౌశికుఁదపము
తమకువచ్చిన యాప - దలు విన్నవించి
"చేతనైనట్లు చూ - చితిమి గాధేయుఁ
డీతరి నీసృష్టి - యింతయుంజెఱచి 4680
తావేతెనిర్మింపఁ - దలంచెనో ? లేక
యావల నీపట్ట - మాసించినాఁడో ?
యేమేమియెంచెనో ? - యేమియునెఱుఁగ
మీమేరఁగలకార్య - మెఱుకచేసితిమి ;
అతని కోరికలిమ్ము - హతశేషమైన
క్షితియెల్లఁబాలింపు - జీవకోటులను
చెడనీక యింద్రుని - సింహాసనంబు
జడదారివేఁడినఁ - జాలు నిప్పింపు
చలియించె కులగిరుల్ - జడిసెవాయువులు
కలఁగె వారాసులు - కాఁగెధరిత్రి 4690
అరచె భూతములు వి - హాయసం బవిసె
సారిగె విమానముల్ - చుక్కలురాలె
తపనుండు మాసె నం - తకుఁడు భీతిల్లె
కృష్ణజూడవయ్య ! లో - కేశ ! యింపరను
కాలాగ్నికీల లం - గలుగొన్నయట్లు
కాలకంధరుం డిచ్చు - కను విచ్చినట్లు
యేమని పల్కుదు - మెల్ల లోకములు
భ్రాములంబఱచె న - పారతపంబు

కరుణింపు" మనిన వే - గమె వచ్చినిలిచి
" పరమ తపంబుచే - బ్రహ్మర్షివై తి 4700
వాయువొసంగితి - నతిశయంబుగను
నీయాడు నీవె యె - న్నిటఁదలంచినను "
అనిన విశ్వామిత్రుఁ - డంబుజాసనుని
కని "నీవరంబు ని - క్కము సేయుదేని
ఆది నోంకారంబు - నఖిల మంత్రములు
వేదముల్ నాకుఁ దె - ల్పిడిగా నొసంగి
వేదమయుండును - వేదవిదుండు
వేదవేద్యుఁడు ధాత్ర - వేదవిధాత
యైనవసిష్ఠ ము - హా మానివచ్చి
పానిపట్టుక నన్ను - బ్రహ్మర్షి వనక 4710
యనుమానములు దీఱు" - వననట్ల యొసఁగి
తనయుఁడైన వసిష్ఠుఁ - దాఁబిలిపించి
యమ్మహామహునిఁ బ్ర - యత్నంబుతోడ
సమ్మతపఱుప నా - సంయమీశ్వరుఁడు
" సందియంబేల ? వి - శ్వామిత్ర! గెలిచి
తందర నీవు బ్ర - హ్మర్షివై నావు
సత్యసంధుండవు ని - ష్ఠాగరిష్ఠుఁడవు
నిత్యశోభన తపో - నిధివి పూజ్యుఁడవు
అజునిమన్ననగంటి - వస్మదాదులకు
భజనీయుఁడవు నీకు - భద్రమాగాత " 4720
అని విశ్వామిత్రుఁ - డొదల సోఁక
కనుకల్గి తత్పాద - కంజాతములకు
సాగిలిమ్రొక్కి " యా - చార్యుండవీవు

మా గాధిభూవరు - మాఅయినావు
భ్రమరకీటన్యాయ - పద్ధతి నన్ను
సమచి త్తమునఁబ్రోవఁ - జాలితి వీవు
పూజింపఁగంటి నే - పుణ్యుండనైతి
నాజన్మమెంత ధ - న్యంబయ్యె " ననిన
నతనిదీవించి బ్ర - హ్మాయు వసిష్ఠుండు
శతమఖాదులు తమ - జాడలంజనిన 4730
యసమతపోనిధి - యైన కౌశికుఁడు
వసుధ మించినకథ - వాకొంటి నీకు
తెలియంగఁబల్కితి - తెలిసిన యంత
తెలియరెవ్వారు గా - ధేయుని మహిమ.
అట్టి వాఁ డీతఁడీ - యసఘునిఁగొలిచి
పట్టయినారు శో - భనములకెల్ల
యీతనిగుణములు - నీతనిబలము
నీతనితపము నే - నెంతవర్ణింతు ?
నపరాచలము చేరె - నర్కబింబంబు
కృపఁజూడుఁ డే వత్తు - మ్రోపె మీకడకు " 4740
నన శతానందుఁ డి - ట్లందఱువినఁగ
నను రాఘవులచేత - ననుపుతుండగుచు
పోయిన జనకుఁడ - ప్పుడు వలవచ్చి
పోయె నింటికి గాధి - పుత్రుండు వనుప
తనప్రధానులతోడ - తనయులతోడ
తనవారితోడ నం - తట దాశరథులు
తముఁజేరు మునులతో - తమ నెలవునకు
విమలాత్ముగాధేయు - వెంబడి నేఁగి

యచ్చోటసమయసం - ధ్యాదులు దీర్చి
యిచ్చలకితవైన - యెడలనున్నంత 4750

—: శివధనుఃప్రభావమును జనకుఁడు చెప్పుట :—

కొలువుండి యాజన - కుఁడు మఱునాఁడు
పిలువనంపిన నతి - ప్రీతిఁగౌశికుఁడు
తనవెంట రాజనం - దనులు రా వచ్చు
మునిఁజూచి యపుడర్ఘ్య - మును పాద్య మొసఁగి
యాసనంబిచ్చి సు - ఖాసీనుఁడగుచు
"నోసంయమీంద్ర! భృ - త్యుల మందఱమును
చెప్పినయటులఁజే - సెద మేమిగార్య
మిప్పుడు గావింతు - మెఱిఁగింపుఁ "డనిన
యీ దశరథ పుత్రు - లీశానువిల్లు
నీదుమందిరములో - నెలకొన్నదనుచు 4760
విని చూచిపో నెంచి - విచ్చేసినారు
కొనితేరఁబంపుమా - కోదండ " మనిన
జనకుఁడిట్లనియె. " నో - సంయమినాథ !
తనయింటిలో నిశు - ధనువు గల్గుటకుఁ
గారణంబున్నదా - కత యేర్పరింతు
వీరలు మీరలు - వినుఁడంచుఁబలికె.
నిమికి నాఁబవవాఁడు - నిజధర్మరతుఁడు
రమణీయమతి దేవ - రాతుఁడ్ఢ రాజు
సవన మొనర్చి మె - చ్చుఁగఁజేసె తనకు
దివిజు లొసంగఁగాఁ - దెచ్చె నీవిల్లు 4770

దశ్వుండు యజ్ఞంబు - తానొనర్పుచును
దాశ్వాయణీనాథుఁ - దాఁబిలిపించి
యాగభాగములింక - యతఁడు రాకున్న
సాగదే నాకేమి - సవనంబటంచుఁ ?
గావింపుచుండ శం - కరుండు గోపించి
యీవింటిచే వారి - నెల్లవధింతు
నని యెంచుచో మాను - లమరులుఁజేరి
తనువేఁడుకొనిన కా - త్యాయనీ విభుఁడు
కోపంబు మాని కై - కొనుఁడని చేతి
చాపంబు బిలిచి ని - ర్జరులకునిచ్చె. 4780
దేవతలిచ్చిరా - దేవరాతునకు
నీ విల్లు తనయింట - నిడియె నవ్విభుఁడు.
ఆవెనకటి రాజు - లందఱుఁదమదు
సేవధిగాఁగ నుం - చిరి నేటిదనుక
సవనశాలాంతర - స్థలము శోధింప
భువి దున్ను నెడ నొక్క - పుత్రికపుట్టె.
ఆయవనీకన్య - యాత్మజయగుచు
నాయింట సీత య - నంగఁబెంచితిని
వడిగలతనము స - త్త్వంబు నుంకువఁగఁ
బుడమికన్నియ నిచ్చు - పూనికె చేసి 4790
యేనున్న చో రాజు - లెల్లరు వచ్చి
పూని యీవిల్లు చూ - పుటయు లజ్జించి
కదలింప నెక్కిడఁ - గాలేక వారు
మదిలోనఁదా రభి - మానముల్ దాల్చి
తనయింటిలోన యీ - తఁడు కొండవంటి

పెనువిల్లుజూపి నే – బిడ్డనిచ్చెదను
యెక్కిడుఁడని పల్క – యిందర వాసి
మొక్కపుచ్చుచుఁ జాల – ములుచయైనాఁడు
కలనిలో నీతని – గర్వంబణంచి
బలిమిఁగొంపోద మీ – బాలకి ననుచు 4800
హత్తుక వారు నా – యవనిపై కోట
ముత్తికచేసిన – ముట్టడి దాఁకి
దవసధాన్యంబులుఁ – దగు రసవర్గ
మవల రారాక నా – యవనిలోలేక
జనులెల్లఁదల్లడిం – చఁగఁజూచి భక్తి
ననిమిషారాధన – మాచరింపంగ
వారు నాతపము భా – వంబుల మెచ్చి
యారూఢబలచతు – రంగబలంబు
నిచ్చినఁబగవారి – నెదిరించి పోర
విచ్చిపోయినవారు – పెతనొందువారు 4810
శరణొందువారును – సామభేదముల
మఱలిపోయినవారు – మడిసినవారు
నగుచుఁబోయిన పగ – యనుమాటలేక
జగతి మీకరుణచే – సవనమే నొకటి
రావింపుచుండ రా – ఘవులఁదెచ్చితివి
యావిల్లు శ్రీరాముఁ – డందియెత్తినను

—. రామచంద్రుఁడు శివునివిల్లు విఱచుట :—

నిప్పుడె భూమిజ – నిత్తునేన ''నిన
తెప్పింపుమనుచు గా – ధేయుఁడాడినను

తనమంత్రులనుఁజూచి – ధారణీనాథుఁ
"డనుపమగంధ మా – ల్యాంచితంబయిన
విలు వేగదెప్పించి – వీరికిఁజూపుఁ
డెలమితోఁ జనుఁ "డన్న – నేఁగివారపుడు
మేరుపర్వతమున – మెఱయు గిష్కారముఁ
గేరు నవ్విభుని బా – ల్యక్రమంటిలోన
యెనిమిదిబండ్లతో – నెసఁగు మందసము
వినుతనోర్బలు లైదు – వేలు మానసులు
తమప్రయాసముల నా – ధనచయుత్కృతుల
సముఖంబునకుఁదెచ్చి – శకటంబు నిలుప
దేవతుల్యుండు మం – త్రియుతంబుగాఁగ
నా వేళ జనక మ – హారాజు వలికె.
"కౌశిక! విల్లు రా – ఘవునకుఁజూపు
మీశానుదత్త మీ – యిష్వాసనంబు
నీవిల్లు మావంశ – నృపులు పూజింతు
రే వసుధానాథు – లెత్తంగలేరు
నరులేల? దేవదా – నవయక్షఖచర
గరుడ గంధర్వులు – కదలింపలేరు.
ఆయీశ్వరుఁడె కాక – యన్యులచేత
నీ యహీనశరాస – మేమునవచ్చు
అదె చూడుమని పల్కి – మారామవిభుని
హృదయవర్తనము మా – కేర్పడుఁగాని"
అన విని కౌశికుఁ – డారామవిభునిఁ
గని "కుమారక! భీము – కార్ముకంబెత్తి
చూడుము నీవన్న – చో నాత్మలోన

ప్రీడఁగైకొని లోక - విశ్రుతంబైన
మందసఁదెఱచి రా - మవిభుండు మూని
బృందారకాధీశుఁ - బేర్కొని పల్కె
"ఎక్కిడుచున్నాఁడ - నిక్కార్ముకంబు
చక్కఁగాఁగనుము వి - శ్వామిత్ర ! నన్ను"
అన మూని యట్లకా - కన జనకుండు
తన మది నలరి యెం - తయు నెచ్చరింప 4850
నడుచక్కివట్టి యు - న్నతిమీఱి నెత్తి
కడువేగ రసదాడి - గజమునుఁబోలె
నారిసారించి స - న్నాహంబు మెఱసి
గారవంబమర నా - కర్ణాంతముగను
నట వినోదంబుగా - నలవోక నోఁప
కటకాముఖ నిరూఢ - కరపద్మ్మఁడగుచు
దొడికి యందఱును క్రం - దుగఁజూచుచుండ
పిడిపట్టు మెల్లనె - బిగువుసళ్లటయుఁ
బెటిలు పెటిల్లునఁ - బృథివి నింగియును
దిటదప్పనెందుఁ బ్ర - తిధ్వనుల్ నిండ 4860
బలుగొండ యశనిచేఁ - బగిలిన రీతి
కలగుండు వడఁగ జ - గంబులన్నియును
జనకుఁడు రామ ల - క్ష్మణులు గాధేయ
మునియునుఁదక్కఁ గా - ర్ముకవరాభంగ
భంగనిష్ఠురమహా - ర్భటి కోర్వలేక
అంగదనచ్ఛోటి - యఖిలజనంబు
భీతిల్లి మూర్ఛచే - పృథివిపైఁ ద్రెళ్లి
యాతరి నొక ముహూ - ర్తానంతరమున

నందఱువినుచుండ – నంజలి జేసి
యందుకై జనక మ – హారాజువల్కె– 4870
" ఎటిగీతి మనఘాత్మ! – యీరాము బలము
గుఱుతింపను తలంపఁ – గూడదెవ్వరికి
మిగుల నాశ్చర్యమై – మించెశ్రీరాము
మగువయై జానకి – మావంశమునకుఁ
గమనీయకీర్తిరాఁ – గలిగె నాపూన్కి–
సమకూడె నెందు పూ – జ్యతలు నేఁగంటి
యిపుడ మీమామంత్రుల – నీవయోధ్యకును
నిపుణులఁబనిచిన – నీవెనువెంట
సుతులు వచ్చుటయు న – చ్చోనాఁడు నాఁటి
కతలు నాయింట యీ – గము చూచుకొఱకు 4880
వచ్చి రాఘవుఁడు భా – వజవైరివిల్లు
చెచ్చెర తునుకలు – చేసివైచుటయు
సీత నిచ్చుతెఱంగు – శ్రీరాము పెండ్లి
కేతెరవలయు మీ – రింతులంగూడి "
అని దశరథునితో – నాడనేర్పరుల
పనుపుఁ డిచ్చితి నేను – పసపుఁగమ్మలును.
అనిన గాధేయుండు – నా శతానందు
ననుపఁజొప్పడు వారి – నరసి పంపుటయు

—: జనకభూపతి యయోధ్యకు దూతలనంపుట :—

వారయోధ్యకు నాల్గు – వాసరంబులకు
నారూఢ పవన జ – వాశ్వంబులెక్కి– 4890

సాకేతమున కేఁగి – సమదేభ ఘట్ట
రాకీర్ణశీకర – వ్యపగతోత్తుంగ
ఘోటక ఖురపుట – కోటిధరా వి
పాటనోదర రేణు – పటలమైనట్టి
రాజగేహము హజా – రము చేర నేఁగి
రాజన్యమణి దశ – రథుఁడున్నయట్టి
కొలువుసావడి మఱుం – గున నిల్చి యిందు
కులదీపకుఁడు జన – కుఁడు బంచినాఁడు
వారిప్రధానులు – వచ్చినారనుచు
మారాక దెల్పుఁ డే – మఱుక రాజునకు 4900
చనుఁ'' డన్న విని యవ – సరములవారు
జననాథునకు నవ – సమచరిత్రునకు
వినుపింపఁ బిలుపింప – వినయంబుతోడఁ
జని వారు దశరథు – సముఖంబుఁ జేరి
చేమొగిడించి పం – చిన శుభలేఖ
లామేరఁజూప రా – యసములవారు
అందుక ''శ్రీమ – హామండలేశ్వ
రేందు కులోత్తమా – హీనప్రతాప
జనకమహారాజ – చంద్రులంగారు
మనవంశ దశరథ – మనుజేశు నగరి 4910
చాలుమానుసులకు – సంప్రీతిఁబంపు
మేలువార్త నిరుద్ధ – మితమున కేము
అందఱుఁబరిణామ – మచటి మీరాజు
నందు యోగక్షేమ – మప్పటప్పటికి
వ్రాసి యంపునది మా – వై దేహిఁబెండ్లి

చేసెద మిపుడు మీ – శ్రీరామునకును
మీరాజువారును – మీపురోహితులు
చారువైఖరులఁ గా – సల్యాదిసతులు
రావలెనని తమ – రాజుతోఁదెలుపఁ
గావలె "ననెడి వ – క్కణఁజదివింప 4920
జనకప్రధానులా – జననాథుఁజూచి
అనఘ! మీరాజు పా – ధ్యాయులగ్నులును
హితగాధిసుత పురో – హితులు నుండంగ
ప్రతినఁజెల్లింప నేఁ – బట్టి నిచ్చితిని
వీర్యశుల్కను రాము – విభునకు నతఁడు
శౌర్యాఢ్యుఁడై యీశ – చాపంబుఁదునిమె.
ఆపెండ్లికై మీర – లటకు రావలయు
నీ పుత్రులకుఁబెండ్లి – నెఱవేర్చుకొనుము
సుత వైభవము నీవు – చూడంగవలయు
నితరు లందఱుఁగూడ – నేమిటివారు" 4930
అనుచు విశ్వామిత్రుఁ – డాశతానందుఁ
డనుమన్న వారు – మీయయ్యఁగారొకరె
ఆనతిచ్చినవార – లనుచు (మీరిపుడు
లోననుకొనవద్దు – లోకేశ!" యనిన
వారిమాట వసిష్ఠ – వామదేవులకుఁ
గూరిమి మంత్రుల – కును తేటపఱచి
పృథుశక్తి మెఱయించి – భీమకార్ముకము
మిథిలాపురంబులో – మెఱసెను డించి
మనరాముఁడున్నాఁడు – మహిపుత్రిసిచ్చె
జనకుఁడు మీకెల్ల – సమ్మతమ్మునను 4940

జనకమహీనాథ ! – సాదృశ్యమహిమ
లనయంబు మనకభి – వ్యక్తంబుగాదె
కోరియువేడఁ జే – కూర్చుకోవలయు
నారాజు మనకు వి – వ్యాముగాఁగలండె ?
ఆలోచనముచేసి – యందఱుఁబలుకుఁ
డేల ? తామసమన్న – నెంతయునలరి
సామాన్యుఁడే చూడ – జనకభూవరుఁడు
భూమీశ! నిమి వంశ – మునఁ బుట్టినాఁడు
నవ్యరత్నము కాంచ – నంబునుఁబోలి
యవ్యయ తుల్యయో – గాప్తిచేగూడె 4950
అన్యోన్యమునుఁభావ – నాన్వయులిట్టి
మాన్యబాంధవము సం – భావించుకతన
కొదవి యొక్క ముహూర్త – మున్నది లోనె
కదిసి "శుభస్యశీ – ఘ్రంబ" న్నకతన
తామసమేల ? యం – దఱుకుఁబైనంబు
లీమేఱ వివరింపుఁ – డిదియె నిశ్చయము.
అన విని జనక మ – హారాజు మంత్రి
జనుల సగౌరవ – సన్మానములను
విడిదికింబనిచి వే – ర్వేఱ నందరను
పుడమిఱేఁడనిచి య – ప్పుడుకొల్వుదీఱి 4960
యంతఃపురంబున – కరిగి యత్తెఱఁగు
కాంతలకెఱిఁగించి – కరమర్థినుండె.

—: దశరథుఁడు మిథిలాపురికిఁబోవుట :—

ఆనుఱునాఁడు స – మస్తబాంధవులు
సామంతులునుఁగొల్వ – సచివు సుమంత్రుఁ

గాంచి యిట్లనిపలెక్ – " ఘనవ ర్తకులను
పంచితివే మున్ను – పై నంబుచేసి
బొక్కసబండార – ములు దేరఁబనుపు
మెక్కుగా నుడుగర – లేర్పడం దెమ్మ్మి
అందంద విడుదులా – యతముసేయింపు
పొందుగా రసవర్గ – ముల నెచ్చరిలుము 4970
చతురంగబలములు – సవరణల్ చూడు
మతిశయంబుగసొమ్ము – లందరికిమ్ము
పల్లకు లాయ త్త – పఱపుము కొన్ని
చల్లనీరును నింపు – చలివెందిరులను
నక్కడక్కడనిల్పు – మన్నియంగళ్లు
చక్కనివెలజాతి – సతుల రమ్మనుము
కేవనులను బిల్చి – కెలంకులఁబ్రజకు
నే వలన గుడారు – లె త్తవాకొనుము
రథముఁగై చేసి సా – రథినిఁదెమ్మనుము
పృథులాశ్వములఁబూన్చి – బిరుదులె త్తించు " 4980
అనియెల్లవారుఁబో – యక కొల్చిరాఁగ
ముని వసిష్ఠుడు తన – ముందఱిజనఁగ
వామదే వాత్రేయ – వాసిష్ఠ కణ్వ
జామదగ్ని మృకండు – సంయముల్ గదల
కరులపై నెక్కి ము – క్తాచ్ఛత్రములను
భరత శత్రుఘ్నులు – పజ్జలంగొలువ
భేరిమృదంగాది – బిరుదవాద్యములు
భోరుకలంగ భూ – భుజులు సేవింప
బలమెల్ల నెంటరాఁ – బరమహర్షమున
లలితప్రయాణ లీ – లంశ్రేరవచ్చి 4990

రాజీవముఖుల పా - రముగాఁగ ముందు
లాజలతో మిథి - లాప్రవేశంబు
చేసి యాజనకుండు - సేనలుఁదాను
భాసిల్ల నెల్లెడఁ - బౌఁజులుఁదీర్చి
పొడగని పూజించి - భూపాలచంద్ర!
కడుమంచిదినమయ్యెఁ - గనుఁగొంటిమిమ్ము
నీకుమారులఁగంటి - నేఁడువసిష్ఠుఁ
జేకొనిపూజలు - సేయంగఁగల్గె
వచ్చితి నాభాగ్య - వశమున నీవు
సచ్చరిత్ర! మఘంబు - సఫలంబునొందె. 5000
సరోన్నతుని రామ - చంద్రుంగాంచితివి
యుర్వీశ! నీభాగ్య - మొకరెన్నఁగలరె?
అనునంత లోపల - నా గాధిరాజ
తనయుఁడు రఘుకులో - త్తములనుఁదెచ్చి
వీరె " నీతనయులు - వీరశేఖరులు
కూరిమి నావెంటఁ - గూర్చిపంపితివి
ఒప్పగించితి మీకు - నుర్వీశ! యనిన
అప్పుడ! దశరథుఁ - డడుగులవ్రాలు
తనయుల నిర్వుర - తాఁగౌఁగలించి
" మునివర్య ! కౌశిక ! - మొదట నీమహిమ 5010
నెఱుఁగ కేమంటినో - యెన్నకమదిని
కరుణింపు "మన జ - నకక్షితీశ్వరుండు
" నీతనయుల శౌర్య - నిర్వాహకము
లీతని కరుణఁ జు - మీ! మనువంశ !"
అని తోడుకొని పోయి - యన్నగరమున

వినుత వైభవమైన - విడిదిలోపలను
జనకుండు దశరథ - జనపాలు నుంచి
తననగరికిఁ బోయి - తగినవైఖరుల

—: ఇక్ష్వాకు వంశక్రమమును వసిష్ఠుఁడు
జనకునకుఁ జెప్పుట :—

నాదేయి వసియించి - యమ్మఱునాడు
ప్రారంభసవనక - ర్మము నిర్వహించి 5020
తనపురోహితుని శ - తానందుఁజూచి
జనకుఁడిట్లనియె నా - మైనోడు ఘనుఁడు
సలలితాత్మకుఁడు కు - శధ్వజనృపతి
పొలుపొంద సాంకాశ్య - పురినున్నవాఁడు
యిక్షుమతీ తీర - మేలుచున్నాఁడు
దక్షుఁడై యితని నం - దనలఁ గోకొనుచు
రమ్మని తగినవా - రలఁ బిల్వఁబంపు
మిమ్మహోత్సవ మతఁ - డీక్షింపవలయు
ననుచు వేగుల వారి - నంపినవారు
ననుపమ రయముతో - నచ్చటికరిగి 5030
వాసవునాజ్ఞచే - వనమాలిబిలువ
నాసురల్ వోయిన - యందంబుమీఱి
నాపురంబునకేఁగి - యాకుశధ్వజుని
భూపాలశేఖరుఁ - బొడఁగాంచి తమదు
రాకదెల్పిన మహా - రథుఁడుపై నంబు
జోకచెసుక యట్ల - శుభయత్నమునకు
మహనీయ వస్తు సా - మగ్రితోనపుడ

సహజన్ము వీటికిం – జని జనకునకు
మ్రొక్కి శతానంద – మునికిఁజాగిల్లి
యక్కజంబైన సిం – హాసనంబులను 5040
నన్నదమ్ములు విహి – తానులాపము
మన్ననల్ గని సుదా – మనుఁడను మంత్రి
"తడయక నీవేగి – దశరథవిభునిఁ
దోడుక రమ్మ"నవుఁడు – తోడనే కడలి
యాపక్తిరథుఁజూచి – "యనఘాత్మ! మున్ను
మీ పురోహితులను – మీ యుపాధ్యాయు
లందఱి జనక మ – హారాజు బిలిచె
నందు విచ్చేయుఁ డిం – కాలస్యమేల?"
అనవిని దశరథుం – డప్పుడె కదలి
జనకుని యింటికిఁ – జనిన నవ్విభుఁడు 5050
యెదురుగావచ్చి య – నేక సత్కృతుల
మదిమోదలింప స – మ్మానవేశ్వరులు
కొలువు కూటంబులో – గురుతరరత్న
విలసితాసనము ల – వ్వేళఁ గైకేయ
సద్దుసేయకుఁడని – జనకునిఁజూచి
తద్దయు వేడుక – దశరథుండనియె.
"ఈ వసిష్ఠమునీంద్రుఁ – డిక్ష్వాకులైన
మావంశమునఁ బుట్టు – మానవేంద్రులకు
దైవంబు గురుఁడు – ప్రధానరక్షకుఁడు
సేవధిఁ గర్త యా – శ్రితుఁడు శిక్షకుఁడు 5060
నన్నియు నితఁడౌట – యప్పటప్పటికి
విన్నపుగాదె మీ – వేగులవలన

కావున మావంశ - కథయేర్పరించు
నేవేళగాధేయు - నింగితంబెఱిగి"
అనిన యంత వసిష్ఠుఁ - డా శతానంద
జనకులు వినుచుండ - సభలోనఁబలికె.
" అవ్యక్తుఁడైనట్టి - యాబ్రహ్మనలన
నవ్యయుండు మరీచి - యాత్మజుఁడయ్యె.
ఆమరీచికిని క - శ్యపుఁడు జనించె
నామహాతాత్మున - కా వివస్వతుఁడు 5070
తనయుండు వైవస్వ - త సమాఖ్యుఁడైన
మనువు జనించె న - మ్మనువు కిక్ష్వాకు
జనపతి యతఁడేలె - సాకేత నగరి
ననఘుఁడాతఁడు కుక్షి - యనురాజుఁగాంచె
నతనికిని వికుక్షి - యతనికి బాణుఁ
డతనికి ననరణ్యుఁ - డతనికి పృథుఁడు
నారాజుకు త్రిశంకుఁ - డతనికి దుందు
మారుండు యవనాశ్వ - మహిపుఁ డాయనకు
నతనికి మాంధాత - యతనికి సంధి
యతనికి ధ్రువసంధి - యలసేనజిత్తు 5080
లనువార లిరువురా - యవనీశ్వరునకు
జనియించి రాధృవ - సంధికి భరత
విభుఁ డాయనకుఁగల్గె - వెస నసితాఖ్యుఁ
డభినతుండయ్యె న - య్యసితుండు చాల
బలవంతుఁడై రాజ్య - పరిపాలనమున
వెలయుచో వైరింబు - వెనిచి హైహయులు
శశిబిందులును తాళ - జంఘులుఁ గూడి

దిశ లాక్రమించి యెం - తే సాహసమున
నతని నోడించి రా - జ్యముఁ గట్టుకొనిన
నతఁడు గర్భిణులైన - యాత్మగేహినుల 5090
యిరువురతోఁ గూడి - హిమవంతమునకు
నరిగి యంతటఁబోయె - నమరుల పురికి.
అందులోఁ గాంచింది - యనెడి చూలాలి
చందంబు గనుఁగొని - సహియింపలేక
యితరకామిని విషం - బిడియె గర్భంబు
చ్యుతమయి పోవ తాఁ - జూపోపలేక
భార్గవ చ్యవన తా - పసవరేణ్యుండు
మార్గంబునందు రా - మగువ కాళింది
వచ్చి క్రమొక్కి-నఁ "బుత్ర - వతీవి గ "మ్మనుచు
నచ్చాన దీవించి - యమ్మాని వలికె. 5100
"ఓయమ్మ! నీకుక్షి - నున్నకుమారుఁ
డీయెడ విషముతో - నెనసియున్నాఁడు
గరముతో జనియించుఁ - గలఁగకుమీవు
పరిణామ మొందుము - పట్టఁ జేపట్టి"
అనివోవ సగర నా - మాత్మజుఁగనియె.
ఘనుఁడాతఁ డసమంజుఁ - గాంచె బాలసుని
నతఁ డంశుమంతుని - నతఁడు దిలీపు
నతఁడు భగీరథు - నతఁడు కకుస్థుఁ
నాదొర రఘునాము - నతఁడు కల్మాష
పాదు శంఖణుని నా - ప్రభువునింగనిరి. 5110
అతఁడు సుదర్శను - నతఁడగ్నివర్ణ
నతఁడు శీఘ్రగుమారుఁ - డతఁడా మరువును

నతఁడు ప్రసుక్రుని – నతఁ డంబరీషు
నతఁడు నహుషుని య – యాతి నవ్విభుఁడు
నతనికి నాభాసుఁ – డతనికి నజుఁడు
నతనికి దశరథుం – డా రాజమణికి
నీరామ లక్ష్మణు – లిట్లుజనించి
రారూఢ గుణవిశు – ద్ధాన్వయుల్ వీరు
పరమధార్మికు లన – పాయ విక్రములు
స్థితధైర్యశీలు రూర్జి – త యశోనిధులు 5120
సత్యసంధులు నీతి – సంపన్ను లెప్పుడు
నిత్యదానకళాతి – నిపుణు లుత్తములు
యీరఘు వంశజు – లిండతో లోన
శ్రీరామచంద్రుఁడా – శ్రితరక్షణుండు
తమ్ములున్నట్టి యు – త్తములు వీరలకు
నిమ్మ కుమా త్రైల – నేక లగ్నమున
అడుగుచు నున్నవా – డల దశరథుఁడు
కొడుకుల కెల్లనీ – కూఁతులనిచ్చి
యిట్టి యల్లురఁ జూడ – నెన్ని జన్మములు
నెట్టివి సుకృతంబు – లీవు సేసితివో ? 5130
యిప్పింపుఁ డనవ్రఁడు – ''నిచ్చెద ననుచు''
నప్పుడ జనక మ – హారాజువలికి
''ఆదిఁబెండ్లిండ్ల వం – శావళిక్రమము
మేదినిఁ దెలుపుటల్ – మేలగుఁగాన
నావంశకథ శతా – నందునిచేత
నీవేళ వినుఁడ''ని – యెచ్చరించుటయు.

—: జనకుఁడు వసిష్ఠునితోఁ దనవంశ క్రమమును జెప్పుట :—

" జనకుని వంశ ప్ర - చార మందఱును
వినుఁడ "ని వారల - వృత్తాంత మెల్ల
నెలమి వసిష్ఠు మో - మ్మోఁచి పలికె
నల దశరథ ముఖ్య - లందఱు వినఁగ
" అనఘాత్మ ! యిందు - వంశాభరణంబు
ఘనశౌర్య నిధి నిమి - ర్మాత లోకేశ్వరుఁడు
జనియించె మిథియను - జనపతి యతని
తనయుండు మిథిల యూ - రని పేర వెలసె.
ఆమిథికిని జన - కాపనీనాథుఁ
డా మనుజేంద్రున - కల యుదావసుఁడు
నతనైరి యతనికి - నందివర్ధనుఁడు
కృతపుణ్యుఁడైన సు - కేతుఁడాతనికి
నతనికి దేవరా - తానవీవిభుఁడు
నతనినందనుఁడు బృ - హద్రథాఖ్యుండు
నాయశోనిధికి మ - హా వీరవిభుఁడు
నాయనధృతిమంతుఁ - డైన సుధృతిని
కీర్తిమంతుని దృష్ట - కేతు నవ్విభుఁడు
నార్తరక్షణుఁడైన - హర్యశ్వనతఁడు
నరసన్నుతుం డాయ - నకు కీర్తిరథుఁడు
స్థిరశౌర్యుఁ డతనికి - దేవమీఢుండు
నతనికి సువిధుఁ డా - యన మహీద్రకుని
ప్రతిభ మించినకీర్తి - రాతు నవ్విభుఁడు
నమ్మహీపతికి మ - హా రోమవిభుఁడు
సమ్మతి నతనికి - స్వర్ణరోముండు

నాథరావరునకు - ప్ర స్వరోముండు
నాధీమునకు నిర్వ - రాత్మజులందు
నీ జనకుఁడు జ్యేష్ఠుఁ - డితనికిఁదమ్ముఁ
డాజిలో నుతికెక్కు - నల కుశధ్వజుఁడు
నితనిఁ బట్టముగట్టి - యీరాజుతండ్రి
హితమతిఁ గానలఁ - కేఁగిన వెనుక
మహిమ సంకాశ్యనా - మపురాధి నాథుఁ
డహితవృత్తి సుధన్వుఁ - డనియెడురాజు
యితనింటిలో నున్న - యీశచాపంబు
నితని తనూజాత - నీసీతఁదనకు 5170

నిమ్మన్న నివ్విభుం - డియ్యఁబొమ్మన్న
నమ్మానవేంద్రుఁ డీ - యనరాజధాని
మిథిలాపుర వరంబు - మీఁద దండెత్తి
పృథుశక్తి జగడింప - భీమసంగ్రామ
చండకోదండ దు - స్సహా దేవదత్త
కాండ ప్రకాండ భీ - కరదావదహన
హేతులు వెలివిరి - యించి యీజనకుఁ
డాతని శలభాయి - తాంగుఁ గావించి
యంకిలిలేక వాఁ - డర్థిఁ బాలించు
సాంకాశ్యపురిని కు - శధ్వజునుంచి 5180
ననుధయేలెడు వీరి - వంశ వర్తనము
పొసఁగఁ దెల్పితి నిట్టి - పుణ్యశీలుండు
సీత నూర్మిళను మీ - శ్రీరామునకును
బ్రీతి లక్ష్మణునకుఁ - బెండ్లిండ్లుసేయఁ
దలఁచెఁగావున మఘ - తార యీప్రొద్దు

వలసొప్పఁగా సమా – వ ర్తనాద్యములు
సేయఁబంపుఁడు వారి – చేత నీమ్రోఁద
పాయక యు త్తర – ఫల్గునియందు
ముదముతో నేటికి – మూఁడవనాఁడు
కదిసెను పెండ్లిలగ్న – ము ద్రువంబుగను'' 5190
ఆనినంత కౌశికుం – డా దశరథుని
ఘనువసిష్ఠుని జన – క నృపాలుఁగాంచి
యీ నిమివంశంబు – నిక్ష్వాకువంశ
మే నియమంబుల – నెన్నిచూచినను
సరి దశరథుఁడు నీ – జనకభూ విభుఁడు
సరివత్తురే గుణాం – శములఁ జూచినను
చక్కదనంబుల – జవ్వనంబులను
మిక్కిలి కులముల – మెఱయుఁగల్మిలను
రామలక్ష్మణులు ధ – రాసుతోర్మిళలు
కామించి పతిసతుల్ – గాఁదగువారు 5200
కల్యాణములొనర్పఁ – గా నింతమంచి
తుల్యమోగము లెట్టి – దొరకును దొరకు
మీభాగ్యమిదిగాక – మేదినియెందు
శోభనంబుల మీఁద – శోభనంబగుట.''
అని జనకునిఁ జూచి – ''యనఘ! యింకొకటి
వినుము కుశధ్వజ – విభుని పుత్రికల
భరత శత్రుఘ్నుల – పరిణయంబులకుఁ
దగణి వంశాగ్రణి – దశరథ విభుఁడు
యీవసిష్ఠమునీంద్రుఁ – డీ ముహూర్తమునఁ
గావింపఁదలఁచి రా – కన్యామణులకు 5210

వారలు తగినట్టి – వారలు దివిజ
వీరపరాక్రముల్ – వీర శేఖరులు
కట్టడసేయింపఁ – గావలె "నన్న
"నట్టెకానిమ్మ"ని – యూజనకుండు
" అయింటికీ యింటి – కరమరయేది ?
ఆయయోధ్యయు విదే – హము మీకుసరియె
నీవు వసిష్ఠమా – నియు విచారించి
కావలసినపనుల్ – గావించు కొనుఁడు
దశరథుండేను ని –ద్దరి సరిమీకు
వశులము వేఁడంగ – నవల దెందులకు? 5220
మీకు నొక్క–స్వతంత్ర – మా ? అన్ని పనుల
మీ కెట్లు సరిపోవు – మేలవి మాకు
వొప్పి నేనెవ్వఁడ – నొక ముహూర్తమున
నిప్పుడి నలువుర – కిత్తు కన్నియల
మీచిత్తమున్నట్లు – మేకొంటి "ననుచు
వాచంయమునిఁ బల్కు – వరపుణ్యశీలు
జనకునిఁజూచి ద – శరథభూజాని
వినయ గౌరవములు – వెలయ నిట్లనియె.
" అన్నదమ్ములు మీర – లతిపుణ్యశాలు
లున్నతగుణవంతు – లుత్తమోత్తములు 5230
శ్రీకరుల్ బుధుల బూ – జించు భాగ్యంబు
మాకుమారకుల స – మావర్తనములు
వేల్పింతు మేమని – విచ్చేయుఁడనిన
వేల్పులెల్లనుచాల – వినుతులుసేయ

—: దశరథుఁడు గోదానాదులు సేయుట :—

తమనగరికి వచ్చి – దశరథ విభుఁడు
క్రమముతోనాంది ము – ఖులు గావించి
వరుస వసిష్ఠు వి – శ్వామిత్రమునుల
విరచించు సంకల్ప – విధిపూర్వకముగ
నొక్కొక్కతనయు న – భ్యుదయంబుకొఱకు
నొక్కొక్కలక్షగా – నొప్పుధేనువులు 5240
బంగారుకొమ్ములు – పసిలేఁగదూడ
లంగైన బలుగెంపు – టందెలు పసిఁడి
గొరిజలు తామ్రములాం – గూలముల్ కంచు
పరుస పాత్రలు సాధు – వర్తుల్ కలిగి
తొలుచూలియౌ కామ – దుఘమునుంబోలి
వలసినన్నియు పాలు – వలనుగాఁగురియు
నావుల ననునీ సు – రావళికిచ్చి
కావలసిన రత్న – కనకాంబరములు
నడిగినవారికి – నడిగినయట్లు
తడయక యొసఁగి యీ – దశరథుఁడంత 5250
కమలభవుండు ది – క్పతులతోఁగూడి
యసురకై ఏడిఁ గుమా – రాస్త్రకునుండె.
ఆదినంబునఁగేక – యాధినాయకుని
గాదిలి సుతుఁడు కై – కకను సైరోడు
దొరకు వియ్యము భర – తునిమేనమామ
స్థిరయశోనిధి యుధా – జిత్తనురాజు
వచ్చిన నెదురేఁగి – వలయుమన్ననలఁ

దెచ్చితానున్న గ - ద్దియ మీఁదనునిచి
దశరథనృపతి యా - తనిమోముఁజూచి
కుశలంబులడుగనా - మ్రోణీశుఁడనియె. 5260
" తమరాజు నితర బాం - ధవులు నందఱము
ప్రముదంబుతోడ ని - ప్పటికి సేమమున
నున్నార మతని ని - యోగంబుచేత
నిన్ను నీభరతుని - నేఁజూడవలసి
యే నయోధ్యకువచ్చి - యీ తొలునాఁడె
జానకికల్యాణ - సంబరంబునకు
చనినవారని పల్క - సంతోషవార్త
విని యేను కన్నుల - విందుగాఁజూడ
వలసివచ్చితి "నన్న - వచనసంగతికి
నెలమి " సంతోషమా - యె " నటంచుఁబలికి 5270
ఆరాత్రివసియించి - యమ్మఱునాఁడు
శ్రీరామ విభుఁడు వ - సిష్ఠానుమతిని

—: శ్రీ సీతాకల్యాణము :—

ధరణీశునాజ్ఞ సో - దరులతోఁగూడి
సరవిగా మంగళ - స్నానముల్ చేసి
సాంకవ మృగమద - సమ్మిశ్రమైన
కుంకుమపంకంబు - ఘుమ్మనఁదలఁది
నవరత్నభాసమా - నములైన యట్టి
వివిధాంగుళీయక - వితతిఁగీలించి
జవ్వాదితావు లె - సంగు సంపంగి
పువ్వుఁజెత్తులు సిగఁ - బొసఁగించిచుట్టి 5280

సరిలేని కట్టాణి – చౌకట్లతోడ
నొరయుఁజొక్కపుఁగెంపు – టొంటులుదాల్చి
శ్రీకర రోహణ – శిఖరికూటంబు
రేక మాణిక్యకీ – రీటం బమర్చి
మరకత శ్యామ కో – మల కటీరమున
గరువంబుగాంచు బం – గరుచేలఁగట్టి
పరమయోగుల మనః – పద్మముల్ వ్రాలు
సరణి సుతారక – సరములువైచి
మనసులోఁజొచ్చి య – మ్మదనుండు నిలిపెఁ
దసతేజి నన చిల్క – తాళి ధరించి 5290
పలకవ్రజములఁ జొ – ప్పడుభాషికంబు
నెలరేక హరుఁడు పూ – ననమాడ్కిపూని
ధరణీధరము నూన్పఁ – దాదీఱ దాల్పు
కరణి ముంగేల కం – కణము ధరించి
శ్రీరామవిభుఁడు గై – సేసి సోదరులు
చేర రాఁగల్యాణ – శృంగారములను
జనకునిఁజేరి రా – జనాయకుండు
జనకు నింటికి వసి – ష్ఠపురస్సరముగ
వచ్చునమ్మునుపె య – వ్వైదేహరమణుఁ
డిచ్చలోఁ దనయల – నెల్లఁగైసేయ 5300
నియమింప నపుడొక్క – నిడువాలుఁగంటి
రయమునఁగాంచన – రత్నవీరమున
చెంగట జతగూడి – చేరు నైదువ్రులు
మంగళగాన సా – మ్రగితోఁగూడ
జానకి నునిచి 'కే – శములక్ల్లాటు

చేనోడ్చి సవరంబు – చెలి చేతికిచ్చి
నెఱులుగూడఁగదువ్వి – నిడువాయదివిచి
కరమున చాంపేయ – గంధతైలంబు
చేడియగిన్నెదా – చిఱుఁగేల నంది
కూడుఁ గనిష్ఠికాం – గుళనఖాగ్రముల 5310
దారసన్నముగ నో – దల మీఁదనుంచి
హారవాయితముగా – నరచేతనద్ది
కొఱగోళ్లఁగురులు చి – క్కులు దీర్చిసోఁగ
కరముల నీలంపు – గాజులు మొఱయ
నుదురుచెమర్పఁ న – న్ననకౌనువణఁక
కదలుచు రవగెంపు – కడియము ల్రొ)య
చన్నులహారముల్ – చొక్కళింపంగ
నున్ననిగొప్పు వె – న్ననవీడిజార
తాటంకములడాలు – తళుకుఁజెక్కులకు
దాటంగఁబరిపరి – తాళవైఖరుల 5320
తలయంటు నెడ నొక్క – తలిరాకుఁగోణి
యలమిఁబెన్నెఱులగం – ధామలకంబు
రియణీయఁమగు నప – రంజికొ ప్పెరల
సమరుగోర్వెచ్చని – యంబుపూరములు
తంబిగలను ముంచి – తరుణినీరార్చి
కంబుకంఠికి జన – కతనూజకపుడు
తడియొత్తి నొక్క బి – త్తరి సన్నవలువ
మడుఁగుఁబావడ నొక్క – మలయజగంధి
వీవనం దడియూర్చి – విసరియొక్కరితె
యావెలందికి జడ – ాయల్లెనొక్క ర్తె 5330

సరిలేని విరవాది – సరములుచుట్టె
విరిబోణి యొకతె యు – వ్వెలఁది యూపలను
నవరత్న సూర్య చం – ద్ర కలాపయుగము
సవరించెనొక్కఁ చం – చలనేత్ర జడను
నడిఁ జంద్రకావి పా – నడమిఁదంబుసిఁడి
పొడుములెందు వెదచల్లు – బురుసా పటంబు
పసిఁడి కంగులు దీరు – పైఁ తినీ రవికె
నొసపరిఁ దొడిగించె – నొకతె సీతకును
నిలువుటద్దము చెంత – నిలిపెయొక్కఁ గ్తు
తిలకించికస్తూరి – తీలకంబుదీర్చె 5340
పలచనగా కరం – బము పూసిమేల్మి
తళుకు గందవొడి మిఁ – ద నలందె నొకతె
సరిలేని ముత్యాల – సరులును కంట
సరియు నొడ్డాణంబు – సందిదండలును
కట్టాణి ముక్కఁర – కళుకుఁ గమ్మలును
మట్టెలుఁ గరము ల – మ్మణుల గాజులును
కంకణమ్ములు నూడి – గములు నందెలును
కింకిణీ రవములఁ – గెలయు మేఖలయు
ముత్తేల బొగడలు – ముక్కెఁ అనడుగు
లత్తుకలును నేర్పు – లను చంద్రముఖులు 5350
నవరణల్ చేసిరి – జనక తనూజ
నవలఁ బెండ్లికుమారై – లై నమువ్వురునుఁ
గైసేసి రీరీతిఁ – గన్యాకామణులు
చూచువారలు మెచ్చి – చోద్యంబుగొంద
"శృంగారములకేమి – చెప్పితీఁగాక

అంగనామణి కన్య - లానల్వురందు
పరమకల్యాణి శో - భనగుణజాత
కరుణావలోక జ - గత్త్రయీ జనని
జనకనందన మహీ - జాత యాసీత
గనుఁగొన్నకన్ను లే - కైవడి మరలు 5360
సొమ్ములకెల్లను - సొమ్ములై మించు
నమ్మనోహరగాత్రి - యతులితాంగములు
సీతచక్కదనంబు - చెప్పివేతొక్క
నాతిఁదలంచిన - నగుఁబాటుఁగాదె."
అంతట దశరథుం - డాత్మనందనుల
దంతులమీఁద ము - క్తాచ్ఛత్రములను
బిరుద ధ్వజంబుల - భేరీమృదంగ
మురవ దుందుభి ఘో - షములవచ్చునపుడు
సామంత వివిధభూ - షణఘట్టనముల
హేమరజం బుర్వి - నెల్లశోభిల్ల 5370
వందిబృందముల కై - వారంబు మెఱయ
సందడిగా క్రాంత - సతు లందికొలువ
ధాధుణిసురలవే - దనినాద మమర
చేరివుణ్యాంగనల్ - సేసలుచల్ల
పాదచారమున భూ - పతి తోడిదొరలు
కైదండ లొసఁగ చెం - గటఁజేరివచ్చి
హితమంత్రిజనపురో - హితులతోఁగూడి
యతులమా జనక మ - హారాజనగరు
చేరి "వసిష్ఠుని - చేతమారాక
యారాజునకుఁదెల్పుఁ - డ" ననట్లయరిగి 5380

వివరింప జనక భూ – విభుఁ డెదుర్కొనుచు
వివిధసన్మానములఁ – దెలయ రాఘవుల
సవరణగల తన – సదనంబులోని
కవిరళప్రీతిమై – నట తోడితేర
నిగనిగమనునింద్ర – నీలంపుటరుఁగు
పగడాలకంబముల్ – పచ్చలలోవ
పసిఁడిచొక్కపుఁదీగె – పనిహరువులను
పసమీరు టంకులు – పలకవజ్రముల
మెట్టికల్ చుఱుకుమే – ల్మిపరంగి లాగి
గట్టంపుకెంపుల – తళుకు బోదెలును 5392
జీవదంతముల దం – చెలు ముత్తియముల
కోవలమేల్కట్లు – గోమేధికముల
జాలకంబులు బుర – సాతెరల్ చందు
వాలపూఁదేనియ – వాచవిఁజొక్కి
ఘుమ్మను మగతేటి – కులములరెక్క
తెమ్మరల్ గలయించు – దివ్యసాంభ్రాణి
ధూపగంధముల ని – స్తులిత మాణిక్య
దీపంబులను సము – దీర్ణ చిరత్న
రత్ననానాచిత్ర – రంగవల్లికల
నూత్నవైఖరుల క – న్నుల విందుసేయు 5400
జనకభూవరు పెండ్లి – చవికె లోపలికి
తనయులతోనచ్చె – దశరథుఁడంత
నవనవానంద స – న్నాహంబుతోడ
రవివంశదీపకుల్ – రత్నపీఠముల
నాసీనులగు తరి – నంకురార్పణము

చేసి యతిథమల - శ్రీచందనంబు
లాజలు నేము పా - లాశముల్ తేనె
భాజనంబులును ద - ర్భములు మున్గాఁగ
హోమసామాగ్ని వ - హ్నులుఁదెచ్చియునిచి
శ్రీమించ రఘురాము - చేత వేల్పించి
వసియింప జనకుండు - వైదేహిఁదెచ్చి
ప్రసవసాయకు పూజ - బాణమో యనఁగ
కల్యాణవేది చెం - గటికి రా నపు డ
హల్యాతనూజుండు - నలగాధి సుతుఁడు
తెరమెత్తిన నరుంధ - తీనాయకుండు
మతియుఁ '' గుర్వంతు తే - మంగళం ''బనఁగ
'' ఆయత్త ''మనిని '' స - ర్వాయత్త ''మనెడి
యా యుపాధ్యాయుల - యనుమతిగొంత
తెరవంప శ్రీరాము - దృష్టి యానీత
చిఱునవ్వు నెమ్మోము - శృంగారమనెడు
కొలనులోపలఁ బాదు - కొను పుండరీక
దళములోయనఁగ నెం - తయు వికసిల్లె
సిగ్గది యగు నేల - చేడియపట్టి
యగ్గలికనుఁజూచు - నపుడు శ్రీరాము
లావణ్యజలధి న - ల్లనెదాఁటు మీల
కైవడి నందమై - కనుపట్టిఁజూపు
యిరువురు నొండొరు - లిటుజూచునపుడు
సరసానురాగ వీ - క్షణము లొప్పమరె.
అటుచూచియిటుఁ జూచి - యతనుండునైచు
చటులసవ్యాసవ్య - శరములోయనఁగ

నావేళ తెర దివి – యంగ రాఘవుని
భావించి తా మధు – పర్కంబొసంగి
సర్వలక్షణవతిఁ – జంచలాగాత్రి
సర్వాభరణ సము – జ్జ్వలమహీపుత్రి
ననలుఁడు సాక్షిగా – నా రామవిభునిఁ
గని యభిముఖముగాఁ – గల్యాణి నునిచి
" అనఘ ! యీకన్య నా – యాత్మజ సీత
జనవిచ్చి సహధర్మ – చారిణిఁగాఁగ
నంగీకరింపు మీ – వ "ని రాముచేత
నంగనామణి కరం – బల్లనె కూర్చి 5440
" పరమపతివ్రతా – భరణ మీరమణి
వరియింపు మాయాను – వర్తిని " యనుచు
కనకభృంగారక – ర్కరికాముఖమునఁ
దనరు కల్యాణము – త్ర పవిత్రితములు
జలములు శ్రీరామ – చంద్రు హస్తమున
నెలకొన విభుఁడు క – న్యను ధారవోసె.
వీపున రఘురాముఁ – డింతి కంధరను
చూపట్ట మంగళ – సూత్రంబుఁగట్టి
తళుకు ముత్యముల సీ – తారామవిభులు
తలఁబ్రాలువోసిరి – తమకముల్ మెఱయ 5450
నావేళదివి నిండె – నమరదుందుభులు
పూవులవానలు – పుడమిపైఁగురిసె
తగ విననయ్యె గం – ధర్వగానములు
మిగులంగ వలపు తె – మ్మెర లల్లుకొనియె
రహిమించెదేవతా – రమణుల యాట

విహితోత్సవంబయ్యె - విశ్వంబునకును
సీతఁజేపట్టి యా - శ్రీరామచంద్రుఁ
డాతతభక్తితో - నాశ్రయాశునకు
వలగాఁగ ముమ్మారు - వచ్చి మానులకుఁ
గులవృద్ధులకు నిజ - గురులకు మ్రొక్కి 5460
యున్నెడ లక్ష్మణుఁ - డూర్మిళాదేవి
నున్నతగుణవతి - నుద్వాహమయ్యె.
మాళవి భరతుఁడా - మంచి లగ్నమున
లాలితశీల లా - లనఁబెండ్లియాడె
సమరాగముల మించి - శత్రుఘ్నుఁడపుడు
కమలాక్షిశ్రుతకీర్తిఁ - గల్యాణమయ్యె.
నలువురు రాజనం - దనులు నీరీతి
నలుగురా జనక నం - దనల వరించి
శోభనదినము ల - చ్చోనాల్గునాళ్లు
నైభవంబుల శాస్త్ర - నైఖరిఁదీర్చి 5470
ప్రాఁకెనయును నాక - బలి వసంతములు
వీఁకతోఁగావించి - విందులఁ దెలచి
వచ్చిన సకల భూ - వరులకు వలువ
లిచ్చి కుమారుల - యేఁగుఁబెండ్లిండ్లు
ధరణినెల్లెడ వెల్గ - దశరథవిభుఁడు
నిరతిమైఁగావించి - నిజగేహమునకు
శ్రీమెఱయఁగఁబ్రవే - శించి సమస్త
భూమీశులను వారి - పురముల కనిచి
ఆనందమననుండు - నప్పుడు గాధి
సూనుఁడు వారలఁ - జూచి దీవించి 5480

యను మతుండై తుహి - నాచలంబునకుఁ
జనియె నా తరువాత - జనకవిభుండు

—: దశరథాదు లయోధ్యకుఁ బోవుట :—

దశరథు ననిచి సీ - తకు నరణముగ
దశశతకన్యకా - దాసీ జనములు
లక్షయేనుఁగ లైదు - లక్షలహరులు
నక్షయంబగు పాఁడి - నమహధేనువుల్ఁ
గోటిరథమ్ములుం - గొన్ని వస్త్రములు
కోటియు గ్రామముల్ - గొన్నియాభరణ
కోటియు రత్నముల్ - కొన్నిదీనార
కోటియు వస్తువుల్ - గొన్నిశాలువులు 5490
పట్టెమంచములును - పరపులు మేలు
కట్టులు తెరలు చొ - క్కపు గురాడములు
దివ్వెగంబములు చే - దీపముల్ గొలువ
జవ్వాది పిల్లులు - జాలవల్లికలు
చప్పరమంచముల్ - సానలు పచ్చ
కప్పురంబుల క్రోవి - గములుఁ బన్నీరు
చెంబులుం గందపు - చెక్కలు రత్న
కంబళంబులు పచ్చి - కస్తూరి వీణె
పెట్టెలుం జీరల - పెట్టెలు సొమ్ము
పెట్టెలు నపరంజి - బిందెలు పైఁడి 5500
కొప్పెరలును తంబు - గులు వట్టివేళ్ల
చప్పరంబులును వా - సన సురటీలు
గిండులు పడిగముల్ - కిన్నెరల్ వీణె

దండెలు తంబురాల్ – తలగడల్ పడక
కత్తులు బటువులు – గాజుగిన్నెలును
చిత్తరు తెరలును – చిటికె వార్వములు
చిలుకపంజరములు – సింగాణివిండ్లు
నిలువుటద్దములు మా – ణిక్యదీపములు
నుయ్యాలగొలుసులు – నుదిరిపావాలు
ముయ్యాడు చదరంగ – ములు సొగటాలు 5510
మొదలుగా నొసఁగి రా – ముని కొప్పగించి
మదిఁగలఁగఁగ బుద్ధి – మార్గముల్ వలికి
కడమకన్నియల కీ – గతి నరణములు
సడలనిప్రేమ నొ – సంగి బంగారు
పల్లకీలనమర్చి – పంచి యామునుపె
యల్లుండ్ర నలువుర – ననిచిన యంత
తనబలంబులతోడ – తనయులతోడ
తనదు కోడండ్రతో – దశరథవిభుఁడు
శ్రీకరలీల వ – సిష్ఠుతోఁగూఁడి
సాకేతసరణి రా – శకునముల్ గొన్ని 5520
విపరీతములుఁగాఁగ – విభుని కట్టెదుట
నపుడు గన్పట్టె భ – యంకరధ్వనుల
విహగంబు లాకాశ – వీథిఁగూయుచును
బహుళంబుగా సేన – పైనాడుచుండె
మృగములుగొన్ని భూ – మిఁ బ్రదక్షిణముగ
నిగుడఁ జింపుచో – నృపతి భీతిల్లి
" ఏలయ్య ? మునినాథ ! – యీపక్షు లెల్ల
కోలాహలంబుగాఁ – గూయిడఁదొడఁగె

పోఁకఁబడఁజూణం – బులుగా మృగంబు
లేకడ విహరించె – నేమిగాఁగలదొ ? 5530
కలఁగె నామది సేన – కళవళంబందె
తెలియఁగఁ బల్కఁంగ – దే నిల్చి " యనిన
నావసిష్ఠమునీంద్రుఁ – డంతయు నెఱిఁగి
" ఓవసుధాధీశ ! – యోడకు మింక
క్రూరముల్గాఁగఁ బ – శ్వులు వల్కఁకతన
ఘోరభయంబు నీ – కునుఁ గల్గునిపుడు
వనమృగంబులు వల – వచ్చినకతన
ననుపమ సంతోష – మందెదు మొదల
రమ్మ" ని పోవ ధ – రా ధూళులెగసె.
కమ్మె నల్లడఁ జీ – కటు లుర్వీమీఁద 5540
విసరె నుక్కోఁలుగా – విషమవాయువులు
వసుధ నద్దపుఁ బిల్ల – వలెఁగోఁచె నినుఁడు
మూఁకలమీఁద దు – మ్ములు కుప్పవడియె
నేక డాకడ యయ్యె – నెల్లదిక్కులును
దశరథుండును మౌని – తతి వసిష్ఠుండు
దశరథపుత్రులు – దక్కనందఱును
నాడలిలోఁబ్రాణంబు – లునికి సందియము
వడ నచేతనులైరి – బలకోటులెల్ల

—: పరశురామ సందర్శనము :—

నపుడు భయంకరు – ననలప్రతాపుఁ
దపనసంకాశు ను – ద్ధత జటాధరుని 5550

నచలకైలాస ము – హాశైలకాయు
రుచిర పరశ్వధా – రూఢ భుజాగ్రు
రాజుల నెల్లర – రణవీథిఁద్రుంచి
రాజిల్లు భార్గిన – రాము నిర్దయుని
మేరువువంటి య – మేయకార్ముకము
పారావతమ్ముగాఁ – బట్టినవాని
గదిసి కుత్తుక చేఁదు – ఖలులపైనుమిసి
నుదుటి యింగలము క – న్నులఁ బంచిపెట్ట
ఫురిములమీఁద న – ప్పుడె కోపగించు
హరుని కైవడిఁజూడ్కి – కందనివాని 5560
నా జమదగ్నిజు – నటుగాంచి మూని
రాజులు భయనివా – రణ మంత్రజపము
గావించి తమలోన – గజిబిజి మనుచు
నా వీరవరుమాట – లాడుచునుండ
రాముని శిష్యుఁడౌ – రాముని మీఁది
రాముని కోపమో – ర్వీఁగ నెవ్వఁడోపు"
నని దశరథముఖ్యు – లాడ శ్రీరాముఁ
గనుఁగొని పల్కె భా – ర్గవరాముఁడపుడు.

—: శ్రీరాముని పరశురాముఁడు తిరస్కరించుట :—

"వింటిని హరువిల్లు – విఱిచిన నీదు
బంటుతనంబు నే – పదినాళ్లవెనక 5570
జగతిని యాశ్చర్య – చర్యయి చూడఁ
దగునని నీవెంపుఁ – దలచి వచ్చితిని
జమదగ్నిసంబంధ – చాపంబు నీదు

విమలసత్త్వము దాన - వెలివిరియంగఁ
జూతముగాని తీ - సుక యెక్కువెట్టు
మాతరి నపుడు ని - న్నేఁగినమాఁద
నెలమి నాచేతివి - ల్లెత్తినవెనుక
తలపడి ద్వంద్వాయు - ద్ధంబు సేయుదము
వెఱచితివేని వా - విడిచి నాతోడ
నేఁగింపు కాతు ని - న్నిది నిశ్చయంబు 5580
కాకున్న నాతోడ - కలనికి రమ్ముఁ
లేకున్నఁబోనీఁడు - లే భార్గవుండు"
అనుమాటలకు చాల - నవశుఁడై చేరి
విసయంబుతో మహీ - విభుఁడిట్టులనియె.
"ఓయయ్యా! నేనునా - యొజ్జయుఁగూడి
నీయడుగులకు పూ - నిక నర్చలొనఁగ
నవియేల కైకొన - వాగ్రహంబేల?
భువి క్షత్రధర్మంబుఁ - బోకడవెట్టి
శాంతుండవై మూని - చర్యల నుండు
నింతటి పుణ్యుని - కీయల్కదగునె? 5590
కారుణ్యనిధివి భా - ర్గవంశజలధి
నీరజారాతివి - నీవు నాసుతుల
రక్షింపఁదగుఁగాక - రామునిఁ గాక
పక్షిచూడుని నిట్లు - వలుకంగఁదగునె?
వాసవముఖ్య ది - వ్యశ్రేణి వినఁగ
జేసినట్టి ప్రతిజ్ఞ - చెల్లించుకొనక
జయరమాశయ కుశే - శయమున లోక
భయదమా రా దిండి - పరశువుఁదాల్చి

రానేల ధనువున – స్త్రములు శస్త్రములు
మాని కాశ్యపునకు – మహి ధారవోసి
యీవు మహేంద్రాద్రి – కేగితి వనుచు
భావంబు లోనమ్మి – బ్రబికితిమనఁగ
వోనీక నా పాప – ములు పెడరించి
యీ నిన్నుఁదెచ్చె నిం – కేమి సేయుదుము?
తమకెల్ల నత్యుప – ద్రవ హేతు వైతి
నమరులచే నిన్ను – నరికట్టఁదర మె?
రామునితోటి వా – ర మె యిందఱమును
రామచంద్రుండె మా – ప్రాణంబులెల్ల''
అని దశరథుఁడాడ – నదలించి మించి
ఘనురాముఁజూచి భా – ర్గవ రాముఁడనియె.
''వినుము రాఘవ! జగ – ద్విదితంబులైన
ధనువు లీరెండు నా – ద్యములు దివ్యములు
నిర్మించె నివి తన – నేర్పున విశ్వ
కర్మ యంగొక విల్లు – కాలకంఠునకు
దేవత లిచ్చిరి – త్రిపురముల్ గెలువ
నావిల్లు విఱిచితి – వతిశక్తి నీవు
సరియందు తోడ వై – ష్ణవ శరాసనము
హరికి నిచ్చిరి వేల్పు – లందరు దీని
నజుఁతో నింద్రాదు – లైన వేలుపులు
భుజశక్తి శౌర్యవి – స్ఫురణలచేత
హరియెక్కుఁడో కాక – హరుఁడధికుండొ
అరసి యేర్పఱుపు మీ'' – వనిపల్కుటయును
నారదు నంపింప – నానాఁటి నతఁడు

వార లిద్దరికిని - వాదు గల్పింప
హరిహరుల్ వెడలి మ - హాసంగరంబు
సురలు వీక్షింప ని - స్తుల సత్త్వములనుఁ
బోరుచో నపుడు శం - భుని కార్ముకంబు
సారసాక్షుఁడు దివ్య - శరము సంధించి
ప్రేసినఁ బేలె త్తి - విల్లు సత్త్వంబు
దీసి జిబ్బయి పోవ - దిగులుచేహరుఁడు 5630
ప్రమానుపాటున నుండు - మాధవుశ క్తి
యూనిటలాక్షున - కగ్గలం బనుచు
హరినిఁ బ్రార్థించి మ - హా సమరంబు
పరిహరించి పినాక - పాణిచే విల్లు
దేవత లిప్పింప - దేవ రాతునకు
నావిభుఁ డది యుంచె - నాత్మ దేహమున
నాయెడ భార్గవుం - డగు రుచీకునకుఁ
గాయజ జనకుఁడీ - కాండాసనంబు
నిచ్చెను జమదగ్ని - కెలమి మాతండ్రి
యిచ్చెను నాచేతికి - కిమ్మహా ధనువు 5640
నాజమదగ్ని ను - హూమాని శౌరిఁ
బూజించునపుడు దు - ర్బుద్ధి యైనట్టి
కార్త వీర్యుండు ము - ష్కరుఁడై వధించు
వార్తనే విని రాజ - వంశజులైన
యర్జునుం డాదిగా - నవని పాలకుల
నిర్జించి కాశ్యపు - నికి ధాత్రియెల్ల
యాగదక్షిణ గాఁగ - నర్పించి వీత
రాగుఁడనై మహేం - ద్ర నగంబు నందు

తపముసేయుచు నుండి - తాపస వర్య్య
లిపుడు నీవెక్కడి - యీశ చాపంబు
విఱిచితి వనిపల్క - వినివచ్చినాఁడ
గఱిమఁ బరంపరా - గతమైన యట్టి
యీవిల్లు నీసత్త్వ - మేనుచూడంగ
యీవేళ యెక్కిడి - యెల్లరు మెచ్చ
శరముపూనిన మెచ్చి - సమరంబు సేతు
కరము చాఁపుము విల్లుఁ - గైకొను మిపుడు
తమతండ్రి పగఁదీర్చి - ధారుణీ విభుల
సమయించి శోణిత - స్రావంబుచేత
నెసఁగించి నదులు పి - తృశ్రేణికెల్ల
నొసఁగితి భక్తిఁ ది - లోదక క్రియలు
రాజ కళేబర - రాజిచే మెట్లు
గా జతకట్టి స్వ - ర్గంబున కేను
పనిచితిఁ బితరులఁ - బగయెల్లఁదీరి
మునినైతి నాకుఁ గా - ర్మ్మిక విద్యనేర్పి
యేనుఁ గుమారుండు - నెక్కటిబోరిఁ
దాననున్న గెలిపించె - తలనాఁడు హరుఁడు
ఆదేవు శిష్యుండ - నగుట నీవతని
కోదండ భంగ ముం - కువ చేసి పెండ్లి
యాడి పోవఁగఁ గని - యడ్డగించితిని
కూడదు ఋణిఁగిన - గొమ్మ్ల కార్మ్మికముఁ "

—: పరశురామ గర్వభంగము :—

నావుడు దశరథ - నరపతి వినఁగ
నావేళరఘు వీరుఁ - డతని కిట్లనియె,

" నీమాట లన్నియు - నిజము మాతండ్రి
కీమాన భంగంబు - నిపుడ తీర్చెదను
యెక్కిడఁ బోయిన - నీశ చాపంబు
గ్రక్కునఁదునియలు - గాఁ బ్రీలెఁగాని
విఱిచెదనని విల్లు - విఱుచుటగాదు
ధరణీ సురుఁడ వౌట - తగదు నీమీఁద
కోపింప దండింప - కోపంబునీకు
నాపయిఁ గలిగిన - న్యాయ దండనము
సేయుము మారఘు - శ్రేష్ఠు లావులకు
నాయుడ ద్విజులకు - నేనాడు దెగరు "
అనిన " నీతఁడు విప్రుఁ - డనియు నేరాజ
ననియు నున్నది నీ య - హంకరణంబు
విల్లుచే నందక - వెడమాటలాడి
వెళ్లఁ జూచెదవో - వో విడువ ని " న్ననిన
కోపించి తెమ్ము ! - నీ కోదండమెంత !
యీపలుకుల ఫలం - బిపుడె కాంచెదవు "
అనిచేతి విల్లంది - యమ్ము సంధించి
కనుఁ దామరలఁ గెంపుఁ - గడలు కొనంగ
నిను నేఁడు గాధేయు - నికిని మీనల్లు
మునికి బుత్రుఁడవని - మొదట విప్రుఁడవు
అనియునుఁ బూజ్యుండ - వనియుఁ దాళితిని
చనదునేఁ బూనిన - శరము రిత్తగను
నుడువుము తెగ్రవేతు - నో నీపదంబు
లుడిగింతువో నీకు - నూర్థ్వ మార్గంబు
యేగతి సీకింక - నేగతి మాస్తు

వేగ వాఁకొనుమన్న - వెలవెలంబాఱి
అమర నదీవేగ - మూర్ఛాగ్నిచేతఁ
దెమలిన కైవడి - దీమసం బుడిగి 5700
అజహరీంద్రాదులై - నట్టి దేవతలు
భజియింపుచును మింటఁ - బరికించి చూడ
బలమెల్లఁ బోయియా - భార్గవరాముఁ
డల దశరథ పుత్రు - నాశీర్వదించి
"వన్నురక్షింపు మ - నాథ! శరణ్య!
విన్నవించెదను నా - వృత్తాంతమెల్ల
రాజసూయ మొనర్చి - బ్రాహ్మణావళికి
నీజగతీచక్ర - మెల్ల దక్షిణగ
నిచ్చినవాఁడ ని - దే నొక్కనాఁడు
నెచ్చట నుండరా - దీగతి చెఱుప 5710
యేను మహేంద్రాద్రి - కేఁగంగఁజాలఁ
గాన నాపుణ్య మా - ర్గములడ్డగింపు
ఆవిల్లు విఱిచినా - యస్త్రాసనంబు
నీవు గైకొనుటచే - నిక్కంబుగాఁగ
వనజాక్షుఁడును మధు - నైరి యుఱియుఁడు
ఘనుఁడు విష్ణువునని - కని యెఱింగితిని
నీకుమేలగుఁగాక - నినుఁజూచు వేడ్క-
లోకేశ ముఖదివ్య - లును వారె వచ్చి
యున్నవారిదె నీకు - నోడుటల్ మిగుల
మన్నన యగు నవ - మానంబుగాదు 5720
యేఁగెద నేను మ - హేంద్రాది కీపుడె
ఆఁగుము నాదు పు - ణ్యపదంబు లేసి

ననుఁగావు" మనిన బా - ణ ప్రయోగమున
మనువంశనిధి పుణ్య - మార్గంబు లేసె.
రాము వీడ్కొని మహేం - ద్రనగంబుత్రోవ
నామేరవలగొని - యరిగె భార్గవుఁడు.
సకల దిక్కులును ప్ర - సన్నంబులయ్యె
నకలంక మతులైరి - యఖిలసైన్యములు
పొగడి రింద్రాదు ల - ప్పుడు రాముఁజూచి
జగతికి నెల్లను - సంతోషమయ్యె. 5730

—: దశరథాదు లయోధ్య కరుగుట :—

తరవాత రఘుపతి - తనచేతి విల్లు
వరుణుని యందుఁగై - వశముగా నుంచి
చేరి వసిష్ఠుని - శ్రీ పాదమునకు
నారూఢ భక్తితో - సాష్టాంగ మెరగి
భయము దీరిన తండ్రి - పదములవ్రాలి
రయమున సాకేత - రాజధానికిని
చతురంగ బలముతో - జనుఁడన్న మాట
కతఁడు సంతోషించి - యాలింగనంబు
గావించి మూళి యూ - ర్ధ్వాణంబుచేసి
దీవించి మరల ధా - త్రినిఁదా జనించు 5740
సరణిగా నెన్నుచు - సైన్యంబు గొలువ
బిరుద ధ్వజంబులు - పెరిమ వేలింప
నానక పణవ తూ - ర్యమృదంగభేరి
కా నినాదములు ది - క్కటములు మొరయ
జలయంత్రములను ధ్వ - జంబులఁ బుప్ప

కలిత మార్గముల నే - కడ నుర్వీదనుప
వీథులు గై సేయు - వేడుకల్చూచి
యాదశరథుఁ డయో - ధ్యాపురి చేరి
సంతోషమున పౌర - జను లెదురొ్కొనఁగ
కాంతల వీచోపుఁ - గరువలి వొలయ 5750
చతురంగ బలములు - సందడిసేయ
అతివ లంచల మంగ - ళారతులెత్త
సీమంతినీమణుల్ - సేసలు చల్ల
సామంత రాజులు - చనువుతోఁ గెలువ
సంతుష్టులైన భూ - జనులు రాఘవుల
నెంతయుఁజూచి యు - ట్టిటు పోకరాఁగ
సున్నపుమేలు మ - చ్చులను కైలాస
మున్నకైవడిఁ గర - మొప్పెడు నగరు
ప్రేమఁ బ్రవేశింపఁ - బెండ్లికూఁతులకు
రామచంద్రాది పు - త్రచతుష్కమునకు 5760
వారిజముఖులు ని - వాళులు దివియ
భూరమణుం డంత - పురము చేరుటయుఁ
గొడుకులుఁ గోడండ్రు - కోరిమొక్కంగ
సడలనిభక్తిఁ గా - సల్యాదులైన
యింతులు దీవింప - యిలవేలుపులకు
నెంతయు సాష్టాంగ - మెరగి మాన్యులకు
మ్రొక్కి శోభనదాన - మును చేసి వాసి
కెక్కిన తపతమ - యిండ్లలోపలను
వసియింప రఘుపతి - పత్నితోఁగూడి
యసమాన చంద్ర శా - లావళియందు 5770

పరపైన కెంపు టు - ప్పరిగలయందు
విరుల తావులుచల్లు - విపినంబులందు
కేళిదీర్ఘికలను - కృతకశైలముల
నాలోల దోలా వి - హార లీలలను
పడకయిండ్లను రేయి - పగలునుఁగూడి
యెడపని రాగంబు - లిగురులొ త్తంగఁ
గొన్ని నాళ్లు వసింపఁ - గువలయ విభుఁడు
మన్నించి "మీ మేన - మామ రమ్మనుచు
యీ యుధాజిత్తుఁడి - చ్చెన్నేని దినము
లాయత భక్తి ని - న్నంపండు మనుచు 5780
కాచియున్నాఁడు వే - గమునఁ బొమ్మనిన"
ప్రాచీననిభు దశ - రథుఁజేరి మొక్కి
తల్లులకెల్ల వం - దనములు చేసి
యుల్లస రఘురాము - నడుగులవ్రాలి
సరగున భరతుఁడు - శత్రుఘ్నుఁగూడి
యమ్మేనమామ ని - జావాసమునకుఁ
జనుదెఱ నారామ - చంద్రుండు ముదముఁ
బెనగొన తండ్రి చె - ప్పిన పల్కులోన
చుట్టాల సు రభియై - పోఁగొర్చి జనకు
పట్టున తల్లుల - పట్టున గురుల 5790
పట్టున పౌరుల - పట్టున హితుల
పట్టున మంత్రుల పట్టున సీత
పట్టున తమ్ముల - పట్టున ప్రజల
పట్టున నేకభా - వముతోడఁగలసి
యున్నెడ భూజను - లుల్లంబులోన

సన్నుతింపుచు రామ - చంద్రుచర్యలకు
మెచ్చుచునుండ భూ - మిజ మీఁదఁబ్రమద
మెచ్చంగ నడకలు - నింగితంబులును
చెలువము ల్గుణములు - శృంగారములును
తలఁపులు నొకటిసై - తమకముల్ వెనుప
సకలజనస్తుత - సద్గుణనిధిని
వికచాబ్జనయనఁ బృ - థ్వీజాత సీత
ధారుణీరమలు నం - దకపాణి నెనయు
మేర శ్రీరాముని - మెచ్చునందేలి

—: గద్య :—

విలసిల్లెనని వేద - వేద్యునిపేర
నలమేలుమంగాంగ - నాధీశుపేర
నంచితకరుణాక - టాక్షునిపేరఁ
గాంచమణిమ - యూ కల్పునిపేర
వేదవేదాంతార్థ - విహితునిపెర
నాదిత్యదివ్య ప్ర - భాంగునిపేరఁ
గంకణాంగదరత్న - కటకునిపేర
వేంకటేశునిపేర - విశ్వాత్మపేర
నంకితంబుగ వేంక - టా ధీశచరణ
పంకజ సేవాను - భావ మానసుఁడు
హరిదాసమణి కట్ట - హరిదాసరాజు
వరదరాజు నితాంత - వరదానశాలి

రచియించు వాల్మీకి - రామాయణంబు

—: ఫలశ్రుతి :—

ప్రచురభక్తిని మదిఁ - బొటించి వినినఁ
జదివిన వ్రాసిన - సభలఁ బేర్కొనిన
మదిఁదలంచిన నెట్టి - మనుజులకైన 5820
ధారుణి మీఁదసీ - తా రామచంద్ర
పారిజాత దయా ప్ర - భావంబు వలన
హయమేధ రాజ సూ - యాదిమ యాగ
నియత ఫలంబులు - నిరతాన్నదాన
సుకృతంబు నిత్యయ - శోవైభవములు
నకలంక తీర్థయా - త్రాది పుణ్యములు
సత్యవ్రత పదంబు - సకల సౌఖ్యములు
నిత్యమహాదాన - నిరుపమశ్రీలు
కలికాల సంప్రా ప్త - కలుష నాశనము
కలుములు హరిభక్తి - గౌరవోన్నతులు 5830
శత్రు జయంబును - స్వామి హితంబు
పుత్రలాభంబును - భోగ భాగ్యములు
ననుకూల దాంపత్య - మంగనా ప్రియము
ధనధాన్య పశువర్గ - ధరణి సమృద్ధి
మానస హితము ధ - ర్మప్రవ ర్తనము
నానందములు ఖేద - మందకుండుటయు
నలఘు వివేకంబు - నతుల గౌరవము
వలయుఁ గార్యములు కై - వశము లాటయునుఁ
బావనత్వము దీర్ఘ - పరమాయువ్రలును
కైవల్య సుఖము ని - క్కముగాఁగఁ గలుగు 5840

నెన్నాళ్లు ధారుణి – యెన్నాళ్లు జలధు
లెన్నాళ్లు రవిచంద్రు – లెన్నాళ్లు గిరులు
ఎన్నాళ్లు నిగమంబు – లెన్నాళ్లు విశ్వ
మన్నాళ్లు నీకథ – యురయు నాదుమము
నాదికావ్యంబు బా – లాఖ్య కాండంబు
వేదసమానమై – విలసిల్లు నెపుడు.

ఇది

కట్టా వరదరాజ రచితమైన వాల్మీకిరామాయణ మందలి
బాలకాండము.

శుభమస్తు.

శ్రీ కట్టా వ ర ద రా జు

వా ల్మీకి రా మా య ణ ము

అ యో ధ్యా కా ం డ ము

శ్రీరాజితశుభాంగ - చిరగుణిసంగ !
హారికృపాపాంగ ! - యల మేలుమంగ
భావుక! శతకోటి - భానుసంకాశ !
సేవకాత్మ నివేశ ! - శ్రీవేంకటేశ !
అవధారు ! కుశలవు - లారామచంద్రుఁ
డవధరింపంగ రా - మాయణం బిట్లు
వినుపించు తత్కథా - వృత్తాంత మెల్ల
కనుపించు నవ్వలి - కథ యెట్టులనినఁ
తనతండ్రి పనుపున - తమ్ముఁడుండానుఁ
పనివూని భరతుఁడు - పయనమై కదల
చెంగట నయ్యోధా - జిత్తుని వెంట
బంగరురథముల - పై వచ్చియతని
పురము ప్రవేశింపఁ - బుత్రుల కరసి
అరమర లేకుండ - యమ్మేనమామ
నడపింపు మిగుల మ - న్ననల నుండియును
తడవాయె నెడవాసి - తల్లిదండ్రులను
నెప్పుడు పోవుద - మెన్నడు చూత
మెప్పుడు రఘురాము - నీక్షింపఁగల్గు

ననుచుండ దశరథుం – డ ట్లెడబాయు
తనయుల మీఁది చిం – తను సంతతంబు
నిరుపుర నరుణ మ – హేంద్ర సమాన
చరితుల చరితముల్ – చారుల వలన
నానాట వినుచున్న – నలువురు సుతులు
పూనికె మైఁజతు – ర్భుజములుఁగాఁగ
హరిమాడ్కి నలరుచు – నమరు లాలోన
పరమేష్ఠిమీఁదట – పంకజాతునకుఁ
గరుణ హెచ్చగు రీతి – కల్యాణశీలు
నరవిందలోచను – నారాముఁగూర్చి
మిక్కిలి ప్రీతుఁడై – మించుటయేమి
లెక్క ? గోవిందుఁడా – లీలల న్మించి
రావణాది నిశాచ – ర శ్రేణినెల్ల
కాపరంబులు మాన్పఁ – గలిగిన కతన
నదితి యింద్రునిఁ గాంచి – యమరిస యట్లు
పొదలె రామునిఁ జూచి – పొలఁతి కౌసల్య

—: రామగుణ వర్ణనము :—

విలసిల్లె రాముండు – వీర్యసమత్వ
కలనల దశరథు – గతిఁ జూడమించి
అతి శాంతి మృదుభాష – ణావలిఁగలిగి
హితబుద్ధిఁ బరుపోక్తు – లెవ్వ రాడినను
మాఱువల్కక యంత – మాత్రమా మేలు
చేరి చేసిన వారిఁ – జేపట్టి యపుడు

మఱువక నేరముల్ - మఱుచుచు నెల్ల
పరిజనులనుఁబ్రోచి - బాణాసనాది
సాధన క్రియలందు - సహాయులైన
యోధులందఱు వేళ - నుపచరింపుచును
మంచిమాటలు బుద్ధి - మఱఁటిమి తానె
కాంచితి నయమొంచి - గరువంబు లేక
కల్లలాడక వృద్ధ - గణము బూజింప
నెల్లరుం దనయందు - నెల్లర మీఁద
తాను సత్యనురక్తిఁ - దగిలి సమస్త
దీనుల యందు నెం - తే దయఁగలిగి 50
క్రోధంబు లేక ధ - ర్మ్మంబునై పరమ
సాధువై బ్రాహ్మణ - సంతర్పణమున
నియమవంతుఁడయి - నిత్యశుద్ధుండు
నియతాత్మఁ డిక్ష్వాకు - నృపనీతిధనుఁడు
కించులం దునిమి యం - కీలిలేక యుండ
మంచివారలఁ బ్రోచు - మర్యాదవాఁడు
మాని నిషిద్ధక - ర్మములు గ్రామ్యంబు
లైన కథాపంక్తి - లందనివాఁడు
అతులవాక్యముల బృ - హస్పతిఁగేరు
మతిగలవాఁడు స - మస్వభావుండు 60
ఆరోగ్యభాగ్యంబు - లందినవాఁడు
శూరుండు తరుణుండు - సుముఖుఁడార్యుండు
కాలదేశంబులు - గని తగినట్టి
వేళలఁ గర్మముల్ - వెలయించు వాఁడు
చక్కదనంబున - సరిలేనివాఁడు

మక్కువ తారత - మ్యంబాత్మనెఱిగి
పురుషుల నడపించు - పుణ్యవర్తనుల
సరిలేనివాఁడు శ్రే - ష్ఠగుణవంతుండు
ప్రజలెల్లనుఁదానె - ప్రాణమై సురల
భజియించి యచలిత - బ్రహ్మచర్యమున 70
నాగమంబులు నేర్చి - సాంగంబుగాఁగ
ఆగమాంతార్థర - హస్యముల్ దెలిసి
జనకజఁబెండ్లియై - శసాస్త్రకోవిది
జనకుని దశరథు - సదిమీరువాఁడు
ధీరుఁ డార్జవగుణా - ధికుఁడెట్టి యెడల
నేరుచు మెలఁగ ని - న్నిటసమర్థుండు
ధర్మార్థ కామత - త్పరుఁడు వివేక
నిర్మలచిత్తుండు - నిశితైకబుద్ధి
ఆచారరతుఁడు స - త్యప్రతిష్ఠితుఁడు
చూచువారలకు మె - చ్చులొసంగువాఁడు 80
వినయభూషణుఁడా త్మ - వృత్త మన్యులకు
గనిపించక మెలంగు - గాంభీర్యశాలి
బలమునఁ గలిమిఁ గో - పప్రసాదముల
నలరినవాఁ డెందు - నాయంబు వ్రయము
కడు నెఱింగి మెలంగు - గదలింపరాక
నడిపించు ప్రతిన మం - త్రరహస్యరక్ష
గావింప నేర్చు - ఖలులఁ గైకొనఁడు
వావిచ్చి పలుకఁ డె - వ్వారిఁగాని మాట
అలయఁ డేమరియుఁడఁ - డన్యులదోష
ములుఁ దనయెడ దోష - ములు గాన నేర్చు 90

పరుల కీలెఱుఁగుఁ జే – పట్టిన విడువఁ
డరులను తగుసమ – యములఁ దండించు
చతురుఁడు న్యాయార్థ – సముపార్జనమున
నతి రహస్యార్థంబు – లరయంగ నేర్చు
నాటకాలంకార – నైపుణిం బ్రోడ
చాటుకావ్య నిరూఢ – సాహిత్యవేది
ఉచితవ్రయమె సేయు – చుండు గజాశ్వ
నిచయావ రోహణ – నిరతవినోది
పురుషార్థపరుఁడు పెం – పున ధనుర్వేధ
నిరతి సాంగంబుగా – నేర్చినవాఁడు 100
అతిరభసం డాత్మ సై – న్యవ్యూహ రచనఁ
బ్రతివీరులనుఁ గెల్చు – పరమసాహసుఁడు
అకలుషాత్మకుండు దే – వాసురసాధ్యుఁ
డొకరి మేలునకుఁజూ –పో ర్చినవాఁడు
అవమాన మెవ్వరి – యంచునుం జేయఁ
డవసరంబునకిచ్చి – యక్కఱల్ దీర్చు
నెల్ల గుణంబుల – కిరవైనవాఁడు
చల్లనివాఁడు కౌ – సల్యాసుతుండు
తొలిమిం బుడమి మే – ధను సురాచార్యుఁ
డాలంబులో నింద్రుం – డ సమశౌర్యమున 110
గరములచేత భా – స్కరుఁడీతినిట్టి
వరగుణంబుల రఘు – వర్యుండు మెఱయ
జనులెల్ల శ్రీరామ – చంద్రుఁడే తమకు
నినుఁడు గావలెనని – నిచ్చలందలఁప

తనదు కన్నుల మ్రోల - దశరథనృపతి
తనయుఁ బట్టముగట్టి - ధరణి యేలింప
పర్జన్య కైవడిఁ - బ్రజలఁబోషించు
దుర్జయుం డలఘున - ద్గుణ గణాన్వితుండు
రామచంద్రుని యువ - రాజ్యపట్టమున
నేమించి నిలుపుదు - నేనని యెంచి 120
తనహృదయంబు ప్ర - ధానులకెల్ల
కనిపించి తెలివిడి - గానేర్పరించి
యాలోచనము చేసి - యంతరిక్షమున
భూలోకమున చాలఁ - బుట్టు నుత్పాత
చయములు వినియును - చాలంగ ముదిమి
పయికొన్న తనదు స్వ - భావంబుచూచి
జనులకు నిటుసేయ - సమ్మతంబనియు
దనమనఃప్రీతిఁ - దనయెడఁ జేయు
రామునిభక్తిగా - రవమునుఁ దనకు
తామసింపక సేయుఁ - దలఁపు పుట్టింప 130
సకల భూపతులను - జానపదులను
ప్రకట నానాక్రమా - పారమానులను
రప్పించి కేకయ - రాజును జనకు
నప్పుడు తాఁ బిల్వ - నంపక తనుఁరె
వినియెదరని యెంచి - విబుధేంద్రుమాడ్కి
ననఘ మాణిక్య సిం - హాసనాగ్రమున
వసియించి కొలువులో - వారినిఁజూచి
యసము వాక్చతురుఁడై - యప్పుడిట్లనియె.

—: దశరథుఁడు ప్రజలతో రామాభిషేక
విషయము ముచ్చటించుట :—

"మారఘువంశక్షు – మానాథులెల్ల
ధారుణి జనులను – తనయుల యట్ల
యరసి రక్షించుట – లందఱు మీరు
నెఱిఁగి యుండురె కదా – యీరాజ్యమునకు
సంతోషమగు నట్టి – జాడ యేనొకటి
చింతించుటనుఁ జేసి – చెప్పెద మీకు
మాపెద్దలనుఁ బోలి – మహికెల్ల మేలు
ప్రాపింప నేకాత – పత్రంబుఁగాఁగ
నేటి పర్యంతంబు – నిశ్శంక భుజబ
లాటోపమున నేలి – యభినుతుల్ గంటి
నరువది వేలేఁడు – లయ్యెను మేని
మురువెల్లఁ బోలివోయె – ముదిసిన కతన
నూరట వలచెద – నుల్లంబు లోన
మారామచంద్రు ప్రా – ణ్మాణ ముఖ్యజనుల
సమ్మతి నిఖలరా – జ్యమునకుఁబట్ట
మిమ్మొయిం గట్టి నే – నీక్షించువాఁడ
నను మీతోనట్టి యు – న్నత గుణారాము
మనువంశనిధిఁ చంద్రి – మండలవదను
సకలలోకము లేలఁ – జాలెడువాని
సకళకళాపూర్ణ – చంద్రుఁడౌ రాము
యువరాజుఁ జేసెద – నొప్పిదం బనుచు
నవనీ జనులు మీరు – నాడితిరేని

యేకసమ్మత మిది – యెట్లకో యనుచు
లోకసమ్మతికి నా – లోకించి నాఁడ
అందఱు నిది నిశ్చ – యంబని మీకు
నందమైనట్లు లూ – హ యెసర్చి యొక్క–
మాటగాఁ గలిగిన – మాట డెందములు
మాటక యనుఁడ "న్న – మను జేంద్రుమాట
జనులందఱు విని – జలధరధ్వనికి
వనమయూరములుఁ బె – ల్వముఁగాంచురీతి
రాజులు మహీనులు – బ్రాహ్మణుల్ ప్రజలు
రాజ తేజుని దశ – రథు నిట్టులనిరి. 170
" అనఘ ! మీరలు వృద్ధు – లగుట రాజ్యమునఁ
దను నిల్పునపుడు ము – క్తాచ్ఛత్ర మొప్ప
బట్టపుఁ బేనుంగు – పై రామచంద్రుఁ
డిట్టె యీపురవీధి – నే తేర మేము
నెన్నడు విందు మో – యెప్పుడుమాకుఁ
గన్నులచల్లఁగాఁ – గందుమో యనుచు
నెదురులు చూడంగ – నిప్పుడు మీదు
హృదయంబు మీరాన – తిచ్చుటఁ జేసి
యెంత సంతోషము – య్యెను మహీనాథ !
అంతపుణ్యము నేఁతు – మా"యంచుఁబలుక 180
జనుల కోరికయును – సమ్మతంబాత్మఁ
గనియుఁ దానెఱుఁగని – గతినిట్టులనియె.
" మీమనోవృత్తముల్ – మెల్లనె తెలియఁ
గామించి యేనాఁడి – గ్రక్కు–నమీరు
నాడిన మాటకు – నంతరంగమునఁ

జూడ సందియమును – సోద్యంబునయ్యె
ధర్మమార్గంబున – ధర యేలలేదొ ?
కూర్మిచే మిమ్ముఁ జే – కొని ప్రోవలేదొ ?
కంటిరో యొకకళం – కంబు నాయందు
కంటగింపుచు నన్నుఁ – గాదని రాము 190
రాజుఁగా మీరు గో – రఁగనేల " యనిన
రాజుతో హాస్తసా – రసములు మొగిచి
సందేహము భయంబు – సందడింపంగ
నందఱు నేకవా – క్యముగ నిట్లనిరి.
" అనఘ ! యసంత క – ల్యాణగుణంబు
లనుఁ బరిపూర్ణుఁ డై – ల్లరకు సామ్యుండు
దుర్జతా శౌర్యుఁ డిం – ద్రునిఁబోలుకీర్తి
యార్జించు మేటి స – త్యపరాక్రముండు
సుమతి యిక్ష్వాకు రా – జులలోన మేటి
శమదమాప ద్ధర్మ – జనకాపఘనుఁడు 200
హరి సంగీత వి – ద్యాచతురుండు
సోరిలోన జయంబుఁ – బొందెడువాఁడు
మముఁగాంచు నప్పుడు సే – మములు వేఁడుచును
తమ ఖేదమోదముల్ – తనయైనవాఁడు
నెళుపైన తన యురో – వీథియుఁ గెంపు
సిలల కన్దామరల్ – చేతుల పొడువు
మత్తేభగమనంబు – మధుర వాక్యములు
చిత్తజాకారంబుఁ – జిఱునవ్వు మొగము
సుభ్రూవిలాసంబు – సుమహితాపాంగ
విభ్రమంబులుఁ గుర – వింద దంతములు 210

చామన నెమ్మేను – చక్కని చరణ
తామరసంబులుఁ – దళుకు చెక్కులును
క్రొన్నెల నుదురును – కోటేరు వెట్టు
చెన్నుమీరిన ముక్కు – చెంగావి మోవి
నలరాఘవుఁడు త్రిలో – కంబులు నేలఁ
గలవాఁడు కోపించి – కాలుని నైన
దండించు వాఁడు సీ – తాప్రాణ విభుఁడు
చండభానునకుఁ గ – శ్యపునకు నెపుడు
సరియైన శ్రీరామ – చంద్రుఁ డారోగ్య
పరిణామ సామ్రాజ్య – పదవుల నొంది 220
అతులితాయుష్మంతుఁ – డై యుండవలయు
సతతంబునని మేము – సకలదైవములఁ
గొలుచువారము గాన – కోరికమీకుఁ
దెలుపుటల్ తప్పుగాఁ – దిలకింపవలదు
ఉత్తమోత్తము రాము – నొండు గార్యములు
చిత్తగించకె మమ్ముఁ – జేపట్టియిపుడె
పట్టంబుగట్టు మే – పట్టున నీదు
పట్టిరాజ్యము సేయు – భాగ్యంబు గనుము ”
అనువారి వచనంబు – లాత్మభావించి
మనువంశ తిలకంబు – మఱియు నిట్లనియె. 230

—: పట్టాభిషేకమునకు వలయు వస్తువుల గూర్చుట :—

“ మారాము నుర్వీ శ – మస్తంబునేల
మీరు గోరుట చాల – మె చ్చొదవించె
అటుల సేయుదు నని – యాచార్యముఖులఁ

జటివహ్యులనుఁ జూచి – సంప్రీతిఁబల్కి
అగణితంబుగ వసం – తాగమం బగుట
చిగురించి పూచి కా – చి ఫలించె వనులు
పట్టాభిషేక సం – భ్రమమున కిట్టి
పట్టున వలయు న – పార వస్తువులు
రప్పింపుఁడన దశ – రథుని యానతిని
యిప్పుడె వాలు – నధికారజనులఁ 240
జూచి కావలయు న – స్తువులు వేర్వేర
సూచింప హేమరా – సులు రత్నములును
రజిత కాంస్యాది పా – త్రము లోషధులును
ధ్వజరమ్యమైన ర – థం బాయుధములు
నేఁయి లాజలును తే – నియలు గంధంబు
నాయత వస్త్రమా – ల్యములు ఋక్షములు
పాండురచ్ఛత్రంబు – పట్టమేనుఁగయు
నండవాయని చతు – రంగబలంబు
మణి మయ పీఠ – చామరములుఁ జతుర
గణికాజనమును బం – గారుకలశములు 250
నూరును సాంగమా – నూతనవ్యాఘ్రు
చారుచర్మమును కాం – చన శృంగమైన
యొకవృషభము శృం – గమొకటి కావలయు
సకల నానాద్రవ్య – సామగ్రిఁగూర్చి
యగ్నిహోత్ర గృహంబు – నందుచెంగటను
లగ్నంబు జేపని – లక్ష్మీకరముగ
నంగళ్లు వీధులు – సఖిల గేహములు
మంగళాలంకార – మహిమఁగ్రై సేయఁ

ప్రగము కేళుకదలీ ప్ర - కాండ శోభితము
రమణీయ నవరత్న - రంగవల్లికము
మకర తోరణ భాస - మాన మార్గంబు
చకచకాయిత సౌధ - చయదర్పణంబు
ప్రాలంబ మానవై - వణ చామరంబు
నాలోల పట్టాంశు - కాభి శోభితము
కనకాంబర వితాన - కాయమానంబు
ఘనసార కౌశికా - గరు ధూతచయము
వీణామృదంగాది - వివిధవాద్యంబు
గానిక్య నూపుర - క్వణన కాంతంబు
మల్లికా చాంపేయ - మాన కాస్వతము
పల్లవతోరణ - భద్రసూచనము
నగుచు నయోధ్యా మ - హాపట్టణంబు
పొగడొంద శృంగార - ముల విరాజిల్లు
పాలచేతనుఁ దేలి - బ్రాహ్మణకోటి
చాలభోజనముల - సంతుష్టినొంద
తన్నీరు తిత్తుల - తావి పన్నీరు
తిన్నని వీథులఁ - దెరలుగాఁజల్ల
హోమశాంత్యాదుల - నుర్వీసురాలి
కామించి శోభన - కర్మముల్ నడప
నట నర్తకములు ప - ణ్య సరోజముఖులు
విటులు హజారంబు - వెలపలనిండ
నంతరంబుల రాజు - లాప్తబాంధవులు
సంతుష్ట చిత్తమై - సబవులు నమర
గంధకారులు మాల్య - కారులు భటులు

బంధురగతి మ్రోలం – బాయక యుండ
అన్ని యత్నంబులు – నాయత్తమగుట
విన్నవించిన మహా – విభుఁడు హర్షించి
రమ్మ్ము సుమంత్ర ! శ్రీ – రాముని గోడి
తెమ్మ్ము నా వినయ వి – ధేయుఁడై యతఁడు
శ్రీరామచంద్ర ! పి – ల్చెను మహీవిభుఁడు
రారమ్ము నెందుతీ – రదు తామసింప 290
నని తోడితేర నా – నామరశ్రేణి
తనుఁగొల్వ నున్న సు – త్రామునిరీతి
రాజులతో దశర – థుఁడు గొల్వుండి
రాజమార్గంబున – రా రామచంద్రు
తనమేడపైనుండి – దశరథ విభుఁడు
కని యరదంబుపై – గంధర్వరాజ
సముని లోకప్రశ – స్త మహా ప్రతాపుఁ
బ్రమదాత్ము నాజాను – బాహు మత్తేభ
సన్నిభ గమనుని – సత్యసంపన్నుఁ
గన్నులవిందయి – కనుపట్టువానిఁ 300
జంద్రబింబాననుఁ – జనమనఃకుముద
చంద్రుని జలధర – శ్యామ శరీరు
సర్వరక్షణ గుణో – జ్జ్వలుని సతీర్థ్యు
సరోన్నతుని రామ – చంద్రునింజూచి
బీరెండ నలఁగి దూ – పిలిన మానవుఁడు
వారిదంబునుఁ జూచి – వడదీరినట్లు
తనియక కాంచు న – త్తరి సుమంత్రుండు
కనకరథం బలం – కారంబుసేయు

రాముని డించి క - రంబూఁతయొసంగి
భూమీశు సమ్ముఖం - బునకుఁ దో తేరఁ
దనపాదములవ్రాలు - తనయుపై ప్రేమ
ననలో త్త నాలింగ - నంబుఁగావించి
చెంగట మణిమయ - సింహాసనమున
సంగడి నునుపఁ గాం - చన శైలకూట
తపనుఁడో యన రఘూ - త్తముఁడుపొల్పెసఁగె
నవుడు నక్షత్ర గ్ర - హావళి చేత
శరదవసరమున - చదలు పైఁగోఁచు
పరిపూర్ణ చంద్రబిం - బంబు చందమునఁ
గొలువులో తనుఁబోలు - కొమరుఁబాయంపుఁ
దొలుచూలి తోడ నిం - ద్రునకుఁ గశ్యపుఁడు
వలికిన గతిఁ దత్స - భాసదుల్ వినఁగ
తలఁచిన చందంబు - దశరథుం డనియె.
"మొదటి పట్టపు దేవి - ముదిత కౌసల్య
కొదదీఱఁ గాంచిన - కొమరుండవీవు
తగినట్టివాఁడవు - ధారుణీ జనులు
మిగులనీసేమంబు - మేకొన్నవారు
కట్టెదఁ బుష్య న - క్షత్రంబు నందు
పట్టంబు జేపు నా - పలు కాదరింపు
యీవ్యరాజ్య మునకు - నభిషిక్తుఁజేయు
నవ్వేళ నిది వ్యవ - హారంబు గాన
వినయాది గుణముల - వెలసిన నీకు
పనిలేదు బుద్ధి దె - ల్పఁగ నైన వినుము
వినయంబు నింద్రియ - విజయంబు కామ

—: దశరథుఁడు రామునభిషేకమునకుఁ
బ్రోత్సాహపఱచుట :—

మును క్రోధమును లోభ – మును మోహ'పఱప
మదము మాత్సర్యంబు – మానుట నృపుల
పదలని వ్యసనముల్ – వదలుట మంత్రి
ముఖ్యులం బ్రత్యక్ష – మునఁ గడలందు
సఖ్యంబు వాటించి – చనవు లిచ్చుటయు
కడజముల్ రాష్ట్ర) దు – ర్గములు బొక్కిసము
కడుఁ బరామరిసించి – కనుకట్టుటయునుఁ 340
బ్రజలఁ బాలించుట – పలికిన మాట
నిజముసేయుట పౌర – నికరంబు కలిమి
కని యోర్చుటయు మొదల్ – గాఁగలగుణము
ననయంబుగల రాజు – నందు రందఱును
సమృతంబు చూచిన – యమరులమాడ్కి
సమచిత్తులై మేలు – సమకూర్పఁగలరు
కాపున నాబుద్ధిఁ – గైకొని యేలు
మీ వసుమతి యెల్ల – నీ వని'' పలుకు
నృపుమాట రాముని – నెచ్చలుల్ వోయి
యపుడు కౌసల్యతో – ననిన నుప్పొంగి 350
యమ్మహాగుణవతి – యూవులు మణులు
సొమ్ములు గనకరా – సులు నుడుగరలు
వారల కొసఁగుచో – వసుధేశుఁ డనుప
నారాఘవుఁడు తన – యావాసమునకు
దొరలు నాప్తులును బం – ధులుఁ జేరికొలువ

నరిది వారల నిండ్ల - కనిచిన యంత
తమ గృహంబుల కేఁగి - దశరథవిభుని
సమయంబు చేకూడి - సఫలమా కొఱకు
దేవతాకోటిఁ బ్రా - ర్థింపుచు ప్రమద
భావులై యుండుచో - పార్థివో త్తముఁడు 360
దశరథవిభుఁడు ప్ర - ధానులతోడ
విశదాత్మ్కుఁడగుచు నీ - వృత్తాంతమెల్ల
పలికి తా నగరి లో - పలి కేఁగి యేమి
తలఁచెనో కాని చెం - తకుఁ జేరిఁ బిలిచి
" ఓయి సుమంత్ర ! నీ - వొకఁడవే యిపుడు
పోయి రాఘవుని గొ - బ్బునఁ దోడితెమ్ము
చను "మన్న నతఁడట్ల - చని రామునగర
చనవరులగు నవ - సరము వారలకుఁ
దనరాక వివరించు - తరి వారు నటుల
చని విన్నపము సేయ - సంశయింపుచును 370
పిలిపించి " యేటికి - బిలిపించె రాజు
తెలుపుమీ "వనిన మం - త్రివరేణ్యుఁ డనియె.
" మీరెఱుంగుదురు భూ - మీవరుడెఱుఁగు
యూరక ననుఁ బిల్చి - యొకఁడవు నేఁగి
రాముని బిలుచుక - రమ్మనెంగాని
యేమి గార్యమునకో - యెఱుఁగ మేమిచ్చును
విచ్చేయ వలయును - వేగంబె మీరు
వచ్చినఁ దెలియంగ - వచ్చు నంతయును "
ననినఁ జూతముఁ గాక - యన్నియు ననుచు
తన తండ్రికడ కేఁగి - దవ్వుల నిల్చి 380

మ్రొక్కిన రమ్మని – మొదలింటి రీతి
యక్కునం జేర్చి సిం – హాసనాగ్రమున
వసియింపఁజేసి భా – వము పల్లవింప
వసుధావరుఁడు రఘు – వరున కిట్లనియె.
"శ్రీరామ! యనుభవిం – చితి భోగభాగ్య
గౌరవంబులు వార్ధ – కముఁ బ్రాప్తమయ్యె
సాంగదక్షిణలతో – నన్ని యాగములు
నంగంబు మిగుల ధ – న్యముగఁ జేసితిని
అభిమతంబైన నీ – వాదియౌ పుత్ర
విభవంబుఁ గాంచి భూ – వినుతు లందితిని 390
నడిగిన వారికి – నడిగిన కోర్కి –
లిడి దేవబ్రుషుల కేఁ – దృప్తి చేసితిని
తీర్చి కొంటివి ఋణ – త్రితయంబుశరణి
నేర్చియేలితినెల్ల – నృపుల మీరితిని
నిన్నుఁ బట్టము గట్టి – నీవిల యేల
కన్నులు చల్లఁగాఁ – గనునందు గడవ
నేకోరికయు నేల? యిఁక మీఁద నాకు
నీకోర్కె సిద్ధించు – నెల్లింటి లోనఁ
గాని దుస్స్వప్నముల్ – గననయ్యె భూమి
భానురాహుగ్రహ – బలమేలెదనుచు 400
జ్యోతిష్కు లెచ్చరిం – చుచు నున్నవారి
భూతలమ్మున తార – ములు నక్షనులును
రాలుచు నున్నవి – రాజులకిదియె
పోలనివనవిందు – బుధులచేనెపుడు
జనుల మానసములు – చంచల తరము

లనఘ ! నామదియు – నేనరయఁగఁ జాల
యిప్పటి కిట్లున్న – దిఁక తామసింప
నెప్పటి కిటులౌనొ – యెఱుఁగంగ రాదు
నానెమ్మదికి చల – నము రాక మునుప
వూనుము పట్టంబు – పుష్యంబులోన 410
తామసం బుడిగి నీ – తాసమేతముగ
నేమర కుపవాస – మెల్లి కాపింపు
వ్రతనియంబుతో – వర దర్భశయన
రతుఁడవై యుండు మీ – రాత్రి నేమమున
శ్రేయోభివృద్ధులు – చేకూడు నెపుడు
పాయక వ్రాపించు – బహుళ విఘ్నములు
అట్టివి రాకుండ – నరయుదు రెట్టి
పట్టున నినుఁజేరి – పరిమార్తజనులు
తోడుతోడుత భర – తుఁడు రాక మునుపె
చూడఁగోరెద నీదు – శోభనంబేను 420
అయన మంచివాఁ – డందు పై నెపుడు
నీయందు నతనికి – నెయ్యంబుగలదు
ధీరాత్మకుఁడు జితేం – ద్రియుఁడు ధార్మికుఁడు
కారుణ్యశాలి ని – ష్కపటమానసుఁడు
యెట్టులైన మనుజుల – హృదయంబు దెలియ
దటుగాన జేపె నీ – కభిషేక మేను
కావింతు చనుమన్న – కరములు మొగిచి
యావేళ తనయింటి – కరిగి యవ్వెనక
దేవతలను గ్రహ – దేవతావళిని
భావింపుచును ధాతపరి – ధానయగుచు 430

తాలిచి మానంబు – తనమేలువార్త
యాలించి ముదమొందు – నట్టి కౌసల్య
యింటికి తా నపు – డేగి సుమిత్ర
పంటవలంతి వెం – బట్టి లక్ష్మణుఁడు
యీవార్త విని వచ్చి – యెల్ల వేలుపుల
భావంబులఁ దలంచి – ప్రార్థనల్ సేయు
వారలతోఁ గూడి వసి – యించుఁదల్లి
నారాఘవుఁడు చేరి – యలరుచుఁ బలికె.
"అమ్మ! మాతండ్రి రా – జ్యాభిషేకంబు
సమ్మతిఁగావింప – సమకట్టినన్ను 440
నుపవసింపుము సీత – యును నీవుననియె.
అపుడు వసిష్ఠుఁడు – లైనట్టి మునులు
మనప్రధానులు నిట్టి – మాటాడి నన్ను
పనిచిరి గాన తె – ల్వంగ వచ్చినాడ
శృంగార మొసరింపు – సీతను మాకు
మంగళాకార సం – పద లాచరింపు
తామసింపకు" మని – తనయుండు వల్క
నా మానవతి పర – మానందమంది
మున్ను తానోచు నో – ములు పండెననుచుఁ
గన్నులబాష్పాంబు – కణములు తొలక 450
"అన్న! చిరంజీవి – వై రాజ్యమెల్ల
మన్ననఁ బాలింపు – మనుజేశు కరుణఁ
బట్టాభిషేకవై – భవములు వొందు
మిట్టునన్మ్మిన వారి – నెల్లరఱింపు

నావగవారల – నడపుము కరుణ
బ్రోవు సుమిత్రకుఁ – బోరానివారి
జనియించితివి ప్రశ – స్తదినంబు నందు
మనసురా మెలఁగితి – మానవేంద్రునకు
సీతతో రాజ్య ల – క్ష్మ్మని నీవుఁగొంద
నాతపంబెల్ల పూ – ర్ణ ఫలంబుగాంచె'' 460
అనుచో వినీతుఁడై – యుండ నేయుండు
ననుఁగుదమ్ముని సుమి – త్రానందకరునిఁ
దనమేలు కార్యంబు – తనమేలుగాఁగ
మనసు లోనుంచు ల – క్ష్మ్మణుఁజూచి పలికె.
'' రావోయి సౌమిత్రి – రాజ్యపాలనము
నీవునేనుంగూడి – నిర్వహింపుదము
సతతంబు నాప్రాణ – సదృశుండవగుట
నతుల మహాలక్ష్మ్మి – లందుము నీవు
నారాజ్యభారంబు – నాశరీరంబు
ధీరశేఖర ! నీయ – ధీనంబు సుమ్ము '' 470
అనుచు తల్లులకు ప్రి – యంబులో మ్రొక్క
తనవెంట సీతయు – తమ్ముఁడురాఁగ
నిజగేహమునకేఁగి – నెమ్మి లక్ష్మ్మణుని
సుజని సన్మాన్యునిఁ – జూచి పొమ్మనుచు
గృహమున కనిచి నాఁ – డెల్ల సంతోష
మహితుండై యున్నచో – మనుజేశుఁడచట
రామాభిషేక సం – భ్రమ చిత్తుఁడగుచు
ప్రేమ వసిష్ఠునిఁ – బిలిపించి పలికె.

—: వసిష్ఠుఁడు రామునుపవాసముండుమని చెప్పుట :—

"మీరలు పరమ ధా – ర్మికుఁడైన యట్టి
శ్రీరామకీర్తి ల – క్ష్మీ వసుంధరలు
వరియించుటకు ను – పచారంబు జనక
ధరణీశ చంద్రుని – తనయతోఁగూడ
నుఁచి రండనుచు ని – యోగింప నతఁడు
కాంచనరథము పై – కదలి రాఘవుని
నగరిలో సావళ్లు – నాలుగు గడచి
తగినవారలు బోయి – తనరాకఁ దెలుప
వేగంబులో రఘు – వీరుఁడువచ్చి
సాగిలి మ్రొక్కి–నం – జాలదీవించి
యరదంబు డిగ్గి రా – మాన్వితుఁడగుచు
పరమసంయమి – పైఁడి పావలుదొడిగి
కొలువుకూటము – చేరి గురురత్నపీఠ
తలమున వసియించి – తానిట్టులనియె.
"మీతండ్రి నీయందు – మిక్కి–లికరుణ
చేత సామ్రాజ్యాభి – షిక్తునిఁజేయఁ
దలఁచినవాఁడు నీ – తాసమేతముగ
వలయును నీ వుప – వాసముండుటకు
నల నహుషుండు య – యాతినింబోలె
యిలకుఁ బట్టముగట్ట – నెంచె నిన్నతఁడు"
అని సమంత్రకముగా – నట్లుంచి యతని
యనుమతిఁ గదలి మ – హారథంబెక్కి–

వచ్చుచోఁ బురినెల్ల – వారువీథులను
పచ్చలతోరణ – ప్రకరములుగట్టి
చెఱకుఁగోలలు పోఁక – చెట్లును పండ్ల
యరటి ప్రాకులును వా – రావళింగట్టి
మేఱువు ల్కరుఁజులు – మిన్నంటు పువ్వు
దేరులు మేల్కట్టుఁ – దెరలు నమర్చి
కెలంకులఁ గలయఁ బె – క్కెంబు లెత్తించి
కలయంపి చల్లి శృం – గారించు జనుల
కోలాహలంబుచే – ఘోషించు జలధి
పోలికె రాఘవా – భ్యుదయంబు కొఱకు 510
రచితోత్సవంబైన – రాజమార్గమున
సుచిత్రుఁడగు వసి – ష్ఠుఁడు వచ్చి వచ్చి
రాజగేహము చేరి – రథ మొయ్య డిగ్గి
రాజన్న యంతఃపు – రము ప్రవేశింప
వరవిహంగముల – వారిజాతములఁ
గరమొప్పు చున్నట్టి – కాసార మసఁగ
జలజాననా సహ – స్రములచే మిగుల
పొలుపొంద నయ్యంతి – పురములోనున్న
నృపుఁజేరి గురునకు – నింద్రుఁడు వోలె
నపుడు ప్రత్యుత్థాన – మాచరింపంగ 520
నతఁడు దాను సమున్న – తాసనంబులను
జతగాఁగ వసియించు – జననాథుఁజూచి
"ఉర్వీశ! రాముని – యున్నెడ కేఁగి
యుర్వీతనూజతో – నుపవసింపంగ
నియమించి వచ్చితి – నిండు పట్టణము

జయమంగళములతో - నవరణమయ్యె
అంతియకాదు నేఁ - డాబాలవృద్ధ
మెంతయుఁ భూజనం - బిచ్చలో నలరి
యెప్పు డస్తాద్రి కి - నినుఁడేఁగు మాకు
నెప్పుడు దెలవాఱు - నెప్పుడు రాము 530
పట్టాభిషేక మై - భవము చూడంగఁ
బట్టాద "మని యున్కి - పరికింపఁ దగియె.
అనుమాటలకుఁ జాల - నలరి యమాత్యుని
ననిచి సింహంబు గు - హా ప్రవేశంబు
సేయు కైవడి నృప - సింహుండు మణిమ
యాయతమ్మగు శయ - నాగారమపుడు
చుక్కల జవరాండ్రు - చుట్టునుం గొలువ
చక్కని సంపూర్ణ - చంద్రుండు జేరు
సరణిమైఁజేరి య - చ్చట సుఖస్థితులఁ
బరమానురాగమై - భవములనుండె. 540

—: రామ పట్టాభిషేక ప్రయత్నము :—

సీతాసమేతుఁడై - శ్రీరామచంద్రుఁ
డాతరిసుస్నాతుం - డై హవిరన్న
భాజనంబొందల - పైధరియించి
రాజీవనయను నా - రాధించి యతఁడు
మది నలరంగ హో - మము చేసి కుశల
విదితమైనట్టి హ - విశ్శేషమెలమి
సేవించి రాముఁడా - సీతయు దాను
పావనంబువు దర్భ - పర్యంకసీమ

శౌరి సన్నిధియందు - శయనించి తెల్ల
వారు జామున నిద్ర - వదలి సమస్త
వందిమాగధ గీత - వాద్యముల్ వినుచు
వందితాలంకార - నైపుణి మెఱయ
నగరులోఁ దాను స్నా - నముచేసి మౌన
ముగ నుండి జపకర్మ - ములు నిర్వహించి
హరిఁబూజచేసి బ్రా - హ్మణులు పుణ్యాహ
పఠితుల్ గావింప - భటులు సేవింప
మురవ భేరీశంఖ - ముఖ్య వాద్యములఁ
బురమెల్ల దిమ్మని - బోరుకలంగ
జనములు తమతమ - సదనంబులందు
ననుపమ సంతోష - మనుభవింపఁగను
మహనీయ తరకాయ - మానవితాన
బహుతర స్తంభరం - భా స్తంభనాళి
కేళజక్రముక సం - కీర్ణోష్ణకాండ
పాళికాధ్వజ పటీ - పల్లవమకర
తోరణ కర్పూర - ధూమదిగ్గగన
నీరంధ్ర బహుచిత్ర - నిర్మితపట్ట
పటసముత్కర పరి - వ్రాప్తాంధకార
పటలాప కరణ దీ - పసహస్రమగుచు
రాజమార్గ మెసంగ - రాముండు మహికి
రాజయ్యె మనమెల్ల - బ్రదికితి మింక
మంచుచే మణుఁగు తా - మరవోలి మేన
మించిన ముదిమిచే - మేదినీ విభుఁడు
శాశ్వలేకిక బొంద - తలకెల్లయనుచు

మేలెంచి తనయుని - మీఁదటనుంచె
నెంతటి ధార్మికుం - డెంత పుణ్యాత్ముఁ
డెంతటి యుచితజ్ఞుఁ - డెంతధన్యుండు
తలఁచినాఁ డీమంచి - తలఁ పవ్విభుండు
కలకాలమును మనఁ - గావలెనింక
కన్నులు మనకెల్ల - గలిగిన ఫలము
లిన్నిసంతోషంబు - లీక్షింపఁ గలిగె 580
జానకీపతి సర్వ - సముఁడు భూజనుల
సూనులఁగా నెంచి - చూచి రక్షించు ''
అని ముదితార్ణవ - మట్లు ఘూషించు
జనపరంపరల వా - చా విశేషములు
కేకయరాజు కై - కేయికిం బ్రియము
చేకూర్ప నిచ్చిన - శ్రీధనంబైన

—: కైకకు మంథర దుర్బోధనము సేయుట :—

మందరవిని పైఁడి - మచ్చుపై నెక్క-
సుందరాలంకార - శోభితంబయిన
సాకేత నగరంబు - చందంబు చూచి
లోకోఁడు దా బయ - లు పడంగనీక 590
దుహితుని రామచం - ద్రుని దాదిఁ గాంచి
స్నేహంబు నటియించి - చిఱునవ్వుతోడ
'' అక్క-క్క- కౌసల్య - యవ్వారిగాఁగ
యెక్కుడుగా సొమ్ము - లెల్లవారలకు
నిచ్చుచున్నది - యేమి కారణము ?

పచ్చదోరణములఁ - బట్టణంబెల్ల
నిండెనేమిటికి ? దీ - నికి హేతువెఱిఁగి
యుండిన నెఱిఁగింపు - మొకమాట " యనిన
మొకమాట చేత రా - మునిదాదిచాలఁ
బెకలిమై సంతోష - వివశత్వయగుచు 600
తేపెపట్టంబు మా - శ్రీరామచంద్రుఁ
డీప్రొద్దు కుపవాస - మెల్లజనంబు
నెఱిఁగిన యర్థ మీ - వెఱుఁగవే నీకు
నెఱిఁగింప కున్న దే - యేలికసాని
మందరచూడుమా ! - మనపట్టణంబు
బృందారక పురంబు - పెన్నుద్ది యయ్యె
రామాభిషేక సం - భ్రమముచేవస్తు
సామగ్రి యొసంగెఁ గా - సల్య యందఱికి "
అనిన నోర్వఁగలేక - యూమేడడిగ్గి
కనలుచు మందర - కన్నీరుగాలఁ 610
బానుపు మీఁదటఁ - బవళించియున్న
మానినిం గేకయ - మనుజేశుపుత్రి
కై కేయి కడకేఁగి - గద్దదకంర
కాకుస్వరంబుతోఁ - గదిసియిట్లనియె.
" పట్టెమంచంబును - పఱుపు నామీఁద
పట్టుతలాడయు - పడకయుంగాని
యేమియు మనసులో - నెఱుఁగవు నీవు
తామసించిన నుప - ద్రవము నొందుదువు
యీకీడు నీపాలి - కేదైవమింక
రాకుండఁ జేయునో - రావమ్మ ! లేచి 620

దయవాఁడు నామీఁద - దశరథనృపతి
ప్రియులలో ననినీవు - పెద్దఱికములు
గరివించి పలుకఁగ - కాఁబోలు ననుచు
గురిచేసి నీమాట - కొనలకెక్కుదుము
హోళినదీ ప్రవా - హమునకు గ్రీష్మ
కాలంబువోలి చ - క్కని నీదు మేని
చెలువంబునకు హాని - చేకూఁడె నీదు
తలఁపును దైవయ - త్నమును వేఱయ్యె
చెప్పితి గతజల - సేతుబంధనము
చొప్పుగా కీఁకనిట్లు - చూచినంగలదె ? 630
మించెఁగార్యంబు న - మ్మిన వారి పుణ్య
మెంచుట గాక నీ - కెట్లున్నదేమి ?
అని కురుమాపుఁడై - నట్టి చెఱుంగు
తనమోముచేర్చు మం - దర వేగిరింప
నెలనవ్వు మోములో - నేల నీవింత ?
కలఁగెద వనుచు నా - కై కేయివలికె.
కన్నుగొనల జల - కణములు రాల
విన్నఁచాలు గన వగ - వెక్కి-యేడ్చెదవు
ఏమిగొఱంత యే - నేమంటి నిన్ను ?
నేమయ్యె నీకిట్టు - లేల పలెక్కదవు ? 640
చాలదో నీకిత - సాఖ్యంబు మందె
మేలంబుచే నేల - మించనాడెదవు ?
పోపోసి " యనిన నా - పూఁబొణిఁ జూచి
ఏవవుట్టంగనది - యిట్లని పలెక్క.
" నాకున్నైయింత వి - న్న దనంబుగలదె

నీకునై వగచెద - నిడువాలుఁగంటి!
యనరాని యట్టి భ - యంబు నీకీపుడు
జనియించె మదిలో వి - చారింపనైతి
రాజురాజ్యమునకు - రాముని ందెచ్చి
రాజుఁజేయఁగ విచా - రము చేసినాఁడు 650

ఆమాట విని యయో - ధ్యాపట్టణంబు
చే మెఱయంగ నై - సేయుటంజూచి
దిగులు చేనేమియుం - దెలియుక మేను
సగముగాఁగరఁగి వి - చారంబు చేత
నీకుహితంబుగా - నేఁగన్నయర్థ
మోకీరసల్లాప! - యుచ్చరించితీని
నీమేలుగీళ్లకు - నేలోను గాన
నీమాట మునుకల్ల - నెఱిఁగింపవలసె
రాజుల మర్మమె - ఱుంగ శక్యంబె?
రాజీవముఖి! నమ్మ - రాదు వారలను 660

మదిలోనఁ గపటంబు - మాటి మాటలను
చదరులం బ్రియములం - జాలఁబన్నుదురు
మంచిమాఁటల నీకు - మనవిచ్చి నటుల
వంచించి యిరు - జెవి వాకొనకుండ
ఆకడ కౌసల్య - కఖిలభాగ్యములు
నేకాంతమునఁబిల్చి - యిచ్చుచున్నాఁడు
మంచితనంబున - మామ వెన్వెంట
నంచెదనని యుపా - యంబు చింతించి
భరతునిం బొమ్మని - పనిచె మున్నుగను
ధరణీశులకుఁగల - దా? సమత్వంబు 670

రాముఁడ కంటక - రాజ్యంబుసేయఁ
గామించి పట్టంబు - గట్టుచున్నాఁడు
మగఁడని యెంచి న - మ్మఁగరాని యట్టి
పగవానితోఁ గూడి - పాయకున్నావు
పాముతోఁ చెలిమి ద - బ్బర వచ్చె నింక
యేమిసేయుదమమ్మ ? - యిగురాకుఁబోణి !
ఎఱిఁగియుండియు నీవు - పేక్షించితేని
భరతుండు నీవునా - పదలఁగొందుదురు
నిన్నును నన్నును - నీకుమారకుని
కన్నడసేయక - కాచిరక్షింప
మదిలోనఁనెయ్యది - మార్గమో చూచి
అదినడపించు కొ - మ్మ''ని పల్కుటయును.
సాంద్రవిలాసయూ - శారదసమయ
చంద్రరేఖయుఁబోలు - సకియ్నకైకేయి
దిగ్గునలేచి ధా - త్రేయిగాఁగింట
బిగ్గఁజేరిచి మేనఁ - బెట్టిన యట్టి
సొమ్మొల్లనొసఁగి మె - చ్చుల చేత ''దేవి
కొమ్మ నావీనుల - కును చల్లనయ్యె
శ్రీరామపట్టాభి - షేకవృత్తాంత
మీరీతి నాకు నీ - వెఱిఁగించు కతన
నింతకు మిక్కిలి - యేది సంతోష
మంతియ చాలు క - ల్పాంతంబుఁగాఁగ
రామచంద్రుండె చి - రంజీవి యగుచు
యీమహాసకలంబు - నేలఁగావలయు
ప్రాణనాథుఁడు దశ - రథుఁడు నాకెంత

నాణెంబుగూర్చి యా – నందంబు చేసె
భరతుండు శ్రీరామ – భద్రుండు నాకు
నరియందులో రాము – చంద్రుండు త్తముఁడు
కౌసల్యఁగడవ రా – ఘవుఁడు నాయందు
జేసు మిక్కిలి ప్రీతి – చెప్పెడిదేమి ? 700
యీపాటి సంతోష – మెందును లేదు
నాపాలికీ మాట – నాకుఁదెల్పితివి ?
యేమిగోరిన విత్తు – నెయ్యిదివరము ;
కామింపుమని " పల్కు – గైకేయి మాట
విని రాముపైఁగల – వెనకటి కినుకఁ
గనిపింప మందర – క్రమ్మరంబలికె.
" పడఁతి ! నీయవివేక – పారవశ్యమున
కడలేని దుఃఖ సా – గరములో మునిఁగి
గట్టిమనంబు తో – గన్నడ గుట్టు
వట్టుక కార్యం – బు పెరిగినవెనుక 710
సేయుఁ గార్యంబు నీ – సేతనుంగాక
యీయెడగతి గూడి – యీసొమ్ములెల్ల
పాఱంగవైచు నె – పంబు చేనాకు
భారంబుగాఁదీసి – బొమునుంజండి
పైవేయు కైవడి – పైబడవైవ
నీవిచ్చుటాయనో – నేను నీచేత
దీసుకొంటిని యని – తిరుంగంగ వైచి
నీసేతఁజూచిన – నిడువాలుఁగంటి !
వచ్చుచున్నది నవ్వ – వైరి (దా)యాది
చిచ్చునుంబెరుగుచోఁ – జింతింపవలదె ? 720

కడునీకుఁబగవాఁడు – కౌసల్యగన్న
కొడుకెందు సవతుల – కొడుకులకైన
సంపదల్‌చూచిన – సంతోషమొందు
చంపకగంధులు – జగతిపైఁగలరె?
భరతుండు రాజ్యంబు – పాలించె నేని
పరికింప రాముఁడా – పద నెల్లనొందు
రామచంద్రుండు ధ – రావరుఁడైన
యేమిగాఁగలవాఁడొ – యికభరతుండు!
అనుచిచారంబుచే – నంటి నీ మాట
మనభరతుండు తన – మర్యాదగాన 730
తగినవాఁడగుటనెం – తయు మున్నెఱింగి
సుగుణియై సమయంబు – చూచుక నీతి
మర్యాద చూచి రా – మవిభుండు తనదు
కార్యంబు కొఱకేమి – గావింపఁగలఁడొ
భరతుని ననుచు నీ – పట్టకై చాల
మఱిఁగుచున్నది నాదు – మది మదిరాక్షి
కొడుకు రాజ్యము సేయ – కోరికఁజూచు
పడఁతియా కౌసల్య – భాగ్య మెన్నుదునొ?
ఆసవతికి రాసి – వైయుండునీదు
వాసివోవుటకున్నై – వగలనొందుదునొ? 740
తొత్తుకిందటబడి – తొత్తులమైతి
మిత్తరి నని మమ్ము – నేవగింపుదుమొ?
నీకొడుకా రాము – నికి నూడిగములు
చేకొనిసేయుటల్ – చింతసేయుదుమొ?
సీత చెప్పిన పనుల్ – చేసి నీకొడ

లేతరిం బడుపాటు – నెన్నఁజాలుదుమొ?
యెందుకై వగచెద – నేనుందు " ననిన
మందరతోఁగైక – మఱియు నిట్లనియె.
" రాముఁడు సకలధ – ర్మజ్ఞుఁ డుత్తముఁడు
శ్రీమహితుఁడు గురు – శిక్షితాత్మకుఁడు
దయగలవాఁడు కృ – తజ్ఞుండు సత్య
నయవిశారదుఁడు దీ – నజనావనుండు
పరిశుద్ధుఁ డఖిలశో – భనగుణాన్వితుఁడు
ధరణీశునకు నగ్ర – తనయుఁ డార్యుండు
యీ పుణ్యనిధి యె ప – ట్టార్హుండు గాక
ఏ పట్టునఁ దలంపు – నితరుండు దగునె?
తమ్ములం బ్రజలను – తండ్రి కైవడిని
సమ్మతిఁ బాలించు – సకలసమ్మతుఁడు
యీమహోత్సవము నా – కిటు చూడఁగల్గె
నేమిటి కోర్వలే – కిటులాడనీకు
రాముఁడున్నన్నాళ్లు – రాజ్యంబు సేయ
నామోద భరతుఁడు – నవని బాలించు
రాముండు భరతుండు – రమణి యొక్కటియె
నామది కిటులాడ – నాయంబు గాదు
భరతునికై నట్టి – పట్టంబె సుమ్ము!
ధర యేలెనేని సీ – తాప్రాణవిభుఁడు
భ్రాతృవత్సలుఁడు చె – ప్పఁగ రాకుమిట్టి
ధాతువాదములకుఁ – దాళితి నిపుడు
తగు నాజ్ఞ సేయింపఁ – దగునిన్ను నితఁడు
తెగరామి చేకాచి – తినిపొమ్మనంగ

ఆ నంగనాచి యు - ష్ణాని వెచ్చనూర్చి
మానంగ లేక క్ర - మ్మఱినిట్టులనియె,
"అమ్మ! ధీరోదాత్త - వగుటచే నీవు
నెమ్మదిఁ దాఁచిన - నెమ్మదిఁ గలదె?
పొడలెడు చింతలోఁ - బొరలఁగఁ దలఁచి
యిది యకార్యముకార్య - మిదియన లేవు
రాముని తరవాత - రాజ్యమేలంగ
రాముని సుతులఁ క - ర్హంబగుగాక
భరతుఁడెవ్వఁడు? నీదు - పట్టి గాఁబట్టి
దరి లేని యట్టి చిం - తల నందవలసె 780
యీరాజ్య మిరువురు - నేలుదురనినఁ
బ్రారంభమదియు య - నర్థంబులకును
ఆది గాక జ్యేష్ఠుని - నభిషిక్తుఁ జేయ
మది నెన్నుదురు నీతి - మార్గకోవిదులు
నెన్నడు భరతుని - కిడుములం బడఁగ
నిన్నుఁ జూపెఁ దదీయ - నిటలాక్షరములు
యవనికిఁ గర్తయ్యె - యనఁద గానలసె
నవివేకకు జనించు - నట్టి దోషమున
హితముఁ దెల్పితి - నెఱుఁగక నీదు
కృతకర్మఫలము చేఁ - గీడొందవలసె 790
సవతి మేలున కింత - సహియించివచ్చు
నవమానములకు లో - నైన మాకేమి
నీమెచ్చులునుఁ జాలు - నీవాజ్ఞ సేయ
కీమేరఁ దాళుట - లేలాభమయ్యె?
రాముఁ డకంటక - రాజ్యంబు సేయు

శ్రీమాన్యుఁడై యేను - చెప్పిన బుద్ధి
భరతుండు కానల - పాలైనఁ గాని
తెఱఁగైన వెనకఁ జిం - తింపు మింతయును
కడనున్న సుతులనుఁ - గడవ చెంగటను
కడవాఁడు రేవ - గల్గాఁ గాచియున్న
చనవరి యగు వాఁడు - జనపాలకులకు
మునుపుగా నీవె రా - ముని యదృష్టమున
మన కర్మమున మేన - మామ యింటికినిఁ
బనిచి తీవెఱుఁగక - భరతునిఁ బిలిచి
ములుతీగె ఫలవృక్ష - మునుఁ గూడినట్ల
యలరి రన్యోన్య స - మాశ్రయంబులను
రామలక్ష్మణులు వో - రంతులువారి
కేమరలనుఁ బొంద - వెలమి చెల్మిలను
అశ్వినీ దేవత - లనఁగ వీరెపుడు
శాశ్వతులగుదురు - సౌమిత్రి కెందు
కొదవ రానీఁడు ని - ఘ్రప్రవహుండు
మదినెన్న భరతుని - మనసీఁడు గాక
నీకుమారునిఁ గూడి - నిజము శత్రుఘ్నుఁ
డేకీడు నొందునో - యెఱుఁగంగరాదు
సందియంబేల ? యి - చ్చటికి రానీక
యందున్న భరతుని - నడవుల కనుపు
రాముఁ డీతఁ డని - రాక యమ్మునుపె
నామాట చెవిజేర్పు - నారీలలామ !
భరతుఁ డీరాజ్యంబు - పాలించెనేని
పరికింప రాముని - ప్రభవాఁ డతండె

అమ్మోద నొక రాముఁ – డన నేల కినిసి
యేమి సేయఁగవచ్చు – నెవ్వరిచేత ?
సింగంబునకు వెఱ – చిన మత్తగజము
సంగతి భరతుండు – జానకీరమణుఁ
చేతఁ జిక్కక మున్న – సింహాసనంబు
తోతే బనిచి భర – తుని కొప్పగింపు
కాతేని భరతునిఁ – గాచి రక్షింప
నేది మార్గాంతరం – బెన్నుము మదిని
వెనకకు నీచేత – వెతలచేఁ జివికి
కనుపెట్టుకొనిన యా – కౌసల్య యెపుడు 830
నాపగ దీర్ఘక – యాపంగ లేదు.
కోపంబు నీకు – నీకొడుకునీకిపుడ
అనవధికంబైన – యవధి రాకున్న
మునుపుగా వనవాస – మున రాము నునుప
మన భరతునకు భూ – మండలంబెల్ల
ననుపుగాఁ జేకూడ – యత్నంబు చేసి
సవతులలో నీదు – సవతు లేనట్టి
యవిరళ సంతోష – మందుమూ''వనిన
కలగినమది నర – గడియ మాత్రంబు
తలపోసి చూచి యు – త్తమశుంగమునుఁ 840
గ్రక్కున మరలించు – గతి నెమ్మనంబు
చక్కని జాడగాఁ – జనసీక త్రిప్పి
'' మేలుమందర ! సత్య – మే నీవు వలుకు
మేలెఱుఁగక నిన్ను – మించనాడితిని
రామునిఁ బనుతు ని – రణ్యభూములకుఁ

గామించి పట్టంబు - గట్టుదు భరతు
మావాఁ కెల్ల నె - మ్మదిని సంతోష
మావ హిల్లఁగఁజేతు - నదియెంత తనకు
నిందు య్యది జాడ - యెఱిఁగి యుండినను
మంథర! యెఱిఁగించు - మా" యంచుఁబలుక 850
"నోయమ్మ! మఱచితి - వా! నీవు లేక
నాయాత్మ పరిశోధ - నంబు గాంచెదవో!
యెటులైన నేమి యే - నెఱిఁగిన యర్థ
మిటులంచుఁబలుకనీ - యిచ్చ యామిఁద"
అని మటిమటియుఁ న - య్యతివ వేఁడంగ
దన పూన్కి చెల్లింప - దాసి యిట్లనియె.
"మును దండకారణ్య - మున వైజయంత
మను పట్టణంబులో - నమరు మాయావి
దానవపతి తిమి - ధ్వజుఁడు పెంపొందు
వాని మిఁదికి బల - వైరి దండెత్తి 860
పోరాడి తనచేత - బాలియింపఁగాక
వీరుని దశరథ - విభుఁడోడువిలువ
యీరాజు వెనువెంట - నేఁగవే నాఁడు
దారుణంబైన యు - ద్ధమి చూడవేఁడి
దేవతావళిఁ గూడి - తిమికేతు నాఁగి
యీవసుధాధీశుఁ - డెదిరి పోరాడ
జగడించు దానవ - శస్త్రభూతములఁ
బొగరెల్లఁ జెడి గాయ - ముల రాత్రులెల్ల
పాశ్చెముల్ చేరిన - ప్రజలను దనుజు
లాలోన వధియించి - యటపోవుచుండ 870

కోపించి దశరథ - క్ష్మోణీశ్వరుండు
చాపంబుఁ గైకొని - శరపరంపరల
దానవేంద్రునితోడ - తలపడి పోరి
వాని వేటునఁ బెంపు - వడలి మూర్ఛిల్లి
యరదంబుపై వ్రాల - నప్పుడు తేరు
మఱలించి నీవు క్ర - మ్మర సేదఁదేర్చి
మెచ్చి యప్పుడు నీకు - మేదినీనాథుఁ
డిచ్చెఁ దా నొక వరం - బిటు లెచ్చరిల్లి
కమ్మరనె సనియె - కలన సారథియు
సామ్మసిల్లిన నీవు - సూత్రకృత్యంబుఁ
గావించి విభు తేరు - గడపుచు మదికి
నీవ చేవలు మెర - యించిన మెచ్చి
అపుడొక్క వరమిచ్చి - యడుగుమీ వనిన
నిపుడేల నడిగెద - నెపుడైన ననుట
మఱచితి వేమొ - మరుతురె యేను
మఱువలే దది యభి - మతము నీకిపుడు
ఆ వరంబులు రెండు - నడిగి రాఘవుని
కావరం బడఁగించి - కానల నుంచి
భరతునిఁ గట్టించు - పట్టంబు నీకు
పరిణామ మొందుము - పలికినపలుకు

తప్పఁడెన్నఁడు మన - దశరథనృపతి
యెప్పుడు నీయెడ - హితుఁడైన వాఁడు
అలక యింటికిఁ బోయి - యవ శయనించి
పలుకకయుండును - పతి వచ్చినపుడు
మచ్చికఁ దాపండు - మనసెందు నీకు

చిచ్చైనఁజొచ్చును – చెప్పితివేనీ
యడిగిన దోఁ బ్రాణ – మైన నీకిచ్చు
నెడసేయఁగా నేరఁ – డెదురాడవెఱచు
నీచక్కఁదనము ను – నీ విలాసములు
నోచెలి ! యెఱుఁగ లే – కున్నావు గాక 900
ఏమిచెప్పినఁ జేయఁ – డే సొమ్మ్మలైన
కామించి యీవచ్చుఁ – గైకోకుమీవు
చలపట్టి యీరెండు – సంకల్పములును
వెలుతులుఁ దీఱక – విభుఁ జేరఁబోకు
అటులైన శుభముల – నందుదువీవు
ఘటియించు రాజ్యభో – గము భరతునకు
భరతుండు దొరయైన – బంధు లహితులఁ
బరివారములఁ జేరఁ – బట్టిరక్షించు
లాలనరూఢ మూ – లంబుగా నవని
పాలించు మితికట్టు – పదునాలుగేండ్లు 910
ఆపయి వచ్చియే – మనువాఁడు రాముఁ
డాపదలనుఁ బొంది – యడవిపాలైన
మజులనేరఁడు పీఱు – మాత్రంబులేక
గరఁగిపోవును దిన – క్రమములచేత
నంత నకంటక – మైన రాజ్యమున
సంతోషమున నుండఁ – జాలునీ సుతుఁడు
వెఱవకే వరములు – వేఁడుము నీవు
మఱువకు '' మనిపల్కి – మందరబుద్ధి
చెవినాని దాని నీ – క్షించి దుర్బుద్ధి
నవశోత్కయై కైక – యతనూజ వలికెఁ. 920

"నీకు నింతబుద్ధి - నిర్వాహకంబు
చేకూడి యునికి నా - చిత్తంబులోన
నెఱుఁగ కేమంటినో - యింకనామాట
మఱువు మీమదిలోన - మందర నీవు
సరిలేదు నీకు కు - బ్జలలోన నెందు
పరమ హితంబు నీ - పలికినమాట
మనరాజు హృదయ మ - ర్మమెఱుంగవైతి
వినసీక నడపిన - వృత్తాంతమెల్ల
కుబ్జలు వక్రలు - క్రూరలుగాని
యబ్జాస్య యనుకూల - లగువారు గలరె? 930
పవనాహతిని వ్రాలు - పద్మంబురీతి
నవనంద్యమై చాల - యలరునీ మొగము
మొనచూపె యుభయ - దోర్మూల కూలములఁ
జెనకునీ పెనుబోర - శింగారమునకుఁ
గృశియించి కాఁపి మి - క్కిలి కొంచమగుచు
శశిముఖ! నీకొను - సన్నమైయుండె
పొడుపాటి కాళ్లు సొం - పుగ వెళ్ళపైన
యడుగులతో నీవు - హంసంబురీతి
కటిఁబట్టుపుట్టంబు - గట్టి మేఖలయుఁ
గటక ముల్మెఱయ నా - కడకునేతెర 940
రతిమన్మథుల జయా - రంభ యాత్రలకు
జతగూర్చు తమ కుల - చందంబు మెఱయ
మూపురంబు నురంబు - మురవునుం జూచి
చూపులు మదికిమె - చ్చుల నామతించ
అలవడితివి శంబ - రాసురముఖులఁ

బలుమాయలకు మెచ్చఁ – బరగు నీమహిమ
నీవుననన్ను భజించు – నియమంబుతోడ
నీవంటి కుబ్జలు – నిన్నుసేవించి
రాఁజేతు నీమూపు – రమునరో వింత
గాఁజేసి యనుతు బం – గారంపుఁదొడవు 950
వో రచన్నుల తోడ – నొప్పు నీయురము
బోర మీఁదటి కిత్తు – బురుసారుమాలు
కుఱుచయై మూపులఁ – గుడుకిలియన్న
యఱుతకు నేనిత్తు – నర్థహారంబు
తాళితి నను తప్పు – దాలిన నీదు
తాలిమికై బిల్ల – తాళి యిచ్చెదను"
అని వెలిసై పావ – కార్చియుంబోలి
తనరుమేలిమికెంపు – తాపితా పరపు
మీఁదట వసియించు – మృగశాబనేత్రి
తోఁదత్తరించి యా – దుర్భాతి వలికె 960
" అమ్మ ! గజస్నాన – మటుగాకనీదు
నెమ్మది నాబుద్ధి – నిలిపితివేని
కోపగృహంబున – కనుబోయియుండు
మీపూన్కి చెల్లింప – కేమర వలదు "
అని తోడుకొని పోయి – యాయింటిలోన
నునిచి తా నవ్వల – నొదిగి యున్నంత
సుదతియై భోగపు – సొమ్ములన్నియును
వదలించి మాసిన – వలువ ధరించి
దాసి చెప్పినయట్ల – తలపట్టువెట్టి
పాసన కట్టు బ – ల్పడిఁ గట్టిచుట్టు 970

నుడిగింపు విరిఁబోఁడు – లొక్కొక్కమూల
నడఁగి యుండఁగఁ గను – లందు బాష్పములు
ధారలుఁ గాఁగ మం – దరఁ జేరఁబిలిచి
"ఓరామ! నామాట – యొకటి యూలింపు
భరతునిఁ గట్టుదు – పట్టంబు రాముఁ
దఱుముదు ఘోర కాం – తారవీథులకు
నీపూన్కి దప్పిన – వీఱిఁంచినీవె
భూపాలుతోడఁ దె – ల్పుము తనతెఱఁగు
కడమ యేటికి యేడు – గడ రాముఁబిలిచి
యడవులకును జను – మనకనేమాన 980
నీదుమాటలు నాటి – నిండునాఁడెంద
మీఁదుచున్నది చాల – నిను మున్నిట
యిదియ కాకున్నచో – నేల? యీతుచ్చ
పదవులు చలవట్టి – ప్రతిన చెల్లింతు
కానిమ్మనుచు తన – కరభంబుచేత
మానిని యురముఁ బ – ల్మారుఁ దాటించి
ముసుఁగు వెట్టుక కాసు – మొగులులోఁదగులు
లసమాన చంద్రక – ళా విలాసమున
మందరా వ్యాపాద – మాయానులాప
నిందితవిషదిగ్ధ – నిశితాస్త్రహతిని 990
మేదినిఁ బవళించి – మిగుల రోషంబు
పాదుకొనంగ ని – బ్బరపుటూర్పులను
బుసకొట్టుచున్నట్టి – భోగిని యనఁగ
నసురుసురుగుచును – నవనిపైఁబడిన

కిన్నర రమణి పో - లెక్కను చుక్కలురివి
మిన్నుదోఁచిన మాడ్కి - మెరవడుల్ సడలి
కదలక మెదలక - కన్నులుమూసి
యెదనుబ్బు మందర - నింటికిబనిచి
యెదురులు చూచుచు - నిగురాకుఁబోణి
మది దశరథు రాక - మతియించునంత.

—: దశరథుఁడు కైకేయిని చూడవచ్చుట :—

అప్పుడా దశరథుం - డాత్మవర్తనము
చెప్పి సుమంత వ - సిష్ఠులు వనుప
తనదు సంతోష మెం - తయును కైకేయి
వినకున్న దనుచు న - వ్వెలఁదితోఁ దెలుప
వచ్చికైకేయి ని - వాస మొక్కరుఁడు
చొచ్చినలిక్కులుం - జూచుచురాఁగ
" నెక్కడ నున్నాఁవో - యెదురేగవమ్మ !
అక్కక్క ! మనయింటి - కదె రాజువచ్చె "
ననుచు నెచ్చెలు లాడు - నడినేర్చి పలుకు
కనక పంజరకీర - కథనముల్ వినుచు
" అజకుమారక ! భాస్క - రాన్వయజలధి
రజనీకర ! సమస్త - రాజమూర్ధన్య !
దానదీక్షాధురం - ధర ! నైరిరాజ
మాన నీరాకర - మధన కృపాణ !
సత్యవాక్యప్రతి - ష్ఠా సంప్రదాయ
అత్యంత నియత - ధర్మాచార నిపుణ !

దశరథేశ్వర! యవ - ధార " నుపద్య
కులమహా శాఖికా - కులముఁ గన్గొనుచుఁ
బువ్వుల చప్పరం - బులనాడు తేటి
జవ్వనుల వినోద - సంగీతమునకుఁ 1020
జక్కఁగానట్లులు - చూచు కేకినులఁ
జొక్కుటూటలకు మె - చ్చులనుఁ దేలుచును
కదియు హంసములుండి - కడదాఁటునపుడు
కదలు నుయ్యాల బం - గరు సరిపెణల
సకినలు వలుక ప - జ్జల దూరిపట్టు
బకదారి సరములు - బాలి మేగోనుచు
సుదపని హరువులం - జూపట్టి మదన
కదనంబులకు రంజి - కములై నమట్టి
సతులకుం బ్రాల్మాలు - సంయమీశ్వరుల
ప్రతిమలు బతిచూలు - బాగువీక్షించి 1030
నాటకశాలలు - నగరంగములును
దాఁటి సింహాస నాం - తరములుగడచి
కేళికావనములఁ - గెలఁకుల చంద్ర
శాలికావళి మీఁతి - చలువరా జగతి
జగతు లాలోకించి - జలజాకరముల
మొగడ తమ్ముల చక్ర - ములఁ దేటిచూచి
నవరత్న భాసమా - నంబయిన పెండ్లి
చవికెగన్గొని చెంత - సౌవర్ణచిత్ర
భాసమానంబైన - పడకిల్లు చేరి
దాసీసహస్రము - త్తలముతో నొదుగఁ 1040

గంచుకి వామన - గణ కుబ్జనికర
మంచెలం దగిన ప్ర - యత్నముల్ నడప
మొగ మొగమ్ములు చూచి - ముసగసలాడు
మగువలం గనుచుఁ దా - మర సారిరేఖ
పాయ నాకాశంబు - పగిదిఁగై కేయి
బాయు నయ్యలివేణి - పానుపుచేరి
మదిఁజాలఁగలఁగి "రా - మామణిఁగాన
మదియేమొ" యనుచుఁ గా - మాతురుండగుచు
నేవచ్చు నపుడు తా - నెదురుగావచ్చి
తావి పన్నీటఁ బా - దంబులు గడిగి 1059
బాటల సుమసార - భంబులుచల్లు
నీటుఁబయ్యదను నా - నెమ్మోము చెమట
వారించి చిగురాకు - వంటికెంగేలు
గారాము మీఱంగఁ - గైలాగొసంగి
పానుపు పైనుంచి - బడలిక దీఱి
జీనితావి సురంటి - చేనొయ్య విసరి
యనురాగ మొందించి - ' నక్కటా ! ఏమి
పనికినోకాన మీ - పడకింటిలోన "
ననిజాలిఁ బొంది మ - హారాజు చాల
వనరుచు హెగ్గడి - వనితనుంజూచి 1060
" కైకయెక్కడఁ బోయె ? - కానమువేగ
వాకొను " మనిన నవ్వ - సువిభుంజూచి
" అయ్య కోపగృహంబు - నందు ధరిత్రి
బయ్యదముసుఁగిడి - పవళించె నిపుడు.
యేమినిమిత్తమో - యెఱుఁగ లేమనిన

నామాన వాధీశుఁ – డచ్చటికేఁగి
మూలంబు దెగఁగోయ – మొనసిధరిత్రి
వ్రాలినమల్లికా – వల్లిక యనఁగ
నవనవంబుగ విమా – నమునందుజారి
యవనిపై బడు కిన్న – రాంగనరీతి 1070
నవనిఁ జూడంగవచ్చి – యలసి తానచట
బవళించు దేవతా – భామిని కరణి
మహనీయ్య మధుపాన – మదమత్తయగుచు
మహివ్రాలు నచ్చర – మగువ చందమున
జవతురంగమ రతి – శ్రాంతిచే నలఁగి
రవణంబు దొఱఁగు తు – రంగికై వడిని
తడయక సింహనా – దము చెవిసోఁకి
కడుభీతి నోడిన – కరణిన్నెఖదినిఁ
దలకొన్న యూర్తిచే – తనువేఁటకాని
వలకుఁజిక్కినలేడి – వలెనిలమీఁద 1080
నత్తమిల్లిన కేక – యాత్మజుఁజూచి
మత్తేభగమనుఁడ – మ్మనుజ నాయకుఁడు
చెంగటి కొయ్యన – చేరి యారమణి
యంగంబుపైఁ దన – హస్తంబువైచి
యిలమీఁద వసియించి – హితమధురోక్తి
లలనడ దశరథుఁ – డప్పు డిట్లనియె.
" ఓరమణీమణి ! – యుర్వీపై నేమి
కారణంబున నిట్టి – గతి శయించితివి?
యీతరినీయల్క – కేమి గారణము ?
హేతువెయ్యది వంత – నింతచింతిల్ల ! 1090

నెవ్వాడు నీతోడ - నెదురాడి నిటుల
నెవ్వగ చేసిరి - నీకు నెవ్వాడు ?
యేనుండి నీకేల - నిట్టి విచార ?
మే నెపం బెంచి న - న్నిటుల నొంచెదవు ?
సుందరి భూతంబు - సోఁకెనోనిన్ను
మందులిప్పింతు నా - మయ వికారంబొ
మగువ రప్పింతునో - మంత్రవాదులను
వగపేల పిలుతునో - వైద్యులనిటకు
నీకేమివలెనన్న - నేనొనగూర్తు
నాకడఁదొలఁగింతు - నప్రియార్థములు 1100
దండింపదగు వారిఁ - దాళికాచెదను
దండనీయులఁజేతు - తగనివారలను
బీదఁజేపట్టి కు - బేరుఁగావింతు
పేదనుఁజేయుదు - పృథివీశునైన
నేను నావాడునీ - యిలయును నీదు
పూనికయట్టట్ల - పొందువారలము
తలఁచినయర్థమం - తయు సమకూర్తు
వలసి కోరినవట్టి - వస్తువులిత్తు
నీమీఁది నాప్రేమ - నెనరుమోహంబు
నోమానిని ! యెఱింగి - యును చింతయేల ? 1110
అనుమానములుమాని - యడిగెద నాదు
జనకుఁడు సుకృతంబు - సాక్షులుగాఁగ
భానుని రథమెంత - పర్యంతమవని
మానిని ! చుట్టు నమ్మ - ధ్యోర్వియెల్ల
గరిమనేలుదు నేను - గాంధార సిందు

కురు కోసలావంతి - ఘూర్జర మగధ
సౌరాష్ట్ర సౌవీర - శకమహీవిభుల
గారవింపుచు నరి - గాపులుగాన
అట్టివారలుడాఁచి - నట్టియర్థములు
నెట్టుకావలెనన్న - నీకు నర్పింతుఁ 1120
గన్నిడునీకేల ! - కలవాణి లేచి
నన్నుఁజూడుము నీకు - నహులెవ్వరైన
కించుఁదనంబుతో - కీడుసేసినను
మంచుబో విరియించు - మార్తాండురీతి
తగునాజ్ఞచేసి ఖే - దము వాయఁజేతు
నగుమోముచూపు మ - ననమునుం గేల ?
కరుణింపు " మను మాట - కై కేయి మదిని
బరికించి నిష్ఠుర - భంగినిట్లనియె.
" పగవాఁడనాకునే - పట్టున లేకు
తెగి యవమాన మొం - దింప రెవ్వరును 1130
అలుకకుం గారణం - బడిగితి గానఁ
దెలపక తీరదు - తెల్లంబుఁగాఁగ
నీవుసేయు ప్రతిజ్ఞ - నిజముగాఁబూని
కావించుమాట - నిక్కంబగునేని
మటికాని నీతోడ - మాటాడ " ననిన
మెఱమెఱల్ దీరియా - మృగనేత్రిఁజూచి
నగుమోముతోడ మ - నంబు రంజిల్ల
మగువ నెమ్మోముఁ దా - మరమీఁదఁ జెదరు
కురులు వేనలితోడఁ - గూడఁగా దువ్వి
కుఱుఁబైటచెఱఁగుగ్ర - క్కునఁ బాయఁద్రోచి 1140

కరముకరంబుతోఁ – గదియుంచి యెత్తి
యరవిందలోచన – నాసీనఁజేసి
"నీకన్నఁబ్రియురాలు – నిక్కంబుగాఁగ
నాకు రాముని మించి – న ప్రియుండు లేఁడు
యీయర్థమెఱిఁగియు – నెఱుఁగనియటుల
నోయిందుబింబాస్య! – యుచితమే పలుకఁ!
నిమిషంబునేఁబాయ – నేరనిప్రాణ
సముఁడైన మారామ – చంద్రుని యాన
కోరికె యిపుడె వా – కొను మిట్టులనుచు
కోరినయపుడె నీ – కు నొసంగువాఁడ 1150
యితరులొ పుత్రుల – నింతులు మేను
హితులు సామ్రాజ్యంబు – నింతయు నాకు
నేటికిశ్రీరాము – నెనసి యుండుటకు
సాటియె యట్టి కా – ల్యకుమారు
సైనానవెట్టి త – ప్పను నీదుచెలువు
మానవతీమణి! – మదిఁగానలేవు
ఆబలంబు సహాయ – మైయుండనీకు
నోబాల! సంశయం – బొకటేల? నీకు
నడుగుమీవన" మం – దరాదేశ మాత్మ
బెడరింప శమనునిఁ – బిలిచిన రీతి 1160
అనరానిమాట కా –మాతుఱుండైన
మనుజేశుఁ జూచియ – మ్మగువ యిట్లనియె.

—: కైకేయి దశరథుని వరము లడుగుట :—

"సత్యసంధుఁడు కీర్తి – శాలి ధార్మికుఁడు
నిత్యదానవినోది – నేఁడు మారాజు

పలికిన పలుకులు - పన్నగ యక్ష
నలినాప్తదేవదా - నవ సిద్ధ ఖచర
చారణతారకా - చంద్ర కింపురుష
ధారుణిగగనభూ - త వ్రాతమెల్ల
వినుఁడు మీరలె సాక్షి - వెనక నీరాజు
మననుఁగ్రమ్మఱిన ధ - ర్మముఁదప్పవలదు 1170
అడిగెద భూపాల - యాదికాలమున
వడినొసంగితి రెండు - వరములు నాకు
నావరద్వయము నే - నప్పు నిల్పితిని
కావలసినవేళఁగై - కొందు ననుచు
నిక్షేపములుగాఁగ - నీ యెడనున్న
అక్షయవరము లే - నడుగుటఁదగఁదె
నరనాథ! దేవదా - నవసంగరమున
నరదంబు నడపించు - నప్పు డిచ్చినావు
కలదులేదోచూచి - కలిగినమదినిఁ
దలఁచుక యిమ్మ" న్న - దశరథవిభుఁడు 1180
కపటాత్ముఁడగు వేట - కాఁడుకాఱడవి
నిపుణుఁడై మృగము పూ - నికెనెఱింగింప
యాసద్దు విని మృగం - బని చేరితగిలి
మోసమొందిన మృగ - మునుఁబోలి యతఁడు
తనవరంబును వలఁ - దగులుట చూచి
కనికరంబేది కే - కయరాజ తనయ
మఱియు నిట్లనియె "నీ - మాటసత్యముగ
మఱువకయిచ్చిన - మననిత్తునీకు

యీకొన్నచోఁబ్రాణ - మిచ్చెదఁగాక
గైకయు నేర్చునా - కల్లలాడంగ
నీవె సూచెదవు వూ - నిన మాటదెలిపి
యావలనెట్లైన - నదియె సమ్మతము
రామాభిషేక కా - రణమైన వస్తు
సామగ్రి యిట్లుండ - సరగున నేఁడు
భరతునిఁ బిలిపించి - పట్టంబు గట్టి
గరిమతోయువరాజుఁ - గావించు టాకటి
రామునిఁబిలిచి య - రణ్య భూములకు
వేమానివర్యుల - వేషంబుఁదాల్చి
యేనుచూచుచు - నుండ నిప్పు డయోధ్య
లోననుండఁగ నిక - లోకులు నగఁగ
పనుపుట యొక్కటి - పార్థివ! నీవు
తనకిచ్చు వరములు - తప్పరాదింక
శీలంబు యశము ర - క్షింపు మేనుఱక
చాల నిల్కడ సత్య - సంధుండ వగుము
సత్యంబు పరలోక - సాధకంబగుట
ప్రత్యయలీలగాఁ - బలుకవే శ్రుతులు
''యిచ్చెద ననుము వా - యెత్తక బేలు
పుచ్చెదనన మోస - పోవునె కైక''

—: కైకమాటలకు దశరథుఁడు శోకించుట :—

యనుమాటలకు కాఁచి - నట్టిశూలముల
తనదు వీనులునాఁటఁ - దపియించు నటుల

భ్రమసితినొక్కొ? స్వ - ప్నంబుఁగాంచితినొ?
అమలినాత్మీయ్య మ - హాభోగహేతు
నానాపదార్థవి - నాశమో? యేమి
గానున్నది యో యని - కళవళంబొంది
చిత్తంబు మఱుచి మూ - ర్ఛిలి యంతఁదెలిసి
తత్తరింపుచుఁ దెల్విఁ - దప్పిభ్రమాన్వడుచు
బెబ్బులింగని చాల - భీతి చేఁబఱచి
యుబ్బలింబడి మృగ - మున్న చందమున
వాకట్టువడు మహో - వ్యాళంబు రీతి
ప్రాకటనిశ్వాస - భంగిరోదుచును 1220
తా నచేతనుఁడయి - ధరణిపై వ్రాల
ధీనుఁడై యేమియుఁ - దెలియంగ లేక
కనలుచుఁగోపించి - కన్నులకెంపు
జనియింపఁ దనదైన - జన్మంబు రోసి
సేకరించుకొని దా - క్షీణ్యంబు లేని
యాకైకపై నల్గి - యపనీశుఁడనియె.
"ఏము రాముఁడు నీకు - నెగ్గైనకార్య
మేమిచేసితి మిట్లు - లేల వానిషము
చినుకుచు వంశనా - శినినైతి నీవు
వనిత రామునిఁజూచి - వనితలంబునకుఁ 1230
బొమ్మను తలఁపెట్లు - వొడమ విషంబు
గ్రుమ్మరింపుచు భ్రాఁచు - కొదమయుంబోలి
యున్న నిన్నెఱుఁగక - నుంచితి నమ్మి
యిన్నాళ్లు సతివని - యింటిలోపలను
కౌసల్యమారుగాఁ - గను నిన్నురాముఁ

డీసెఱుంగఁడు తమ్ము - లెడనొక్కనాఁడు
సరలలోకహిత ప్ర - చారు నానుతుని
నకట! యేకొఱఁత సే - యంగ నిట్టులంటి
సతులసు సుతుల రా - జ్యమునైన విడుతు
సతిన! వేఁడిననిత్తు - ప్రాణంబులైన 1240
రామునిఁబాయనే - రను లోకమెల్ల
సేమంబు రవిలేక - చెంద నేర్చినను
జలములులేకయు - సస్యంబు లురికె
బలువైన పంటలు - పండనేర్చినను
కమలాక్షి! శ్రీరాముఁ - గానకయున్న
నిమిషంబుప్రాణంబు - నిలువ నేరుతునె?
నానాఁట నీయెడ - నడచు రాఘవుని
మానితహితగుణ - మర్యాదలెల్ల
నాతోడఁదెల్పు దా - నవు నీవు పరమ
పాతకహేతు దు - ర్భాషలాడుదువె? 2250
భరతుఁ డొల్లని వాఁడె - భామిని! నాకు
ధరణికి రాముఁ గ - ర్తనుఁ జేసినపుడె
యతని మేలున కెట్టి - యహితంబుఁ దలఁప
మతియింపకుము నన్ను - మన్నింపు మీవు
వూని శావింపు మి - ప్పుడు నాదు ప్రాణ
దానంబు నీదు పా - దముల ప్రాలెదను
అక్కటా! యీ పిశా - చావేశబుద్ధి
ప్రక్కన నీకు నె - క్కడ నుండివచ్చె?
రాజీవనయన! మా - రఘువంశమునకు
నీజాడ యపకీర్తి - యేనాఁడు రాదు 1260

అహిత మెన్నఁడునుఁ జే - యవు నాకు నీవు
విహితమె యీమాట - వినరాదు నాకు
నడవుల కేనెట్టు - లంపుదు రాముఁ
బడఁతి రాముఁడు నీకు - భరతుండు వేఱె?
నగరిలో నున్న క - న్యల నొక్కరైన
మగువ రాముని కెగ్గు - మదిఁ దలంపుదురె?
ఎంచిరే యపవాద - మెవ్వారలైన
మంచివాఁడను నట్టి - మాటయే కాక
గురుల శుశ్రూషచే - ధోదండవిద్య
నరిన్యపాలకుల మ - హాప్రదానముల 1270
దీనుల మనల భ - క్తినిఁ దనియించు
వానికిఁ గీడాడ - వలదెట్టి యెడల
దమము సత్యమును కృ - తజ్ఞత నేర్పు
శమము సహింసయు - శౌర్యంబు మొదలు
నానాగుణముల ను - న్నతుఁడు కౌసల్య
సూనుండు గాన నె - చ్చో నాకు నతఁడె
గతిగాక వేఱొండు - గతిలేదు నాకు
నెతలెల్ల మాన్చి చే - విడక రక్షింపు
రాముని కీవ శ - రణ్యనై నాదు
సేమంబు వదలక - చేపట్టు మమ్ము 1280
యేమి కావలసిన - నిత్తుఁ గట్టెదుర
రాము నుండగ నిమ్ము - రాజీవనయన!"
అని పల్కు దశరథు - నదలించి కైక
యనుకంప లేక యి - ట్లని పల్కెనపుడు.
"అనఘ! నావలన దే - వాసురయుద్ధ

మున నీవు బ్రతికి యొ - ప్పునె కల్లలాడ?
మనువంశనృపులు ప్రా - మాణికు లట్టి
యనఘుల కపకీ ర్తి - యయ్యె నీకతన
పాప మసత్యంబు - పావనాన్వయముఁ
బ్రాపింపఁ జేసితీ - పట్టునకు నీవు 1290
వరములు మునుపిచ్చి - వచనంబు దప్పి
పరిహరించి యధర్మ - పరుఁడవై నావు
రాజర్షివరులు నే - రము మోపి పలుక
నేజాడ ను త్తరం - బిత్తువో నీవు?
పోనిమ్ము తన కేమి? - బొంకితి ననుము
దాన నేమిగొ అంత - తలఁతు వామోఁద
త్యాగివై శిబి కపో - త నిమి త్తముగను
డేగకు మేను వే - డిన నిచ్చెమున్ను
అంధకుఁడైన బ్రా - హ్మణునకు తానె
యంధుఁడౌచు నలర్కుఁ - డడుగులొసంగె 1300
నీశాకరము దప్పు - నే పొలిమేర?
యోరాజ! నీతప్పు - లొకరు దీర్చెదరె?
యిచ్చినట్టి ప్రతిజ్ఞ - యెంచి సద్గతికి
నిచ్చెన యగు సత్య - నిరతిఁ గైకొనుము
నీవు బొంకెద నన్న - నిజమతిం జేసి
నీవంశ నియమంబు - నిలుపక మాన
కొడుకుఁ బట్టము గట్టి - కూరిమిఁ గలుగు
పడఁతిఁ గాసల్యఁ - జేపట్టి దబ్బఱకు
నాడిగట్టి నాకు ధ - ర్మోపదేశములు
విడువక పలికిన - విడువ నాప్రతిన 1310

రాముఁ బట్టము గట్ట – రాజసవృత్తిఁ
దా మీఱు కౌసల్య – తరి చూచి పోయి
చేతులు మొగిచి కొ – ల్చి యడంగి యుండి
జీతంబు వేఁడి గా – సిలు నంతకన్న
క్షణములో గరళభ – క్షణముఁగావించి
తృణమాత్రముగ వెత – దీఱిపోవుటయె
మేలు మాభరతుని – మీఁదటి యాన
చాలు నీతోడి సం – సర్గంబుఁ దనకు''
అని యాగ్రహంబు చే – నతీఘోరమైన
తనప్రాణ సదృశుఁడౌ – తనయుని మీఁద 1320
నాననెట్టిన వజ్ర – హతిఁబలె మేను
క్రమానుపడంగ సొ – మ్మసిలి మూర్ఛిల్లి
యవనిపైఁబడి మాట – లాడక యుండి
యవనీశ్వరుఁడు వై – ర్యసహాయుఁ డగుచు
గోరలూడ్చిన బున – కొట్టు సర్పంబు
మేర ''యీకైక యే – మిటి కిట్టులయ్యె ?
యెవ్వతె చెప్పెరా – యీబుద్ధి దీని
కివ్వేళ నేమియు – నెఱుఁగలేదయ్యె
దయ్యంబు సోఁకెనో – తనయదృష్టంబు
పయ్యాడి దీని నె – పంబైన యదియొ'' 1330
అని తెల్వి నొంది తా – నాకైక జూచి
మనుజ నాయకుఁడు క్ర – మ్మఱ నిట్టులనియె,
''పడుచు దనంబుచే – భామిని ! నీవు
చెడుబుద్ధి యెవ్వతె – చే నేర్చినావొ
భరతునికిని నాకుఁ – బ్రజలకు నేమ

మరలేక కావింప - నాశించె దేని
మాను మీ పలుకు నీ - మాట చేధరణి
తానేలునే భర - తకుమారకుండు?
రాముని కన్నఁ దీ - అని ధర్మయుక్త
మై మించె నేని నీవ - డిగిన వరము
హితమని నామది - నెంచి కారుణ్య
మతిశయించి భయంక - రారణ్యములకుఁ
బొమ్మని తమము గ - ప్ప శశాంకుఁడనఁగ
నమ్మాటకు వివర్ణ - మైన రాఘవుని
మొగమెట్లు చూతును - ముచ్చట మంత్రు
లగు వారితోఁదెల్పి - యందఱు వినఁగ
రాముఁజేసెద యువ - రాజు నేనన్న
యామతి రిపులచే - హతమైన యట్టి
బలము బో విడిచిన - పగిదిఁ బోవిడిచి
తలఁపులో నిట్టి యు - త్సవము చూడంగ
వచ్చు దిక్కుల రాచ - వారలు తోడ
యిచ్చటిపెద్దల - నిందఱితోడ
రాముని మీఁద నే - రంబేమి యనిన
నేమని యుత్తర - మీనేర్చు వాఁడ
నీమాట చేత వ - నీప్రదేశముల
రాముఁ బొమ్మనుట ధ - ర్మము సత్యమైన
పట్టంబు గట్టెద - పట్టి నేనన్న
యట్టిమాటల సత్య - మై పోవకున్న
కౌసల్యఁజేరి యే - గతి మోముఁజూతు?

నాసాధ్వి గుణము నీ - వరయ కున్నావె
పరిచర్య లొనరించు - పట్టున దాసి
యెరిమె నెచ్చెలి లాల - నోపచారములఁ
బడకల నలరించు - పట్టున వేశ్య
కడు నగ్నిహోత్రాది - కములందు పత్ని
సోదరి మేలు రాఁ - జూచు కార్యముల
నాదు మెచ్చుగు భోజ - నములందుఁ దల్లి
యాలోచనము లందు - ననురూప ధర్మ
శీలంబులందు నా - చేయూఁతకోల 1370

పలుకులెల్ల ప్రియంబె - పలుకు నాకెపుడు
తలఁపులెల్ల హితంబె - తలఁచు నాకొఱకు
రామునిఁ బాసి యో - ర్వదు నన్నుఁబోలి
యా మానవతి నెట్టు - లా ర్తిఁ బాల్వఱతు
రోగికి పథ్యంబు - రుచియింప నటుల
యా గుణవతి నెంచ - నైతి నీకొఱకు
నెఱుఁగక నిన్ను నే - నిఱుపెంపు చేసి
పరమ పతివ్రతా - భరణమైనట్టి
కౌసల్య నరసేయు - కలుష మ్మారీతి
నాసన్నదుఃఖమై - యనుభూతమయ్యె 1380

వనికి రామునిఁ బంపు - వార్త దావినిన
తనమది నేమని - తలఁచు సుమిత్ర?
వనభూములకు రఘు - వరుఁ డేఁగఁజూచి
తనపాటు గాంచి నీ - తావధూమణియు
హిమవంతమునఁ బతి - నెడవాసి యార్తి

దమకించు కిన్నర - తరుణియుంబోలి
యెంత చింతిల్లునో! - యెవ్వ రూరార్తు
రింతేల ? శ్రీరాము - నెడ బాసి నపుడ
తనమేనఁ ప్రాణముల్ - తడవుగానుండ
వనుమానమేల ? నీ - వా తరువాత

భరతునిఁ బిలిపించి - పట్టంబుఁగట్టి
ధరణి వాలింవు పా - తకురాల వగుచు
కానక విషముతోఁ - గలయు మద్యంబు
పానంబు చేసి యీ - పద నొందురీతి
యీలుగా యని నమ్మి - యపమృత్యువైన
పోలని నీతోడి - పొందు చేసితిని
కపటగీతమున మె - కంబు వంచించు
నిపుణత చేత తే - నియ పూయుక త్తి
క్కె వడి నీవు చ - క్కని మాటలాడి
యీవేళఁ జెఱిచితి - వినవంశ మెల్ల

కలుద్రావు విప్రుని - గతిఁ గన్న కొడుకు
ములుచనై నీకు న - మ్మిక పోవునన్ను
నొకరైన దిట్టక - యుందురో! రాముఁ
డొకరికిఁ గాని వాఁ - డో! యిట్లు వలుక
తన పురాకృత దురి - తంబుల చేత
తనుఁ గట్టుటకు ప్రాళ్లు - తాఁదెచ్చినట్లు
చెడఁగోరి నిన్ను దె - చ్చితిఁ బెండ్లిచూడి
పడఁతి బాలుఁడు పాముఁ - బట్టినయట్లు
పాపాత్ముఁడగు నాకుఁ - బట్టియై రాముఁ
డాపదలనుఁ జెంది - యనద గావలసె

యాలిమాటలు విని – యధముఁడై బ్రదుకు
బ్రాలుమాలె నటంచుఁ – బలుకరే నన్ను
మొన్నఁజేసితిని రా – మునిఁ బెండ్లి సీత
చిన్నారి పాయంపు – సిగ్గరి వీరి
నింత చింతల ముంచి – యీపాటు వఱప
నింతి! నీకును నాకు – నేగతు ల్గలవొ?
అడవికిఁ బిల్చి పో – మ్మని పల్క– నపుడె
గడియైన నిల్వఁ డి – క్క–డ రఘూద్వహుఁడు
అందుకు నేఁబోవ – ననుఁగదా! రాముఁ
డెందు నంతటి పుణ్య – మేను సేయుదునె? 1420
అట్టులైన సంతోష – మంది యేనుందు
నటువంటి వాఁడు గాఁ – డా కుమారకుఁడు
బ్రదికింపఁడే నాదు – పల్క– మీఁటినను
హృదయ వ ర్తన మాత్ర – మెఱుఁగు లేలాఁగు!
అపవాదముల కోర్వ – వసువులు మేన
నపుడు మావారల – నందఱు నీవు
యెమేమి సేయఁగా – నెంచి తోఁ దాను
రాముండు నెడవాయ – రమణి కౌసల్య
శోకవారాశిలో – నుడి గొనుచుండ
నీకడ చూచి స – హింపఁగలేక 1430
ననుగమనము సేయు – నపుడు సుమిత్ర
తనయుల ముప్పురిఁ – దమ్ముముప్పురను
యిన్ని యార్తుల ముంచి – యిలయేలు మీవు
కన్నబిడ్డఁడు నీవు – కైక నెమ్మదిని
నాచేత నాయగ్ర – నందను చేత

నేచి వన్నియ కెక్కు – ని క్ష్వాకు కులము
చెఱుపుమ నీమాట – చేసి నట్లైన
భరతునిచే నొల్ల – బరలోకవిధులు
పగదాయు మపకీర్తి – పాలైతి నిట్టి
మగువ చేపట్టి నీ – మది గానవైతి 1440
రాము డశ్వములపై – రథముల మీద
సామజంబుల నెక్కి – చనువాడు నేడు
పాదచారంబున – బ్రబల కంటకిత
పాదపావృత వనీ – పర్వతావనుల
వసియించు నెట్లు? ను – వారంబు వారు
పొసగ వండిన వంట – భుజియించువాడు
కందమూల ఫలాది – కములు సేవించి
యందునే క్రియ దృప్తు – డయ్యెడువాడు?
కాషాయములను వ – ల్కలముల మూని
వేషంబుతో నెట్లు – విహరింపబాలు? 1450
పఱుపుల మీదటి – బవళించు భోగ
పఱుపైన తృణశయ్య – బవళించు నెట్లు?
చంద్రశాలికల ని – చ్చల నుండు రామ
చంద్రుడే గతి పర్ణ – శాలలనుండు
నేమంచు బల్కితి – వీవేడిపల్కు
లేమానవులును స – హింతురే వినిన?
కామినులందరు – కఠినాత్ములనుట
యీమేర తలదాకి – యిక సరివచ్చె
రామునేబాయు కా – రణమున సుతుల
భూమిపై తండ్రు లె – ప్పుడు వదలుచుండు. 1460

పతులఁ గైకొన రెందు - పడఁతులుఁ నీదు
కతనచే నిలకెల్ల - కట్టడయయ్యె
మగువ! జయంతస - మాను శృంగార
ముగ నిప్పుడలదు రా - మునిఁ జూచిజూచి
యడవికిం బొమ్మని - నల మున్న మేన
విడువకున్నవి ప్రాణ - వితతి చూచితివె?
వానలు గురియించు - వాసవుఁబాసి
భానునితోఁ నెడ - బాసి లోకముల
వ్యాపారమది ధ్రు - వంబైన నౌఁగాక
నోపవు మేనిలో - నుండఁ బ్రాణములు 1470
రాముఁ బాసిన నీ ధ - రాజనావళికి
నీమేర నాచంద - మెఱిఁగింపనేల?
నేఁడేల తునియరో - నీ నాల్క యిట్టి
వేఁడి పల్కులు పల్క - వినరాని వెల్ల
యెలనాఁగ! యేమియు - నెఱుఁగని రాముఁ
జలపట్టి వెతఁబెట్ట - సమకట్టినావు
నీవెటు లోయిన - నేమిట్టులైన
నీవేల మారాము - నికి దాయవైతి
కులమెల్లఁ జెఱుచు నీ - కు హితంబు చేసి
కులదీపకుని రాముఁ - గొదవ సేయుదునె? 1480
యీకత్తి మీఁది సా - మేల? నీవేల?
నీ కీడుబుద్ధు ల - న్నియు నిన్నెముంచె
విడిచితి నీక నిన్ను - వేఁడితి వేని
విడుతు ప్రాణములైన - విడువ రాఘవుని
యేల? నీకీ చలం - బీబుద్ధి మాని

బాల ! మాయందుఁ గృ - పాదృష్టి యునిచి
కోపంబు మాని నా - కొఱకు నీతప్ప
నైఁపుము మదిలోఁబ్ర - సన్నతనొంది
నాయాన నడుపుము - నాయాన యిత్తు
నీయాన వేఁడిన - నీదు కోరికలు "

—: దశరథుఁడు సంతాపమును బొంది శోకించుట :—

అనినైకపదముల - యండఁ బ్రణామ
మొనరించి దీనుని - యోజ నెవ్వారు
లెన్మును వారలు - లేక దుఃఖమున
సొమ్మసిల్లుచును వ - సుంధర మీఁద
నేయు పుణ్యంబులు - చెడి దివినుండి
యాయెడఁ బడిన య - యాతియుంబోలి
ప్రవాలిన ధర్మాల - వాలు భూపాలు
నా లోలనయన యొ - య్యన నేఁదేఱ్చి
వరము లంతఁ దలంచి - వసుధపైఁ బొరలు
శిరమెత్తి తొడలపైఁ - జేర్చియూరార్చి
కులిశాహతునిఁ బట్టి - కొఱవులుఁ జూడు
పొలుపున నొకెక తెం - పున నిట్టులనియె.
" సూనృతవాదివి - శూరవర్యుఁడవు
మాననీయుండవు - మానుష నిధివి
కల్లలాడవు నాదు - గారాబుప్రాణ
వల్లభుండవు దృఢ - వ్రతుఁడ వేలయ్య ?
యిచ్చెద ననువరం - బిమ్మన్న వేగ
నిచ్చితి ననక నీ - విన్ని నేరుపులు

న్యాయ నిష్ఠురములు – నయగారి వగలు
సేయుచు నన్ను వం – చింపఁ జూచెదవు
యిచ్చెదవో లేదో – యిఁక నొక్కమాట
యుచ్చరింపుఁడు రాముఁ – డున్నాఁడు నీకు
కౌసల్య యున్నది – కడమ వాఁ రేల ?
వేసాలు చాలించి – వినఁ బల్కఁ"డనిన
విని మహీపతి కోప – విహ్వలుండగుచు
కనలుచు కైకేయిఁ – గాంచి యిట్లనియెఁ.
"సుందరి ! యొక రాఁ – సుండు మీతల్లిఁ
బొందు నప్పుడు నీవుఁ – బుట్టితిగాన
నిజము కైకయ విభు – నికిఁ బుట్టవీవు
సుజనుఁ డాతఁడు నిన్ను – చూడంగరాదు
కైకేయి ! యమరలో – కమునకు నేఁగ
నాకడ నున్న పు – ణ్యాత్ములందఱును
లక్ష్మణాగ్రజుఁ గుశ – లంబు వేఁడినను
పత్మలేక్షణ ! – యేమి పలెఁ డువాఁడ ?
తాళుదు నేరీతి – తపములు చేసి ?
చాల దక్షిణ లిచ్చి – సవనంబు నెల్ల
కావించి కడపటఁ – గన్నట్టి కొడుకు
నేవగ నీకొఱ – కేఁ బాయనేర్తు
దారుణశౌర్య జి – తక్రోధు మిగుల
నూరువుగలవాని – నుత్పలశ్యాముఁ
గమలపత్రాక్షు రా – కాచంద్రవదను
నమలిన మానసు – నాజానుబాహుఁ
గరుణాభిరాము జ – గజ్జనాథారుఁ

బరమపావను నీతి - పరు సత్యసంధు
రాముని కనుఁబోల - ప్రాణముల్ చనక
యీమేన నిండాక - యెనసియున్నపుడె
యేమేమి చూతునో - యేల పెంచెదవు!
గామాక్షి! లోకాప - వాదంబు తనకు
చాలించవే"యని - చాల శోకమున
నాలిమాటలకు లో - నై విలపించ 1540

జనపతి కవసాన - సమయంబు వచ్చె
నని తెల్పుగతిఁ గ్రుంకె - నర్కబింబంబు.
దశరథు చిత్తవృ - త్తము ధాత్రికెల్ల
విశదమౌ కరణిఁ బ - ర్వెను తిమిరంబు
సాంద్రకౌవిలా - సముల సంపూర్ణ
చంద్రుఁడెచ్చియు - రామచంద్రుఁ డలంపు
జనపతి యూహ్లాద - సహితుండు గాక
మనసును సత్యంబు - మల్లుఁబోరాడ
వెడమతియై మిన్ను - విఱిగి పై ఁబడిన
పడుపున నేఁగియు - వాకొన లేక 1550

దిక్కులు గగనంబుఁ - దేటికన్గొనుచుఁ
గక్కసంబున రోగి - గతి నారటించి
" ఓరాత్రి! నీవు మా - యూరిలోఁదెల్ల
వారకి ట్లుండంగ - వలెఁ జుమీ " యనుచుఁ
గరమెత్తి మ్రొక్కుచు - " నై కేయి! మొగము
పరమపాతకము చూ - పకుమీ " యటంచు
దీనుఁడై " చిత్తంబుఁ - ద్రిప్పవే చెలిమ!
చానోష " ననుచు నం - జలి ఘటింపుచును

"దయఁజూడు మిది యాడి - తప్పటల్ గాదె
నితతితోఁ గొల్వులో - ని జనంబులెల్ల
వినఁబల్క నభిషేక - వృత్తాంత మింత
యనుమానమగునేని - యప్పగించెదను
రాముని చరణసా - రసయుగంబులకు
నోమానవతి! నీవె - యునుపు రాజ్యమున
కాదేని రాము ని - క్కడి నుండనిచ్చి
నీదు పుత్రకునైన - నిలువుపట్టమున
నటులైన సంతోష - మందెద వీవు
కిటుకులన్నియుఁ దీఱు - కీర్తి చేకూరు"
అని కరంబుల వ్రాల - నదలించి త్రోచు
వనిత యీసున మహీ - వరుఁడు మూర్ఛిల్లి
క్రమ్మఱ నిలఁబడి - కాలునుంగేలు
నేమ్మేనుఁ గదలింప - నేరక యుండి
మందర నెమ్మోము - మాడ్క నెత్తమ్ము
లందంద వికసిల్లి - యలులఁబోషింప
ఆవేశ వైతాళి - కావళి వచ్చి
భావించి గీతప్ర - బంధవైఖరుల
"తెలవాతె! దశరథా - ధిప! మేలుకొనుము
కొలువిమ్ము రాజన్య - కోటికి నెల్ల
పట్టి రామునిఁగట్టు - పట్ట మిప్రొద్దు
పట్టయినావు గో - భనములకెల్ల"
అనువారి మాన్చి హ - స్తాభినయంబు
జనపతి జేసి వి - షాదంబు తోడఁ

దరిలేని యట్టి చిం - తాసాగరమునఁ
బొరలుచోఁ దపనుండు - బొడమె తూఱుపున.

—: రాజు రామునడవికిఁ బంప నిశ్చయించుట :—

అప్పుడు కైకేయి - యవనీశుఁ చూచి
"ఒప్పునే యధిప! నీ - వొసఁగితి నన్న
వరము లే నడిగిన - వసుధపై నిట్లు
పొరలుచు సత్యంబుఁ - బోకడపెట్టి
లేనక కులమున - లేని లోభమున
నీవుండవచ్చునే - యింతమర్యాద 1590
యేలతప్పెదు? సత్య - మే ముఖ్యధర్మ
మాలింపవే పెద్ద - లాడుకొనంగ
సత్యంబె బ్రహ్మంబు - సత్యంబె శ్రుతులు
సత్యంబులో నిల్చె - సకలధర్మములు
కావున నీవు నా - కతన మేలొంది
నావరంబు లొసంగి - నయశాలి వగుము
మాటలేమిటికి? ము - మ్మాటికి నీకు
చాటిచెప్పెదను నీ - చందంబుచూచి
నీవు చూచుచునుండ - నేఁడె ప్రాణములు
నీవశంబుఁగఁ జేసి - నిన్ను మెప్పింతు 1600
పొమ్మిన్నవు నాఋణం - బున మెచ్చిమెచ్చి
యిమ్మన్న నీయక - యిందందుఁగాక"
యని తూలపోనాఢ - నమ్మహామహుఁడు
తనదైన సత్యంబు - దా మెనఁ బ్రాల్గ
కైవడి తను నంటఁ - గట్టి వామనుని

కైవసంబయి బలి – గట్టు వడ్డట్టు
నేమియునన లేక – యెంత లేదనుచు
నామాటఁబలుక స – మర్థుండుఁగాక
చంచలహృదయుండు – సత్యాపదేశ
వంచితాత్మకుండు వి – వర్ణముఖుండు 1610
నై కాఁడిమ్రాఁకుతో – ననడు హంబున్న
జోకఁ దప్పించుకో – చొప్పేమిలేక
యతిశయదుఃఖంబు – నంది యాధర్మ
రతుఁ డిట్టులనియె నా – రమణి సిగ్గించి.
" అగ్నిసాక్షిగఁబెండ్లి – యాడిన నిన్ను
నగ్నిఁగ్రాగిన చని – యటులఁ జేవిడుతు ?
భరతుని నిట మున్న – పారనై చితిని
హరిహరి ! యెంత సా – హసము చేసితిమి
అల వసిష్ఠాదు లీ – యభిషేకమునకుఁ
బిలువ వత్తురు రవి – బీరెండ గాసె 1620
అభిషేకవస్తు స – మస్తసామగ్రి
సభిమానధనుఁడు – నా యగ్రనందనుఁడు
రాముఁడు పిడ నుత్త – రక్రియల్ దనకు
నేమించి కామించు – నీపూన్కిచేత
ఆరాము భాగ్య మి – ట్లగుటకు బొక్కు–
పౌరుల శోకమే – బరికింపఁజాల "
ననునంత ప్రొద్దు జా – మయ్యె నవ్వేళ
కీనిసి కై కేయి శం – కింపక పలికె.
" అనఘ ! విషణ్ణాయ – మైన యీమాట
యనసేల నా హృద – యము చూచుకొఱకు 1630

నిక్కఁడికినిఁ బిల్చి – యేఁ జూచుచుండఁ
గ్రక్కున రాముని – గానల కనుపు
భరతుఁడు బిలిపించి – పట్టంబుగట్టఁ
గరుణించి ముద్ర యుం – గరమిమ్మ్ నాకు
పగదీర్పు "మను వేఁడి – పలుకు గర్ణములఁ
బొగలెచ్చు ములుకులఁ – బొడిచినం గెరలు
తురగంబు గతిఁ గైక – తోఁ దొట్రుపడుమ
నరపతి చాల దై – న్యమునన్నిట్లనియె.
"ఏల యిట్లాడెద – వేనోర్వఁజాలఁ
జాలు మన్నింపు మ – జ్ఞానంబు గప్పె 1640
తెలివియుఁ దప్పె నెం – తే సామ్మసిలుచు
నిలువ నేరదు మేను – నిమిషమాత్రంబు
మారాముఁజూడఁగ – మనసయ్యె నిపుడు
మూఁటి వాకొనకు మీ – మియు నింకమీఁద"
అనుచుఁ గన్నులు మూసి – యంతరంగంబు
తన యధీనము గాక – తలఁకుచున్నంత
యరుణోదయమునంది – యల వసిష్ఠుండు
సరయువునకు నేఁగి – స్నానం బొనర్చి
నందఱు శిష్యులు – నభిషేకవస్తు
బృందంబుతోడ నం – ప్రీతి నేతేర 1650
సుందరాలంకార – శోభితంబగుచు
బృందారకపురంబు – పెంపు రెట్టించు
నగరంబు సొచ్చి యా – నరనాథచంద్రు
నగరు ప్రవేశించి – నాల్గువాకిళ్లు
చొచ్చి పోవ సుమంత్రుఁ – జూచి "యేమిటకు

వచ్చినామని తెల్ప - వలయు రాజునకు
గంగోదకంబు సా - గరతీర్థములును
బంగరుకుండలఁ - బట్టియుంచితిమి
పావనంబగు నదుం - బరపీరమిపుడు
గావించియున్నది - కనకాసనమ్ము 1660
నానావిధముల ధా - న్యములు గంధాక్ష
తానూనమాల్యాంబ - రాభరణములు
కన్నియ లెనమండ్రు - గంధేభ మొకటి
యున్నత తురగంబు - లొకనాల్గుగట్టు
నరదంబు ఖడ్గ బా - ణాసనాస్త్రములు
పరవాద్యనిచయంబు - వ్యాఘ్రచర్మంబు
హోమపదార్థంబు - లుత్తమాశ్వంబు
శ్రీమీఱు నవరత్న - సింహాసనంబు
ధవళాతపత్రంబు - తపనీయకలశ
నివహముల్ భూషణా - న్విత వృషభంబు 1670
నుభయచామరములు - నుచిత పట్టంబు
శుభకరంబులగు ప - క్షులు మృగంబులును
ఆప్తులు ఋత్విజు - లాచార్యవరులు
భూవరులు నమాత్య - పుంగవుల్ భటులు
వారకామినులును - నర్తకుల్ నటులు
పౌరులు మున్నుగాఁ - బట్టాభిషేక
వరవైభవముచూడ - వలసి సమస్త
వరవస్తువులతోడ - వచ్చియందఱును
కాది యున్నారు వే - గమ దశరథుని
మాచెంగటికిఁ బిల్వ - మా'' యని పనుప 1680

ఆ సుమంత్రుఁడు రాజు – నభినుతింపుచును
భూసురవృద్ధు నా – ప్తుని జోడుగూడి
యిరువురుగా లోని – కేఁగి యా యంతి
పురము వాకిలి మూరి – పోవుచునుండ
వారలు సంతోష – వార్తఁ జెల్పంగ
నారాజు సన్నిధి – కరుగుటనెఱిఁగి
వాకిట గొల్లలు – వలదని నిలుప
రాక యూరక యుండ – రాజు చెంగటికి
వచ్చి మిక్కిలి దుర – వస్థచే నునికి
యిచ్చలో నేమియు – నెఱుఁగక సౌఖ్య 1690
పరవశుం డగుటఁగా – భావించి చేర
నరిగి "ఓ భానువం – శాంభోధిచంద్ర !
ధాతను నిగమముల్ – ధరణీధరారి
మాతలియును నంశు – మాలియు శశియు
వసుధను మేలొక్కల్పు – నైఖరి మేము
వసుధేశ ! మీనిద్ర – వారింపవలసె
చేరితి మిటకొల్పు – సింగార మగుఁడు
తీరుపుఁ డిఁక నామ – తీర్థాదికములు
మేరువుపైనుండు – మిహిరునిం బోలి
నేరుఁ డుజ్వలరత్న – సింహాసనంబు 1700
చంద్రసూర్యులు రుద్ర – శమన కుబేరు
లింద్రాగ్ని వరుణాదు – లేవేళ నీకు
జయమంగళంబులు – నమకూర్పఁ గలరు
రయము మీఱఁగ లేచి – రావయ్య నీవు
మీకును మాకును – మేదినికెల్ల

ప్రాకట శోభన - ప్రభవ మైనట్టి
యీరాత్రి గడతేరు - నిసుఁ డుదయించి
చేరెను సంకల్ప - సిద్ధి వాసరము
అభిషేక సామగ్రి - యాయత మయ్యె
విభవ సంపన్నమై - వెలసె నయోధ్య 1710
చేరియున్నారు వ - సిష్ఠాది మునులు
శ్రీరామపట్టాభి - షేకంబు చూడ
యెదు రెదురులు చూచి - యెల్లవారలును
మదిలోన నానంద - మగ్నులై నారు
రవిలేని దినము సా - రథి లేనిరథము
కవిలేనికీర్తి యం - కము లేనిపోటు
ప్రతిలేని వాదు తీ - ర్పరిలేనిసేన
ధృతిలేని తెగువ కూ - రిమిలేని చెలిమి
దారలేనిసీమ చం - ద్రుఁడు లేనిరాత్రి
తరిలేని సంధ్యమం - త్రము లేని జపము 1720
సతిలేని గృహము వా - సనలేని పువ్వు
భృతిలేని కొలువు కో - యిలలేని వనము
శ్రుతిలేని పాట శూ - రులులేని కోట
కతలేని రచన ని - ల్కడలేని మాట
యెల్లడ వృథయైన - యెన్నికగాక
యెల్లవారలు గూడి - యేమిటివారు ?
విచ్చేయుఁడ '' నిపల్క - వినినట్ల
యిచ్చలోఁదన ఖేద - మినుమడి గాఁగ
కనువిచ్చి చూడక - గ్గలమైన యార్తి
మునిఁగి ' యోయి! సుమంత్ర - మొదట నామనసు 1730

మిగుల నొచ్చినది యా - మీఁదట నీవు
పగవానివలె వాఁడి - బాణముల్ మేను
నాఁట నేసిన రీతి - నామదినొవ్వ
మాటలాడెదవేల ? - మానుమీ " వనిన
గజగజ వడఁగి వె - క్కుకు వెనక్క వచ్చి
బుజముల చేతులు - పొదువుక మొదిగి
యున్నచో కై కేయి - "ఓయి సుమంత్ర!
నిన్నట నుండియు - నిద్దుర లేక
సంతోషమున వేగు - జాము పర్యంత
మెంతయు వేగించి - యింతకు మునుప 1740
నిద్రించు కతమున - నిను నొవ్వఁబలికె
భద్రాత్మ్మ మసరామ - భద్రు నిచ్చటికిఁ
బిలిపింపు చూడంగఁ - బ్రియమయ్యెనాకు
సలలిత మంగళా - చారసంపన్ను
నిప్పుడె తోడి తె - మ్మిల తామసము
తప్పకుండఁగ ముహూ - ర్తము పంపవలయుఁ
బొమ్మన్న సంతోష - మున నాతఁడరసి
కమ్మ్మకజనులెల్లఁ - క్రందుగాఁజూడ
వనధి తరంగముల్ - వడిఁద్రోచివచ్చు
ననుపమంబైన మ - హామాన మనఁగ 1650
సందడిఁ ద్రోయుచుఁ - జని రఘువీరు
మందిరంబునకు సు - మంత్రుండు రాఁగ
నెదుర వసిష్ఠుండు - నెల్ల రాజులునుఁ
గదిసి " సుమంత్ర! యె - క్కడకు నేఁగెదవు
అభిషేకవస్తువు - లన్నియుంగూర్చి

విభుని యాగము నందు - వీక్షించియేము
కాచియుండంగది - గ్గననీవు మమ్ము
చూచియుం జూడక - జుణఁగి వోయినను
మామనవులు దెల్ప - మఱివేతె యెవ్వ
రేమేర మాకొల్వు - లెక్కఁ రాజునకు ” 1760
అనిన సుమంత్రుఁ డి - ట్లనియె “ మీరెల్ల
ఘనులు పూజ్యులు రాజుం - గారికి నగుట
యెఱుఁగుమురాముని - నిచటికిఁ బిల్వ
నరుగుము నీవన్న - నమ్మహీ విభుని
ఆనతిం జనియెద - నైన నేమయ్యె
గానిండు పోయిమీ - క్రమము దెల్పెదను ”
అనిగిఱుక్కున వార - లమఁగ మఱలి
చని కేకయతనూజ - సదనంబుచేరి
రాజుపుంచముపై కు - రాడంబుచెంత
రాజిల్లు పట్టుతె - రయు వెలిగాఁగ 1770
నుండి తన్నెటింగించి - “ యోమహీనాథ !
మండలాధిపులును - మునిపుంగవులు
పనిపూని నీ విన్న - పము సేయుమనిరి
చనువాని నరికట్టి - సందడింపుచును
నందఱి తోనేమి - యందు ” నటన్న
యందుకు దశరథుఁ - డతనికిట్లనియె.
“ రాముని గోడితే - రఁగ నేము పనుప
ఆమాట మఱచినీ - వటువోయివచ్చి
బనికిమాలిన వారి - పలుకులు దెల్ప
పనిపూని యిటకు రాఁ - బరగు నేనీవు ? 1780

యేలవచ్చితివి? పొ – మ్మ్నిక నైన రాము
పాలికి తామసిం – పక పోయి పిలిచి
తొడితెమ్ము వాకిటి – దొరలు నిన్నేమి
యడిగిన వచ్చెద – మని పల్క– రనుము
పొమ్మన ” నగరు గొ – బ్బున నిర్గమించి
యమ్మంత్రివరుఁ డయో – ధ్యా రాజవీథి
రాముని మేలు వా – ర్తలు గుముల్ గూడి
యేమేరఁజూచిన – నితరముల్ మఱచి
పలుకు నానాజన – భాషణంబులకు
నలరుచు రాము గే – హము చేరఁబోయు 1790
పసిఁడి హజార ము – ప్పరిగలుఁజిత్ర
వసన వితానముల్ – వజ్రాలపలక
రాకట్టు నేలలు – రంగవల్లికలు
దాళొన్న యపరంజి – తలుపులు మణుల
గోడలు పగడంపు – కొణిఁగెలుఁ కెలని
క్రీడాశుకీ హంస – కేకినీ వ్రజము
కదళికా క్రము కేళు – కాండ ప్రకాండ
సదమల స్తంభ రా – జన్మండపములఁ
గర్పూర కౌశుకా – గరుధూపములును
దర్పణమాలికాం – తర బొమరములు 1800
చూంపేయు మల్లికా – సరదివ్యగంధ
సంపదలుం గల్గు – సదనంబుఁ జొచ్చి
కానుకల్ పూనియే – కడగాచియున్న
నానాజనములు మ – న్ననఁ దేఱిజూచి
తనుఁగని లేచి హా – స్తంబులు మొగుచు

జనపాలకులఁ దగు – సరణిమై కొనుచుఁ
గమనీయ పర్వతా – కరమయిమ్రోల
నమరు శత్రుంజయ – మనుభద్ర గజము
భావించి చతురంగ – బలములు బలసి
త్రోవయీయక యుండ – త్రోపుఁ ద్రోపులను 1810
వచ్చి దాసీకుబ్జ – వామ నాంతరముఁ
జొచ్చి ప్రాఁతటీకమై – చుట్టాలగుంపు
ముదుసళ్ల సావడి – మొగదల నిలిచి
చదురాలి నెగ్గడి – సకియ రప్పించ
తనరాక వివరించు – తటినదిపోయి
వనజలోచను దీన – వత్సలు రాము
సీతాసమేతు నీ – క్షించి తెల్పుటయు
నాతలోదరి చేత – నతని రప్పింపఁ
దావచ్చియెదుటఁ బ్ర – ధాన వర్యుండు
రావణహరణకా – రణమైన వాని 1820
జాతినసిక మీఁది – సంపఁగె సరులు
సూరెల వలపు లె – చ్చుగ నిచ్చువాని
అక్కజంబగుచు ఘు – మ్మని తావు లీను
చెక్కులు జవ్వాది – చిన్నెలవాని
సీతకొఁగిట నంటి – చెదఱు నెమ్మేనఁ
జాతిన కుంకుమ – సవరణవాని
నున్నని వీడెంపు – నును గెంపుమోవి
జెన్నుమీఱినయట్టి – చిఱునవ్వువాని
సడలని కరుణార – స ప్రవాహములఁ
కడవోని నెత్తమ్మి – కన్నవవాని 1830

మగువల హా స్తచా - మర మాడుతములఁ
దగ నసియాడుకుం - తలములవాని
ధరణి తనూజ యం - దములైన తొడలఁ
జరణ పద్మంబులు - చాఁచినవాచి
బంగరు మంచము - పై తలగడను
శృంగారముగ మేనుఁ - జేర్చినవాని
నుడిగపుఁ జెలియిచ్చు - నొసపరియాకు
మడుపునకై కేలు - మలచినవాని
వెలఁదియొక్కఁ తె వంతు - విధమునఁ బాడు
జిలిబిలి పాటలు - చెవినానువాని 1840

వలపొప్పు సుఖపార - వశ్యత నిసుర
మెలఁకువ నటమున్న - మేల్కొను వాని
చిత్రానమేతుఁడై - చెలువొందు కుముద
మిత్రు తేజంబున - మించినవాని
శ్రీరామచంద్రు నీ - క్షించి రమ్మనఁగ
చేరిచెంగట నిల్చి - చేతులు మొగిచి
"జలజాత నయన! కౌ - సల్యా కుమార
యిలపతి కైకేయి - యింటిలోనుండి
రామునిఁ బిలుచుక - రమ్మని బనిచె
నామోమ్ముచూచి వి - న్నపము చేసితిని 1850

వేగ మీరచటికి - విచ్చేయుఁ డనిన"
నాగుణశాలి వా - క్యము లాదరించి
యయ్యోడలేచి శ - య్యనుఁ గూరుచుండి
నెయ్యంబు మైచెంత - నిలిచిన యట్టి
జానకితో రాము - చంద్రుఁడిట్లనియె.

—: సుమంత్ర పేరితుఁడై శ్రీరాముండు
కైకేయి కడకువచ్చుట :—

మానసంబున ననుమానింప కపుడు
అతివ కైకేయి గృ – హంబులోనుండి
క్షితిపతి పిలువఁ బం – చె సుమంత్రుచేత 1860
కౌసల్య యట్లట్ల – కానన్నఁజూచి
యాసాధ్వి వాత్సల్య – మందు నాయందు
నాయభిషేక య – త్నంబు మాతండ్రి
మాయింతి తోఁదెల్ప – నతిశయప్రీతి
ననుఁదోడి తెమ్మని – నారు గాబోలు
చనియెద పినతల్లి – సదనంబునకును
కాని కార్యమునకుఁ – గడవానిఁగాని
యీ నయగుణశాలి – నేల పంపుదురు?
ప్రాప్తుండు సత్య సం – పన్నుండునాకు
నాప్తుండు నగుట నీ – యనవచ్చినాఁడు 1870
అభిషేక మీప్రొద్దె – యగు నేనువారి
యభిమతం బెట్టిదో – యరసి వచ్చెదను
పరిచారకుల తోడ – పరిణామ మొంది
తరుణి నీవొక ముహూ – ర్తము నిల్వుమిచట ”
అనిపోవ తనకు రా – ననువైన యట్టి
తనగృహాంతర ముఖ – ద్వారముఁ గడచి
మొగమఱుంగున నిల్చి – ముచ్చటచేత
మగని నెమ్మోము దా – మర చక్కఁజూచి
“స్వామి యింద్రుని బ్రహ్మ – సకల లోకములు
నేమించి ఫాలింప – నిలిపినయట్లు 1880

మామామ మిమ్ము స – మస్త ధారుణికి
సేమంబుగా నభి – షిక్తునిఁజేయు
దిక్కులవాలించు – దేవతల్ నాల్గు
దిక్కుల నిన్ను భ – క్తినిఁ గావఁగలసు
యాయభిషేక మ – హో ముహూర్తమునఁ
బాయక మృగచర్మ – పరిధానమొప్ప
నామృగ శృంగంబు – హస్తపద్మమున
సేమంబుతోఁదాల్చి – సీవుండు నపుడు
దీక్షితుండగు నిన్ను దేవ – నేఁజేరి
వీక్షింపఁగలదాన – విచ్చేయుఁడ "నిన 1890
మానవతీమణి – మఱులిపొమ్మనుచుఁ
దాను సుమంత్రుండు – తననివాసంబు
ధారుణీధరగుహాం – తరము సింహంబు
తీరున వెడలి యం – తిక భూమినున్న
సౌమిత్రినాప్తుల – సకలబాంధవుల
సామంతులనుఁగూడి – జనులుసేవింప
వరమణిజ్వాలాల – వాలమధాంధ
కరివరోపమతు – రంగచతుష్క–భయద
శార్దూలచర్మచం – చత్పరిస్తరణ
దుర్దాంతరిపు రాజ – దోర్గర్వహరణ 1900
సారథికంబునౌ – స్యందనవరము
నా రామవిభుఁడెక్కి – హైమచాపురము
సౌమిత్రినీవ ని – స్నాణరావముల
భూమి యల్లలనాడఁ – బురుహూతుమాడ్కి–
వందిమాగధులకై – వారంబు లెసఁగ

ముందర చతురంగ – ములు సందడింపఁ
గహులపై కేతన – కలశాగ్రహతినిఁ
దరణిముఖగ్రహా – తారకల్ చెదర
మేడలపైనుండి – మానలోచనలు
వాడని పువ్వుల – వానలఁగురియ 1910
చేరి పుణ్యాంగనల్ – సేసలుచల్ల
పౌరుల జయజయయా – ర్భటి మిన్నుముట్టఁ
దనగేహామునసుండి – తండ్రిచెంగటికిఁ
జనుచోట మణిమయ – సౌధవీధికల

—: రాముఁడు తండ్రి వద్దకు వచ్చుట :—

కడుపుచల్లంగ నీ – కల్యాణశీలుఁ
గొడుకుఁగాఁగన్నట్టి – కోసలతనయ
యీమహితోత్సవం – బీక్షింపఁదొల్లి
యేమిపుణ్యంబు లె – న్నేనిసేసినదొ?
పట్టభద్రుని రామ – భద్రుని చెట్ట
పట్టి యీసామ్రాజ్య – పదవులందుటకు 1920
సీతయేమేమి నో – చినదొ తొల్లేన
నీతనిచరణంబు – లెప్పుడుంజూచి
సేవింప మనము చే – సినయట్టి భాగ్య
మావేలుపులకైన – నదియేలకలుగు?
ఈపుణ్యవర్తనుం – డిలయేల నితని
ప్రాపున నెల్లశో – భనములందుదుము ”
అనికరంబులు చాఁచి – “ యయ్య! శ్రీరామ!
కనుచాటులేక యీ – కల్పంబుగాఁగ

మీతండ్రితాతల - మిగిలిన యిట్టి
మీతరంబునఁబుట్టు - మిహిరాన్వయులను 1930
నందఱు మించి యీ - యవనిఁ బాలించి
యిందులనయ మార్గ - మిచ్చనేమఱక
ఆచంద్రతారార్క - మైన సతీ కీర్తి
యేచాయవెలయు మ - హీపుత్రిఁగూడి
తల్లితండ్రులమూడి - తమవంటి జనుల
నెల్లను రక్షింపు - మీ " యనిచాల
వినుతులుగావింప - వినియింతయైన
మనసులోనుబ్బక - మన్ననఁజూచి
శోభనద్రవ్యమం - జులములొవిపణి
వైభవంబులకు భా - వము వికసింప 1940
మౌనిభూసురవృద్ధ - మండలాచరిత
మానితాశీర్వాద - మహనీయుఁడగుచు
బురవీథివచ్చిన - ప్పుడు రాముఁజూచి
తిరుగునే మనసులు - దృష్టులు ప్రజకుఁ ?
కన్నులు తమకెల్లఁ - గలిగినఫలము
గన్నకై వడిఁజూడఁ - గల్గె ననార్యు
యీ రాము ఁజూడని - హీనులు మనుజ
దానవులనుచు నా - త్మలనెంచువారు
ఆరతులెత్తరే - యదె రామవిభుఁడు
చేరికిగాఁగ వ - చ్చెనటన్నవారు 1950
యీతరిసేవింప - నెఱుఁగనివారు
రాతిపుట్టువులు నీ - రసులనువారు
యిమ్మహీపతిచూడ్కి - లెవ్వనిసోఁక

వమ్మానవుఁడు నింద్యుఁ – డనియెంచువారు
నైజనుల్ నలువంక – ననుచరింపంగ
రాజమార్గమునందు – రఘుకులోత్తముఁడు
సభలును దేవతా – స్థలములుం జూచి
యభిముఖుండైవల – యై వచ్చివచ్చి
చుక్కలుగోరాడు – సున్నపుమేడ
కెక్కియమ్మిలు నివ్వ – టిల్లు భూరమణు 1960
నగరిలోకొన్నియం – తరములుగడచి
దిగదిగమను రత్న – దీప్తుల నమరు
కై కేయియింటి చెం – గటఁదేరుడిగ్గి
వాకిటిముదుసలి – వారినీక్షించి
వారలుబెదిరి లే – వఁగఁ గనుసన్న
వారించి వెనువెంట – వచ్చురాజులను
నందరనునిచి తా – నంతి పురంబు
నందు ప్రవేశింప – హరిణాంకురాక
నాసించు జలరాశి – యనఁ దనరాక
ఆసించి సకలసై – న్యము నంతరముల 1970
యేఁడుగాఁగ నిమేష – మేరుదులుచూడ
ఆఁడుఁబుట్టువె కాని – యన్యంబులేని
బడిఁదల్లియిలుచొచ్చి – పానుపుమీఁద
బడి దీనుఁడైముఖా – బ్జము వాడువాటి
వెలవెలనైకన్ను – విచ్చకచాల
నలసికైకేయీస – హాయుఁడైయున్న
తనతండ్రిపదము లొఁ – దలసోక ప్రేమొక్కి

పినతల్లియడుగులఁ - బేర్కొనివ్రాలి
కరములు మొగిచి చెం - గటనుండునపుడు

--: కైక రామునితోఁ దన యభిప్రాయము జెప్పుట :—

ధరణీశ్వరుండు కం - దామరల్ దెఱచి 1980
చూచి "రామా!" యని - సుతుని నెమ్మోముఁ
జూచుచుఁగడుపులో - చుమ్మలుచుట్ట
పురపురఁబొక్కుచుఁ - బొరలి కన్నీరు
కురియ నేమియుఁ బేరు - కొని పల్క లేక
యూరకె భ్రూన్పుడి - యున్నట్టితండ్రి
నా రామవిభుఁడు భ - యంబుతోఁజూచి
త్రోవలో పామునుఁ - ద్రొక్కినవాని
కైవడి దిగులొంది - గజగజవడఁకి
"నెన్నడు లేనట్టి - యీదైన్యమేల? 1990
నన్నుఁగన్ననృపాలు - నకుఁగల్గె" ననుచు
పంచేంద్రియంబుల - పాటవంబెల్ల
నించుకయును లేక - యిలభ్రాలువాని
కలఁగిన మనసుతో - కవ్వపుఁగొండ
కలఁకనొందిన వార్ధి - గతి నున్నవాని
రాహుగ్రహంబుచే - గ్రస్తుఁడై యున్న
యాహరినాంకుడో - యన నొప్పువాని
తడఁబాటుతో నస - త్యంబులుఁబలికి
కడునార్తుఁడగు మూని - గతిఁబొల్చువాని
భావించియేలకో - పదములభ్రాల
దీవెన లీయండు - దేటికన్గొనఁడు 2000

యొఱులపైఁగినుకచే – నుండియు నేను
దరియవచ్చినఁబ్రమో – దమునొందునెపుడు
ననుఁజూచియిట్టి దీ – నతఁజింతనొంది
జననాథుఁడేల? ప్ర – సన్నుండుగాఁడు
యేమమ్మ! కై కేయి – యీమహీవిభున
కేమేమి నేరంబు – లేనుచేసితిని
కాననే నపరాధి – గాఁగదా! యితని
కీనెగులునుఁగోప – మేల జనించె?
ఈ యనఘాత్మ్ముని – నీవై నవేఁడి
నాయెడఁజేయు మ – న్నన నియ్యకొలుపు 2010
యెప్పుడునాయందుఁ – గృపయుంచు నృపతి
యిప్పుడేల యుపేక్ష – నిటులున్నవాఁడు?
నాతోమృదూక్తులా – నతియియ్యఁడేల?
యీతనిచిత్తమీ – వెఱిఁగియున్నావె?
ఈరాజునకునేమ – మేకదా! నేఁడు
శారీరపీడలె – సంగకున్నదియె?
భరతశత్రుఘ్నుల – పరిణామవార్త
లరసియున్నారెకా – యమ్మ! వారలను
సేమంబుతో సుర – క్షితులెకా నగర
యీమహీపతి చిత్త – మింతగాసిలిన 2020
సంతోషపఱుపక – క్షీణమైనమేని
పొంతనుండవు ప్రాణ – ములు తనకీపుడు
తనకుదైవంబును – తండ్రియునైన
జనపతి యిటులుండ – సహియింపఁగలనె?
యెవ్వరీ విభునకు – నెగ్గుగానడచి

దివ్విధమని యాన – తీవమ్మ ! తనకు
మదిమదినుండక – మండెమేలమున
నెదురాడి పరుషోక్తు – లీవుపల్కితివో ?
పిలువనంపినరాజు – ప్రియవచనములు
పలుకకయిపుడొక్క – పగిదినున్నాడు 2030
హేతువుదెలిసిన – నివ్విధంబనుచు
నాతోడఁదెలుపు మా – నవతీలలామ ! ”
అన విని కై కేయి – యడఁకువలేక
వినుమని యారఘు – వీరుతోఁబలికె.
“ ఈ రాజునకుఁ గోప – మింతయుఁగాన
మీరిపై నేరము – క్కింతయులేదు
వేఱేయున్నది మహీ – విభుని చిత్తంబు
పోరామి నీకు ని – ప్పుడుగలదేని
నీ నిమిత్తంబుగా – నెలకొన్నభయము
మానఁజేయము తండ్రి – మాటచెల్లించి 2040
అహితంబు నీకు నా – కదియె హితంబు
మహిపాలకుండు ప్రే – మఁబ్రతిజ్ఞ చేసి
యేమనిపల్కుదు – నితనితో ననుచు
నీమేర మొగమాట – నిటులున్నవాఁడు
యీరాజు తొల్లినాకి – చ్చెనువరము
లోరామ ! వేఁడితి – నోడకయిపుడు
నాకనిచ్చితినని – నమ్మికల్ నేసి
ప్రాకృతగతి రిచ్చ – వడియున్నవాఁడు
యేమిసేయుదునని – యిటునటుఁగాక
యీమహీశుని సత్య – మిటులుండఁజేసె 2050

వట్టి యాలోచనల్ - వలవని జాగు
పెట్టుక యిటుల నం - బేద యైనాఁడు
దాఁచనేమిటికి? స - త్యంబురాజునకు
నీచేత నిలుచునో - నిలువదో యెఱుఁగ
జనపాలుఁడిట్టి య - సత్యదోషమున
మునుఁగకుండఁగఁ జేయు - ము కుమార! నీవు
హితుఁడవై చేసెద - నేనంటివేని
యితనియభిప్రాయ - మెఱుఁగఁబల్కెదను
తగవుతోఁ దండ్రి స - త్యంబు చెల్లించు
తెగువ నీమదిలోన - దృఢమయ్యెనేని 2060
జనసమ్మతంబును - సద్ధర్మమూల
మును పితృనిర్దిష్ట - మును నైనమాట
సీతండు మదిఁగొంకి - యిట్లన కన్న
నీతోడవివరింతు - నిక్కంబుఁగాఁగ
నీమదిఁగానక - నేఁబల్కరాదు
రామ! వాకొను "మని - రాజువినంగ
కట్టిడియై పల్కు - కైకేయి మాట
వెట్టపుట్టఁగతన - వీనులు సోఁక
రామచంద్రుఁడు దశ - రథుఁడార్తిమునుఁగ
గామిడియై నట్టి - కైకకిట్లనియె. 2070
"ఏలమ్మ! నన్నునీ - విటులాడియిట్టి
యాలోచనలు సేతు - రా వెఱ్ఱితల్లి!
యీ రాజుపనుపుచే - నింగలంబైనఁ
బోరునఁజొత్తునం - బుధిఁబవేశింతు
మ్రింగుదు విషమైన - మిగిలినవేల?

యింగితంబెట్టేఁగింపు – మెఱుఁగవు గాక
అకట! రాముఁడును రెం – డాడునా పనికి
యొకయెడనైననీ – యుల్లంబులోన
కలిగినమాట వే – గమెతెల్పు" మనుచు
నిలువ నాడినబుద్ధి – నేరనికైక 2080
సత్యబుజుత్వాది – సద్గుణైశ్వర్య
నిత్యుఁడాశ్రీరాము – నెమ్మోముఁజూచి
"వినుము! రాఘవ! తొల్లి – విబుధాసురలకు
ననియైన యపుడు మీ – యయ్య నాచేత
బ్రబదికి వరంబులు – పాలించె రెండు
మదిలోన నిన్నాళ్లు – మఱచియుండితిని
అప్పుదీరువుమని – యీ వరంబులకు
నిప్పుడు పదునాలు – గేండ్లు కాననకు
నినుఁ బంపనొక్కటి – నేఁడు మాభరతుఁ
గని మనుపట్టంబు – గట్టుట యొకటి 2090
అడిగిన నిచ్చితి – ననిపల్కి నిన్ను
తడయక పిలిపించి – దాక్షిణ్యమొప్ప
తానాడలేక యీ – దశరథ నృపతి
దీనుఁడై యున్నాఁడు – తెల్పితినీకు
నీవును నీమాట – నిల్పి వంశంబు
పావనంబుగ తండ్రి – పలికిన పలుకు
సత్యంబు గాఁజేసి – చనుము కాననకు
సత్యంత సంతోష – మందింపుమన్ను
డాఁపనేమిటికి? జ – టా వల్కలంబు
లీప్రౌఢి ధరియించి – యీవు పట్టంబు 2100

విడిచి పోయితివేని - వేగ నొక్కటియుఁ
జెడకుండు నీయభి - షేకంబు కొఱకు
యీ సంతరించిన - యిన్ని వస్తువులు
డాసి యీభరతుఁ బ - ట్టంబు గట్టుదురు
తనకిచ్చు వరములు - తప్పఁ గారాక
నినుఁజూచి యొకమాట - నేఁడాడలేక
యేమి సేయుదునని - యీచింతచేత
రామ ! మీతండ్రి యీ - రటము నొందెదును
యిది నిక్కమ "ను మాట - యెప్పుడు వల్కఁ
నదివిని యప్రియం - బను చింతలేక 2110
చిరధైర్యశాలియై - శ్రీరామవిభుఁడు
దొర వినఁ గైకేయి - తో నిట్టులనియె.

—: కైకతో రాముఁడడవికిఁ బోయెదనని చెప్పుట :—

" తల్లి ! మిక్కిలి లెస్స - తండ్రివాక్యములు
చెల్లించితిని నార - చీరలుగట్టి
యిదె చనుచున్నాఁడ - యేను కాననకు
నదియేల ననుఁజూచి - యలరఁడీ రాజు
నాయెడఁ గృపయుంచి - నరనాథు మదికి
నోయమ్మ ! సంతోష - మొందింపు నీవు
అకట ! రాజట ! తండ్రి - యఁట ! నాకునట్టి
యకలంక చరితు వా - క్యము సేయుటహుదె 2120
మేలయ్యె నాకు నా - మీఁ దాన నీకు
వేళంబు భరతు నీ - వేళ రప్పించి

పట్టంబుఁగట్టుము – భరతుని కన్న
నిట్టిరాజ్య సుఖంబు – లేఁటికినాకు
నతనికిసై ప్రాణ – మైన యేనిత్తు
నితరునిగా నన్ను – నిట్లరచేసి
నీవు వల్కినమాట – నెమ్మదిలోన
నావదిన్నటుల ఖే – దావహంబయ్యె
నేమి యిమ్మన్ననే – నియ్యనే యతఁడు
సామాన్యుఁడే ప్రాణ – సదృశుండు నాకు 2130
యేలమ్మ ! యిందుకై – యింతప్రయత్న
మీలీల నొప్పింతు – రే మహీ విభుని
నేదదేర్పుము నన్నుఁ – జేపట్టి రాజు
ఖేదంబు మాన్చి యం – కిలి నొందసీకు
అమ్మ ! పోయెద దండ – కారణ్యమునకుఁ
బొమ్మన వలవదీ – భూపతి నన్ను
నీవుపల్కుట చాలు – నిక్కువంబ ''నిన
నావేళ సంతోషి – తాత్మయై పలికె.
'' భయభక్తు లెఱుఁగుదుఁ – బతి యెడఁగలిమిఁ
పయనమై పొమ్మ్ని ద – బ్బర లేదు నీకు 2140
యీరాజు సిగ్గుచే – నిట్టనోడి
యూరకయున్న వాఁ – డోర్చి యింతటికిఁ
కెరలఁడు గుటికెమ్మిం – గిన సిద్ధుఁ డగుచు
తరలఁడు నను కాని – దాసిఁగాజేసి
నినునంప భరతుని – నేఁబిల్వనంపి
తనపూన్కి చెల్లించు – దనుక నీరాజు

నిజమున కాహార - నిద్రలు సుఖము
త్యజియించి చలపట్టి - తలఁకకున్నాఁడు
జాగుసేయక నీవు - ఋణమైన పురిని
వేగంబ చను " మన్న - వేఁడి పల్కులకు 2150
నుర్వీపై బడి మూర్ఛ - నొందినరాజ
సార్వభౌమునిఁగాంచి - చాలఁ జింతించి
చెంత కొయ్యనచేరి - చేతులునెత్తి
కొంతయూరట చేసి - కూర్చుండఁ జూచి
తలఁకి కశాహతో - త్తమతురంగంబు
పొలుపున దశరథ - పుత్రుఁడిట్లనియె.
" రమణి ! నాకర్థాతు - రత లేదు మాని
సమచరిత్రుఁడను రా - జ హితంబు వేఁడి
యెంతటి కార్యంబు - నేఁ జేయువాఁడ
నెంతటి పుణ్యంబు - లీడు గావనిరి 2160
తల్లిదండ్రులకు చి - త్తములు రామెలఁగి
యుల్లసిల్లుటకు నా - యుల్ల మీవెఱఁగి
యిటు లానతిత్తురే - యెఱుఁగకయున్న
పటుబుద్ధి నడుగు మా - పార్థివోత్తముని
భరతుండు వచ్చిన - ప్పటికి మీయన్న
చరిత మిట్టదియని - సమ్మతి వినుము
వేడు మెవ్వరినైన - వేయేల కడలి
నేఁడె పోయెదను వ - నీ భాగములకు
కౌసల్యతో జన - క తనూజతోడ
నోసాధ్వియేఁబోయి - యొకమాటఁ దెలిపి 2170

చనియె '' దన నీయను - జ్ఞ యొసంగునాకు
పనివిందు నేనిల్పు - భరతుఁ బట్టమున
నెచ్చరికను భ ర్త - నెవ్వేళఁగాంచి
మెచ్చురాసేవ నెమ్మొయిఁ - జేయు మనుము
నయ్యుచి త్తంబు రా - నశ నాదులందు
నెయ్యోడ భయభ క్తి - సీవు వర్తిలుము ''
అనునంతలో తాల్మి - యరికట్టలేక
జననాయకుఁడు రామ - చంద్రుఁ గట్టెదుట
నెలుఁగె త్తి బెట్టుగా - నేడ్చినఁ జూచి
నిలుపోపరాక - తానిలిచితి నేని 2180

తప్ప కార్యంబని - తల్లిదండ్రులకు
నప్పుడ వలవచ్చి - సాష్టాంగ మెరఁగి
మఱలి చూడక కై క - మందిరంబపుడు
చిఱునవ్వు మోమునై ఁ - జిట్టెడ వెడలి
కోపశోకంబుల - గుందు లక్ష్మణుని
చూపుల నూరార్చి - చూచుచోనెల్ల
మొ త్తమానభిషే.క - ముఖ్య వస్తువులు
చి త్తగింపుచుఁ బ్రద - క్షిణముగావచ్చి
లాలిత సామ్రాజ్య - లక్ష్మీ బాసియును
శ్రీలెంచి యతులవి - శేషలక్ష్ములను 2190

మేనిచెల్వమర భూ - మియు వైభవములు
మానికై వడిఁ బాసి - మదిరండిలంగ
నే వికారము లేక - యెవ్వరి వెంట
రావలదనుచు ఛ - త్రము చామరములు
విడుదులు చెక్కెముల్ - భేరిమ్రుదంగ

మురవాదులును మును - మున్ను వారించి
మృదువచనముల భూ - మి జనాళినెల్ల
హృదయ రంజనము వ - హింపఁ జేయుచును
తనవాడు మిగుల చిం - తల నొందకుండ
మనసు చల్లఁగ జేయు - మాటలాడుచును 2200
తల్లియింటికి సుమి - త్రా పుత్రుఁగూడి
యల్లన వచ్చుచో - నట మున్నుగాఁక
నగరిలోనున్న కాం - తా జనంబెల్ల
పొగులుచు కై కేయి - బూ మెలం దగిలి
అక్కటా! రాజుకామాం - ధుఁ డీనీతిఁ
దక్కి యీయింతికి - దక్కి రాఘవుని
వెడలి పొమ్మను మాట - విని యూరకుండి
వెడబుద్ధియై లేని - వెతలఁ బొందెడును
రామునికా యీయ - రణ్య ప్రయాణ
మేమని? విధి నెంత - మెటులోర్వ గలము 2210
కౌసల్య మాఱుఁ గాఁ - గనుచుండు మనల
నీసెఱుంగఁడు మన - మేమి సేసినను
నొరులు గోపించిన - నోర్చిసై రించు
తరతమత్వ ములనం - దఱుఁ బ్రోవనేర్చు
అనివత్సములఁ బాయు - నట్టిధేనువులు
యనువున విలపించు - నా ర్తరవంబు
రాజన్య శోకాగ్ని - రవులు కొల్పంగ
రాజీవనయనులు - రామ లక్ష్మణులు
వినయును వినసట్లు - వృద్ధసేవితము
జనిన గృహద్వార - సవిధంబుచేరి 2220

వారు ప్రత్యుత్థాన - వైఖరుల్ నడప
నారసి మన్నించి -యవ్వలికట్య్ర
భూసురవృద్ధులఁ - బొగడనివారు
చేసిన మంగళా - శీర్వ్నతులంది
అవలి యంతరమున - కరిగిన నచటి
యువతులు కౌసల్య - యున్నెడకేఁగి
తమరాక వివరింపఁ - దారునువెంట
దమతల్లి యుండు చెం - తకుఁ జేరునపుడు.

-: కౌసల్యతో నడవికిఁ బోయెదనని రాముఁడు చెప్పుట :—

ఆరేయి సకల దేవా - రాధనములు
నారాయణ స్మర - ణములు సేయుచును 2230
ఆదినంబెల్ల బ్రా - హ్మ్ణ సమర్చనము
లాదిత్య చంద్ర బృ - హస్పతి ప్రముఖ
నానాగ్రహ ప్రస - న్నత్వనిదాన
మానిత శాంత్యాది - మంగళాచార
నియమితంబగు వస్తు - నికరంబుచూచి
ప్రియసోదరుఁడు కంటఁ - బెట్టిననీవు
కరమున వారించి - కలఁక యడంచి
యిరువురు గదియరా - నెదురులు చూచి
అప్పుడాసన్న ప - ట్టాభిషేకమున
కుప్పొంగి తనకున - భ్యుదయంబుఁగోరు 2240
తల్లిపాదములపై - దలమోపిమ్రొక్క
చల్లని చూపుల - సాధ్వి కౌసల్య
తనయుని నిండారఁ - దనదు కౌఁగింట

నునిచి మూర్ధాఘ్రాణ – మొనరించి యులరి
"రామ! పురాతన – రాజర్షి వరుల
యామేరఁ గీర్తియు – నాయువుఁ గలిగి
వివిధ నైభవముల – వెలయుదుఁగాక
యవనీశ్వరుని కృప – నభిమేక మొంది
సత్యసంధుఁడు రాజు – సామ్రాజ్యపదవి
నిత్య సద్గుణశీలు – నికి నీకు నొసంగి 2250
పరమాయు రున్నతిఁ – బరగితోకైక
విరచిత స్తుతులచే – విలసిల్లుఁగాక
అన్న యాకొంటివి – యన్నమే నిడఁగ
మన్నన భుజియించి – మందిరంబునకు
నరుగు మీవ "నిపీఁ – టలన్నఁడమ్మ్రొలకు
సరిగాఁగ నునుపఁ గా – సల్య వాక్యములు
వినిసిగ్గుతో మోము – వెలనెలఁగాఁగఁ
దన తలవాంచి యే – దండకాటవికిఁ
జనువాఁడ నిమిషాంచి – చనియెద ననుచు
జనని! వచ్చితినేను – జానకిఁగోఁడ 2260
యీవార్త యిప్పుడే – యెఱిఁగించి వనికిఁ
బోవఁగా వలయు నొ – బ్బునఁ బంపు మిపుడు
చనదింక మునివ – రాసనములంగాని
కనకాసనములపైఁ – గదిసి కూర్చుండ
సహజంబులగు కరాం – జలు లింతెకాని
విహితమే యపరంజి – పెడఁదపళ్లెములు
కందమూల ఫలాది – కము లింతెకాని

యందంబు గాదురా – జొన్నభోజనము
నీకు నీలక్ష్మణు – నికి మహీసుతకు
నేకడఁ దరివచ్చె – నిడుములం బడఁగ 2270
పదునాలు గేఁడులా – పదలెల్ల నొంది
వదలక యేనుండ – వలయుఁ గాననను
భరతునిఁ గట్టను – పట్టంబు రాజు
ధరణి కెల్లను నన్నుఁ – దరమె కాననకు''
అన మొదలంటంగ – నసిచేతఁ దునియు
ఘనతర శాఖ శా – ఖనుఁ బోలి యపుడ
ధరణిపైఁబడిన బృం – దారక రమణి
తెఱఁగున మూర్ఛిలి – తెలివిడి లేక
యిలనున్న కౌసల్య – నెత్తి యూరార్చి
అలయిక బొడవెట్టు – నశ్వ యనంగ 2280
ధూళిబ్రుంగిన మేని – దుమ్ముతాగట్టు
చేలచే దుడిచి స – చేతనంజేయ
రామునిఁజూచి తీ – రని యూర్తి పెనిచి
సౌమిత్రి వినఁగఁ – గౌసల్య యిట్లనియె.
'' గొడ్డువీఁగినయట్టి – కొమ్మలకెల్ల
బిడ్డలులేరను – పెనుచింతగాని
యితరదుఃఖములు వా – రెఱుఁగరు సీదు
కతమున శోకసా – గరమగ్నమైతి
రాజునకేపెద్ద – రాణివాసమను
పూజనీయతలెందుఁ – బొరయ లేమైతి 2290
అనుచిచారములచే – నడలెడునాకు
నినుఁగూర్చియిటమీఁద – నిర్విచారముగ

నుండంగ లేనంచు - నుండితి నిటుల
పండెనే నానోము - ఫలము లన్నియును
సవతులందరు నన్ను - చవుకగానెంచి
యవమానవాక్యంబు - లాడుచునుండ
వినునంతఁగడవ యీ - వెలఁదిపుట్టువుల
గొనియు నీఁగించు నె - గుల్మరికలదె
నీవున్నయపుడె యి - న్నిదొసంగులైన
నావల మన సిత్తు - రా? వీరునన్ను 2300
కైకేయికిని దాసిఁ - గావలెనొండె
యాకొమ్మ దానిదా - స్యము సేసి బ్రదుక
వలెనొండెఁగాని యే - వలనఁ జూచినను
కలదె రాఘవ! నాకు - గతివేఱెయింక?
కైకేయిచల్లని - కడుపునఁబుట్టి
లోకంబు నీవె నో - లుటకు రప్పించి
కట్టడి నగునాదు - కడుపున నేల
పుట్టించె నిను ధాత - పొరపొచ్చముగను
మగఁ డొల్లనట్టి యు - ష్మగువల కెందు
జగమెల్ల వెదకఁ బూ - జ్యతలేలకల్గు? 2310
పరిజను లెల్లను - భరతునిం గొలిచి
సరకు సేయరు నన్ను - సవతుల మొగము
చూచియే శిరము వం - చుక సంచరింప
నాచాయ కైకయేను - ని పల్కఁ గలదొ?
కొడుక! నీకును తండ్రి - కోరియు వేడి
వడుగు చేసిన తర - వాత నెమ్మదిని
నేనుండితిని పది - యేడేండ్లు కైక

చేనింక నేనేమి - సేగులందెదనొ !
నీమోము చూడక - నిమిష మాత్రంబు
రామ ! యేక్రియఁ దాల్తు - ప్రాణముల్ మేన 2320
నియమవ్రతంబు ల - న్నియును గావించి
నియతి నుండుట లెల్ల - నిష్ఫలంబయ్యె
యీమాట వినియు నేఁ - డేలనో యవిసి
యేమియుఁ గాకున్న - దిపుడు నామనను
యేటి వెల్లువచేత - నిడియు గట్టునకుఁ
బోటిదై దినదినం - బులఁ దీరవలసె
పంచాననము లేడిఁ - బట్టిన యటుల
గొంచు నేఁగఁ డదేల - కో నేఁడు జముఁడు
యమపురి చోటులే - దయ్యెనో తనకు
సమయంబు లందునా - శము లొందువారి 2330
కరణి యే చందమో? - కాన నత్తెఱఁగు
విరియదు మే నయో ! - వినిమయంబగుచు
వ్రతదాన నియమ ప్ర - వ ర్త నాద్యములు
వితలయ్యె వెతలయ్యె - వేడుక లెల్ల
చవుటనేలను వెదఁ - జల్లు బీజములు
హవనికం బోలివోవ - నాత్మ పుణ్యములు
నావు లేఁగనుఁ బాసి - యఱచినయట్లు
చావులేకునికి వి - షాద వేదనల
వేగింపఁ జాల నీ - వెంట నరణ్య
భాగంబులకు వత్తు - పైనమై యిపుడె" 2340
అనిమోము మీదఁ బ - య్యద గొంగుఁజేర్చి
తనచెంత కిన్నర - తరుణియుం బోలి

యెలుఁగెత్తి యెగవెక్కి – యేడ్చుచునున్న
కలఁగు చిత్తంబుతోఁ – గౌసల్యఁజూచి
యీసును రోషంబు – నినుమడి గాఁగ
నాసుమిత్రా పుత్రుఁ – డలుక నిట్లనియె.

—: కౌసల్యను లక్ష్మణుఁడూరడించుట :—

" ఓయమ్మ ! శ్రీరాముఁ – డూరకే యేల
శ్రేయోభి వృద్ధులు – చెదిరి పోనాఁడి
యడవుల కేఁగ నా – యాత్మకు నిట్టి
వెడబుద్ధి సరిపోదు – విషయాతురుండు 2350
స్త్రీలోలుఁడును వైన – క్షితిపతికైక
చాలనిర్బంధింపఁ – జనవు చెల్లించి
మాఱాడ నేరఁడు – మన రాముమీఁద
నేరమిట్లని పల్క – నేర్చునే యొకఁడు
క్రోహంబుఁ గల్లయు – రోషంబు వెదకి
యూహించి పై మోప – నోపునే రాజు
త్రికరణాచారుండు – దేవతుల్యుండు
సకలసద్గుణగనై – శ్వర్య పూర్ణుండు
నయశాలి సుజన స – న్మానన్యఁ డుత్తముఁడు
దయగలవాఁడు సీ – తా ప్రాణవిభుఁడు 2360
నీతనయుఁడు నైన – నిర్దోషు రాము
నీతండ్రివలెఁ బుత్రు – నేతండ్రివదలె ?
ఆలికి లొంగిన – యతని మాటలకు
భూలోకమున లొంగు – పుత్రులున్నారె ?
యీ రాజు గతి యన్య – లెఱుఁగక మున్న

కోరి రాజ్యము గట్టు - కొందము మనము
కేల కోదండంబుఁ - గీలించి యేను
వాలాయముగ నిల్వ - వలెఁగాక రామ
ప్రతికూలుఁ డొక్కఁ - డే పట్టంబుగట్టి
ఖ్యాతికెల్ల నిను నభి - షిక్తుఁగావింతు 2370
అందుకుఁ జూపోప - నట్టి వారలను
చిందఱ వందఱ - చేసి వధింతు
బలిమిచే భరతుని - పక్షంబువారిఁ
జలపట్టి పోనీక - సంహరింపుదును
అటుమీద సి య్యయో - ధ్యా పట్టణంబు
చటులత నిర్మను - ష్యంబు చేసెదను
దానఁదీరక యున్న - ధరణి యంతయును
యే నస్త్రవహ్నికి - నిత్తు నాహుతిగ
శత్రుపక్షము వాఁడు - జనపతి నికట
శత్రుఁ డీతఁడె కాన - సంకెలల్ నైతు 2380
కాదేని యొకమాటఁ - గడతేఱ్తుఁ బట్టి
యీదుష్ట మానసు - నిదియె నాపూనిక
తప్పిన గురుడైన - దండింపు మనుచుఁ
జెప్పి రాగమశాస్త్ర - సిద్ధాంతవిదులు
కైకేయి ప్రేరేపఁగా - మెత్తఁబడిన
నీకు నిట్టి యవస్థ - నేఁడు వాటిల్లె
యే రాజనని మది - నెంచియో యీతఁ
డీరాజ్య మాలికి - నీయఁ జింతించె
నినుఁ బేలుపుచ్చిన - నేఁబగయైన
తనకేది శక్తియో - ధరణి నిచ్చుటకు ? 2390

సోమానవతి! నిక్క - మొకమాట వినుము
రామునియందె పో - రామి నాకెపుడు
తప్పదు నాదు కో - దండంబు నాన
చెప్పితి సుకృత సా - క్షికముగా నీకు
నామాట మీఱి వ - నంబుల వెంట
రాముఁడు పోవునే - రముమీఁదమోపి
యితనికిఁ బ్రీతిగా - నీ శరీరంబు
హుతవహార్చ్చలకు నా - హుతి సేయువాఁడ
యేనుఁ గల్గఁగ నీకు - నీచింత యేల?
మానిని! మానవ - మ్మా!" యంచుఁ బలుక 2400
ఆ సుమిత్రా పుత్రుఁ - డాడు మాటలకుఁ
గౌసల్య రఘువీరుఁ - గాంచి యిట్లనియె.
"అన్న! రాఘవ! తమ్ముఁ - డాడినమాట
విన్నావె కదనీకు - వినఁ గూడదేమొ
ఆలోచనముచేసి - యది హితంబైన
మేలెంచి నాదుని - మి త్తంబుఁ గాఁగ
నడపింపు కాదేని - ననువెత బెట్టి
నడికి నోర్చినకైక - చనవు చెల్లింపు
ననుడించి నీవు వ - నంబులకేఁగ
చనునయ్య యెఱుఁగవె - సకల ధర్మములు? 2410
మాతృ శుశ్రూషయే - మఱిక కశ్యపుఁడు
ఖ్యాతిగా నమర లో - కసుఖంబు లందె
దశరథు మాటచం - దమున నామాట
కుశలంబు దలఁచి నీ - కునుఁ జేయుటొప్పు
తల్లి యేకద పర - దైవతం బనుచు

నెల్లెడ నిగమంబు - లేవేళఁ బల్కఁ
వనికిఁ బోవఁగ నేల ? - వం దెదునాదు
మనసు చల్లఁగఁ జేసి - మనుము కుమార !
కాదంటివే జన - క తనూజఁ గూడి
యాదండకాటవు - లందు నీదండ
నాకుల నలముల - నాఁకలిదీర్చి
శోకంబు లేనట్టి - చో వసింపుదము
విడిచి పోయెదనన్న - వేగఁ బ్రాణములు
విడుతునే బ్రాయోప - వేశంబు చేసి
పిప్పలాదుండను - పృథివీసురుండు
తప్పి సముద్రుఁ బా - తకుఁ జేయురీతి
మాతృ హత్యాదోష - మహితుండు ఘోర
పాతకి యనుపింతుఁ - బ్రజలచే నిన్ను
వనముల కరుగంగ - వలదు చాలింపు ”
మను తల్లితోడ ని - ట్లనియె రాఘవుఁడు.
“ వేఁడెద నిన్ను వే - వేలైన దండ్రి
నేఁడు వల్కఁ-నమాట - నేమీఱఁ జాల
గురుని యోగంబుచే - గోహత్యచేసి
దురితంబులనుఁ బాసెఁ - తొలుత కండుండు
తనతండ్రి ముదుసలి - తపము తాఁమోచి
ఘనుఁడు పూరుఁడు వంశ - కరుఁడై యొసంగె
తమపితృహితము నా - ధారుణీంద్రవ్వి
గమసియు సగరులు - సద్గతిఁ గనిరి
జనకుని పంపున - జనయిత్రిఁ ద్రుంచి
మునుభార్గవుఁడు లోక - మునఁ బుణ్యుఁడయ్యె

పితృవాక్య మొనరించి - పృథివి నసేకు
లతిశయ విఖ్యాతు - లందిరి మతియు
నేనట్ల తండ్రికి - హితమాచరింపఁ
బూనితి దాన నె - ప్పుడు హానిరాదు
అమ్మ ! నీకిటులాడ - నగునే " యటంచుఁ
దమ్మునిఁజూచి సీ - తా విభుఁడనియె.
" ఓయి ! లక్ష్మణ ! నీకు - నుల్లంబు లోన
నాయందుఁగల ప్రేమ - నాయదిం గలదు
యెఱుఁగుదు నీశౌర్య - మెఱిఁగియు నీతి
దొఱఁగి యిట్లాడుటల్ - ద్రోహంబుగాదె 2450
ధర్మంబె లోక - హితంబు ఘనంబు
ధర్మంబునందెస - త్యము బాదుకొనియె
తండ్రియాజ్ఞ మెలంగ - ధర్మంబు తల్లి
దండ్రుల మాటలు - దప్పింపరాదు
కైకేయిమాట ని - క్కము రాజుమాట
యీ కీడుమాట - నీ వినులాడదగునె
వలవదీపలుకని - వారించి తల్లి
కెలఁకునఁజేరి భ - క్తి నమస్కరించి
" దేవి ! నాకునుఁ బ్రసా - దింపు మనుజ్ఞ
యే వనభూముల - కిపుడె పోవలయు 2460
నిప్పు డొగాదని - యేమన్న తనకుఁ
దప్పిన దానవు - తల్లివిగావు
నీ దీవెనలచేత - నే వనవాస
ఖేదముల్ మానిసా - కేతంబు చేర
వలయుఁగావున స్వ స్తి - వాదంబొసంగి

యెలమితోఁ గానల - కేఁగి రమ్మనుము
పదునాలుగేఁడులు - పదునాల్గుగడియ
లదియెంత నాకు - నీ వనిపినం జాలు
ఆకసంబున నుండి - యవనికిఁ వచ్చు
నాకల్పకీర్తి య - యాతి చందమున
మఱలివచ్చెద నీదు - మది యులరింతు
మరి తరవాత నీ - మాట చేసెదను
నీవు సుమిత్రయు - నీ లక్ష్మణుండు
నా వసుధాపుత్రి - యందఱుఁగూడి
మనరాజు చెప్పిన - మాటలో నడచి
మనువారమిది - సుమీ మర్యాద మనకు
ననుకూల మగు నన్న " - యా రాము మాట
తనమది నెంచక - తల్లియిట్లనియె.
" నీవులేనట్టి నా - నియమంబులేల ?
యీవిశ్వ జనులచే - యెన్నికయేల ?
తగవేల ? సుఖమేల ? - ధర్మంబులేల ?
పగయేల ? హితమేల ? - పదవులచేల ?
అమరలోకం బైన - నదియేల ? సర్వ
సమచరిత్రునిఁ గత్య - సంధుఁ గుమాడు
నిన్నుఁ జూచుచు చెంత - నేయున్నఁజాలు
నన్నియు నేనొల్ల - నన్యంబులైన "
అని నిశ్చయంబుగా - నాడిన తల్లి
యనుపమదైన్య వా - క్యంబు లాలించి
కొఱివిఁ జూచిన యేను - గునుఁ బోలి చాల
వెఱచి యా శ్రీరామ - విభుఁ డిట్లులనియె.

'అదియేమి లక్ష్మణ! - యమ్మయన్నట్ల
మదికిఁ దోఁచినయట్టి - మాటలాడెదవు!
తొల్లిమన్వాదులు - దుఃఖంబు సుఖము
నెల్లెడం బ్రాపింప - హేతువుల్ గాఁగ
ధర్మార్థ కామసం - తతి నెందు పలికి
ర్మిలితోడ నే - నది సమ్మతింప
నాదు సిద్ధాంత ని - ర్ణయ మెటులన్న
నాదిఁ బల్కిన ధర్మ - మాచరించెదను
సందుచే నితరంబు - లన్నియుఁగల్గు
నిందుకు దృష్టాంత - మెటులంటివేని 2500
వలచినవ్రై వశ - వర్తిని యగుచు
వెలయు పుత్రులఁగన్న - వెలఁది యొక్కరిత
కలిగిన ధర్మార్థ - కామసౌఖ్యములు
గలిగించు కరణి నొ - క్కట (గలిగించు)
సకలజనద్వేష - జనక మర్థంబు
ప్రకటమౌ నింద కా - స్పదము కామంబు
అటుగాన నేయే ప్ర - యత్నంబులందుఁ
బటుమతి ధర్మ్మత - త్పరుఁడు గావలయు
గురుఁడు వృద్ధును తండ్రి - కువలయేశ్వరుఁడు
పరికింపఁ దానయౌ - పార్థివో త్తముఁడు 2510
నానతిచ్చిన యర్థ - మాదలయందు
బూనికావించుట - పుత్రధర్మంబు
మనతండ్రి కౌసల్య - మగఁడట్టిరాజు
మనకెల్లగతి గాక - మరివేఱు కలదె?
రాజు జీవంతుఁడై - రాజ్యంబుసేయ

నేజాడ నావెంట - నేవత్తుననుచు
కౌసల్యపలికెడుఁ - గంటివే ! " యనుచు
" నోసాధ్వి ! దీవెన - కొసగుము నాకు
వనవాసమూడ్చి - వచ్చెదఁదిరిగి
తనకేల ? నొల్లన - ధర్మరాజ్యంబు
యీరాజ్యకాంక్షచే - యేఁగి ర్తివదల
నేర నే "నని తన - నిశ్చితార్థంబు
తమ్ముఁడు వినుచుండఁ - దల్లితోఁబలికె
నెమ్మదిలోపల - నే ప్రదక్షిణము
చేసి పోవుదు నని - చెంగట మిగుల
గాసిలి బుసకొట్టు - కాలాహిరీతి
యున్న లక్ష్మణుఁ జూచి - యూరార్చి చాల
మన్నన సాత్త్విక - మతి రాముఁడనియె.

—: లక్ష్మణుని రోషమును రాముఁడుఁబోగొట్టుట :—

" శోకరోషంబుల - సుడి గొనియుండ
నీకేల ? విభు మాన - నీయుఁగాఁ గనుము
వలవ దీయభిషేక - వార్త చిత్తంబు
నిలువఁబట్టుము నా వ - నీప్రయాణంబు
నభిషేకయత్నంబు - నటులచేకూర్చి
యభీమతింపుము కైక - యనుమానముడుపు
గణుతింప నాసాధ్వి - కడనాహితంబు
ఋణమైనఁ దామ - సించఁగ రాదు నాకు
తలితండ్రులకు నహి - తము కలనైన
దలఁచుట లేదు స - త్యపరాక్రముండు

సత్యసంధుండు - నైన జనకుండె సుమ్ము
ప్రత్యక్షుడైవంబు - పరికింపనాకు 2540
నతనికి పరలోక - హానిలేకుండ
ప్రతిపాలనముసేతు - పలికినపలుకు
సత్యంబునకు రాజు - సంతాపమంద
సత్యంబు నేఁజూచి - సహియింపఁగలనె ?
కావున వనికేఁగఁ - గలవాఁడ నిపుడె
భావించి యీదేవి - భరతునిం దెచ్చి
గ్రక్కున పట్టంబు - గట్టుకోనిమ్ము
మిక్కిలి వేడుక - మెఱయించువాఁడ
జడలు వల్కలము లి - చ్చటఁదాల్చి పురము
వెడలునప్పటి నాదు - వేషంబుచూసి 2550
నా వనవాస మే - నరులకునైన
భావంబులనుఁ గోరఁ - బడు వారికెల్ల
జాగేల ? మనసులు - చల్లఁగాఁజేతు
వేగంబుగా వట్టి - వెత నింతెకాక
చేకూడు రాజ్యంబు - చెదరిపోవుటకు
దాఁకొన్నదైవ యు - త్నంబు ఋణంబు
దైవానుగూల్య మి - త్తరిఁగల్గెనేని
కావింపనేర్చునే - కైకయిత్తెఱఁగు
కైకేయి యెడనాకు - కౌసల్యకన్న
నేకడ భయభక్తు - లెచ్చుగానడతు 2560
భరతుని కన్న నా - పట్టున నెపుడుఁ
గరుణయు నెనరు న - గ్గలము కైకకును
అదినీవు నెఱుఁగుదు - వట్టి కైకేయి

చెదరనాడుట విధి - చెయ్దుగాకున్న ?
నాకిట్టిరాజ్యహీ - నత యిట్టిబుద్ధి
కైకకుం గలుగుట - కర్మకృత్యంబు
యిందుచే దైవంబు - హెచ్చని జనుల
కందరకునుఁగాన - నయ్యో చూచితివె ?
అన్నికార్యములు దై - వాధీనబుద్ధి
నెన్ననేరకక్రోయ - నెవ్వారితరము ? 2570
భయముఁ గ్రోధము నులో - భమును లాభంబు
జయ మపజయమును - శర్మంబు వెతయు
మొదలైన వ్యాపార - ములు కొనసాగు
నది ధ్రువంబుగ దైవ - యత్నంబుసుమ్ము
మునులును తమ తపం - బులు పోవనాడి
యనయంబు కామమో - హక్రోధములకు
లోనౌటధాఖణి - లో జనులొకటి
గానెంచ వేఱొండు - గా నౌటయెల్ల
దైవయత్నమె కాన - తనరాజ్యహాని
నేవలఁబరితాప - మేల వొందుదును ? 2580
శుభము చేకుర దిట్టి - చో గాన నీవు
నభిషేకసంప్రా ప్తి - యభిలాష ముడిగి
యందుకై తెచ్చిన - యట్టి తీర్థములు
నం దభిషేకింపు - మడవి కేఁగుటకు
వనవాసమునకేఁగు - వానికినేల ?
తనకు నీ మంగళా - ర్థ సువర్ణపూర్ణ
కలశోదకస్నాన - కలన యొప్పిన
తలఁచివేఱుగఁగైక - ధరణీశు దూఱు

నీవుచింతింపకే - నీటిచేనైన.
నీవేళ నాతలం - పెఱిగికావింప 2590
నామతంబున రమ్ము - నామది మిగుల
కామింపుచున్నది - కానలుచేర
నేరాజ్యమొల్లక - యేఁగరె తొల్లి
ధీరులు వనులకెం - తేమేలుఁదలఁచి
అదియె నామదికిఁబ్రి - యంబయి తోఁచె
నిదిదైవగతికైక - నేలదూరెదవు?"
అనిపల్కఖేదమో - దాయత్తచిత్త
వనరుహుఁడైతల - వాంచి యుష్ణానుచు
నురగంబురీతి ని - ట్టూర్పులు నిగుడ
హరిమాడ్కిచూడ భ - యంకరుఁడగుచు 2600
కోరవోవుచు ముడి - గొన్నకన్నుమల
గారదాఁకిన మీను - గతి మూళిఁగదల
కన్నులచెంగావి - గన్గొమ్మెత్తి
యన్నతోలట్మ్ణుఁ - డప్పు డిట్లనియె.

—: దైవబలంబుకన్న పురుషకారమే ప్రబలమని
లక్ష్మణుఁడు చెప్పుట :—

"తండ్రికిం దప్పని - తఁడు రాజ్యకాంక్ష
వేండ్రమైనది రామ - విభుని చిత్తంబు
మనలఁబ్రోచునె యిట్టి - మర్యాదవాఁడు
మనముల నితని న - మ్మఁగరాదటంచు
జనులెంతురో యను - శంకచే నీవు
వనులకేఁగెదనన్న - వలవదియ్యెడల 2610

అసమర్థమగుదైవ - యత్నంబు శౌర్య
లసమానుఁడగురాజు - లక్ష్మింపదగునె ?
అలవడియున్న ట్లు - త్రాచారభూషి
గెలువుము దైవంబుఁ - గేకయరాజ
తనయ బుద్ధులు విని - దశరథవిభుఁడు
కననీఁడు కపటంబు - కల్ల నెయ్యమున
మంచివారునుఁబోలి - మచ్చిక సేసి
కించుఁదనంబునఁ - గీడాచరించు
వారలుగలరట్టి - వారల నెఱుఁగ
కే రీతి మోసపో - యెద వాత్మనమ్మి 2620
యభిషేకమిది నిశ్చ - యముగాక మున్నె
యభిలషించి వరంబు - లడిగెనే కైక
యీ మాటవినికద - యిప్పుడు వేడె
నామున్నె నీకిచ్చె - నవని భూవరుఁడు
ఆలితో నేకాంత - మాడినమాట
మేలెంచి సత్యంబు - మేకొనువాఁడు
ఆసత్య మెటుపోయె ? - నందఱువినఁగ
జేసెద నిను నభి - షేకమన్నపుడు
యిందులకేరీతి - నేఁదాళియుందు
నిందితుండైయవి - నీతివాఁడైన 2630
కామాతురుండైన - ఖలుఁడైన చిత్త
మేమరి భ్రమసిన - నెవ్వారి పలుకు
నడపింపరాదని - నయశాస్త్రవిదులు
నొడువుదు రితఁడట్ల - నోరెత్తవెఱచి
యూటదానికి లొంగి - యధముఁడౌ వాని

మాటకు నీయట్టి – మానుషాధికుఁడు
కైకెయి దొరసానిఁ – గానెంచి యామె
యేకీడుదలచిన – నేమియుననక
నాపదలొందెద – ననియున్న నీదు
పాపంబు చూచియో – బరితపించెదను
కోరగఁదగు మేలు – కోరక కీడు
గోరువారల కెల్ల – గురుఁడవై నావు
అన్నిటఁగొఱమాలుఁ – నంచేద రీతి
నెన్నెదుదైవంబ – యిటుచేసెనునుచు
యిదిదైవకృతమని – యెంచెదవేని
మదిలోన నీవు నా – మతము చెల్లించి
అట్టికార్యముదైవ – యత్నంబుఁగాఁగ
గట్టిగా మదినెంచి – కావింపుమటుల
పురుషయత్నముచేతఁ – బొలుచు ధీరుండు
తఱుమిఁదాఁద్రోయును – దైవయత్నంబు
అట్టిపౌరుషశక్తి – నలరు నాకతన
యెట్టిచోదైవంబు – నెఱుఁగనయ్యెడును
నీ మేలుగనఁగోరు – నిఖిలలోకులను
నామతంబ తలంచి – నడవఁజేసెదను
దైవబలంబు మ – త్తగజంబుఁ ద్రిప్ప
మావంతు గతి నేను – మరలఁద్రిప్పెదను
యేనిన్నుఁగట్టెద – నిపుడు పట్టంబు
దీని కెవ్వరు సమ్మ – తింపకయున్న
హరిహరబ్రహ్మాదు – లడ్డమైరేని
భారిగొందు నపుడనా – భుజశౌర్యమొప్ప

ముల్లోకములు నొక్క – మొత్తమై మీఁదఁ
బెల్లుగిల్లినఁద్రుంతు – భీకరాస్త్రమున
వనవాసములనుండ – వలెనని నిన్నుఁ
గనువారినేనుంతుఁ – గానలయందు
వేవేలువర్షముల్ – విశ్వమంతయును
నీవేలి తరువాత – నీకుమారకుల
మహికిఁబట్టముగట్టి – మఱిపొమ్ము వనికి
యహితుఁడౌభరతుని – కవని గానీను
యీరాజుమాటచే – నియ్యకోవేని
ధారుణి నాదు ప్ర – తాపంబుచేత 2670
నీముద్రతల మోచి – నిష్కంటకముగ
రామ! యేఁబాలింతు – రానీయ నొకని
నిర్వహింపకయున్న – నేనన్నమాట
యుర్విపై గలయూ – యుధోపజీవ్యులకు
వెలితియైచనువాఁడ – వినుము నా ప్రతిన
చలముతో నిదినాకు – సాధించుకొంత?
కానిచో నీ విల్లు – ఖడ్గబాణములు
నే నలంకరణార్థ – మేతాల్చుకొల్ల?
సాధనాంతరములు – శత్రులనెల్ల
సాధింపఁ గాక పూ – జలుసేయకొఱకె? 2680
ధనువునేఁదాల్చినఁ – దా బంటననుచు
ధనువొందునే దేవ – తా నాథుఁడైన
మనుజులలో మాకు – మలసి నాతోడ
మొనసేయనున్నారె – మూఁడులోకముల?
బలిమిచేఁ జతురంగ – బలము నాచేత

పొలియునప్పుడు గజం - బులు వడియుండ
మెఱుపులతోఁగూడు - మేఘుంబు లవనిఁ
దెరలినగతినున్న - దీతి చూచెదవు
శరదాహుణానల - జ్వాలలచేతఁ
బరస్వైనగహనంబు - భస్మీకరింతు 2690
విశదంబుగాఁగ నా - విక్రమంబిపుడె
దశరథుపూనికె - దప్పింపఁ దలఁచె
కేయూరకుంకుమాం - కిత మైనయట్టి
యాయతాత్మీయ బా - హాయుగళంబు
నీయవసరముల - నీప్రోచుఋణము
పాయఁడ్రోయక యేమి - పనులకామిాఁద ?
నాభుజాకండూతి - ననునెచ్చరించె
నాభరతునిఁ జూపు - మనిపెచ్చుపెఱిగి
పనిగొమ్మతామసిం - పక నీకునేల ?
యనుమానములు తల్లి - యనుమతి వినుము. 2700
నావిన్నపంబు మ - నంబునఁజేర్చి
దేవ ! కాదని యీన - తి యొసంగవలదు "
అనిపల్కు లక్ష్మణు - నాగ్రహం బెఱిఁగి
యనునయోక్తుల రాముఁ - డతని కిట్లనియె.
" అన్న ! లక్ష్మణ ! నాకు - ననుగుణంబైన
యెన్నిక నిమది - నెన్నుమీ " యనుచు
మాఁతాడుకుండ ప - ల్మారునేనిన్ను
కూరిమితో వేడు - కొనను నీవిట్లు
నాతలం పెఱిఁగియు - ననుమీఱి పలుక
నీతియె " యనుచుక - స్నీహ మోఁదుడిచి 2710

సౌమిత్రి నూరార్చు - సమయంబునందె
రామునిఁజూచి ధా - రాళంబుగాఁగ
కన్నుల వెన్నీరు - కాలువల్‌గట్ట
సన్నుతశీల కౌ - సల్య యిట్లనియె.

—: రాముఁడడవులకు బోవ కౌసల్య యంగీకరించుట :—

" రామ! నాకును దశ - రథునకుఁ బుట్టి
యేమేర నీవుంచ - వృత్తి నుండెదవు?
నినుఁగానలకుం బంపు - నృపతి నెవ్వాఁడు
కనికొల్చి నమ్మియే - గతినుండువాఁడు
ధరణీశు సత్యమై - తన యదృష్టంబు
దరమించె నిన్నుఁ గాం - తార వీథులకు
" రాకుమీవన " వెంట - రాకేలయుందు
నేకైవడిఁ దరింతు - నీశోకజలధి 2720
కన్నతల్లినిఁ గాని - కైకచే నేల
ననొప్పగించి కా - నలకు నేఁగెదవు?
వలదంచు " మిక్కిలి - వాపోవఁ జూచి
తలఁకక రఘుకులో - త్తముఁ డిట్లులనియె,
" ఓయమ్మ! నావెంట - నుగ్రాటవులకు
నీయెడ నీవురా - నృపతి ప్రాణములు
నిలుప నేరఁడుగాన - నీయట్టి సతికిఁ
దలఁప వచ్చునె యీయ - ధర్మ వర్తనము
రాజుఁ బోషింప ధ - ర్మము గాదటన్న
భూజన నిందలం - బొందుదు మెవుడు 2730

వనవాస మొనరించి – వచ్చెద నీదు
పనుపు చేసెదఁ దీర్చి – పదునాలుగేండ్లు ''
అనియెంత వేఁడిన – నడలుచు లేటి
యనువునఁ దొడక పొ – మ్మని తపింపుచునుఁ
దెలివి చాలని తల్లి – దెసచూచి చాలఁ
గలఁగుచు రాముఁడు – కన్నీరు రాల
కరుణ వెంపునఁ బోవఁ – గాఁ గాళ్లురాక
తెఱఁగేది లక్ష్మణుఁ – దేటి చూచుచును
చెదఱుఁ గుత్తుకతోడ – సీతావరుండు
మదిచిక్కఁబట్టి తా – మటియు నిట్లనియె. 2740
'' అమ్మ ! యీరాజు గ – లంత గాలమును
నెమ్మదియేఁగాక – నెగులేల మనకు ?
భరతుండు సద్ధర్మ – పరుఁడటమీఁద
పరిచర్య సేయునీ – పట్టున మిగుల
కానల కే నేఁగఁ – గడుం జింతనొందు
మానవనాథు నే – మఱుకుమీ నీవు ?
అతివ లేమేమి పు – ణ్యములు చేసినను
పతిసేవ సేయుశో – భనములు లీలేవు
పెనిమిటిఁ గొల్వక – పెక్కు ధర్మంబు
లొనరింపఁ బాపంబు – లొందు నింతులకు 2750
మగఁడె దైవముగాని – మఱి దైవమనుచు
మగువలకే యూగ – మములఁ బేర్కొనరు
ప్రాణవల్లభుఁ డిహ – పర సౌఖ్యదాత
యేణాక్షులకుఁ గాన – నితరంబు లేల ?
వల్లభునకుఁ గాని – వనిత పుణ్యంబు

లెల్ల బొల్లెపోయి - యేఁగు దుర్గతికిఁ
దన నాయకునకు హి - తం బాచరించు
వనిత కోరికలు కై - వశము లన్నియును
కైకమీఁది యసూయ - గలిగి యుండినను
నీ కహితంబులు - నెరయఁ జేసినను 2760

వనికి రాముని బంప - వచ్చునే యనియు
మనను నొవ్వఁగఁ గాని - మాటలాడకుము
పృథివీశు మదినొవ్వ - బిట్టు వల్కినను
వృథసుమ్ము కులశీల - వృత్తంబులెల్ల
శాంతిక పౌష్టికా - చార కర్మముల
నెంతయు నాకు మే - లెంచి భూసురుల
పూజసేయుచు నెల్ల - ప్రొద్దునేమఱక
రాజుఁబోషింప ధ - ర్మంబు తప్పకుము
నేవచ్చు నన్నాళ్లు - నృపతి సౌఖ్యమున
జీవంతుఁడై యున్న - జెప్పెడిదేమి ? 2770

భాగ్య మంతయును - నీ పాలనేనిల్చి
యోగ్యకామిత సిద్ధు - లొందఁ జాలుదువు
అమ్మ యాఁగాదని - యనక నామనవి
సమ్మతింపు " మటంచు - సాఁగిలి మ్రొక్కఁ.
" భావించి మదిచిక్కఁ - బట్టి లెమ్మనుచు
దీవించి నీమది - ద్రిప్పలేనైతి
అన్న సేమముగాంచి - నరుగుము వనుల
కున్నత జయకీర్తి - లొంది క్రమ్మఱుము
కాలంబు దొడ్డది - గావున నిట్టి
యాలోచనలు గల్గె - నైనట్టులయ్యె 2780

పొమ్మని నీకెల్ల వే – ల్పులుఁదోడునీడ
లెమ్మీరల నసాధ్య – మెయ్యదినీకు ?''
అనిరాముఁ జూచియే – కాగ్ర చిత్తమున
'' ననఘ ! జటావల్క – లాదులతోడ
వనవాస మీడేర్చి – వత్తువుగాక
పునరాగమనలక్ష్మిఁ – బొందుదుఁగాక
చేరరమ్మ ''ని పిల్చి – శిరము మూర్కొనుచు
గారాన కౌసల్య – క్రమ్మఱుంబలికె.

—: కౌసల్య శ్రీరామునిదీవించుట :—

'' రామ ! సప్తర్షుల – క్రమమున నీవు
సేమంబుతో వని – శ్రేణిఁ జరించి 2790
నీ సుకృతంబెందు – నిన్ను రక్షింప
గాసియెందును లేక – క్రమ్మరుమయ్య !
వనదేవతలను భా – వన చేసినీవు
కనికొల్చు వారెల్లఁ – గాతురు నిన్ను
గాధేయుఁ డిచ్చిన – కమనీయ శస్త్ర
సాధనంబులు నిన్ను – సంరక్షసేయు
తలిదండ్రు లందు నీ – తలఁకనిభక్తి
యలఘు సత్యమును దీ – ర్ఘాయువు వొసంగు
ద్వాదశాబ్దులును న – వ బ్రహ్మలవని
యాదిత్యులును రాత్రు – లహములు దిశలు 2800
స్థావర జంగమ – చయము వాయువులు
దేవర్షి పితృపూర్వ – దేవతావళియు
వసధు లద్రులును – సంవత్సర మాన

దిన ముహూ ర్తకళావ - ధిక కాలదశలు
నారద దిక్పాల - నాగ గంధర్వ
భారతాదిక వర్ష - పక్షి పుంగవులు
ఆకాశమున వార - లంతరిక్షంబు
నాకీశుఁ డజుఁడు పి - నాకపాణియును
నదులు ద్వీపంబులు - నలినాకరములు
నదములు దై త్య దా - నవ పిశాచములు 2810
ఆగమంబులు ఋషు - లష్టవసువులు
నాగసింహ వ్యాఘ్రు - నానామృగములు
వనులఁ గ్రుమ్మరు నిన్ను - వాత్సల్య మొప్పఁ
గనితోడు నీడలై - కాచి యుండుదురు ''
అనిగంధ పుష్పాక్ష - తాదులు ఘృతము
ననువైన తెల్లని - యూవాలుదెచ్చి
కౌసల్య పరమ మం - గళ కారణముగ
భూసుర కోటి న - ప్పుడ పిలిపించి
హోమముల్ సేయించి - హోతలచేత
నేమీరలను బలు - లిప్పించి స్వ స్తి 2820
వాచనం బొనరించు - వారికి శోభ
నాచారముగ దక్షి - ణాదు లొసంగి
'' అన్న ! వృత్రాసుర - నణగించు నపుడు
మున్నింద్రునకు దేవ - ముఖ్యు లందఱును
నేమంగళము లిచ్చి - రిప్పుడు నీకు
నామంగళము లెల్ల - నవ్వఁగాకరామ!
అమృతంబుఁ దేబోవు - నప్పుడు వినత
ప్రమదంబుచేఁ బిల్చి - పక్షి నాథునకు

యేమంగళము లిచ్చె - నిప్పుడు నీకు
నామంగళము లెల్ల - నవుఁగాకరామ! 2830
క్షీరాంబు రాసి ద్ర - చ్చిన తరువాత
స్వారాజుఁ జూచి య - ద్భాత లోచనుఁడు
నేమంగళము లిచ్చె - లిప్పుడునీకు
నామంగళము లెల్ల - నవుఁగాకరామ !
అదితి వామనుఁడయి - హరి జనియించి
మద మత్తుఁడగు బలి - మర్దించు నపుడు
నేమంగళము లిచ్చె - నిప్పుడు నీకు
నామంగళము లెల్ల - నవుఁగాకరామ !"
అని శిరంబున శోభ - నాఁటిత లునిచి
తనయుని నందిట - తా రఘుగట్టి 2840
వనవాస ఖేదంబు - వదలి ప్రమ్మఱిన
నినుఁ బూర్ణచంద్ర స - న్నిభుఁ బురవీథిఁ
బట్టపు టేనుంగుపై - రాఁగఁజూచు
నట్టి సంతోషమే - ననుభవించెదను
పోయి వత్తువుగాక - పొలిమేరవనులఁ
బాయక తీర్పు మీ - పదునాలుగేండ్లు
దూరమేగెదు సుమీ ! - తూణీరధనువు
లారసి మఱువకు - మన్న యేవేళ"
అనుచు గౌఁగిటఁ జేర్చి - యఖిల దేవతలఁ
దనయుని మీఁదట - తానావహించి 2850
శ్రీరామునికి ప్రద - క్షిణముగా వచ్చి
యోరఁగా నిలిచిన - యుల్లాసమొంది
తనుఁ గన్నతల్లికి - దండ ప్రణామ

మొనరించి కన్నుల - నురల బొప్పములు
తెప్పల నణఁచి ధా - త్రిని యూరడించి
అప్పుడ జననీ మ - హా యతనంబు

—: రాముఁడు సీతకడకుఁబోయి వనగమనము చెప్పుట :—

వెడలి సీతకు నిట్టి - వృత్తాంత మెల్లఁ
దడయక వివరింపఁ - దలఁచి రాఘవుఁడు
నగరు వెల్వడి రాఁగ - నగర మార్గమునఁ
బొగులుచు జనులు గుం - పులు గట్టిచూడ 2860
చేరుమున్నగ నభి - షేక విఘ్నంబు
లేరిచే రాకుండ - నెల్ల వేలుపుల
మనసులోఁ గొల్చుచు - మాటమాటకును
తనరాక కెదురులు - తాఁ జూచుచున్న
ధారుణీ తనయ చెం - తకుఁ దలవాంచి
యేరామలను మొగం - బెత్తి కన్గొనక
సిగ్గు వాటున నుండఁ - జేరి యా సీత
బెగ్గడిల్లుచు నిట్టి - బెడిదంపు మాట
నేరీతిఁ బల్కుఁదు - నీయింతి కనుచు
నోరాడకున్న మ - నోనాథు తోడ 2870
నేమియు నెఱుఁగక - యెద వడి సీత
రామునిఁజూచి ధీ - రత నిట్టులనియె.
" అనఘాత్మ ! నేఁడు బా - ల్యస్వత్యమైన
జనసుత పుష్య న - క్షత్రంబు మీకు
నభిషేకమున కర్హ - మని విప్రులెల్ల

విభునితో ననుమాట - వినియున్నదాన
శతశలాకాశ్వేత - చ్ఛత్రంబు రత్న
చతురంతయానంబు - చామరద్వయము
వందిమాగధగీత - వాద్యముల్ పణవ
దుందుభికాహళా - స్తోకరావంబు 2880
నభిషేకవస్తు వి - న్యస్తహస్తాగ్ర
శుభకర్మనిరత భూ - సురసమృద్ధియును
చతురంగబలమును - సామంతమంత్రి
హిత పురోహిత రాజ్య - బృందంబునాల్గు
హయములంగల యుత్స - వార్థ రథంబు
నయకారణము మృగేం - ద్రాసనోత్తమము
పట్టభద్రలలాట - పట్టియు మౌళం
బట్టపుటేనుంగుఁ - భాసియు దేల
వెలవెలఁగా మోము - విచ్చేయుకతనఁ
గలఁగుచున్నది మిమ్ముఁ - గని నామనంబు 2890
నానతియిండ "ని - యూపన్నయైన
జానకితో రామ - చంద్రుఁడిట్లనియె,
"సత్యప్రతిజ్ఞుండు - సద్ధర్మవేది
యత్యంతధార్మికుఁ - డైన మాతండ్రి
వనవాసమునకేఁగ - వచియించెనన్ను
తనకు పూర్వంబున - దత్తంబులైన
వరములు కైకేయి - వరునిఁ బ్రార్థించి
భరతు నయోధ్యకుఁ - బట్టంబుఁగట్ట
నడిగిన పదునాలు - గబ్దముల్ నన్ను
నడవి నుండఁగఁబంచి - యూకైకపట్టి 2900

బట్టంబుఁ గట్టుకోఁ – బడితల్లి పరము
కట్టడ చేసినం – గడుసమ్మతించి
యేనువచ్చితి నీకు – నెఱిఁగింప నీవు
మానసంబున శోక – మగ్నవుగాక
మున్నాడి భరతుని – ముందఱ నీవు
నన్ను భూషింపక – నడవు మెట్లనిన
ధన్యఁడానృపతి యే – తరితన్నుఁ గాక
యన్యులనుతియింప – నవియేలసై చు
నాభరతుండు ధాత్రి – యంతయునేలు
ప్రాభవంబుననిన్నుఁ – బాటింపకన్న 2910
నందఱ తోడిదే యని – నిన్నుఁబ్రోచు
నందు నేమరియున్న – నది తాళుకొనుము
ఆయన కనుకూల – వై యుండు నీవు
సేయుమా భరతుండు – చెప్పినయట్ల
భరతునికిని రాజు – పాలించెనెల్ల
ధరణియుంగాన నా – తఁడె కర్త మనకు
బోవుదునే వనం – బునకు నిత్యంబు
దేవతార్చనము భూ – దేవతాప్రీతి
దశరథపూజ యు – త్తలకెల్ల సేవ
కుశలబుద్ధినిఁ జేసి – కొలువుమేమఱక 2920
కౌసల్య చింతలఁ – గరఁగకయుండ
బాసటవై ప్రోచు – పగిదియేమఱకు
భరత శత్రుఘ్నులు – ప్రాణముల్ నాకు
తరుణి ! తమ్ములుగారు – తనయులునమ్మ
వారలు చెప్పిన – వై ఖరినడచి

గౌరవంబొందు మే - కడ నన్వయమున
రాజుల చిత్తంబు - రా సేవచేసి
తేజంబుఁగాంచుట - తెల్లమెల్లరకు
నించుకదప్పిన - నెంత లేదనుచు
నెంచి సహింపరు - హృదయంబులోన 2930
ననుకూలులై యుండు - నన్యులనైన
మనసిచ్చి చనవిచ్చి - మన్నింతురెపుడు
కడనున్న తనయుల - కడకుఁద్రోయుదురు
పుడమియేలెడువారి - బుద్ధులీతెఱఁగు
నటుగాన భరతుని - ననునరింపుచును
పటుమతివై భయ - భక్తుల మెలఁగు
నిజమున నుండుము - నీవీక్షణంబు
విజనాటవుల కేను - వెడలి పోవలయు
నెవ్వరు నప్రియం - బెన్నకయుండ
పువ్వుఁబోణి ! మెలంగు - పోయివచ్చెదను'' 2940
అని రఘువరుఁ డాడు - నట్టి మాటలకు
వనజాక్షీ ప్రణయపూ - ర్వకముగాఁబలికె.

—: అడవికి రావలదనగా సీతకోప మొందుట :—

'' దేవ ! నాతో నిట్టి - తెఱఁగున మీరు
భావింప లాఘవా - స్పద మయోగ్యంబు
నపహాసకర మఖి - యంబు నైనట్టి
యపలాప వచనమె - ట్లానతిచ్చితిరి ?
తల్లిదండ్రులు నన్న - దమ్ములు బిడ్డ
లెల్లరుఁదమ పురా - కృతపుణ్యపాప

ఫలములు తమపాలఁ - బంచుక యుండుఁ
దొలఁగక యనుభవిం - తురు దాఁచియుంచి
ఆరీతిఁగాదుగ - దయ్య వల్లభులు
ప్రారబ్ధ నిజకర్మ - ఫలములన్నియునుఁ
బంచుకొందురు సరి - పాలుగా భార్య
లంచు నాగమవేత్త - లాడుచుండుదురు
యిహపరంబులఁ - బ్రోవ నీశుఁడొక ర్త
మహిళల కిటులాడ - మర్యాదయగునె ?
పురుషులపుణ్యంబు - పొత్తుకాంతలకు
పరిహరించినచేల - పాయుదునిన్ను ?
నీవుకానలకేఁగ - నిచ్చుననుజ్ఞ
దేవ నాకుననుజ్ఞ - తెలియదే మీకు
నెవ్వరునెందుల - కెవ్వరుననున్ను
నెవ్వేళడించి పో - నెట్లగునయ్య ?
కంటకాటవుల మీ - క్రమమునఁనేను
వెంటవచ్చుట గాక - వేఱుగాఁగలనె ?
రాఁదగ వనెడి నే - రమి సేయలేదు
లోఁదాల్మిచే నీర్ష్య - లు నసూయలెల్ల
మానిన గతి నట్టి - మాటయుమాని
యానతియిమ్ము నే - ననుసరించుటకు
దగదప్పలను నీరు - ద్రావి యవ్వెనక
మిగిలినజలము భూ - మినిఁ జల్లినటుల
నను విడనాడిన - నా కేదిదిక్కు
మనసులోఁబరికింపు - మా రఘువీర !

అణిమాదికములైన - ఐశ్వర్యములును
గణుతింప నమరలో - కసుఖంబులెల్ల
పొందుట కన్నను - పురుషునిసేవ
యందునేమఱకుండు - నదియె యుత్తమము
అతివకుఁ గులవధూ - న్యాయమిట్లనుచు
కతలందు వినియునుఁ - గనియెఱుంగుదును
నీ చరణాంబుజ - నియత సేవనమె
యీచారవిధి నాకు - నన్యమేమిటికి ? 2980
కట్టిడి వనుల మృ - గంబులలోనఁ
బుట్టినయింటనుఁ - బోలియుండెదను
నీవెంట రానిచో - నెమ్మదికింపు
గావు త్రిలోక భా - గ్యములు పొందినను
నియమవ్రతంబుల - నిన్నుసేవించి
భయదాటవులఁ దరు - ప్రసవమంజరుల
వాసనలనుఁగూడి - వాసించుచైత్ర
మాసదక్షిణపవ - మానాంకురములు
పొలయ సేదలు దేఱి - పొదరిండ్లలోన
మెలఁగ నీతోఁగూడి - మెచ్చులయ్యెదును 2990
నడవులనెవ్వరి - నైనరక్షింప
కడునేర్చుశక్తియుం - గలిగిననీవు
ననుఁబ్రోవఁజాలవే - నను డించిపోదు
వని యన వలవదీ - యడవులయందు
కందమూల ఫలాది - కములు సేవించి
యుందు నింతియొకాని - యొల్లనేమియును
లేనివి యడిగి తా - లిమి లేక యలసి

యేనిన్ను వెతఁబెట్ట - నెట్టిచోనైన
నెందులకు విచార - మేల ? సీతార
విందలోచన కీవు - విభుఁడవుగాన 3000
నినునెడబాయక - నెమ్మదినున్న
వనులెల్ల నుద్యాన - వనములునాకు
కృతకాచలంబులు - గిరులు నాకెపుడు
శ్రితసఖల్ వన మృగీ - శ్రేణులన్నియును
పూవుఁబాన్పులు తృణం - బులశయ్యలెల్ల
నీవున్నస్థలమయో - ధ్యాపట్టణంబు
లాలిత కంసమూ - లములు రాజాన్న
మేల నిన్నెడవాయ - నితరభోగములు ?
గిరులును చరులును - కింజల్కమంజు
సరసిజాకరముల - చలువనీడలను 3010
కాననఁగోనల - గైరికంబులను
నానారుఝరినదీ - నదములయందు
నామదిలో ప్రాణ - నాయక ! నేఁడు
కామించితిని నిన్ను - కలసిచరింప
వలదన్న ప్రాణముల్ - వదలుదు నిన్నుఁ
దలఁపుచు నొక ముహు - ర్తము పాయఁజాల''
ననుచుఁగన్నీటితో - నడలు భూపుత్రి
గని రఘువీరుండు - కరుణనిట్లనియె.

—: సీతకు రాముఁడు వనవాస కష్టమునుఁ జెప్పుట :—

''ఉత్తమకులజాత - పుర్వితనూజ
విత్తతి నాదు గే - హిని వయ్యునీవు 3020

ధర్మంబు మదిలోనఁ – దప్పక నాదు
శర్మంబుగోరి యి – చ్చట వ్రతాద్యములు
నడపుచునుండక – నావెంటనేల
యడవుల కేవత్తు – ననిపల్కెదీవు
యేలచేసెదవునా – కింతఖేదంబు
చాలింపు వలవ ది – చ్చట నుండుమీవు
సామాన్యమే ? వన – స్థలనివాసంబు
భామినిదుఃఖాను – భవకారణంబు
నేనుంచి నటు లుండు – చే నీకు ధర్మ
మౌనది కాదని – యనరాదు నీకు 3030
హితము వల్కెద సుఖ – మేడది వనుల ?
సతివ ! బాలవు గాన – నంటివిమాట
ఘుమఘుమారావ సం – కుల ఝురీలహరి
తిమిరాతి భయదకు – క్ష్మీలగహ్వరము
ప్రబల హర్యక్ష గ – ర్జాస్ఫాలితంబు
నిబిడ ఘుర్ఘుర రవా – న్విత వరాహంబు
భల్లూక గుటగుటా – ర్భటి భీకరంబు
ఝిల్లీసముత్కీర్ణ – ఝింకరణంబు
గంధ సింధుర ఘటా – ఘన ఘీంకృతంబు
సైంధవ ద్వేష దు – స్తర పల్వలంబు 3040
సముదగ్ర వాత్యాప్ర – చండ మారుతము
కమలా ప్త బింబ తి – గ్మకరాతపంబు
యేకపదీ కంట – కేంధనాపూర్ణ
మా కంతవాది మా – ర్గాపగాశ్రితము
వీత శోణిత సు ప్త – భీమ శార్దూల

మాతత నిమ్ను గా - యతజలగ్రహము
దుర్దమ కర్దమ - స్తామాంతరంబు
మర్ది తాజాది గో - మాయు సంకులము
నిబిడ పాదపలతా - నీరంధ్రకాష్ఠ
మబల సంచార క్రి - యాదురాసదము 3050
నిర్జనాయత పథా - న్వితమరుదేశ
మూర్ఛితబంధాన - వోపరోధంబు
నలఘు ప్రవృద్ధాశ - నాయా కరాళ
మలసత్వ తృష్ణాభ - యవృధావహము
అపగత సౌఖ్య ని - ద్రాహార శయన
మపరిమి తోటజా - యతన వృశ్చికము
బాల! నీవెక్కడ - భయదవనాంత
రాళ సంచరణ ధూ - ర్వహ ఖేదమేడ?
వలసిన యెడఁ ధృణా - వనులందు బొరలి
యలసి రాలిన పండు - టాకులు మెసవి 3060
సెలయేఱులందు దె - చ్చిన నీరుఁగ్రోలి
కలెఁగొను నడవి యీఁ - గలు మూఁగ జడిసి
చీమల దోమల - చేగాసి నొంది
పాముల గాములఁ - బ్రాణాశ వదలి
జడలు వల్కలములు - సంధించి చలికి
ముడిఁగి కార్చిచ్చుల - మూలల నొదిగి
యతిథి భాగము లిచ్చి - యమరులం గొలిచి
వ్రతనియమంబుల - వసివాడి చిక్కి
కామలోభ క్రోధ - గతులు వర్జించి
యెమేర నిల్చిన - యెడనిల్పరాక 3070

యొందునేనియు భయమొ - బెఱుఁగక మానసు
నందు తాలిమిపూని - యాపదలోర్చి
రానేలలం గ్రుమ్మ - రఁగ నేల నీకు ?
బాల ! యోడుతువె ! నా - పలుకు గాదనిన
కావున నీబుద్ధి - గాదు చాలింపు
నీవనవాసంబు - నిన్ను వేఁడెదను ''
అని రాము విభుఁడాడ - నశ్రు పూరములు,
కొనగోర మీఁటుచు - కుత్తుక రాయ
ప్రాణేశు వదనంబు - పై జూపు లునిచి
యేఁగాంకముఖ సీత - యిట్లని పలికె. 3080

—; సీత భర్తతో నడవులకు రాక తప్పనని నొక్కిఁజెప్పుట :—

'' నన్ను రావలదని - నాకు నచ్చోట
నెన్నేని భయము లూ - హించి పల్కెదవు
మీ సహావాసంబు - మేకొని యందు
నే సుఖంబున జంతు - నిచయంబు లెల్ల
నిన్ను కోదండ పా - ణినిఁ జూచి నపుడ
నన్నియు బెదరి పో - కవి యేలనిల్చు ?
నీదు ప్రాపున నున్న - నిర్జరి ప్రభుఁడు
నో దేవ ! దృష్టింప - నోపునే నన్ను ?
ప్రాణనాథులఁ బాయు - పడఁతుల కెందు
ప్రాణముల్ నిలుప ను - పాయంబు గలదె ? 3090
భయము చెప్పెదు మీఁద - ప్రాణముల్ దొరగు
భయము నిమేష సం - ప్రాప్తమైయుండ

రాకేలయందు పూ - ర్వమున బ్రాహ్మణులు
వోన్న వారేను - వనులఁ బరింప
నా పిన్ననాఁడె వి - న్న తెఱంగు జనక
భూపాలు నగర ని - ప్పుడు దలంచితిని
లలిత సాముద్రిక - లక్షణ విదులు
తెలియంగ ననుఁజూచి - తెలిపిరి మొదల
వనవాస సంప్రా ప్త - వా ర్తనే నదియ
వినిబుద్ధి యెఱిఁగిన - వెనక చింతింతుఁ 3100
దప్పింతునని యెన్ని - దలఁచితివేన
తప్పనే కాఁగల - దైవ యత్నంబు
నందుకు ననుగుణం - బైనది నాదు
డెందంబు మిమ్మ్ఁ గూ - డి మెలంగ నెంచి
అవనీసురుల మాట - లవియేల తప్పుఁ
దవిలి క్లేశము లొందఁ - దరియయ్యె నిపుడు
వనముల నిడుములె - వ్వరికైనఁగాక
నినుఁ గొల్చివచ్చుదా - నికి నాకుఁ గలదె ?
నాతల్లి చెంత మా - నగరిలో నుండు
నాతరినొక జోగు - రాలు దావచ్చి 3110
నావనవాసంబు - నాఁడె వాకొనియె
నీవేళ సరివచ్చె - నిచ్చలో నిపుడు
గంగానదీ కూల - కమనీయ గహన
మంగళప్రదలతా - మంజునికుంజ
కిసలయ తల్ప సం - క్రీడా వినోద
రసభావములచేఁ గ - రంగి నీతోడఁ

గలయుటల్ కన్నులఁ - గట్టినయట్లు
తలఁపులో కోరికల్ - తలచూపఁ దొడఁగె
నడవులఁ జరియించు - నప్పుడే నీకు
నుడిగముల్ గావింప - నూహ చేసెదను 3120
లోకేశ! కానల - లోన నీతోడి
లోకమానది పర - లోక సాధకము
అధిపతియే దైవ - మని యాగమములు
విధియించెఁ గాన యే - వేఁడిన మనవి
తగవని వినుటొప్పు - తలిదండ్రు లెందు
తగునని యొకనికి - ధారవోసినను
ఆకన్యయే కదా - యధిపతి నెల్ల
లోకంబు నందు సు - శ్లోకుఁ గావించు
నకట! పతివ్రత - నైన నన్నేల
తెకతేరడించి పోఁ - దెగువ చేసెదవు? 3130
నీసుఖ దుఃఖముల్ - నేఁబంచి కొనఁగఁ
జేసిన యజ్ఞుఁడు వ్రా - సిన యట్టివ్రాఁత
నీవు గాదనవచ్చు - నే సెలవిమ్ము
భావించి వత్తు నీ - పదములు గొల్చి
కాదన్న నొకక్రాఁత - గరళ కూటాన
లాదులం బ్రాణంబు - లర్పింతు నీకు
ధర్మజ్ఞుఁడవు నీకుఁ - దగునయ్య యీయ
ధర్మవాక్యములనీ - తాలిమి లేక
సమ్మతింపని నాథు - సన్నిధియందు
నామ్నాసలోచన - యశ్రు బిందువులు 3140

చనుమిట్టలను రాల - సాంత్వనంబొప్ప
ననునయాలాపంబు - లాడు ప్రాణేశుఁ
గోరగించిన వాఁడి - కొలుకులఁ జూచి
ధీరాత్మ యగుచు ధా - త్రీజాత యలిగి
ప్రణయాభిమానముల్ - బయలు పడంగ
గణుతి సేయుక యుండు - గాము లిట్లనియె.

—: సీత రామునాక్షేపించుట :—

"నిన్ను మాతండ్రి పూ - నిక దప్పలేక
తిన్నని పాయంబు - తీరునుంజూచి
మగవాలకంబుతో - మలయుచునున్న
మగువ యూహలెఱుఁగక - మదిలోననమ్మి
యల్లునిఁ గానెంచి - యతఁడు నన్నిచ్చె
తెల్లమాయెను నీదు - తెఱఁగెల్ల నిపుడు
రవితేజుఁడా రఘు - రాముఁ డన్నట్టి
యవివేక వాక్యంబు - లనృతంబులయ్యె
నీవె దిక్కనియున్న - నెలఁతను డించి
పోవ నేయార్తి ని - ప్పుడు నీకువచ్చె
కాలాగ్ని కల్పునే - గానకయంటి
నేలక నాదోష - మేమి గాంచితివో ?
యిదినేర మన్నచే - నెఱుఁగుదుగాక
వదలనూరక నన్ను - వర్జించితేని
సత్యపతివ్రతా - చారయై తొల్లి
సత్యవంతునిఁ గూడు - సావిత్రి యనఁగ

యేననువ్రత నయి - యేతెరకేల?
మానుదుఁగుల శీల - మర్యాదలెల్ల
వదలిన వెలయాలి - వలె నిన్ను నేల
మదిమది నుండి యే - మతి యెడబాతు
జాయోప జీవియా - సాని నట్టువుని
చాయ నిల్లాలిని - నడలఁ జూచెదవు
ఒక తెనుఁ ననుఁబ్రోవ - నోపనివాఁడ
నకట! యేఁటికిఁ బెండ్లి - యూడితివయ్య! 3170
నను నొక్కఁ డనికిచ్చి - నయమునఁ దొలఁగి
చనఁజూచి నావేమొ? - చనరాదుగాక
వలసిన నిన్ను నె - వ్వఁడు మోసపుచ్చి
బలవంతుఁడగుచు నా - పద లొందఁజేసి
నీచేతి రాజ్యంబు - నీదుపట్టంబు
గోఁచి చేతికినిచ్చి - కోరికై కొనియె
నట్టివానికి బంటవై - యుండుమీవు
పుట్టసాఁకఁగ నేర్పు - పొడమకయున్న
నాకేల యొకని క్రిం - దనణంగియుండ
వాఁగొంటి వనరాని - వచనముల్ నన్ను 3180
నిన్నేల పోనిత్తు - నీవెంటవచ్చి
యున్నచోటున నుండి - యూరిలోనైన
నడవి లోపలనైన - నద్రులనైన
కడపట స్వర్గలో - కము నందునైన
బతకూడి యుందు నీ - చరణముల్ గొలిచి
వెతలేక నామాట - వినుమింక నొకటి

అడవులఁ బరియించు – నందుకు నీకు
కడుభీతి వొడమెనే – కాని యించుకయు
వెఱపను మాటయే – వెంట యేనెఱుఁగ
పఱపును కంటక – పదములునాకుఁ 3190
బడియలు రత్న కం – బళములు గంద
వొడిసుమ్ము గాలికిఁ – బొదివినధూళి
పచ్చిక పానుపుల్ – పట్టె మంచములు
మచ్చిక నీవు స – మ్మతముతో నొసఁగు
నాకునలమ్ము నా – కమృతమూ నిల్లు
వాకిలిఁ దలఁపక – వత్తు నీవెంట
తల్లిదండ్రులను మదిఁ – దలఁప నేనొల్ల
కలిగినయందు నాఁ – కలిఁ దీర్చు దాన
నానిమి త్తంబు చిం – తలును వంతలును
మాని తోడుక పొమ్ము – మనవి చేకొమ్ము 3200
నినుఁగూడి యెచట నుం – డిన స్వర్గసుఖము
నినుఁబాయ స్వర్గంబె – నిరయ స్థలంబు
పగవాని కేలయె – ప్పన నేయనన్ను
తగవౌనె యేను నీ – దాననుఁగానె?
యింకఁగాదని యం – టివే జాలలెస్స
యంకిల దీరెఁగ – మఱుంబు నందె
సీత యేమాయనో – చెప్పెడి వార
లీతరి లేరని – యెంచి చింతిలుచు
నీవు వనంబులో – నెగులొందకుండ
యీవేళ మెప్పించి – యేక చిత్తమునఁ 3210

పయనంబు సేతునీ – పలుకుచెల్లించు
దయితలు సంకెలల్ – ధవులకునెల్ల
కావున విడనాడి – కదలుము వనికి
వేవేగ నీచిత్త – వృత్తమేర్పఱుపు
నన్ను మాన్చెదుగాని – నాదుప్రాణములు
వెన్నాడి రా నీవు – విడనాడఁ గలవె?
అదియుఁ జూచెద – వేల యనుమానమింక
మదిఁగలమాట ప్ర – మాణంబుఁగాఁగ
నానతిండన'' నిట్లు – లనిపల్కలేక
మానంబుతో మాఱు – మాట చాలించి 3220
చింతింపుచున్న దా – క్షిణ్య వారాసి
యింతిఁగన్గొని ఖేద – మినుమడి గాఁగ
నిలుపోపఁ జాలక – నెమ్మోన క్షణము
నిలుపంగ ప్రాణముల్ – నేరుపులేక
ఆపన్నయై చాల – నడలుచు బిట్టు
వాపోవుచును పయి – ప్రాలికౌఁగిటనుఁ
బెనచి ముల్కులు – నాఁట బెదరి వేదనలఁ
గనలి కూయిడుచున్న – కరణియో యనఁగ
తమ్మితేకులు మరం – దము చిందురీతి
నెమ్మోన వేఁడి క – న్నీరు రాల్చుచును 3230
జలములఁబాసిన – జలజంబురీతి
కలకలనవ్వు చ – క్కని మోము వాఁడ
కలకంఠకాకలి – కారావఫణితి
పలితిమాటలవెక్కి – వెక్కి యేడ్చుచును
తన యనపాయత్వ – దర్థంబు దెలుపు

కనకకోమలగాత్రీ - గాఁగిటఁ జేర్చి
కానిమ్మని యవేల - కారుణ్యశరధి
జానకి వీనులు - చల్లఁగాఁబలికె.
"ఏలనైతన్య మి - ట్లేమరి నీవు
బాలాలలామ ! కో - పమున నేడ్చెదవు ? 3240

యేనిన్ను నెడబాతు - నే యింద్రభోగ
మైన నాకేల నీ - యండ లేకున్న
వనులకు నేనేఁగ - వలసిన కతన
వనిత ! నీమదిఁజూచు - వాఁడనై యుంటి
చిత్తంబులోనేను - చేసిన నేర
ముత్తమగుణవతి ! - దోర్చిసైరింపు
జగములు నిర్మింప - సమయింపఁజాలు
పొగడికల్గన్న యం - బుజగర్భశక్తి
యెంత యంతటికన్న - యెచ్చైనశక్తి
మంతుని నన్ను నీ - మాటలాడుదురె ? 3250

జ్ఞానాధికుఁడు కీర్తి - సడలనియటుల
యేనేల యిట్టిచో - నెడవాతునిన్ను
వనవాసములనుండ - వనజభవుండు
వనిత ! నీతలయందు - వ్రాసినవాఁడు
అదియేలతప్పు రా - నన్ను నిన్నేల
వదలుదు నెఱుఁగకీ - వగ వగ వేల ?
అతివ ! వానప్రస్థు - లడవులయందు
సతులతోనుండరే - సంసారులగుచు
వారికేదోషములు - వచ్చె నీవరము
కోరినదే కైక - కొసరుదీఱంగ 3260

నర్మము వెనుక చా - యదేవిపచ్చు
మర్యాద నావెంట - మానిని ! రమ్మ
నిలువరాదిచ్చోట - నేఁడెపోవలయుఁ
తలిదండ్రులాజ్ఞయూ - దలఁదాల్తు నెపుడు
తనగురుండును తల్లి - దండ్రులెవ్వరికి
ననితస్వాధీనదై - వతములు సుమ్మ.
అటులుండ నితర దే - వారాధనంబు
లెటులఁగావింతురో - హీనమానవులు
లలన ! ముల్లోకంబు - లను వారితోడఁ
దులగాఁ బవిత్రవ - స్తువులేలకల్గు ? 3270
నిట్టిపుణ్యులఁగొల్వ - నేవలంగాక
గట్టిగా సకలభా - గ్యములు చేకూడు
యిహపరంబులు గురు - లేకాక దిక్కు
వహియించుకొని ప్రోవ - వశమె యన్యులకు ?
గురునేవచేత చే - కురని యర్థంబు
ధరలేదుగాన యిం - దగునాచరింప
యిదిసనాతనధర్మ - మిందీవరాక్షి !
పదలక నావెంట - వత్తువుగాక
దండకారణ్యయా - త్రకుఁగొంకులేక
అండగానీవున - న్ననుసరించుటను 3280
వన్నియదెచ్చితి - వంశంబునకును
కన్నె ! నాకును నీకుఁ - గన్నవారికిని
చాలదే సహధర్మ - చరివైతివెంత
మేలునీబుద్ధికి - మిగులమెచ్చితిని
మదిరాక్షి ! వేగ బ్రా - హ్మణభోజనములు

నదనుతోనగ్ని హో - త్రాదికర్మములు
జపములు హోమముల్ - శాంతులుఁదీర్చి
తపసులం బిలిచి యా - త్రాదాన మొసఁగి
శయనీయ రత్నభూ - షణ వస్త్ర కనక
మయ పాత్రికాదులౌ - మనసొమ్ములెల్ల 3290
నడుగువారికి పేర - ట్టాండ్రకు నొసఁగి
కడునమ్మినల నే - కడఁ గాచువారి
అందరవలసిన - యర్థంబు లిచ్చి
ముందుగాఁగదలి ర - మ్ము ప్రయాణమునకు"
అని యూరడించి పొ - మ్మన పల్కు మగని
యనుమతింబరమ క - ల్యాణియా సీత
తనయింటిసొమ్ములం - దఱకునొసంగఁ
గని యదిసమయంబు - గావునఁజేరి
అన్నపాదముల సా - ష్టాంగంబు వ్రాలి
సన్నుతభక్తి ల - క్ష్మణుఁడిట్టులనియె. 3300

—: రాముఁడువనములకు రావలదని లక్ష్మణునకుఁ జెప్పుట :—

"శ్రీరామ! నిజము - సేసితిరే పయనము
మీరన్నగతి దైవ - మేగెల్చెనన్ను
చనుదురుగాక యే - శరములు విల్లుఁ
గొని మీపదాబ్జముల్ - కొలిచివచ్చెదను
మునుపుగాగహన భూ - ములఁద్రోవవెంటఁ
జనుచు దృష్టమృగాళిఁ - జమరివై చెదను
యేయెడ మిముఁజూడ - నెడవాయఁగలుగు
సాయిధ్రసాత్రమా - ర్యమైన నేనొల్ల

ననుమతియిండన్న '' - ననునయోక్తులను
తనదురాకకు సమ్మ - తము నొందకున్న 3310
రాముని చరణ సా - రసముల వ్రాలి
సౌమిత్రిచిత్తంబు - వలియించఁబలికె.
'' మనతండ్రిపలికిన - మాటగాదనఁగ
మనకుధర్మముగాదు - మారాడవలదు
వనికిఁబోవుదమని - వాత్సల్య మొప్ప
ననుఁగూర్చిపల్కుటల్ - నమ్మియుండితిని
మున్ననుజ్ఞయొసంగి - మొగమాటలేక
నన్నువీడఁగనాడ - నాయమే నీకు ?
యిపుడేల వద్దన - నీమాటవలుకు
నపుడు మిక్కిలి సంశ - యంబయ్యె నాకు 3320
రాకమాన '' నటన్న - రాముండు సుగుణ
సాకల్యశాలి ల - క్ష్మణునకిట్లనియె.
'' సద్ధర్మపరుఁడవు - సైరోడవెపుడు
బుద్ధిమంతుండవు - పుణ్యశీలుఁడవు
చలమేలప్రాణ - సముఁడవిట్లయ్యె ?
కలగి యీక్రియబల్క - గారణంబేమి ?
నీవును నావెంట - నేవచ్చినపుడు
దేవికౌసల్య యే - తెఱఁగున బ్రతుకు ?
తలఁపునెవ్వరు సుమి - త్రనుఁ బ్రోచువారు ?
పలుకుమా మనవారి - బ్రదుకుచందంబు 3330
పర్జన్యుఁడవని తా - పముఁదీర్చినట్లు
దుర్జయశౌర్య ! నీ - తోడుగావలదె
కామాతురుఁడు రాజు - కైకేయితొడుకు

భూమికెల్లనురాజు - ప్రోచునేవీరి ?
భరతుండుతమ - తల్లిపలుకులోవాఁడు
సరిగాఁగనడపునే - సవతితల్లులను !
నీరాకకన్నవ - న్నియగాదె నాకు
పోరానితల్లులఁ - బోషించితేని
అరలేనిభక్తినా - యందుగల్గుటకు
గుఱుతుగా నిరువురి - కొలలురాకుండ 3340
నన్ననీడేర్ప న - నంతపుణ్యంబు
వన్నెయు వాసియు - వచ్చునీకిపుడు
చలమేలవలదన్న - సౌమిత్రి !" యనుచుఁ
బలికినక్రమ్మరఁ - బలికె లక్ష్మణుఁడు.
"భరతుండు మీప్రతా - పంబున వారిఁ
గరుణతోఁబోషింపఁ - గలఁడేల యింత
చింతకౌసల్యకు - స్త్రీధనంబైన
స్వంతమైనది గ్రామ - సాహస్రకంబు
ననువంటివారి నెం - దఱనైనఁబ్రోవ
తనశక్తిగలిగిన - తల్లికై వగచి 3350
పసవునకిచ్చిన - పల్లెలునూరు
రసఖండములు సుమి - త్రకుఁగల్గియుండ
నాయమ్మలకులేని - యవధిగల్పించి
పాయఁజూచెదవు - నాపలుకియ్యకొనక
యేయమ్మ ! జానకి ! - యెప్పుడునీదు
సేమంబుఁగోరి కా - చి భజించుకొల్ల
యింతమాత్రమె యయ్యె - నే నన్ను వెంట
సంతరించుకపోక - జాఱిద్రోచెదవు

నీకన్నప్రాణములో - నిలువవు సుమ్ము
నాకు శ్రీరాముఁగా - నక ఋణంబైన
యొకమాటయనవమ్మ ! - యొచ్చంబురాదు
నికటంబునందునుం - డి యుపేక్షయేల ?
యెఱుఁగవే శ్రీరామ ! యెల్లధర్మములు
పరికింప నిన్నిడ - బాయకుండుటలె
నాకు ధర్మముగాక - ననుడించివోవ
మీకుధర్మముగాదు - మేలెంచితేని
వనవాసములకేను - వలసినవాఁడ
వనితతోఁజనుచున్న - వాఁడవు నీవు
పారయువిల్లును - బాణముల్ దాల్చి
మీఱునిల్చినచోట - మేదినియూడ్చి
మిట్టపల్లములొక్క - మేరఁగాఁజెక్కి
చుట్టిన చీమలుం - జొరరాకయుండ
ములుకంప యొనరించి - ముందరనొక్క
చలువపందిరిపర్ణ - శాల యేర్పఱచి
మిమ్మునచ్చటనుంచి - మీకుఁగావలయు
కమ్మదావులవిరుల్ - కందమూలములు
తీయనిఫలములు - తేటతెనీళ్లు
నేయెడవలసిన - నేఁదెచ్చియిచ్చి
యానందమున సౌఖ్య - మనుభవింపుచును
జానకీయుతముగా - శయనించునపుడు
గిరికందరంబులఁ - గ్రీడించునపుడు
శరమేర్చిచేవిల్లు - సజ్జంబుచేసి
తగునట్టినెలవునఁ - దరలక రేయుఁ

బగలు నేమరకుండుఁ – బనిగొమ్మ్మనన్నఁ''
అనినరాముఁడు చాల – హర్షించి యతఁడు
తనవెంట రా సమ్మ – తమున నిట్లనియె.
'' వినిపించఁదగు నెడ – వినిపించి పయన
మనిపించి కొనుము నీ – యాప్తులచేత
జనకయజ్ఞంబున – జలధినాయకుఁడు
తనకిచ్చినట్టి కో – దండముల్ రెండు 3390
కనకతూణీరముల్ – కవచంబు హేతి
మునువసిష్ఠునిగృహాం – బున పూజలంది
యున్నవి దెమ్మన్న – నూర్మిళారమణుఁ
డన్నియు నతనిచే – హామునకునేఁగి
ఆమునియొసఁగంగ – నవిగొంచువచ్చి
రామునికట్టెదు – రను దెచ్చియీనుప
చూచి హర్షించి మె – చ్చుచు నింక మనకు
నీచాయతామసం – బేల నీవిపుడు
పిలిపింప భూసుర – బృందంబుఁగనలఁ
గొలిచినవారికి – కోర్కెలీవలయు 3400
మనయింటఁగలుగు స – మస్తధనంబు
నునిచియెవ్వరికని – యొప్పగించెదము.
ఆచార్యపుత్రుసు – యజ్ఞనింబిలువు
మేచాయనర్థుల – నెల్లరఁ గ్మనుము
వలసినవిచ్చి పో – వలయునువెడలి
వలదు'' తామసమన్న – వచ్చిలక్ష్మణుఁడు
అగ్నిహోత్రగృహంబు – నందువసించు
నగ్నిసంకాసు సు – యజ్ఞనింగాంచి

ప్రణమిల్లి "మము గామ - భద్రుండుబిలిచె
ఋణమైనతామసిం - చఁగరాదు రండు." 3410
అనవినియతఁడు మా - ధ్యాహ్నికవిధులు
చనఁదీర్చివచ్చి ల - క్ష్మణుఁడునుఁదాను

—: రాముఁడు దానములుఁ జేయుట :—

శ్రీమించిసకల ల - క్ష్మీధామమైన
రామునినగరిని - రామునిఁజూచి
సీతాసమేతుఁడై - శ్రీరామచంద్రుఁ
డాతతభక్తితో - నంజలిచేసి
తమయాత్ర వివరించి - తారహారములు
కమనీయకుండలాం - గదభూషణములు
యిచ్చిజానకిచేత - నిప్పించెసామ్మ
లచ్చపుభక్తితో - నతనిభార్యకును 3420
పట్టిమంచంబులు - పఱుపులు మేలు
కట్టులు తలగడల్ - కనకాసనములు
అందలంబులుఁజతు - రంతయానములు
కుందనపుంగట్ల - కొమ్మలతోడి
శత్రుంజయాది గ - జంబులు వేయి
పాత్రవైఖరిసమ - ర్పణముగానింప
రామలక్ష్మణుల ధ - రాతనూజాత
నామాని దీవించి - యరిగినయంత
"రమ్మ! లక్ష్మణ! నవ - రత్నంబు" లనుచు
సామ్మలచే నగ - స్త్యుని గాధి సుతుని 3430

జలములచేత స – స్యంబులపోలి
అలరింపు పిలిపించి – యన్నియు నొనఁగి
పిదపలు కౌసల్య యా – శ్రితులకు వారి
తరముల గురులైన – త్తె త్తిరీయులకు
వాహన భూషణ – వసన సౌవర్ణ
బాహుళ్య మొసంగి – సంపన్నులఁ జేయు
కడునమ్మి మనములఁ – గాచియున్నాఁడు
తడవులనుండి చి – త్రరథుఁడన్మంత్రి
ఆయనకును సువ – ర్ణాంబరాభరణ
దాయివై మదికి సం – తసము ఘటింపు 3440
మలరంగ కఠశాఖ – యధ్యయనంబుఁ
గలుగు నాశ్రితులైన – కాఠ విప్రులకు
నర్థిఁ గలాప శా – ఖాధ్యాయు లగుచు
నర్థించు (నా) కాపు – లగుభూసురులకు
నిత్యాధ్యయన కర్మ – నిరతులు బ్రహ్మ
నిత్యులు నగువటు – నికరంబునకును
ఆవులునుం బలు – నజముఁలు హరులు
లావుఁజెడ్డులు దెచ్చి – లక్షల కొలఁది
కౌసల్య మెచ్చ ల – క్ష్మలకు దీనార
రాసి దక్షిణలు గా – రవ్పించి యిమ్ము 3450
యీసీత వెంబడి – నే తెంచువారి
కేసొమ్ము లడిగిన – నిమ్ము ధన్యులుగ
నీవలసిన వారి – నెవ్వలుదీఱు
కావలసిన యట్టి – కనకంబు లిమ్ము
చను" మన్నయపుడు ల – క్ష్మణుఁడు శ్రీరాము

వసుమతీ దానసిం - హాసనంబెక్కి
త్యాగధ్వజం బెత్తి - తమునకు నేయించి
వేగంబె తమసొమ్ము - వెచ్చింపుచుండ
తనుఁజూచి పరికించు - తనపగవారిఁ
గని రఘువీరుఁడు - కరుణ నిట్లనియె, 3460
"పవవాసమున కేఁగి - వత్తుము మఱిలి
మునమున నేల యు - మ్మలికింప మీకు
నాకెంత యాపదు - నాలుగేండ్లనఁగ
మీకేమి కొఱఁత యే - మిటికిఁ జింతిలఁగ
నామందిరము లక్ష్మ - ణ కుమారు నగరు
నేమఱి కేవేళ - నెచ్చరిల్లుచును
కావుఁడీ" యనుచు బో - ధ్యసముల వారి
నావేళ పిలిపించి - యాదరం బొప్ప
మునలక్ష్మణుండు బ్రా - హ్మణులకు నెల్ల
ధవములు సొసఁగె నే - దానంబుసేయ్ 3470
మిగిలిన ధవమెల్ల - మీ వశంబగుచు
బగరిలోనున్న భం - డారమంతయును
దెమ్మన్న వారలు - తెచ్చి శ్రీరాము
సమ్ముఖంబున నుంప - సకలయాచనక
గాయక నటక మా - గధ బాలకులకు
నేయర్థ మడిగిన - నిచ్చి వెచ్చించి
ఘనుని జైవాతృకు - గర్గ వంశమునఁ
దనర జనించు చం - ద్ర సహస్రజీవి
త్రిజటుఁడ న్విప్రుని - తెఱువ దారిద్ర్య
రుజనతి మాలిన్య - రూపిణి యగుచు 3480

మగనిఁ జేరఁగ వచ్చి – మనరామవిభుఁడు
జగదేకదాత యీ – జనుల కందఱికి
కోఁకలిచ్చుచో – గొడ్డలి గడ్డ
పారయు పారచి – ప్పయుఁ గొడవలియు
మోచుక వనమూల – ములు ద్రవ్వితెచ్చి
యేచాయఁ గడలేని – యిడుమలం బడుచు
కడుపున కన్నంబు – కట్టుకో చీర
ముడువఁ గానుకలేక – ముదిసి ముప్పనను
అలమట పడనేల – యడుగుముపోయి
వలసినవిచ్చు భూ – వర కుమారకుఁడు'' 3490
అనియాలు బోధింప – నాత్రిజటుండు
పెనుఁజింపి గుడ్డలు – పిఱుఁదునఁజుట్టి
చంటను పెంటవా – చఱచుబిడ్డలను
కంటగింపుచు భార్య – కడకునేతేర
గూనువంచుక యూఁత – కోలయుఁదాను
దీనుఁడైనగరు సా – త్తెంచి నాల్గేను
సావళ్లు గడచి య – చ్చట దడలేక
పోవుచు సీతావి – భునిఁజేరఁనేఁగి
'' బిడ్డలుగలవాఁడ – పేదవిప్రుఁడను
గొడ్డలి నాయా స్తి – కోనయుంగూడు 3500
నెన్నడులే దుంఛ – వృత్తినుండుదును
ననుఁబ్రోవుమనాథ – నాథ ! వేఁడెదను
ఆలిబిడ్డలచేతి – యాపదమాన్పి
పాలింపు నన్ను కృ – పాదృష్టిఁ జూచి

అనలేతనవ్వుతో – నారఘువీరుఁ
డనుకంప చిగురింప – నతనికిట్లనియె.
"వలసిన యావులు – వలసినసొమ్ము
వలసిన వారిక – వ్వారిగా నేఁడు
సౌమిత్రియొసఁగె నె – చ్చటనుండినీవు
లేమిఁజెప్పెదు సొమ్ము – లేదు మానగర 3510
తరిదప్పినైన ని – త్తరి నన్ననడిగి
చిఱుతపోవుదువేని – చేయూఁతకోల
యీయాలమందపై – నిప్పుడు విసరి
చేయెత్తిపార వై – చిన నెందు వడియె
నందుకులోనైన – యావులన్నియును
తుందుడుకులు మాని – తోలుకపొమ్ము
యిచ్చెద నీశక్తి – యిపుడె చూచెదము
విచ్చేయుఁడ"నినని – విప్రుండుబొంగి
గోసిసారించి గ్ర – క్కున బయల్ దేరి
చేసన్ననిల్లాలిఁ – జెంతకుఁబిలిచి 3520
వడిమీర పాఁతరో – వతిగుడ్డలెల్ల
మడతలుపెట్టి ప – ల్మరు వడిపెట్టి
గట్టిగానడుము వ్ర – గక యుండఁజుట్ట
చుట్టి యింతీ బిగింప – శూరుఁడై యతఁడు
బిగువుతోఁబ్రాణముల్ – పిడికిటఁబట్టి
తెగియూఁతకోలచేఁ – ద్రిప్పినై చుటయు
బిరబిరనదిపోయి – పెనుమందలోన
సరయూ తటంబున – జప్పుడుగాఁక

వొకవృషభముచెంత – నుర్విపైఁబడిన
సకలలోకుఁడగు రామ – చంద్రుండు మెచ్చి
అద్దిరా! యీ బాఁప – నాస" యటంచు
వద్ద వై దేహిన – వ్వఁగ రఘూద్వహుఁడు
చేయి నొచ్చెనో యల – సితి రంచునతని
డాయంగ వచ్చినిం – డఁగ గౌగిలించి
ఆమందఁగలయావు – లన్నియునొసఁగి
యావహానిఁ జూచియి – ట్లనియాదరించె.
"పరిహాసకముగ నేఁ – బలికినమాట
ధరణీసురేంద్ర! చి – త్తమున సహింపు
యిది వేఁడవచ్చురా – దిదియంచు నీదు
మది ననుమానంబు – మాని కావలయు
సొమ్ములువేఁడుమి – చ్చోనిత్తు "ననిన
సమ్మోదమున మునీ – శ్వరుఁడిట్టులనియె.
"అడిగెడిలోలఁది యే – యనఘుని దాన
మడుగనేర్తురె యిన్ని – యావు లిమ్మనుచు
నతిమానుషములు నీ – యతులితశౌర్య
వితరణంబులు చాలు – వేవేలుమాకు
సుఖివిఁగమ్మని" నోవు – చో రామవిభుఁడు
సఖులకు భృత్యదా – సవితానమునకుఁ
గలిగినధనమెల్ల – గ్రామంబులొసఁగి
తలతలనందఱిఁ – దనియంగఁజేసి
తమ్ముఁడుదాను నీ – తయుఁ దండ్రికడకు
సమ్మదంబునఁగ – సదనంబువెడలి.

—: సీతాలక్ష్మణులందోడ్కొని పోవ ననుజ్ఞనేఁడ
రాముఁడు తండ్రికడకు బోవుట :—

జానకీసంతతా - ర్చనముల భాస
మానంబులైన భీ - మశరాసనములు
నతుల నిషంగద్వ - యంబు ఖడ్గములు
హితభక్తిఁదాలిచి - యిరువురివెనక
సౌమిత్రిఁగొలిచి రా - జనకజంగూడి
రామచంద్రుఁడయోధ్య - రాజమార్గమున
పురజనులెల్ల గుం - పులు గట్టివీథు
లరికట్టుకొని వింజ - మాకిడినట్లు 3560
చూడఁజోటేది మ - చ్చులును మేడలును
మాడుగులును నెక్కి - మతులఁజింతిలుచు
" అకట! నల్లడఁజాలు - రంగబలంబు
లకలంకమతిఁగొల్వ - నలరుచువచ్చు
నాదిగర్భేశ్వరుం - డగు రామవిభుఁడు
నైదేహితో నొంటి - వచ్చెకాల్నడను
నొరులకునైశ్వర్య - మొసఁగు సామర్థ్య
గరిమంబుగలుగు రా - ఘవుఁడద్దిరయ్య!
తనతండ్రిరాజ్యమం - తయునేలుచుండ
ననదక్కైవడినొంటి - నరుదేరవలసె 3570
వైమానికులు మింట - వచ్చుచోనైన
తాము చూచెదమని - తలఁపరానట్టి
రాముని పట్టంపు - రాణివాసంబు
భూమిజఁ బురజనం - బులు చూడవలసె

పరిమళంబులువోసి - పసిఁడిమేడలను
పరమదివ్యాంబరా - భరణముల్ దాల్చి
చెలులుగొల్వ మెలంగు - సీతయేరీతి
మెలఁగునోగహనభూ - మిని నాథుఁగూడి ?
అనరపతి పిశా - చావిష్టుఁడైన
వానికైవడి నంప - వచ్చునెవీరి ? 3580
గుణహీనులైనట్టి - కొడుకులేమైన
గణుతింపకిటుసేయఁ - గలతండ్రిగలఁడె ?
యీసర్వగుణముల - కిరవైనరాముఁ
బాసిపొమ్మనియెట్లు - వల్కెనోరాజు
సతతంబు షడ్గుణై - శ్వర్యసంపదల
నతిశయించిన రాము - నలమటల్ చూచి
గ్రీష్మవాహినులఁగ్రాఁ - గిన యల్పవారి
నూష్మచే జలచర - వ్యూహమంతయును
తపియించు గతివీరు - దఱిలిపోఁజూచి
యిపుడోర్వనేర్తురే - యీపురజనులు 3590
వేఱుఁగొట్టినచెట్లు - విరులచందమున
పౌరులందఱువాడు - భారియున్నారు
శ్రీరాముఁడే తమ - జీవనస్థితికి
నారయ మూలమై - యాధారమగుట
తడయకపుత్రమి - త్ర కళత్రములతో
యడవులకీ రాము - ననుసరింపుచును
ధనధాన్యపశువస్తు - తతితోడఁగూడి
జనులెల్లఁబోలని - చ్చట నివాసముల

నారామములు మూషి - కాది జంతువులు
క్రూరసర్పములు నె - ల్కొనియుండుఁగాక ! 3600
రామునింగూడి య - రణ్యంబులందు
భూమీజనంబులు - పురముగానుండ
అచ్చటిజంబుక - వ్యాఘ్రాదిమృగము
లిచ్చటివాడల - నిరవొందుఁగాక !
ఎవ్వరులేనట్టి - యీపాడుపురము
దవ్వులనున్న యా - త్మజుని రప్పించి
పట్టంబుగట్టుక - పతియునుఁదాను
నట్టిచోఁగైక రా - జ్యముసేయుఁగాక !
యీరాముఁడున్నట్టి - ఎడ పట్టణంబు,
కారడవి యితండు - కడనుండుపురము 3610
మనములఁజూచి జి - హ్మగములువెఱచి
వనములనెడివాపి - వచ్చియిచ్చోట
చెడి దిక్కులేనట్టి - సింహాసనములు
విడకచుట్టును పరి - వేష్టించుఁగాక !
ఝిల్లీరవక్రూర - ఝింకారరవము
పిల్లఁగ్రోవులనాఁదు - పెంపుగానించి
నిదురమేల్కొనువేళ - నిరితంబు భరతుఁ
డదియె మంగళగాన - మనియెంచుగాక ! ”
అని వాడవాడల - నాడాడ నాడ
జనులమాటలు తన - శ్రవణముల్ సోక 3620
కరుణించి విని నిర్వి - కారుఁడై మత్త
కరిరాజగంభీర - గమనంబుతోడ
మొగమువాంచు సుమంత్రు - ముందరఁజూచి

"రమ్మనుమంత్ర ! - మారాజునుంజూడ
సమ్మోదమొదవ ని - చ్చటికి వచ్చితిమి
మాతండ్రితోడ నీ - మాటయేర్పఱచి
ప్రీతితో మమ్మార - ప్పింపుమీ" యనిన
అత్తుడై రాహుగ్ర - హగ్రస్తుడగు వి
కర్తనుగతి నీఱు - గప్పినవహ్ని
కరణి నిర్జలతటా - కమురీతిఁబొంగు 3630
తరుగువారధిమాడ్కి - దశరథనృపతి
రాముని కైవిచా - రముతోడనుండ

— శ్రీరాముఁడు మఱల తండ్రికడ సెలవు పుచ్చుకొనుట :—

చేమోడ్చితాను వ - చ్చిన యట్టిరాక
ధ్వనీసురాళికి - దానముల్ చేసి
పరిజనంబులఁబోచి - బాంధవావళికిఁ
జెలుఁగుఁదల్లికిఁ - జెప్పివారనుపఁ
దలఁపులో మిముఁజూడఁ - దలఁచి వాకిటను
జానకీలక్ష్మణ - సహితుఁడై వచ్చి
భానుసంతతిఁగూడు - భానునికరణి 3640
నుత్తమరాజగు - ణోత్తరుండై వి
యత్తలంబునఁబొందు - లన్నియు మాని
యత్యంత పరిశుద్ధుఁ - డై ప్రమోదమున
సత్యసంధుండు రామ - చంద్రుఁడున్నాఁడు"
అన విని దశరథుఁ - డడలుచు నతనిఁ
గనుఁగొని నగరిలోఁ - గల కులాంగనల

నందఱిదోడితె - మ్మతివలునేను
నిందుసన్నిభు రాము - నీక్షింపవలయు
బొమ్మ "న్ననతఁడంతి - పురమునకరిగి
అమ్మాట వివరించి - యచటమున్నాట
యేఁబండ్రు కులసతు - లింతి కౌసల్య
తోఁబొదువుకరాఁగఁ - దోడ్కొనివచ్చి
భూమీశుచెంతన - ప్పుడు నిల్వి నతఁడు
రామునిం బిలిపింప - రామలక్ష్మణులు
సీతయురాఁజూచి - సింహాసనమున
నాతరి నిల్వలే - కవనిమూర్ఛిల్లి
పడియుండునెడ రఘు - పతి చేరనేఁగ
పడఁతులందఱుఁ గలా - పంబులుమొరయ
"హారామ! హారామ! యనునా ర్తరవము
బోరుననిండి న - ప్పుడు రఘూద్వహుఁడు
జానికిలక్ష్మణ స - హితంబుగాఁగ
దానునుబిట్టునో - దనమాచరించి
తనతండ్రినచ్చట - తల్పంబునందు
నునిచిసీతయుఁదాను - నుపచరింపఁగను
తెలివిగైకొని కన్ను - దెఱచిన విభుని
వలగొని యారఘు - వర్యుఁడిట్లనియె.
"వనవాసమునకేఁగు - వాడఁనై మిమ్ముఁ
గనుగొనవలసి యు - క్కడికి వచ్చితిని
నన్నుఁగన్గొని దీవ - న లొసంగి ననుపు
యెన్ని చందంబు - ల నేవలదన్న

యీసుమిత్రా పుత్రుఁ - డీ సీత వెంట
రాసమకట్టి వా - రలు వచ్చినాఁడు
యీజానకి కనుజ్ఞ - యిమ్ము లక్ష్మణుని
తేజోధికునిఁ జూచి - దీవించి పనుపు
మందరికిని గర్త - యైన రాజీవ
నందనుగతి భూజ - నంబుల కెల్ల
రాజవు మాకుఁ గ - ర్తవుఁదండ్రి వగుట
కీఁడ మీరాన - తిచ్చిరి రటుల
నడచువారము గావు - న ననుజ్ఞ యిమ్ము
తడవేల" యనుటయు - దశరథుం డనియె. 3680

"రామాతురుండను - కైకకు లొంగి
యేమున్న వరమిచ్చి - యిటునటుఁగాక
ఆర్తినొందిన వాఁడ - నట్టిదుర్బుద్ధి
వార్తలు చెవి నాన - వలపదునీవు
లెక్కసేయక యెంత - లేదు వొమ్మనుచుఁ
గ్రక్కున పట్టంబు - గట్టు కొమ్మ్నావు
నామాట వినుమన్న - నమ్రుఁడై లేచి
భూమీశునకును న - ప్పుడు రాముఁడనియె.
"పలుకుదు రే యిట్లు - పార్థివ! మీరు
గలిగిన పదివేలు - గాలంబులకును 3690
ఆడి తప్పుదురయ్య - యరిగెద వనికి
నేడె నాపంతంబు - నెనయఁజెల్లించి
తరవాత మీపద - ద్వయములు చూడ
మరలి వచ్చినవెన్క - మతిసేతు నటుల"
అనవిని కైక తా - నడ్డంబు దూరి

జనపాల! యిఁక రామ - సంబేల? రాముఁ
బొమ్మను" మనిపల్కఁ - బోయి రండనుచు
నమ్మానవాధీశుఁ - డాడి నట్లాడి
యీరేయి కౌసల్య - యేనునుగూడి
యూరడిల్లఁగ యిందు - నుండివేఁకువను 3700
అన్న! సేమంబున - నరిగి క్రమ్మరుము
నినుఁ బొమ్మనునది - నిక్కంబు గాదు
కైకేయి పోహకుఁ - గాక పొమ్మనుచు
వాకొంఁటనది యెన్న - వలదు నిక్కముగ
నాసుకృతమె సాక్షి - నమ్మితింపుచ్చు
తోసరియగు నిట్టి - దుష్టాత్మరాలి
చేత నిర్బంధంబు - చే నినుఁబాయు
హేతువు గనలేక - యిచ్చకోర్చితిని
చాలు నింతేల నా - సత్యంబు సీవు
పాలింతు నన్నికైక - పలుకు చేసెదవు 3710
హితము గాదిది నాకు - నేలకుమార!
వెతల పాలుగఁ జేసి - వెడ బుద్ధినైతి"
అనిన లక్ష్మణుఁగూడి - యంజలిచేసి
వినయంబుననురఘు - వీరుండు పలికె,
"ఎల్ల రాజ్యంబును - నేలుటకన్న
నుల్లంబులోఁ గాన - నుండఁ గోరెదను
కోరెద కైకేయి - గోరిన వరము
మీరిచ్చు నదియె నా - మేలుగానెంచి
భరతునిఁ గట్టుఁడు - పట్టంబునాకు
పరమ లాభంబు మీ - పల్కు నిల్పుటలు 3720

తొలఁకు మానినయట్టి - తోయధిరీతి
కలఁక నొందక యుండఁ - గావలెఁగాక
యిట్టు లాడుదురె మీ - కేల విచార
మెఱ్ఱైన వనుల కే - నేఁగకమాన
నీరాజ్య సుఖమైన - నీసీత నైన
స్వారాజ సామ్రాజ్య - సౌఖ్యంబెయైన
మానుదుఁ గాకేల - మానుదు నీదు
పూనికె చెల్లింపఁ - బూనిన వ్రతము
యిది సత్యమని యెన్ను - మింక నాపూన్కఁ
వదల ఋణంబైన - వసియింప నిచట 3730
శోక మోహంబు లి - చ్చో మాను మేను
కై కేయికి హితంబుఁ - గావించువాఁడ
దేవతా వళికైన - దేవుండుతండ్రి
గావున మీమాట - గడవ నోడుదును
యెరుల ఖేదము మాన్ప - నోపిననీవు
ధరణీశ ! నాకునై - తలఁపంగఁ దగునె ?
పనిలేదునీకు తా - పము సుఖవగుము
తనకేమి కొఱత కాం - తారంబులందు
కందమూలముల నాఁ - కలి దీర్చిమేలు
నండెద పదునాలు - గబ్దముల్ చనిన 3740
పోయివత్తునె యన్న " - భూపతి రాముఁ
బాయఁజాలక కేలు - వట్టిరాఁదిగిచి
కొఁగిటనునిచి శో - కమున మూర్ఛిల్లు
చోఁగాంచి రఘుపతి - శోకింపుచుండ

కౌసల్య మున్నుగాఁ - కైకేయిదక్క
వాసంబులో రాశి - వాసంబులెల్ల
విలపింప సౌమిత్రి - వెత నొందసీత
కలఁగుచు పుట్టెడు - కన్నీరుగార
చూచి సుమంత్రుఁడే - డ్చుచుఁ దెల్వికొంది
లోచనంబులనుఁ జ - ల్లున నిప్పులురల 3750
జేగురింపగ మొగంబు - చెమరింపమేను
సాగునిట్టూర్పు వె - చ్చఁదనంబు లీన
కటకముల్ గదలాను - త్కట కోపుఁడగుచు
కిటకీట మొనబండ్లు - గీటుచుఁగైక
దిట్టమై నిలుచున్న - తెఱఁగాశ్చర్యపోసి
చుట్టు నందఱుఁ వినఁ - జూచి యిట్లనియె

—· సుమంత్రుఁడు కైకను నిందించుట :—

" రాజు చిత్తము నీవె - అంగఁగలేక
యోజంత ! యెంతకు - నోడిగట్టినావు
కులమెల్లం జెఱచి నీ - కునుఁ గర్తయైన
యిలపతిఁ బొలియింప - నెత్తుకొన్నావు 3760
యిట్టుచేసిన మోఁద - నేమేమిసేయ
దట్టి గట్టితివో పా - తకురాల వీవు
కలఁగఁ బారని యట్టి - కలశాంబురాశి
చలియింపకున్న కాం - చన భూధరంబు
అని పరాజయము లే - నట్టి దేవేంద్రుఁ
డన మీరునట్టి మ - హారాజు నిట్లు

కైత చెల్లెదవు తన - విభు మాటి నడుచు
నతివ పుట్టువు నిర - యముల కాస్పదము
కొడుకు నిమి త్తమై - కుల మెల్లనీవు
చెడఁజూచెదవు ధర్మ - - శీలముల్ వదలి 3770
భరతునిఁ బిలిపించి - పట్టంబు గట్టి
ధరణి యేలితివేని - తగనిచో మేము
కాలూఁది నిలరాదు - గావున నిచట
చాలించి రాముని - జాడ నేఁగెదము
పాపాత్మురాల! యే - పగిది నీపెద్ద
మోపుగా నిను ధాత్రి - మోచెనో కాక
యివ్విప్రులును మాను - లేవేళనిన్ను
ప్రువ్వఁదిట్టిన తిట్లు - పొరిగొనకున్నె ?
చాయలవెలయు ర - సాలంబు నరికి
డోయిట వేఁపచె - ట్లుకుఁబాలు వోయ 3780
నదిచేదు మానని - యటుల కౌసల్య
వదలని పైదయ - వాఁడైన కతన
నాకర్మ ఫలము దా - ననుభవింపుచును
నీకునై మీఁదెత్తె - నృపతి ప్రాణములు
జననికింగల యాభి - జాత్యంబునీకు
నినుమడి గాఁగల - దిఁకదాఁచనేల ?
ముసిఁడిచెట్టునఁదేనె - మొలచునే తల్లి!
యసమెల్లఁ దింపుసే - యఁగఁబుట్టి తీవు
నీజనని తెఱం గ - నేకులచేత
నేజాడ వినికని - యెఱిఁగి యుండుదును 3790

ఆకథ వివరింతు - నదియెట్టు లనిన
వాకొందు శ్రవణప - ర్వంబుగా వినుము.
ఒకయోగి వర్యుచే - నువిద ! మీతండ్రి
సకల జంతువుల భా - షలెఱుంగునట్టి
వరములు గైకొన్న - వరమూని యతనిఁ
బరికించి యొహులకీ - భావంబు నీవు
చెప్పినచో గత - జీవుండ వగుదు
వప్పుడే యనిపల్క - నటుతరవాత
కొన్ని నాళ్లకుచీమ - గుంపులో పసిఁడి
వన్నియగల చీమ - వనితతానొక్క- 3800
కందువ మాటాడఁ - గా వినిమెచ్చి
యందుకై నవ్విన - యపుడు కైకయునిఁ
జూచి మీతల్లి "యి - చ్చోనేల నవ్వి
తీ చీమఁ గనియన్న - నెఱిఁగింపఁజూచి
తలఁచుక కారాదు - తరుణి నేఁ దెలుపఁ
బలికి నప్పుడ తన - ప్రాణముల్ బోవు
ననినఁ గోపించి మీ - యమ్మ యమ్మగనిఁ
గనుఁగొని యిని గొన్ని - కల్లలుగాక
యెందైన తమరు ము - న్నెఱిఁగినమాట
పొందుగాఁ దెలిపి న - ప్పుడె హానిఁజెందు 3810
వారలు గలరె ? యీ - వార్త నాతోడ
నేరుపాటుగఁ దెల్పు - మింతటిలోనఁ
బోవుప్రాణము లున్నఁ - బోయినఁ నేమి ?
చావుకు వెఱచినఁ - జావ కుండెదవె
యీమీఁద నీవెటు - లైన నాకేమి ?

యీమాట వివరింప – కెటులుండనిత్తు
వేగఁబల్కు– మటన్న – వెఱచియా మొదటి
యోగి చెంతకుఁబోయి – యోమహానిచంద్ర!
నేవచ్చు తెఱఁగిది – నేఁడు నావఁ త
భావమిట్టిది యని – పలికిన నవ్వి 3820
"మేలుమేలే సాధ్వి – మేదిని మతీయు
నాలని మొగఁడని – యాడుకోవలనె
అని తలయూచి – ఓ యధిప! వర్ణింపు
మనుమానమేల యి – ట్లాడిన దాని
మొగము చూడఁగరాదు – మోదించివానిఁ
దెగఁజూచి యింట బం – దిగమునవైచి
వలయు నింతులఁగూడి – వరమిచ్చినాడు
పలు కేమఱుక సౌఖ్య – పరుఁడవుగమ్ము
పొమ్మన్న" నతఁ డంతి – పురికేఁగిదాని
సొమ్మెల్లదోఁచి యీ – సున దయలేక 3830
తొత్తుల చెఱసాలఁ – ద్రోపించెనితని
యత్తను త్తము రాలి – నటువలెఁజేసి
యిలయెల్ల నేలుచు – నిపుడున్నవాఁడు
తలఁపని వట్టి పా – తకురాలియందు
పుట్టితి విపుడు నీ – బోధన చేత
నిట్టి యాపదలకు – నిరవయ్యె నితఁడు
కొడుకులకునుం దండ్రి – గుణములునాఁడు
బడుచులు తల్లికిఁ – బాటిల్లు గుణము
విజ్ఞాతియని యాగ – మంబులు వలుకు
విజ్ఞోకు గాదునీ – విధము నట్టిదియె 3840

నామాట వినినీవు – నరపతిం బ్రోచి
యీమహీ జనులకు – హిత మాచరింపు
పాపంబునకుఁ బొచ్చి – పతి నపవాద
కూపంబులోఁ గట్టి – కూలఁ ద్రోయకుము
వదలఁడు నీకిచ్చు – వరము లీరాజు
పదవులన్నియు సమ – ర్పణ సేయునీకు
మగని ప్రాణము లిచ్చి – మమునుబ్రతికించి
పొగడికల్గని సర్వ – భోగభాగ్యముల
నందఁటిలో మించి – అమ్మ ! నామాట
చిందు సేయకనీవు – చేపట్టి తేని 3850

వన్నెయు వాసియు – వచ్చునుసీకు
నిన్నుఁ జేపట్టిన – నృపతికిఁగాని
నుత్తమ గుణరాము – నుర్వి పాలింప
నుత్తరు వొసగుమి – ట్లుచితంబుగాదు
ముట్టఁ జిక్కిన తండ్రి – ముదిసి ముప్పునకు
నిట్టిచో శ్రీరాము – నెడవాసి తేని
అపకీర్తి పాలౌదు – వాపదల్ గాంతు
వపమృత్యు వగుదు వీ – వ వనీశ్వరునకుఁ
గావున రాఘవుఁ – గట్టు పట్టంబు
భూవరుఁడటు మీఁదఁ – బోవు కాననకు 3860

నిటుసేయ కులధర్మ – మిది నీకు హితము
కటకటల్ బడుదువు – కాదంటివేని
అని నయంబు భయంబు – నందందఁదోప
మనుజేశు నెదురను – మంత్రుఁ డాడంగ
అదరక బెదరక – యణఁకువలేక

యదినియ్య కొనక - యామందర బుద్ధి
నందర బ్రదుకుల - యడియాస లుడుప
క్రింపు చూపులఁగైక - గెంటక యుండె.
ఆ దశరథుఁడు రా - మాంగ సంగతిని
సేదదేరి విషణ్ణ - చిత్తుఁడై చాల 3870
నసురుసుగై ధైర్య - మవలంబనముగ
వినువుతో కై కేయి - విన మంత్రిఁజూచి
"రమ్మ! సుమంత్ర! యీ - రాముని వెంట
పమ్మిన చతురంగ - బలమునుఁగూర్చి
సకలవస్తు విశేష - సామగ్రియందు
బ్రకటించు నంగళ్లు - పణ్య భూమినులు
పాశెము వెంటఁ బో - పయనంబుచేసి
చాల రామునియెడఁ - జనవరులైన
వారికెల్ల విశేష - వస్తువులిచ్చి
పోరాని మనచుట్ట - ముల వెంటఁగూర్చి 3880
పురములో వెనువెంట - బొందగువారి
పరిజనులను నల్ల - బ్రజల వెంటరుల
శకట యంత్రాయుధ - సాధనా వళుల
నొకటఁ గొఱంత లే - కుండఁ బొమ్మనుచు
విపిన జంతువులను - వేఁట లాడుచును
నిపుణత జుంటితే - నియలు గ్రోలుచును
పనస రసాలాది - ఫలము లానుచును
మునుల పుణ్యాశ్రమ - బులఁ జరింపుచును
సరసి నదీనద - స్థలులఁ గ్రుమ్మరుచు
గిరిగహ్వారంబులఁ - గ్రీడలాడుచును 3890

మంజరి ప్రసవసం - పదల నించెనఁగు
కుంజరాంతరంబులఁ - గూర్చుచు నాదు
గారాపు తనయుండు - క్రమియించుఁగాక
యీరీతిఁ బదునాలు - గేండ్లు కానలను.
ధనధాన్య పశుదాస - దాసీ జనంబు
ననుపుము సవనంబు - లాచరింపుచును
జానకీ సహితుఁడై - సంయమీశ్వరుల
లోనఁ బుణ్య పురాణ - లోలుఁడై యుండు
తల్లి యిప్పించిన - తనయన్న రాజ్య
ముల్లంబులోనఁదా - నుల్లాస మొంది 3900
భరతుఁ డేలఁగ నిమ్ము - పగవారిదైన
పురము రామునికేల - పోనిమ్ము వనికి"
అనుటయు విని కేక - య తనూజ చాల
తనలో భయంబు ఖే - దంబు దైన్యమును
నవమానమునుఁ బొంది - యశ్రులు చింద
పవడంపు మోవి ని - బ్బరపు టూఁదుపుల
యెండి బీటలు వాఱ - యెలుఁగు రావడఁగ
నొండేమియును వల్క - నోపకయుండి
వంచిన తలయెత్తి - వంచకురాలు
సంచుఁ గుత్తుకతోడ - జననాథుఁ బలికె. 3910
"వడువు పోయిన నీళ్ల - వడువును బెండు
వడి మీఁగడ దొఱంగు - పాలచందమున
నిస్సార మైనట్టి - నీవిచ్చు ధరణి
లెస్సగా భరతుఁడే - లెడునంటి రిపుడు
మీసత్యమే నమ్మి - మేదిని యడిగి

మోస మొందితిని రా - ముఁడె యేలనిమ్మ్ము
వట్టి యారునుదూఱు - వలవని నిందఁ
గట్టుకొంటిని మిమ్ము - గడఁకనర్థించి
పదివేలు వచ్చె మా - భరతునిమాట
మదినింకఁ దలచిన - మర్యాదగాదు'' 3920

అని సిగ్గు విడిచిగా - యకమును ఱాఁగ
తనమును గట్టువా - తనమును మీర
నాడినయంత మ - హా రాజుకైక
మోడిమాటలు విని - మొగమాట వలికె.
''నీవు చెప్పినయట్ల - నేఁజేయ నిట్టి
గావుక నటనముల్ - గయ్యాళి వగలు
నేరుపులునుఁ జూపి - నేఁడు నన్నింత
యారాటముల ముంప - నందేమి ఫలము''?
అన విని యినుమడి - యగుచు నాగ్రహము
పెనఁగొన దశర - థుఁ బేర్కొని పలికె. 2930
'' నేనువెట్టి దానింగా - నరనాథ! యెంచి
కనుఁగొమఁ జూచె - దే కడలైన లేదె
ననువంటి సతులు నం - దనులనుఁ గన్న
నినువంటి దొరలును - నీయొక్క తలనె
పుట్టెనే? మీకులం - బున సగఁడుండు
పట్టి జ్యేష్ఠతనూజుఁ - బారఁద్రోలుటలు
వినలేదె నినువలె - వేడబఁబులను
మునుఁగడాయె నతండు - ముద్దుగాఁ బెనిచి
వనికి రాముని బంప - వలదసత్యమున
మునిఁగి కౌసల్యకై - మొగమోడిపల్క '' 3940

అని తన్ను నిందించు - నందఱిలోనఁ
గినిసి వాదించుఁ గై - కేయి వాక్యములు
బుద్ధిలోఁ గడురోసి - పోరామిఁజేసి
సిద్ధార్థుఁడను మంత్రి - శేఖరుం డనియె.

—: సిద్ధార్థుడు కైకకు నీతిఁజెప్పుట :—

" అమ్మ ! సీమకు లేని - యట్టి సామెతలు
నమ్మ్రోఁదఁ గొన్ని దృ - ష్టాంతముల్ చూపి
చెప్పి నోరాడఁ జూ - చెదవు మమ్మెల్ల
చెప్పిన యటులెల్లఁ - జేయుటఁ జేసి
అసమంజుఁ డూరిలో - నందఱి చిన్న
నిసువులంగొని యేటి - నీటిలోవైన 3950
అదినిమిత్తము తండ్రి - యనిచెఁ గానలకు
నిది దోషమని రాము - నెడనెన్ను మొకటి
కందు గుందునులేని - కలువలతోని
చందంబుగల రామ - చంద్రునింజూచి
యొకరైన వీటఁ జూ - పోపనివార
లొక నీవెదక్క వే - ఱొక యెడలేరు
మనరాజనఁగ నెంత - మది నధర్మంపుఁ
బనిసేయఁజెడునింద - పదవి వాఁడైన
నటుగాన నభిషేక - యత్నంబు చెఱిచి
కటకటా ! యానిందఁ - గడతేరఁగలరె ? 3960
వలవరో రాజులు ? - వలపించు కొనరో ?
వెలఁదు లన్యాయ మీ - వితఁ మెందుఁగాన

మేలమ్మ! యపవాద – మింత పొం దెదవు?
మేలెంచి నామాట – మేకొనవమ్మ!
పట్టిన చలమె చే – పట్టుట యాఁడుఁ
బుట్టుల మత మైనఁ – బుడమికి నెల్లఁ
గానికార్యము సేయఁ – గాదు కాంతలకు
మానంబె ధనము నీ – మగఁ డొక్క-రాజ
సామాన్యుఁడే? సిగ్గు – సైరణ వలయు
రామామణులకెల్ల – రమణులలోన 3970
యిన్నాళ్లు పతిభ క్తి – నెచ్చుగా నడచి
చెన్నటిబుద్ధి వ – చ్చె నదేల నిపుడు"?
అని దీనుఁడైన సి – ద్ధార్థుని మాట
విని కైకతో మహీ – విభుఁ డిట్టులనియె,
యింతి! నీకును నాకు – నిహపర సౌఖ్య
మెంతయు సిద్ధార్థుఁ – డిపు డన్నమాట
బ్రబికించు కొనుము నా – పాలిటం గలిగి
మదినిన్ను నమ్మిన – మగని రక్షింపు
యీమాట నీవిప్పు – డియ్యకోవేని
రాముని వెంట న – రణ్య భూములకు 3980
పోవుదు నేను నీ – పుత్రుని మహికిఁ
గావలసిన యట్ల – కంటకంబైన
పట్టంబు గట్టింపు – పడఁతి! నీచి త్త
మెట్టియెన్నిక నుండె – నీడేర్పు మటుల"
అనువేళ తండ్రికి – నంజలిచేసి
వినయంబుతో రఘు – వీరుఁడిట్లనియె,

—: రామాదులు కైకయిచ్చిన నారచీరలు ధరించుట :—

"ఏల మాకీచింత - యీసాధ్వికేను
మేలెంచి విపిన భూ - మికిఁ జనువాఁడ
అట్టివానికి చతు - రంగ బలంబు
పట్టణంబున జన - ప్రకర మేమిటికి ? 3990
ఏనుఁగ నడిగిన - యిచ్చువాఁడేల
దీనుఁడై ప్రాపికిం - దెఱుకువ మాను
ధరయెల్ల విడిచి కాం - తార భూములకు
నరుగుచో నికనేల - యన్య వస్తువులు ?
నారచీరలుదెండు - నాకు నెచ్చోటఁ
బోరాని సాధనం - బు లొసంగుఁ డ"నిన
సిబ్బితిం బోకార్చి - చిడిముడితోడ
గొబ్బున "నివి గట్టు - కొండ"ని యెదుట
చీరంబు లొసంగిన - శ్రీరామవిభుఁడు
చేరి తా మును ధరిం - చిన దుకూలంబు 4000
కడకోసరించి వ - ల్కలములుఁదాల్పఁ
దడయకట్టిన సుమి - త్రాకుమారకుఁడు
కైకయొసంగు వ - ల్కలములుఁదాల్పఁ
రాకేందువదన ధ - రాతనూజాత
వలచూచులేడి కై - వడి భీతినొంది
జలకుతోఁగన్నీరు - జలజలరాల
చేతికిచ్చిన నార - చీరలుచూచి
భీతితోశ్రీరాముఁ - బేరొక్కనిపలికె,
"ఏరీతి మునికన్య - లిటువంటినార
చీరలతో వన - శ్రేణినుండుదురు ? 4010

యేనేర నివిగట్ట – నెఱిఁగిన నాదు
మేనిపై ఁగట్టుండు – మీర " నిపలుక
నప్పుడా రఘుపతి – యావల్క–లంబు
లొప్పుగా మునుదాల్చి – యున్నట్టిచీర
మీఁదఁగట్టినఁజూచి – మిక్కి–లివెత
నీఁదుచు నగరిలో – నింతులందఱును
చూచి మోర్వ్ఁగలేక – శోకించి రాముఁ
జూచి " నీవేల ? యీ – శోభనాకార
బడరానిపాటులఁ – బరచెదీ రమణి
నడవికిఁబొమ్మనిఁ – యనిచిరేయొకరు 4020
వలవదిచ్చటనుంచి – వనికేఁగునీవు
కలవాణి నీ సీత – కన్నులంజూచి
యుడుకారి యేమెల్ల – నుండెదమిల్లు
వెడలిరమ్మందురే – విరిఁబోణినిట్లు
మీవెంటవచ్చు సౌ – మిత్రికానలకు
నీవెఱుఁగనియట్టి – నీతియున్నదియె !
వలదన" వినక – యీవై దేహిమేన
వలువపై వల్క–ల – వసనంబులునుచు
రాముని వారించి – రాజువినంగ
సేమంబుదలఁచి వ – సిష్ఠుఁడిట్లనియె. 4030
" లలన కైకేయి ! కు – లంబెల్లఁ జెఱిచి
చలపట్టి యంతయు – చక్క–జేసితివి
ఏలపోవలె సీత – యీరాజ్యమెల్లఁ
బాలించిమగఁడొక్క – భద్రాసనమునఁ
బానుండుగాక యీ – దశరథాత్మజుని

మేనిలోసగము సు - మిత్రా ! మహీతనయ
సీత యర్ధాంగ ల - క్ష్మీ రఘూత్తమునకు
యీతనీయు సతండు - నేక దేహంబు
గడుసరివై యిట్లు - గాదంటివేని
యడవుల కీరాము - నడుగులవెంట 4040
యేను సుఖంబ్రతాదు - లీదశరథుఁడు
నీనగరవసించు - నింతులందఱును
పరిజనంబులుఁగూడి - పయనమై పురము
భరతుండు రా మున్ని - పాడుచేసెదము
అనవలసినమాట - యంటిమిగాక
నినుఁదేతిచూచునే - నీకుమారకుఁడు ?
తానువల్కలములు - ధరియించివచ్చు
జానకిశ్రీరామ - చంద్రులున్నెడకు
నారీతిశత్రుఘ్నుఁ - డరుదెంచు నీవు
నీరామమై జన - నికరంబులేమి 4050
యీపట్టంబులో - యేకాకివగుచు
పాపాత్మురాల ! యీ - పదలనొందుదువు
నీకెవ్వతెవు ? రాము - నికిఁగీడుసేయ
కావలసిప్రియంబుఁ - గైకొనిరాజు
నినునేలుమని యిచ్చె - నేధాత్రియెల్ల?
మనసులో నిది నీ కు - మారుండుదెలసి
అందుకులొంగిన - యతఁడెట్టివాఁడ
యందులోనొక్కఁడో - యరయఁగావలయు
నారచీరలుగట్టు - నారాముదేవి
వారింపకున్నయి - వ్వసుధయోరుచునె ? 4060

సొమ్ములుచీరలి – చ్చోటఁదెప్పించి
యిమ్మని కీవరం – బిచ్చెనేయితఁడు
మునివేష మొక్క–రా – ముని కింతెగాక
వనితకునేల? నే – వకులరప్పింపు
పల్లకిఁ దెప్పింపు – పరిచారకులను
గొల్లల వెంబడిఁ – గూర్చి కావలయు
వనవాస సముచిత – వస్తువులిచ్చి
పనుపుము కైకనా – పలుకాదరింపు"
మని వసిష్ఠుఁడు వల్క – నవనితనూజ
వినికి నేఁగఁ దలంచు – వల్లభుమనసు
వేఱెయుండుటఁజేసి – వినివిననట్ల
యూరకయుండె దా – నుచిత మ్మెఖరిని ,
ఆమాట యందుక – యధిపతి నతని
భామినుల్ వినరాని – పలుకులువలుక
నింపనలకులోఁగి – నెగులుతోఁ మేని
యందు రాజ్యమునందు – నైహికఫలము
లందు నూర్జితకీర్తి – యందుఁ బ్రాణంబు
నందు నించుకయైన – యాసఁబోవిడిచి

—: దశరథుఁడు సీతకు నారచీరలు వలదని
కైకేయిని వేఁడుట :—

ఆలిమోమూత్పించి – యకట ! నాయెదుట
నేలకట్టించితి – వీ సీత మేన
నారచీరలు రాము – నకు నీయఁజూచి
యూరకప్రాణంబు – లుండఁజూచితివొ ?

యీవరంబిచ్చితి - నే కోమలాంగి
పావనచారిత్రఁ - బరమకల్యాణి
సీత నంచిత సుఖో - చితసుకుమార
నూతనలావణ్య - నుత నయోవిభవఁ
గన్నులంజూచి యే - గతి వల్కలములు
మిన్నక చేఁదెచ్చి - మీఁదవై చితివి
వనులకుం బొమ్మన - వచ్చునే జనక
తనయ నీవంటి పా - తకురాలిమోము 4090
చూడక తొలఁగిపోఁ - జూచుట గాక
వేడుక చెల్లెనే - వెలఁది ! నీ మదికి
వెదురునఁబుట్టిన - వీతిహోత్రుండు
వెదురెల్లదహియించు - విధమున నేఁడు
ముప్పున నీకిచ్చు - మొదటివరంబు
తప్పరాదని పల్కఁ - దనకిటులయ్యె
సీతచేతికి నార - చీరలిప్పించు
పాతకంబెటువోవు - పడుము దుర్గతిని ''
అనిపల్కశ్రీరాముఁ - డంజలిచేసి
తనతల్లిఁబోర్కొని - తండ్రితోఁబలికె. 4100
'' ఓదేవ ! మాతల్లి - యున్నది నీదు
పాదపద్మంబులు - భక్తిఁగొల్చుచును
యేను వనంబుల - కేఁగినవెనుక
దీనయై మిగుల నా - ర్తి వహింపనీక
క్రొకేయిఁజూపకఁ - గరుణనోఁగాము
లేకడంజూడక - యేవచ్చుదనుక

ప్రాణముల్ మేనిలోఁ – బట్టుకయుండఁ
బ్రాణదానముచేసి – పనుపుమునన్ను
అభయహస్తమొసంగుఁ – డ" నుచుఁ గౌసల్య
నభిముఖంబుగనుంచి – యడుగులవ్రాలఁ 4110
నామహీశునిఁ సుమం – త్రాదు లింతులును
సామిత్రియును శోక – జలధిలో మునుఁగ
గొంతధైర్యముఁ దెచ్చు – కొని మహీవిభుఁడు
చెంతలవారి నీ – క్షించి యిట్లనియె.
"తొల్లియనేకుల – ద్రోహినై మేను
తల్లితండ్రులను పు – త్రకులతోఁబాపి
సంసారసుఖము ముఁ – చనసీక చెఱచి
హింసచేసితిఁగాన – యీకాలమునకు
నాదోషమీరీతి – ననుభవించెదను.
కాదన్నఁబోవునే – కర్మఫలంబు 4120
యీకైకచేబాధ – లిన్నియుం దాళి
పోకయున్నవి ప్రాణ – ములు శరీరమున
ఎంతచేసితి బాపు – రే! కైక విశ్వ
మంతయుఁ జీఁకటు – లయ్యె నీకతన"
అని యొక్కమారు "రా – మా"యని యేమి
యనఁజూచెనో కాని – యావలిమాట
నాడనేరక మూర్ఛ – నరగన్ను వెట్టి
వాడినమోముతో – వాతెఱయెండ
నొకమూహూర్తమునకు – నొయ్యన తెలిసి
తొకతొకతో సుమం – త్రునకు నిట్లనియె. 4130

—: రాముని వనగమనమువకు దశరథుఁడు సమ్మతించుట ;
సుమంత్రుఁడు రథమును దెచ్చుట :—

" తేజీల సమకట్టి – తెమ్ము వేవేగ
రాజయోగ్యంబైన – రథమువాకిటికి
రథముమీఁదట నీవు – రామునితోడ
నధివసించి యయోధ్య – కామడమేర
నునిచివత్తువుగాక – యధ్వముఁడొ తండ్రి
పనుపుచేసిననిట్టి – పాటురాకున్నె ?
కొడుకులయుత్తమ – గుణములన్నియునుఁ
గడపటనది దుఃఖ – కారణంబులుగ
నెంచితిఁడను " మన్న – నేఁగి సుమంత్రుఁ
డంచలనున్న మ – హారథంబొకటి 4140
అయుత్తమొనరించి – యవుడె తెచ్చుటయు
నాయవనీభర్త – యటునిటుఁజూచి
కడనున్నలోని బో – క్కసములవారి
కడగాంచి చేరరా – గనుసన్నచేసి
వారితో నీసీత – వనికినేఁగెడును
మీరలు నగరిలో – మేలిసామ్మ్రులును
చీరలు వీడువ – చ్చి యయోధ్యచేరు
మేరకుఁజాల భూ – మిజకు నిండ "నిన
మాటమాత్రనె వారు – మణిభూషణముల
పేటికల్‌కోకల – పెట్టెలుదెచ్చి 4150
తనచెంతనిలిపిన – దశరథవిభుఁడు
కొనుమంచుఁదన పెద్ద – కోడలికొసఁగ

నాసొమ్ములందు ధా - ర్యములైనవెల్ల
భూసుతంజేరి యు - ప్పుడు వధూమణులు
నుడుకుచుఁగైక చూ - పోపక మాఱు
మెడవెట్టుకొనఁగనె - మ్మోని నిండంగ
రత్నాంగి తొడుగుమే - రను భానువంశ
రత్నమౌరామని - రాణిగైసేయు
దినమణిప్రభచేత - దీప్తమానింగి
యనువునఁగైకేయి - యావాసమెల్ల 4160
జానకిభూషణ - జాజ్వల్యమాన
మై నిగనిగలీన - నత్తఁగారికిని
మ్రొక్కిన సీతను - ముచ్చటదీర
నక్కునఁజేర్చిమో - మోదల నుంచి
దీవించి రఘువీరు - డేవేరితోడ
నావేళ కోసలేం - ద్రాత్మజవలికె.
" పదవులుఁ దప్పిన - పతులఁజీరికిని
మదినెంచిరసతులౌ - మదవతులెల్ల
కలిగినవేళ సౌ - ఖ్యంబులం దేలి
యలమట గోరంత - యైనఁ బొందినను 4170
మగనిదూషింపుచు - మానుగాఁగనరు
మగువల మొదటిసం - పదలెన్నుకొనరు
ఆటవారలబుద్ధు - లరయంగరాదు
పాటలాధర ! చెలుల్ - పాపరూపిణులు
తలఁతురు పాప చిం - తలు క్షీణంబైన
నిలుపనేరరు తమ - నిధమముల్ మదిని

కులమును శీలంబు - గుణము రాగంబు
వలసి వేడినసొమ్ము - వరుసనిచ్చుటయు
బూదిలో హోమమై - పోఁజేసి మగఁడు
వేదగిల్లినయంత - బిలువసూఁకొనఁడు 4180
కొంచపుమాటలఁ - గోతురు మనసు
వంచింపఁజూతురు - వాదులాడుదురు
అగ్నిసాక్షిగఁబెండ్లి - యాడెఁదమ్మనుచు
లగ్నంబుసేయ రు - ల్లమున నించుకయఁ
కన్నీరునించుదురు - కలహాముల్ వెనిచి
యున్నమాటలకెల్ల - నాడుదు రెదురు
ఉత్తమసతులైన - నొకపాటివాని
విత్తమేమియులేని - వీటోడినైన
ముసలినేనియు రోగ - ములఁ జిక్కినేని
యసమర్థుఁడగునేని - యన్నవస్త్రముల 4190
మాత్రంబునెడలేక - మానిని! హేయ
గాత్రుఁడైనను మహా - గమధర్మమెఱిఁగి
తనపాలి వెనిమిటి - తనదైవమనుచు
మనసులో మొగఁడైన - మానవాధమని
మేరువుగానెంచి - మేదినిగీర్తి
స్వారాజు నగరిలో - నకలభోగములు
ననుభవింతురు గాన - నబల! రాఘవుఁడు
ధనవకతుఁడైన ని - ర్ధనుఁ డైన నీకు
వల్లభుం డగుటదై - వంబు దాతయును
తల్లిదండ్రులు సము - స్తము రాముఁడనుచు 4200

నెంచి చి త్తమునొవ్వ - నీయక యనుభ
వించు మీ విహపర - విభవంబులెల్ల
అమ్మ! యేనొకమాట - యనవేఁడియంటి
నెమ్మది నఖిలంబు - నీ వెఱుంగుదువు
నినుఁజూచి మెలఁగంగ - నే ర్తురీ ముందు
వెనుకల కిల్లాండ్రు - విశ్వంబునందు
తల్లి! మాయెడ దయ - తప్పక మనసు
చల్లఁజేయుము రామ - చంద్రున కెపుడు
తలపువ్వు వాడక - ధవుని వెంబడిని
అలివేణిపోయి ర - మ్మ"ని పల్కుటయును 4210
ధర్మయుక్తంబైన - తన యత్తమాట
యర్మిలి విని సీత - యణఁకువఁ బలికె.
"దేవి! మీశిక్షఁ బా - తి వ్రత్యధర్మ
మీవిధంబని వింటి - యిటుల యుండెదను
హరిణాంక కళచంద్రు - నదియేల తలఁగు
నితరమా ధర్మంబు - నేనట్లు వదల
మొరయునే తంత్రిక - మ్మ్రోలు లేనివీణె?
తరలునే చక్రముల్ - దప్పింప రథము?
పతిహితంబే మది - పడఁతులకిట్లు
గతిగల్లు మనిన నే - గతిగల్గనేర్చు? 4220
తల్లిదండ్రులు సుతుల్ - తనవారలైన
నెల్లరు మితముగా - నిత్తురు ఫలము
నపరిమితంబైన - యఖిల సౌఖ్యములు
కృపనిచ్చు పతిగాన - నితరంబులేల?
మొదట నాతండ్రి స - మ్మఖమున వింటి

వదలక పతియు నై - వముగ శాత్రవుల
నారీతి మెలఁగుదు" - మనువేళ నశ్రు
పూరములో కన్నులఁ - బొరల నున్నట్టి
తల్లులలో నున్న - తల్లి సౌమ్యనము
చల్లఁగా శ్రీరామ - చంద్రుఁ డిట్లనియె. 4230
"అమ్మ! నీవు విచార - మందక రాజు
సమ్మతంబంది పూ - జలు సేయుమిపుడు
నీవొక్క- నిశియందు - నిదురించి లేచు
కై వడిగా యేను - కాననయందు
జరుపుదు పదునాల్గు - సంవత్సరములు
సరకుగా మదినెంచ - క్షణమనితోఁచె
వ్యథలెల్ల మాని యే - వచ్చి యివ్వీట
రథమునిమ్మఁదట మనో - రథము లన్నియును
చేకూడి రాఁగ నీ - క్షించెదు రేప
నీకేమి గొఱఁత క - స్నీరు రాల్వకుము" 4240
అనిచాల నూరార్చి - యాతల్లికన్న
నినుమడిగా దుఃఖ - మేడ్చుచునున్న
యందఱి తల్లుల - యడుగులమ్మఁద
నందంద్రవాలి వా - రాశీర్వదింప
"నోయమ్మలార! మీ - రొక్కఁట వెలితి
సేయక నన్నుఁ బో - షించి పెంచితిరి
ఇన్నాళ్లు నేరంగ - యేను మీయెడల
నెన్ని నేరంబు లే - మేమి చేసితినొ?
ఆతప్పులెల్ల మీ - రాత్మల మఱచి
మాతృధర్మంబు లే - మఱక రాఘవుఁడు 4250

కడకేఁగెనని మీకుఁ – గలిగిన కరుణ
సడలక యడలు కొ – సల్య నూరార్చి
రాజు చింతలచేఁ గ – రంగక యుండ
భోజనాదికములొ – పూజనక్రియలఁ
గనుకల్గి యుండుఁడు – గహన భూములకుఁ
జనుఁడని మాకను – జ్ఞయొసంగుఁ" డనిన
కలఁగి వాపోవుచుఁ – గ్రొంచి స్వరముల
నెలుఁగెత్తి మున్నూట – యేఁబండ్రు సతులు
నృత్తగీతనినాద – నిబిడమౌ నగర
నత్తరి బహు రోద – నారావమొప్ప 4260

—: శ్రీరాముఁడు వనవాసమునకుఁ బ్రయాణమగుట :—

శ్రీరామ లక్ష్మణుల్ – సీతయునట్టి
వారల నూరార్చి – వలగాఁగవచ్చి
దశరథ పదపద్మ – దండప్రణామ
కుశలులై యనుపించు – కొనివారు మఱియు
కౌసల్యఁగని సమ – స్కారంబొనర్చి
యాసుమిత్రకు మ్రొక్క – నప్పుణ్యసాధ్వి
రామ హి తార్థియౌ – ప్రాణసమాను
సౌమిత్రి నాయతా – జాను సుబాహుఁ
జేరి కౌఁగిటఁజేర్చి – శిరమాఘ్రాదించి
కూరిమి సుతునిఁ బే – ర్కొని యిట్టులనియె. 4270
"అన్న! కానల కేఁగ – నన్నకు నీకు
నన్నలువ లిఖించె – నదియేలతప్ప?
తాను రాఘవుఁడు సీ – తా సమేతముగ

పూని కానలనుండఁ - బోవు చున్నాఁడు
మది వీరిసేమ మే - మఱక యేవేళ
గదిసి కంటికిఁజెప్ప - గతినుండు మీవు
గలిమిలే కుండినఁ - గలిగిన నీకుఁ
గలకాలమును గతి - కాకుస్థ కులుఁడు
తనకు జ్యేష్ఠునిఁగాల్వ - ధర్మంబు లోక
మున సజ్జనునికి మీ - మొదటి రాజులకు 4280
దానంబు దయయు స - త్యము యాగదీక్ష
పూనుట రణములోఁ - బొలియుట వారి
నిజగుణంబులు గాన - నీవు రాఘవుని
భజియింపుచు శరీర - పర్యంతమైన
నెంత లేదని కాచు - నెడ కను కల్గి
సంతోష మొందింప - జానకీ విభుని
రామచంద్రుని దశ - రథు గానెఱుంగు
మామామఱుగా నెన్ను - మా! జనకజను
అడవి యయోధ్యగా - నరయుము వలయు
నెడకేఁగి సుఖివిగా - వే! తండ్రి! నీవు" 4290
అనువేళ మాతల్లి - యమఁదోండ్రుతోడ
ననినరీతి సుమంత్రుఁ - డారాముఁజూచి
"శ్రీరామచంద్ర! మీ - చిత్త మెట్లుండె
నారీతి నేర్తునే - నరదంబు నడప
వనులకేఁగఁగ నేఁడె - నత్తుఱుగాక
చలనేల? వ్యర్థవా - సర మీయయోధ్య"
అనుమాట విని - రాము ననుమతి మేన
జనకనందన విభూ - షణములు దాల్చి

మున్నుగా తా రథం - బునఁ బ్రవేశింప
నన్నిసామ్మ్రులుఁ బెట్టి - యను నిండ నుంచి
రాజు సీతకుఁ బంప - రామలక్ష్మణులు
తేజోధికులు తాము - దెచ్చినయట్టి
యాయుధ వససాధ - నాదులు వరుస
చేయెత్తి యందియి - చ్చిరి సుమంత్రునకు
నన్నియు రథముపై - నతఁడుంప నరద
మన్నదమ్ములు నెక్కి - నంత సారథియుఁ
తెరువు వోనిచ్చుచోఁ - దెరువెల్ల నిండి
పౌరులందఱు శోక -పరవశు లగుచు

—: రాముని వనగమనమునకై పౌరులు శోకించుట :—

నార్తనాదము లయో - ధ్యా పట్టణమున
మూర్ఛిభవింపఁ బ్ర - మ్మక వచ్చు జనులు
వేఁగిరించక రామ - విభుని రథంబు
సాఁగనిమ్ము సుమంత్ర ! - చనవిచ్చిమాకు
రాముని వదనసా - రసము గన్గొనుచుఁ
జేమోడ్చి వెంట వ - చ్చెద మనువారు
" కౌసల్యహృదయ మ - క్కట ! యుక్కుగరచి
చేసినారా "యని - చింతించువారు
" కనకాచలము పతం - గప్రభవోలె
ననుసరించెను సీత "యని పల్కువారు
" ఓయిలక్ష్మణ ! రాము - నుల్లంబుమెచ్చుఁ
జేయుచు సేవ చే - సెదు గాన నీకు

నుచితధర్మంబు న - భ్యుదయకారణము
నచలిత స్వర్గలో - కానందకరము
అయ్య! నీసరిసాటి - యగుభాగ్యవంతుఁ
డెయ్యెడ వెదకిన - నెఱుఁగ" మన్వారు
" రామ! నీచరణసా - రసములు గొలిచి
యేమువచ్చెదము సు - మీ!" యనువారు
నగుచుండ దశరథుం - డారామచంద్రు
మొగము చూచెదనని - ముదితలుఁదాను
రథమువెంబడి హజా - రమునకు వచ్చి
శిథిలమా మతి వధూ - శ్రేణి శోకింప 4330
దీనుఁడై వచ్చి ధా - త్రీనాథుఁజూచి
భానుతేజుఁడు రామ - భద్రుఁడిట్లనియె.
" వచ్చుచునున్నాఁడు - వాఁడె మాతండ్రి
యిచ్చోట వేగఁబో - నిమ్ము రథంబు"
అని రాఘవుండన - నల్లన తేరు
చనఁగ నిమ్మని జనుల్ - చాలఁబ్రార్థింప
తా సూతకృత్య మ - త్తరిఁజేయు కతన
నాసుమంత్రుఁడు నిట్టు - నటు విచారింప
ప్రబలధరాధూళి - పటలంబు జనుల
నిబిడవాహినియుఁ గ - న్నీటనణంగ 4340
దుముకు మీనములచేఁ - గొలఁకుచునున్న
కమలంబుల సురంద - కణములోయనఁగ
గనుఁగొనునింతుల - కన్నీటనైన
పెనురొంపిని రథాంగ - బృందంబుఁగ్రుంగ
చేరుదునని యాసఁ - జేరు భూపతికి

దూరంబుగా సుమం - త్రుఁడు తెరువునను
నరదంబువోనీక - యట నిల్వఁడనుచుఁ
బరిజనంబుల మహీ - పాలుండు వనుప
నామాట విని ' రామ ! - యధిపతియాజ్ఞ
యే మీర రాదిందు - కెటు సేయవలయు ? 4350
నానతిం డన '' రాముఁ - డదియేఁటిమాట
పోనిమ్మ తేరు గొ - బ్బున నంచుఁబలుక
నిలుపవచ్చిన వాఁడు - నిలిచి క్రమ్మరిన
తొలఁగిపొయెను తేరు - దూరంబుఁగాఁగ.
అపుడుకన్నీటితో - నరదంబుఁజూచి
నృపతి నేమీ రేఁడు - నికరంబుఁజూచి
నిలువయ్య ! కుమార ! - నిలుము సుమంత్ర !
తొలఁగకు '' మనుచుఁ గు - త్తుక యెల్ల నెండ
నాలుకఁదడిలేక - నరపతి వెతల
మూలంబు దెగు పృథ్వి - మునుఁబోలిపడిన 4360
శోకంబుచేత న - చ్చోవభూజనులు
హా ! కోసలేంద్రక - న్యామణి ! యనుచు
హా ! రాజలోకసిం - హస్వామి ! యనుచు
హారామ ! మీరి యే - లా ? పోయెదనుచు
దీనులై విలపింప - దిరిగి చూచుచును
తానేఁగునెడ తల్లి - దండ్రులపాటు
చూడక యశ్వకి - శోరంబు పలుపు
ద్రాడుననున్నట్ల - ధర్మపాశమున్నఁ
గడుఁదిక్కి వెనువెంటఁ - గాల్నడ తండ్రి
నడలుచు వచ్చుచో - నంకుశాహతిని 4370

మత్తేభమలయు క్ర – మంబునం దనదు
చిత్తంబు మిక్కి_లి – చింతవహింపఁ
బోవలదని పల్కు_ – భూవరువలనఁ
బోవనిమ్మను రాజ – పుత్రుపల్కు_లను
కడుఁజిక్కు_వడి బండి – కండ్ల నెన్నడుమఁ
బడిన కైవడి మంత్రి – భావంబుఁదవిలి
రాజుపల్కు_లనిల్ప – రాదు పొమ్మనెఁ
రాజన్యమణియైన – రామునిమాట
నానుమంత్రుఁడు నేయ – నదికంటఁబోవు
నాగచివులువచ్చి – రనుమాటగాని 4380
నిలిపిరో చిత్తముల్ – నిలిపిరో రాము
నిలిపిరో తమదు క – న్నీరురాలంగ
ఆమంత్రులేతెంచి – యవనీశుతోడ
" రామునిరథము దూ – రంబునంజనియె
దవ్వువచ్చితిరి చి – త్తము నిల్పబట్టి
యివ్వేళనగరికి – నేతెండు మఱుల "
నను ప్రధానులమాట – లాలించి యవల
చనుటకు పద – శక్తిచాలని కతన
నిలిచిన తలిదండ్రి – నెమ్మదిలోనఁ
దలఁచి మొక్కు_చు రఘూ – ద్వహుఁడు పోవుటయు 4390

రాముని వనగమనమున కంతఃపుర స్త్రీలు శోకించుట :—

నారాము నెడఁబాసి – యుతఃపురంబు
నాహులా దశరథ – నరపతివినఁగ
నాళీకనేత్రుం డ – నాథనాథుండు

చాలనందఱఁబ్రోవఁ – జాలినయతఁడు
ఓయమ్మలార ! యి – ట్లొంటి రాఘవుఁడు
కాయంబుఁగంద నె – క్కడికిఁబోయెడును ?
తనకొఱ లలిగినఁ – దానొక్కరందుఁ
గినిసినవారి యం – కిలిమాన్పిచాల
నుపలాలనముసేయు – నోర్పరి వీత
కపటుఁడీ రాముఁడె – క్కడికినేఁగెడును ? 4400
తనలోన ఖేదమో – దంబు లొక్కటిగఁ
గనుచుండు రాముఁడె – క్కడికి నేఁగెడును ?
కన్నతల్లియె కాఁగ – గనుచుండు మనలఁ
గన్నట్టితండ్రి యె – క్కడికి నేఁగెడును ?
కై కేయిబాధకుఁ – గాక రాజనుప
కాకుస్థతిలకుఁ డె – క్కడికి నేఁగెడును ?
తనబుద్ధిచలియించి – తండ్రిపొమ్మనిన
కనలేకరాముఁడె – క్కడికి నేఁగెడును ?
ఎన్నడు సూతుమో ? – యెన్నడువచ్చుఁ
గన్నులయెదుటికె – క్కడికి నేఁగెడును ? 4410
ఆళిచేక్రమ్మర – నడిగెనే తన్ను
కౌశికమూని యె – క్కడికి నేఁగెడును ?
ఆసుమిత్రాపుత్రు – నవనిజంగూడి
కౌసల్యపట్టి యె – క్కడికి నేఁగెడును ?"
అని తెప్పవేయక – యారాముఁజూడఁ
గనుఁగొని విలపించు – కామినీమణులఁ
జూచి మిక్కిలి రాజు – శోకవారాశి

వీచులంబడి దరి – వెదకిన లేక
ఆపన్నుఁడైయుండె – నాసమయమున
నాపట్టణంబులో – నగ్నిహోత్రములు
సలిపెడువారు భో – జనమజ్జనములు
దలఁచినవారును – తల్లులపాలు
ద్రావువత్సములు మేఁ – తలకు నాసించు
నావులు కవణంబు – లంపెడుకరులు
నీరానఁదేజులు – నిజకుమారకులఁ
గూరిమితోఁజూచు – కొమ్మలులేక
అసమయంబునఁబంక – జాప్తుండుతొలఁగ
వసుధఁ గావిరులు న – ల్వంకలఁబొదువ
గ్రహతారకముల పొ – గల్గనుపింప
మిహికాంశుబింబంబు – మేనెల్లఁగంద
నుదధిప్రచండ వా – యువులఁజలించు
విధమునంగలఁగె న – వ్విభు పట్టణంబు
ఆవేళ తలిదండ్రు – లందలి మమత
యావంతయునుమాని – రర్భకులెల్ల
సతులమీఁదటి యాస – చాలించిరెందు
పతులెల్ల కైకేయి – భావంబుదలంచి
అన్నదమ్ములు తమ – యనురాగ మెల్ల
సున్న చేసిరిమోము – చూడనొండొరులు
నిద్రాదిసుఖము ల – స్నియునుఁజాలించి
భద్రకర్మంబులు – బాసిరందఱును
నెఱుకలు దునిసి మ – హీధ్రముల్ వడిన
తటీదెల్పనో యన – ధరణిగంపించె

—: దశరథుని విలాపము :—

ముదుసలిరాజు రా – మునిఁ జూచి చూచి
యెదవడి తేరువో – యెడు జాడచూచి
తేరునుంగానక – తెరువున నిగయు
ధారుణీరేణు సం – తతి చూచిచూచి
కన్నీరు దొట్టిన – కానకేమియును
కానక యిదియు రా – ఘవుఁడేఁగుదిక్కు
గా ననిమేషవై – ఖరిఁ జూచిచూచి
విన్నఁదాటున దుఃఖ – వివశుఁడైయుండె. 4450
భూమీశుఁజూచి య – ప్పుడు మదిఁగలఁగ
వామాక్షికౌసల్య – వలపలియెదను
కైలాగొసంగిన – కైకేయి యెడమ
కేలున కూఁతగాఁ – గెంగేలొసంగ
చేరవచ్చిన గరి – సించి పొమ్మనుచు
" నోతాఁగ ! నీవునా – యొడలంటవలదు !
నీవుపత్నివిఁగావు – నేఁబతిఁగాను
నీవారినెల్ల ము – న్నే వదలితిని
నినుఁజూడఁగారాదు – నీకుమారకుఁడు
తనకుఁదీర్వఁగరాదు – తరవాతఁగియలు 4460
ఏటిమాటలు త్యజి – యించితి మిమ్ము
మాటనేటికి నీదు – మాటగాదింక "
అని విడనాడి తా – నవలిమోమైనఁ
గని సుమిత్రాదేవి – కైదండయొసఁగ
నెప్పుడు దశరథుం – డీ మాటపలికి

నప్పుడు కౌసల్య - యడలుఱెట్టింప
మునివేషమున నేఁగు - మోహనాకారుఁ
దనయగ్రనందనుఁ - దలఁచి తలంచి
అవనీసురునిఁ జంపి - నట్లు మేనెల్లఁ
దవిలి యగ్నిజ్వాల - దరికొన్నయట్లు 4470
సంతాపమునుఁబొంది - జనపతి మిగుల
చింతిల్లుచును రఘు - శ్రేష్ఠుని రథము
పోయినజాడలోఁ - బొరలుచు దుమ్ము
కాయమంతయు నిండఁ - గప్ప దీనతను
యివిగదా! రాఘవుం - డెక్కిన రథము
జవమునందివియు న - శ్వముల పాదములు
అని తద్రజంబుమై - నలముచు రామ!
వనులకు నేఁగితి - వా! యంచు వగచి
భూనుతపరిమళం - బులు వేసి భాస
మాననానారత్న - మయభూషణములు 4480
పూని క్రొవ్విరి సరం - బులుఁ జుట్టిమేన
చీనిచీనాంబర - శ్రేణిధరించి
మగువలు హేమచా - మరములు వీవఁ
దగు హంసతూలికా - తల్పంబులందు
మెలఁగు రాఘవుఁడు భూ - మిని శయనించి
తలగడల్ గాఁగఁ బ్ర - స్తరములుర్చి
తరువులక్రింద ని - ద్రలు వోయిలేచి
కరిరవంబనఁగ భూ - త్కారంబు చేసి
యెటులుండు వాఁడకో? - యింతి వై దేహి
కటకటా! యొకనాఁడు - గానల గుఱుతు 4490

గానని జనకుని - గారావుఁబట్టి
దీనయై వనములఁ - ద్రిమ్మరునపుడు
పులులు మెలుఁగులం - బొడగని భీతిఁ
గలఁగుచు రఘువీర ! - కావుమీ ! యనుచు
నేరీతి మెలఁగునే - నేమి సేయుదును ?
మారాముఁ జూడక - మనసెట్లువచ్చు
తన పురాకృత దురి - తము లిట్టులెంత
పనిచేసెనని మహీ - పతి కైకఁజూచి
" పాపాత్మురాల ! యీ - ప్రాణముల్ మీన
నోపవు నిలువ నిం - కొక మాటవినుము 4500
కాలేనిచోట నై - ధవ్యంబు పూని
యేలుచుండు మయోధ్య - యేకచిత్తమున"
అనివల్కి తలవాంచి - యశ్రులురాల
జననాయకుఁడు మృత - స్నాతునీతి
వచ్చుచు పురమున - ల్వంకలుఁ జూడ
నెచ్చటఁ జూచిన - నెవ్వారులేక
పాడరి యున్నట్టి - భవనముల్ మూసి
పూడనైచిన ద్వార - ములతోడిగుళ్లు
కట్టినయట్టి యం - గళ్లు మిన్నేల
ముట్టిన రోదనం - బులుచూచి వినుచు 4510
జనుల సందడిలేక - జరడులు బాలు
లును వ్రీతులు నింతు - లును గోచరింపఁ
గనుఁగొని రాజమా - ర్గంబునవచ్చి
జనకజరామ ల - క్ష్మణులు లేనట్టి
నగరు ప్రవేశించి - నరపతి యార్తిఁ

బొగులుచుఁ గెలనియూ - ప్పుల మోముచూచి
"తనకు నెచ్చోటఁ జి - త్తమునకుఁ దాల్మి
జనియింప దైనఁ గొ - సల్య మందిరము
చేరుపుఁ"డన విని - క్షితిపతినట్ల
ద్వారపాలకులు సాం - త్వనముతోఁ దెచ్చి 4520
అయింతి నగర శో - భ్యా ప్రదేశమున
నాయెడ ననిచిన - యమ్మహీ విభుఁడు
చిత్తంబులోఁ దాల్మిఁ - జెందక చేతి
విత్తంబు గోల్పోవు - విధమున సుతులు
జానకియును లేక - చంద్రతారకలు
తోనఁబాయు నభంబు - తోసరి వచ్చు
నామందిరంబులో - నందఱుఁజూడ
"రామా" యనియెలుంగు - రాయంగనేడ్చి
ఏపుణ్యులో రాము - నింకొక్కనాఁటి
కీపుర నీథిలో - నే తేరఁజూచు 4530
తపములుసేయ ను - త్తము లట్టివారి
యపరిమిత శ్రీల - నఖిల భోగములఁ
గలకాలమును మనఁ - గలవాఁడుగాక
కలఁగునేయట్టి భా - గ్యం బన్యులకును"
అని పలవింపుచు - నర్ధ రాత్రమున
జననాయకుండు కౌ - సల్యతోఁ బలికె
"రామునివిడువ నే - రక వెనువెంట
రామ! నాదృష్టి దూ - రంబుగాఁ జనియె
కన్నుల నేమియుఁ - గనరాదు చెంత
నున్న నిన్ననుఁగాన - నూరటచేసి 4540

నీదు కరంబునా - నెమ్మేన నుంచి
సేదదీఱ్పు మటన్న - జీవి తేశ్వరునిఁ
గ్రక్కునఁజేరి యా - కౌసల్య యతని
చెక్కులు నురమునుఁ - జేతుల నివిరి
రామునిమోఁది వి - రాళిఁ జింతిల్లు
నామహారాజుఁ బా - యక యిట్టులనియె

—: కౌసల్య విలపించుట :—

" కుపస మూడ్చిన త్రాఁచు - కొదమయో యనఁగ
కపటంబు పేరిటి - గరళంబుఁదాల్చి
గై కేయి యున్నట్టి - గతి ప్రాణ నాథ!
నాకుఁజూచిన నెమ్మ - నము భీతినొందె 4550
వరమడిగిన నేమి - వనములకేల
తరమించె నురిక - నా తనయుపై నలిగి
తనుఁ గొల్చియుండఁడో - తా మోముచూడ
ననిన యుండఁడో నాగ్ని - హంబులోనైన
తననేరుచెప్పి చెం - తలవారి నడుగు
కొనియైన మెలఁగఁడో - కొన్నాళ్లు పురిని
పర్వకాలముల వెం - బడి సోమయాజి
పర్వి పురోడాశ - భాగంబుఁదెచ్చి
యసురల పాల్సేయు - నట్టి చందమున
పోసఁగునే రామునిఁ - బొమ్మనిత్రోయ? 4560
కొడుకులు తనపెద్ద - కోడలునిట్లు
నిడుములం బడుదురే - యో జవ్వననముల
నెన్నడు వత్తురో - యిచటికి నుఱుల

బున్నమచేల నం - బుధి యుబ్బుకరణి
వారలంగని యెల్ల - వాహు నానంద
వారిధిఁదేలి చె - ల్వము గాంతురొక్కొ ?
ఉప్పరిగల యందు - నుత్పలగంధు
లెప్పుడీ పురవీథి - నెడమీక కూడి
సీతా సమేతుఁడై - శ్రీరామచంద్రు
డేతేర కవదొన - లిరువంకఁదాల్చి 4570
శృంగంబులను మహా - శిఖరిఁ గన్పట్టు
సింగారమునఁ జేతి - సింగాణు లమర
వెనుక లక్ష్మణుఁడు రా - విఱులును లాజ
లును కరంబులను జ - ల్లుచుఁ జూతురొక్కొ ?
నయశాస్త్ర విదుల యం - దటి లోనఁ బెద్ద
వయసు నిల్కడను దే - వతలతోనుద్ది
యిట్టి రాఘవుఁడు మూఁ - డేండ్ల పాయంపుఁ
బట్టికై వడి కనుఁ - బండువుఁగాఁగ
నాచెంత నుండు చం - దంబునే మఱులఁ
జూచి యింకొకనాఁడు - సుఖముందు నొక్కొ ? 4580
తల్లులఁ గొడుకులఁ - దానెడల్ చేసి
తొల్లి యెవ్వరికింత - దొసఁగుచేసితినొ ?
లేఁగఁగానక కోల్పు - లికిఁ జిక్కినావు
తోఁగూర్చెఁ గైకేయి - తోఁగూడి యజుఁడు
అతిశయ గ్రీష్మంబు - లందు భాస్కరుఁడు
కతకత నిలయెల్లఁ - గ్రాఁగించురీతి
యీపుత్ర శోకాగ్ని - యెంతయు మదికిఁ

దాపంబు నొందించెఁ – దరియింపఁ గలరె ! ”
అనిచాల నాపన్న – యైన కౌసల్యఁ
గని యాసుమిత్ర చెం – గట నిట్టులనియెఁ 4590

—: కౌసల్యను సుమిత్ర యూరడించుట :—

“ అక్క ! లోకస్తుతుం – డైన రాఘవుని
చక్కం దనంబును – సద్గుణంబులును
నెఱిఁగి యుండిన పతి – కింత శోకంబు
మతియుఁ గల్పింప నీ – మాటలాడుదురె ?
కొడుకు లందఱు నీదు – కొడుకులుగారె
అడల నేఁటికి యొక్కఁ – డని పలుమాఱు
తనతండ్రి యానతిఁ – దాల్చి రాఘవుఁడు
తనకుధర్మము మఁది – దలఁచి జానకియు
యిహపరంబులకు మే – లెంచి లక్ష్మణుఁడు
విహిత వైఖరి నట – వికి నేఁగినారు 4600
వారికినై చింత – వలదు నీకింత
యూరడింపుము రాజు – నుపతాపమణఁచి
జగతిపైఁ గీర్తిధ్వ – జంబు శోభిల్లఁ
బొగడికల్ గను నీదు – పుత్రుని మీఁదఁ
గాఁకవుట్టఁగనెండ – గాయునే తరణి ?
వీఁకునే బిట్టుగా – సుడిసి వాయువులు
ఏమి సేయఁగవచ్చు – నెవ్వరికైన
రాముని భుజపరా – క్రమ మెన్నఁదగితి
అట్టి నీదు కొమారుఁ – డన్నిదిక్కులనుఁ
గట్టిగా సేమంబు – గైకొన గలఁడు 4610

చందమామ యొసంగు - చల్లందనంబు
కందనీయదు పాద - కమలంబు లవని
వనిత! తిమిధ్వజా - హ్వయునిశౌచమని
తనయుని వైబయం - త పురంబులోన
తునుచుదివ్యాస్త్రములన్ - తోయజాసనుఁడు
మనరామునకునిచ్చె - మజియందుమీఁద
యాలక్ష్మణుఁడువెంట - నడుదేర రాము
నాలంబులో నింద్రుఁ - డైన మారొక్కనునె!
ఈతండ్రికడ మన - యింటిలోనున్న
రీతిగా వనులఁజ - రించి రాఁగలఁడు 4620
రామునిచేతి శ - రంబు గగ్గొనిన
సామాన్యమే నిల్వ - శత్రురాజులకు?
రామునియాజ్ఞ మీ - ఱఁగ నెవ్వఁడోపు
సామాన్యుఁడె యమాను - షపరాక్రముండు
ఇనునికినినుఁడు వ - హ్నికి వహ్ని భాను
తనయునకును భాను - తనయుండు ఋమకు
ఋమ కీర్తికినీర్తి - శాశ్వతంబైవ
తములకుఁ దాదైవ - తము శ్రీకిశ్రీయు
నైన నీతనయుఁడి - య్యవనియు లక్ష్మి
జానకియునుఁ గొల్వ - సత్వరంబుగను 4630
పట్టాభిషిక్తుఁడై - భర్మలాలాట
పట్టంబుతో మన - పట్టణవీథి
తరుణు లారతులెత్తఁ - దారాఁగఁజూచు
పరమకల్యాణ లా - భము లొందఁగలవు

లక్ష్మీసమాన యి - లాసుత గూడి
లక్ష్మణుండు భుజావ - లగ్నకోదండ
యుగళుఁడై ముందర - నుండు రామునకు
జగతి నసాధ్య మె - చ్చట గల్గనేర్చు?
వనవాసమిడోర్చి - వచ్చి నీచరణ
వనజయుగ్మమునకు - వనితతోఁగూడి 4640
మ్రొక్కి శ్రీరాముని - ముచ్చటదీరఁ
గ్రక్కున నానంద - కలితబాష్పములు
కన్నులంగురియంగఁ - గౌఁగిటంజేర్చు
నిన్నుఁగన్గొనువేడ్క - నేఁగాంచుదాన
యిదెవచ్చె మనరాముఁ - డేలశోకంబు
పదలవమ్మా!" యని - వాకొనుచుండ
శరదావసరమున - జలములల్పముగ
ధరియించునట్టి కా - దంబినిం బోలి
యాసుమిత్ర వచించు - నట్టిమాటలను
కౌసల్య యూరట - గాంచెనెమ్మదిని. 4650

—: రాముఁడు తనవెంటవచ్చు పౌరులనూరడించుట :—

ఆవేళ రఘురాముఁ - డఖిలజనంబు
సేవింప దా వన - సీమకుం జనుచు
నందఱిఁజూచి ప్ర - యంబున పుత్రు
లందలివాత్సల - మమరనిట్లనియె.
"మీరేల? విపినభూ - మికి నాదువెంట
దూరమేతేర వ - త్తురె యిండ్లువిడిచి

భరతుండు వయసున - బాలుఁడైనఁగాక
పరమవిజ్ఞానసం - పన్నుండు ప్రభుఁడు
మంచివాఁడు వివేకి - మాన్యుఁడు శాస్త్ర
మించినవాఁడు న - మ్మిన వారి నెఱుఁగు
ప్రజలఁబ్రోవనెఱుంగు - పౌరుషశాలి
నిజవరి గుణము ల - న్నియుఁ గలవాఁడు
నాకుఁదమ్ముఁడు గాన - నామాఱుగాఁగ
మీకు నాయనమాట - మేకొని కోలిచి
మనుట ధర్మముగాన - మనకెల్లనతఁడె
పనిగొని రక్షింపఁ - బాల్పడినాఁడు
మాతండ్రియతనికి - మహియిచ్చె భరతు
చేతిలోవార మీ - చెప్పినమాట
మీఱుచేయుటయె నా - మెచ్చు నాకొఱకు
మారాజు భరతుఁడు - మనసులయందు
కడలేనిచింతలఁ - గరఁగకయుండ
కడుఁజేరి రేవగల్ - గాఁ గాచియుండి
మెలఁగుఁడీ " యఁన భూ - మీజనంబెల్ల
తొలఁగక రాముని - తో నిట్టులనియె.
" ఏమేలయెడవాతు ? - మీనవంశ ! మిమ్ము
భూమీశుఁడెక్కడఁ - బోయినానేమి ?
భరతుఁడేటికి మాకు - పట్టణంబేల ?
దొరవీవెకాకయం - దునకెవ్వరైన"
అనునందులోవృద్ధు - లైన బ్రాహ్మణులు
వెనుకొని రాముండు - విననిట్టులనిరి.

"రథమునఁగట్టు తు - రంగంబులార!
పృథువేగమున మీర - లేల పోయెదరు?
మనరాజునకు ధరా - మరులకు నెల్ల
జనులకు హితముఁగాఁ - జనక కానలకు
రామునిఁగొని తెండు - రథముమఱల్చి
మామీఁదికృప" నన్న - మాటలాలించి
యున్న తాసనముల - నుండి పెద్దలనుఁ
గన్న లేవకయున్నఁ - గారాదు గాన
తనతేరుడిగ్గి చెం - తకు వారువచ్చు
దనుకఁగాల్నడ రఘూ - త్తముఁడొయ్య నరుగ 4690
వారు కూడఁగవచ్చి - "వచ్చెదమేము
శ్రీరామ! మీవెంటఁ - జేరి కానలకు
మాయగ్నిహోత్రసా - మగ్రితోఁ వాజి
పేయశితచ్ఛత్ర - బృందంబు కడల
శారదసమయ హం - సంబులలీలఁ
దేర మీరానిండ - దిరుగంగవలయు
వేదసుంత్రములంటి - వెన్నాడుబుద్ధి
మీదు కెంబడి రాఁగ - మెయికొల్పెమాకు
తమకు సర్వార్థసా - ధనమైన వేద
మమరియున్నది కూడి - యంతరంగముల 4700
మాయింటివేలుపుల్ - మఱవకయిండ్లు
వాయకయుందురే - పట్టులనైన
మముఁదోడుకొని పొమ్ము! - మా మాటనీకు
నమరకయున్ననీ - యరదంబుఁద్రిప్పి
మఱలి యయోధ్యకు - మావెంటరమ్ము

సరిచూచుకొను మెద్ది - సరణియో నీకు
కాదనిమామాట - కడఁద్రోచితేని
వేదశాస్త్రంబుల - విప్రులనింక
నాదరించి ప్రయోజ - నాంతరంబులను
మేదినీజనములే - మిటికిఁగైకొనరు 4710
యిది ధర్మమనిమది - నెఱుఁగవే ? ధర్మ
పదవికెల్లనుమేలు - బంతినీనడక
నిజముగా షట్కర్మ - నిరతులమేము
యజనయాజనల స - మర్థుల మగుట
తపములుసేసి యెం - తయు నిండఁబండి
జపములఁగృశియించి - శాంతివహించి
యుపవాసములఁజిక్కి - యూర్ధ్వరేతములఁ
దపియించి యజుని వ్రాఁ - తలు మించబ్రతికి
యున్నవారముగాని - యున్నవారనుచు
నెన్నకు మిట్టియే - మిందఱుఁగూడి 4720
తెల్లఁగా నరసి యెం - తేజడల్ గట్టి
పల్లచాయలఁబొగల్ - వట్టిభస్మముల
ధూసరితంబులై - ధూళిపై బొదివి
డాసి వాహినులనీ - టనుఁదోఁగితోఁగి
పోరాని పుణ్యంపు - పుట్టలోయనఁగ
మీఱుమాశిరములు - మేదినిసోఁక
నీపాదములచెంత - నిలిపి సాగిల్లి
యోపుణ్యనిధి ! మ్రొక్కు - చున్నాము నీకు
నినుఁబాసియున్న మా - నియమంబులేల
కొనసాగు ము నెన్ను - కొనలేల నేఁడు 4730

స్థావరజంగమా - త్మకమైనధరణి
దేవ! నీరాకయు - ర్థించె మాసరణి
సంచారపటుశక్తి - చాలమి వనులు
సంచలింపుచును ప్ర - చండవాయువుల
మొరయుచున్నవి వృక్ష - ములు పాయలేక
మొఱవెట్టుగతిఁజూడు - మో రఘుప్రవర!
జగతి నాహారసం - చారములు మాని
ఖగములు మీదురా - క యపేక్షచేసి
కలకలస్వనములఁ - గలగుండువడుచుఁ
గలఁగెడుఁగనవయ్య - కాకుస్థతిలక!" 4740
అని తన్నుమఱలింప - నర్థించి చాల
వినయనూక్తులువల్క - విప్రులంగూడి
అడ్డిసేయక రాము - నరికట్టఁదలఁచి
అడ్డంబువచ్చెనో - యనఁదరుల్ నిండి
సరణిఁదోచిన తమ - సా నదిచేర
నసుగ సుమంత్రుఁడా - హయములవిడిచి
నీరార్చి కెలని ది - న్నెలఁబచ్చనైన
పూరిమేపుచుఁ జరిం - పుచు నుండెనంత.

—: రాముఁడు తమసానదియొడ్డున విశ్రమించుట :—

రామచంద్రుండు పు - రాణపూరుషుఁడు
సౌమిత్రిఁజూచి ప్ర - సన్నుఁడై పలికె. 4750
"వనవాసమున కాది - వాసరంబిట్టి
దినముమొదల్గొఁగ - తిర్యగాదులనుఁ

గలసిచరించుట - గాని సౌఖ్యములు
నిలయంబులును మది - నిలుపులమూని
చరియింతమిపుడు వి - చారంబుతోడ
నరపతిదేవులం - దరు పట్టణమున
మనలఁదలంపుచు - మఱుగుచుండుదురు
మనరాజు ఖేదంబు - మాన్పనోపుదురు
భరత శత్రుఘ్నులా - పట్టునఁగాన
పరితోషమొందెడి - భావంబులోన 4760
తల్లితండ్రులకు ఖే - దంబు లేదచట
నుల్లాసమొందింప - నోపుదువిచట
సీతతోఁగూడి వ - చ్చిన నాకునీవు
నీతోడుగలుగ న - న్నిటనుమేలయ్యె
నేటికీ యేటిపా - నీయంబె తక్క
నేటికి నితరంబు - నితవుగా"దనుచు
నాసుమంత్రునిఁజూచి - "యశ్వముల్ లెస్స
మీసెనే కసవులా - మిక" నంచుఁబలుక
ఆతఁడుమేసిన యట్టి - హయములఁగట్టి
యతి నీవు సమయక్ర - త్యంబులుదీర్చి 4770
చల్లనౌ నొక్కర - సాలంబు చెంత
పల్లవంబులుదెచ్చి - పఱిపుగానునుప
లక్ష్మణసీతాను - లాపముల్ రాజ్య
లక్ష్మితోఁబాయు తె - ల్పాటు వాఁపి
అందుమువ్వురును శ - యానులైనిదురఁ
జెందుచోట సుమంత్రు - జేరి లక్ష్మణుఁడు

రామునిసుగుణకీ – ర్తనములు నడవి
భూమిజతో శయిం – పుటలుఁ బేర్కొ–నుచు
నున్నచోఁ దా నరు – ణోదయంబునకుఁ
గన్నులు విచ్చి మే – ల్కొ–ంచిరాఘవుఁడు 4780
తన చుట్టునిదురించు – ధారుణీజనులఁ
గనుగొని లక్ష్మణుఁ – గని యిట్టులనియె
"ధారుల కెటువంటి – బాళిచూచితివె ?
వీరిండ్లనింతుల – విడిచియున్నారు
ఆహారములు మాని – యలసి యిందఱును
దేహముల్ మఱచి ని – ద్రింపుచున్నపుడె
కడకుఁబోవుదము మే – ల్కొ–నిరేని మనల
నడవికిం బోనీయ – రడ్డగింపుదురు
విడుతురుప్రాణముల్ – విడువ సుమనల
నెడవాసిఋణమైన – నిట్టట్టుఁజనకు 4790
వీరును మనవెంట – విపినభూములను
శారాకు దిని యేల – గాసిచేనలఁగ
తొలఁగుటొప్పగు"నన్నఁ – దొలఁగుటేమంచి
తలఁపని తా నర – దంబుఁదెమ్మనిన
నాసుమంత్రుఁడు రథం – బటు తెచ్చి యునుప
నాసీతతోడ వా – రల్లనయెక్కి
తమసాస్రవంతిని – దాఁటి యాతేరు
తమ రయోధ్యకుఁ బోవు – తలఁపు పుట్టింప
రథముగ్రమ్మర నుత్త – రముగ రానిచ్చి
పృథుమతి నాజాడ – పేరేటఁగూర్చి 4800

యావల నీటిలో - నరదంబుతూర్పు
వోవఁగానిచ్చియు - ప్పుడు దక్షిణముగ
గట్టెక్కి చట్టుపై - గదలించిరాల
మిట్టల నడపించి - మెల్లనేచుట్టె
తెరువు గూడుక తము - తేరు కాంతార
సరణినిఁ బోనిచ్చు - సమయంబునందు,

—: పౌరులు రామునింగానక యయోధ్యకు మఱలిపోవుట :—

నిదురింపు చున్నట్టి - నిఖిల జనంబు
నదరిపాటున లేచి - యరదంబు లేక
రామలక్ష్మణుల ధ - రాతనూజాత
నేమేరఁ గానక - యిచ్చలం గలఁగి 4810
యీనిద్ర యక్కటా ! - యిటునేసె మనల
తాను దనులఁబాయఁ - దగునె రాఘవుఁడు?
తనయుల వంటి యిం - దఱఁ బాసిపోవ
తనకెట్లుచెల్లు నీ - తా సహాయునకు
నేల రామునిఁబాసి - యింకఁ బ్రాణములు
చాలు మేనులతోడి - సంసర్గ సుఖము
పాటింపుదుము మహా - ప్రస్థాన మైన
యేటిపెల్లువఁబడి - -యేనిఁ బోవుదము
కనుకని యొ త్తము - కారుచిచ్చైన
కనకట్టులోర్తుమా ! - కాకుస్థుఁడనుచు 4820
రాముఁబాసి యీ - రక యిండ్లుచేర
నేమందు రచ్చోటి - యెల్లరు మనల
శ్రీరాముఁగూడి వ - చ్చిన వారమకట !

యేరీతిఁ బోవుద - మిటువాసి యతని
యేమి సేయుదమని - యెల్లధనంబు
నేమరి కొల్పోవు - నెన్నిక వాఁడు
నటునిటుఁ బరికించి - యురదంబుపోవు
పటుతర మార్గంబు - భావించిచూచి
మనగంటి మీఁజాడ - మనయయోధ్యకునుఁ
జనియె రాఘవుఁడునుఁ - జనియెఁ గానోపు 4830
వలదు ఖేదంబని - వచ్చినజాడఁ
దొలఁగక యందఱుఁ - దోడ్తోనె కదలి
సాకేత నగరికిఁ - జని రాఘవుండు
లేకయుండుటకు జా - లివహించి యచట
నెమ్మియు నాహార - నిద్రలుమాని
యుమ్మలికింపుచు - నుండి రందఱును.
పాములు లేనిచోఁ - బక్షిపుంగవుఁడు
కామించి చేరని - కాసార మనఁగ
హరిణాంకు నెడబాయు - నాకాశవీథి
సరణి నంబువులేని - జలధి చందమున 4840
రామునిఁబాసి గౌ - రవ మెల్లఁదొలఁగి
శ్రీమించదయ్యె నీ - క్ష్వింప నప్పురము

—: రామునిఁగూర్చి పౌరస్త్రీలు దుఃఖించుట :—

యితరులుఁ దమ వాఁడ - నింద్లు భోగములు
హితమని తమమది - నెంచ రెవ్వరును
జీవనంబుల మీఁద - స్థితులందు తమదు
జీవధనంబుపై - చింతలుమాని

యందఱును విరక్తు - లైపణ్యవీథు
లెందుఁ బాయకయుండ - నెల్లవారికిని
చెడిపోయిన ధనంబు - చేతికిచ్చినను
పొడమక ప్రమదంబు - పురుషులయందు
పుత్రులయందును - పౌలఁతులయందు
శత్రుభావముఁ గ ని - చ్చలుఁ గనుఁగొనుచు
శ్రీరాము నెడబాసి - చేరు వల్లభుల
నాఁదులందఱును చెం - తలఁ జేరనీక
యేల వచ్చితిరి మీ - కీపట్టణమున
నేలాభ మాసించి - యే తేర వలసె?
రామానుజీవి ధ - ర్మ స్వరూపుండు
సౌమిత్రి యొక్కఁడే - సత్పురుషుండు
మీ కేల యట్టి య - మేయ భాగ్యంబు
చేకూడు గృహవధూ - జీవనాశులకు!
శ్రీరాము పదపద్మ - చిహ్నాంకితంబు
లై రాజిలంగ మ - హానదీ వనులు
యింత పుణ్యము సేయు - నే యవియెల్ల
సంతతం బతని బూ - జలు సేయకున్నె
కమనీయ గంధోద - కముల సంపుల్ల
సుమములఁ దమతమ - నామ్నులుగాన
వరకందర ఝరీ ని - వాసంబులైన
గిరు లమ్మహాత్ముండు - క్రీడించు కతన
నవియూర? యెంత ధ - న్యములయ్యెఁ గొదవ
లవమానములు గల్గ - వతఁడున్నయెడల

రాముని పదసమా - శ్రయమె యెల్లరకు
నేమంబుగాన భ - జింతము లోయి
యేము సీతను మీర - లెల్ల రాఘవుని
కామించి కొలుపక - గతివేఱె గలదె ?
అన్యాయపద మయో - ధ్యా పట్టణంబు
సన్యసింపకఁ జూడఁ - జనునె యెవ్వరికి ?
తరమె క్రొ కేయి య - ధర్మ రాజ్యమున
పురమని నమ్మికా - పురములు సేయ
తన ప్రబుకాశించి - తనుఁ బెండ్లియాడు
పెనిమిటి పుత్రుని - పేరు వెంబూడి 4880
కలుషంబులకు నొడి - గట్టినక్రొ క
పొలియింప కెవ్వరిఁ - బోనిచ్చునింక ?
కూలికాండ్లను బోలి - కొలిచెద మనిన
జాలియింతియె కాక - సౌఖ్య మెక్కడిది ?
పుర మనాయకమయి - పోఁదరివచ్చె
ధరణీశ్వరుఁడు రామఁ - దానెడవాసి
వొలియుటసిద్ధ మ - ప్పుడు పోవరాదు
తొలఁగి పోవుదము మీ - రదు తలంచి యిపుడ
నుండుకంటె విషప్ర - యోగంబె మేలు
పొండెఱుఁగని దేశ - ములకైన వెడలి 4890
చంపుడు గొఱియల - చందాన నిట్టి
కొంపలలో తాము - గూలియుండెదము
కారుణ్యశరధి య - క్కల్మ షాత్మకుఁడు
సారస పత్రవి - శాలలోచనుఁడు
దయగల తండ్రి స - త్య పరాక్రముండు

జయశాలి నీతిశా - స్త్రవిశారదుండు
పురుష శార్దూలుండు - పుణ్యుండు మత్త
కరిరాజ గంభీర - గమనుఁడు దుర్జ్ఞముఁడు
అట్టిరాముఁడు వను - లందుఁ జరింప
నిట్టి మీవంటి వా - రిండ్లు చేరుదురె?'' 4900
అని పురస్త్రీలు నా - యకులతో మృత్యు
పునుఁబోలు కైక చే - పులకు శోకింప
నంతట భానుఁడ - స్తాద్రికిఁజేరె
నెంతయు మహినెల్ల - నిరులల్లు కొనియె
అధ్వయనాగ్నిహో - త్రాదులు లేక
విధ్వస్త కర్మ్ములు - వీడుకోలొంది
యుదక శూన్యంబైన - యుదధియుం బోలి
యొదవు నిశ్శబ్దత - నుండె పట్టణము

—: వేదశ్రుతి గోమతులను నకులను రాముఁడు దాఁటుట :—

ఆరీతి పౌరుల - నందెల్ల డించి
తేరుదోలించి మం - త్రియుఁ దాముఁ నేగి 4910
మిగుల దూరముపోయి - మిహిరోదయమునఁ
తగునెడ కాల్యకృ - త్యంబులఁ దీర్చి
దమసీమ పొలిమేర - దాఁటి కట్టెదుల
నమరపంటలుఁ బండి - నట్టి గ్రామముల
బడలికల్ దీఱఁ జూ - పట్టఁ గన్గొనుచు
నెడనెడఁ బల్లెల - నెల్ల వారలును
''కామాతురుఁడు రాజు - కైకకు లొంగి
రామునివంటి గా - రావుఁ బుత్రకుని

యేమని పొమ్మని - యెను పాపజాతి
గామిడికై క యే - గతివరం బడిగెఁ! 4920
అట్టి దుర్మార్గురా - లకట! యీసీత
నిట్టి భాములఁ బెట్టి - నేమనవచ్చు"
అనిపల్క వినుచు వా - రవ్వల చనఁగ
ననఘు వేదశ్రుతి - యను నొక్క యేఱు
దాఁటి దక్షిణముగాఁ - దమరు పోవుచును
మాటికి నావుల - మందలున్నట్టి
గోమతినది గనుం - గొని యదిమీఱి
యామొగదల స్యంది - కాపగఁగడచి
మనువు మున్నిచ్చ్వాకు - మనుజేశ్వరునకుఁ
దనసీమలోఁ బంచి - తానిచ్చినట్టి 4930
యారాజ్యమిదియని - యవనిజతోడ
నారాఘవుఁడు దెల్పి - యవ్వలచనఁగ
నెంతదవ్విక మన - మేఁగు కాఱడవి
యింతకన్నను దూర - మేల పోయెదరు?
మనవారి నింకొక్క - మఱిచూడనాకు
మనసయ్యె వురికేఁగి - మఱలుద మిటకు
దిగులయ్యె "ననిన ధా - త్రీతనూజాత
మొగముచూడఁ బ్రధాన - ముగ నశ్రులొలుక
నావల నరుగుచో - "నవనిజ ముగ్ధ
యేవగ పదునాలు - గేండ్లు చరించు 4940
నోయి సుమంత్ర! యిం - కొకనాఁడు మఱలి
పోయి యీసరయువు - పొలముల యందు
వేడుకతో డేగ - వెంటూడి చెలులఁ

గూడి మా దశరథు - కొలువునకేగి
డాసి చిక్కములు పి - ట్టలనెల్లఁగాన్క-
చేసి కౌసల్యకుఁ - జేరి మ్రొక్కుదునొ ?
యీడేరు నొక్కొమా - కివ్వన వాస
మేడ యయోధ్యమా - కీక చూడగలదె ?
యీమాట వెంటాడ - నెంచితి నంచు
నీమది లోపల - నిలుపకు మెందు 4950
విలుకాండ్రకును గురుల్ - వేయుట దేహ
మలయించుటయు శ్రమం - బణఁచుట ముసలి
రాజులు వేఁడిన - శ్రాద్ధార్హ మాంస
రాజిఁదెచ్చుటయుఁ గ - ర్తవ్యముల్ గాన
మనసున దోఁచిన - మాటవాకొంటి "
ననిపల్కి - రఘువీరుఁ - డామోలనున్న
నుత్తర కురుకోస - లోత్కలభూము
లత్తరి చూచుచు - నదిదాఁటి నిలిచి
గతి నయోధ్యా భిము - ఖంబుగా మఱలి
యతిభక్తిఁ గేలెత్తి - యంజలిచేసి 4960

—: రాముఁడు గంగాతీరముఁ జేరుట :—

"ఓపురరాజంబ ! - యొక్కొక్క-యెడల
నేపుణ్య దేవత - లెవుడు నీయందు
నున్నవారలొ వారి - కొక నమస్కార
మెన్నిక మారాజు - ఋణము దీర్చుటయు
మఱలివచ్చి భజింతు - మఱువకవారి

నరలోక నాకు స - హాయు లౌటకును''
అనిజలజలతెప్ప - లందు బాష్పములు
చినుకంగఁ గన్నుల - చెంగావిగ్రమ్మ
పొడవుగా వలపలి - భుజమె త్తి యెలుఁగు
కడురాయ గద్గద - కంఠుఁడై యచటి 4970
జనుల నుద్దేశించి - ''చాల నామీఁద
కనికరింపుచు వెను - కటి దినంబులకు
కలసియుంటిమి బహు - కాలమిమ్మీఁద
తొలఁగిపోవలసె నా - దురదృష్టమునను
దయమఱువకుఁ''డను - ధరణీశతనయుఁ
బ్రియవచనంబుల - ప్రేమతోవినుచు
నచ్చోటిజనులెల్ల - నలమఱుగంగ
వచ్చెనస్తాద్రికి - వనజబాంధవుఁడు.
చీకటిమఱుగున - సీతావరుండు
వేఁక మాస్యందన - వేగంబుతోడ 4980
జనపదంబులుగొన్ని - సరణిగన్గొనుచు
చనిచని యెదుట లో - చనపర్వ్యలీల
కాంచనదళరత్న - కందళ కర్ణి
కాంచిత కమలవ - నాభిశోభితము
మకరంద రసలోల - మదచంచరీక
నికర గాయనగాన - నిబిడీకృతంబు
శౌనకాదిమ మహా - సంయమిశ్రేష్ఠ
మానితాశ్రమలస - మానకూలంబు
మానితసురత సం - భ్రమ రణ దివిజ
మినేఖణా మణీ - మేఖలారవము 4990

కలితలతా డోలి – కాలోల మౌని
కులకన్యకా తులా – కోటిస్వనంబు
పనస రసాల రం – భానారికేళ
తినిశక్రముకవనో – త్కీర్ణరోదంబు
వారికేళీలోల – వైమానికాభి
సారికా వీక్షోమృ – షా మీనబలము
యాజన హోమధూ – మాకాండ జలద
రాజికాచ్ఛన్నత – రంగ మూలికము
కారండవ మరాళి – కా ప్లవీభూత
గౌరసారస పరా – గ ప్రపంచంబు 5100
నగుచు తుమ్మెద – దాటులలకలు గాఁగ
మొగుడు దమ్మలు చన్ను – మొలకలుగాఁగ
కలితకటీర చ – క్రము పులినముగ
వలనొప్ప విరి – దమ్మి వదనంబుగాఁగ
కెందమ్మిదోయి యం – భ్రియుగంబు గాఁగ
పొందుబేడసలు చూ – పుల గొనుగాఁగ
సరళవళీ విలా – సము తరంగలుగ
నెరసిన నాచు పె – న్నెతి గుంపుగాఁగ
మీఁగాళ్లు మేటితా – మేటి పిల్లలుఁగ
తీగలే నగవులు – తేలు నుద్వులుగ 5010
కామినియునుఁ బోలు – గంగానదీల
లామంబు చూచియా – లక్ష్మణాగ్రజుఁడు
చేరి చేతులుమోడ్చి – శృంగిబేరంబు
చేరువాఁడగుచు ద – క్షిణముగా నరిగి
"యిచ్చోటనున్నది – యింగుదుశాఖ

వొచ్చంబు లేకనేఁ – డుంద మీఁడ ''
అన లక్ష్మణ సుమంత్రు – లట్ల కాకనుఁడు
చన యమ్మహీరుహ – స్థలిఁ దేరుడిగ్గి
చెంత దేజీలఁ బ – చ్చిక మేయవిడిచి
వింతవారలు లేని – విజన దేశమున 5020
వసియించుతరి రఘు – వర్యుని కాక
వెసఁదన వారిచే – విని సంతసించి
తనసీమ గావునఁ – దగిన సన్మాన
మొనరింప గుహుఁడను – నొకబోయతోఁడు
తనహారు ముదుసళ్లు – తనుచుట్టుఁ గొలువ
పనిపూని బహువన్య – ఫలములఁ గొనుచుఁ
గానుక చేసి ల – క్ష్మణుఁ గూడియున్న
జానకీజాని, న – చ్చటఁ బొడగాంచి
అతిథివై తివి యోఁగృ – తార్థుండనైతి
హితమెద్ది నాకాన – తిచ్చి కైకొనుఁడు 5030
అనిస్వాదు జలములు – నన్నంబు భక్ష్య
వనఫలాదు లొసంగి – వారియ్యకొనిన
''ఇనవంశ ! ఆది గ – ర్భేశ్వరుఁడైన
నినువంటి యతిపుణ్యు – నికి నింతచింత
అకట ! రావచ్చునే ? – యడిగెఁబోకైక
ఒకమాట కాదన – కుర్వీశ్వరుండు
వరమిత్తునని పంప – వచ్చునే మిమ్ము
వరికింప ననువంటి – బంటు గల్గియును
నేలయింత విచార – మే నాయయోధ్య
యేలింతునో ? నిన్ను – నిటుగాదటన్న 5040

నందుకు బదులుగా - నధిప! నాపురము
నందు పట్టము గట్టి - యుస్మదాదులము
కొలుతుమో? మరి - వేఱె కోరిక నీకుఁ
గలిగియున్నదియొ? యొ - క్కటి పేరుకొనుము
చేకూర్తుమీకు నా - చేతనుంగాని
యేకార్య మొకటున్న - దే" యనిపల్క
ఆదరంబున గుహు - నక్కునఁజేర్చి
మోదంబుతో రఘు - ముఖ్యుఁడిట్లనియె
"నీవు నీవాడను - నెమ్మదిందూడి
యేవలనఁ గొఱంత - యింతయు లేక 5050
సుఖమున్నదియెచాలుఁ - జూచితిమిట్టి
సఖు నిన్నుఁ గనుటలే - చాలును మాకు
అసలన్నియు మాని - యడవులఁదిరుగ
నాసించు మాకు న - న్యప్రతిగ్రహము
గారాదు నీయీవి - కైకొంటిమేము
పోరానియట్టి యా - ప్తుఁడ వైన కతన
మాకునై యిన్నియు - మఱలంగనీవు
కైకొమ్ము నగరివి - గాఁగ తేజీలు
మేపింపు" మన నట్ల - మేలొని గుహుఁడు
జోపానచేసి న - చ్చోఁ దురంగముల 5060
బహుమానమిది మాకు - భక్తిఁ దెమ్మనుచు
గుహుఁడొసంగఁగ నార - కోకలుదాల్చి
సౌమిత్రి దెచ్చిన - జన్నవీవారి
రామచంద్రుఁడు గ్రోలి - రాత్రి యచ్చోట
సామాన్యమగు తృణ - శయ్యాతలమున

రామామణియుఁ దాను – రామచంద్రుండు
నిదురింప గుహుఁడు మం – త్రియుఁ దనచెంతఁ
గదిసి రాఘవగుణ – కథనముల్ సేయు
సౌమిత్రి విలు నారి – సారించికెలన
నేమఱ కొక్కింత – యెడ నిద్రలేక 5070
కాచి వారలుఁ దానుఁ – గనుకల్గియున్న
నాచోట గుహుఁడు రా – మానుజుఁ బలికె

—: గుహుఁడు లక్ష్మణునితో సంభాషించుట :—

"శయ్యనీకొకటి ల – క్ష్మణ! యేర్పఱిచి
యియ్యడ నున్నది – యిందునిద్రింపు
మదన సుఖోచితం – బైన నీమేను
నిదుర లేదేని యె ం– తే గాసిగొందు
రామసంరక్షణా – ర్థమున కేఁజాలి
యేమఱకుండు నా – హితులతోఁ గూడి
అలవడియుండు ని – ద్రాహార విధులు
కలిగిన లేకున్న – కాయముల్ మాకు 5080
నమ్ముచు నీపూన్కి – నామీఁదనుంచి
నెమ్మదిఁ బవళించి – నిదురింపుమీవు
సీతాసమేతుఁడౌ – శ్రీరామచంద్రు
నేతరిఁగని కొల్వ – కిందునకన్న
నేకార్యమైన నా – కేల? యీస్వామి
శ్రీకర కరుణావి – శేషంబు వలన
పురుషార్థములు నాల్గుఁ – బొందెదననుచుఁ
బరికించినాఁడనా – భావంబులోన

చతురంగబలము లి - చ్చట నెదురించి
ప్రతికూల మైనయేఁ - బాఁటఁద్రోలెదను 5090
ననుఁబని గొను" మన్న - నవ్వి లక్ష్మణుఁడు
వినయంబునఁ బులింద - విభున కిట్లనియె
"ఎంతకై ననుఁ జాలు - దీవుఁ గల్గఁగను
చింతయేడది రఘు - శ్రేష్ఠుఁగాచుటకు
నేలపై సీతతో - నిమురించురాము
నీలీల కన్నుల - నేఁజూచిచూచి
తనవునం ప్రాణముల్ - దాల్చియున్నట్టి
నినుఁజూచి కంటికి - నిద్దురగాంతు
తపముల పంటయూ - తనయు నీరీతి
సపవాదముల కోర్చి - యడవుల కనిచి 5100
యాలిమాటల వెట్టి - యైన మారాజు
జాలిచే విలపించి - చావకుండఁ గలఁడె?
ఈరాము నగరిలో - నింక నయోధ్య
నూరిక పాడుగా - కుండ నేరుచునె?
కౌసల్యమాట యిం - క వంచింప నేల?
అసుమిత్రయు నట్ల - యైన శత్రుఘ్నుఁ
జూచి యూరడ యొకిం - చుక గననేర్చు
భూచక్రమునకు నీ - పుత్రరత్నమును
పట్టంబుగట్టి యీ - భాగ్యంబుఁజూచు
నట్టి పుణ్యంబు లే - దాయె రాజునకు 5110
నారాజునకుఁ క్రియ - లర్థిఁగావించు
వారలకగు రాజ్య - వైభవోన్నతులు
వనుల పూనికదీర్చి - వచ్చిరాఘవుఁడు

తనుఁజూచు నందాక – దశరథ విభుఁడు
పాటించి ప్రాణముల్ – బట్టుకయున్న
నాఁటివేఁడుక యేమి – నఁగ వచ్చునీకు"
అని గుహునితో మాట – లాడుచు నుండ
విని యతండును ఖేద – వివశాత్ముఁ డగుచు
కన్నీరు దొరుగ రో – గంబుచే నలఁగి
యున్నట్టి మత్తేభ – మో యన మిగులఁ 5120
గలఁచుచు నుండఁ జీ – కటు లెల్ల విరిసెఁ
దెలవారె నిద్దుర – దెలిసి రాఘవుఁడు

—: రాముఁడు గంగనుదాఁటఁ బ్రయత్నించుట :—

ఓయి లక్ష్మణ! భాస్క – రోదయంబయ్యె
కూయిడఁ దొడఁగె ప – క్షులువనాంతముల
నీగంగదాఁటుద – మిప్పుడేయనిన
నాగుణ నిధిమాట – లతఁ డాలకించి
వినుఁడంచును కిరాత – విభుని సుమంత్రుఁ
గనిపల్క యతఁడు చెం – గట నిల్చునంత
తఁ ప్రధానులతోడఁ – "దగినట్టిదోడ
నొనితెండు మీ" రని – గుహుఁడు వల్కుటయు 5130
వాఁ నట్లన సేయ – వచ్చియతండు
"శ్రీరామచంద్ర! వ – చ్చెను నావ" యనిన
గుహుఁడోడదేర ము – గ్గురుఁజేరఁబోయి
విహిత వైఖరినెక్క – వేళ సూతుండు
"దేవ! నాకేది బు – ద్ధి యనుజ్ఞయిండు
నీవాఁడ"ననిన మం – త్రికి రాముఁడనియె

—: సుమంత్రునికిఁ జెప్పఁదగిన సందేశముల రాముఁడు చెప్పుట: —

"అరదంబుతోఁ నయో - ధ్యకుఁ బొమ్మునీవు
ధరణీశు నేమంబుఁ - దలఁచి వర్తిలుము
గహనభూముల నింక - కాల్నడఁగాని
విహితమే రథముతోఁ - విహరింపమాకు" 5140
అనిన సుమంత్రుఁడు - హ్లాని వెచ్చనూర్చి
అనఘ! రాఘవ మిమ్ము - నడవుల కనిచి
యీవట్టి రథముతోఁ - నేరీతి పురికిఁ
బోవనేరుతు నాదు - పుణ్యమిట్లయ్యె
నేరీతి మువ్వురు - నేఁగి యుండెదరు
ఘోరాటవుల మిమ్ముఁ - గొలువ కెట్లుందు
ఆచార్య వాసంబు - నందు నధ్యయన
మాచరించి కృతార్థుఁ - డగు బ్రహ్మచారి
కైవడి వీరితోఁ - గానలయందు
దేవ! చరించి స - ర్వ్కగాంచితివి 5150
పోనేర నే" నన్న - భూమిజారమణుఁ
డానసంబు మఱల్చి - యతని కిట్లనియె
"మనువంశమునఁ బుట్టు - మావారి కెల్ల
నినుపంటి యాప్తుఁడో - నెయ్యుఁ డున్నాఁడె?
మానిమి త్తము నీవు - మఱలి నాకొఱకు
మానసంబున శోక - మగ్నుఁ డైనట్టి
మాతండ్రి నూరార్చి - మనవి వాకొనుము
సీతయు సౌమిత్రి - చేరి భజింప
వనులలో సుఖమున్న - వాఁడ నేననుచు
ననుమంటి మనిపల్కు - మమ్మహీపతికి 5160

ముదిసి ముప్పునఁ గైక – మోహంబుచేత
మది సతిమార్గంబు – మాని యేమన్న
నారాజుమాట నీ – వౌదలయందుఁ
జేరిచి యటులనే – సేయు మేయెడల
కౌసల్యకును నమ – స్కారంబు మేము
చేసితి మని మున్న – చేరి వాకొనుము
దశరథేశ్వరుఁడు చిం – తల గొందకుండ
కుశలత నీవు మా – కు హితంబుగాఁగ
భరతునిం బిలిపించి – పట్టంబుఁ గట్టి
ధరణీశ్వరుని మన – స్తాపమ్ము మాన్పు 5170
మముఁ బాసి దుఃఖాబ్ధి – మగ్నుఁడౌ భరతు
శమియింపు మనినా వ – చనముగా ననుచు
తల్లుల సరిగాఁగ – దశరథునట్ల
యెల్లరకడ నీవు – హితబుద్ధి మెలఁగు
కౌసల్యఁ జూడుము – కై కేయియట్ల
యాసుమిత్రల వారి – యట్లపాలింపు
మీలీల మొఱఁగక –నిహపరంబులకు
మేలగు ననుచు ధా – ర్మికుఁడయిన యిట్టి
మాభరతుని తోడ – మఱవక వలికి
యాభీముఖ్యము గాంచి – నపుడ వాఁగొనుము 5180
బొమ్మ " న్న సూతుఁడ – ప్పుడు కేలుమొగిచి
సమ్మతింపక బాష్ప – జలములు దొరుగ
" అయ్య ! నేరిచినేర – శాడినమాట
లియ్యెడ సైరింపుఁ – డేల పోవుదును
నీతోఁ ? దొరవైరి – నృపులచేఁ బడిన

సూతశేషరథంబు - చులకఁగాఁ దెచ్చు
వానికైవడి నిన్ను - వనులకుం బనిపి
దీనుండనై రిత్త - తేరుతోనేను
పురికేఁగ దైన్యంబుఁ - బొందరే జనులు
నిరతంబు నాహారి - నిద్రలుమాని 5190
నీవయోధ్యాపురి - నిర్గమనంబుఁ
గావింప నెంతదుఃఖము పొందినారొ ?
అంతదుఃఖము గాంతు - రప్పుడు నన్నుఁ
జెంతలఁజేరి వీ - క్షించు భూజనము
నేమందుఁగౌసల్య - కేఁబోయి మేన
మామయింటను డించి - మరలివచ్చితిని
రాముని నని దబ్బ - రలువలుకుదునె ?
భూమిజతో వసం - బులలోన రాము
విడిచివచ్చితినని - వేదనవెట్ట
నుదువుదునో నాకు - నోరెట్టులాడు 5200
మీహలేనట్టిచో - మిన్నకరథము
వారువంబులు నన్ను - వహియించునెట్లు ?
కావున నడవికిఁ - గదలిరమ్మనుచు
దేవ ! యానతి ప్రసా - దింపుఁడు నాకు
రమ్మనవేని యీ - రథముతో శిఖ ము
ఖమ్మునఁజొచ్చినే - కడతేఱువాఁడ
వనములోపల మీకు - వ్రతనియమములు
కొనసాగకుండ మా - రొక్కనునట్టి వారి
యీతేహచే వధి - యింప నోవుదును
సూతమాత్రుని గాఁగ - జూడకుమయ్య! 5210

నియమించి నీచెంత - నిలుపుకనన్ను
భయదాటవులయందుఁ - బనిగొనుటొప్పు
మాన్యంబులగుమని - మాపులఁజెన
ధన్యవైఖరుల ను - త్తమగతుల్ గాంచు
మీకొల్వులేకున్న - మిహిరాన్వయేశ !
నా కయోధ్యయె కాదు - నాకంబునొల్ల
పాపాత్ముఁడపవర్గ - పదవికి దొఱఁగి
తూపిలి పడఁబోవు - దుర్గతింబోలె
బేలనై యేనిన్నుఁ - బెడవాసి పురికి
నేలపోవుదువెంట - యేవచ్చువాఁడ 5220
తరవాతమిమ్ము సీ - తాసమేతముగ
నరదంబుపైనుంచి - యరుగుదుపురికి
పదునాలుగేఁడులు - పదునాల్గు క్షణము
లదియెంత మీవెంట - నరుదేరనాకు
మిముఁబాసియున్న ని - మేషంబు నాకు
క్రమియించునది బ్రహ్మ - కల్పమైతోఁచు
భక్తవత్సలుఁడ వీ - పట్టునఁ దగునె ?
భక్తుని నన్నుఁజే - పట్టక వదల? ''
అని దీనవదనుఁడై - యుడలు సుమంత్రుఁ
గనుగొని లక్ష్మణా - గ్రజుఁ డిట్టులనియె. 5230
" నీభక్తివిశ్వాస - నియమంబులెల్ల
నీభూమిజనులెల్ల - నెఱిఁగియుండుదురు
యేనెఱుంగుదు నింత - యేఁటికీచింత
మానసంబున నాదు - మనవిఁగైకొనుము
పురికిన స్నేఁటికిఁ - బొమ్మంటివనిన

తరుణితో రాఘవు - డండకాటవికి
నరిగి వచ్చితినన్న - యప్పుడు గాని
జననికైకేయి ని - జంబుగాఁగొనదు
వేయేల! నీవేగి - విశ్వాసమొదవ
నాయమ్మతోఁజెప్పి - యనుమానముడుప
నంత మాతండ్రి స - త్యము మెచ్చి నమ్మి
యింతట దోషంబు - లెన్నక మనుచు
భరతుండు రాజ్యంబు - పాలింపఁజూచి
పరిణామముననుండు - పార్థివో త్తముఁడు
మారాజునకు నాకు - మదిలోనహితముఁ
గోరి యయోధ్యకుఁ - గొనిపొమ్మురథము
ఎవ్వరెవ్వరితోడ - నేమనుమంటి
నవ్వచనములె కా - నాడు మందటికి"
అని సుమంత్రునికిఁ బ్రి - యంబులు చెప్పి
మనసు రంజిలఁజేసి - మఱలిపొమ్మనుచు
గుహుని నెమ్మోము గ - న్గొని యిట్టులనియె
"మహితాత్మ! జనులస - మ్మర్దమిచ్చోట
కలిగియున్నది నిల్వ - గారాదు మాకుఁ
దొలఁగి పుణ్యాశ్రమా - దుల నుండవలయు
నియమపూర్వకముగా - నేదీక్షఁదాల్చి
దయసేయఁదగిన నీ - తాలత్కృణులకు
మాతండ్రికిని సర్వ - మంగళ హేతు
భూతంబుగా జడల్ - బూనంగవలయు
పరిజనులను మట్టి - పాలు దెమ్మనుము
పరమ సంయమివృ త్తి - పరుఁడగావలయు"

అన నట్లకావింప – నచట రాఘవులు
మునివేషధారులై – మున్నటికన్న
చెలువంబులెచ్చి యా – చెంచులతోని
వలనుఁగన్గొని రఘు – వరుఁడిట్టులనియె.
" బలదుర్గములయందు – ప్రజలందు రాష్ట్ర
ములయందు నిజధర్మ – ములయందు నీవు
నేమరియుండక – హితులతోఁగూడి
భూమియేలుము మేము – పోయివచ్చెదము "
అని మఱలఁగఁబంచి – యాయోడచేర
జని రఘువరుఁడు ల – క్ష్మణుఁజూచిపలికె 5270
" ఎక్కింపులక్ష్మణ ! యీయోడ మీఁద
నిక్కడభూపుత్రి – నేలతామసము ?
పోవు "దమనిన య – ప్పుడు లక్ష్మణుండు
దేవి నయోధ్యడపైఁ – దెచ్చియుంచుటయుఁ
దరవాతఁ దమ రన్న – దమ్ములు నెక్కి
తరణిభాగీరథిఁ – దరలింపుఁడనుచు
నాగుహు దాయాదు – లైన నావికుల
వేగంబె వాకొని – విడిచిపోలేని
నూతుని గుహుని న – చ్చో మఱలించి
పూతాత్ముఁడగుచు వి – ప్రులకు రాజులకు 5280
జపియింపఁదగునట్టి – సన్మంత్రమొకటి
యపుడుచ్చరింపుచు – నంజలిచేసి
నడపింపుఁ డనవుండు – నావికు లోడ
గడపుచో సీత గం – గానదిఁగాంచి
దేవి ! భాగీరథి ! త్రిభువనంబులను

పావనంబులుగాఁగఁ – బ్రవహించితీవు
వనవాసమొడర్చి – వచ్చితిమేని
యెనయువేడుక బలు – లిత్తుము నీకు
వనధిపట్టపురాణి – వాసమ ! నీవు
వనులలో మాకు నీ – వలయు నేమంబు 5290
రాముఁడయోధ్యపు – రము ప్రవేశించి
శ్రీమించఁగా నభి – షిక్తుఁడౌనపుడు
నీకొఱ కప్పుడ – నేకవిప్రులకు
సాకేతనగరి భో – జనములమర్చి
శాటికా గోదాన – శతములుచేసి
చాటించి పురి గంగ – జాతరనడచి
మైరేయమాంస సా – మగ్రిఁజోఁగొలిచి
పేరటాండ్రకు నీదు – పెర పుట్టములు
కట్టించి నీదరి – గాఁచువేల్పులకుఁ
గట్టించెదము గుళ్ళు – గ్రామాంతరములు " 5300
అని మ్రొక్కుచునుఁబోవ – నవల దక్షిణపుఁ
బెనుగట్టునకు నోడ – బిరుసున జాఱి
మున్నెక్కినట్లనే – మువ్వురుడిగ్గి
మన్నించి నావికు – మఱులంగఁబనిచి
మునులచ్మణుఁడు సీత – ముందఱ తాను
వెనకయునై రఘు – వీరశేఖరుఁడు
వనులలోఁజరియించు – వారలై పల్ల
మును మిట్టు రాలును – ముండ్లనుంగల్లు
త్రోవల నొకకొంత – దూరంబుపోయి
యావల సకలస – స్యసమృద్ధమైన 5310

వత్సదేశముచూచి - వచ్చుచో దీన
వత్సలుండా రఘు - వర్యుఁడు సీత
యులసి యూఁకటిచేత - నడుగిడలేక
కలఁగుచందము చూచి - కఱకుటమ్ములను
నొకపంది నొకలేటి - నొక్క-కుందేటి
నొకచింకఁబడవైచి - యొలిచి మాంసములు
తెచ్చి యొండొకయేటి - తీరంబుచేరి
యుచ్చోటనొక భూరు - హచ్ఛాయ నిలువ
ముగ్గురు నాహార - మునఁదనివొంది
యగ్గలిక వసింప - నర్క-బింబంబు 5320
నపరాద్రి చేర సం - ధ్యాదులుఁదీర్చి
యపుడు లక్ష్మణుఁజూచి - యనియెరాఘవుఁడు

—: రాముఁడు పరితపించుచు లక్ష్మణుని
నింటికిఁ బొమ్మనుట :—

"మఱలనంపితిమి సు - మిత్రునిచ్చోట
బఱపుగాఁదీర్పుము - పండుటాకులను
నీవును సీతయు - నిమురింపు మిమ్ము
గావనే జాగరూ - కతనుండువాఁడ
నడవి గావున నిది - యాదిగా పూని-
కడతేర్చునందాఁక - క్రమమిదినాకు"
అని శయనించి పా - యని చింతతోడ
మనువంశతిలకంబు - మఱియునిట్లనియె. 5330
కడలేనియట్టి శో - కంబు రాజునకుఁ
గడువేడ్క-కైకకుఁ - గల్గునీవేళ

ప్రాణేశునకుఁగైక - భరతునిఁజూచి
ప్రాణధారణమంత్ర - పటిమనువోలె
నూరటఁగల్పించు - నుల్లంబునకును
నేహచునెటులైన - నృపునిరక్షింప
ననుఁబాసి వృద్ధుం డ - నాథుండునైన
జనపతికైక హా - స్తంబులోవాఁడు
ఏమిసేయుఁగనోపు - నింతినిమిత్త
మీమహారాజున - కిట్టిపాపైన 5340
ధర్మమర్థమును వ్య - ర్థంబులు కామ
కర్మంబె యధికంబు - గా నెంచనయ్యె
యెంతటిమూఢుండు - నిటులొక్క యాలి
పొంతనంబునకు సు - పుత్రుఁడైనట్టి
ననువంటివానిఁ గా - నల కెటులంపు
కనలేని పనిచేసెఁ - గామాంధుఁడగుట
పతిదెచ్చి యొకమూలఁ - బడవైచి మనల
వెతఁబెట్టి తనపట్టి - విభునిఁజేయుటను
భరతుఁడాలునుఁదాను - పట్టాభిషేక
పరతచే నతి సౌఖ్య - పరతంత్రుఁడగుచు 5350
దీనులౌ కోసల - దేశాధిపతుల
లోనుచేసుక యేలు - లోకమంతయును
తనకు లోనగు రాజు - దాఁజంపఁ దలఁచి
మనలఁ గానలఁనోలి - మాయలకైక
కొడుకుఁ బట్టము గట్టఁ - గోరి విశ్వంబుఁ
దడకట్టె నెవ్వరిం - తకు నేరఁగలరు?
మదముతో నామీఁది - మచ్చరంబెల్ల

మదినుంచి కైకేయి - మనలఁ గౌసల్య
బ్రదుక నీయని యట్టి - భూములంబెట్టి
చెదరక నేమేమి - సేయనున్నదియొ ! 5360
నానిమి త్తమున వ - నంబుల కీవు
పూనివచ్చినది త - ప్పుగనెంచి కైక
తెగఁజూచును సుమిత్రఁ - దెలియక ఇట్టి
పగగొను కొంటివి - భరతునితోడ
మాయన్న ! యిఁకనైన - మాటు మాటూడి
దాయలచేతి భూ - ధలకు లోఁగాక
వేఁకువతో లేచి - వీటికి నరిగి
సోఁకోర్చి కౌసల్య - జూచి పోషించు
భరతుఁడెప్పుడు వచ్చెఁ - బాయకయతని
కరములో మాతల్లి - కరము నీవునిచి 5370
కానకకన్న రా - ఘవు నొంటి కొడుకుఁ
గానకుననిచి దుఃఖ - ములను నున్నట్టి
యీపుణ్య భూమిని - నెపుడు కైకేయిఁ
జూపక ప్రోవుమం - చు వచింపుమీవు
మనతల్లులకు దిక్కు - మరిలేదు వేగ
జనుమీవు భరతుండు - సద్ధర్మ పరుఁడు
తల్లికి బిడ్డకు - తానెడల్ చేసి
తొల్లి కౌసల్యయూ - దుఃఖ మొందెడును
గలకాలమును నోచి - కన్నట్టి కొడుకు
తలగాకయీ యాప - దలఁ గుందదలసె 5380
యెందుకు నీజన్మ - మిటుగన్నతల్లి
నందరి లోఫల - నవిధిఁ బాల్పఱచి

మనువార లేజాతి - మానుసులందు
ననుఁబోలి యొక్కఁడు - న్నాఁడె లోకమున ?
పిలుకతో కౌసల్య - బెంచిన యాఁకు
చిలుక యల్లదె పిల్లి - చేరంగవచ్చె
కరవు మీదాని మో - కాలు తున్కలుగఁ
కరవాఁడి ముక్కునఁ - గత్రించి నటుల
అనుచుండు నాజన్మ - మాపాటిలేక
పనికిమాలెను తల్లి - పట్టున నిపుడు 5390
తనకుపుణ్యము లేక - తనయుఁ గోల్పోవు
జననికి నేల నిష్ఫల - మిట్టి బ్రదుకు
కనిపించి యొకవేడు - కయుఁ గానకున్న
కనియె నాచేత దుఃఖంబు కౌసల్య
తలఁచినప్పుడె యయో - ధ్యా పట్టణంబు
బలిమినిఁ గైకొందు - భాహుశౌర్యమున
నెఱుఁగవే మునుపన్న - నే ధర్మమునకుఁ
బరలోకహాని యా - పదలంద వలసె ”
అనియొక్కచో తమ్ముఁ - డవ్వల జనక
తనయయు వినుచుండ - తలపోసి పోసి 5400
కన్నీరుఁగురియ గ - ద్గద కంపఁడగుచు
విన్నఁబాటున మాట - వెడలకేమియును
జ్వాలలడంగు వై - శ్వానరు రీతి
చాలవేగము మాను - జలధి చందమున
మౌనంబుతో నున్న - మనువంశ మణికి
జానకి వినఁగ ల - క్ష్మణుఁ డిట్లులనియె.
“ రామ ! సోముఁడు లేని - రాత్రియో యనఁగ

సేమమేది యయోధ్య - చేర్పడియుండ
చెంతనున్నట్టి యీ - సీతకు నాకు
నింత ఖేదంబుగా - నిట్లు లాడుదురె ? 5410
తగునయ్య యీపాటి - ధైర్యంబునీకు
తగవుగా దేను నీ - తయు మిమ్మ్మోసి
నేడుతుమే మేన - నిలుపఁ బ్రాణములు
నీరంబులేక గం - డెలు మనఁగలవె ?
యేలమాకు నయోధ్య - యేలకౌసల్య ?
యేలసుమిత్ర నా - కితరు లేమిటికి ?''
అనులక్ష్మ్మణుని మాట - లాలించి వనికిఁ
దనవెంట రా నమ్మ్మ - తమున నతండు
సమరించి తృణశయ్య - యందు శయించి
కమలాక్షిసీత చెం - గటఁ బవ్వళింప 5420
సింగముల్ గిరిగుహా - సీమలయందు
వొంగుచు నిశ్శంక - మున నున్నరీతి
విజనాటవిని రఘు - వీరు లారాత్రి
నిజవీర ధర్మంబు - నిర్జరుల్ మెచ్చ
వసియించి యందొక్క - వటము క్రీనీడ
నెసఁగుచోఁ దూర్పున - నినుఁడుదయించె.

:— రాముఁడు భరద్వాజాశ్రమమున కరుగుట :—

ఆవేళ రాఘవుం - డచ్చోట వాసి
పోవుచునొక కొన్ని - భూములు గడచి
దండితారాతి మ - ధ్యందిన భాను
మండలా తపముచే - మరిపోవరాక 5430

తమ్మునిఁ జూచి యూ - దరమునఁ బలికె
"యిమ్మేరఁ జూచితి - వే ప్రయాగంబు
యేమునిశేఖరుం - డిందున్నవాఁడొ?
హోమ ధూమములు మి - న్నొరయుచుఁ గవిసె
నెవ్వరున్నార కో! - యీ యాశ్రమమున
దవ్వుల వింటివే - తరళతరంగ
లహరిం బరస్పరో - ల్లాస ఘట్టనల
మహనీయ నినదంబు - మహియెల్ల నిండె
అమర గంగాయము - నాపగా సంగ
మమునకు నెచ్చోట - మసలక నేఁడు 5440
వచ్చితిమిది భర - ద్వాజా శ్రమంబు
వచ్చెనల్ల వె చూడు - వనచరావళిని"
అనిచేరఁ బోవుచో - నపరాహ్ణవేళ
ధనువులుతో వచ్చు - తమ్మునీక్షించి
బెదరి మృగశ్రేణి - భీతి నట్టిట్లు
చెదరి పాఱఁగఁజూపి - సీత నూరార్చి
యపుడు భరద్వాజు - నాశ్రమంబునకు
నృపకుమారులు చేరి - నిలిచి రొక్కొడను.
ఆహూని యగ్నిహో - త్రాది కర్మములు
నేమంబుతోఁ దీర్చి - నిజశిష్యకోటి 5450
పరివేష్టన మొనర్పఁ - బరగెడునట్టి
వరమౌని సమయంబు - వారలెఱింగి
అతిభక్తితో వచ్చి - సాష్టాంగ మెరగి
యతని సన్నిధి నిల్చి - హస్తముల్ మొగిచి
"వినవయ్య! దశరథ - విభునకు మేము

తనయుల మూరయో - ధ్యా పట్టణంబు
యీతఁడు సౌమిత్రి - యేనురాఘవుఁడ
యీతన్వి సీతనా - యిల్లాలు వీరు
నావెంట వచ్చిరి - నన్నుమాతండ్రి
భావించి వనులకుఁ - బనిచిన కతన
మునులలో మునివేష - ములఁ జరియింపఁ
దనమది నియమంబుఁ - దాల్చివచ్చితిని"
అనిన భరద్వాజుఁ - డాతిథ్య మొసఁగి
మనసు రంజిల్ల స - మర్చనల్ చేసి
ఫలములు నన్నంబు - భక్ష్య భోజ్యముల
నలఘు నైఖరిఁ దెచ్చి - యర్పించిభక్తి
ఆరామముఁ జూచి మ - హా మౌనిరాజు
గారాము మీఱఁగను - తక్కంత నిట్లనియె.
"నిన్నుఁ జూడఁదలంచి - నిచ్చలుమేము
జన్నముల్ దేవతా - ర్చనలుఁ గావింప
నన్నిపుణ్యంబులు - నఱలేక తెచ్చె
నిన్ను నిచ్చటికి న - న్నింట ధన్యుఁడను
ఎచటికిఁ బోనేల ? - యిది పుణ్యభూమి
యిచట నుండుఁడు మీర - లే నెఱుంగుదును
మీరువచ్చిన రాక - మేదినీతనయ
తో రామచంద్ర ! యిం - దు వసింపు మీవు"
అని యాశ్రమమున ర - మ్య ప్రదేశంబు
మునిశిఖామణి చూపి - ముదల యొసంగ
క్రమ్మరఁ గేలోడ్చి - కాకుస్థ తిలకుఁ
డమ్మని రాజుతో - నర్థి నిట్లనియె.

"ఇవ్వనంబున నుండ - నెట్లగు మాకు ?
దవ్వులేదిదె యయో - ధ్యా పట్టణంబు
మాయున్కి వినిన స - మస్త జనంబు
నీయాశ్రమము చేరి - యిండ్లకుఁబోరు
కావున మాకు నె - క్కడనైనఁ దగిన
తావునం జేయూపి - తాపసనాథ !
జానకి యొంటిగాఁ - జరియింపఁ దగిన
యానెలవున నుంపుఁ - డని" పల్కుటయును
"విలసిల్లు పదికూత - వేటులనేల
యలరామ చిత్రకూ - టాఖ్య శైలంబు 5490
తగునది గంధమా - దనశైలమునకు
ద్విగుణించి సౌభాగ్య - వినుత వర్తనల
లాలిత రత్నో - లాంగూల వనచ
రాళికినది విహా - రావాసభూమి.
ఆగిరి శిఖరంబు - లందులఁ జూడ్కి
సాగు నెచ్చటనున్న - జనుల కన్నడిమి
సీమద్రొక్కిన పాప - చింతలు వొడమ
వామహీధర మహి - మాను భావమున
నందు తపోనిష్ఠ - లై నట్టివారు
పొందుదు రింద్రుని - పురమెల్లనాఁడు 5500
అదియె నివాస యో - గ్యము మీకుచేర
నదిగానిచో నుండుఁ - డరలేక యిచట."
అనిజానకీ లక్ష్మ - ణాన్వితుండైన
మనువంశమణికి న - మ్మూని నాయకుఁడు

నుచితోప చారంబు - లొనరించివూజ
లచలిత ప్రీతిమై - నాచరించుటయు
సమ్మదంబొప్ప న - చ్చట నాఁటికెల్ల
నమ్మునివ్వరు వసించి - రమ్మఱునాఁడు

—: చిత్రకూటా శ్రమగమనము యమునానది దాఁటుట :—

రామచంద్రుఁడు మాని - రాజు నీక్షించి
"యో మహాత్మక! యెందు - నుండుదుమేము 5510
ఆనతియిండ"న్న - నాభరద్వాజుఁ
డైన వంశో త్తంసుఁ - డైన రాఘవునిఁ
గాంచి యిట్లనియె. "నె - క్కడ యనగేల?
యంచిత మునివర - యజ్ఞ వాటంబు
నవరత్న శోభాపి - నద్ధకూటంబు
పాలిత తరువరా - పారధూటంబు
నీలనీలాంబుద - నికర ఖేటంబు
ప్రాలేయ కర సుసం - బద్ధజూటంబు
పరిసర సంచర - ద్భాను ఘుగోటంబు
స్థిరపుణ్య కూటంబు - చిత్రకూటంబు 5520
సీతతోఁగూడి వ - సించుగో నీకు
నేతఱి నీమది - కింపుఁ గల్పింతు
అచటి యాశ్రమములు - నచ్చోటివనుల
సచటి నికుంజంబు - లచ్చోటిదానలు
అచ్చటఁగల నిర్ఝ - రాపగా వళుల
నెచ్చోట వెదకిన - నేఁటికిగల్లు?

అందునిల్చిన నయో - ధ్యా వియోగమునఁ
జెందుదుఃఖము మఱు - చి సుఖింపఁగలరు
పొమ్మ "న్న నమ్మోని - పుంగవుఁజేరి
తమ్ముండుఁ దానువం - దన మూచరించి 5530
దీవనలంది ధా - త్రీ జాతఁగూడి
యావలఁ జనువారి - కవమ్మోని వలికె.
"కాకుస్థతిలక ! గంగయు - యమునయునుఁ
జోకఁగాఁ గూడిన - చో నట్టనడుమ
సంభేదమునఁ గూడి - చనుచు నందుండి
అంభోధి నాయకు - నాశగా మఱలి
యమునవెంబడిఁ బోయి - యనతి దూరమున
నమరు తేవున డిగ్గి - యావలికాల్వ
తెప్పమీఁదట దాఁటి - తీరంబునందు
నొప్పుశ్యామ యనంగ - నూడల నమరి 5540
మార్గంబులోనున్న - మఱ్ఱి నీక్షించి
వర్గత్రయంబును - వరముగా నడిగి
ఆచెట్టు సీతచే - నర్ఘ్య పాద్యాస
నాచమ నాదుల - నర్చింపఁజేసి
నీలువవేడిన నందు - నిలిచి లేదేని
వలగాఁగ వచ్చి యీ - వల సాగి నడిచి
పదువునేలనుఁ గను - పట్టు కాఱడవి
తెరువుల డాపలి - తెరువుగాఁ జనిన
వనమృగదావ పా - వక భీతులెందు
నెనయక మొత్తని - యిసుము ద్రోవలను 5550

నీరునీడయుఁ గల్గు – నెలవులనిచ్చి
చేరుదు రీప్రొద్దె – చిత్రకూటంబు
పదియైదు వరుసలా – పర్వతంబునకు
వదలకయే బోయి – వచ్చినవాఁడ
సుపథంబు నే మీకుఁ – జూపినత్రోవ
తపనోదయంబయ్యెఁ – తరలి పొండనుచు''
అనిచి యాశ్రమభూమి – కరిగినయంత
జనకజా ధీశుండు – సౌమిత్రి కనియె,
''ఈమహా మహుఁడెంత – హిత మాచరించె
సామోక్తులను మించి – జాడ నేర్పరచి 5560
యటుల పోవుదమని – యవనిజ వెంట
పోటిలంబుగాఁ గూడి – పోయి వారచట
యమునా తటముచేరి – యయ్యేఱు దాఁటు
క్రమమొద్దియో యని – కడు విచారింప
సాధకంబులు దాల్చి – సౌమిత్రి గగన
రోధకంబగు వెదు – రుల గుంపుచూచి
బొంగలు నరకి యు – ప్పుడు తెప్పగట్టి
వింగడించిన పది – వేరు పైపఱచి
మెత్తఁగానందుపై – మేదినీతనయ
క్రొత్తసిగ్గునకెక్కఁ – గొంకుచుఁబెనఁగ 5570
రాముఁడెత్తుక తెచ్చి – రామ నాతెప్ప
పైమెదలకయుండ – పద్మాసనముగ
నునిచి సాధనములు – నుర్విజ సొమ్ము
దొనలును విండ్లుంగై – దువులందమర్చి
తమరు శాల్నడఁ బ్లవ – దండంబుపట్టి

యమునలోఁద్రోయుచు - నవ్వలరాఁగ
యామహీసుత యమ్మ - హానదిఁజూచి
నీమంబుమదిఁగోరి - చేయెత్తిమ్రొక్కి
ఓఁతల్లి! నావిభుఁ - డుగ్రగాటవులను
నీతితోవనూనుల - నియమంబువూని 5580
చరియింపఁబోయెడు - సాగించివ్రతము
పురికేము మఱలంగఁ - బోయినయపుడ
ఆవులు వేయి బ్రా - హ్మణులకునిచ్చి
నీవుమెచ్చఁగ సుధా - న్వితఘటయుతము
పలలౌఘములతోఁ ను - పారమొసంగి
కొల్లిచెద మిదియె మ్రొ - క్కుచునున్నదాన"
అని పోవ వారమ్మ - హానది దాఁటి
పెనుతెప్పపైనున్న - పృథివిజ డింపి
శ్రీరామవిభుఁడు ద - క్షిణముగా వచ్చి
చేరె మునివరుఁడు - చెప్పినమాడ్కి 5590
ఆనటమైనట్టి - యాపటంబునకు
నావసుధాపుత్రి - యంజలిచేసి
"శ్యామాభిధానంబ! - జగతిజసార్వ
భౌమ! ప్రోవుము నాదు - ప్రాణేశువనుల"
అనువేళల "లక్ష్మణ! - యడవిత్రోవలనుఁ
చనుచున్నవారము - జతనంబుగాఁగ
నొమ్మ! మున్నుగనీవు - భూవుత్రివెంట
నమ్మలువిల్లు నే - నందిమీవెనక
వచ్చెద! సీతకు - వలయువన్యంబు
లిచ్చుచు నలయంగ - నీకపొమ్మనిన" 5600

కరి మధ్యమునన్న - కరణియోయనఁగ
హరిణాక్షీవారల - ననుసరింపుచును
తా నెఱింగని లతా - తరుమృగంబులను
జానకి విభుఁజూచి - సారెవేఁడుచును
పోవుచో సౌమిత్రి - భూపుత్రి తనకుఁ
గావలయు నటంచు - కామించియడుగు
నన్ని పదార్థంబు - లన్నయుఁదమ్ముఁ
డన్నెలవులఁదెచ్చి - యందియిచ్చుచును
కాళిందిచెంగట - గడియ పైనంబు
బాలాశిరోరుణి - బడలకయుండ 5610
పోయి యొక్కెడనిల్చి - ప్రొద్దుగ్రుంకుటయు
నాయెడవసియించి - రారాత్రియెల్ల.
తెలవారి నిద్దుర - దెలిసి జానకినిఁ
బలికించి సౌమిత్రి - పవళించియుండ
"నోయి! లక్ష్మణ! గూళ్ల - నుండకపక్షు
లేయెడ విహరించె - నెలుఁగులిచ్చుచును
చాలింపు నిదుర భా - స్కరుఁడుదయించు
వేళయయ్యె" ననంగ - విని లక్ష్మణుండు
నిదురమేల్కొని కాల - నియమముల్ దీర్చి
కడలిపోవుచునుండ - గహనమార్గమున 5620
సీతనెమ్మోము వీ - క్షించి రాఘవుఁడు
చూతాదితరువులఁ - జూపియిట్లనియె.

-: రామాదులు వాల్మీకియాశ్రమమునకుం బోవుట :-

"వనజాక్షీ! మధుమాస - వాగరింబగుట

వనములశిఖి శిఖా – వళిదాల్చుకరణి
చందన వనస ర – సాల జంబీర
మందార వకుళ త – మాల పున్నాగ
కతక కింశుక మధూ – క లవంగ లుంగ
లతల నార క్తప – ల్లవములుమించె
చూచితే ! వికచప్ర – సూనమంజరుల
వాచవులకు మధు – వ్రతమిధునములు 5630
సంపూర్ణమాధ్వీ ర – సంబులుగ్రోలి
ముంపుగారుంకార – ములనాడఁదొణఁగె
అదె కనుఁగొంటవే ? – యలినీలవేణి !
మదకోకిలంబులు – మావికెంజిగురు
మేతల నలరాజు – మిఁదిగీతముల
రీతిఁబాడుచుఁగాస – రెడు ముద్దుగులుక
యల్లదె చంద్రబిం – బాస్య ! వీక్షింపు
చల్లని పవమాన – శాబముల్ పొలయ
సగిసిజాంబకు నాట్య – శాలలోనాడు
బిరుదుపాత్రలనంగ – పించముల్ విరియ 5640
చొక్కుఁగాటుల దిశల్ – చూచు కేకినుల
చక్కందనంబులి – సానుదేశముల ''
అని లక్ష్మణానిఁజూచి – యవె కనుఁగొమ్ము
మనములఁజూచి కొ – మ్మలఁదారునట్టి
కలమధురారావ – కలితనత్యూహ
విలసనంబులు వీను – విందులయ్యెడును
మానితద్రోణప్ర – మాణంబులగుచు
నానామహీరుహా – నతశాఖలందు

యీడాడుచున్నట్టి – యీ తేనెపెరలు
జూడుము మదికి మె – చ్చులు పాదుకొల్పె 5650
యీచిత్రకూట మ – హీధరాగ్రమున
రేచితప్లుతసంచ – రిష్ణుహంసములు
తేలుచు మాల్యవ – తీ ప్రవాహోర్మి
మాలికాడోలల – మలసెఁ గర్గొనుము.
చింతలుమఱచి యీ – శిఖరిగాపున్న
నెంత వేడుకచెల్లు – నేవేళమనకు
చూతమె చేరి యి – చ్చో నాశ్రమముల
నేతరి మానుల – నేకులున్నారు ”
అనుచు వాల్మీకుల – యాశ్రమంబెపుటఁ
గనుఁగొని యమ్మాని – కంఠీరవునకు 5660
సాగిలి మ్రొక్కిన – సన్మానివారి
యాగమన మ్మెటిఁగి – యర్ఘ లొసంగి
తనయాశ్రమోపాంత – ధరణీ తలమున
ననువైన యెడనుండ – నానతి యొసఁగ
రాముపంపున సుమి – త్రా కుమారకుఁడు
భూమియొక్కెడఁ చొక – ముగ నందపరచి 5670
చుట్టును ములుగంప – సొరిది నమర్చి
గట్టిమ్రాఁకులు దెచ్చి – కవరు లేర్పరచి
వాసంబులెత్తిపై – వాసపోయించి
ఘాసంబుదెచ్చి పొం – కంబు గాఁగప్పి
ముందర పెదురుల – మొత్తంబుచేత
పందిరి యమరించి – పారవాకులను
తడికె పెండెముగట్టి – తలుపుగా నుంచి

గుడిసె యొక్కటి తన - కునుఁ జోకపఱచి
అన్నకుఁ జూపిన - యాపర్ణశాల
చెన్ను శ్రీరాముఁ డీ - క్షించి యిట్లనియె. 5670
"నూతన గృహములం - దులఁ బ్రవేశింప
నేతరి యిదియర్హా - కృ - త్యంబుగాన
హరిణమాంసము హోమఁ - మాచరింపంగ
సరగఁ దెమ్మనిన ల - క్ష్మణుఁ డట్లకాఁగ
ననుపక్వముగ చేసి - యట తెచ్చి యునుపఁ
గనిరాఘవుఁడు యథో - క్త ప్రకారముగ
నైణేయపల హవి - రన్నహోమంబు
ప్రాణేశ్వరియు దాను - భక్తితోఁజేసి
యితఁగ దైవతముల - నెల్లఁ బూజించి
శతపత్ర నేత్రుని - శంకరుఁగొల్చి 5680
వైశ్వదేవ మొనర్చి - వాస్తుదైవముల
శాశ్వత భక్తిఁ బూ - జల బలిక్రియల
నారాధనము చేసి - యాపర్ణశాల
శ్రీరామచంద్రుండు - సీతయుందాను
మంచిలగ్నమున స - మ్మతిఁ బ్రవేశించి
యంచితామోదకం - దా ప్తుఁడైయుండె.
ప్రతిదినం బూర్మశా - పతిదెచ్చి యిచ్చు
హితవన్య ఫలము ల - నేక మాంసములు
సీతతో నారగిం - చి రసాలసాల
శీతలచ్ఛాయలఁ - జిత్రకూటాగ్ర
సానుభాగముల వా - సంతికాకుంజ
సూన తల్పలముల మం - జుల కందరముల

మాల్యవతీ నదీ – మహనీయ సలిల
కుల్యాభి వర్ధిత – కుసుమిత ఫలిత
వివిధ వనంబుల – వెలఁదియుఁదాను
రవివంశమణి మనో – రాముఁడై మెలఁగి
తమమనంబుల యయో – ధ్యా పట్టణంబు
తమవారిఁబాయు చిం – తలు దూరముగను
సమయోచిత క్రియల్ – సలుపుచు నచటఁ
బ్రమదానురాగ సం – పదల నున్నంత.

—: సుమంత్రుఁడయోధ్య జేరుట :—

అచ్చట రఘువీరుఁ – డంపిన మరలి
వచ్చు సూతకిరాత – వరులాత్మలోన
రాముని సుగుణకీ – ర్తనములు చేసి
తాము వెంబడిఁబంపు – తమవారుచేరి
శ్రీరామచంద్రుండు – చిత్రకూటమున
చారువైఖరిఁ బర్ణ – శాలలో నునికి
చెప్పినవిని చాల – చింతించు గుహుని
నప్పుడే వీడ్కొని – యాసుమంత్రుండు
నరదంబుతో నయో – ధ్యా పురిత్రోవ
మఱలివచ్చుచునుగ్రా – మంబులు వనులు
కడచి మూఁడవనాఁటి – కడజామునందు
నడలుతోఁదమ యయో – ధ్యా పట్టణంబు
చేరంగనేఁగి యా – క్షితిపతితోడ
శ్రీరాము విభువార్త – చెప్పెద ననుచుఁ

"బోవుచో పురజనం – బులు రాముఁడేఁడి ? "
"యీవట్టి రథమునీ – వేల తెచ్చితివి "?
అనిగువ్వ కరిగొని – యడుగువారలనుఁ
గనుఁగొని రాము – గంగా సమీపమున
నునిచి పొమ్మనిపంప – నొంటిగా నేను
చనుదెంచినాఁడ ని – చ్చటికని పలుక
నెన్నడుఁగను గొందు – మెటువలెనుందు
మెన్ని నాళ్లకు వచ్చు – నేమనవచ్చు
యాగవివాహాదు – లందు వేడుకలు 5730
సాగునే శ్రీరామ – చంద్రుండులేక
దయనెల్ల వారిని – తండ్రియైప్రోచు
ప్రియముతో రక్షించు – పేదసాదలను "
అనిచాల విలపింప – నారాజవీథి
వనిత లిండ్లిండ్ల గ – వాక్షమార్గములఁ
జూచి "రామా" యని – శోకింపుచుండ
చూచియుఁ జూడక – చ్చోఁదలవాంచి
నగరి వాకిటికేఁగి – నరులెల్లఁదన్ను
తెగిచిట్టుచుండ మం – త్రివరేణ్యుఁడపుడు.
ఆ యజారము మీరి – యూవలనొక్క 5740
చాయ రథంబుంచి – చయ్యన డిగ్గి
వడదేర మోము సా – వడు లైదురెండు
గడచి యాదళరథా – గారంబుచేరి
యంతఃపురంబున – కరుగుచో నచటి
యింతులెల్ల సుమంత్రు – నీక్షించి కలఁగి
"అమ్మకచెల్ల ! యీ – యన యొంటివచ్చె

అమ్మలార! వనంబు - లందు రాఘవుని
విడిచి వచ్చెనుఁగదే - వెతలఁ గౌసల్య
యడుగుచో నేమని - యనువాఁడో యితఁడు
కటకటా! కౌసల్య - గన్నదే తల్లి
యిటువంటి రాముని - నెడవాసి మీన
తానుఁ బ్రాణంబులు - దాల్చిన యపుడె
యేనాట నోర్తురే - యితర భామినులు"
అనువార్త లాలించి - యూరాజుఁ జేరి
తనరాక రాముఁ - డర్తనము డెల్పుటయు
ఆదశరథుఁడు మూ - ర్ఛా యత్తుఁడైన
పైదలు లందరుఁ - బలవింపుచుండ
మిగుల కౌసల్య సు - మిత్రయుఁదాను
పొగులుచు వచ్చి య - ప్పుడు దశరథుని
యెత్తి పానుపు - నిూఁద నిడి సేదదీర్చి
యత్తఱికౌసల్య దా - నడలుచుఁ బలికె.
"ఏటికయ్య సుమంత్రు - నీక్షించియొక్క-
మాటయు నుడుగవు - మదిఁ గొంకనేల?
అన్యాయ పరుఁడనే - నైతిఁ గాయనుచు
దైన్యంబుతో సిగ్గు - దాల్చినావేమొ?
వట్టివేడబముల - వగవ నేమిటికి?
యిట్టిచో వెఱచి వా - యెత్తవిదేల?
కైకయిచ్చట లేదు - గావున భయము
మీకు నేమిటికి యే - మియు ననవేల?
యీసుమంత్రునిఁ జూచి - యెచట నున్నాఁడొ
నాసుతుండేల రా - నలకుఁ బ్రోలితివి?"

అనితానుఁ బుడమిపై – నడలుచుఁ బొరలఁ
గనిదంపతుల మూర్ఛ – కాంతలందరును
చూచియోర్వఁగలేక – శోకింపుచుండ
నేచాయఁ బురవీధి – నేడ్పులునిండె.
అంతటఁ దెలియొంది – యాదశరథుఁడు
కొంతయూరట దెచ్చు – కొని మంత్రిజూచి
చేరరమ్మని పిల్వఁ – జేతులు మొగిచి
చేరిన యతనితో – క్షితిపాలుఁ డనియె.

—: రాముని వార్తల సుమంత్రుండు దశరథునికిఁ జెప్పుట :—

"మారామ చంద్రుఁ డే – మాడ్కినున్నాఁడు?
చేరివసించె నే – చెట్ల క్రిందటను? 5780
నెయ్యది యాహార? – మెచ్చోటనిలిచె?
నెయ్యెడఁ బవళించె – నేమేమి వలికె?
శీతలగుణమైన – సీతయుందాను
ఖ్యాతికొట్టుల పాద – రాజీవయుగము
కందిబొబ్బలువోయి – కతకతనెరియ
నెందెందు నడవుల – నిడుము లొందెదరో?
ఆశ్వినేయులు మంద – రాచలాగ్రమున
శాశ్వతులై యుండు – సరణి నాసుతులు
పాదచారములు వై – భవములుమఱచి
బీదలవలెఁగిటుల్ – బెబ్బులుల్ మెలఁగు 5790
వనులఁగ్రుమ్మరుచున్న – వారలే వారిఁ
గని వెంటఁబోయి యా – క్రమమెల్లఁదెలిసి
వచ్చి కృతార్థ భా – వంబుఁ గాంచితివి

ముచ్చటయయ్యె న – మ్మువ్వురు నిన్ను
బనుపుచో నే – మేమి పలికిరి వార
లనుమన్నయవి యల్ల – ననుము నాతోడ
విని యూరడిల్లెద – వినుపింపు మీవు
అనఘుఁడైనట్టి య – యాతి భూవరుఁడు
హితులైన యట్టి దౌ – హిత్రుల వలన
వెతఁదీరి యున్నట్టి – విధమున నేను 5800
మానస శోకంబు – మానెద ''నన్న
మానవేంద్రునితో సు – మంత్రుఁ డిట్లనియె.
'' అనఘాత్మ ! మీసేమ – మడిగి సాష్టాంగ
మొనరించితి నటంచు – నొగిఁ బల్కుమనియె.
తనమాఱుగాఁగ నం – దఱు తల్లులకును
వినతి చేసితినని – వినుపింపు మనియె.
జానకీజాని కౌ – సల్యతో మిమ్ము
తానుపోషింప నెం – తయుఁ దెల్పుమనియె.
అదిగాక యగ్నిహో – త్రాది కర్మములు
వదలక మిముఁ – జూచు వైఖరిభరతు 5810
పట్టున నీవేళ – భయభక్తు లునిచి
యెట్టిచో కైకకు – హితముగా మెలఁగి
సవతులపట్టునఁ – జాలప్రియంబు
దవులంగ నడచి బొం – ధవుల నేమఱక
పాలింపుమని రఘు – పతి తల్లిలోడ
మేలెంచి ననుదెల్సు – మీ'' యనిపల్కె.
భరతునితోడ – ''మీ పనుపునన్నెల్ల
ధరణియుం బాలించి – తండ్రి నేమఱక

సముచితంబైన పో - షణ మాచరించి
క్రమము దప్పక యుప - ద్రవ మొందనీక
కైకేయి మాటుగాఁ - గౌసల్యఁజూచి
చేకూర్చి నడపి యు - చ్చికము లేకుండ
కడమ తల్లుల నట్ల - కా ధర్మమెఱిఁగి
నడపింపుమీ యని - నామాటగాఁగ
పలుకుమంచు" వచించి - పలపలకంట
వెలువడు నీటితో - వెలవెలనైన
మోముతో నవమాన - మునఁ జాలడస్సి
సామాన మేనితో - సగము మాఁటాడి
పలుక నేరని తొట్రు - పాటుతో చాల
కలఁగు చిత్తంబుతో - కడుఁ దలవాంచి
యున్న రామునిచంద - మూర్వీశతిలక !
కన్నవారలకు నే - గతినేర్వవచ్చు?
అటమున్న తమయున్న - యలమట చూచి
కటకటంబడి కన్నుఁ - గవ జేవురింప
యేమిమాకుఁ దెల్పిన - యెంత లేదనుచు
సౌమిత్రి పలుకు భా - షణము లాలింపు,
"రాముఁడేమేమి నే - రంబులుచేసె!
యేమిటికింత సే - యించె మీరాజు?
కైకమాటలె వినెఁ - గాని యించుకయు
లోకాప వాదంబు - లో నెంచఁడయ్యె?
కడపట దనురాజు - గాయని యెంచి
పుడమినెవ్వరు నిద్ర - పోదురునమ్మి
కానేడతండ్రి ? యిం - తట నుండినాకు

దీనబాంధవుఁడు కీ – ర్తి విభూషణుండు
కారుణ్య శరనిధి – కల్యాణగుణుఁడు
శ్రీరామచద్రుఁడే – చెప్పెడిదేమి?
తల్లి యుఁ దండ్రియు – దైవంబునాకు
నెల్లవారలు నుండి – యేమిటి కింక"
అనిలక్ష్మణుఁడు వల్క – నాసీత నన్నుఁ
గనుఁగొని జలజలఁ – గన్నీరు రాల 5850
వాడఁ బారుచుఁ దల – వాంచి యేమాట
నాడలేదయ్య ద – య్యము సోఁకినటుల
ఆరీతి వారల – యనుమతి నేను
తేరు దోలుక సారె – తిరిగి చూచుచును
వారలు ననుఁజూడ – వచ్చుచో రథము
వారువములు నాదు – పలుకురాక
తిరుగుడు పడుచుండఁ – తేరొక్కరీతి
బరపుచు గుహునితోఁ – బఱిచితి చేసి
మూనాళ్లు మఱుల రా – ముఁడు నన్నుఁబిలుచు
గాని పోనీండని – కాచుకయుండి 5860
అంతటఁ జాల ని – రాళచే వెడలి
యెంతయు విన్నచై – యేవచ్చుపుడు
నింకిన యేఱులు – నిండిన చెరువు
లంకిలితో వాడి – నట్టిభూజముల
మేయని మృగములు – మెలుపులయాస
వాయు ధేనువులును – పంటలులేని
భూములు విలపించు – పులుగులుంగలిగి
సీమహి యెల్ల న – న్నిటఁ బాడునడియె,

కమలాకరంబులఁ - గమలకల్హార
కుముద చక్రాది సం - కులత లేదయ్యె.
చాంపేయ మల్లికా - చయ కుందకుసుమ
సంపద నుడివోయి - సౌరభంబెల్ల
పనస రసాల రం - భాముఖ్య తరుల
మనస్సైన ఫలమను - మాట లేదయ్యె.
ననుఁగాంచి గొణఁగుచు - నాలి యేడ్పులను
వనితలందరుఁ దిట్టు - వాఁడైరి వీట
మొగముఁ జూచినమాఱు - మొగమిడి నన్ను
మగవా రదేమని - మాటాడరైరి
కరులు రోదనములు - గావింపఁ దొణఁగె
హరులకు ధారాళ - మయ్యెఁ గన్నీరు
భూవర కౌసల్యఁ - బోలి యార్తులకుఁ
దావయ్యె నీయయో - ధ్యా పట్టణంబు.''
అని విని యేమియు - వనలేక నగల
మునిఁగి మంత్రికి రాజ - ముఖ్యుఁ డిట్లనియె.
''ఆలిమాటలువిని - యూప్రులం బిలిచి
యాలోచనముచేసి - యైన కార్యంబు
కానికార్యంబునుఁ - గనలేఁ యింతె
దీనుఁడ నైతిని - దిక్కెవ్వరింక
అపకీర్తి నా యన్వ - యమునకుఁదెచ్చి
యపమృత్యువునకు లో - నై పోవవలసె.
రామునిచెంత చే - ర్పక యుంటి వేని
యీమేనఁ బ్రాణంబు - లిక నేలయుండు?
హితమాచరించెద - వేఁ వే పోయి

ప్రీతి తసూభవతోడ - శ్రీరాముఁడెమ్మ్మి
నినునమ్మితిని నాదు - నేరములు సైఁచి
నను నెంచి ప్రాణదా - నంబుఁ గావింపు
రాముఁడు మిగుల దూ - రము వోయెనేని
తామసంబేల ? ర - థంబుపైనన్ను
నునిచి తోకొనిపోయి - యూర్మిళా రమణు
జనకజాతను రామ - చంద్రునింజూపు 5900
అటులైన బ్రదుకుదు - నని హా కుమార !
యెటు వోయితే పల్క - వే మహీజాత !
హాలక్ష్మణా ! " యని - యార్తుఁడై చాల
జాలిఁగుందుచును కౌ - సల్యతోఁ బలికె.
"అతివ ! శోకంబను - నలఘు వేగంబు
క్షితిజ భాయుట పేరఁ - జెందువారంబు
ననిశంబు నాయూర్పు - లను తరంగములు
పెనుపొందు కన్నీరు - పీరియంబువులు
కరతాడములను - కడలు మానములు
పెరుగు నియేడ్పుల - పెరియ మ్రోతయును 5910
పృథుల పెన్నెరిగుంపు - పేరిటినాఁచు
నదిరయ్య ! కై కేయి - యను బాడబంబు
నాము మందరబుద్ధు - లను నక్రకులము
నలనాఁటి వరమను - నట్టి వేలయును
రామప్రవాస దు - రంతంబు నగుచు
యేమేర కడలేని - యీదుఃఖ జలధి
యేరీతిఁ జేఁ బాధ - నీఁదెడివాఁడ
నారామునిడను గట్టి - నావ లేకున్న"

అని ప్రాణుఁ గన్నిడి - యవనిపైఁ ద్రెళ్ళి
పెనుమూర్ఛ పాల్పడ - పృథ్వీశుఁజూచి
కౌసల్య చాలశో - కమున నిల్పోప
కా సుమంత్రుని తోడ - యుడలుచుఁ బలికె.

—:కౌసల్య శోకింపఁగా సుమంత్రుఁ డూఱడించుట :—

" నన్ను మూరాము చెం - తకుఁ గొనిపోవ
వన్న నాయూపద - కిడ్డమై నీవు
అరదంబు దెప్పింపు - మటుసేయవేని
పఱులితెల్పుము నాదు - మాట రామునకు
కాదని పల్కినం - గైకేయి కల్ల
నీదుపూనికె నేఁడు - నిక్కంబుగాఁగ
యిచ్చెదఁ బ్రాణంబు - లివె నీవుచూచి
మెచ్చుచుఁ దలఁతువా - మీఁద నేనియును" 5930
అనిపలికి సుమంత్రు - డా సాధ్విఁజూచి
వినయ పూర్వకముగా - వినుమంచుఁ బలికె.
" ఏలమ్మ! దేవి! నీ - విటునన్నుఁ బలుకఁ
బోలునే వనుల నీ - పుత్రుఁ డున్నాఁడు
జానకి లక్ష్మణుల్ - సతతంబు రాముఁ
గానలఁ గొలిచి సౌ - ఖ్యమున నున్నారు.
మునులును తాపస - ములు నంది నటుల
తనప్రాణనాయకు - దండ నుద్యాన
వనులలోఁ గ్రీడించు - వైఖరి భయము
తనమదిలేక సం - తసమందె సీత 5940

కారడవులలోనఁ - గాపున నీవు
వారికినై యే ల - నగలఁ గుందెదవు?
ప్రాణముల్ మనసు రా - మాధీన మగుట
యేణాక్షి! యాసీత - యేల చింతిల్లె?
నూరు కారడవిని - యొకరూపెకాని
వేఱుగాఁ దలఁపదు - పినుమింక నొకటి
తానదీ నదములు - దాఁటి పోవుచును
జానకి కైక ప్ర - సంగంబుగాఁగ
అనియెనంచని యేమి - యనఁ జూచినాఁడో!
తనలోనే యామాట - తలఁపక డాఁచి 5950
కౌసల్యకు హితంబు - గా కైక వినిన
సీసువుట్టునో యని - యిటి డి యామాట
మఱపించి వేఱొక్క - మై తప్పఁ దాల్చి
నెఱమంత్రి యతఁడొక్క - నేర్పునఁ బలికె.
"జానకీ చరణాలా - క్షారసం బపుడు
లేచిందమకాన - లేరెవ్వరైన
కెందామరల నేవ - గించు పాదములు
గంది నెత్తుఁగ్రమ్మ - గమనించు నపుడు
అడుగుల ఘుల్లున - నందియ ల్మ్రోయ
జడిసి పారెడిమృగి - శాబకంబులను 5960
వేఱ్వేర రాముండు - వివరించి చూపు
నుర్వీతనూజకు - సూరటగాఁగ
మునివృత్తిచే ఫల - మూలముల్ గొనుచు
వనములలో పిత్రు - వాక్య పాలనము
సేయు రాఘవులకై - చింతిల్లనేల?

మాయమ్మ! వగవేల - మానుము మదిని"
అనిన మాటలువిని - యపుడె కౌసల్య
జననాథుఁజూచి కొం - చక యిట్టులనియె.

—: రామవనవాసమును గూర్చి కౌసల్య భర్తతోఁ జెప్పి దుఃఖించుట :—

"రవివంశమునఁ బుట్టు - రాజులయందు
నవనీశ! యసమాన - మగుకీర్తిఁగాంచి 5970
యిన్నాళ్లు వెలసితి - విపు డిపకీర్తి
నెన్నిక గాంచితి - వెన లేకయుండ
నీకడుపునఁ బుట్టి - నిఖలభోగములు
గైకొన్నియట్టి రా - ఘవులకు నిట్టి
పాటువచ్చిన నోర్వఁ - బడుగాక సీత
పాటు నావీనులఁ - బడియెట్టు లోర్తు
తలగడలనుఁజేరు - తన పట్టిచేయి
తలగడగా నుంచి - ధరఁ బవ్వళించి
యున్నట్టి చందమో - యర్వీశ! నాదు
కన్నులం గట్టిన - గతి నున్నదిపుడు 5980
యిను మెపాషాణ - మెహృదయంబు నాకు
తునిసి వ్రయ్యలుగాదు - తోడ్తనె యిపుడు
అకలంక చంద్రబిం - బానను రాము
నకట! కానల కెట్టు - లంపితి వయ్య!
భరతుండు దొరయైన - పదునాలుగేండ్ల
తరవాతఁ జేరుసీ - తానాయకునకుఁ
దానేల సొమ్ములో - ధరణి యీనేర్చు

కానిండు పిత్రేకర్మ - కర్త లౌవారు
నియమించు శిష్యుల - నిల్పి బంధులకు
ప్రియముతో భుజియిం పఁ - బెట్టిన వెనక 5990
వత్తురే మిగిలిన - వంటకంబులకు
నుత్తములగు వార - లుపనాస ముండి
కొమ్మలు పడవేసి - కోసె దుమనిన
సమ్మతించునటు వ - ధము లెచ్చోట
రాముఁడు భరతుచే - రాజ్యంబు మరల
కామించునే యెఱిఁ - గఁగ లేవుగాక
నక్కలు దిన్నట్టి - నంజుఁడు గొంత
చిక్కిన మేయునే - సింగంపుఁ గొదమ ?
యాగ శేషములైన - యీ సాధనములు
యాగార్హ మనియన్యుఁ - డా సించునేల 6000
మనుజేశ ! నష్టహో - మారైన మఖము
మునుపటి సారమ - మ్మడుపోవు మథువు
ఏమిటికినిఁ గొఱ - యే ? రాముఁ డెట్లు
గావింప నెర్చునొ - క్కనిచేతి ధరణి
వొరులధర్మము సేయ - నోర్వని యతఁడు
మఱిచితప్పిన నధ - ర్మము సేయగలఁడె ?
యెంత లేదని యున్న - నెఱిఁగము గాక
పంతంబు పూనిఁ బె - ప్ప గదల్చి నంత
పదునాల్గు లోకముల్ - బాణాగ్ని చేత
సదమదంబులుగ భ - స్మముసేయఁ గలఁడు 6010
వీల్లెక్కు వెట్టిన - విలయంబు సేయు
నెల్ల భూతములకు - నేక కాలమున

శర వహ్నిశిఖలకు - శరనిధు లెపుడు
పొరలింపఁ జాలునా - పోకనంబుగను
అట్టి మారాఘవుఁ - డక్కట! వెట్టి
పట్టి యీకైకచే - బాము లందగిలె
గొప్ప చేఁపకుఁజిక్కు - కొండుక మీను
చొప్పునం జిక్కెని - చొచ్చేసీకు నతఁడు
వనితలకును గతి - వల్లభుఁ డందు
వెనకపుత్రులు గతి - వివరించి చూడ 6020
నన్నునీవును నాదు - నందనుం డిపుడు
మిన్న కవిడిచి యే - మేలు గాంచితిరి?
నీవు నన్నును నిన్ను - నీవారి రాము
గావక చెరిచితి - కైకేయి కొఱకు
భరతుఁడు నీయాలు - బ్రతికినఁ జాలు
కరమెచ్చి యెవ్వ - రెక్కడఁ బోయిరేమి"

—. దశరథుఁడు మూర్ఛపోవుట .—

అనుసంతి దుఃఖితుం - డైరాజు చాల
మనములో నార్తి ము - మ్మడిగాఁగ వగచి
యిన్నియాపద లొంద - నేమి పాపములు
మున్ను చెసితినో రా - మునివంటి కొడుకు 6030
విడిచి పోయెనటంచు - వెడవెడ మూర్ఛ
లడరంగ మునిశాప - మనుభవ్య మనుచు
చింతఁ గౌసల్యకుఁ - జేదోయి మొగిచి
యంతయుఁ దనమది - కపుడు దోఁచుటయు
గాకుత్థకుల మౌళి - కౌసల్యతోడ

నాకథా వృత్తాంత మ - ప్పుడిట్లనియె.
"రమణి! నిపు ప్రసన్ను - రాలవు గమ్ము
శమియింపు నాతప్ప - సయిరించి మదిని
నెల్లరకునుఁ జాల - హితముగా మెలఁగు
చల్లని మాటల - సాధ్వివి నీవు 6040
నాకు నప్రియముగా - నడతువే యెల్ల
లోకంబులందుల - లోలనేత్రులకు
వల్లభుం డెటువంటి - వాఁడైన నతఁడె
తల్లియుఁ దండ్రియు - దైవంబు సుమ్ము
యేనన నేల? నీవె - ఱుఁగవే సతుల
కైన శాస్త్రార్థంబు - లఖిల ధర్మములు
కడలేని శోకసా - గరములో మునిఁగి
యడలెడు నాతోడ - నప్రియంబులుగ
యేమైన ననరాకు - మిఁకమీఁద నన్ను
నేమి సాధించెద - వీవని పలుక" 6050
విభుని దైన్యోక్తులు - విని మేనువణఁక
సభయయ్యె చేరికొ - నల్య నాయకుని
కేలుఁదమ్ములు రెండు - కెంగేలనెత్తి
చాల శోకమున మ - స్తకమునై నునిచి
కనుఁదమ్ములఁ జేర్చి - గండ పాళికల
నునిచి పేరెదనంట - నొత్తి యిట్లనియె॥

—: కౌసల్యభర్త నూరడించి మన్నింపుమని వేడుకొనుట :—

"ఓదేవ! మొక్కెద - నోర్చి కొమ్మిటుల
నీదు చిత్తంబున - నిలుపుదురయ్య

పతివేడు కొనఁగ నె - పంబైన నడక
యతివకు నిహపర - హాని గావించు 6060
దాసికి సిల్లాలి - తనమేల కల్గు?
నైననే నాపన్న - నైత్రోయ రాని
పుత్ర శోకమ్మునఁ - బొగులుచు రాజ
మాత్రుఁగా నెంచి యీ - మాట లాడితిని
అత్యంత సకల ధ - ర్మాచారనిధివి
సత్య సంధుఁడవు రా - జర్షివర్యుఁడవు
ఆడరానివి మిమ్ము - నని నేరంబు
చూడక ననుదయఁ - జూచి రక్షింపు
పగవారిచే బాధఁ - బడవచ్చు గాక
జగతీశ ! శోకంబు - సహియింప రాదు 6070
రాముఁడు ననుఁబాసి - రాత్రులైదయ్యె
భూమీశ ! ఐదేండ్లు - పోలె వేగితిని
తెలియుదే మీకు న - దీ వేగమునను
జలధిపొంగిన లీల - జానకీ విభుని
యెడవాయుటనుఁ జేసి - యేవేళ మదిని
విడువని దుఃఖంబు - వేరులు వారి ''
అని కొంతయూరట - యైన కౌసల్య
వినయ భాషణములు - వినుచుండునంత
సాయంసమయమయ్యె - జనపతి నిదుర
వోయెనప్పుడు మనం - బున తాల్మివొంది 6080
నిదుర కంటికివచ్చు - నే యట్టివాని
కదియు నాసన్న మూ - ర్ఛాంతరంబయ్యె
తోడన తెలివిడి - తో కనువిచ్చి

వ్రీడావతీమణి – వెలఁది కౌసల్య
అడుగు లొత్తుచునుండె – నమ్ర్గద్ధమోము
కడకంటఁజూచి చెం – గటఁ జేరఁబిలిచి
"ముదిత! నీతో నాదు – మొదటికార్యంబు
విదితంబు నేయుదు" – వినుమంచుఁ బలికె.

—. రాజు కౌసల్యతో దానుమున్ను మునికుమారునిం
బ్రమాదంబునఁ జంపినవార్త చెప్పుట :—

"ఎల జవ్వనంబున – యిగురాకుఁబోణి!
యిలనాలు చెఱఁగులు – నేలుచునుండి 6090
యువరాజనై యజుఁ – డున్నకాలమున
నవినీతి నినుఁబెండ్లి – యాడకమున్ను
నసమాన దివ్యశ – స్త్రీస్త్ర వర్గమున
నెసఁగుచు విధిచేద – మిటులున్న కతన
ప్రాప్తమైనట్టిమ – హా శాపమొకటి
గుప్తంబుచేసి వా – కొన నైతిమున్ను
ననుభవింపఁగ దరి – యయ్యె నేడాకు
దినము లాయెను కళల్ – దేఱుచునున్న
చంద్రుఁ బోలిన రామ – చంద్రుని మొగము
చంద్రశీతలగంధి – చక్కఁగాచూచి 6100
వోర్వలే నికనని" – యున్నట్టి తెఱఁగు
సర్వంబురాజు కౌ – సల్యతోఁ బలికె.
"రవిమండలము సహ – స్రకరాళిచేత
నవనిపైఁ గలనీర – మంతయుఁగ్రోలి
వేసవిఁగనుపించి – విశ్వమంతయును

గాసిల్ల తపియింపఁ - గాఁజేసెనంత,
దక్షిణాయనముగా - ధర తాప శాంతి
దీక్షగైకొని నట్ల - దిందు పడంగ
వానకాలమువచ్చె - వసుమతికెల్ల
నానంద కరమయ్యె - నంబుదాగమము 6110
ప్రావృషేణ్యాంబుద - పటలంబునిండి
యావేళ దట్టమై - యల్లె నెల్లెడల
నుప్పొంగి భేకమ - యూర చాతకము
లప్పుడు చెలరేగి - యానందమొందె.
కాలువలేఱు వే - కముగాఁగ పాము
వేలగట్టినరీతి - విలసిల్లెజల్లు
యెఱుకులు దడిసి య - ట్టిట్టు వోవలేక
జొరఁ బారె జడిసి ప - క్షులు కులాయముల
సెలయేఱులను మీఁగు - శిఖరులరీతి
బొలిచె గజంబు లం - బు ప్రవాహముల 6120
వామలూరుల వచ్చు - వ్యాళంబు లనఁగ
భూమీంద్ర గుహల నం - బు రయురంబు లుబ్బె
అట్టిచో నెవ్వరి కై - ననుం జేసి
నట్టికర్మము లెందు - నను భావ్యమగుట
గొప్పలై కెంజాయ - గుదులైన పువ్వు
లొప్ప మోదుగుఁ జెట్లు - లున్నతిఁ బెనిచి
నిగనిగమను నెఱ్ఱ - నిమహోఫలముల
దగునట్టి ముశిని నెం - తయుఁ బ్రోచేసి
సన్నఁ బువ్వులును ప - చ్చనికాయ లమర
గున్నమామిడి బడఁ - గొట్టిన రీతి 6130

దుర్జాతి కైకేయి - తోఁ జెల్మిచేసి
వర్జించి నినువంటి - వరపుణ్య సతుల
కన్నుగానక యున్న - కల్మషరాసు
లన్నియు నీవేళ - ననుభవింపంగ
కారణంబగుట న - క్కాలంబు నందు
జోహున వానవం - చుక కురియంగ
నొకనాడు చీకటి - నొంటి వేటాడ
నకలంకగతివిల్లు - నమ్ములుఁ దాల్చి
సరయూ తటంబున - జలములు గ్రోలు
కరటిభల్ల వరాహ - కాసారవళుల 6140
వేటలాడఁగ చెంత - వెదురు గుంపులను
వాటంబుగాఁ బొంచి - వన మృగశ్రేణి
వచ్చుతేవునఁ గాచి - వాఁడియ మ్మొకటి
యెచ్చరికను బట్టి - యేనుండు నంత.
పువ్వుఁ బోడి ! యపూర్వ - బుడబుడధ్వనుల
దవ్వుల నొక్కనా - దము చెవిసోఁక
ఆశబ్దమేనుగ - డని ని శీధమున
వేశల మతిశబ్ద - భేది సాయకము
గంధించి వ్రేసినఁ - చనుమరనాఁకె
సింధురం బనియుంటిఁ - జెప్పెడిదేమి 6150
ఆచాయహాతాత - హామాతయేల
నాచను మఱువచ్చి - నాఁకె నీయమ్మ
యీతూర్ధ నిశియందునే - నిట్లు గొనుచు
బోయెదుచో యతి - పుత్రునిమీఁద
అకట తపస్వివిం - డనక యిటేయ

నొకరికిఁ జేయనే - నొకనాఁడు కీడు
కనికని వాఙ్మనఃకాయ కర్మముల
జనుల కెవ్వరికి నై - చ్చటనెగ్గుదలప
అటువంటి వానికీ - యాయుధ మరణ
మెటుల ప్రాసితి విధి - యీతలయందు ! 6160
"మునిచర్య వానిన - మ్మునఁ బడవైచి
కనిలేని వాఁడేమి - గట్టుకోఁ గలఁడో ?
గురుతల్ప గమనుఁడౌ - ఘోర పాతకుని
కరణి వీఁడునుఁ గూలు - కల్మషంబులను
కడచేరి వృద్ధులై - కాల్మోచి పుడమి
నడుగిడ నోపక - యంధులునైన
తల్లిదండ్రులకు నై - తనమదిలోన
బల్లటిల్లెదఁ గాని - ప్రాణాశగాదు
పూని యే నిన్నాళ్లు - బోషింతువారి
దీనులైరిక నేది - దిక్కు వారలకు ! 6170
యీయమ్మ ముగురికి - హేతువైనాఁటె
నాయమ్మ నేమని - యనఁ గలవాఁడ "
అనుచు మానిసిమాట - లాచాయఁ బొడమ
వినిగుండె భగ్గని - విల్లు నమ్ములును
నవనిపైఁ బడవైచి - యంగంబు చాల
వివశత్వమున మిన్ను - వితిగిపైఁ బడిన
బాగున మిగులనా - పద నొంది యేను
వేగంబె యటపోయి - వీక్షించు నపుడు
వీడెడి జడలతో - వెలవెలనైన
వాడిన మొగముతో - వరదలై తొరుగు 6180

రొమ్ముగాయము నెత్తు - రుల తోడఁ దనమొ
గమ్ము జేర్చిన జల - కలశంబుతోడ
ధూళి బ్రుంగిన మేని - తోడనుండుచును
కాలునుఁగేలును - గదలింపలేక
యున్నట్టి మునిచెంత - నొయ్యనచేర
గన్నులాతఁడు వీచ్చి - కాకుస్థ కులముఁ
జెఱపఁజూచిన యట్లు - చెంతనున్నట్టి
పరము పాతకుఁ దన్ను - భావించి చూచి
నాపేరు నారాక - నడిచిన తెఱఁగు
నాపుణ్యనిధి విని య - డలుచుఁ బలికె. 6190
"కలుషాత్మ! నీటికి - గావచ్చునన్ను
నలుగునఁబడవేయ - నందు నీకేమి
చేకూడె నేనీకుఁ - జేసిన దేమి?
యేకతనం బ్రెళ్ల - నేసితి రాత్రి
తనపాటుచేఁ దన - తల్లిదండ్రులకు
ననరాని యాపద - లన్నియుఁజెందె
దప్పిచే నుదకంబు తా - దెత్తుననుచు
యివ్వుడు నారాక - కెదురులుచూచి
యేమని యెంతురో? - యెట్లున్న వారొ?
యేమయిపోదురో! - యేమి నేయుదును? 6200
ఈ పాటు నీచేత - నేబడుటయ్యె
నేపాటు బడుదురో - నిటమీద వారు!
తపములు నెఱుక శా - స్త్రంబులు నేమి
యుపకారమున కయ్యె - నొక్కని చేతి
వ్రేటుచే నన్నియు - వీటికిఁ బోయె

నేటి ధర్మము మోచు - నేధాత్రి నిన్ను
దురితాత్మ! వృద్ధుఁ డం - ధుఁడు నాదుజనకుఁ
డెటిఁగె నేనియు నిన్ను - నేమన నోపు?
అనవలసినమాట - యంటిఁ గాకతఁడు
తనయోగ దృష్టినిం - తయుఁ జూచెనేని 6210
యినవంశమంతయు - నిపుడె కోపాగ్ని
కనఘు తేజమునఁ బూ - ర్ణాహుతిసేయు
తబ్బిబ్బు రాకుండ - దశరథ! నీవు
గొబ్బున నమ్మాని - కుంజరుతోడ
యీశాలిత్రోవనే - యేఁగి యమ్మునికి
వాకొమ్ము నాదుర - వస్థయింతయును
ఆమీఁద నెటులైన - నయ్యెడుఁగాక
యీమునీంద్రుని శాప - మందకు మిపుడు
జలవేగమున దరుల్ - సమసినరీతిఁ
గలఁగెడు నీయమ్ము - గాఁడి ప్రాణములు 6220
తాళనే నస్త్రమే - దనకు నీచేత
వేళంబె యీతూపు - వెడలింపు మని"న
విని యే ను బాణంబు - వెలిపుచ్చి నపుడె
చనుప్రాణములుమునీ - శ్వరునకు నిపుడ
యేమిసేయుదునని - హెచ్చు జింతించు
నామోము చూచి దీ - నత మాని పలికె,
" నెమ్మదిలోఁ గొంకు - నీకేల నాటు
నమ్మునియ్యక బ్రహ్మ - హత్యకు వెఱచి
యేను విప్రుఁడనని - యెంచకు భూద్రి
మానవేశ్వర నాదు - మాత నైశ్యుండు 6230

తనతండ్రి యటుగానఁ - దగదీ విచార
మనుమానములు - మాని యలుగు వారింపు''
అనియుర్విపై బడి - యడలుచోఁ జేరి
తనయమ్ము దీసిన - దాని వెంబడినె
అతఁడసువులఁ బాసి - నంత నాయా ర్తి
యతివ ! యే మనువాఁడ - నట్లు శోకించి
వారికీ తెఱఁగు స - ర్వముఁ దెల్పకున్న
తీరని పనియని ధృ - తిపూని యేను
మునికొమారుఁడు దెచ్చు - మొదలింటి కలశ
మున సరయూజలం - బుల నిండనించి 6240
కొనిపోయి చూచుచో - కుంభినిమీఁద
యనదలై యేనేమి - యనువాఁడ నబల !
తెక్కలు విరిగి ధ - రిత్రిపై బులుఁగు
లొక్కటఁ బడియున్న - యూహఁ గన్పట్ట
తనరాక వారలు - తనయుని రాక
యనితలంపుచు నుండ - నణఁకువఁ జేరి
నిలిచిన యంత మా - నివరేణ్యుఁ డాత్మ
గలఁగుచుఁ దనయుండె - కానిట్టులనియె. 6250
" ఓయజ్ఞదత్త ! యి - ట్లుందు రే నీవు
వోయి యిప్పటికింత - ప్రొద్దుగావచ్చె
దప్పిచే నలసి నీ - తల్లియుండంగ
నిప్పుడు తామసం - బేల చేసితివి ?
యెగ్గుచేసితినొ నీ - కీసరయువున
నగ్గలికను క్రీడ - లాడుచుండితివొ
మఱచితివో నీవు - మమ్ముఁ బ్రోచుటకు

నరుచిచే వేసట - యయ్యనోనీకు
పదములుఁ గన్నులు - ప్రాణముల్ నీవె
యిదిగాక మాకు ది - క్కెవ్వ రున్నారు ?
మాఱుమాటాడవు - మాతోడ నంధ
కారంబులోఁ బంపఁ - గాదు నిన్నని యెమొ 6260
జలములు దెచ్చితే - చయ్యన " ననుచు
పలుమారు విలపించి - పలుక నవశ్యాని
మాటలు వినినాదు - మదిలోన భీతి
వాటిల్ల నేమియుఁ - బలుకంగ నోడి
పలుకక తీరని - పనిగాన దంప
తులతోడ నే నార్తి - తోనిట్టు లంటి.
" తాపసోత్తమ ! నీదు - తనయునిఁ బంపు
పావర్తనుఁడ మీ - పట్టి నేఁగాను
విశదంబుగా నన్ను - విను మినకులుఁడ
దశరథుండన నయో - ధ్యా పట్టణంబు 6270
పాలించువాఁడ ని - ప్పటినర్ధ రాత్రి
వేళ సేనదిపొంత - వేఁటాడ పచ్చి
యొకసద్దువిని గజం - బోయని వింట
యొకతూపు తొడిగి యే - యుటయు నచ్చోట
" హాతాత " " హామాత " - యను మానవోక్తి
వీతేర గుండియ - ల్రీలివడంగ
నదరుచు నేఁ బోయి - యాప్రేటు వలన
మెదడునెత్తుటఁ దోఁగి - మేదినిఁ ద్రెళ్ళి
కడునార్తితో జల - కలశంబు మోఁద
బడియున్న యమ్మునిఁ - బాలకుఁ గాంచి 6280

ఆయన యనుమతి - నాయమ్ము దివియఁ
బోయె వెంటనె ప్రాణ - ములు నిమేషమున.
ఈమాట మీతోడ - నెఱిఁగింప వలసి
యీమహానివర! వచ్చి - యున్నాఁ డనిచట
తగునాజ్ఞ సేయుఁడు - దండనీయుఁడను
తెగరాని పనిగాదు - తెలుపుండు తెఱఁగు"
అనిన వారలు కులి - శాహతులైన
యనువున మూర్ఛిల్లి - యంతన తెలిసి
చేతులు మొగిడించి - చెంగట నున్న
నాతోడ నమ్మూనిఁ - నాయకుం డనియె. 6290
"నరనాథ! యెంచువా - రప్రస్తులైన
పరమ సంయముల కా - పదలు చేసినను
చెడు నింద్రుఁడైన నీ - చేసిన పనికి
చెడిపోవు నెంతయీ - ఖ్యాతియేలు వాఁడు
తననేర మెఱుఁగుట - ధర్మంబు మంచి
పనిచేసితివి నాదు - పజ్జకు వచ్చి
చేసిన దోషంబు - చెప్పక నీవు
మూసియుంచిన ఋణం - బున నీశిరంబు
పదియారు ప్రయ్యలై - పడు నిలమీఁద
నదిదప్పి నింకనెటు - లైన నీకేమి 6300
యిది జ్ఞానకృతమైన - యిక్ష్వాకు కులము
తుదిముట్టి యింతక - త్రుంగు నంతయును
యింతచేసిన వాఁ - డ విప్పుడ యతని
చెంతనిల్వుము మాకు - జీవంబు లతఁడ"
అని నన్నుఁ బల్కిన - యట్లనే వారి

దనమూపు పైనుంచి - తనయుని చెంత
నునిచిన యంతన - య్యుగళంబు శోక
వనరాశి మునుఁగుచు - వాతెఱ లెండ
వేఁడి మాతనయుండు ? - వేఁడి ధార్మికుఁడు ?
వేఁడి తపోనిధి ? - వేఁడి యుత్తముఁడు ? 6310
వీఁడా మహాత్ముండు - వీఁడా సుతుండు
వీఁడా కృతార్థుండు - వీఁడా ఘనుండు ''
అనిచేరి తమ చేతు - లతనిపై నైచి
కన నోర్వరానిశో - కంబుల ముంఁగి
పావనాత్ములు చాలఁ - బలవించి మూని
యే వినుచుండంగ - నిట్లని పల్కి.
'' అదియేఁటి కన్నమ - హోత్మ ! మాతోడ
మదినల్లితివో యొక్క - మాటాడ వేల?
యీనేలఁ బడియుండ - నేటికి నీకు
మానుపుఁజెల్లదే - మాయా ర్థి నీకు 6320
యిదెనేడు నీజన - యిత్రి శోకింప
మదిఁ గనికరముంచి - మానుప వేల?
శ్రవణ హితంబుగా - శాస్త్ర పురాణ
నివహమెవ్వరి చేత - నే విందునింక
సమయోచిత క్రియల్ - జపములు దీర్చి
తమకు నెవ్వాఁడు వం - దన మాచరించు
అలసి యాకొన్న వా - రని కందమూల
ఫలములెవ్వఁడు మాకు - భక్తితో నొసఁగు
కన్నుల నిరువురఁ - గానమీ మమ్ము
నన్న ! రక్షింప - సమర్థుఁ డెవ్వాఁడు 6330

మముడించిపోవ ధ - ర్మముగాదు నీకు
తమకడ కేతెమ్ము - తనయ ! యీ ప్రొద్దు
తెపు మువ్వురముఁ గో - రిన యట్టియెడకు
వేపోద మొంటిగా - విడిచి పోఁజనదు
వినవేని యిప్పుడే - వెంబడి వచ్చి
యినతనూజుని వేఁడి - యేనిన్నుఁ దెత్తు
అనిశంబ దీర్ఘాయు - వనుచు దీవించి
నినునొక్క- వేఁటకా - నికిఁ గోలుపోతి
నెక్క-డ దశరథుఁ ? - డెచటి యయోధ్య ?
యెక్క-డి మనమునీ? - వెక్క డి రాత్రి? 6340
గురియైతి వీయంప - కోల పెట్టునకు
సరసిజగర్భుఁ డి - చ్చట నెన్నెయిట్లు
హరిహయు వీట ఱే - త్రాచార ధర్మ ;
నిరతుల సౌఖ్యంబు - నినుఁ జెందుగాక !
జనమేజయు యయాతి - సగర దిలీప
జనకాది లోక వా - సము గాంతుగాక !
నిజతప స్వాధ్యాయ - నిధులైన వారు
యజన పరాయణు - లైనట్టివారు 6350
భూదాన గోదాన - ములనుంచువారు
పేదల కన్నముల్ - పెట్టిన వారు
యేక పత్నివ్రత - హితులైన వారు
వాకొన్న సత్యంబు - వదలని వారు
గంగలో మేనులు - గడతేర్చు వారు
సంగతి గురుపూజ - సల్పిన వారు
యే లోకములు గాంతు - రిచ్చలు మెచ్చ

నాలోక సౌఖ్యంబు - లందుము నీవు
తలఁపనేరక నిన్నుఁ - దమి వధియించు
కలుషమానసుఁడు దు - ర్గతి నేఁగుఁగాన ''
అని యుదకక్రియ - లాచరించుటయు
ముని కుమారుఁడు స్వర్గ - మున కేఁగునపుడు 6860
వరవిమానంబుతో - వాసవుతోడ
ధరణిపై శోకించు - తల్లితండ్రులను
గనుఁగొని గగనమా - ర్గంబున నుండి
వినయంబుతో వారు - వినఁగ నిట్లనియె.
'' అనఘాత్ములార ! మీ - యంఘ్రి పద్మములు
కనిగొల్చి యుత్తమ - గతులు గాంచితిని
మీర లింకేల యి - మ్మేదిని నుండ
రారండు వేగ స్వ - ర్గంబు చేరుదము
యెఱఁగక వధియించె - నీ రాజుతన్ను
కరుణించి కావుఁ డ - కల్మషుఁ డతఁడు 6870
పోయెది '' నని ముని - పుత్రుండు పోవ
కాయముల్ పుత్రశో - కమున వ్రేగైన
నామునిశోకాస్తుఁడై - తాల్మి లేక
నేమున వచ్చిన - స్నేహించిపలికె.
''ఇననంద ! వినుఁ జీవి - తేచ్ఛ నేనొల్ల
తనకుమారుని మున్ను - ధరణిపైఁ గూల
యేయమ్ముచే నేసి - తేయమ్ము నన్ను
నాయమ్మసంధించి - నాయమ్మనాట
యెఱఁగమిచే నీకు నీ - బ్రహ్మహత్య
పరిహృతంబయ్యెనీ - భాగ్యంబుకతన 6880

ఏనసేమాయె మా – యట్లనె నీవు
నూనులంగని పుత్ర – శోకంబుచేత
మృతినొందుమని "శపి – యించి తానంత
మృతుఁడయ్యె జాయాస – మేతంబుగాఁగ.
దానఫలంబు దా – తనుఁబొందినట్ల
యానాటిఁ మునిశాప – మాసన్నమయ్యె.
చిన్ననాఁడేనుచే – సినకర్మఫలము
వెన్నాడిమేనఁబ్ర – వేశించె నిపుడు
చాన యపథ్యభో – జనమునమేన
మానకవ్యాధి ము – మ్మరమైన యట్లు 6390
మునికుమారచ్ఛేద – మున నైనపాప
మనుభవింపఁగఁ గైక – యనుకూలయయ్యె.

—: దశరథుఁడు రాముని దలఁచు కొనుచు మృతినొందుట :—

వినరాదు నీమాట – వీనులనిపుడు
కనరాదు నీశుభా – కారంబు నాకు
యిపుడెవోయెడఁబ్రా – ణ మిఁకనైన రాముఁ
డుపకారియై వచ్చి – యుండినంజాలు
బ్రదుకుదు నటులైన – పంకజనయన !
యిది పురాకృతకర్మ – మేఁటికి దప్పు
నాయెడభయభక్తి – నడుచు రామునకు
నీయెడనపకార – మేమిచేసితిని ? 6400
తనయులు తనకేమి – తప్పుచేసినను
జనకుఁడు త్తముఁడైన – పడలిపోలేడు

యేకొమారుఁడు తండ్రి – కెదిరి యేమియును
వాకొనయూరకె – వనములకేఁగు ?
చలియించె బుద్ధియు – శమనకింకరులు
బలిమి నీడ్చుకపోవఁ – బదరుచున్నారు
యీవేళ రాఘవు – నెడబాసి యేల
జీవనం బిక మృతిఁ – జెందుటమేలు ?
ఎండకొంచెపు నీటి – నింకించినట్ల
నిందుతాపమున మే – నికి హానియయ్యె 6410
చంద్రాస్య ! వికసిత – జలజాతపూర్ణ
సాంద్రతగల రామ – చంద్రుమొగమ్ము
చేరి యేపుణ్యులీ – శ్రీంతురో యింక
వారివె స్వర్గాప – వర్గసౌఖ్యములు
పంచేంద్రియమ్ముల – పాటవంబెల్ల
నించుకయును లేక – యెనసిభూతముల
నలివేణి ! తైలహీ – న్యతనాఱు దీప
కళిక యోయన జ్ఞాన – కళ తెల్విమాసె
అని యింత పతిహంత – వని నీమనంబు
కనసేరనైతిఁ గై – కా ! యంచునగచి 6420
హాలక్ష్మణా ! సుమి – త్రా ! కోసలేంద్ర
బాలికా ! యనుచుఁ బా – పంబుచేబొరలి
హాజనకాత్మజా ! – యనిపిలాపించి
హాజలజేక్షణ ! – హారామ ! రామ !''
అనిప్రాణములఁ బాసి – యాదశరథుఁడు
చనియె నంతట నిశా – సమయంబునయ్యె.

—: రాజపత్నులు దశరథుమృతికై విలపించుట :—

నిదురవోయెనటంచు – నెలఁతలందరును
నిదురించి రందంద – నెగులుఁ బెట్టింప
నాయెడ నరుణోద – యంబైన నగర
గాయనమంగళ – గానరావంబు 6430
కలకలాయితశౌరి – కా కీరరవము
చెలరేఁగు బ్రాహ్మణా – శీర్వాదములును
నిండిన నగరిలో – నిద్దుర్ దెలిసి
యుండనుండిన వీక – చాబ్జలోచనలు
పరిచారకులుమ ద – ర్పణములుదాల్చి
గురుతరసౌవర్ణ – కుంభంబులందు
నొకట సుగంధహి – తోష్ణోదకములు
చకచకలీను ని – చ్చలపుచల్వలును
విరిపొట్నములుబహు – విధములైనట్టి
పరిమళద్రవ్యముల్ – భద్రాసనంబు 6440
నవరత్నమయభూ – షణంబులుఁ దిలలు
ప్రవిమలాజ్యంబు సం – పంగి నూనెయును
నారికేళములు తీ – న్నని ఖాదిరంబు
జీరకంబు నమర్చి – చెలు లామతింప
యినుఁడుదయించిము – నేలకోనేఁడు
జనపతి నిద్దుర – చాలింపఁడయ్యె ?''
అనిపల్కి-యుడిగెంపు – టతివలు హస్త
వనరుహాంబుల మహీ – వల్లభుఁజేఁ
యుతనిపాదంబు లొ – య్యన యొచ్చరింప
నతిశయదీర్ఘని – ద్రాతురుండగుచు 6450

లేవకూరకయున్న - లేములు వెఱచి
భూవల్లభుఁడు మృతిఁ - బొందెనే కాక
యింతులందరును కూ - యిడఁగ నాచెంత
యింతనంతట నున్న - యిగురాకుబోండ్లు
యేటివెల్లువఁ దృణ - బృందమోయనఁగ
గాటంపుభీతితో - గజగజవణఁకి
పుడమిపైనుత్పాత - ములఁబొగల్గప్పి
కడుమాయునక్షత్ర - గణము కోయనఁగ
తేజముల్దరగి ని - ద్రింపుచున్నట్టి
రాజీవనేత్రల - రామునిఁజొల్లి 6460
యాసుమిత్రనుఁజేరి - యద్దిరిపాటు
దోసవుమాట రం - తుగ లేపివలుక
దిగ్గనలేచి యా - తెఱవలిద్దఱును
బెగ్గడిల్లుచుఁబ్రబలా - పింపుచుఁజేరి
చుక్కలుఁదెగిపడ్డ - సొబగునవారు
నక్షత్రకయును ధాత్రి - నడలుచుంబొరల
యితరకులాంగన - లెల్లశోకింప
క్షితిపాలునగర మిం - చెను రోదనములు
హితులు రాజులుఁబురో - హితులు మంత్రులును
క్షితిజనంబునుఁగూడి - చింతించునపుడు 6470
రాజభామినులు మ - రందముల్గురిసె
రాజీవములనంగ - రాలుఁగన్నీట
రోదనంబులుబెట్టు - రొదసేయ దీప్తి
నాదిత్యుఁడుదోలంగి - నట్టిచందమున
చల్లఁగానాఁడు వై - శ్వానరలీల

వల్లభుఁడుండు భా – వంబు నీక్షించి
దశరథుశిర మంక – తలమున నునిచి

—: కౌసల్యవిలాపము :—

శశిముఖ కౌసల్య – చాలశోకమున
కైకేయి మోమున – క్కఁగఁజూచి యొరులు
వాకొనగారాని – వచనముల్ వలికె. 6480
"ప్రతినచేసుక యోసి – పాపాత్మురాల!
పతినందరునుఁజూడఁ – బదరి ప్రింగితివి
కడతేరెఁగోర్కె య – కంటకంబైన
పుడమియేలుము రాముఁ – బొమ్మనఁదగునె?
అక్కట! యేను కా – ననవిలో నొంటి
జిక్కిన గతి నీఁదు – చేతఁజిక్కితిని
పతిని మున్నిచ్చితి – ప్రాణేశుప్రాణ
తతియ నీకిప్పుడు – దాఁవోసితిని
మగనిఁజంపినయట్టి – మగువయెందైన
జగతిపైఁగలదె? యి – చ్చటనీవెకాక 6490
దీనకంబున విష – దిగ్ధాశనంబు
పోనీక భుజియించి – పొలిసిన యట్లు
మందరబుద్ధిచే – మనవంశ మెల్ల
ప్రమదఁజేసితి మాట – మాత్రలో నీవు
వనముపేరిట రాము – వనులకుఁబంప
దురపిల్లుఁదనుఁబోలి – దుహితృమోహమున
జనకుఁడింతకమేను – సగముగాఁగరఁగు
పెనిమిటియునుఁ బోయి – బిడ్డలవిడిచి

తానున్నచందంబు - తనకుమారకుఁడు
వీనులనెవ్వాఁడు - వినఁగలఁడొక్కొ! 6500
యెన్నఁడు నొకచింత - యెఱుఁగని సీత
విన్నని తెఱఁగెల్ల - విలపించునొక్కొ!
వనములలో సీత - వసియించుమాట
తనయహీనుఁడుగాన - తండ్రియెట్లోర్చు?
యేఁబతివ్రతనౌట - నీరాజువెంట
పోఁబోలు శిఖముఖ - మున నిల్వఁదగదు"
అనియేడ్చుఁగౌసల్య - సతివలందరును
బెనఁగొని శోకింపఁ - బృథ్వీత లేశు
మంత్రులందరునొక - మాటగాఁజాలు
మంత్రకోవిదులౌట - మానవేంద్రునకు 6510
గన్నట్టికొడుకు సం - స్కారంబుసేయ
నన్నలువుర నొక్కఁ - డైన నప్పటికి
వేళకు లేకున్న - వెడద కొప్పెరను
తైలపక్వముచేసి - ధరణీశుమేను
బుద్ధిమంతులుగానఁ - బోలినజాడ
సిద్ధార్థముఖమంత్రి - శేఖరుల్ గూడి

—: రాజపత్నులవిలాసము :—

అధిపుఁడైలద్రోణి - యందు నిల్పుటయు
నధికశోకమునఁ గు - లాంగనామణులు
నరనాథ! తమ్మున - నాథలంజేసి
విరతిచే నీవెట్లు - విడిచిపోయితివి? 6520

యెంతటికి నిమూల - మీకైక యీపె
పొంత నే క్రియప్రాణ - *ముల్నిల్పఁగలము ?
సీతనయులకును - సీకఁను మాకు
సీతకుఁగానట్టి - చెడుబుద్ధికైక
ఎవ్వరికిని మంచి - చేయనువార
మెవ్విధమో యని - యిలవ్రాలి వెడల
కలిమిచుక్కలులేని - గగనంబురీతి
చెలువుండులేనట్టి - చెలునచందమున
ఆ యయోధ్యాపురం - బటుపాడుచేరె
నాయినమండలం - బస్తాద్రిచేరె 6530
నెచ్చటఁబురములో - నేడ్పులునిండె
వచ్చెనంతటఁజెల - వార నవ్వేళ

——: మా ర్కొండేయులు వసిష్ఠునితో నరాజకమును చెప్పి వేడుట :——

వామదేవాత్రేయ - వత్సజాబాలి
జామదగ్న్యమృకండు - శరభశాండిల్య
గౌతమకపిలాత్రి - కణ్వాదివరను
లీతెంచి యందరు - నేకవాక్యముగ
సచివులలో వసి - ష్ఠమునీంద్రుఁజూచి
యుచితంబు నడపింప - కునికి నిట్లనిరి.
" రాజులేనట్టియీ - రాత్రి యుల్లముల
యోజింప నూరేండ్ల - యోజఁగన్పట్టె 6540
తనయులెవ్వరులేని - తరిఁ బిలిపించి
యొనరఁబట్టంబులే - కున్న నొప్పగునె ?

మహిం యరాజకమై యు – మాత్స్యులు చత్తు
రహరహంబును ప్రజ – లార్తినొందుదురు
వసుమతి పండదు – వానలు గురియు
వెసఁగవు ధర్మంబు – లెచ్చుఁబాపములు
మర్యాద లుడిపోవు – మఖములుసాగ
వార్యులనెంచ ర – ధ్యయనముల్ మాయు
మగల గణింపరు – మగువలు జనులు
తెగుదురు జన మని – దెస బలహీను 6550

బలియుండు మనసీఁడు – పరుల యిల్లాండ్రఁ
దొలఁగక నితరులె – త్తుకొని పోవుదురు
దేవదాయములు భూ – దేవ దాయములు
పొవునుఁ జెడిభయం – బులు పుట్టునెందు
సంగీతనాట్య ప్ర – సంగముల్ దప్పు
నంగంబులకు నిర్ణ – యంబులు దొలఁగు
వేడుకల్ చెల్లవు – విభవముల్ దీరు
కూడును రోగముల్ – కుంజరాదులకు
కలుగును వెత లస్త్ర – గరిమముల్ వోలయు
వెలలేక వర్తకుల్ – విడుతు రంగళ్లు 6560

తెరువులు నడవవు – దివ్యవస్త్రములు
పరిమళంబులునుఁ దా – ల్పరు రాజులెల్ల
మెదలరు పాఁడి న – మ్మిక లెల్లఁబోవు
పొదలవు పుణ్యముల్ – పొందునాపదలు
జాతిసంకరమగు – సత్యంబు దొలఁగ
నీతిమార్గమునిల్చు – నెయ్యముల్ దరగు
వావులు చెడిపోవు – వరుసలు దీరు

పోవును శుభములు - పొందు రోగములు
హేతిప్రదీప్తవ - హ్నికి రథంబునకు
కేతువు హేతువుల్ - కెలని చూపఱకు 6570
మనవంటి వారల - మనుకుల కెల్ల
మనుజేశ్వరుఁడు లేక - మరిదిక్కు గలదె?
మునువు రాజాజ్ఞచే - మూలల నొదుగు
చెనటు లందరుఁ బ్రకా - శింతురిట్లైన
అంగంబునకు దృష్టి - యటుల సమస్త
మంగళప్రదుఁడు నీ - మకు నృపాలకుఁడు
దిక్కులు వాలించు - దివిజుల శక్తి
యొక్క భూవరునందె - నుండు నేకముగ
న్యాయ మన్యాయము - నడపించు రాజు
సేయఁడే లేనిచో - జీకటి పగలు 6580
జలధివేలనుఁ బొలి - జవదాఁట రాదు
తలఁపున మామాట - ధరణి రక్షింపు
కట్టుము పట్టంబు - కర్తనుఁ దెచ్చి
గట్టిగా నీ వేడు - గడ యిందఱకును"
అనిన వసిష్ఠుఁ డ - య్యందఱం జూచి
తన మనంబునకు నెం - తయు హితంబగుట
మంత్రజ్ఞులైన సు - మంత్రాది రాజ
మంత్రులతో నొక్క - మాట యిట్లనియె.

—:భరతుని దోడ్కొనివచ్చుటకై వసిష్ఠముని దూతలనంపుట:—

"భరత శత్రుఘ్నుల - పాలికి మీరు
వెరవరులై నట్టి - వేగుల వారి 6590

ననుపుఁ డిప్పుడె జవ - నాశ్వంబు లిచ్చి
యనిన మీరలె పంపుఁ" - డని వాఁడు వలుక
నతఁడు జయంత సి - ద్ధార్థుల విజయు
స్తుతమతిశాలి న - శోక నందనుల
పయనముల్ సేయించి - "పనివూని మీరు
రయమునఁగేకయ - రాజన్య పురికి
పోయి కేల్మొడ్చి య - ప్పుడు వారితోడ
నీయర్థ మేమియు - నెఱిఁగింపఁ బోక
మేముపిల్చితి మని - మీరాడి వారి
కేమేర లుడుగర - లెప్పుడు గట్టి 6600
యనుపుదురో నేడు - నట్టి కట్టడనె
కొనిపొండ "నుచు మూని - కుంజరుండనిన
పయనమై సంభళ - బత్యంబు లంది
కయికాన్క లుడుగర - కట్టలు గొనుచు
ననుపంగఁ దగువారి - నటమున్నె పనిచి
వెనకఁదాఁ నయోధ్య - వెడలి యప్పురికి
పడమరగాఁ గొంత - పర్యంతమునకు
నడచి యుత్తర దిశా - ణములుగాఁ బెరుగు
నుపరి తాలంబను - నొకకొండ యుత్త
రపు దిక్కుగాఁ జుట్టి - ప్రసహించు నట్టి 6610
మాలినీ నదిదాఁటి - మార్గంబు లందు
జాలంగ పూర్వ ప - శ్చిమ దీర్ఘమగుచుఁ
దనరు ప్రలంబ భూ - ధరముఁ గన్గొనుచుఁ
జని యుత్తరముగన - శ్వముల మఱల్చి
అవల పడమర - నై పోవుచాయ

త్రోవనే నడచి యా - దూత లేవురును
జాడఁ బొంచాల దే - శంబులు గడచి
నాఁడెవారలు కరి - నగరంబు దాఁటి
గంగానదిని మీరి - కదలుచోఁ గుకురు
జాంగలకురు మహీ - స్థలముల నడిమి 6620
మార్గంబు వట్టి గ్రా - మంబు లేఱులును
నిర్గమింపుచు నొక్క - నిబ్బరంబుగను
కారండవక్రౌంచ - కలహంస చక్ర
సారస నిబిడయూ - థరదండ యనెడు
నది సదితోయ్యపయూ - నమహీరుహాంబు
నెదురు గన్గొనిమీరి - యెంతే రయమున
నహుగువారు కుళింగ - మను పట్టణంబు
తెరువుగా నిట్టుమ - తీ మహానదిని
దాఁటిదోసెఁడు నీళ్లు - ద్రావి యాక్రేవ
సాటికి నిగమ ప్ర - సంగముల్ సేయు 6630
ధరణీసురలఁ జూచి - తారు బాహ్లీకులు
హరిగేహములఁ జూచి - యచటి విపాశ
దెరువున దాఁటి న - దీ తటాకములు
సరగ నంగార్య సం - సక్రి మీఱుచును
వివిధ మృగంబుల - వీక్షించి వార
లవలఁదురంగంబు - లవియునోయనుచు
యెంచక చనుచు న - య్యెడ గిరి వ్రజము
గాంచి రాజహితంబు - గా భరతునకు
సేమంబుచే కూడ - క్షితి శోభనముల
చేమించి వారట్లు - చేరి క్రైకయుని 6640

సముఖంబునకుఁ బోవ – సమయంబు గామిఁ
దమకునాఁటికి నిల్వఁ – దగినచో నుండి
గ్రక్కున భరతునిఁ – గనుపించుకొనక
యెక్కడి వారొకా – నిమిడి యున్నంత

—: భరతుఁడు తన దుస్స్వప్నమును మిత్రులతోఁ జెప్పుట :—

తెలవాఱు వేళ ని – ద్రింపుచు నొక్క
కలగాంచి భరతుండు – కలఁగుచు లేచి
వేసట సంధ్యాది – విధు లాచరించి
బాసట లేక య – ప్పటి పరిజనుల
యుపలాలనము చేసి – యొకమాట యైన
నపుడు పల్కక చెక్కు – నందు చేయుంచి 6650
యున్నెడ ననుచరు – లూరట గాఁగ
నొన్ని వినోదముల్ – కొన్ని హాస్యములు
కొన్ని పదంబులు – కొన్ని పద్యములు
కొన్ని ప్రసంగముల్ – కొన్ని యాటలును
మఱిపింప నడపింప – మది నొక్కటియును
సరకుగాఁ జూడక – చాల చింతిలఁగ
నందొక్క నెచ్చెలి – యతని వీక్షించి
యెందు నిమిత్తమో – యిపుడు మీ మొగము
విన్నఁబాతిన దేమి – విధమని చేరి
విన్నపించినమాట – విని భరతుండు 6660
తెలుప నోరాడక – తెలపక మదిని
నిలుపనులేక వా – నికి నిట్టులనియె.
"యీ రేయి నాకల – యేమని పలుక

నేరుతుఁదమ తండ్రి – నెఱిగుంపు వీడ
మలిన వక్త్రముగట్టి – మలినుఁడై యొక్క
శైలాగ్రమున నుండి – జగతిపై వేఁడ
మడువు లోఁబడినట్లు – మరి తెలినూనె
పుడిసిటఁ ద్రావుచు – పొరలి నవ్వుచును
తలయంటు కొనినట్లు – దశరథ నృపతి
తిలమిశ్రితాన్నంబుఁ – దినుచున్నయట్లు 6670
తైల ఘట్టంబులోఁ – దల క్రిందుగాఁగ
వ్రేలుచు నున్నట్లు – విషరాశి యింకి
బీడయినట్లు జా – బిల్లి మిన్నెల్ల
బాడుగా ధరణిపైఁ – బడినట్లు వసుధఁ
గానరాక యదృశ్య – గతి నొందినట్లు
మానవేశ్వరుఁ డొక్క – మదదంతి కొమ్మ
వితిగిపోయిన యట్లు – వెలుఁ గొందువహ్ని
యెఱుమంట లుడిగి పో – యి శమించినట్లు
ధరి వగిలిన యట్లు – ధరణీరుహములు
దెరలియెండిన యట్లుఁ – దెక తేర గిడులు 6680
పొడి పొడియైనట్లు – భూమీశుఁ డినుప
నిడుద గద్దియ – నుండ నీలవర్ణలును
పచ్చని వారునా – పడఁతు లెత్తుకొని
యెచ్చటికో కొంచు – నేఁగిన యట్లు
గర్దభంబులు నాల్గు – కట్టిన రథము
కర్దమ క్షితినెక్క – కదలించి రాజు
మఱలి చూడక రక్త – మాల్య గంధములు
ధరియించి దక్షిణ – స్థలి కేఁగినట్లు

ఆ మహీపతి విక్ర - తాకార మైన
భీమరాక్షసి వట్టి - బెదరించినట్లు 6690
నీరీతి దుస్వప్న - మేఁగంటి నిందు
చే రాఘవున కైన - క్షితిపతి కైన
తనకైన మృతియాట - దప్పదుగాన
మొనచూపు నార్తిచే - మునిఁగిన వాఁడ
చలియించె శారీర - సంపద మనసు
కలంగెడు మాటాడఁ - గా వేసటయ్యె
యిందుల కెద్దియో - హేతువు నెఱుఁగ
పొందెడు భీతి యి - ప్పుడు దాఁపనేల?
తనమేని చాయ యుం - దప్పె నెన్నడును
వెనకటికిని నిట్టి - వెతసంద లేదు" 6700
అనిపల్కు చున్న - చో నల బౌరజనులు
కనిపించు కొనుచు కే - కయ రాజనగరు
చొచ్చి కొల్వున్న రా - జునకుఁగే ల్మోడ్చి
చెచ్చెర నయ్యుథా - జిత్తుకు మ్రొక్కి
పజ్జన యున్నట్టి - భరతునిం జేరి
బుజ్జవంబునఁ గొంత - పోరామి నడపి
శత్రుఘ్నుఁగని వసి - ష్ఠ సుమంత్ర ముఖులు
మైత్రితో మీరు సే - ముము వేఁడుమనిరి
మీతాతకును మీరు - మేన మామకును
ప్రీతితోవార లం - పిన కాన్కలిచ్చి 6710
"రండు మా వెంటకా - ర్యముమాకుఁ దెలిసి
యుండదు వారేమి - యూహించినారొ?
యిరువది కోటులై - హెచ్చైన వెలకుఁ

దరమైన యీసొమ్ము - తాతకు నిచ్చి
పదికోట్లు సేయు నా - భరణంబు లిమ్ము
మదిమెచ్చ మీమేన - మామకు ననుచు
చూపియిచ్చినఁ గైక - సుతుఁడది యంది
యోపి మోచిన యన్ని - యుడుగరలిచ్చి
వేగుల వారల - వీక్షించి భరతుఁ
డీగడ దెలియుంగ - నీక్షించి పలికె. 6720

—: భరతుఁ డయోధ్యకుఁ బ్రయాణమగుట :—

"మనరాజు రామల - క్ష్మణులుఁ గౌసల్య
యును సుమిత్రయు లెస్స - యున్నారె పురిని?
చలము రోషమును మ - చ్చరము నోర్వమియుఁ
గలుగు నాతల్లికిం - గైకకు సుఖమె ?
ఆకైక నాతోడ - నను మన్నమాట
వాకొనుం"డని పల్క - వారలిట్లనిరి.
"అయ్య ! నీ వడిగిన - యందరు లెస్స
నియ్యెడ నినుబొందు - నెల్ల సేమములు
నరదంబు దెప్పింపుఁ - డాలస్యమేల ?
సరగ విచ్చేయుఁడు - సాకేతమునకు" 6730
అనిన కేకయుఁజూచి - యనఘ ! మావారు
ననుఁ బిల్వనంప నం - దరు వచ్చివారు
పోయివచ్చెద ననుఁ - బుఁడు మీరలనిన"
నాయవనీశుండు - నొఁగాక యనుచు
శిరము మూర్కొని మీరు - చేరుఁ డయోధ్య
పరిణామమున మన - పార్థివో త్తముని

నడిగితి మ్రొక్కితి - నని వల్కు మతని
పడఁతుల సుతల మా - పైఁడియు నెపుడు
మఱువకుండనుము నె - మ్మదినేఁగు మనుచు
కరితురంగమ రత్న - కంబళ వస్త్ర 6740
వరభూషణాదుల - వ్వారిగా నిచ్చి
"తనవారి వెంటం గొం - దరిఁ గూర్చి భరతుఁ
బనిచిన కేకయ - పతి కుమారకుఁడు
ఐరావతాంశంబు - లైనవి యింద్ర
శిరదేశమునఁ దె - చ్చినయవి భద్ర
సామజోష్ట్రంబుల - జవ నాశ్వములను
నామేనమామ ప్రి - యంబుతో నొసంగి
సింగంబులన గ్రామ - సింహముల్ హతకు
రంగముల్ గొన్నిగా - రామున నిచ్చి 6750
యనిచినయంతఁ బ్ర - యాణ తత్పరతఁ
దనకిచ్చు వాన నా - దర మింత లేక
రయముతో చాఱలు - రమ్మని పిలువ
భయ పుట్టఁగాని స్వ - ప్నముగన్న కతన
చిడుముడి పాటుతోఁ - జేరి యవ్వలకు
గడమ వారలకు న - గ్గొల్లలోఁ దమదు
పయనంబు చందమే - ర్పఱచి వా రనుప
రయముతో నొకమహా - రథముపై నెక్కి
తానుఁ దమ్ముఁడు నయో - ధ్యా పురంబునకుఁ
బూని కేకయుల పం - పుడు మూకగొల్వ 6760
నుఱలి పట్టణ పూర్వ - మార్గంబు నందు
నహుగు వాహు సుధామ - యను నది దాఁటి

పడమర దిక్కుగాఁ - బాఱు హ్లాదినియుఁ
గడచి శతద్రువుఁ - గమియించి యేల
ధాన జనపదంబు - దాఁటి శీఘ్రమున
రా నందు నపర ప - ర్వట దేశములునుఁ
దరియించి యొకయేఱు - దాఁటి యాగ్నేయ
పురశల్యకర్తన - పురములు గడచి
తనచాయుఁ జైత్ర ర - థంబను వనము
గ్రమియించి గంగా స - రస్వతుల్ మీరి 6770
చని వీర మత్స్య దే - శము లుత్తరమున
తనరు బారుండాభి - ధ వనంబు చేరి
కాంచిదేవినిఁ గుళిం - గమునను నదులు
ప్రాంచల నగములు - భావించి యమున
చెంగట నొకరేవు - చేరి యుత్తమ మ
తంగజాశ్వములు సే - దలు దేర్చి బలము
విశ్రమింపఁగఁ గాల్య - విధులాచరించి
యశ్రాంతులై వార - లవలఁబోవుచును
పవనుండు మబ్బులఁ - బాపిన కరిణి
జవసత్వ భద్రేభ - సంఘంబు మీరి 6780
మట్టి చిట్టడవిదు - మారంబు రేయి
ఱట్టబయల్ సేయఁ - బరగు కాఱడవి
త్రోవగావచ్చి చే - రువనఁ శుధాన
మావల ప్రాగ్వట - మనునూళ్ల చెంత
భాగీరథి దరించి - బలముల తోడ
సాగి యాకుటి కోష్ఠ - శైవలినియును
గ్రక్కున ధర్మవ - ర్ధన పురి గడచి

యక్కడ తోరణ - మను నూఁదుచూచి
వోయి యామ్యమున జం - బూప్రస్థపురము
చాయ వసూధాఖ్యఁ - జను నూఁదుచేరి 6790
అక్కుండు గ్రుంక సౌ - రచ్చోట నిల్చి
యర్కవంశలలామ - మమ్మనునాఁడు.
అరుణోదయమ్మున - నఖిల సైన్యముల
దరలించి పూర్వ ప - థంబున వచ్చి
యుజ్జయినీ పురిని - నుద్యాన భూమిఁ
బజ్జలఁ జతురంగ - బలములు గొలువ
నందునాఁటికి నుండి - యవ్వలి దినము
నందు సూర్యోదయం - బగుఁవేల లేచి
బలముల వెంబడిఁ - బయనంబు చేసి
యలఘు వేగమున - జాశ్వంబు లెక్కి 6800
ముందర నన్నద - మ్ములు కొంత తురగ
బృందంబు నొకకొన్ని - యేనుఁగల్ వెంట
చను దేరమున్నుగా - సర్వ తీర్థంబు
దనరు నౌత్తానకి - దాటి రాఘవులు
మఱియనుం గొన్ని ని - మ్మగ లుత్తరించి
అరుగుచుఁ దురగంబు - లలసిన కతన
మనలక పడివాగె - మర్తు మావులను
వెస నెక్కి రఘువంశ - విభులు గదలి
నవియును నలసిన - నచట కళింగ
భవమైన యేనుఁగ - సై వారలెక్కి 6810
పోవనిచ్చి ప్రయోగ - మునుఁ బోలుకుటిక
యావల లోహిత్య - మనుపురి చెంత

కపివతి యనునది – గనియేకసాల
మపుడు వీక్షించిత – దగ్ర భాగమున
స్థాణుమతీ నది – చనిచూచి మహికి
వేణియై కనిపించి – వినతా పురమున
గోమతినది గనుం – గొని కళింగమున
రాముని తమ్ములా – రాపుంబు చేరి
కరిడిగ్గి యంచలఁ – గట్టిన హరుల
నిరువురు నెక్కి రా – నినుఁడ స్తమింప 6820
కాఱడవిని త్రోవ – గనిపింప దివిటి
భాతులతో వేగుఁ – బర్యంతమునకు
వచ్చి సూర్యోదయా – వసరంబు నందు
నెచ్చోట శుభచిహ్న – లేమియు లేని
తమ పట్టణముచూచి – తరణి వంశజులు
తమితోడ స ప్త రా – త్రమునకుం జేరి
అరదంబు పై నెక్కి – యపుడు సారథిని
బరికించి యిట్లని – భరతుండు వలికె
''తగఁజూచితే? సు – ధాధౌత సౌధములు
మిగులు శోభాలక్ష్మి – మించ వేమియును 6830
అధ్వయనములు యా – గాదు లైనట్టి
విధ్యుక్త కర్మముల్ – వెలయ వేమియును
రణదురుమణి సూపు – రంబుల వెలయు
గణికాజనంబు నే – కడల లేరైరి?
కేళికా వనములఁ – గ్రీడలు సల్ప
బాలికావళిఁ గూడి – పల్లవుల్ రాహు?
శృంగార వనములు – చెలువముల్ దిరిగి

చెంగలించుట లేక – చివ్వ నోయెడును
ఏ మగలశ్వంబు – లెక్కొక రాజ
నూనులు పురినెందుఁ – జూపట్టరైరి ? 6840
కొడిగెల యందుఁగే – కిలును హంసములు
నడయాడు నట్టి స – న్నాహ మేర్పడదు
జలజాకరంబులఁ – జక్రవాకాది
జలపక్షికలకల – స్వనములు మాసె
నా చూపులకునర – ణ్యంబునుం బోలె
యేచాయ సీపురం – బేలకో తోఁచె
పువ్వు లేమియులేక – పూఁదోట లేల
మవ్వముల్ దరగి రె – మ్మలు వాడువారె
కొసికాగురు కాష్ట – కర్పూర ధూమ
పేశల గంధముల్ – పెల్లుబ్బ వయ్యె 6850
చలుపలీనుచు మాంద్య – సౌరభంబులను
మలయదు దక్షిణ – మారుతాంకురము
కలిత వాదిత్ర పం – గళ వాద్యరవము
విలసిల్ల దొకచోట – వీధుల యందు
తొలఁగక కనిపించె – దుశ్శకునములు
కలఁగెడు చిత్తం బ – కారణంబుగను
మనవారి కెల్ల నే – మము లేకయేమి
పని పుట్టెనోకద – పట్టణంబునను"
అని చింతిలుచు నయో – ధ్యా పట్టణమున
దనమోల వైజయం – తంబను పేర 6860
గురుతైన పడమటి – కోట వాకిటను
బరగు గోపురము దా – భరతుండు చొచ్చి

వాకిటి కావళ్ల - వారలు లేచి
చీకాకు పడుచుండ - చేసన్న నాఁచి
ఆ కుమారాగ్రణి - యవల నేఁగుచును
కేకయసారథిం - గీ ర్తించి పలికె.
"వింటివే సూత యీ - వీడున్న లాగు
తొంటి రాజులుమేని - తోఁబాసినపుడు
యెట్లుండు ననివిందు - మెల్ల జనంబు
నట్లయున్నది సంది - యమొకింత లేదు 6870
తెఱచిన వాకిళుల్ - దెఱచిన యట్లు
పఱచిన కంబళ్లు - పఱచిన యట్లు
మూసిన యంగళ్లు - మూసిన యట్లు
వేసిన గొనులు - వేసిన యట్లు
కట్టిన గజములు - గట్టిన యట్లు
పట్టిన కైదువుల్ - బట్టిన యట్లు
నిలిపిన రథములు - నిలిపిన యట్లు
మలపిన దీపముల్ - మలపిన యట్లు
పడియున్న పొక్కిములు - పడియున్న యట్లు
చెడిపోవు మ్రుగ్గులు - చెడి పోవునట్లు 6880
చెదరిన చిత్రముల్ - చెదరిన యట్లు
వదలిన మేల్కట్లు - వదలిన యట్లు
మానిన శుభములు - మానిన యట్లు
పూనిన మఘములు - పూనిన యట్లు
విలువని సొమ్ములు - విలువని యట్లు
కొలవని వేల్పులఁ - గొలవని యట్లు
సేయని పూజలు - సేయని యట్లు

హాయన నేడ్పులు - హాయను నట్లు
యిటుపలె మున్నుండు - నే యీపురంబు
కిటుకులు వుట్టి సా - కేతంబు నందు" 6890
అని వేగమున మన - యరదంబు నడపు
మన తమ నగరు డా - యఁగఁ బోయి యచట
యీ తేరుడిగ్గి యీ - య్యన తండ్రి నగరి
కేతేర నచ్చోట - నెవ్వారు లేమి
గ్రక్కున మరలి యీ - కైకేయి నగరు
చక్కఁగాఁ బొచ్చి ప్ర - సన్నయై యున్న

—: కైక భరతునితో జరిగిన వృత్తాంతమును జెప్పి
రాజ్యమును బూనుమనుట :—

తల్లినిఁ జేరి వం - దన మాచరింప
"చల్లఁగా మనుమ" ని - చాల దీవించి
తడవులకై వచ్చు - తనయునిఁ జేరి
కడువేడ్క నిండారు - కౌఁగిటం జేర్చి 6900
ఆసీనుఁజేసి ప్ర - యంబుతోఁ జెంత
నాసీనయై కైక - యతని కిట్లనియె.
"అన్న ! మీతాత గృ - హంబీవు వెడలి
యెన్నినాళ్లాయనో - యెల్ల వాగకను
సేమమేకదా యీ - థా - జిత్తుండు సుఖియె?
నీమేనువాడె - నెంతే ప్రయాణముల"
ననవినిభరతుఁ" డో - యమ్మరో! నేడు
దినముబాయను వెళ్ళి - తెరువు నిద్రలను

వారెల్ల సుఖమున్న - వారలునాకు
కూరిమి నిచ్చిరి - కోరువస్తువులు 6910
అలసినవాఁడ మా - యయ్య యెచ్చోట
నెలకొని యున్నాఁడు - నిజమందిరమున?
కానక వెదకి యి - క్కడనుండు ననుచు
యేనిన్నుఁ గనుఁగొంటి - నెన్నినాళ్లాయె
తమతండ్రిఁజూచి యో - తల్లియేప్పరపు
ప్రమదంబు తోడనే - భామినియింట
నున్నవాఁడో పోయి - యుర్వీశు మోము
కన్నులుచల్లగాఁ గ - నుఁగొనవలయు
కాకచూపెదెతల్లి - కౌసల్య యింట
శ్రీకరమూ ర్తియై - చెలఁగు చున్నాఁడొ 6920
వేగవాకొను ''మన్న - విని భరతునకు
నాగుణహీనురా - లప్పు డిట్లనియె.
'' అన్ని గార్యంబులు - నటులుండ నీవు
తన్నుఁ గన్గొని వేఁడి - తండ్రియటంచు
అడిగెదీ వఖిలజ - నావళి ముదిసి
కడతేరియెట్టి లో - కమున కేఁగుదురు
ఆలోకమున కేఁగె - నవనిపాలకుఁడు
కాలమందరికినిఁ - గర్తయూఁగాదె
తగవున నోడిన - ధరనిండ బ్రబికి
తెగిపోయిననుఁ గల - దే విచారములు 6930
ఉండి యే ననుభవం - బుర్వియే లెడునొ?
గండెచ్చి బిడ్డలఁ - గనిపెంచఁ గలఁడొ ?
పగవారి గెలుచునో - పనికిరా నతఁడు ?

తెగిననుండిన నొక్క – తీరె చూచినను
కలవు సేయఁగఁబెక్కు – కార్యముల్ మనకు
తెలిపెద శుభము లం – దెడువేళ నీకు
యీవిచారముమాను – మీవంచుఁబలుక
భావించి తనగుండె – భగ్గున నవియ
దిగులుచే మూర్ఛిల్లి – తెలిసి హస్తములు
బగతిపైఁ బుణుకుచు – బాఱఁగన్నీరు 6940
తలయూఁపుచునుఁ బరి – తాపించి మదిని
కలగుచు నలుదిశల్ – కలయంగఁజూచి
కమలారిఁ బాయునా – కాశంబ పోలి
తమతండ్రి లేనట్టి – తల్పంబుఁగాంచి
అతని యాకారంబు – నతనివర్తనము
మతిఁదలంపుచు పలు – మాఱుఁ బేర్కొనుచు
వెతనొందు భరతుని – వీక్షించి కైక
హితమతి తాఁజే – రి యిట్లని పలికె.
"నరికిన వ్రూచం – దమున నేమిటికి
యురక నేలనుఁబడి – యొరలి యేడ్చెదవు? 6950
నినువంటి వానికి – నియతమే యిట్టి
పనిలేనిదుఃఖంబు – పైవేసి కొనఁగ?
మందరాచలమ్ముపై – మార్తాండుదీప్తి
చందాననీయచం – చల హృదయమున
గనిపించు దైన్యత – కళయేల మాని
మునుపటి శ్రుతి శీల – ములు మఱచితివె?
మాయన్న వలదు నీ – మదిఖేద" మనిన
నాయమ్మఁ గనుఁగొని – యతఁ డిట్టులనియె,

" శ్రీరాముపట్టాభి - షేకంబుచేసి
కోరిక లెల్లఁజే - కూర్చుకొన్నాఁడొ! 6960
హయమేధ రాజసూ - యాదిమయాగ
చయముగావింప దీ - క్ష వహించినాఁడొ !
తడవాయెఁ జూచియు - ద్దఱి నయోధ్యకును
వడిగ రండను కమ్మ - వచ్చు నోమాకు
యెప్పుడు చేరఁబో - యి మహీశు మొగము
తప్పకచూచి సం - తసము నొందుదుమొ?
అని తలంపుచువచ్చి - యమ్మ ! యేనెట్లు
విని యో ర్తు నీమహీ - విభుఁడు వోవుటకు
యేమిగారణమున మృ - తి నొందెరాజు
రామలక్ష్మణుల దో - రా ! భాగ్యమైన 6970
యిటువంటి తండ్రికి - నిహపరంబులకుఁ
గటకటా ! వారలే - కర్తలై మనిరి
రామలక్ష్మణు లుత్త - రక్రియల్ దీర్ప
నేమిటి కేఁ దండ్రి - కిచ్చోట నున్న
యోజింపఁగా నప్ర - యోజకంబయ్యె
నాజన్మ మిక నెందు - నావెతల్ దీరు
యేను మ్రొక్కిన నన్ను - నెవ్వారు దిగిచి
చేనిండ కౌగిటఁ - జేర్చుకో గలరు ?
ఎవ్వారు నారాక - కెదురులుచూచి
యవ్వేళఁ గనినంత - నాత్మఁ బొంగుదురు? 6980
తండ్రిలేనట్టిచో - దల్లియు గురుఁడుఁ
దండ్రియు నాకు సీ - తావరుం డొకఁడె
ఓయమ్మ ! యెచ్చోట - నున్నాఁడొ తెల్పు

మా" యన్న యపుడు ల - క్ష్మణునితోఁగూడి
చేరి యారాముని - శ్రీపాదయుగము
నూరటగాఁజూచి - యుడుకాహువాఁడ
రాజు లేనట్టిచో - రాఘవు చరణ
రాజీవయుగళి చే - రఁగదిక్కునాకు
యెందుఁజూచిన మరి - యెద్ది మాతండ్రి
జెందిన దురవస్థ - చేసున్న యపుడు 6990
యేమని నాతోడ - నెఱిఁగింపు మనియె!
నోమానవతి! విని - యూరడిల్లెదను
మఱుగు వెట్టక తెల్పు - మా" యనిపల్క
భరతునిఁ జూచిదాఁ - పక్కకెకవలికె.
"మీతండ్రి రామసా - మిత్రుల కొఱకు
సీతానిమిత్తంబు - చింతలం జివికి
కాలధర్మమునొందె - గంధసింధురము
కాలాయసోరుశృం - ఖలనుఁ బోలి
సద్ధర్మ సత్యపా - శంబులఁ జాల
బద్ధుఁడైయన విని - ప్రాణముల్ గలఁగ 7000
బిమ్మిటిగొని తన - పెంపెల్ల మఱచి
అమ్మరాఘవుఁడేమి - యయ్యె? సౌమిత్రి
యెక్కడికేఁగె? మ - హీ జాతయెట్టి
దిక్కున నున్నది? - తెలుపు" మీవనిన
దిట్టయై కైకయా - త్మీయ వర్తనము
బట్టుచు పట్టియా - పట్టికిట్లనియె.
"తానుతమ్ముఁడును సీ - తయుఁ గూడియేను
చేనొసంగిన నార - చీరలుగట్టి

అడవులకునుఁ బోయె - నన్న శ్రీరాము
నడవడియును నిజా - న్వయ వ ర్తనంబు
తనమదినెంచి హి - తంబని పలుకు
జననితో భరతుండు - జాలి నిట్లనియె.
" పరులసొమ్ముల కాస - పడియెనోలేక
పరకాంతలనుఁ బట్టి - బలిమిజేకొనెనొ!
పనిలేక యుడిచె - నో! బ్రాహ్మణశ్రేణి
ధనమెల్ల బ్రహ్మహ - త్య యొనర్చినాఁడొ!
యేమమ్మ! శిశువుల - హింసించువాని
భూమినుండఁగ నీక - పొమ్మనినట్లు
యీరాజు వనముల - కేటికిం దరమె?
శ్రీరామచంద్రు నూ - ర్జితపుణ్య నిధిని
కలతెరంగెల్ల ని - క్కముపల్కు మనిన "
కలుషాత్మ రాలైన - కైక యిట్లనియె
" నీవుపల్కినపాప - నికరంబునందు
నావంతయైన జే - యుఁడురఘూద్వహుఁడు
శ్రీరామపట్టాభి - షేకంబుచేసి
ధారుణి యేలింపఁ - దలఁచె మీతండ్రి
అది నే సహింపక - యాత్మలో నీకు
నిది హితమని యెంచి - యెల్లరు మెచ్చ
సీతతో నడవికి - శ్రీరాముఁ బనిచి
మీతండ్రిచే సర్వ - మేదినీ భరము
కైకొంటిఁ బట్టంబుఁ - గట్టెద నిన్ను
నీకునైచలపట్టి - నిర్వహించితిని
పడరాని పాటులం - బడి నాచలంబు

కడతేరె బ్రతికితిఁ - గాయంచు నుండ
నడుమంత్రమునవచ్చి - ననుఁ జిన్నబుచ్చి
చెడుబుద్ధివగుచు నే - డ్చెదు తెకతేర
రామునిఁ బాసియో - ర్వీఁగలేకరాజు
భూమిపైఁబడిమృతిఁ - బొందెఁ గావునను
మనయధీనము మహీ - మండలంబెల్ల
మునుపు వసిష్టాది - మునుల యనుజ్ఞ 7040
రాజన్యనకు నుత్త - రక్రియల్ దీర్చి
రాజవు గమ్ము ధ - రా చక్రమునకు ''

—: భరతుఁడు నైక నాక్షేపించుట :—

ననిన నచేతనుం - డైనకైక మొగముఁ
గనుఁగొని భరతుండు - క్రమ్మరం బలికె.
'' రామచంద్రుఁడు దశ - రథుఁడును లేని
భూమియేలు మనంగఁ - బోలునేనన్ను ?
నోరువనేర్తునే - యొకపుంటిమీఁద
కారంబువేసిన - గతిదాపమెచ్చె
చెట్టనై కులమెల్లఁ - జెఱపంగనీవు
రట్టుకోరిచి కాళ - రాత్రివైనావు 7050
నరపతి ప్రాణంబు - నకుఁ దెచ్చుకొనియె
నెఱిఁగక నినుఁదన - యిల్లాల వనుచు
నీతోడి చెలిమి వ - హ్నినిఁ బడినట్లు
మాతండ్రి కన్యాయ - మరణంబువచ్చె
దశరథుఁజంపి మా - తరము రాజులకు
యశమెల్లఁ బోకార్చి - యార్తిఁజేసితివి

ఏకారణము లేని – యీపాపచింత
నీకుఁగల్గగ నేర్చు – నే కాలగతిని ?
సతులైన యట్టి కౌ – సల్యా సుమిత్ర
లతిశయపుత్ర శో – కార్తి నొందుదురె ! 7060
నిన్నుఁ గౌసల్యగా – నెమ్మదిలోన
నెన్నుమా యన్నకే – యిటువంటిపాటు
కౌసల్య తోఁబుట్టు – గానిన్నుఁజూచు
నాసాధ్వికెట్లు కీ – డాచరించితివి ?
ఉత్తమగుణు రాము – నూరక వదలి
చిత్తమొక్కటిచేసి – చెదర కున్నావు
ఏమిఫలంబబ్బె – నిందుచే నీకు
రాముని వెడలించి – రాజ్యమేలుదునె ?
అతనిపై నాహృద – యమున విశ్వాస
మతిమాత్రమగుట నీ – వరయవే యపుడు 7070
తల్లి ! యెంతటి యన – ర్థంబు చేసితివి ?
మెల్ల నేపల్కి – నో – మిత్రితోఁగూడి
గాముఁడు లేనట్టి – రాజ్యంబుసేయ
సామాన్యమే నాకు – శక్తియెక్కడిది ?
మేరుశైలమున జ – న్మించిన యడవి
మేరువు గాచిన – మేర రాఘవుని
తేజంబు చేతఁగా – దే దశరథుఁడు
రాజయ్యె నిఖిల ధ – రాచక్రమునకుఁ
బటుమాహాశక్తి సం – పన్నుండొరాజు
చటులవిక్రమముచే – సంరక్షసేయు 7080

నీ భూమియతి బల - హీనుండనైన
యేభరింపఁగనేర్తు - నే వెట్టితల్లి!
కాఁదనియతశక్తి - గలిగెనేనియును
నీదుమాటలు విందు - నే ధాత్రికొఱకు?
అన్న రాజ్యముసేయ - ననుజన్మలతని
మన్ననసేవింప - మాకులక్రమము
యీమేరయెప్పుడు - నిక్ష్వాకువంశ
భూమీశులవనిపై ఁ - బుట్టఁబుట్టినది
మీవాహు మహినిట్టి - మేర వారొక్క-
నీవుగల్గగ లోక - నిందితులైరి 7090
తనప్రాణమున కీవు - దప్పినయట్టి
పనిచేసితివి చల - పట్టి నీకొఱకు
రామునిందెచ్చి యు - ర్వర యేలఁజేతు?
నామహామహుఁగొల్చి - యడుగులొత్తుదును
చిత్తంబురా నేవ - యుదుఁ గాంతు
నుత్తమస్థితుల ని - యుర్వీధరముల
సింగంబు గుహను గ - ర్జించినయట్టి
సంగతి శోక రో - షంబులు పెనఁగ

—: భరతుండు కైకను నిందించుట :—

క్రమ్మరంబలికె నో - కైక! లోకైక
సమ్మతు మాయన్న - జానకీరమణు 7100
ప్రాణనాథుని నీవు - పఱచినపాటు
ప్రాణపర్యంతమూ - పనివచ్చెనాకు
చేరనేర్తువె రాజు - చెంతకు నీవు

ఘోరనారకములఁ – గూలుటగాక
కడుద్రోహి వీఁడు కై – కకుఁ బుట్టినాఁడు
చెడుగని లోకులీ – తీంతురే నన్ను ?
కల్లరివై కన్నుఁ – గాన కెవ్వరిని
తల్లివా? నాపగ – దాయవు గాక
కులఘాతినివి నీదు – కొడుకునుఁగానుఁ
తలఁపకునను – నీవు తల్లివిగావు 7120
కైకయునింటి రా – క్షసిని జన్మించి
నాకుఁజేసితివి ప్రా – ణమునకుహాని
కౌసల్యతోడ రా – ఘవుఁ బాపినీవు
చేసిన పాపంబు – చెఱపకపోదు
రామచంద్రుఁడు దశ – రథునిమర్యాద
నేమదిఁబూనిన – నీమంబుగాన
నీమోముచూచిన – నిష్కృతిలేదు
భూమిపై గానని – ప్పుడెమానినాఁడ
దయ్యమువలెఁ నీవు – దరమిన రాము
నియ్యెడఁగౌసల్య – యెడవాయఁగలదె? 7130
మున్నొక్కసురగవి – ముద్దుగోడెలను
దున్నుచునొక్కండు – తోలియాడంగ
యెండలోతన బిడ్డ – లీపాటువడుచు
నుండఁగ సురగవి – యుల్లంబుఁగలఁగ
శోకింప కన్నుల – జొటజొట నశ్రు
లేకడఁదొరగింప – నింద్రుండు జూచి
అజలంబు విమాన – యానుఁడౌ నింద్రు
పై జడిగురియ సం – భ్రమమున నతఁడు

ధరణిపై నయ్యంబు - ధారలు చెదరి
తొహగకయుండ చే - తులయందుఁదాల్చి 7140
యెలకో ! యీచింత - యేఁగల్గినను చు
పేలుపుటావుతో - విబుధేంద్రుఁడనియె.
ఏమిచేసితినీకు - నెవ్వారు నిన్ను
నేమనిపలికి రి - ట్లేలయేడ్చెదవు ?
లేదుగదా ! భయ - లేశంబునీకు
నాదుపురంబులో - నా కేర్పరింప ''
'' అన దేవ ! సురభి య - య్యమరేంద్రుఁజూచి
తనతనయులపాటు - తగవిన్నవించి
దేవ ! నీయాజ్ఞచే - దివిజలోకమున
నేవలనొకభయం - బెఱుఁగనెన్నఁడును 7150
సుతుల ఖేదంబునేఁ - జూచి యీరీతి
వెతలనొందెద నన్న - విబుధనాయకుఁడు
అదియుచితంబె కా - యనియూరడించె
నది చాలపుత్రుల - నంది యిట్లైన
కన్నట్టి తనయుఁడో - కఁడు కడకేఁగ
సన్నుతశీల కొ - సల్యయెట్లోర్చె ?
నీకీడు నినుఁజెందె - నేఁడె నే నేఁగి
శ్రీకరచరితు రా - జీవలోచనుని
సత్యసంకల్పుఁ గొ - సల్యాకుమారు
నత్యుదారు మనోహ - రాకారు రాము 7160
శరణంబుచొచ్చి పూ - జలు చేసి పిదపఁ
బరలోకవిభులు భూ - పతికాచరించి
తేజంబుగాంతు నే - దెత్తు రాఘవుని

భూజనంబులచేత – పొగడికల్ గందు
నెల్లరు రోసిన – యీ బ్రదుకేల ?
చెల్లదు నీకు ని – క్షితిమేనుఁదాల్పఁ ?
నడవికిజనుము కా – ర గ్గిలోఁజనుము
జడనిధింబడుము వి – షంబైన గొనుము
నురిబెట్టుకొను మాయు – ధోరుఘాతమునఁ
దెరలుము నూతిలోఁ – ద్రెళ్లుము నాల్క– 7170
వెఱుకుకొమ్మిక గొంతు – విసుకుక చావు
మురకకూడును నీరు – మడిగి నశింపు
పడుమూర్విసీమేడ – పై బొడువెక్కి–
గడియలాన నపకీర్తి – కడతేర్చుకొనుము
గతివేఱె నీకెద్ది ? – కాకుస్థ తిలకు
క్షితినెల్లనే నభి – షిక్తుఁ జేసెదను
పాపపుఁ గన్నులఁ – బట్టాభిరాముఁ
జూపోపలే కొకిం – చుక దాళితేని ”
అనియోదమునఁ జిక్కు– – నట్టి మత్తేభ
మనభరతుండు డో – లాలోల మతిని 7180
జగతిపై నింద్రధ్వ – జంబుత్సవాంత
మగునెడఁ బడియెనో – యని పుగుణింప
కెంజాయ చూడ్కి–తోఁ – గేశముల్ విరియ
మంజు కుంకుమము చె – మ్మటలచేఁ గరఁగ
చెదరి భూషణమణి – శ్రేణి రాలంగ
వదలి కట్టినయట్టి – వలువమ్మెఁజాఱి
సిగపువ్వు లెత్తులు – చెదర లేనవ్వు
మొగము మిక్కి–లివాడ – మూర్ఛిల్లినట్లు

లవనిపైఁ బొరలాడి – "హారామ! రామ!
రవివంశనిధి! ప్రోవ – రావే" యటంచు 7190
నన్ను యీపదముల – యాన యీకార్య
మెన్నడు కలనైన – నెఱుఁగనే ననుచు
నీమందభాగ్యకు – నేఁబుట్టి నపుడె
యేమని నీదుమో – మిాఱ్ఱింతు ననుచు
నీచిత్తమఱియక – నేనొక్క తెంపు
చూచి ప్రవర్తింప – చొప్పడ దనుచు
నడలుచున్నెడ సుమం – త్రాదులు హితులు
తడయ కానగరికి – తనరాకఁ దెలిసి
వచ్చినవారల – వదనముల్ చూచి
యచ్చోటఁదగిన మ – ర్యాద సంధించి 7200
కనుఁగొల్కులను జల – కణములురాల
మనసులో భరతుఁ డు – ప్మ్మలికించి పలికె.

—: భరత శత్రుఘ్నులు కౌసల్యనుఁ జూడఁబోవుట :—

"ఎటేఁగిన వాఁడఁగా – నీకైక తలఁపు
ధరణిపై యాస యిం – తయు నాకులేదు
నామేనమామ యిం – టను వీరువనుప
సామవై ఖరి నుండి – శత్రుఘ్నుఁగూడి
యీరాము వనవాస – మెఱుఁగ నేమియును
చేరుదులక్ష్మణ – సీతలరీతి
వనభూములను రఘు – వర్యునిచెంత
తనకు నప్పుడుగాని – తలగదుచింత" 7210
అనువేళ పరిచారి – కావళి వలన

వినిభరతునిశాక - వెలఁదికౌసల్య
తనచెంగటికి సుమం - త్రుని చేరఁబిలిచి
కనలేక పుత్రశోక - మున నిట్లనియె.
"వచ్చెఁగదమ్మ జ - వ్వని కైకకొడుకు
ముచ్చటల్ దీరె రా - ముని మారునాకు
యింతమాత్రముభాగ్య - మే నియుఁగల్గె
చెంతకుఁబోయి - చూచెద వెంటరమ్ము
యెరీతినున్నాఁడొ - యేమందు చెలియ!
మారాము నెడవాసి - మనలేఁడువాఁడు" 7220
అని మాగధినిఁగూడి - యపుడ కైకేయి
కనకరత్న గృహాంబు - కౌసల్యచొచ్చి
తనకా సుమిత్ర కై - దండయొసంగ
తనచాయగా రాగ - తల్లులంజూచి
తమ్ముండుదాని న - త్తరి నెదురేఁగి
యమ్మలయిరువురి - యడుగులక్రాలి
శోకింప నెప్పుడు - చూచెనోభరతు
వాకొనరాని య - వస్థల మునిఁగి
అవనిపైఁబడి మూర్ఛ - నంది వే తెలిసి
చివురాకు చేతుల - చేఁజేరఁ దిగిచి 7230
భరతుఁ గౌఁగిటఁ జేర్చి - భక్తిఁగౌసల్య
కరుణ నెమ్మదిడాఁచి - కలుషించి పలికె.
"కలఁగనేల? కుమార! - కైకేయివలన
నలరు మకంటక - మైనరాజ్యంబు
నీకుఁగట్టడచేసె - నీతల్లిగాన
చేకొమ్ము పట్టాభి - షేక సంభ్రమము

తల్లిని బోధించి – తనకుమారకుని
వెల్లనంపితి మున్ను – విపిన భూములకు
కైకేయి పనుపున – గహనంబునందు
నాకుమారుని చెంత – ననుడించిరమ్ము 7240
రాజన్నవాఁడ నీ – రాముండుననున్ను
నీజాడవిడనాడి – యేఁగేఁ గానలకు
యింక నెవ్వరిదాన – నిచ్చోటనుండి
సంకెళల్ వీడె భూ – జానిపోవుటను
కాదన్న యేను మా – గధియునుఁగూడి
యీదశరథువెంట – నేఁగువారలము
లేక మీతల్లికి – లెంకలమగుచు
మాకేలయిండ – మీ మనసటమీఁద"
అన విని భయముతో – నాసాధ్వీపాద
వనరుహంబులమీఁద – వ్రాలియిట్లనియె. 7250

—: భరతుఁడు శపథములు చేయుట :—

"పావనశీల! యే – పాపంబు మదిని
భావింపనేరని – పట్టినింబట్టి
యింత నిందింతురే – యెఱుఁగవే నాదు
స్వాంతంబురామ వ – శంవర్తినేను
అక్కటా! శ్రీరాము – నడవుల కనుప
నుక్కుగుండియ వాడు – నోపునే తలఁప?
యెవ్వఁడింతకు దెగి – యిన్నియుం జేసె
దవ్వానికి యయో – ధర్మ సద్గతులు

యిదినేఁ దలంచిన – నినమండలంబు
నెదిరి చూడకనిష్ఠుఁ – డేఁగెడు గతికి
నిదురించు నావుఁ ద – న్నిన వానిగతికి
బెదరించి విప్రుఁ జం – పిన వానిగతికి
కోలిచిన వారల – కొలువు పాటొఱిగి
అలరించి జీత మి – య్యని వానిగతికి
ధరణిదేలుచుఁ బ్రజఁ – దగినట్టి జాడ
నరసి ప్రోవఁగ లేని – యతఁడేగుఁ గతికి
యాగంబు లొనరించు – నపుడు దక్షిణల
చాగమియ్యని వాఁడు – చనియెడు గతికి
భీతిచే ననిలోన – బెదరెడు పాఱుఁ
బోతు బంధ్రాతులు – వోయెడు గతికి
హితమతి నిగమంబు – లెల్లనుం జదివి
మతిలేక మఱచు దు – ర్మతి పోవు గతికి
నైవేద్య మిడక య – న్నము భక్ష్యములును
తా వేడ్క మెసవు పా – తకు లేఁగుగతికి
సజ్జనులగు వారిఁ – జవుకగా నెంచి
రజ్జులు వల్కు దు – ర్జనుఁడేగుగతికి
ధారణీసురలను – తన దైవమనుచుఁ
గోరికొల్వని పాత – కులు గూలుగతికి
కేరడంబులు వల్కు – గేలి సేయుచును
నూరుల నెంచు కిం – చులు వోవుగతికి
నెఱుఁగని యర్థంబు – లెఱిగిన యల్ల
బరవకూతలు గూయు – పలవలగతికి

నొరులమేలునకు జూ - పోపకవారిఁ
జెఱుపఁ జూచినవాఁడు - చెడిపోవుగతికి
కండకావరమున - గర్వించి నగర
గొండియంబులు వల్కు - కూళలగతికి
ఐనయర్థంబు కా - దనియీను వెనిచి
లేని కార్యములు వ - ల్కెడు వానిగతికి
నొరులుచేసిన మేల్మి - యుల్లంబులోన
మఱచి కీడాడు దు - ర్మతి వోవుగతికి 7290
బహుజన ద్వేషులై - బ్రతుకుల కొఱకు
తహతహ మెలఁగు పా - తకు లేఁగుగతికి
గుణములన్నియుఁ ద్రోచి - కొంచెపు తప్పు
గణుతించి తెగడు ము - ష్కరుఁ డేఁగుగతికి
కలిగియుండియుఁ జాల - కష్టుఁడై దాఁచి
బలిభిక్షములు మాను - పాపాత్ము గతికి
తీసిన ఋణము తా - దిద్దక యెరుల
మోసపుచ్చిన దురా - త్ముఁడు వోవుగతికి
నన్యుల దూషించి - యాత్మ ప్రశంస
లన్యాయముగఁ జేయు - నధముల గతికి 7300
తనపుణ్య ఫలమైన - తనయులు లేక
వెనక చింతింపని - వీటిడి గతికి
నాలుబిడ్డలు మాని - యటు తన కడుపు
చాల పోషించు దు - ర్జనుఁ డేఁగుగతికి
ప్రత్యేక శాకాన్న - పాకముల్ బంతి
నిత్యంబు భుజియించు - నిర్భాగ్యుగతికి
తగవులో పక్షపా - తంబుగాఁ బల్కి
మొగమాట పడునట్టి - మూర్ఖుల గతికి

పరకామినీ ద్రవ్య - పరతంత్రు లగుచు
గరివించి మెలఁగు త - స్కాహ లేగుగతికి 7310
పితృకర్మముల యందుఁ - బ్రీతి విశ్వాస
మితవును లేనివాఁ - డేఁగెడుగతికి
ఆలినొల్లక వెల - యాలి కిందగిలి
జాలిపుట్టి చరించు - చండాలుగతికి
యింతుల నందరి - యేక భావమున
వంతుకు నడపని - వాఁడేగుగతికి
నెలఁతల రాజుల ని - నువుల ద్విజులఁ
బొలియుంచు ఘోరపా - పులు వోవుగతికి
మధుమాంసలవణ సా - మగ్రి యమ్మించి
యధమ జీవనుఁడైన - యతఁ డేగుఁగతికి 7320
తనవంశ ధర్మంబు - దప్పి యన్యమున
మనసొగ్గి నడచు దు - ర్మతి వోవుగతికి
వెఱచిపా రెడు వాని - విషువక సమర
ధరణిలోఁ జంప పా - తకుఁ డేగుగతికి
జీవహింసలు తెగి - సేయుచు మేని
కావరంబున నుండు - కలుషాత్ముగతికి
రసనకు సత్యంబు - రానీక యపుడు
వ్యసన పరుండైన - వాఁడేఁగుగతికి
నుచిత వ్రయముసేయ - నోపక కాని
యచటవెచ్చము సేయు - నల్పులగతికి 7330
నుభయసంధ్యల నిద్ర - లుడుగక వీత
శుభకర్ములైన సీ - చులు వోవుగతికి
ధాఁచఁ బెట్టినయట్టి - ధనము లేదనుచు

నేఁచిబాసలు సేయు – హీనులుగతికి
నొరులకు హానిరా – నూరక యుండి
యెఱిఁగి తెల్పని యల్పు – లేఁగెడుగతికి
దేవాలయ క్షేత్ర – తీర్థ దూషణము
గావింపు చున్నట్టి – కలుషాత్ముగతికి
జగతి నభక్ష్యభ – క్ష్యములు చూడకయె
తెగి రుచుల్ గొనువాఁడు – తెగిపోవుగతికి 7340
కుమతియై గృహదాహ – కుఁడు గోవుగతికి
నమరగేహంబుల – యధికారిగతికి
ఋతుకాలముల యందు – నింతులఁ గూడి
రతిలేని దుష్కర్మ – రతుఁడేఁగుగతికి
మందుల మాయల – మగువలఁ జెఱిచి
పొంది రమించు న – ల్పులు గోవుగతికి
నమ్మియేలిన రాజు – నడిపిన నతని
గొమ్మువంచన సేయు – శిష్యుని గతికి
కొడుకుల నిల్లాలిఁ – గోపించి తిరిగి
కడుపుపెంచుచునున్న – కష్టుని గతికి 7350
అర్థులు వేఁడిన – నాగలఁ బెట్టి
వ్యర్థంబుగాఁ ద్రిప్ప – నధముని గతికి
జలములు నన్నంబు – చాల నిందించి
పలుపకూతలు గూయు – పాపాత్ము గతికి
తనసీమలో వారి – దండుగల్ వట్టి
ధనములార్జించు పా – తకుఁ డేఁగుగతికి
లేఁగ దూడలకు పా – ల్వీడువక కట్టి
యాగోదలనుఁ బిండు – నతఁ డేఁగుగతికి

నీరాన్నముల చేత – నెవ్వ లొక్కరికి
దీరుపని ఖలుండు – త్రెల్లెడి గతికి 7360
గరళ మన్నంబులో – గలయించి యొకరిఁ
జెఱుపఁ జూచినద్రోహి – చేరెడుగతికి
వాలాయముగ నేఁగు – వాఁడనో యమ్మ
వేల నన్నీ మాట – లిపుడు వల్కఁ తివి ?''
అని శోకపరవశ – యైన కౌసల్య
గని భరతుఁడు వల్కఁ – గన్నీరురాల
పుడమిపై బొరలు న – ప్పుడు రాముజనని
యడలుచు మరల నా – యనఁ జూచిపలికె.
''అన్నయీ శపథంబు – లాడంగనేల ?
నిన్ను నేనెఱుఁగ – నే ? నేఁడు నామనసు 7370
సురసుర నీసుత – శోకాగ్నిఁ గమలి
మరగు చున్నదిగాన – మరి తాళలేక
ఆడితి సైరింపు – మనుచు నూరార్చి
నేఁడు నాప్రాణముల్ – నిలిపితి వీవు
రాముని నెనయు కా – రణమునఁ జేసి
నీమది చలియింప – నేర దెన్నటికి
అల లక్ష్మణునిఁ బోలి – యలఘు కల్యాణ
విలసన శ్రీలచే – వెలయుదు గాక''
అని భరతుని తన – యంకపాళికను
తనయ వాత్సల్యంబు – దళుకొ త్త నుంచి 7380
తల్లియు కొడుకు నెం – తయు బ్రొద్దుజూచి
యెల్లరు శోకింప – నేడ్చి కొఁగింటఁ
గలయంగ శత్రుఘ్నుఁ – గదియించి ముగుర

విలపించు నంతట - వేగు జామయ్యె.
తెలవాఱుటయును మం - త్రి యుతంబు గాఁగ
నలరువసిష్ఠ మ - హాఁకాని వచ్చి
భావికార్య విచార - పరతచే భరతు
నావేళ వీక్షించి - యతని కిట్లనియె.

—: భరతుండు తండ్రికి సంస్కారముచేయుట :—

"చాలింపు మింక వి - చారంబు తండ్రి
మేలెంచి తీర్పుము - మీఁది కార్యములు 7390
కలిగియున్నవి పెక్కు - కార్యము ల్మీఁద
కలఁగకు మన" విని - కాకుస్థకులుఁడు
గురునియానతి నూనె - కొప్పెరలోని
ధరణీశుఁ దెప్పించి - తానమాడించి
నవరత్న సింహాస - నంబుపై నుంచి
వివిధకాంచన వస్త్ర - వితతి గట్టించి
సారదియై భోగపు - సామ్రాలన్నియును
వరసతోఁ దెప్పించి - వానగై సేసి
కుండల మాణిక్య - కోటీర దివ్య
మండనంబు లమర్చి - మనుజేశుఁ జూచి 7400
"అయ్య! యీయానతి - యాదల నుంచి
చయ్యన మాతుల - సదనంబుఁ జేరి
తడవుంటి నని మదిఁ - దలంచిదో నన్ను
కడకంటఁ జూడవు - కన్నులు దెఱచి
రామునిఁ బాసి తీ - రని చింతనున్న
భూమిజను లడంచి - పో నీకుఁ జనునె?

నీ కుమారుండును - నీవును లేక
యేకైవడి శుభంబు - లెనయు నీపురము
మామేనమామ సే - మము వేఁడిమాకు
కామించి పనుపు కా - క్కలు చూడవేల ? 7410
కష్టాత్మయైన కై - కకు వీడు కొడుకు
దుష్టాత్ముఁడని కడం - ద్రోచి పోయెదవో
తల్లిని మతియించి - దండ కాటవికి
చెల్లరె రాముఁ బం - చిన ద్రోహియనియెు
పుడమిపై నేడ్చుచుఁ - బొరలు సుమిత్ర
కొడుకునై ననుఁ బేరు - కొని పిల్వ వేల ?
వాఁడేమిచేసె భూ - వర ! రామచంద్రుఁ
డేడి తానేల మి - మ్మెడ బాసిచనియెు ?
ధైర్య గాంభీర్య స - త్య పరాక్రమాది
చర్యలన్నియు నెందు - సడలె నీకిపుడు ? 7420
లోకముల్ గెలువఁ జా - లుదువు నీవిట్టి
కైకమాయలు గెల్వఁ - గా నేరవైతి
పతిప్రాపు సుతుప్రాపుఁ - బాసి కౌసల్య
వెతల నెవ్వరియాస - వేగించు నింక ?
యిదిబుద్ధియని యాన - తీవయ్య తండ్రి !
యది యాచరించెద - నర సేయనేల
పోవుదునో వనం - బుల కన్న వెంట
మీవెంట వత్తునో - మీరు గన్నట్టి
తనయునకుం గల - దా యసత్యంబు ?
పనిగొమ్మ్ము నేతునీ - పదముల యాన" 7430

అని భూశిభూసరి – తాంగుఁడై పోరలు
మనువంశనిధిఁ జేరి – మంత్రులు వినఁగ
ఆ వసిష్ఠుఁడు వల్కె – "నవని పాలునకు
గావింపు ముత్తర – కర్మంబు లిపుడు"
అనుసంత ఋత్విజు – లగ్నులన్నియును
గొనితేరఁ బరిచారి – కులు దశరథుని
పల్లకిలో నుంచి – బహుతూర్యరవము
లుల్లసిల్ల మహీశు – లోల గింపంగ
చతురంగ బలములు – సందడి సేయ
హితమతి మును గల్గ – నేగుచో వెంట 7440
మగువలు వేఁమచా – మరములు వీవ
భాగడుచు భటులు గుం – పులుగూడి నడవ
రాజుపల్లకి వెంట – రాజీవముఖులు
లాజలు నాగద – శంబులుఁ జల్ల
ఆసించు వారలు – యడిగిన యట్ల
వాసో విభూషణ – ప్రజ కనకములు
ఆవుల కదుపులు – నధికారి జనులు
రావించి వెదచల్ల – రాజమార్గమున
భరతుండు వెంబడి – బాంధవుల్ హితులు
దొరలు రా కాల్నడ – తో నశ్రులొలుక 7450
జారిన కేశ పా – శంబుల తోడ
తారిన మేనితో – తమ్ముండు దాను
పోవుచుండఁగ నంతి – పురినుండి వెడలి
దేవేరులందరు – దిడ్లతో నమరు
చతురంత యాన పం – చాదశత్రితయ

శతములలో వెంటఁ - జను దేరవారు
రాజన్యఁ బురి యుత్త - ర ద్వార సరణి
భూజనుల్ పొక్క - న - ప్పుడు గొనిపోయి
సరయూనది ప్రాంత - శైకత క్షోణి
నిరవు గొల్పినయంత - బుట్వింజు లెల్ల 7460
చందనాగరు మహి - సాఱీ కర్పూర
కందళ గుగ్గులు - కస్తూరి కాది
మహితచితా కాష్ఠ - మధ్యంబునందు
మహిపాలు నునిచి స - మస్త భూసురలు
నిగమముల్ పఠియింప - నెలఁత లందరును
జగతీశుచుట్టు క్రొం - చ స్వరంబులును
రోదనం బొనరింప - రోహణా చలము
పై దవానలములు - బలసిన యట్లు
భరత చరిత బృహ - ద్భాను కృత్యంబు
వరమంత్రయుతముగా - వర్తిల్లె నంత. 7470

— భరతుండు శ్రాద్ధములుఁ జేయుట .—

సరయు మహానదీ - స్నానంబు చేసి
భరతుండు దానముల్ - పౌరుల కిచ్చి
అందరతో నయో - ధ్యా పట్టణంబు
నందుఁ బ్రవేశించి - యటు తరవాత
సూతక దినములు - సోఁకోర్చి తగిన
రీతిఁ గ్రమించి యా - రేమి వేగుటయు
ధేనుప్రదాన ధాత్రీ - దాన కనక
దాన కన్యావస్త్ర - దాన మాణిక్య

దాన దాసీ - దాన దానగజాశ్వ
దాన నానామహా - దానముల్ చేసి
భరతుండు తండ్రికి - పరలోక విధులు
పరిపాటి నొనరించి - బాంధవావళియు
హితులు మంత్రులుఁబురో - హితులును వెంట
జతగూడి నృపతిసం - స్కారాది యైన
పడియు మూఁడవనాడు - భరతుఁ డిల్వెడలి
నది కేఁగి చితిశోధ - సంబు గావించి
జనకు నుద్దేశించి - చాల శోకమున
మనసులోఁ గుందుచు - మమత నిట్లనియె.
"రాజేంద్ర! వనులకు - రాఘవుం డరిగె
నీజాడ దినమున - కేఁగితి వీవు
మీరు లేని యయోధ్య - మిన్నక యెట్లు
చేరెదువాఁడ? న - ర్జింపుదుఁ గాక!
సుతు నెడవాసిన - చోటఁగాసల్య
వెతనొంద నెక్కడ - విడిచి పోయితివి?
మాకేది దిక్క" ని - మరియు వాపోవ
నాకడ కడ నమా - త్య శ్రేణిచేరి
మునులు యయాతిని - మూగు కున్నట్లు
యినవంశమణికి చా - రెల్ల వైరాగ్య
కారణ కథనముల్ - కనుపింపనొక్క
మేరి శత్రుఘ్నుండు - మేదినిఁ బ్రాలి
హితండ్రి! యెచ్చటి - కరిగితివీవు
నీతమే నీయంత - నృపతికి పాటు?

మందరచేత స - మగ్రమై పుట్టి
యందుఁగై కేయీ మ - హా జలగ్రహము
చరియించు నీశోక - జలరాశిలోన
తరణి వంశంబుది - త్తక రిత్తమునిఁగ
నీలాలనకుఁదగు - నీలాలకోరు
భాలచంద్ర విభాసి - ఫాలునిభరతు
నెవ్వరిచేతికి - నిచ్చి పోయితివి ?
యెవ్వ రున్నారు మా - కితమ్మీఁద దిక్కు ? 7510
భోజన మజ్జన - భూషణాంబరము
లోజనక ! యెఱింగి - యెసగు లొసంగుదురే ?
మముఁజేరఁ బిలిచిన - మ్మతితో గౌసంగ
తమతండ్రి యే - తండ్రి ధరణికినెల్ల
నెప్పుడు ధాత్రిని నీ - నెడవాసి పోయి
తప్పుడ రెండు ప్ర - య్యలుగాక యురికి
కురురయి యున్నచో - శ్రీరాఘవై యజ్ఞుఁడు
తుదిగన్న నాఁడునెం - దునుఁ జేటులేదు
యేను నయోధ్యకు - నేల పోవుదును ?
మాని వేమమునఁగ్రు - మ్మరుదుఁ గానలను'' 7520
అనియిట్లు శోకించు - నక్కుమారకులఁ
గనియెల్ల వారలు - కటకటం బడఁగ
తేరిచూచి యరుంధ - తీ ప్రాణవిభుఁడు
చేరి యాభరతుని - చేఁ జేతఁ దిగిచి
యిలమీఁద వసియింప - నిడియిట్లు వలికె .
''కలఁగుదు రయ్య ! యీ - గతి ధైర్యవిభులు

—: వసిష్ఠుండు భరతునకుఁ బోధించుట :—

నినువంటి సుతులు - మానిత పుణ్యుఁడైన
జనపాలకునిఁ బోలు - జనకులుం గలరె ?
కావించితివి పితృ - కర్మంబు విమల
భావంబుతోఁ బూని - పదమూఁడు నాళ్లు 7530
నీచేతతండ్రి వ - న్నియగాంచె వేల్పు
రాచవారలలోఁ పు - రందరు వీట
సకల జీవులకును - సాధారణములు
ప్రకట భోజనబుద్ధి - పానీయ వాంఛ
మోహంబు శోకంబు - ముదిమియుఁ జావు
దేహధారులకు సం - దేహ మేమిటికి ?
గుంతయు నెత్తింగయు - నింత విచారి
మెంత యేనియుఁ - జేయ నేటికి ? రమ్ము"
అనిపలుక సుమంత్రుఁ - డపుడు శత్రుఘ్నున్
సనుసయాలాపంబు - లాడి యూరార్చి 7540
ఆకొనుచారికుఁ గొ - య్యన బుజ్జగించి
సాకేతమున కేగ - సమకట్టు సపుడు
భరతుఁడు వనికేగి - పైనమై యుండు
తఱిగాంచి యతనితో - తమ్ముఁడిట్లనియె.

—: శత్రుఘ్నుండు మంథరను శిక్షించుట :—

"నోయన్న ! మనయింట - నొకనాఁడు లేని
నాయంబు నడపించి - నాఁడు రాఘవుఁడు
కంటివే తండ్రి మా - ర్గముచూచి నేము
వెంటఁ గూర్చుక పోయె - నెలఁది గానలకు

అలిమాటలు విని - యవ్వఁగాము లెన్న
కేలలొంగెనొ తన - కిది చెల్లు బడియె? 7550
యింతటి గుణశాలి - యిటులైన చోట
నింతుల గెలుచు వా - రెవ్వ రున్నారు?
తానైన మన సుమి - త్రా కుమారకుఁడు
మానవనాథుని - మతి చలియించె
నెంత లేదనినిగ్ర - హించి శ్రీరాము
చెంతనుండిన వాఁడు - చెడకుండ కుఁ।ము
కైకయెన్నిక మాన్పఁ - గా నోపఁడయ్యె
నీకుఁదీరదు తెచ్చి - నిలుపక యున్న ''
అనిమాట లాడుచో - నల వసిష్ఠాది
మునులు మంత్రులునుఁ గ - మ్మిక వారివెనక 7560
పొదివెట్టుకొని వచ్చి - పురములోఁ జొచ్చి
యెదురైన దొరలంత - నింతఁ గేల్ మొగుపఁ
నగరి తూరుపు దివా - ణంబు వాకిటను
జగతీశ సుతులేఁగు - సమయంబు సందు
'' యింతకార్యము నిర్వ - హించిన నన్ను
యెంతమెచ్చు నొ కదే - యిఁక భరతుండు
అతని యభిషేక - యత్నంబు చేరి
చూతునే నని '' మున్నె - చొరఁబారి నగరు
కైకయిచ్చిన యన - ర్ఘ విభూషణములు
కోకలుఁ గైచేసి - గునుకు లేనడను 7570
పెనుగొలుసునఁ జిక్కు - పెంపుడుఁ గొంతి
యనువున గలగల - నందెలు మొఱయఁ
గైకయింటికిఁ బోవఁ - గని యందు నున్న

వాకిటి కావళ్ల - వా రరికట్టి
దానిఁ బట్టుక తెచ్చు - తరిమహారాజ
నూను లచ్చటికి రాఁ - జూపరమెచ్చు
గొల్లలు శత్రుఘ్నుఁ - గోపంబు రేఁచి
"యెల్ల కార్యములకు - హేతుపీ జంత
రాముఁ గానలకంపి - రాజన్యుఁ జంపి
సీమవారినిఁ జెఱి - చి" నది దియనుచు 7580
చూపిన మీరలు - చూడంగ నిపుడె
ఆ పాపములకు బ్రా - యశ్చిత్త మేను
చేసెద" నని తన - చేఁ గొప్పువట్టి
తీసిధారుణిఁ బడ - ద్రెళ్లఁగ నీడ్చి
యేనుఁగ యనకాల - నిడి నేల రాచి
గూనుబోరయుఁ దన్ని - గులగులల్ చేసి
యిలమీఁదఁ బొరలింప - నేడ్చుచోదాని
యెలుఁ గాలకించి స - హింపంగ లేక
కైకేయి మదినోర్వఁ - గా లేకయింటి
వాకిలి నెలువడి - నచ్చి మందరకు 7590
సడ్డంబు వచ్చిన - సదిలించి చూచి
అడ్డియంతయుఁ గీడె - నైన్పట్లు లయ్యె
వేగ రమ్మను మాట - విని భీతినొంది
వేగంబె భరతుని - వెనుకకు జాఱి
నాపుణ్యనిధివల - దన్న ! శత్రుఘ్న !
పాపంబు వచ్చు చం - పకు మాటదాని
నేనుచంపఁగ నేర - నే ? కైక బట్టి
పూనిచేసిన ద్రోహ - మున కోర్వఁగలనె !

కన్నతల్లినిఁ జంపె - కలుపాత్ముఁ డనుచు
నన్నుఁ జూడఁడు మహి - నందనాప్రియుఁడు 7600
దాసి పొమ్మ్మది యని - దండించి తేని
వాసియుఁ బోవు - స్త్రీవధ మాచరించి
వీడని నీమోము - వీక్షింపఁ డొక్క-
నాఁడును దశరథ - నందనో త్తముఁడు
రాముని కొఱకు వీ - రలఁదగఁ జూడ
నేమిటి కెటువోయి - రేమి పోనిమ్ము''
అనవిని శత్రుఘ్నుఁ - డగుఁ గాకయనుచు
దనచేతి ఘాతల - ధరణిపైఁ ద్రెళ్ళి
తనమేని సొమ్ముల - ధరణి తలంబు
మినుకుఁ జుక్క-లతోడి - మింటితో నెనయ 7610
బుసకొట్టు మందరఁ - బొమ్మని వదల
బసువెద్దునుం బోలి - బడిదొత్తు లెల్ల
తమునేలి నట్ట నుం - దరఁ బట్టినపుడె
తమకేది దిక్క-ని - తమకించి పఱచి
కౌసల్య పదములు - గని శరణొంద
నాసాధ్వికని పోవ - నమ్మందరయును
నైక చెంగటఁ బడి - కన్నీరు రాల
శోకంచుటయు దానిఁ - జూచి యవ్వెలఁది
సమ్మతపడఁ బల్క - సదనంబు చేరి
నిమ్మకాయలును నూ - నెయు దానికిచ్చి 7620
అణఁకువతో నుండ - నక్క-మారకులు
కణక శోభనకర్మ - కలితులై రంత.

—: భరతుఁడు రామునియొద్దకుబోవ మార్గమును చక్కఁజేయ నాజ్ఞాపించుట :—

మఱునాడు మూనులు – మంత్రులుఁ గూడి
" భరతునిం జేరి – యోపావన చరిత !
రాజు లేనట్టి యీ – రాజ్యంబు చూడ
రాజు లేనట్టి యీ – రాత్రియ యోలె
మనుజులు మంత్రుల – మాటలు వినక
తనతన యిచ్చగాఁ – దలఁచిన యట్లు
మెలఁగ నూరకయుండి – మేరయే రాజు
పోలిసి రాముఁడు వనం – బులను నేఁగుటను 7630
" అయ్య ! నీవురకున్న – నవనికి నెల్ల
నయ్యె నవాంతరం – బట్లుండ రాము
గ్రక్కున పట్టంబు – గట్టు కొమ్మ్నావు
దిక్కయి నిలుపు ధా – త్రీ జనావళికి
యివె యగ్రతోయ స – మేత కుంభంబు
లివె ఛత్రచామరా – నేఁ వాద్యములు
మంగళ ద్రవ్య సా – మగ్రినీక్షింప
సింగపు గద్దె యుం – చితి మజారమున
వినియోగముల వాఁడు – వేర్వేర వచ్చి
పనివ్రాని యున్నాఁడు – పార్వ భాగముల 7640
లేచిరమ్మన ముకు – ళీ కృత హస్తుఁడై
చామరాది చి – హ్నములకు మ్రొక్కి.
వరిపూర్ణ కనక కుం – భ ప్రదక్షిణముఁ
దిరిగి మంత్రులం జూచి – గీరుఁడై పలికె.
'' యీ మాటలాడు దు – కే ? రఘువంశ

భూమీశ్వరుల శీల - ములు వినలేదె?
అన్నయుండఁగ తమ్ముఁ - డందునే రాజ్య
మిన్నినాళ్లకు వింటి - మీ వింతనేఁడు
యెప్పుడుఁ గలవార - లిందరు మాకు
నిప్పుడు గానివ్వ - రున్నారుక్రొత్త 7650
పట్టంబు గట్టుఁడు - పట్టి కౌసల్య
పట్టినే నుండెద - పదునాలు గేండ్లు
కాననయందు రా - ఘవు మాఱుగాఁగ
సేనలం బయనంబు - సేసుక రండు
మంత్ర పూతంబుగా - మంగళ ద్రవ్య
సంత్రాణ మొనరించి - చనుదెండు వెంట
మనమందరము బోయి - మరలఁ బ్రార్థించి
జనకజా జానిన - చ్చటనె పట్టంబు
కట్టి శాలాంతర - గతుఁడైన నన్ను
నెట్టుక తెచ్చిన - నేర్పు సంధిల్ల 7660
తెత్త మయోధ్య కా - దీన మందారు
నిత్తము కాదన్న - నీ శరీరములు
మనుజుల నంపించి - మార్గ మధ్యమున
వనములు నరకిద్రో - వలు దక్కఁ జేసి
చలిపందిరులు జలా - శయము లేర్పఱచి
నిలుకడ విడుదు ల - న్నియు జోకపఱచి
తెరలు గుడారు లె - త్తించి సరాతు
లిరవుగాఁ గట్టించి - యేమఁ దల్లులును
పరిచారకులును రాఁ - బల్లకీల్లోక
పఱపించి కొల్లారు - బండ్లు దెప్పించి 7670

చతురంగ బలముల - సాగించి తగిన
యతనంబు గావింపుఁ - డని పల్కుటయును
ఆ సుమంత్ర ప్రము - ఖామాత్య వరులు
రాసుతుంగని క్రమ్మ - రఁగ నిట్టులనిరి.

—: వన మార్గమున జక్క బఱచుట :—

"నిన్నుఁ జేరినయట్టి - నిఖిల రాజ్యంబు
నన్నకు నేనిత్తు - నని పల్కినపుడె
జగతినెంతటి భాగ్య - శాలివి నీవు
తగునీకు శుభము లం - దంగఁ జాలుదీవు
పొందు నిందిర - నిన్ను పుణ్యాత్మ"యనిన
అందర మధురోక్తు - లతఁ డాలకించి 7680
నయనాంబుజంబు లా - నందాశ్రు సీన
బయనమై యున్న చో - బనుల వారెల్ల
అయ్య! సర్వంబు సి - ద్ధాయత్త మయ్యె
నయ్యడవులు దీర్ప - నైన శిల్పులను
పనిచితి మవివారు - పలుకు నవ్వేళ
వనమార్గములు దీర్చి - నచ్చినవారు
పారలు నుప్పర - పారలు గడ్డి
పారలు చెక్కుడు - పారలు మడ్పు
గత్తులు గొడ్డండ్లు - కన్నెలుం గొలిమి
తిత్తులు దన్నీరు - తిత్తులు కరకు 7690
కొడవండ్లు నెడ్లును - గోనెలుఁ దాటి
గుడము సున్నంబు సం - కులుఁ గావిరాళ్లు
పంచవర్ణ ద్రవ్య - భాండముల్ సీరు

మంచముల్ నిచ్చనెల్ - మ్రాకుల బంట్లు
చించపు రేకులు - చింతయంబట్లు
పెంచులు నిటికలు - బేర్పులు నూనె
లగపలు కణికలు - నావులు రొట్లు
నగరి బొక్కి-సము గు - న్నాపట్ట కరక
కాయలు పంచాణి - కపుఁబనిముట్లు
చాయల వస్తువుల్ - జల్లులు మేలు 7700
కట్టులు శుక శారి - కాపంజరములు
పట్టెమంచంబులు - పఱుపులు దివియ
గంబముల్ వెండి - బంగరు కొప్పెరలును
కంబట్లు మెఱుగులు - గాజుఁ గుండలును
మొదలైన సాధనం - బులు బఱువులును
సదలంబు ముందర - సాగించు నపుడు
చెట్టులు గొట్టి ప - చ్చికలు చెక్కి-ంచి
మిట్టపల్లము లొక్క- - మేరగాఁ జేసి
బావులు ద్రవ్వించి - పందిట్లు వేసి
త్రోవచక్కఁగఁ జేసి - తోపు లూడ్పించి 7710
కలయంగ గంగోద - కంబులు చల్లి
చలువ నీడలచెట్ల - చాలు నాటించి
పాళెముల్ విడుదు లే - ర్పఱచి నగళ్లు
వేళంబె నిర్మించి - వీధు లమర్చి
అంగట్లు వేయించి - యపుడు సాకేత
గంగానదీ మధ్య - గత వసుంధరను
యెడమింతయును లేక - యెవ్వ రెచ్చోట
నడిగిన వస్తువు ల - న్నియుఁ గలుగ

దివిజ మార్గము రీతి – దివ్య వాసనల
పువుఁదావి చప్పరం – బులు మిన్నుముట్ట 7720
మలయమారుతములు – మలయు బీరెండ
పొలపు మించుకయైనఁ – బొరయుంగ నీక
యున్నియు శుభముహూ – ర్తా యత్తమగుట
న న్నగరీజనం – బది విని యలర
వేగుఁబ్రొద్దున మహీ – విభుఁ డంట వంది
మాగధగీత సం – పదలు సొంపెసఁగ

—: భరతుండు శోకించుట :—

నిద్దుర మేల్కని – "నేరా ఁ గాను
బుద్ధిగాదిదినన్నుఁ – బొగడి మేల్కొలుప
నిటపట్టి చాలింపుఁ – డిట్టి మర్యాద
లిటువంటిపియుఁ దగు – నే ? యంచుఁబలికె" 7730
అని దమ్ముఁడును వి – నాఁడు నాభరతు
ననుగొని సతులెల్లఁ – గలఁగి శోకింప
నావేళ భానుం వం – శాచార్యుఁడైన
యూనసిష్ఠుండు శి – ష్యగణంబుఁ గొలువ
ధరణిపై వ్రాలు సు – ధర్మయో యనఁగ
నిరుపను నవరత్న – నిర్మితంబైన
కొలువుసావడి మ్రోఁద – గూర్చుండి చార
కులము నిరీక్షించి – గొబ్బున మీరు
హితుల బంధులఁ బురో – హితుల నాప్తులను
క్షితిపాలకుల ననుఁ – జీవులమున్ను 7740

ధరణీ సురలఁ బిల్చి - తనదు చెంగటికి
భరత శత్రుఘ్నుల - పాలికిఁ నేఁగి
తోడుక రండన్న - తోడనేవాడ
వాడల వారెల్ల - వారలం బిలువ
నందఱుఁ జేరిన - యప్పుడు రాజ
నందనుల్ జనులు మ - నంబులం బొదల
కొలువు సావడిఁజేర - కొమరొప్పఁ జూడ
కలశాబ్ధినడు చక్కిఁ - గను పట్టుచున్న
తిమి తిమింగిలములఁ - దెరఁ గొప్పమడుగు
క్రమమునఁ గొలువుఁబు - రంబుఁ జూపరకు 7750
రాజు లేఁడను విచా - రములేక భరతు
రాజుగానెంచి పౌ - ర జనంబు లొదల

—,భరతుఁడు పౌరులతోఁ గూడి రామునికడకుం బ్రయాణమగుట:—

గురు భార్గవులచేత - గొమరొప్ప నభము
హరిణాంకుఁడన వసి - ష్ఠామాత్యయుక్తి
భాసిల్లు సభచూచి - భరతునిం జూచి
నాసభ వారెల్ల - నంజలి సేయ
శారద యామినీ - చంద్రుఁడో యనఁగ
నారఘుకుల వీరుఁ - డల్లన చాఱు 7760
చతురనీతికళా వి - శారదుం డగుచు
నతనితో నిట్లని - యాచార్యుఁ డనియె.
''అన్న! మీతండ్రి స - త్యంబె పాలించి
యున్నత సత్కీర్తి - లొందె నాకమున
శ్రీరామ చంద్రుఁ డూ - ర్జిత ధర్మరతుఁడు

చేరె ఘోరారణ్య - సీమల కతఁడు
యిరువురు నీకిచ్చి - రిలయెల్లఁ గాన
ధరణికినెల్ల క - ర్తవు నీవె సుమ్ము.
రహిఁబూను మిపుడు సా - మ్రాజ్య పట్టంబు
బహుళంబుగా నులు - పలుఁ గానుకలును 7770
గొనితెచ్చి యెల్ల ది - క్కుల మహీవిభులు
నినుఁ గొల్వవాకిట - నిండి యున్నారు ''
అనియిట్లు కులగురుం - డాడిన మాట
వినియేమియునుఁ బల్కఁ - విధము చొప్పడక
''అయ్య ! యేమని యిట్లు - లానతిచ్చితిఁ ?
చయ్యన తనబ్రహ్మ - చర్యంబు నందు
గుసుశిక్షితుం డయి - గుణవంతు లంపఁ
సరిలేని మాయన్న - సామ్రాజ్య పదము
వదలక ననువంటి - వాఁడు గైకొనునె ?
అదియేఁటి మాట స - త్యంబె వాకొనుము 7780
యే రామునిం జేర - నిప్పుడే పొందు
నీరాజ్య మింతయు - ననవంశతిలకు
రాజ్యమేలఁగ నన్ను - రక్షింప లోక
పూజ్యుఁడా కౌసల్య - పుత్రుఁడున్నాఁడు
అటుగాన నే వంశ - హానికి వెఱతు
నిటువంటి రాజ్యంబు - లేలుట యెంత ?
ముల్లోకములఁదన - ముద్దుటుంగరము
చెల్లఁ బ్రోవఁగఁ జాలు - సీతా వరుండు ''
అనుమాట వినినంత - నాసభాజనుల
కనుఁగవల్ బాష్పాంబు - కణములు గురియ 7790

మరియు నిట్లనియె "నో - మానివచేణ్య!
యరుగుదు నిపుడునే - నందఱుం గూడి
రాముని చరణ సా - రసములు గాంచి
యా మహామహునిర - మ్మనుచుఁ బ్రార్థింతు
నతఁడు రాఁడేని నే - నచట సౌమిత్రి
జితగూడి కొలుతు ద - చ్చరణ పద్మములు
పయనంబు చేసితిఁ - బరిజన శ్రేణి
రయమున గహన మా - ర్గము చక్కఁ జేయ
తమకింపు చున్నది - తలఁపు యాత్రకును
మమునంపుఁ" డని యాసు - మంత్రితోఁ బలికి 7800
"బలములఁ బిలిపించి - పయనంబుఁ గమ్ము
వలయునట్టి ప్రయాణ - వస్తువు లెల్ల
చేకూర్చు కొమ్ము"ని - చెప్పిన నతఁడు
నాకై వడి తగి - నట్టి వారలను
పనిచి సైనము చాటఁ - బౌర జనంబు
ననురాగమునఁ బొంది - యట్ల కావింప
యిల్లాండ్రు పురములో - నింటింటి తమదు
వల్లభులనుఁ జూచి - వనులకు జనుఁడు
'రామునిఁ దోడి తెండు - రయమున నేల
తామసించెదర" ని - తరువులు సేయ 7810
నందఱు బయనంబులై - వీడు వెడలి
ముందర చతురంగ - ములతోడ గదా।

—: భరతుండు పయనమైపోయి గంగాతీరంబు చేరుట :—

భరతుఁ డాచార్యుని - పనుపున మంత్రి

వరుఁజూచి "రథము దే - వలయు నీవ"నిన
నతఁడట్లు తెచ్చితి - ననిపల్కుటయును
చతురుఁడై యమ్మ హా - స్యందనం బెక్కి -
ఖిము లుష్ట్రములు రో - క్కములు సొమ్ములును
బరువులుం గొనితేర - బంధులు దొరలు
రాజులు వెంట నే - రాళంబు గాఁగ
నేఁడు నెడమొక - నిరుగడంగొలువ 7820
చామర కేతన - చ్ఛత్ర చిహ్నములు
సామజ హయభట - స్యంద నావళిలు
భేరీ మృదంగాది - బిరుద వాద్యములు
భోరున నొకమొత్త - ముగ నుర్వీఁగదల
నడచుచో డిండిమ - నాదముల్ మొరయ
పడగలు నక్షత్ర - పతిము గోరాడ
నిగళంబు లిల దు - మ్మ సెగయించిదాన
గగనవాహని రొంపి - కాల్వఁగా జేయ
తొమ్మిదివేలు దం - తులు రాజవాహ
నమ్ములు రథము ముం - దిరి సడతేర 7830
అరువదివేలు మ - హా రథశ్రేణి
దొరలతో సూతుల - తో వెనుకరాఁగ
మావులప్పుడు వీర మల - హరుల్ మొరయ
శ్రీకేవలఁ జామర - శ్రేణిపై నాడ
అడుగుల నపరంజి - యందెలు గులుక
జడగుంపు మెడవంపు - చాయనల్లాడ
వాలచామరములు - వలమాన గతులు
చాలఁ ద్రిప్పుచును కై - జామోరలార్చు

పడివాగె తేజీలు – పదినూరు వేలు
కడవాగె నాదులు – గైకొనినడవ
పొగరు జీనాంబరి – బొంగుల మోర
సిగ కొత్తమొలపము – సేయఁ గత్తులును
బురుసాపుమాలు ల – బ్బురపుమోఁ బూత
పసిమళంబులు దు – ప్పటి వల్లెవాట్లు
పట్టు చల్లడములు – పైదట్ల మీఁద
గట్టిన వంకులుం – గల వీరభటులు
కైజీత మొకకోటి – కన్నుల యెదుర
రాజమార్గము నిండి – రా భరతుండు
తమ్ముఁ డాచార్యుండు – తమ ప్రధానులును
కమ్మిక మణిశతాం – గములపైఁ గదల
కౌసల్యయు సుమిత్ర – కైకేయి మున్ను
గాసాధ్వు లందరుఁ – గనక పల్లకుల
గొల్ల లాప్తులుఁ గంచు – కులు చేటికలును
పల్లకీలను నెంటఁ – బాయక రాఁగ
వెలయు డెబ్బదిరెండు – వినియోగమునకు
గలవారు సుదిక్కు – గదిసి భజింప
మున్నుగాఁ గోమట్లు – ముదుసళ్లు సెట్లు
సాన్నారములవారు – సూపకారులును
పౌరులు నటులును – పాఠకు లాట
వారును కంచర – వారును కాశ
వారును సాదపని – వారును సాలె
వారును పటుసాలె – వాహును ముచ్చి

వారును కుమ్మర - వారును చాకి
వారును చాయల - వారును పనుల
వారును కటికిరి - వారును వడ్ల
వారును మేదరి - వారును గంధ
కారులు జెట్లును - గణికులుఁ జిప్పె
వారును మాంత్రికుల్ - వైద్యులు సోది
చెప్పెడు వారును - శీర్ష్నాల వారు
చొప్పరులుఁ దలార్లు - బోశ్యులుం గదల 7870
భరతుం డష్టకములు - వాడుచు నున్న
ధరణి దేనతల ర - ధంబుపై నునిచి
కదలి యింద్రునిరీతి - గంగా తటంబు
కదిసిసేనలు డిగ్గఁ - గా నెచ్చరించి
అపుడు సుమంత్రుని - యాచార్యుఁ జూచి
యపరాహ్ణ మయ్యెనేఁ - డలసిన వారు
జనులెల్ల మనము ని - చ్చట నేఁడునిల్చి
యినుఁ డుదయించు చో - ని మ్మహానదిని
తము తండ్రికిని వారి - దాన మొసంగి
సమచిత్తమున రేపు - చనుద మవ్వలికి'' 7880
అనివారి విడుదల - కనిచి కైకేయి
తన నగరను కూర్మి - తల్లులుం దాను
యెప్పుడు దెలవారు - నెప్పుడు పోదు
నెప్పుడు రఘురాము - నీక్షింతు ననుచు
తమ్ముఁడుఁదా కొక్క - తల్పంబు నందు
సమ్మతి శయనించు - సమయంబు నందు

—: గుహుండు భరతుని సత్కరించుట :—

గుహుఁ డింతయును గనుం – గొని ముఖ్యులైన
గహనచారులఁ దన – కడ వారిబిలిచి
చూచితిరే ? బహు – స్తోమముల్ వచ్చె
నేచాయ నిలమీఁద – నెడమింతలేక 7890
చతురంగ బలముల – సంఖ్యంబు లింత
యతిశయించిన రాజు – లన్యు లున్నారె?
తళతళమని కోవి – దార ధ్వజంబు
వెలయుచున్నది మహీ – విభుతేరి మీఁద
రథము చెంగట నవే – రవివంశ నృపుల
పృథుతర కాహళ – బిరుదముల్ దోఁచె
భరతుఁడె యితఁడు త – ప్పదు మనమీఁద
బెరిగి దండెత్తిచం – పెదనని తలఁచి
వచ్చెనో లేక యి – వ్వసుమతికాంక్షు
నెచ్చట నున్న బో – నిత్తునే యనుచు 7900
రామునిమీఁదఁ దీ – రని మచ్చరమున
నీమేరవచ్చెనో – యెఱఁగమేమియును
నెటులైన నేమిది – యేర్పడుదనక
నటునిటు నోక్కఁ రి – నైనఁబోనిక
యోడలే నూరు నా – యొడ్డునంగట్టి
యోడకు నూతేసి – యొంటర్లనునిచి
పదిలమైయుండుడు – భరతుని హృదయ
మిదినిశ్చయం బని – యేర్పడువెనక
చేతనైనట్లు చూ – చెదమని పనిచి
యాతరి నాట వి – శావళిగొలువ 7910

కుండేటి చట్టలు – గునుకుఁబ్రాల్దేనె
బిండెలు గసగసాల్ – పేర్చులుచార
పప్పును పికిలిపూ – బంతులు నేన్గు
గొప్పకొమ్మలునాలు – గులుఁ బులితోళ్లు
జవ్వాది పిల్లులు – జల్లులువేట
దువ్వలు నేదు – పందులు కేరిజనులు
బీరుదు జాగిలములు – పీలిజల్లులను
పొరలతో కప్పురం – బును సెలపిండ్లు
రాపువ్వులేటిగో – రజమును తాండ్ర
చాపలు మొదలైన – సకలవస్తువులు 7920
కానుకల్ దెచ్చినఁ – గని సుమంత్రుండు
మానవాధీశ కు – మారునిం జేరి
' అయ్య ! యిచ్చట గుహుం – డను పాళెగాఁడు
నెయ్యుండు మనరాము – నికి వీనితోడి
చెలిమి మీకును వల – సినది యిచ్చోటి
నెలనరి యోడల – న్నియు వీనివశము
రాముఁడున్నట్టి మే – రయు వీఁడెతెలుపు
నేమున్నెఱుంగుదు – నితనివర్తనము
కానుకల్గొని పొడ – గనిపించుకొనుఁడు
వానిఁబిల్తుసె మంచి – వాఁడనిపల్క 7930
యసుమతుఁడైనచో – నాసుమంత్రుండు
చనుమానముఁదెచ్చి – సంధింపఁజేయ
నతండు నాకైకానుక – లన్నియునిచ్చి
యతిభక్తిభరతుని – కంజలిచేసి
'' దేవ ! మీరిట కరు – దేర నీయడవి

భావింప నుద్యాన – భంగిఁ జూపట్టె
యిదిమూకకెంకి యే – మెల్ల నిచ్చోట
వదలకుండుదుము మీ – వారైన యెపుడు
కడులాఁతివారము – గాము సుమయ్య
విడిసియుండుము నాదు – వీట నీప్రొద్దు 7940
సేనలకే విందు – సేసెదనేఁడు
కానుక లివియేమి – గావలె? మీకు
మావంగడము చూచి – మదిలోననన్ను
నేవగింపక సెల – విడి పనిగొమ్ము
స్వామి! యెంతటికైన – జాలుదునేను
రామునిబంటఁ బో – రానట్టివాఁడ"
అనిన బోయలరేని – యర్థాంతరములు
గనిపించు మాటలా – కర్ణించిమెచ్చి
అతనితలఁపెల్ల – నాత్మలోనెఱిఁగి
హితమతి నృపసూనుఁ – డిట్లనిపలికె. 7950

—: భరతుని గుహుఁ జూఱడించుట :—

" అనఘ! రామునికి నే – నరలేనిబంట
ననియుంటి నామాఁడ – లఖిలార్థములును
యిచ్చిన వాఁడనే – యీసేనకెల్ల
నిచ్చట నీవు విం – దిడి పంపుకెంత?
యీదారిచనియెద – మేమెల్ల నెట్లు
పోదుమీ యే ఱు గొ – బ్బున నుత్తరించి?
అందుకు మార్గ మి – ట్లని పల్కుమనిన
డెందంబులోనఁ దొ – ట్రిల్లుచు గుహుఁడు

హేతువెద్దియొ యని – యింత శంకించి
రాతిగుండియతోఁగి – రాతుఁ డిట్లనియె. 7960
"నరనాథ! మీవెంట – నావాఁడనేను
ననుఁదేరనిఁక యసా – ధ్యములేదు మీకు
యిటురాముఁ డొంటిగా – నేఁగెకాననకుఁ
బటుతర చతురంగ – బలముతోఁగూడి
యేమి.గారణముగా – నేఁగెదరొక్కొ
రామునిపై నకా – రణముగామీరు
అహితులరని తోఁచె – నాత్మలోనాకు
సహజంబుగానున్న – చందమేర్పఱుపు"
అనుమాటవిని పుళిం – ధాధిపుఁజూచి
మనువంశ తిలకంబు – మఱియునట్లనియె. 7970
"మారామ చంద్రుని – మది దశరథుని
మాఱుగానెంచి యే – మఱులఁ బిల్చుటకుఁ
నరిగెదఁగాని ద్రో – హము నేయఁగాదు
పరిశుద్ధుఁడని నన్ను – భావింపు నీవు"
అనుభరతుని మాట – లాలించి గుహుఁడు
మనసులో మఱియు న – మ్మిక యిట్టులనియె.
"అయ్య! కోరక పొంది – నట్టి సామ్రాజ్య
మియ్యెడ నీకు న – ధీనమైయుండి
నన్నకు నేనిత్తు – ననిపోవునపుడె
నిన్నుఁబోల నొకండు – నేర్చునె కలుగ 7980
నీయంతవాఁడవు – నీవె యేనిన్ను
నేయుఁబూజలు నన్నుఁ – జేసె పావనుని"

అనిపల్కి-నెడ యినుం - డస్తాద్రిచేరఁ
గనుమాయుగతి నంధ - కారంబుఁగప్పె
గుహుఁడు సుమంత్రుండుఁ - గూడియూచెంత
విహితరీతి సుఖోప - విష్టుఁడైయుండ
శయనించి భరతుఁడూ - ర్జవలాభరతుఁడు
నియతాత్ముఁడై యుండి - నిద్దుర లేక
తరుకోటరంబున - దహనుఁడా తెరువు
దరికొనసేర్చు చం - డంబున నతని 7990
మదిఁబుట్టినట్టి రా - మవియోగవహ్నిఁ
బొదలుతాపమున నో - ర్చునుఁ బ్రాపులేక
హిమవన్నగంబు బీ - రెండచేఁ దప్త
హిమవారి ఝరములు - నీనినయట్లు
చింతచేఁబుట్టిన - చెమరుమై నిండి
యెంతయు జడిగొన - నిటునటుఁ బొరలి
తాపవేదనలు ప్ర - త్యంత శైలములు
నాపోవనిట్టూర్పు - నందుధాతువులు
నాయాస శోకదై - న్యమునోరుజాను
లాయత శృంగంబు - లడుగడుగునకుఁ 8000
బొడమెడు మూర్ఛలం - బొలయు జంతువులు
దొడరు సంతాపాగ్ని - ధుమిఁ గల్గియున్న
తనదుఃఖమను పర్వ - తము మోవలేక
కనుమూసి గడియ యెఁ - క్కయుగంబు గాఁగ
వేగించు భరతుని - వెతలాత్మ నెఱిఁగి
యాగుణనిధిఁ జేర - నల్లనవచ్చి

—: గుహుండు భరతునకు రామవిషయైక
వృత్తాంతమునుఁ జెప్పుట :—

యూరటగాఁజెంత - నుండిన గుహుఁడు
వేఁజే పరాకు గా - వించి యాచింత
మఱపింప తానుల - క్ష్మణుఁడును మున్పు
పరిచర్య సేయున - ప్పటి మాటలెల్ల 8010
నాసుమంత్రుండు విని - యవియెచ్చరింప
గాసిల్లు భరతునిం - గాంచి యిట్లనియె.
"రాజకుమార! శ్రీ - రామచంద్రుండు
తాజానకీ సహి - తంబుగా నాఁటి
రేయి యిచ్చోట ని - ద్రింపుచు నొక్క-
చాయ నూతనతృణ - శయ్య గావించి
సౌమిత్రికినిఁజూపి - శయనింపుమనిన
రామునిబన్నంబు - రాజువర్తనము
తనవిచారము సని - స్తరముగాఁదనదు
మనసులోఁగల యవి - మాతోడఁదెలిపె 8020
యీసుమంత్రుఁడు నేను - నేమన్నవినక
యీసుమిత్రా పుత్రుఁ - డడలు చంపెంబు
నెంతని పలుకుదు - నీరీతినుండ
నంతటఁ దెలవారె - నారఘూద్వహుఁడు
తానునిద్దుర లేచి - తమ్మునిం బిలిచి
జానకీ సహితుఁడై - చనునట్టివేళ
బలిమి నాచే మట్టి - పాలుఁ దెప్పించి
తలముళ్లువిడిచి యి - ద్దరురాఘవులును

జానకి యడలంగ – జడలు ధరించి
మానితవల్కలాం – బరములుగట్టి 8030
యేను దెచ్చినయోడ – యొక్కి సుమంత్రు
తోనొకకొన్ని బు – ద్ధులు వచియించి
గంగ యాత్రోవగాఁ – గడచిరి వారి
యరిగద యప్పుడే – మన వచ్చు ననిన
క్రొవ్వాఁడియైన యం – కుశముచే నరుక
నొవ్వించేఁగూయు సిం – ధురమో యనంగ
హూయని యిలఁబడి – యొరలుచో భరతు
బాయక తమ్ముండు – పలవరింపంగ 8040
సైరింపలేక కౌ – సల్యాదులైన
నారీమణులు రోద – నములు గావించి
యేఁగియు నెఱఁగక – యింతంతచేర
నామేర కౌసల్య – యడలుచునున్న
భరతుఁ గౌఁగిటఁ – జేరి "పట్టి! యిదేల
యురక నిద్రింపుచు – నుండి యీ రేయి
యేమిగారణముగా – నేడ్చెదు వనుల
రామలక్ష్మణులు భ – ద్రమున నున్నారె?
సేమమేకద వన – సీతకు? లేక
యేమైన వింటిరో? – యెఱిఁగింపుమనిన" 8050
తావిన్న తెఱఁగెల్ల – తల్లితోఁబలికి
యీవేళకొంత యూ – రార్చి యవ్వెనక
గుహుని నెమ్మోముఁగ – న్గొని చేరఁబిలిచి
బహుళ ఖేదంబుతో – భరతుండు వలికె,
"ఓయి పులింద వం – శోత్తమ! రాముఁ

డేయెడ వసియించె - నేమివచించె
నెయ్యేది భుజియించె - నింతియుండాను
నెయ్యెడఁ బవళించె - నెఱిఁగింపు'' మనిన

——: రాముఁడుజలము లాహారముగాఁ గారచెట్టుక్రింద బండుకొనిన వృత్తాంతము గుహుఁడుచెప్పుట :——

''నోదేవ! సౌమిత్రి - యును రామవిభుఁడు
నై దేహియును నిందు - వచ్చియున్నపుడు 8060
పొడగని బహుభక్ష్య - భోజ్యాదికములు
తడయక తెచ్చినీ - దాసుండనేను
కైకొనుం డన విని - కాకుస్థకులుఁడు
మాకేల కొనిపొమ్మ్ము - మరలఁగన్నియును
యీజలంబులె చాలు - నితరంబు లేల!
రాజుల కప్రతి - గ్రహము ధర్మంబు''
అనిలక్ష్మణుఁడు తెచ్చు - నంబువారములు
గొనియెల్ల యింగుదీ - కుజము చెంగటను
తమ్ముఁడొనర్చిన - తల్పంబునందు
సమ్మతిదంపతుల్ - శయనించు నపుడు 8070
సౌమిత్రి వారల - చరణముల్ గడిగ
యీమేర నేరిచి - యించు పానుపున
నుండనొల్లక కడ - నుండి కోదండ
మండలాగ్రంబులే - మఱుక వేగింప
ఏను మావారలు - సీసుమంత్రుండు
పూనిపల్కిన నిద్ర - వోవకయతఁడు
యేజాడ నిద్దుర - యేఁబోదు నకట

యీజానకీ రాము - లిటులుండఁ జూచి''
అనుచు నాతోమాట - లాడు చున్నంత
నినుఁడు నోఁచెననంగ - హృదయంబు విరియ 8080
తల్లులు తమ్ముండుఁ - దాను నచ్చటికి
తల్లడిల్లుచు భర - త కుమారుఁ డరుగ
యిదిరాము తృణశయ్య - యిదియె లక్ష్మణుని
గదిసి యేము వసించు - గరిమిడి పఱుపు''
అనిగుహుం డెఱిఁగింప - నా భరతుండు
జననుల కెల్లఁ జే - సాఁచి వాకొనుచు
ఆది గర్భేశ్వరుం - డై హంసతూలి
కాది తల్పంబుల - యందుశయించి
నానామణీ భూష - ణములఁ జెన్నొందు
భానుసస్నిభున కా - పచ్చిక పఱుపు ? 8090
కలగంటి నొక్కొ ని - క్కమొ కాక తనకు
తెలివిడి దప్పెనో - తెలియ లేదనుచు

—: సీత నగలలోని బంగరుబొడి గారచెట్టుక్రింద రాలియుండుటకు భరతుఁడు శోకించుట :—

ధరణీతనూభవ - దశరథు కోడ
లరియంగ జనకుని - యంకభూషణము
శ్రీరాముదేవి యీ - సీత కా యిట్టి
పూరిపాన్పున నిద్ర - పోవు పాపంబు ?
దైవయత్న మిదౌర ! - తప్పింప రాదు
భావించి చూచిన - బ్రహ్మాదులకును''
అనిచేరి చూచుచు - నా శేయనమున
జనకనందన బుడు - సాచీర చెఱఁగు 8100

బంగరు పొళ్లను - పైఠాని రవికె
కంగుల నూలంటు - కటికు పచ్చికలు
గమగమ జవ్వాది - కమ్మ నెత్తావి
గమిచిన నివ్వరి - కసువుతలాడ
యెండబారిన పువ్వు - లెత్తులుం గెలన
నిండిన వీటికా - నిబిడ రసంబు
త్రొక్కుఠాలంటు ల - త్తుకయు నాశయ్య
చక్కటింజూచి మూ - ర్ఛమునింగి లేచి
"రాముని కిపు డంగ - రక్షయై నట్టి
సౌమిత్రి భాగ్యంబు - చాలదే" యనుచు 8110
"నారడి పుట్టువు - నైతి నాజన్మ
మేరికిఁగొఱగాక - యట్లయ్యె" ననుచు
యెంత చేసితి - దగునెక రాము
డింతకు నోరుచు - నే విధి యనుచు
మందరి బుద్ధిని - మాతల్లి చేసి
యందరి రక్షించె - నేమందు ననుచు
రాముఁగా కని దశ - రథునకుఁ దప్పె
సీమ యేలంగ నా - సింతునే యనుచు
రామచంద్రుఁడు లేని - రాజ్యంబు పగలు
కామింప వెఱతురు - గరళంబు తోడి 8120
యన్న మొక్కఁడు దిన్న - నడుగునే యాచట
నున్నరాముని శౌర్య - మొరు లెఱుంగమియె
జడలెందు శ్రీరామ - చంద్రుండు దాల్చె ?
తడయక యచ్చోటఁ - దాల్తు నే జడలు?
రాము నయోధ్యకు - రాజుఁగాఁ బనిచి

సౌమిత్రిఁ బట్టణ – స్థలినుంచు వాఁడ
యిట్టినా పూనికె – యీఁడేర్పఁ గేల
గట్టుదుఁగాక ! కం – కణము దైవంబు
అమరు లందఱునుఁ దో – డై వచ్చి నాదు
సమయంబు చేకూర్చి – చనుచుఱు గాక ! 8130
గహన భూములనన్నుఁ – గాఁచి వెన్వేంట
సహచరుండైయుండు – శత్రుఘ్నుఁ డపుడు
మాయన్న నేఁడు నా – మనవి గాదనిన
పాయకయేను త – ప్పసములు గొలిచి
జానకి లక్ష్మణ – సమ బహుమాన
మానితవృత్తి నె – మ్మది నుందు వనుల''
అనిభరతుఁడు వలి – యమ్మఱునాఁడు
తనచెంత నున్నట్టి – తమ్ముని కనియె
''ఈపుణ్య వాహిని – నీ ప్రొద్దెగడుత
మా పులిందాగ్రణి – నర్థి రప్పించి 8140
యతని వశంబైన – యన్ని యోడలును
జతగూర్చి రప్పింప – సమకట్టు మనిన
వాఁకట తనభట – వ్రాతముం దాను
నాకిరాతాగ్రణి – యచలుఁడై యుండ
తనయన్న మాట లా – తఁడు వివరింప
విని గుహుండు కిరాత – వీరులం బనిచి
యోడలే నూఱు నం – దొక్కొక్క యోడ
యోడకు నూఱేసి – యొద్దికలైన
దోనులు సొకొక్క – గోనికిం దగిన
మానుసుల్ నూఱేసి – మతియించి నట్లు 8150

తెప్పించి యునిచి – విస్తీర్ణమై మేడ
చొప్పున నిఖిల వ – స్తువులునుం గలిగి
రాముఁడెక్కు మనోహ – రంబైన దొడ
యామేరఁదమరెక్కు – నతఁడు దెచ్చుటయును
రాజులు మంత్రులు – రథికులు మఱి
రాజులు సకల వ – ర్ణంబులవారు
సామజ ఘోటక – చయము సైన్యంబు
కామినీమణులాది – గా నెల్లవారు
నోడలపైఁ బోవ – నుర్వీశు సేన
చూడఁజూడఁగ నెందు – జూచిన నిండి 8160
కొందఱు హరి గోళ్లఁ – గొందఱు పుట్ల
గొందఱు రోనులఁ – గొంద రీఁతలను
కొందరు తెప్పలం – గొందఱు క్రొత్త
బిందెల నీరీతిఁ – బేర్చి యందఱును
నేఱుదాఁటిన యంత – నినవంశమణులు
తారోడ మీఁదికి – తల్లుల తోడఁ
దగిన వారలతోడ – దాసుల తోడఁ
దగినవైఖరి నెక్కి – తలఁచిన యంత
దాఁటి యాయేఱు మై – త్రంబను పేర
హాటకంబైన మ – హాముహూర్తమున 8170
నందఱుంగూడి ప్ర – యాగంబు చేరి
యందు సైన్యమునెల్ల – నమరించి యునిచి
తన పురోహితులతో – తమ్ముని తోడ
తనువురంజిల భర – ద్వాజాశ్రమంబు
చేరిమంత్రుల నొక్క – చెంగట నిల్చి

వార లరుంధతీ – వల్లభు వెనుక
అమ్మహాశ్రమమున – కరుదేర వారి

—: భరతుఁడు భరద్వాజునితో మాటలాడుట: —

నమ్మని శేఖరుఁ – డల్లంతఁ గాంచి
యెదురుగావచ్చి యు – య్యిన వంశగురుని
పద పంకజములకు – పాద్యం బొసంగి 8180
తనయాత్మలో వీరు – దశరథ తనయు
లనియెంచి వారికి – నర్ఘ లొసంగి
కుశలంబు లడిగినఁ – గూర్చుండి యతని
కుశలముల్ వారు పే – ర్కొని యడుగుటయు
నిత శేతరముఁ దెల్పు – నెడ భరద్వాజ
డతుల తపోనిధి – యంతయు నెఱిఁగి
యెఱుఁగని చందాన – నెలనవ్వు తోడ
భరతునితో మృదు – ఫణితి నిట్లనియె.
"ఎల్ల సామ్రాజ్యంబు – నేలెడు నీవు
చెల్లరే యొంటిగా – చెట్టులు వట్టి 8190
ఆలుఁ దమ్ముఁడుఁ దాను – నాకులు నలము
తాళి శరీరయా – త్రకు నీడు చేసి
తమతండ్రి పనుపను – దరిదావు లేక
కుమకుమ శోకాగ్ని – గుములుచు నున్న
రామునిమీఁద నూ – రకె చంపసలిగి
యేమి సాధించెద – వితమీఁద నీవు?
కైకేయి కొడుకవు – గాన కౌసల్య
శోకించునని మదిఁ – జూడలే వైతి

యెవ్వరెక్కడఁ బోయి - రేమి మాకేల
యివ్వేళ నాదు క - ట్టెదురను నిలిచి
కనిపించుకొని కడ - కడలనుం బోక
నను నొక్కచీరి కై - నను సడ్డగొనక
కనువొడిచిన యట్లు - గర్వించి నిలుచు
నినువసిష్ఠునిఁ జూచి - నేఁడు తాళితిని
లేకున్న నిన్నొక్క - లెక్కయె మాకు
కైకచేనగు మేలు - గనఁజేతు నిన్ను ''
నన గడగడ కంప - మంది వసిష్ఠు
గనుఁగొని యవ్వాని - కనుసన్న సేయ
తెలివి దెచ్చుకవాని - దృష్టి పథంబు
దొలఁగి ఫాలమున చే - దోయి గీలించి
ఆ భరద్వాజుల - యడుగులు చూచి
యా భరతుఁడు భక్తి - నప్పు డిట్లనియె.
''అయ్య! మీయట్టి మ - హానుభావులకు
నియ్యెడను జూడ - నిటువంటి బుద్ధి
బుడమి నప్పుడైనాదు - పుట్టువు వంటి
చెడుఁబుట్టు వెందుఁ జూ - చిన మరిలేఁడు
యేలనన్నిట్టు లాన - తిచ్చితి రయ్య''
వ్యాళదుష్టుని వహ్ని - యందుఁ ద్రోయుదురే?
శ్రీరాము నెడవాసి - చింతాపయోధి
భారంబు గానక - ప్రాణాశు చేత
అతనిఁ బ్రార్థించి రా - జ్యమునందు నుంచి
హితము గావించి యే - నిచట నుండెదను
అనియెంచి వచ్చితి - నంతియె కాని

తనయందు లే దాత - తాయి వ ర్తనము
కానలేనైతి కై - క తలంపు మొదట
యేనది హితముగా - నెంచుట లేదు
యీవసిష్ఠుఁడు సాక్షి - యిటమీఁద మీఁదు
భూపంబె సాక్షి త - ప్పదు ద్రోహిఁగాను
సదయాత్మ రాముఁ డె - చ్చట నున్నవాఁడొ
యదిదెల్పి ననుఁబంపుఁ - డాశౌక్య మెఱిఁగి" 8230
అనిన భరద్వాజుఁ - డక్కు మారకుని
గనుఁగొని యుప్పొంగు - కరుణ నిట్లనియె.
"రాజేంద్ర! రఘువంశ - రత్నంబులైన
రాజులకిట్టి మ - ర్యాద లేమరుదు?
ఆ రాజులందు నీ - యట్టి ధార్మికులు
లేరు నీమదినిఁ గ - ల్గిన వృత్తమెల్ల
కనలేక పలుకుట - గాదు నీతలఁపు
గనిదృష్టి కరణంబు - గావింపఁ దలఁచి
యిటులంట్టి సైరింపు - మీచిత్ర కూట
తటతరుచ్ఛాయలం - దరుణితోఁ గూడి 8240
యున్నాఁడు మీయన్న - యొకనాఁడు మమ్ము
మన్నించి మాయాశ్ర - మంబులో నుండి
చేరుమురేపు యీ - చిత్ర కూటాద్రి
మీర రాదనిన నే - మియు ననవెఱచి
చాలభక్తి మహా ప్ర - సాద మటఁగను
తాలిమి భరతుం డ - త్తరి సమ్మతింప
వర తపోనిధియైన - వాల్మీకి శిష్యు
డనలేని భక్తితో - నతని కిట్లనియె.

—: భరద్వాజముని భరతాదుల కాతిథ్యమొసంగుట :—

దశరథనందన ! – తపముల మేము
కృశియించి వేల్పుల – నెల్ల భజించి
చేసిన పుణ్యముల్ – చే జేతవచ్చి
వాసిగా తము భాగ్య – వశమునం జేసి
యిట్టిమేనులు దాల్చి – యే తేరమిమ్ము
నెట్టిపూజలు చేసి – యెన్నిక గాంతు ?
పత్రంబు పుష్పంబు – ఫలమును తోయ
మాత్రమైన నొసంగి – మదిం బ్రమోదింతు
యెంచి రేపటికి మా – యింట విందార
గించి రాముని పాలి – కిని మఱిపొందు.
అనిన ''నోస్వామి ! మీ – రర్చ లిచ్చితిరి
మనసురంజిల నాశ్ర – మము లోనఁగలుగు
కందమూల ఫలాది – కంబులె చాలు
విందని యందుపై – వేరె యేమిటికి ?
అనిన మాకునభీష్ట – మైన యర్థంబు
కొనసాగఁ జేయక – కూలుచ సేయుదురె ?
సేనల నేలయుం – చితి నొక్క-యెడను
మానుల మే మస – మర్థులమగుచు
నిందరికిని వండి – యిడఁ జాలఁడనుచు ?
నందుచే కడ నుంతు – రయ్య మీవారి
రప్పింపు '' మనిన భ – రద్వాజుఁ జూచి
అప్పుడు భరతుఁ డి – ట్లనియెఁ గొంకుచును.

"అనఘ! మాయాచార్యుఁ - డాశ్రమంబులకు
జనుచోట మితపరి - జనముతోఁ గాని
చనదు మూకల తోడఁ - జన విహారింప"
అనిననే వెఱచి సై - న్యము నందయునిచి
పనివింటి పిలిపింతు - బలముల నెల్ల
తనకిది తప్పుగాఁ - దలఁప నేమిటికి?
చిత్తేశ నా ముని - సింహంబు తనదు
చిత్తంబు నొదల వ - చ్చిన వారికెల్ల
విందు సేయఁగ యాగ - వేదికఁ జేరి
అందుపై శుచియు ప - ద్మాసనస్థుండు 8280
ముకుళిత కరుఁడునై - మొదటి వర్థకిని
సకలజ్ఞు నయ్యాగ - శాలకుఁ బిలిచి
కావింప వలయు రా - ఘవులకు విందు
రాపింతు నిపుడె - యింద్ర ప్రముఖులను
పూర్వపశ్చిమ ముఖం - బుల నేఁగునదుల
వేర్వేర రప్పింతు - విందఁ మర్చటకు
నీచేత నైనట్లు - నిర్మింపు మనుచు
వాచయ్యమీంద్రుండు - స్వరపూర్తి గాఁగ
నొక్కశిక్షా శాస్త్ర - యుక్త మంత్రంబు
చక్కఁగా నుసివిన - సకల దేవతలు 8290
నందుచేతఁ బ్రసన్న - లై తమశక్తు
లందరు గనుపించి - యధికారులైరి
చల్లఁగా వీచెను - చందనానిలము
జల్లుగా పుష్ప వ - ర్షంబులం గురిసె
పాడిరి దేవతా - పాఠకులెల్ల

నాడిరి రంభాది - లైన యచ్చరులు
యీదృశ మహిమంబు - నేవేళఁ గలిగె
నైదు యోజనముల - యందాక దినల
కల్పికమై విశ్వ - కర్మ విచిత్ర
శిల్ప చమత్కృతి - చేనొక్క పురము 8300
మేడ లుప్పరిగలు - మేల్కట్లుఁ దగిన
వాడలు వీధులు - వనజాకరములు
పువ్వుఁ దోఁటలను తోఁ - పులు వెలజాతి
జవ్వను లంగళ్లు - చప్పరంబులును
కోటలు నగడితల్ - కొత్తళంబులును
నాటకశాలలు - నవరంగమిండ్లు
చపికెలు చిత్తరు - సావళ్లి దివ్య
భవనముల్ రథగజ - భటతురంగములు
వివిధవర్ణ జనాభి - వృద్ధియు గలిగి
దివిఁలోకము భరి - త్రిని వ్రాలెనఁగ 8310
భరతుఁడు డించిన - పాళెంబు లెల్ల
పురములో వెదకినం - బొడగాన కుండ
యెక్కడ మొలచెనో - యీ పురంబనుచు
ముక్కపై వ్రేలిడి - మునివరు ల్మెచ్చ
కలిగెనో తోఁపుల - ఖర్జూర సప్త
దళనారికేళ చూ - తరసాలపనస
పరిపక్వ ఫలము ల - పాయమై యుండ
కురువక మల్లికా - కుంద చాంపేయ
మహువక కేతకీ - మాలతీ వకుళ
సురభిళ నవ్యప్ర - సూన గుచ్ఛములు 8320

పారిజాతలతాంత – పరిమళ మిళిత
సౌరభంబులఁ జొక్కు – చల్లుచు మలయ
మొకచొట నపరంజి – మోడు బిల్లలను
చకచక లీను హా – జారంబు మెరయ
నవరత్నమయయ మైన – నగరిలో వెండి
చవిలోవసు లుబ్బ – చప్పరంబును
పట్టి మంచంబులుఁ – బఱుపులు మేలు
కట్టులు వెండి బం – గారు కొప్పెరలు
పచ్చల పల్లెముల్ – పసిడిఁ గిన్నెలును
పచ్చరా గోడలు – పలక వజ్రముల 8330
తలుపులు నీలాల – దార బంధములు
కలమాన్న శాక పా – కము లమరించు
బోనపు టిండ్లలో – పుప్పొ బోణులును
నానామణీ భూష – ణములు పేటికలు
చేటి సహస్రముల్ – చీనాంబరములు
హాట కావరణంబు – నమరుగేహమున
విడిదిగా భరతుని – విడియించి వారి
కడమ రాజులను న – గళ్లలో ననుప
తన నగరను భర – త కుమారకుండు
ఘనతర నవరత్న – కాంచన ప్రభల 8340
చెలువుమించిన యట్టి – సింహాసనంబు
కెలనఁగగ్గొని చేరి – కేలెత్తి మ్రొక్కి
అందుమీదటఁ దమ – యన్న యున్నట్టి
చందంబుగా మాన – సమున భావించి
భరత శత్రుఘ్నులా – పట్ట చామరము

లిరువురు నైకొని – యించుక సేపు
విసరి మంత్రులకని – వేర్వేర యునుచు
పసిఁడి పీఠంబుల – పైఁ గూరుచుండి
తనదు ప్రధానులం – దగిన పీఠములు
నునిచి భాంధవహిత – యుతముగా నుండ 8350
మెఱుపులు విడివడ్డ – మెలఁకువ నొక్క-
తరమైన దేవతా – తరుణీశతంబు
కంకణంబులు ప్రమోద – కొనులు గదల
బింకెపు చూపులు – పేరెముల్ వార
నందెలు ఘలుఘల్లు – మనఁ బల్లెరముల
యందుల భక్ష్య భో – జ్యా ది వస్తువులు
యెన్నఁడు వినికని – యెఱుఁగని వెల్ల
కన్నులు చిత్తముల్ – కడుఁ దనియంగ
నడ్డింప భుజియించి – వార్చి రాఘవుల
యడ్డియించుక లేక – యలసువారంపు 8360
నడుచుల వలకు లోఁ – బడి రాజసుతుల
దడవక యేమియుం – దలఁపక హాని
మాయచే మేనులు – మఱచి యందఱును
మాయలాఁడుల కేరి – మిడిగి యున్నంత
నాఁపురి నాల్గు చా – యలను నానామ
హోపగల్ జలధులు – నాత్మ శక్తులను
నేకమై యపరంజి – యిసుము గఁప్పట్ట
గాక మహానది – స్తోమంబు వార
నదుల తీరములందు – నగరులు నిండ్లు
పదులు నూరులు వేలుం – బోపాటి మెఱయ 8370

కొలుపు లోపలనుండి – కొసరులు దీరి
నలకారి ప్రాయంపు – వనితలం దగిలి
అందరుఁ గడకేఁగ – నా దశరథుని
నందనులొంటి ను – న్నారని యటకు
యెచ్చుసొమ్ము లొసంగి – యిరువది వేల
యచ్చరులఁ గుబేరుఁ – డనిచె కొల్వునకు
అందరు దేవతా – హరిణాంక ముఖులు
నందనోద్యానంబు – న మెలంగువారి
వాసవుం డల భర – ద్వాజాశ్ర మంబు
గైసేయు నలసము – ఖమునకు నం పె 8380
కడను దిక్పాలుర – కడనున్న వేల్పు
పడతులు దొరలుఁ బం – పంగ వచ్చిరటకు
నజుని కొల్వుననున్న – యమర కామినులు
రజితాచలంబుపై – రాజీవముఖులు
నాగలోకమునను – న్నమెఱుంగుఁబోండ్లు
వేగంబ భరతుని – విడిదికిం జేరి
అందరు గుమిగూడి – యపుడుమేళంబు
క్రందుగా నపరంజి – కాశలు గట్ట
తుంబురునారదా – దులు రాఘువారికి
తంబులైనట్టి ప – దమ్ములునాడ 8390
సకలమహామహా – జశ్రేణిఁగూడి
యొకటి మద్దెలతాళ – మొకటి యుపాంగ
మొకటి రావణహ స్త – మొకటి చెంగొకటి
యొకటి దండియు నొక్క – టురమయు నొకటి
భరతుని ముందరి – భరతశాస్త్రమున

గరిమె మీరుచు తత్త - కారతాళముల
కొనుగోలు గనిపించు - కొలువుండి యతఁడు
తనమదిలో భర - ద్వాజులయూహ్య
యేమియు ననరాక - యూహించుచుండ
నామానివరు మహి - మానుభావమున 8400
మల్లికాపాటల - మాధవీకుంద
వల్లికావళికుబ్జ - వామనశ్రేణి
పనులు పూనంగ రం - భలు కంచుకాళి
యనువున సాంగుబ - లానులాపముల
సముఖంబు విప్పియె - చ్చరికగావింప
గుములుగాఁ గొందరు - కొందవణిచూప
కొందకొమ్మలు - కోలాటమాడ
కొందరు పేరణిం - గులుకుచునాడ
కోలచారిని చిందు - గుజ్జరి దేశి
లీలలగొందరు - లేమ లాడంగ 8410
వేలుపుజవరాండ్రు - వినుపించునట్టి
కేళికరాముల - కితవగు ఁనుచు
మానిమాయల యందు - మనసురానీక
తానిర్వికారుఁడై - దశరథాత్మజుఁడు
నూరకె చూచుచు - నుండునప్పురము
సూరెల బహునదీ - స్తోమంబులందు
గాలిచే నెగసిన - కరడుల దరుల
రాలుతుంపురు లెల్ల - రమణులైనిలువ
మలయానిలమునఁ గొ - మ్మలు చలియింప
జలజల వృక్షముల్ - సకినములరాల్ప 8420

నిరుగడ పాళెంబు – లెందుఁజూచినను
తరుణులే కాఁగ నం – తయు నిండియుండ
నెచ్చట మొలిచి రీ– యెలజవ్వనంపు
తచ్చనక త్తెలిం – దరు ననుచూడ
మాయంపు మబ్బులు – మహిమీఁదఁగొన్ని
పాయక చినుకొక్క– ఫణతీగాఁ గురియ
నురిమినయురుమెల్ల – నొసపరిసతులు
మెఱసిన మెఱపెల్ల – మీనలోచనలు
జలచరావళి యెల్ల – జంద్రాసల్యచట
గల బుద్బుదములెల్ల – కన్నెలబారు 8430
అగుచుండ నయ్యేటి – యంచులయందు
ధగధగ వెలుఁగు కుం – దనపుపాత్రికల
నిమ్మకాయలను నూ – నెయు నుళిరికాయ
ఘుమ్మను జవ్వాది – కుంకుమరసము
ముడిఁబువ్వ సకలు గం – బురసున్న మాకు
మడుపులు నొరవొత్తు – మంచిభాగములు
పలగర కొమ్మలు – పనుపునుఁగొ త్త
చలువలు తిరుమణి – చాఁదులద్దములు
పావకోళ్లును మెట్ట – పాపోసుజోళ్లు
దూవెనల్ చిక్కట్లు – తోపుబావడలు 8440
సవరముల్ దట్టులు – చల్లాణములును
రవికెలును రుమాలు – రాసులు వలయు
కైదువులును జొళ్లు – గాజుగిన్నెలును
జాదుల పొట్లముల్ – సంపెంగి విరుల
గసగసాల్ కొబ్బెర – కాయలు జీని

మిసిరిగంజాపొడి – మిగడ వడుపు
జాపత్రియును కురా – సానియోమంబు
వేపుడు శనగలు – వెల్లుల్లిదిండ్లు
నెచ్చోటఁజూచిన – యెడమికయుండ
నచ్చోట మానిమా – యాకల్పనమున 8450
సారాయి నొకయేఱు – చరుచుకపారె
పారెఁగల్లున నొక్క – పావనతటిని
తేనియ వెల్లినే – తెంచె నందొకటి
యూని యూజ్య ప్రవా – హము చూపెనొకటి
పాలచే నొక్కటి – ప్రవహించె చెఱుకుఁ
బాలచే నొకటిని – బ్బరముగావచ్చె
ఫలరసంబులుసించి – పారెనం నొకటి
కళుకు లేఁబెరుగు ము – ద్దల వచ్చెనొకటి
పాయసమయముగాఁ – బ్రవహించెనొకటి
ఆయను సూపము – యంబుగా నొకటి 8460
యెలనీరుతోఁ ప్రవ – హించె నందొకటి
చలువమజ్జిగనిండఁ – జనుదెంచె నొకటి
పానకంబులచేతఁ – బ్రవహించెనొకటి
నానారసముల ను – న్నతి గాంచెనొకటి
యీరీతినదులెల్ల – నెల్లెడనిండఁ
జేరువ బర్వత – శ్రేణులవ్రాలి
యొకకొండ మాంసమై – యుప్పరంబంటె
నొకపర్వతముమిన్ను – లొరసె కజ్జముల
ఒకగిరియన్నమై – యుండె బచ్చల్ల
నొకగట్టు దిశలన్ని – యునుఁ దానె యొదివె 8470

నొకభూధరము మించె – నురుశాక సమితి
నొకదిప్పఁ గనుపట్టె – నూరుఁ గాయలను
యిటులుండ భరత మ – హీశు సైన్యంబు
లటునిటుఁ గనుఁగొని – యయ్యాశ్రమమునఁ
గలవినోదంబులుఁ – గనుఁగొనివేల్పు
తలిరుఁబోణులఁ జూచి – తగిలిపోలేక
యందునెవ్వఁతె నెవ్వఁ – డీక్షించె వాని
నందె కాకవ్వలి – కది చననీక
అందరికందర్పై – యందంబులైన
మందిరంబులకు స – మ్మతి నెలయించి 8480
తలలంటి వలచుచం – దనములు పులిమి
జలకంబు లారిచి – చలువలందిచ్చి
ఉడిగంపు విరిబోణు – లొకకొందరెడల
నడపముల్ గట్టంగ – నద్దములద్దాల్ప
తలదడియార్చనం – దపుసిగల్ వేయ
నెలమిపుట్టఁగఁ బువ్వ – లెత్తులుంజుట్ట
మలసులుమెచ్చ రు – మాలులుగట్ట
కలపంబులలద బం – గరు పల్లెరములు
భోజనంబు లమర్పఁ – బొదలుచు మొదటి
రాజీవముఖఁగూడి – రాజసంబులను 8490
పట్టెమంచములపైఁ – బవళించి భటులు
కట్టుకంబంబుల – గజములోలి
రాగరసంబులు – రారాఁపుసేయ
భోగముల్ గలిగి సం – భోగముల్ మరిగి
ఆపరంజిగిన్నెల – నరఁబాలుగ్రోలి

చపలలోచనలు పూ - సారాయొసంగి
నంజుడు లెడనెడ - నంజు కోనిచ్చి
కెంజిగురాకు లే - కెమ్మోవు లొసఁగి
మబ్బురామబ్బురా - మస్తకుండలును
గొబ్బెర గసగసాల్ - గోధుమనేతి 8500
కజ్జంబులను తృప్తి - గావించి రమణు
లజ్జవాయకయుండ - నాసైన్యమెల్ల
నేఁటికయోధ్య ? మా - కేటికిభరతుఁ ?
డేఁటికి రఘురాముఁ - డెటువోయెనేమి ?
కొలువేల ? యిల్లాండ్రు - కొడుకులునేల ?
కలిగెరా ! మనకు ని - క్కడ మిట్టపంట
కట్టుఁగోకలను భో - గములు భాగ్యములు
పెట్టెల సొమ్ములు - పేర్చులపాఁడి
చక్కని కొమ్మలు - సంతరించకయె
దక్కిన దాసీ వి - తానంబు గలిగె 8510
నేలికయును దైవ - మీభరద్వాజుఁ
డేల రాజులఁగొల్చి - యిడుములంబడఁగ
చాలుఁజాలు నటంచు - సంతుష్టమతులు
కేళిరతులుఁదృణీ - కృతపురందరులు
నగుచు సైన్యములుండ - హాయసామజములుఁ
దగునెడకట్టిన - తావులయందు
మడ్డియుఁ గవణముల్ - మధుమాంసములును
గడ్డియుఁ దెప్పలు - గాఁదెచ్చివేసి
నీరాహ్వవారును - నెమ్మేనిదుమ్ము
వోరాల్చు వారును - పోషించువారు 7520

ఎచటనుండియొ వచ్చి – యిన్నియందములుఁ
బచరింపఁ జతురంగ – బలమునుప్పొంగి
అరవది గడియలు – నమ్మునీశ్వరుని
కరుణఁగాలమునకుఁ – గట్టిరిబొమ్మ
తెలవాహ నంతలో – దేవతామాయ
తొలఁగె భోగములెల్లఁ – దొలఁగెనెల్లరకు
కలగన్నగతి నీరు – కడకేఁగ నిలుచు
జలచరంబుల రీతి – సైన్యమంతయును
యెందుపాళెముడిగ్గి – యేరీతినుండి
రందరు నారీతి – నచ్చోటనుండ 8530

—: భరతుఁడు చిత్రకూటమునకుఁ బ్రయాణము చేయుట :—

మరునాఁడు భరతుఁ – డవధ్యానిశేఖరుని
చరణంబులకుభక్తిఁ – జాగిలిమ్రొక్కి
అయ్య ! మీకరుణచే – నఖిలసైన్యంబు
నియ్యెడ నిన్నటి – కెల్ల నానంద
పారవశ్యమునొంది – బడలికెల్దీరె
శ్రీరాముచెంతకుఁ – జేరుఁగవలయు
నెయ్యెడ నున్నవా – రేరీతిఁబోదు
యెయ్యెది మార్గ మీ – వెఱిఁగింపు మనిన
ఆభరద్వాజ మహా – ముని కరుణ
తోభరతునకుఁ బొం – దుగ నిట్టులనియె. 8540
''అనఘ ! యిచ్చటికి మూఁ – డామడమేర
నొనరిన చిత్రకూ – టోర్వీధరమున
మందాకినీ నది – మలయు నుత్తరము

నందున నయ్యేటి - యామ్యభాగమునఁ
గలదొక్క రమ్యమౌ - గహనంబుదాన
నెలకొనియున్నాఁడు - నీయన్నయిపుడు
అడవిమార్గముగాన - నతి దుర్ఘటంబు
కుడియెడమల త్రోవ - గూడిపోవుటకు
బహుసైన్యములు గాన - పదిలంబుగాఁగ
గహనంబులో కసి - గందక చనుము'' 8550
అనునెడ భరతుని - యనుమతి నతని
జననులందఱు మౌని - సన్నిధిచేరి
చేతులు మొగిచి ని - ల్చినఁ జూచి భరతు
నా తపోనిధి గాంచి - యప్పుడిట్లనియె.
'' అందఱు వీరెవ్వ - రయ్య! యీసాధ్వు
లిందటి గురుతులు - నెఱిఁగింపుమాకు
వినవలయునటన్న - వినిభరతుండు
మునిచంద్రునకుఁ గేలు - మోడ్చియిట్లనియె.
''అయ్య! వామనుఁగన్న - యదితిచందమున
నియ్యెడ నిలుచున్న - యీయమ్మసుమ్ము 8560
కౌసల్య రామునిఁ - గన్నట్టితల్లి
యీసాధ్విదండ నే - యెలవంకనున్న
మెలఁతయె సుమ్ము సు - మిత్ర లక్ష్మణుఁడు
తోలుచూలి పిదప శ - త్రుఘ్నుండు పుట్టె
అల్ల యాకడనున్న - యామెకై కేయి
వల్లభుఁజంపి యీ - వనవాసములకు
రామునిఁబంపి యె - ఱంగని యెటుల
సీమలన్నియునుఁ గా - ల్చినది నాతల్లి

యీ పెకు జన్మించి - యిన్నియాపదలఁ
బాపంబుచేసి లోఁ - బడి వేగవలసె 8570
చూడుఁ డీపెమొగంబు - చూచినవెనక
జూడుఁడు తరవాత - సూర్యమండలము"
అనవిని యుదలించి - యాభరద్వాజ
ముని భరతునిఁజూచి - ముదముతోఁబలికె.
"యిట్టులాడుదురయ్య - యీయమ్మవలన
గట్టిగానిద్దురల్ - గనిరి వేలుపులు
సకలలోకమ్ము నీ - సాధ్విచేఁగాంచె
సకలంకసౌఖ్య క - ల్యాణ సంపదలు
వందితఁగాని యె - వ్వారిచేఁగైక
నిందిత గాదది - నే నెఱుంగుదును 8580
తరవాత మీరలం - దరు నెఱింగెదరు
పొరపొచ్చముగ నిట్లు - వోనాడఁదగదు
ధరణిబ్రోవఁగ నిమి - త్తము కైకజేసి
పరమేష్ఠి నెమ్మదిఁ - బరగియున్నాఁడు
ఆమందరయు విశ్వ - మంతయుఁబ్రోవ
భూమిపైఁజనియించె - బుణ్యశీలమున
కావున నేడాది - గాగైకమనసు
నోవఁజేయకుఁడు ము - నోవాక్యములను
పొండని దీవించి - పు త్తేరవాడు
వెండియుఁబ్రణమిల్లి - వెడలిశ్రమము 8590

—: భరతుఁడు చిత్రకూట ప్రాంతమును ప్రవేశించుట :—

తల్లులు భరతుండుఁ - తమ్ముండు బసిఁడి

పల్లకీలెక్కి యా - ప్తజనంబుగొల్వ
పదిలమై నలుగడ - బలమొల్లరాఁగ
వదలంబు ముందర - సాగించికదల
దక్షిణంబుగ జల - ధరములు నడచు
లక్షణంబున శుభ - లక్ష్మణులైన
రాకుమారుల సేన - రయమునం గదలి
భీకరారణ్యంబు - భేదించినడచె.
పులులు దుప్పులుఁ గాసు - పోతులులేళ్లు
నెలుగులు కుందేళ్లు - నేదుబందులును 8600
కరులు మర్కటములు - గండకంబులును
కిరులుఁగోడేళ్లు బె - గ్గిలి భీతిఁ బరవ
నేల యీనినయట్లు - నిబిడమై నదులు
శైలంబులును వన - స్థలములుదాఁటి
క్రొంతమారమువచ్చి - గుహఁజూచి భరతుఁ
డంతరంగంబున - నలహుచుఁ బలికె.
"దవ్వులనదె భర - ద్వాజు లన్నట్లు
పువ్వుఁ గోటలుచుట్టుఁ - బొదువుకయుండఁ
దళుకొత్తునట్టి మం - దాకిని చెంత
జెలువొప్పె నల్లనై - చిత్రకూటంబు 8610
జలదముల్ వడఁగండ్లు - చల్లినరీతి
నిలమీదరాల్చె మ - హీజముల్ విరులు
జలజంతువులతోడి - జలనిధియనఁగ
పొలిచెఁ గిన్నరు లని - భూమిధరంబు
అరవరాజ్యముఁబోలి - యందరు సిగల
విరులుచుట్టిరి గంకు ! - వేడుకనిచట

మనకుహితంబుగా - మలయమారుతము
చనుచోట ధరణీ ర - జంబు వారించె ''
అనుచుఁ దమ్మునిఁజూచి - యనియె నిచ్చోట
'' మునుల మహాశ్రమం - బులు గాననయ్యె 8620
అమరావతి యనంగ - నతిరమ్యమగుచు
నమరె నీవన మయో - ధ్యాపురి కరణి
ఎచట నున్నాఁడ కో - యెచ్చోటరాముఁ
డచలుఁడై యందందు - నరయంగవలయు ''
అనునెడ నాయుధ - హస్తులై నట్టి
జనులు కేల్మొగిచి దా - శరథికిట్లనిరి.
అల్లదె కనుఁగొను - మయ్య ! యీచక్కి-
నల్లనిపొగలు గా - నఁగవచ్చె నెదుట
జనులున్నవారలు - సందియం బేల ?
జనకజారమణుఁ డి - చ్చట నుండనోపు 8630
కాదేని మానులు - గాఁబోలు లేక
లేదు హేతువు వనీ - లేఖ నగ్నికిని ''
అనవిని శత్రుఘ్ను - నాచార్యుఁగూడి
తనసేనలెల్ల న - త్తరి విడియించి
భరతుండు ముందర - పయనమై కదల
పరిజను లామోద - భరితులై రంత.

—: రాముఁడు పర్వత శృంగారమును సీతకుఁ జెప్పుట :—

అక్కడ రఘురాముఁ - డవనిజంగూడి
చక్కని యా - శైల సానువులందు

మెలఁగుచుఁ గంటివే – మృగశాబనయన !
అలరెనీ చిత్రకూ – టాచలం బిపుడు 8640
మన మయోధ్యాపురి – మఱచి యిచ్చోట
మనసురంజిలఁగ ని – మ్మహినుండఁగల్గె
యీగిరి కూటంబు – లినుని రథంబు
సాగిపోనీ వన – చదలఁగన్పట్టె
జాతివైరంబు లె – చ్చట లేకజంతు
జాతమిచ్చటఁగూడి – చరియించెఁగనుము
ధరణీతనూజ ! వి – ధ్యాధరు లిచట
గిరికందరంబులఁ – గ్రీడించువారు
తమచేతి కైదువుల్ – దగిలింపవాన
నమరు నున్నత భూరు – హములఁగన్గొనుము 8650
జానకి ! చూడు మి – చ్చటి గైరికములఁ
బూనెను కుంకుమ – పూత యీనగము
దానధారల గజేం – ద్రము మించురీతి
నీ నగంబున నెలు – యేరు లొప్పెడును
సౌమిత్రివంటి నా – సైదోడుగూడి
భూమిజ ! నినువంటి – పొలఁతిగల్గుటను
తమ్మునికై యెల్ల – ధరణియునిచ్చి
సమ్మతితోఁదండ్రి – సత్యంబు నిలిపి
యీరెండు కొరిక – లీడేర్చికొంటి
నోరామ ! యిచ్చోట – నున్నట్టికతన 8660
నెన్నెన్ని వేడుక – లిచ్చోటఁగలిగె
నిన్నగేంద్రంబుపై – నెట్టిపుణ్యులమొ!

అతివ ! వానప్రస్థ - మైన యాశ్రమము
వ్రతులకు స్వర్గాప - వర్గసాధకము
మావారికెల్ల ధ - ర్మంబిదిగాన
నీ విపినంబుల - కేను వచ్చితిని
మంజుల సుమిత్రసు - మచ్ఛాయనెవుడు
రంజిల్లు నీచల్వ - రాయిఁ గన్గొనుము
కనఁగనమను దీప - కళికలో యనఁగ
దనరు నీజ్యోతిర్ల - తలుశాత్రులందు 8670
యీచుట్టుకట్టిన - యిండ్లనుంబోలె
జూచితే వికచప్ర - సూనకుంజములు
సీత ! యీవనము లీ - క్ష్వింపుముద్యాన
రీతి శ్రమంబు వా - రింపుచు మించె
పఱచిన పువ్వుల - పఱపులోయనఁగ
ధరణిఁ గ్రొవ్వీరివసం - తములాడె వనులు
తరలాక్షి ! దేవతా - దంపతులిచట
మరుకేళిఁదేలి క్ర - మ్మరుట దెల్పెడును
వాడినపువ్వులు - వన్యఫలంబు
లేడవి కాకున్న - నీప్రదేశముల 8680
కోమలి ! యుత్తర - కురు భూములందు
ప్రేమంబుతో విహా - రించినయట్లు
మానససరము ర - మ్యతయు స్వర్గంబు
మాననీయ్యతయు స - మగ్రమై కలుగు
నిచ్చోట పదునాలు - గేండ్లు నీతోడ
విచ్చనవిడిఁగూడి - విహరించువాఁడ''

—: రాముఁడు సీతను పలాలించుట :—

అనిపల్కి—గిరి డిగ్గి – "యతివ! చూచితివె
తనియించె చూడ్కి—మం – దాకినీతటిని
కారండవ క్రౌంచ – కలహంస చక్ర
సారస బకముఖ్య – సంకులంబగుచు 9690
గైరవ నీరజ – కల్హారనికర
నీరంధ్రమకరంద – నిష్యంద మగుచు
చంచరీకాంగనా – సంగీతమంత్ర
వంచితనియమ ది – వ్య మహీంధ్రమగుచు
కుసుమితోభయనదీ – కూలసమ స్త
వసుమతి రుచిశీత – వాతూలమగుచు
జలపిపాసాయాస – జంతువితాన
కలుషిత ప్రాంచల – కర్దమంబగుచు
స్నాతలై చనునట్టి – సంయమీశ్వరులు
చేతులు పొడవెత్తు – చిర తపోధనుల 8700
గలిగినాట్య మొనర్చు – కాలకంధరుని
పొలుపున నీనది – పొంత నిన్నగము
గాలిచేగదలు వృ – క్షములతోలాస్య
కేళిసల్పెడు నట్ల – కీర్తింపఁదగియె
రాలినపువ్వులే – రాలమై యొక్క—
చాలుకట్టుక రాగ – జలపక్షికులము
తెప్పయొక్కి—నరీతిఁ – దేలియాడుచును
దెప్పరంబుగవచ్చె – తెరవ కన్గొనుము!
మునులునిచ్చలుఁ దాన – ములు సేయుకతన
వనమెల్ల భువన పా – వనముగా నమరు 8710

నియ్యెడ నీగిరి - యెంత యించెనఁగె
తొయ్యలి ! నాకు నీ - తోడఁ గ్రీడింప
చెలియ ! యయోధ్యయా - చిత్ర కూటాద్రి
పొలయ నిచ్చటి మృగం - బులు ఘోరసమితి
యనితోఁచె నీవునా - యవరజుం డొక్క-
మనసుతో ననుఁగూడి - మలసిన కతన
వెలఁది! నిచ్చలు మూఁడు - వేళల నిచట
జల పూరములయందు - స్నానంబు చేసి
మునిచర్యచేఁ గంద - మూలముల్ గొనుచు
నినుఁజూచి మఱతు న - న్ని విచారములును'' 8720
అని వినోదింపుచు - నటకు లక్ష్మణుఁడు
వనమృగంబుఁ గొన్ని - వధియించి తెచ్చు
చవులైన మాంసముల్ - సతియునుఁ దాను
నవిరళ ప్రీతితో - నపుడారగించి
మెచ్చులు గలయెడ - మెలఁగుచు నుండి
ర చ్చిత్రకూట ర - మ్యవ నాంతరముల,

—: అడవి మృగములు భయపడి పాఱుటంజూచి రాముఁడు తత్కారణ
మును లక్ష్మణుని జూడుమనుట :—

ఆవేళ మృగము లి - ట్టట్టును బెదరి
పోవఁజూచియు రవం - బులు మిన్నుముట్టి
వినఁగ వచ్చుటయు పృ - థ్వీపరాగంబు
కనుచాటుగా రవిఁ - గబళించుటయును 8730
వినుచోటఁ గనుచోట - విస్మితుండగుచుఁ
దన తమ్ముఁజూచు నీ - తాకాంతుఁ డనియె,

''ఇదియేమి లక్ష్మణ ! - యెన్నండు నెఱుఁగ
మదరుచునున్నది - యవనీ తలంబు
రభసంబువుట్టెఁ గా - రణమేమి యిచట
విభులెవ్వరైనను - వేఁట లాడెదరో ?
క్రూర మృగంబులు - కోలాహలంబొ?
నేరుపుతో దీని - నిశ్చయం బెఱిఁగి
వివరింపు నాతోడ - వేగంబె యనిన
రవితేజుఁడగు సుమి - త్రా కుమారకుఁడు 8740
ఆ చెంతనున్న మ - హా నగం బెక్కి
చూచి పైపచ్చు పౌఁ - జుల విలోకించి
ధరణీపరాగ మం - తయు నిండఁజూచి
పరసైన్య మిదియని - భావనచేసి
శ్రీరామ యేరాజు - సేనయో వచ్చె
నూరక యేమరి - యుందురే మీరు ?
ఆ వీతిహోత్ర స - మారోపణంబు
గావింపుఁడీగిరి - గహ్వరాంతమున
జానకి నునుపుండు - శస్త్రకోదండ
నానాస్త్రములను స - న్నాహమై నిలుఁడు'' 8750
అనివిని శ్రీరాముఁ - డాబలం బెట్టి
జననాయకునిరో వి - చారించి చూచి
మరి తెల్పునినిన ల - క్ష్మణుఁడును వారి
గుఱుతులన్నియుఁ గనుం - గొని యన్నతోడ
బొమముడి నిగుడఁ జూ - పుల నిప్పులుదుల
గుమిగొన్న యూహ్పులఁ - గ్రొంబొగ లెగయ

"కనుఁగొంటి గుఱుతుగాఁ - గైకేయి కొడుకు
మనమీఁద దండెత్తె - మచ్చరం బెచ్చి 8760
నీచేతి రాజ్యంబు - నిష్కారణముగ
దోఁచుక యంతటి - తోఁజాలుననక
అడవులు వట్టించి - యందుచే నైన
యుడుగని పగఁ గైక - యుపదేశ మొసఁగఁ
జంపెదనని పూని - చతురంగ బలము
గుంపులు గూర్చి యు - క్కోలుగాఁ గవిసె
బాహుబలంబుచేఁ - బగవాని నహితు
ద్రోహి నీతని జంప - దోషంబు రాదు
చదలంటె దేవగాం - చనపుఁబతాక
యుదిచూచి భరతుఁడౌ - నని తలంచితిని 8770
యెవ్వనిచే నీకు - నిన్ని ఖేదములు
నివ్వటిల్లెను వాని - నేఁడె దండింతు
యిందెయుందము మన - కిది యిరవైన
కందువ యతఁడె యి - క్కడికి రానిమ్ము
వచ్చిన వాని నే - వధియించి మీకు
నిచ్చెద సామ్రాజ్య - మేలు మెల్లెపుడు
నేనుఁగ నొడిచిన - యిలమీఁదఁ గూలు
క్రమాను చందమునఁగు - మారుఁ డిచ్చోట
కలనిలోఁ బడజూచి - కైకేయి చాల
విలపింప నెవ్వఁడు - విడుమన్న వినక 8780
బంధులు దెగఁజేరు - బంధులఁ గొట్టి
ముందర ముందర - ముందల గోసి

యీ వగవారైన - యట్టివారలను
లావునుద్రుంచి యె - ల్లరుఁజూచి మెచ్చు
నాతని డాలు నీ - యడుగుల చెంత
నీతరి కానుకఁ - నేజేయువాఁడ
వనమెల్ల రక్త ప్ర - వాహముల్ నించి
తనియించువాఁడ భూ - తశ్రేణి నెల్ల
కాకజంబుక ఘూక - కంకాది ఖగము
లేకడఁ దనియఁగా - కీ రణస్థలిని 8790
క్రూర మృగంబులు - గొనిపోవు గాక
భారత వీరులు - పడిన యుద్ధమున
నడఁగి నా మదినున్న - యతికోప వహ్ని
వెడలించి నీరస - విపినంబు వోలు
భరతుని సేన లో - పలఁ దనిలించి
దరికొల్పు వాఁడ ని - త్తరి నిమేషమున
నాయుధంబులు గాఁచి - నట్టి ఋణంబు
పాయక తీర్తునే - బవరంబులోన"
అనిన సహింపక - యనునయోక్తులను
జనకజా విభుఁడుల - క్ష్మణున కిట్లనియె. 8800

—: రాముఁడు లక్ష్మణుని కోపమును శాంతి నొందించుట :—

"బలపరాక్రమ శాలి - ప్రాజ్ఞుండు భరతుఁ
డలఁతిమాటలు నీకు - నాడ నేమిటికి?
మనతండ్రి పనుపున - మనము కానలకుఁ
జనుదేర నతని దో - షముగఁ బల్కెదవె?
భరతుని మీఁదటఁ - బనికి రాఁగలమె?

ఎఱఁగ వింతియెకాక - యీ సాధనములు
వనికిఁదానయి పూని - వచ్చిన యతనిఁ
దునిమిన నపవాద - రోమంబు వచ్చు
నాత్మీయ జనులకు - హాని గావించు
నాత్మలాభము విషం - బని యెంతునేను 8810
నామదినైన ని - ర్ణయము ధర్మార్థ
కామంబులేఁ బూనఁ - గా మించుఁ బెల్ల
తమ్ములకే కాని - తనమేలు దలఁచి
సమ్మతింపను దివ్య - శరముల యాన
యీకత్తితోడు మ - హీ చక్ర మెల్లఁ
జేకొనఁ నె యధర్మ - చింత చేసినను
యిలయేల నొల్లనే - నింద్ర పట్టంబు
బలిమిజేరిన న్యాయ - పథముఁ దప్పించి
మిమ్ముగాదని నాకు - మేదిని యేల
యమ్మెయిం బ్రాణంబు - లైన నేమిటికి? 8820
సతతంబు నాప్రాణ - సదృశుండు గాన
యితఁ డయోధ్యకువచ్చి - యిన్నియుఁ
ననున్నుఁ జూడఁగవచ్చి - నాఁడేమొ? కాని
యున్నబుద్ధులు వాని - కొకనాఁడు లేవు
అతఁడేల? మనయన్వ - యమునసే నాఁడు
నితరంబు లెవ్వరి - యెడనైనఁ గలవె?
తల్లిపై కడు నల్గి - తండ్రి నూరార్చి
యెల్ల రాజ్యంబు న - న్నేలింతు ననుచు
నిది పనిగావచ్చె - నేమొ? యాభరతు
హృదయంబునకుఁ గల - దే ఛలనంబు? 8830

పదరియాతని నొవ్వఁ – బలికితి వేని
యదినన్ను దూషించి – నట్లుగాఁ దలఁపు
మన్న దమ్ముల తండ్రి – నవనిపై నందు
విన్నామె చంపిన – వీర శేఖరుల
నదిగాక యవనిపై – యాస నిక్కముగ
మదిసీకుఁ గలిగిన – మాట మాత్రమున
భరతుచే నిప్పింతు – పాలింపు మీవు
ధరణి యంతయును బం – దయె తీరె మాకు
నతఁడు నామాటగా – దని మీఱువెఱచు
హితుఁ "డని పల్కిన – నేమియుననక 8840
తలవాంచి తనలోనె – తాఁజాలఁ గ్రుంగి
వెలవెల నైమాట – వెడలక యుండి
యూరకె మాటాడ – కుండ రాదనుచు
వేఱె తానొక యుక్తి – వెదకి లక్ష్మణుఁడు
గతిగూడుకొని యీసు – గనిపించి పలుకు
శ్రీతిసుతారమణు నీ – క్షించి యిట్లనియె.
"దశరథుం డిచటికిఁ – దావచ్చె నేమొ?
కుశలంబు లరసి కఁ – ర్గొన వేఁడిమమ్మ
చేర వచ్చి ననుఁ జూ – చెదము వీరనుచు
నేఁ పాటగునన్న – నింగితం బెఱిఁగి 8850
యటులయా వీర లీ – యడవుల యెందు
నిటులుండ వచ్చునే – యేఁబోయి తోడి
తెత్తుఁగాకని యరు – దెంచెనో కాక
మెత్త ని మేనిది – మేదినీ తనయ
యనియెంచి యాసీత – నైనను వెంటఁ

గొని పోవవచ్చెనో - కోయంచుఁ బల్కి-
కనిపించి కొనక రా - ఘవుఁ డట్టులైన
మనరాజు ఛత్రచా - మరములు లేవు
శత్రుంజయంబను - జనపాలుఁ డెక్కు-
గోత్రాధరముఁ బోలు - కొలువు సామజము 8860
వచ్చుచున్నది గాన - వసుమతీ నాథుఁ
డిచ్చోట లేఁడని - నిచ్చ నెంచెదను
మిన్నక యీచెట్టు - మీఁదట నేల
యున్నవాఁడవు డిగ్గు - మొయ్యన మహీకి
నన డిగివచ్చి చెం - గటను తానన్న
జనకజ కెలన ల - క్ష్మణుఁ డున్నయంత

—: భరత శత్రుఘ్నులును గుహాదులును రామాశ్రమము
వెదకుట :—

నడవి లోపలను రెం - డామడ మేర
నెడపక తనమూఁక - నెల్లను డించి
వెనకవచ్చుఁ గిరాత - విభుఁజూచి మాకు
చనదిట మీఁద రా - జన్య వేషములు 8870
పనిచిలెంకల మట్టి - పాలు దెప్పింపు
మన నాతఁడట్ల సే - యఁగ భరతుండు
తమ్ముండు దాను న - త్తరి జటావల్క-
లమ్ములు దాల్చి యు - ల్లాసంబు తోడ
తనదుతమ్ముని జూచి - తగు నెలవరుల
వనములోపల రఘు - వరు వెదకుఁగును
యెలవంకగాఁ గర - మ్మేనును గుహుఁడు

వలదపరినుల నీ – వైపున వచ్చి
అరసి చూచెదమని – యా భరతుండు
మఱియు నిట్లనియె "నీ – మహితాశ్రమముల. 8880
లాలిత పద్మ ప – లాశ లోచనుని
నీలమేఘ శ్యాము – నిత్య కల్యాణు
హలకులిశాది రే – ఖాంకితచరణు
నలఘు సత్యవ్రతు – నా రామచంద్రుఁ
జేరి నెమ్మోము వీ – క్షించి తచ్చరణ
వారిజంబుల మ్రోఁద – వ్రాలి ప్రార్థించి
అల యయోధ్యకుఁ దెచ్చి – యభిషిక్తుఁ జేసి
కొలిచినప్పుడు గాని – కోరికె లెల్ల
చేకూడి పాయదు – చింత నామదిని
శ్రీకరమూర్తియై – సీతయుఁ దాను 8890
తమ్ముండు నందనో – ద్యాన వాటికల
సమ్మతి నింద్రుండు – చరియించు నట్లు
విహరింప నీపుణ్య – విపినంబు లెట్టి
మహిమంబు గాంచునో – మహినెల్ల నాఁడు"
అని వెదకుచుఁబోయి – యనతి దూరమున
వనవీథికను ధూమ – వల్లి వీక్షించి
జానకీ రమణుఁడీ – శైలంబు చొత
తానున్న వాఁడని – తన మంత్రివరుల
హితుల నచ్చటనుంచి – యేఁగె కాల్నడను
ప్రతిపదంబును రఘు – పతిఁ దలంపుచును 8900
నవుడొక్క యెడనిల్చి – యాచార్యుఁ జూచి
"యిపుడు మాతల్లుల – నెల్లను మీరు

తోడి తెండ "ని పంచి – తోడనే గుహునిఁ
గూడియావలి కేఁగి – కూర్మి తమ్ముఁడును
ఆ సుమంత్రుఁడు రాఁగ – నాశ్రమ క్ష్మోణి
యేసంయ మీంద్రుల – యిరవకో యనఁగ
పెనురాసి యగునేరు – బిడుకలు వితీచి
కొనితెచ్చు కట్టెల – గుంపును దివిజ
పూజార్థముగఁ దెచ్చు – పువ్వులుఁ జెట్ల
రాజిల్లు నారచీ – రలు నజినములు 8910
కనిచేరఁబోవ న – క్కడ పర్ణశాలఁ
గనుఁగొని భరతుండు – కరమర్థిఁ బలికె,
" మున్ను భరద్వాజ – మునివల్కఁ గుఱుతు
లన్నియు శత్రుఘ్న ! – యవె కనుంగొనుము
ముదియె మందాకిని – యిది చిత్రకూట
మిది పర్ణశాల యీ – యెడ లక్ష్మణుండు
కందమూలముల నె – క్కడికినో చనుచు
నిందుప్రవేలఁగఁ గట్టె – నీ వల్కలములు
మునివర ప్రార్థనం – బుల నిందునిలుచు
మనరాము నెలవు ధూ – మంబిది గనుము" 8920
అని యానగముచేరి – యయ్యేటి యోర
వనముల జానకీ – వరుఁజూత మనుచు
మునివంటి వానిసో – మునివంటివానిఁ
గనఁగల్గె భాగ్యంబుఁ – గనఁగల్గె ననుచు
నా మహాపురుషు వీ – రాసనాసీను
నీమీర నాకొఱ – కిట్టి కాననకు
సీతతోఁగూడి వ – చ్చిన రామచంద్రు

నేతరిఁగని కొల్చి – హిత మాచరింతు
నని ప్రదక్షిణముగా – నాయింటి చుట్టు
పెనుములు కంపకు – పెట పరగాఁగ 8930
తడికె పెండముగల – ద్వారంబు దూరి
బడగరమ్మునకు నై – పన్నిన యట్టి
సౌమిత్రి గుడిసె య – చ్చటఁగాంచి యవల
రామచంద్రుని మంది – రము చేరనరిగి
మొగదల నాయుధం – బులశాల లోన
దిగదిగవెల్లు హే – తిద్వితయంబు
అపరంజి మొలలచే – నమరు కేడెములు
నపహాసితపినాక – మగు ధనుర్యుగము
నాలుకల్ గోయుచు – నాకుపులందు
వ్యాళముల్ పెలుపడు – నైఖరి నోప 8940
అలుగులు పెలుఁగ మ – హా హేమపుంఖ
ములతోడి దివ్యాస్త్ర – ములఁ దేజరిల్లు
దొనలునుఁ జూచి చే – నోయి మొగిడ్చి
చని వరమృగదురా – సద మైనయట్టి
హరులున్న గుహావోలి – యరులకుఁ జేరఁ
దరముగానట్టి సీ – తా ప్రాణవిభుని
శాలలోఁజొచ్చి యా – శాన్య భాగంబు
చాలంగ తరిగి ప – శ్చిమ దిశ హెచ్చి
వలమాన పావక – జ్వాలల చేతఁ
బూలుపొందు నొక – వేదిపొడగని దాని 8950
చెంగట తమ్ముఁడు – సీతయుఁ గొలువ
మంగళాకారమా – మాని వేషమున

నారచీరలును తి - న్నని జడల్ దాల్చి
చాపువైఖరిఁ గుశా - స్తరణంబు మీఁద
నచలుఁడై వీరాస - నాసీనుఁ డగుచు
నుచిత ప్రసంగంబు - లొనరింపు చున్న
లోకేశనిభు నా ర్త - లోక శరణ్యు
గాకుత్థ్సతిలకు రా - కా చంద్రవదను
కరుణాసముద్రు నా - కర్ణాంతనయను
నహుణాహుణాధరు - నాజానుబాహు 8960
నీరదనిభగాత్రు - నిత్య కల్యాణు
వీరశేఖరు ధను - ర్వేద పారగుని
సారవివేకుఁ గౌ - సల్యా కుమారు
శ్రీ రామచంద్రు నీ - క్షించి శోకించి
జలజలఁ గన్నీరు - జాలుగాఁ గురియ
యెలుగురాయంగ నొం - డేమియుఁ బలుక
నేరక తనధైర్య - నిర్వాహ శక్తి
సూరేల మంత్రులఁ - జూచి యిట్లనియె
"కంటిరే! మాయన్న - కాకుస్థ తిలకుఁ
డొంటిగా నిచ్చోట - నువిదయుఁ దాను 8970
తమ్ముఁడు ననువంటి - తమ్ముని కతన
నుమ్మలి కింపుచు - నున్నట్టి వాఁడు
రాజవేషను మాని - రాముఁడు మాని
రాజవేషమున ను - గ్ర వనంబులందు
నుండఁజూచియు నోర్చి - యుండిన ననున్ను
చండాలుఁడైన తు - చ్ఛము లాడకున్నె?
లాలిత సౌఖ్యోప - లాలితు లడవి

పాలుగా నతిపాప - భాజనంబైన
యీమేను తనకేల? - యిఁకనని చేరి
"రామా" యనుచు నాప - రాని ఖేదమున 8980
నిలఁబడి పొరలి మే - నెఱుఁగ కేమియునుఁ
బలుకక యుండ న - పార శోకమున
రాముని చరణ సా - రసముల మీఁద
నామేర శత్రుఘ్నుఁ - డడలుచు వ్రాల

—: రాముఁడు భరతుని కుశల ప్రశ్నముచేయుచు రాజనీతిని బోధించుట :—

యిరువురు తమ్ములఁ - నిరుగేల నెత్తి
కరుణతో నిండారఁ - గౌఁగిటం జేర్చి
చాలశోకింప ల - క్ష్మణుఁడు సీతయునుఁ
దాలిమిలేక రో - దనములు సేయ
మదిలోనఁ గలఁగి సు - మంత్రుండు గుహుఁడు
కదియంగ రామల - క్ష్మణులనుఁ జేరి 8990
గురుఁడును శుక్రుండుఁ - గూడి భాస్కరుని
హరిణాంకుఁ గదిసిన - యందంబుఁ దోప
రామలక్ష్మణుల నూ - రడఁ బల్కునంత
నామహామహు లైన - యర్క వంశజులు
నలువురు దిగ్గజేం - ద్రంబుల రీతి
నలరుచో భరతుఁడ - త్యాపన్నుఁ డగుచు
తన జడలన్న పా - దములపైఁ బొరలఁ
దనువున వల్కల - దట్టంబు జార

క్రమ్మర విలపింపఁ – గని రఘూద్వహుఁడు
తమ్మునిఁ దనయంక – తలమున నునిచి 9000
శిరము మూర్కొని రెండు – చేతుల నతని
యుర మప్పళించి మృ – దూక్తి నిట్లనియె.
"మనతండ్రి యిపుడు సే – మమున నున్నాఁడె?
వినుపింపు మన్నైన – విడిచి యిక్కడికి
వత్తురే! మేనులు – వసివాళ్లు వాడి
వత్తులై మీఱున్న – వైపులు చూచి
కలఁగెడు చిత్తంబు – గహన భూములకు
వెలువడి రానేల – వినుపింప వన్న!
రాదుగదా! దశ – రథునికిఁ గొదవ
లేదుగదా! హాని – లెక్కింపఁ బురిని" 9010
అనిపల్క నేమియు – ననకున్న నతని
మనసులో దుఃఖంబు – మఱపింపఁ దలఁచి
హితము దెల్పఁగమది – నెంచి శ్రీరాముఁ
డతనితో మఱియు ని – ట్లని పల్కినపుడు.
"నేయాదువే! తండ్రి – చెప్పిన యటుల
పాయవే! యవ్విభు – పరి చర్యలందు
కావింతువే! కులా – గత గురుపూజ
భావింతువే! వారి – పరిణామ మెల్ల
కౌసల్యయు సుమిత్ర – కైకయు రాణి
వాసంబులను శుభా – వహులైన వారె? 9020
సుఖయేకదా! సుయ – జ్ఞుఁడు వామదేవ
ముఖులందఱును సౌఖ్య – మున నున్న వారె?
చెలికాండ్ర కెల్లను – నేమమే? బంధు

కులమెలమెల్ల నీమేలు - గోరియున్నారె?
యేమేరల భజింతు - వే యజ్ఞ లెల్ల
యేపరవే దేవ - ఋషి తర్పణములు?
కొలిచినవారి నె - గులు మాన్చినావె?
యిలవేలుపులు సుఖు - లే పట్టణమున?
బహుమాన మొనరింతె - పండిత శ్రేణి?
గృహదేవతలను భ - క్తి భజించినావె? 9030
భరత ధనుర్వేద - పారీణుడైన
గురుని సుధన్వుఁ జే - కూర్చి రక్షింతె?
మంతుకెక్కిన బుద్ధి - మంతులై నట్టి
మంత్రులకెల్ల నే - మమె కదవయ్య?
రాజులకును మంత్ర - రక్ష సర్వప్ర
యోజనంబుల యందు - నుత్తమం బగుట
తగినవారలు సంప్ర - దాయకుల్ సిపుణు
లగువాహ నుందురె - యాలోచనముల
వేళల నిదురించి - వేఁకువ లందు
నాలోచనము సేతె - యర్థ మార్జింప 9040
నొంటి యాలోచన - ముడిగి పెక్కండ్ర
నంటు నాలోచించు - నదియును మాని
సులభ యత్నముగ నె - చ్చుగవచ్చు లాభ
ములయందు కామసం - బుగ జారవిడిచి
యుండక కనుగల్గి - యుందువే? యితర
మండాలాధిపులు నీ - మాట సేయుదురె?
సేయు నాలోచనల్ - చేసిన దనక
యేయెడఁ బొడమక - యూడిచ్చు కొనిన

నవ్వడందఱు విని – యూనని మెచ్చి
యొప్పునిట్టిది యన – నుర్వి యేలుదువె? 9050
శ్రేయాభివృద్ధి గో – రి వివేకులందు
వేయింట నొక్కని – వెదకి యేర్పఱచి
చేపట్టి యెవ్వరు – చెప్పిన వినక
యాపురుషుని యాప్తు – డని నడుపుదువె?
ఎందరు గలిగిన – యేమిటి వార
లందరు నర్థ వ్ర – యంబింతెకాక
అన్నిటికిని దగి – యామంత్రి యొకఁడె
యున్నజాలడెనిధి – యున్నట్టి కరణి
మనుజుల నుత్తమ – మధ్య మాధములఁ
బనిగొంచె? తగినట్టి – పనులందు నిలిపి 9060
పరిజనుల స్వహా స్త – పరహా స్తములను
పరిశీలనము సేసి – భావముల్ గనుడె?
తగనిదండనము చే – తప్ప లేకయును
తెగినొంప కుందువే – తెకతేర జనుల?
నన్యాయ పరుఁడైన – యవని పాలకుని
సైన్యముల్ ఋత్విజుల్ – సవనంబు నందు
పతితుఁడా యజమానుఁ – భాసిన కరణి
యతివేల కామాంధుఁ – డై బల్మిఁబట్టు
హితమెఱుఁగని మూర్ఖ – నెడవాయు నట్లు
ప్రతి కూలు లగుదురు – భావంబులోన 9070
చతురుపాయంబుల – జనపాల నీతి
చతురుఁడై మన రాజు – జగతిఁ బెంపెక్కుఁ
దన బ్రదుకునకు నం – దటిమోఁద విభుని

మన సెడయించి దు - ర్మానుసుండైన
వానిఁ జేపట్టిన - వసుమతీ విభుఁడు
హీనుఁడై యాపద - లెల్లనుఁ బొందు
అటుగాన నిట్టి ప - ర్యాయ బెఱింగి
పటుధైర్య గాంభీర్య - బాహు శౌర్యముల
నెన్నికగను వాని - హితుని నీ మొనకు
వన్నియగా దళ - వాయిఁ జేసితివె? 9080
సమరంబు లొనరింప - చతురులై నీదు
సమయంబునకు వచ్చి - సాహసులైన
సేనలకెల్లఁ జే - సిన సంబళములు
నానాటనిచ్చి మ - న్ననఁ బ్రోచినావె
అనురక్తు లైనట్టి - యాప్తులు నిన్నుఁ
గనికొల్చి సకల సౌ - ఖ్యముల నున్నారె?
నీవువల్కిన మాట - నిజమని నమ్మి
సేవకులెపుడు వ - చ్చి భజింతురయ్య
యెదురువారల మర్మ - మెఱిఁగి యీవేళ
కిదియుచితంబని - యెంచి భాషింతె? 9090
వలఁతులౌవేగుల - వాడు కన్నులుగ
తెలియుదువే యెల్ల - దిశల కార్యములు?
వరమహీ పాలుర - పట్టున నీకు
నెఱుఁగంగ దగుపదు - నెనిమి దెట్లనిన
తొలుత మంత్రి పురోహి - తుఁడు యువరాజు
దళవాయి గొల్ల లం - తఃపురకర్త
ఆజ్ఞాధికుఁడు తీర్చు - నతఁడు నెచ్చెలియు
తజ్ఞుఁడై సెలవులే - తరిసేయ నతఁడు

నగరంబు పాలించు - నర నాయకుండు
తగవరి ధర్మశా - స్త్రము దెల్పువాఁడు 9100
చనవరియు తలారి - సాల దుర్గములు
తనగడినుండు నా - తఁడు ననంగలుగు
వారల తెఱఁగు స - ర్వంబు నానాట
యేరుపాటుగ విందు వే - యేకతమున ?
హితుఁడు మంత్రుల - నీవునే తక్కనీదు
ఱీతిఁబదియేను వీ - ఱీంతె యేమరక ?
వీరల చందముల్ - వెర్వేర గుప్త
చారులచే విని - సాధించినావె ?
పరులరాజ్యము గొని - పాఱంగ ద్రోల
కరిగావులుగ వారి - నణఁచి యేలుదువె ? 9110
బలహీను లనియెంచి - పగవారి జేరఁ
బిలిచి రక్షించు ను - పేక్ష మానితివె ?
వేద శాస్త్రంబులు - విడిచి చార్వాక
వాద తర్కంబు లే - వలఁగొన్ని నేర్చు
దుర్మత పాషండ - దుర్జన శ్రేణిఁ
గూర్మిఁ జేరఁగ నీవె - కొలువు లోపలికి
చతురంగ బలములఁ - జతురుపాయైక
చతుర మంత్రుల - సకల భూజనుల
తనరెడుమన యయో - ధ్యా పట్టణంబు
పనుపడ లెస్సగాఁ - బాలింతె నీవు 9120
చలివెందరులు యాగ - శాలలు దివ్య
నిలయముల్ సత్రముల్ - నీరా కరములు
ధర్మసావడులు సెం - తయు త్రోవఁగల్గి

నర్మిలి బాలింతె – యరసి పాంధులను ?
మహిసెల్లచో నదీ – మాతృ కత్వమున
బహుళంబులగు జాన – పదము లన్నియును
ముక్కారు పంటలు – మోచి స్వర్గమును
లెక్కసేయక యవి – లెస్స యున్నవియె ?
అరయుదే నగరి కా – ర్యముల నాదాయ
పరులునై నమ్మిన – ప్రాత వర్తకుల 9130
నిన్ననమ్మిన వాగు – నిఖల భోగముల
నున్నారె యచ్చిక – మొకయందు లేక
యిల్లాండ్రతో మర్మ – మెఱింగింపఁ బోక
యెల్ల కామితములు – నిచ్చి యేలుదువె ?
సింధురాశ్వ ముల నా – ర్జించుచోనతి మ
దాంధతకును దని – యక మెలంగుదువె ?
ఉభయవేళలఁ గొలు – వుండి నిచ్చటను
సభలోన హితగోష్ఠి – సలుపు చుండుదువె ?
పనులవారల నొక్క – పరిపాటి గాఁగ
చనవిచ్చి యూనిక – సవదరింపుదువె ? 9140
దుర్గాంతరముల ర – స్తులవిధరస
వర్గముల్ గలుగ స – ర్వముఁవిచారింతె ?
ఆదాయమున కన్న – నధికమౌసెలవు
కాదుసేయఁగ నంచు – కని మెలంగుదువె ?
కరణముల్ దెలుప లె – క్కలు విచారించి
యెఱుఁగుదువే సీమ – నెత్తు రొక్కంబు ?
నిలువ లుండఁగనీక – నెఱి నాడునాట
నిలవృద్ధిం బొందించి – యేలు చుండుదువె ?

పాత్రంబు నందు లా - భంబు వెచ్చంబ
పాత్రంబులను జలు - పక యుందువయ్య? 9150
గురుబుధ కవియాచ - కులను లాలించి
నిరతంబు గొక్కొల - న్నియు నొసంగుదువె?
చోరుండు వీడను - చో విచారింప
కూరక దండింప - నోడుదే నీవు?
సొమ్మొకై యాసించి - చోరులం గాచి
యిమ్మహికెల్ల గీ - డించ కుండుదువె?
యిరువురు జగడించి - యే తేరవారి
తెఱఁగెల్ల గట్టిగా - తెలియంగ వినక
యందు లంచములిచ్చు - నతనిఁ జేపట్టి
చిందుగాఁ బ్రతివాది - చెప్పిన మాట 9160
తగవులుఁదీర్చు పా - తకులు లేకుండ
నగరివాకిట నీతి - నడపు చున్నావె?
న్యాయ మన్యాయంబు - నరులపై చింత
సేయకొక్కరుని దూ - షించి నిందింప
వాని కన్నులనీరు - వసుమతి రాల
నానరపతి నిర - యంబులఁ గూలు
వృద్ధబాలక వైద్య - వితతి దానమున
బద్ధానురాగ ను - భాషితంబులను
నలరింపుదువె? పూజ - నా రాధనములఁ?
గొలుతువే మునుల నా - కుల నిరంతరము? 9170
ధర్మార్థ కామముల్ - తరి దప్పకుండ
శర్మంబుగోరి ని - చ్చలు నొనర్పుదువె?
ఆది నాస్తికతయును - ననృతంబు నప్ర

సాదమే మగుటయు – జడతయు బుధుల
మన్నింపమియు పాలు – మాలుట సతుల
చిన్నెలం దగులుట – నేయుఁ గార్యములు
తనయిచ్చ నడపుట – తగని మంత్రములు
చెనటివారలఁ గూర్చి – నేయుట తగిన
యాలోచనమును నే – యమియును నేయు
నాలోచనములు బ – యల్నేయుటయును 9180
శుభకర్మములు మానఁ – జూచుట నలుగు
రభిముఖులై దోర – లనికి నేతేర
నొకఁడు నెదుర్చుట – యునుఁ జూవెరాజు
నకునోషములు పదు – నాలుగై యుండు
తొలఁగి యిూచెప్పిన – దోషంబులకును
పిలసిల్లదే నయ – విదులేన నంగ
ఆలస్యమును లోభ – మాగ్రహించుటయు
చాలు మోసంబున – సత్య వాదంబు
పిరికి తనంబుతో – బేదటికంబు
నెఱుకలేమియు నీతి – యెడ వాయుటయును 9190
కొంచంబు లాడుటఁ – గూడ వివేకు
లెంచిరి దశ – వర్గ మిదిమానినావె ?
స్థలదుర్గ వనదుర్గ – శైల దుర్గములు
జలదుర్గ ధనురస్త్ర – చయ దుర్గములును
అనఁ బంచదుర్గంబు – లరసి నీమేని
యనువున మఱవక – యరయుదే యెపుడు ?
చెలిమియు నెడవాయఁ – జేయుటఁగాఁగ
కొలది నిచ్చుట పనిని – యడంచుటయు

కలుగునుపాయ వ - ర్గంబులీ నాల్గుఁ
దెలియుదే రిపుల - నాధించు పూనికెల 9200
సమునితో సామంబు - చపలుని తోడ
నమరుభేదంబు శౌ - ర్యాధికు నందు
దానంబు లోనైన - దండన క్రమము
పూని గావింతువే - బుద్ధి నెల్లపుడు!
నిజశక్తి మంత్రుల - నెపుడు జుట్టమున
భుజశౌర్యమును పరి - పూర్ణ ధనంబు
సీమయు దుర్గముల్ - సేనయుఁ జుమ్మీ
భూమీశునకు నంగ - ములు రెండునైదు
అట్టి స్వామ్యాది స - ప్తాంగ వర్గమున
గట్టిగాఁ గొదవలు - గాక యిన్నావె! 9210
సాహసంబు నసూయ - చాడియుం బనుల
క్రోహంబు సీర్ష్యయు - దూషణంబులును
ప్రల్లదంబులు విన - రాని దండనము
చెల్లదీ యెనిమిది - సేయు పాతకుల
వర్జించి యీయష్ట - వర్గంబు నెఱిఁగి
యూర్జిత నీతిచే - యుర్వి యేలుదువె?
ప్రభుశక్తియును మంత్ర - బలము నుత్సాహ
మభిమతవర్గ త్ర - యంబెఱుఁగుదువె?
ధరిత్రయీవార్తలు - దండనీతియును
నరయుదె? విద్యాత్ర - యంబనిమదిని 9220
కాని చోసంధి వి - గ్రహములు నుచిత
యానాసన ద్వివి - ధాక్రమణములు
ననఁగషడ్వర్గంబు - లానీతిచేత

చెనకువైఖలను శి - క్షించి మించితివె ?
పూనికయింద్రియం - బులగెల్చి దైవ
మానుషకృత్యముల్ - మదిసెఱుంగుదువె ?
సీమయునెలవును - చెలులుదేశంబు
నేమంబుఁదనవారి - నెవ్వాఁడఁజెఱుచు
మదమదుర్విషయంబు - మానంబుపీడ
లొదవించుటయుఁదెల్పి - యుడపుటల్గలిగి 9230
ధర్మార్థశక్తిఘా - తకుఁడయి దేవ
కర్మావమానుఁడై - కడఁగునెవ్వాఁడు
కాని వాఁడితఁడని - కడుఁబ్రజకెల్ల
హానిసేయుచునుండ - నయ్యెనెవ్వాఁడు
తనమాటగాదన్న - తాఁడలపట్టి
పెనఁగునెవ్వఁడువానిఁ - బెంపుఁగావించి
రమ్మొహమ్మనియాద - రముసేయఁబోక
సామెల్లఁగొని వీడు - చొరనీవె వాని ?
యెన్నిక సేయనీ - యిరువదిగుణము
లున్నవారి నెఱింగి - యుండుదే మదిని ? 9240
గడిరాజు శత్రుఁడా - కడిరాజు మిత్రుఁ
డెడరాజుదాసీనుఁ - డెవ్వారికైన
తనరాజ్యమునకు నే - తరినలుదిక్కు
లనుఁగల్గురాజు లె - ల్లనునిక్కమనుచు
రాజులు ద్వాదశ - రాజమండలము
యోజింతురది మది - నున్న దేనీకు ?
నలువురఁగూర్చియై - ననుమువ్వురైన
వలయునాలోచనల్ - వహసఁగావింప

నందరుంగూడియే - శాలోచనంబు
వొందుగానడపించి - బుద్ధిలోనెంచి
యిటమీఁదనీకు నె - య్యెది సరిపోయె
నటుల సేయుదువె జ - నాళిమెచ్చంగ ?
యాగంబు లొనరించి - యాగమంబులును
భోగంబులునుఁదేల్చి - పువ్వుఁబోణులను
దానధర్మములచే - త నపారధనము
మానితశీలక - ర్మముల శాస్త్రముల
కొలిచినవారిచే - గుణచరిత్రములు
ఫలములొందించెనే - భరత ! నీకిపుడు ?
ధర్మార్థకామోచి - తంబులై నాదు
నిర్మలహృదయంబు - నెలకొన్నయట్లు
నేవివరించిన - యీనీతులెల్ల
భావంబులోనీకుఁ - బాదుకొన్నవియె '
మనపెద్దలైనట్టి - మనువంశనృపుల
యనువునంబ్రోతువే - యవనియంతయును
మంచిపదార్థ సా - మగ్రితో సరస
బంచుక భుజియింతె - బంధులంగూడి
యేనుచెప్పిన బుద్ధి - నెవ్వారలైన
మానవాధీశులి - మ్మహియేలిరేని
సకలభోగములు య - శంబునుఁగాంచి
యకలంక సంతోషి - తాత్ములైపిదప
యెల్లనాఁడును దివి - నింద్ర భోగముల
నుల్లసిల్లుచు వేడ్క - నుండుదురెపుడు
అన్నమాటలువిని - హస్తముల్ మొగిచి
యన్నతో నరతుఁడి - ట్లని విన్నవించె

—: రామునకు భరతుఁడు తండ్రి మృతి నెఱిఁగించుట :—

" ఏలయ్య ! ధర్మవి - హీనుండనైన
పాలసునకు నాకుఁ - బార్థివ నీతి
అన్నయుండఁగ నొకం - డైన రాజ్యమునఁ
గన్నిడునే మన - కాకుస్థు లందు
తనకేల వట్టివె - తల్ నాదురాక
వినవయ్య ! మీరు నా - వెంబడివచ్చి 9280

పట్టంబు గట్టుక - భానువంశంబుఁ
బుట్టనవ్రేల్వంచి - చూపరాకుండ
వన్నువవెట్టుము - వర్ణితగుణము
లన్నియు మీయొక్క - రండె కల్గుటను
దేవుడవును నృప - తివి నీకునేను
సేవకుండను పరీ - క్షింపు ముల్లంబు
ఏను కేకయ పురి - కేఁగియు మీరు
కానల కరుగుట - కారణంబులుగ
దశరథేనుండు కాల - ధర్మంబు నొందె
దశవారములుఁ దీటు - తరిఁజేయువలయు 9290

కర్మంబు లేఁ దీర్చి - కదలి వచ్చితిని
ధర్మాత్మ ! నీసన్ని - ధానంబునకును
మీరునుఁ జేయుఁ - డమ్మేదినీ పతికి
వారిదానము దృఢ - వ్రతుఁడవు నీవు
ప్రియపుత్రుఁడవు గాన - పేర్కొని యొసఁగు
నియమపూర్వక తిలా - న్విత పుణ్యవారి
అక్షయదివ్యలోకా - వాప్తిఁ జేయు

—: రాముఁడు తండ్రికై శోకించి తర్పణ మొనర్చుట :—

లక్ష్మింపఁ బిత్రకోటు - లకు నెల్ల నేఁడు"
అని భరతుఁడు బల్కఁ - నమ్మాట చెవుల
విని మహానగము ప - విప్రహారమున
బడినట్లు నరకినం - బడు భూరుహంబు
వడువున జానకీ - వరుఁడు మూర్ఛిల్లి
కూలంబు గోరాడి - కుంభిని నలసి
వ్రాలిన మత్తేభ - వరము చందమున
నున్నగర్గొని వివి - ధోపచారంబు
లన్నకుం దమ్ములు - నవని జాతయును
గావింపఁ దెలివొంది - కన్నులు దెఱచి
ఆవీర శేఖరుం - డడలుచుఁబలికె.
"కీడైనమాట కై - కేయి కుమార !
ఆడుదు రేయిట్లు - లదరిపాటునను ?
యేగతినోర్తు న - న్నిటు లెడవాసి
యాగుణనిధి తండ్రి - యంతరించినను
మనజనకుఁడు వోవ - మహియెల్ల నెట్టి
యనువునం ద - ల్లడమందెనో యపుడు
దశరథుగతి నయో - ధ్యారాజధాని
వశమె యే లంగ నె - వ్వారికినైన ?
యే లేనిచోఁ దండ్రి - ఋణమెల్ల దీర్చి
మేలుఁ గైకొంటిరి - మీర లిర్వురును
యెందుకు నాజన్మ - మిఁక ననువంటి
నందనుం డుండి యుం - డని చందమయ్యె

యెన్నినాళ్లకునైన - యిఁక ననువంటి
చెన్నటికి నయోధ్య - చేరంగనగునె?
నన్ను నాతండ్రి నా - నాఁటికిఁ జేయు
మన్నన లేనెట్లు - మరతు నుల్లమున
నేడుపు నెరముల్ - నెమ్మదినోర్చి
చేరి యెవ్వరు బుద్ధి - చెప్పెడివారు?
ననునొక్క పాలునుఁ - నందనులెల్ల
దనకొక్కపాలుగాఁ ద - లఁచు భూవరుఁడు
వనవాస మీడేర్చి - వచ్చిననన్నుఁ
గనుఁగొని లాలించుఁ - గలతండ్రివోయె 9330
యెవ్వరు నారాక - కెదురులు చూతు?
రెవ్వరి యడుగుల - కేనువ్రాలుదును?
కన్నులు బాష్పంబు - కణములురాల
నన్నుదీవింప ను - న్నారె యింకొరులు?
పలికి బొంకఁగలేక - ప్రాణముల్విడుచు
నలఘు సత్యవ్రతుండై - నట్టితండ్రి
నన్ను తానెడవాసి - నానిమిత్యముగ
నెన్నిపాటులఁబడి - యోఁగెనో దివికి
నొకరైన లాలింప - నోపలేరైరి
యకట కోల్పోతి నే - ననదనుఁజేసి 9340
నమ్మి యందరిలోన - నారనాఁథు డించి
పొమ్మనుటకు మోస - పోయివచ్చితిని
యేమందు ననిఁ విను - మిందీవరాక్షి
మీమామ దివి కేఁగె - మేదినీతనయ!
వినవన్నలక్ష్మణ! - విభుఁడు దిక్కేది?

మనల రానెడవాసి - మరణంబునొందెనా
అనుమాటలకుఁ దమ్ము - లందరు జనక
తనయయు బెట్టు రో - దనములు చేసి
తనువారు వారలం - దాను నూరార్చి
మనకులో త్తముఁడు ల - క్ష్మణుని కిట్లనియె. 9350
"ఇపుడు తండ్రికి వారు - లియ్యంగవలయు
తపినికాయల సైయి - దముఁ గొనిరమ్ము
తెమ్ము ! వల్కలము లెం - తేవేగమనుచు
రమ్మని జానకీ - రమణిఁ దోకొనుచు
తమ సుమంత్రుఁడు కయి - దండ యొసంగ
నమరవాహినివంటి - యాయేటి నీట
సంకల్పపూర్వక - స్నానంబుచేసి
క్రుంకిడు తరవాత - కోమలాంజలుల
దక్షిణముఖముగా - తండ్రినిఁగూర్చి
యక్షయపుణ్యలో - కావాప్తి నీకు 9360
నయ్యెడు ననివారు - లర్పించి వార
లయ్యెడదరి కేఁగి - యచట తండ్రికిని
తర్పణంబులు తిలో - దకములు నిచ్చి
నేర్పుతో తపినిపిం - డియు రేఁగుఁబండ్లు
కలిఁగూర్చి ముద్దలు - గావించి పిండ
ములు పితరులకిచ్చి - మువ్వురు నపుడు
శోకించి జనులకె - చ్చో భుజియింప
జేకూడఁదానం - జేసిన పైతృకంబు
పితరులకెల్లఁ దృ - ప్తి వహింపఁజేయు
నతిశయంబుగ నని - యాగమవిదులు 9370

పలుకుదు రటుగాన - భక్తినేమిచ్చు
జలమాత్రమునఁ దృప్తిఁ - జనుదురు గాక!
మమ్మును పితృపితా - మహులు మన్నించి
క్రమ్మర పుణ్యాలో - కములకు ననుచు
నచ్చోటువాసి నిజా - వాసమునకు
వచ్చి యచ్చటనున్న - వాహనుం దాము
రోదనం బొనరింప - రోదసి నిండి
నాదంబు భరతుస్తై - న్యము చెవిసోఁక
వారలందఱు విన - వచ్చు నీరవము
శ్రీరామచంద్రు నీక్షిం - చెఁ గానోపు 9380
భరతుఁడచ్చట విలా - పము నింగిముట్టె
గిరిమీఁదవారి యం - కిలి చూతమనుచు
నందరు వివిధవా - హనములతోడ
నందు ప్రవేశించి యా - శ్రమంబులును
చిత్రకూటము నిండ - సేనావళంబు
మాత్రాధికంబయి - మహిగడప్పఁ గొనిన
కలగుండువడి విహం - గమకోటి యెగసి
కలకలధ్వనుల నా - కసము గప్పుటయు
తల్లితండ్రులఁబాసి - తడవుఁగాలంబు
చెల్లించి బిడ్డలు - చేరుచందమున 9390
తలఁపు లుప్పొంగ సీ - తారామలక్ష్మ
ణులజేరి యెపుడు కన్గొను - దుమో యనుచు
గొందరు మందరఁ - గోపించితిట్టి
గొందరు కైకదు - ర్గుణములెన్నుచును
సవిధకానన పర్ణ - శాలాగ్రసీమ

నవనిపై వీరప - ద్మాస నాసీను
అనుజసమేతు నీ - లాంబుదశ్యాము
జనకజావిభు రామ - చంద్రు నీక్షించి
నడలుచుఁజేరరా - నా ప్తబాంధవుల
వెడఁద కన్నులదయల్ - వెదచల్లఁజూచి 9400
అందరందగిన మ - ర్యాద సంధించి
కొందర తనచెంతఁ - గూర్చుండఁజేసి
కుశలంబు లడుగుచుఁ - గూర్మితోవినుచు
దశరథరాజ నం - దనుఁ డున్నయంత.
అలవసిష్ఠుఁడు రా - జాంతఃపురంబు
కలయఁగూర్చుకొని హే - గ్గడు లెల్లఁగొలువ
కదిసిముందర వెన్కఁ - గనుకల్లి రాచ
ముదుసల్లుఁ బెద్ద లి - మ్ములఁ జేరిరాఁగ
ముందర గంచుకుల్ - మూఁకల జడియ
గొందరు దవ్వారి - కులు వెంటరాఁగ 9410
ముదిత లందరు మేలు - ముసుఁగులతోడ
పదములుగంద చూ - పట్టుశాల్నడను
అచిత్రకూట మ - హాపర్వతంబు
చూచి మందాకినిఁ - జూచి కౌసల్య
కైలాగొసంగు ల - క్ష్మణుతల్లిఁజూచి

—: కౌసల్యాదులు రాముని దగ్గఱకు వచ్చుట :—

"బాల! చూచితివె! యీ - పావనతటిని
సీతొడు కీయేట్టి - నీరంబు లిచ్చి
నాకుమారుని చెంత - నవయుచున్నాఁడు

భరతుండు రామునిఁ - బ్రార్థించి తెచ్చి
పురినుంచి రాజ్యంబె - పూనించెనేని 9470
అట్టి భాగ్యంబెల్ల - నలివేణి నీదు
పట్టియొకాక చే - ర్పగనేల యొరుల?
ఆపదలకు నోర్చు - నట్టివారలకె
ప్రాపించువలయు సం - పదలెల్ల వెనక
యెందునున్నారకొ - యిక్ష్వాకుతిలకు
లందరఁజూచిరొ - యపుడె రాఘవుని"
అనివచ్చుచో దక్షి - ణాగ్రముల్ గాఁగ
నునిచిన దర్భల - నుంచుపిండములు
గనుఁగొని "చెలియ ! యి - క్ష్వాకు వంశమున
జనియించి యిలయొక్క - ఛత్రంబు నీడ 9480
నడపించు దశరథు - నకు రాముఁబోలు
కొడుకు మందాకినీ - కూలంబు నందు
తపనిపిండిని పిండ - దానంబు సేయు
నపుడె యెవ్వరు - నేర్తు రావిధి గెలువ?
యిన్ని దుఃఖంబులు - నీక్షించి యోర్చు
ననుఁబోలిన యట్టి - నాతు లున్నారె?"
అని చేరఁగావచ్చి - యల్లంతరాముఁ
గనుఁగొని యేడ్చుచో - గడమ తొయ్యలులు
నందరు నెలుఁగెత్తి - హాహారవంబు
క్రందుగా శోకింపఁ - గాంచి రాఘవుఁడు 9490
చేసిన పుణ్యముల్ - చెల్లించి దివికి
బాసివచ్చిన యాసు - పర్వుఁడో యనఁగ
గ్రక్కున లేచి తా - కౌసల్యమోము

జడలతో వల్కల - శాలులతోడ
పుడమియేలకరాజ్య - భోగములు మాని
వచ్చిన వీటువంటి - వారల మిమ్ము
నిచ్చోటఁ జూచి నే - నెటులోర్చువాఁడ!
మీకు సుఖంబైన - మేలని యెంచి
నాకెట్టిఖేదమైన - సహింతుగాక!
నాతలంపెఱిఁగియు - ననువెతం బెట్ట
నీతియే యహితంబు - నీవు సేయుదురె ?
యేలవచ్చితివి? నీ - హృదయంబులోని
కీలునాతో నెఱిఁ - గింపు వేఁడెదను" 9500

అనవిని యన్నతో - నంజలిచేసి
తనవర్తనము భర - తకుమారుఁడనియె.
దశరథనృపతి మా - తల్లిచేఁ గాల
వశుఁడయ్యె మిముఘోర - వనులకు ననిచి
యీకైక తనకోర్కి - లీడేర్చుకొనియు
పోకయున్నది యమ - పురి కింకనైన
రాజు లేనట్టియీ - రాజ్యంబుసేయ
రాజవుగాన ప్రార్థన - చేసి మిమ్ము
నరలేని బంటనే - నని యెన్నుకతన
మఱలఁదోకొని పోవు - మతివచ్చినాఁడ 9510

నాయందు నిట్టి య - నాథ లైనట్టి
యీయమ్మలందు - మిమ్మెడ వాయలేని
ధరణీ జనయందు - దయయుంచి మఱలి
పురికి నేతెండు నా - పూనికదలఁచి
శారదయామినీ - చంద్రునిచేత

మీరు కైవడి సర్వ - మేదిని తలము
మీచేతఁగాక యే - మిటఁ బ్రకాశించు
నాచేత నైన విన్న - పము చేసితిని
యెల్ల వారలఁగూడి - యేను మీచరణ
పల్లవయుగళంబు - గట్టి మ్రొక్కెదను 9520
మీతండ్రియేలు భూ - మికి మీరె కాక
యీతండ్రి వేరొక్కఁ - డున్నాఁడె దిక్కు?
విచ్చేయుఁడ" నిదైన్య - వృత్తినిట్టూర్పు
లుచ్చుచు మతేభ - మో యనఁగలిగి
పలవించు భరతుని - పైగృపయునిచి
కొలువెల్ల విన రఘు - కుంజరుండనియె.

—: తండ్రియాజ్ఞ శ్రేష్ఠమని రాముఁడు చెప్పుట :—

"రావన్న భరత! యీ - రాజ్య మోహమున
నీవు మాయడఁదప్పు - నెంచుట లేదు
నీయెడనోషంబు - నెమకినన్నైన
నీయెడ నొకడెంచ - నెవ్వఁడున్నాఁడు? 9530
బాలుండ వగుట - నీపట్టునఁగైక
నేలదూషించెదఁ? - వెరఁగకాడితివి
మనలకర్మ ఫలంబు - మనకు నీరీతి
జనులకెవ్వరికి నె - చ్చట లేనియట్టి
యలమటలను ముంప - నాయమ్మనిట్లు
పలుమాఱు మదినొవ్వఁ - బలుక ధర్మ్మబె?
సుతులును సతులును - చుట్టముల్ ప్రజలు
క్షితిపాలుఁడానతి - చ్చినఁ జేయువాడు

మనతండ్రి యానతి – మన మాచరించి
యనుభవింపుదము – మేలైన కీడైన
పట్టంబు గట్టింప – పాఱిదోలుటకు
గట్టిగా మనకెందుఁ – గ ర్తభూవరుఁడు?
కావున తండ్రిపై – గల మమత్వంబు
నీవేల తల్లిపై – నిలుప కాడెదవు ?
ఆతండ్రి లేఁడేని – యడవుల కనుచు
నీతల్లి యున్నది – యీయమ్మమాట
చిన్నఁబుచ్చి ప్రతిజ్ఞ – చేసిన యేను
నన్ను నేమరితప్ప – నడవ నేరుతునె?
నిన్ను పట్టముగట్టి – నిలిపి కానలను
నన్ను నుండఁగఁజేసి – నర నాయకుండు
సాక్షియై దివినుండ – చనునయ్య మనము
దక్షులమై యీమ – తంబు వోనాఁడి
యెప్పుడెప్పు డటంచు – యేవచ్చి నీకు
జెప్పిన భూమి నీ – చేత వారించి .
యిటువంటి వాఁడని – యెల్లరు నాడ
నటువంటి ఖలునిఁ జే – యఁగఁ దలంచెదవు
హితమిది నాకు – యేనిచ్చెద నీకు
క్షితిపతి పాలించు – సింహాసనంబు
పదునాలు గేండ్లుత – ప్పక యిందునుండి
తుది నయోధ్యకువచ్చి – తోఁబుట్టు వైన
నీమాటవిని యెద్ది – నేమింతు వప్పు
డామాట సేయుదు – నరుగము మటలి"
అనునంతఁ తఁటనుఁ – డస్తాద్రిఁ గ్రుంకుటయు

జనులతోడను నను - జన్ములతోడ
సేనలతోఁ గూడి - చిత్ర కూటాద్రి
జానకీ రమణుఁడా - శ్వాసితుఁ డగుచు
ఆ దినంబు వసించి - యందఱు భాస్క-
రోదయంబున లేచి - యుచితంబులైన
సమయవిధుల్ దీర్చి - జనులెల్ల వినఁగ
రమణీయ మూర్తియౌ - రామునితోడ 9570
వెరవక తొలునాటి - వృత్తాంతమునకు
భరతుండు కేల్మోడ్చి - భక్తి నిట్లనియె.

—: రాముని రాజ్యమును గ్రహింపుమని ప్రార్థించుట :—

"దేవ! మీయానతి - తెఱఁగెల్ల వింటి
భావింపుఁ డెఱఁగక - పల్కుట గాదు
వసుమతి కైకకు - వసుధేశుఁ డిచ్చె
నసమ వైఖరిచ్చె - నాయమ్మ నాకు
నాచేతఁగాక యెం - తయునుఁ బ్రార్థించి
మీచేతి కిచ్చితి - మేదిని భరము
అధికార మెఱఁగక - యెవని యూసించు
నధముని రాజని - యందురే జనులు? 9580
సింగంబునకు నమ - ర్చిన యామిషంబు
చెంగక శునక మా - సింపఁ జేకూరునె?
గరుడుని గమనంబు - కాకికిఁ దగునె?
ఖరమువోవునె తురం - గమము చందమున?
నీదైన రాజ్యంబు - నీచేతఁ గాక
యోదేవ! పాలింప - నోపునే యొకఁడు?

ధరణీరుహంబులఁ – దాఁ బ్రయత్నమున
పరిపాలనము చేసి – ఫలమందువేళ
యవివీటిఁ బుచ్చిన – యట్టు లిన్నాళ్లు
నవమతి లేక మ – మ్మరసి రక్షించి 9590
పగవానిఁ జూచిన – పగిదిగాఁ జూచి
దిగ విడిచిన నేది – దిక్కు మాకింక?
మమ్ము నీచేతికి – మాతండ్రి యిచ్చె
నెమ్మది తానేఁగె – నీ వింకమీఁద
మమ్ము రక్షింపకీ – మాట లాడినను
సమ్మతమే మహీ – జనుల కిందఱికి
జనులెల్ల మీరు రా – జ్యము సేయఁగోరి
నను రమ్మనఁగ వచ్చి – నాఁడ మీకడకు
వారేల యిలయేల – వలసిన ట్లయ్యె!
నోరామ! మిముఁ – గొల్చియుండెద నేను 9600
బంటులకే యూరు – ప్రభువుల తోడ
నంటి యాఁగాదని – యాడు చే యూరు
మీచిత్తమింక నే – మియుఁ బల్కనొల్ల
చూచికొండు పురంబు – చూర వోకుండ''
అనిపల్కు భరతుని – యందు నెయ్యంబు
ననలోత్తఁగా రఘు – నందనుం డనియె.
''భరత కుమార! నీ – పలుకెల్ల నిజము
పరికింపు మిఁకనాదు – భావ వర్తనము
అరయ దైవాధీఁ – నుఁ డస్వతంత్రుండు
నరునకు కార్యని – ర్ణయ శక్తిగలదె? 9610

సంపదలెల్ల నా - శము నొందఁగాక
సంపన్నులకు కొన - సాగ నెక్క-డిదిఁ
పెరుగుట లెల్లను - పెక్కు-వ దక్కి-
తరుగుటకే కాక - తా యేల నిల్చు?
జగతిఁ బుట్టుటలెల్ల - చచ్చుట కొఱకు
పగగొనుటకుఁ జెల్మి - బలవంత మగుట
పొందు సేయుట - బాసిపోవుట కొఱకు
నెందు ఫలించుట - యిలరాలు కొఱకు
కావున గట్టిగా - గట్టిన యిండ్లు
భావింప నానాటఁ - బడిపోవు నట్ల 9620
మనుజు లెల్లను జరా - మరణాధికముల
ననుదినంబు లయించు - నది నిక్కు-నంబు
దరిచేరు కరడు లె - త్తరి మళ్లి రావు?
నరులవయఃప్రమా - ణము లట్లపోవు
నిన్నటి రాతిరి - నేటికి రాదు
చన్నట్టివార లె - చ్చట మళ్లి రారు
జలధిఁ గూడిన నదీ - జాలంబు రీతి
జలములనెల్ల గ్రీ - మ్మము గాఁచినటుల
రయముతోడుత సహో - రాత్ర రూపముల
వ్రయముగు నాయువు - వసుధ యెల్లరకు 9630
కావున నీకునే - కడఁ బనిలేని
యీవిచార భరంబు - లేల మోచెదవు?
పరలోకచింత నీ - భావంబు లోన
మరవక సౌఖ్యంబు - మరిగి వర్తిలుము
నీడకై వడి వెంట - నే కాచియుండి

వీడదు మృత్యువే - వెంట మానవుల
ఉభయా స్త్ర సమ - యంబు లూరకెచూచి
మదిలోన భోగేచ్ఛ - మానక నరుఁడు
పుష్పించుఁగాని యాయు - వు బోవునటెడు
చూప్పు వివేకించి - చూడఁ డేమియును 9640
తృణకాష్ఠకోటి న - దీ ప్రవాహాముల
ఋణమాత్ర మొక - చోట జతగూడివచ్చు
అన్నియు నన్నియై - యావలఁ బోవు
నన్నట్లు పుత్ర మి - త్రాంగనావళియు
పాయని కర్మాను - భవముచేఁ గూడి
పాయుచునుండు ని - బద్ది యెక్కఁడిది?
చనువారిఁ జూ - చితాఁ జావనియట్ల
మనువార లేడ్చుచు - మరుగు చుండుదురు
యెఱుఁగని జాడగా - నేఁగెడు వాఁడు
తెఱువరులనుఁ గూడి - తెఱువు గన్నట్లు 9650
పెద్దల నడక ల - పేక్షించి చూచి
బుద్ధినట్ల మెలంగుఁ - బుడమి సజ్జనులు
మడికిఁ బారినసీరు - మఱలిన యట్లు
వడిమీరి తొలఁగు జ - వ్వనమున్న యపుడె
ముదిమిచే నరము - లేములు బయల్దేరి
మదిఁగూవ చావలు - మానిన యపుడె
అత్యంతమును పరా - యత్తులై నపయ
మృత్యువుకన్నులు - మెరయని యపుడె
తరవాత యముని బా - ధలం బడునపుడు
ధరఁజేయు ధర్మముల్ - తలంచుకో నపుడె 9660

యూగాదు లొనరించి – యాత్మకింపైన
భోగమ్ములనుఁదేరి – పుణ్యములఁ జేసి
కొలిచినవారల – కొడవల దీర్చి
యిలవేలుపుల కోర్కి – లిచ్చిపోషించి
జగతియేలఁగలేని – జననాథు దలఁచి
పొగిలెడు వారి కి – ప్పుడు దగుఁగాక
పరమధార్మికుండయి – భాగ్యసంపదల
నరవదివేలేఁడు – లవనిపై బ్రదికి
హాయమేథవాజిపే – యాది యాగములు
నియత దక్షిణలతోఁ – నిండారఁజేసి 9670
అరియను మాట యే – యదనలేకుండ
ధరణి యేకాతప – త్రముగఁ బాలించి
కొడదీర మనవంటి – కొడుకులఁ గాంచి
తుదిబ్రహ్మలోకంబు – తోరణకట్టి
రాజిల్లు దశరథ – రాజనకేల
యీజాడఁ బలవించి – యేడ్చెద వీవు?
తగవు గాదిఁకనైన – తాలిమిపూని
వగపెల్లమాని నా – వచనంబు చేసి
గ్రక్కునపట్టంబు – గట్టుకతండ్రి
యక్కరతో నిచ్చు న – వని యంతయును 9680
నామాహుగాపాల – నంబు గావింప
మీమాట కెదురాడ – నేటికి నీకు?
తాను నీ వనిలోన – తండ్రి యానతిని
ఘనివేషమున స – మ్మతిఁ జరించెదను
మనమందరము రాజు – మాటలోవార

మొనరునే విభుని - యాజ్ఞోల్లంఘనంబు
నిన్న భూవరుఁ డీ - ల్లె నే డిటువంటి
యన్నదమ్ములును మ - ర్యాద పోవిడిచి
నడచినారని భూజ - నంబెల్లమనల
పుడమి నుండక - పారిపోదు రెల్లైన 9690
చలమేల నీవుమా - సత్యంబు నిలిపి
యిలయేలు మనిపల్కి - యేమియు ననక
పురకున్నఁ జూచి ని - ట్టూర్పు నిగుడ్చి
భరతుఁ డప్పుడు రఘు - పతికి నిట్లనియె.

—: రాముని భరతుండు పురల యు క్తియు క్తముగఁ
బ్రార్థించుచు మాటలాడుట :—

"శ్రీరామ ! చిత్ర - చారిత్రుండ వీవు
ధారుణియందు విం - తలు మీగుణములు
సుఖదుఃఖములను హే - చ్చునుం గుందు
లేని అఖలసన్నుతుఁ - డవి యెవనినండైన
లేని వస్తువులజా - లినిఁ బొర్లువాఁడు
తానింటఁ గలును న - ర్థము నొల్లనతండు 9700
మదిమదినుండి స - మ స్తంబుఁ గలిగి
మదమచ్చరంబులు - మానిన యతఁడు
కలిగినవాని కొ - క్కనికి సౌఖ్యంబు
కలదె యన్యుల కిట్లు - గాక వేరొకట ?
యీ రీతి చింతిల్ల - నేఁటికి మీకు ?
నేరామ ! నేనులే - కున్నట్టిచోట
యేమేమి నడచునో -యీకైక నేఁ

మేమియు మదిలోన - యెన్నక యోర్చి
నీకు భృత్యుండఁగా - న నేనన్నమాట
చేకొమ్ము ధర్మంబు - చేపట్టి యేను 9710
ఆడఁబుట్టువు తల్లి - యని తెగ వ్రేయ
నోడితి నీ కైక - నోర్చి కొమ్మిపుడు
ఆ తండ్రికిం బుట్టి - యతి పాపచింత
నేతునే యజుఁడు వ్రా - సిన వ్రాతగాక
అధమాధమునికైన - ఆలన్నమాట
విధిగతి నిటుమేను - విడిచి పోదగునె?
యెఱఁగఁ డందమె - రాజు నింతటివాఁడు
మఱచె యశోనీతి - మానసోన్నతులు
మగనిజంపుట యెంత - మహియెల్లగాల్చి
నిగుడు నేయరె చెల్ల - రె యింతులెల్ల 9720
చేటుఁ గాలమునకు - చెడు బుద్ధి యనిన
మాట నిజంబయ్యె - మనతండ్రి వాఁడ
యెటువంటివాఁడైన - నేఁదప్పననుచు
నిటుతండ్రి పాలార్ప - నెవ్వరోపుదురు?
ధర్మంబు దప్పిన - తండ్రి యానతియె
ధర్మంబు గానెంచు - తనయుండ వీవు
ఐన నాపదవచ్చు - నప్పుడు మర్యాద
మానఁ జెప్పిరి నీతి - మార్గజ్ఞోవిదులు
నెరక చెడిపోవు నృ - పతి దోషంబు
కృూరాత్మయగుకైక - గుణదోషములును 9730
ఆపెకు నేఁ బుట్టి - నట్టిదోషంబు
బాపుమో! స్వామి! నా - పలుకు చెల్లించి

అయ్యా! క్షత్రాచార - మారడిఁబుచ్చి
యి య్యతీశ్వర వేష - మేల పూనితివి?
యేవిట్టు లున్నచో - నిక్ష్వాకువంశ
హీని యీనాను బుద్ధి - యాత్మఁ బాయుదురె?
రాచవారికి ప్రజా - రంజనం బొకటి
చూచుకోవలెఁ గాక - చూడరేమియును
ప్రజలఁ బ్రోచుట యిహ - పరసాధకంబు
భుజబల్య నిరతులో - భూమిపాలకకు 9740
కాక యీ మునివృత్తిఁ - గడతేర మనసు
దాకొల్చు క్షత్రియా - ధము లెందుఁగలరు?
మునివృత్తి బహుకాల - మునఁ బొందుమేలు
జనపాలనము చేత - నవరించికొనుము
ఆశ్రమంబులు నాల్గు - నందుల శోభ
నాశ్రయంబగు గృహా - స్థాశ్రమం బెచ్చు
అందుఁజెందఁగరాని - యట్టి పుణ్యంబు
లిందుఁ గల్గఁగమీకు - నెద్దిసాధకము?
వొక వయసేల నీ - యురుగుణాంశముల
నొక కళామాత్రం - బు నున్నదే నాకు? 9750
అన్నిట నల్వుండనై - నట్టివాఁడ
నిన్నుఁగాదని ధాత్రి - నే నేలఁగలనె?
అనవలసిన మాట - యనుటలుగాక
నినుఁబాసి నిమిషంబు - నే నేలపోదు?
యిదె సుమంత్ర వసిష్ఠు - లెల్లవారలనుఁ
గదిసి యెచ్చరికె తోఁ - గాచియున్నారు
అభిషేక మొనరింప - ననుమతియిండు

విభవ సామగ్రి – నా వెనుక వచ్చినది
పట్టంబు గట్టుక – పయనమై వెనక
పట్టణంబున కేగఁ – బాటిల్లుఁగాక 9760
యీ మౌనివేషంబు – లేటికి మనకు ?
భూమిజనుల నెల్ల – బోషింప మీవు
నీవార మగు మమ్మ్ – నిఖిల లోకములు
నేవేళ బోషించు – నీశ్వరునట్ల
కరుణించి మా సమ – స్కారంబులంది
శరణాగతులెల్లఁ – చాలఁ బాలింపు
అదియొల్లవేని యీ – యడవిలో మీదు
పదములుగని కొల్చి – పాయకుండెదను ”
అని యేంతవేడిన – నా రామవిభుఁడు
మనసులో భరతుని – మాటగైకొనక 9770
తనచేత ఖేదమో – దంబు లందఁజేసి
నినుమడిగానుండు – నెడఁ దల్లులెల్ల
భరతుని మనవిగా – బ్రార్థించి చాల
కరుణవుట్టఁగ పాయఁ – గాలేక వగువ
చిరునవ్వు మొగము – తో సీతావరుండు
భరతుని మొగము త – ప్పక చూచి పలికె.

—: భరతుఁడు దశరథుఁడు కామమోహితుఁ డని నిందింపగా రాముఁడు కాడని చెప్పుట :—

“రమ్మ్ కుమార ! యె – ఱంగని నీదు
నెమ్మదింగల సత్య – నియమమెల్ల పుడు

దశరథరాజనం - దనుజకు నీకు
శశిభాస్కరులు తప్ప - జూడ నేరిగినను 9780
బొంకేల? కలుగ ని - పుడు కలతెఱుగు
కొంకెలపలికి నీకు - హితం బొనర్తు
మన తండ్రి కేకయ - మనుజేశు తోడ
తన పెండ్లినాడు నీ - తల్లిపైఁ బ్రేమ
గైకేయి కడుపునం - గలిగిన సుతుని
జేకొని పట్టాభి - షిక్తు గావింతు
యిది సత్యమని వరం - బిచ్చినవాఁడు
మదినెఱుంగుదు పెక్కు - మాట లేమిటికి?
ఆదినిచ్చిన వరం - బది మదినెంచి
కాదె భూవరుని సం - గర వేళయందు 9790
యెచ్చరికెను వేఁడి - నిమ్మని వరము
లిచ్చితి ననిపల్కె - నీవిభుఁ డపుడు
అట్టికారణమున - నడిగెఁ గైకేయి
పట్టంబు నినుగట్ట - పతి నెచ్చరించి
ముమ్మాటుగా నిచ్చు - మొదలింటివరము
లమ్మవేఁడిన దీని - వదిగాన లేవు
నేరమే కైకకు - నృపతికిచ్చుటలు ?
నేరమే యిదికన - నేరముగాక ?
నినువంటి సుతుండు తం - డ్రికిని సత్యంబు
కొనసాగఁ జేయక - కొదవ సేయుదురె? 9800
సామాన్య నృపుఁడీ కో - సల సుతారమణు
డేమిటిచే తండ్రి - ఋణము దీర్చెదవు?
నిందింప కీ కైక - నెగులు వారింపు

మందర దీవెన – లందుము నీవు
గయలోపల మఘుంబు – గావించి తొల్లి
గయుండను రాజవ – క్కాణించినాడు
పున్నామనారకం – బునఁ బడకుండ
తన్నుఁ గాంచి తలి – దండ్రులఁబ్రోచు
నతఁడొక్కఁడే పుత్రుఁ – డనఁ జెల్లుఁగాక
యితరుండు కలిగియు – నేమిటికనుచు ? 9810

బహుపుత్ర లాభంబు – వడసిన బుణ్య
మహిమచే నొకఁడైన – మంచివాఁడగుచు
కడతేర్పనేర్చు వం – గడము వారలను
పుడమి భగీరథుఁ – బోలి కావుననుు
మాయన్న నీచేత – – మనరాజుసత్య
మీయెడఁ జెల్లించి – యేఁగుము పురికి
శత్రుఘ్ను నూరార్చి – జనులను బ్రోచి
మిత్రులఁ బాలించి – మేదినీ జనుల
తండ్రి కైవడిఁ గాచి – ధరయెల్ల నేలి
తండ్రికైవడి గుణో – దారుండవగుము 9820

వనుల కిచ్చల నేను – వసుమతి కీవు
నొనరంగ దొరలమై – యుండంగవలయు
దండకావనమహీ – స్థలముల నేను
మండితచ్ఛత్రచా – మరముల నీవు
కందమూల ఫలాధి – కములచే నేను
నందితరసరసా – స్నంబుల నీవు
క్రమముతో నారచీ – రలు గట్టియేను
రమణీయ దివ్యాంబ – రమ్ముల నీవు

పనిత జటాకలా – పములతో నేను
జననుత రత్నభూ – షణముల నీవు 9830
ముంపర వనమృగం – బులు గొల్వ నేను
నిండఆకిని కొల్వ్ – నిచ్చుచు నీవు
సౌమిత్రి యొక్క-ఁ డి – చ్చట నుండ నేను
సౌమిత్రి యొక్క-ఁ డ – చ్చట నుండ నీవు
రాజితగిరికంద – రం బేల నేను
రాజగేహా పరంప – రలయందు నీవు
సీతయొక్క-తె నేవ – సేయంగ నేను
శీతాంశు వదనలు – సేవింప నీవు
పాదసంచా ర వై – భవముతో నేను
వేదండ తురగాది – విహృతిచే నీవు 9840
యీచిత్రకూట మ – హీధరం బేను
ఆ చక్రవాళ మ – హోధాత్రి నీవు
తల్లిదండ్రుల యాజ్ఞ – తప్పక లోకు
లెల్లమెచ్చ వహింప – కేమనవచ్చు
అజుల పుత్రుఁడుచేసి – నట్టి కట్టడకు
నజుని పుత్రుఁడే సాక్షి – యవుఁగాములకును
కొడుకులు లేరని – కోరి పుత్రేష్టిఁ
దడయక యిట్టి నం – దనులనుఁ గాంచి
మన నలువురిచేత – మనరాజు నిజము
కొనసాగ కున్నచో – కొడుకు లేమిటికి ?" 9850
అని భరతునిఁ బల్కు – నా రాము మాట
వినియంతయును ధర్మ – విరహితంబైన

మత మవలంభించె - మౌని జాబాలి
కీతి సుతారమగు నీ - కించి యిట్లనియె.

—: చార్వాకమతము నవలంభించి జాబాలి రాముని
రాజ్యము చేయుమని చెప్పుట :—

''రామునికి నిర - ర్థక బుద్ధిగలిగె
నేమింటి కెవ్వని - కెవ్వాడు హితుడు?
యే పురుషుండు మహి - నెవ్వని వలన
నే పురుషార్థ మూ - హించి యొందెదును?
తా నొక్కడే పుట్టి - తానె నశించు
వానికి తనతండ్రి - వలననే ఫలము 9860
తెఱవరు లేగుచో - తెఱువున నొక్క
పురములో నా డుండి - పోయిన యట్లు
యీ యాత్మ తలితండ్రు - లిండ్లును సుతులు
జాయలు ధనమని - సంచరింపుచును
బద్ధుడై యిందఱుఁ - బాసి పోయినను
సిద్ధమొక్కడె తుదిఁ - జేరు నొక్కెడకు
రమ్మన్న రాదు స - ర్వంబును వచ్చి
పొమ్మన్న మాటిపోదు - పోవు నూరకయె
కాపున సజ్జనుల్ - కలుముల యందు
భావించి నిజమని - పాటింపబోరు 9870
నినువంటి సద్గుణా - న్వితుడైన రాజు
మనవంశమునఁ గల్గు - మర్యాద వదలి
తమ్ముని మహియేలఁ - దగవులు చెప్పి
కొమ్మలతోఁబర్వత - గుహల నుండుదురె?

యెప్పుడు మీరాక – కెదురులు చూచు
నప్పారజన మయో – ధ్యా పట్టణమున
యున్నవారలు వారి – యునుకులు చూచి
మన్నించి యిందర – మనవి చేపట్టి
యిలయేలు మఖిలభో – గేచ్ఛ లందేలి
తలఁపకు మిటమీఁ – ద దశరథుమాట 9880
పనియేమి నీకు న – ప్పార్థివేంద్రునకు
ననఘ! నీ వొక్కఁడ – వతఁడు నొక్కండు
నిజమున్న శుక్లళో – ణిత మేళనమున
ప్రజ జనియించు దం – పతులు రాగముల
కామాతురత చేతఁ – గలయుచో ప్రజకు
తాము నిమిత్త మా – త్రనుఁ దండ్రులైరి
జీవకోటులు చేరు – చెంతకుఁ జేరె
నావసుధా నాథుఁ – డది గనలేక
నీవేల ''తండ్రి తం – డ్రి'' యటంచు లేని
భావఁ సంబంధ మీ – పగిదిఁ గల్పించి 9890
భ్రమసి యాయన యిట్లు – పలికి నాఁడనుచు
నమరునే పట్టి పాల – ర్ప నమ్మాట
యిహలోక సుఖపరు – లెవ్వారుఁ గాక
విహరింతు రత్యంత – విహిత ధర్మమున
అట్టివారల మతంబిది – నాదు మదికిఁ
బట్టియుండదు హేయ – పదముగుఁ గాని
యీలోక సౌఖ్యంబు – లేమరి పిదప
నాలోకమున నేమియు – నుభవించెదరు?

యిది ధర్మమని చెడి – యెందుకుఁ గాక
తుదిఁ జచ్చితాను వొం – దుదు సౌఖ్యమనెడి 9900
అవివేకులునుం గల – రామీఁద స్వర్గ
మవలనున్నది యని – యదియెవ్వఁ డెఱుఁగు ?
యెవ్వ రిందుకు సాక్షి – యేమగు వాఁడొ
యెవ్వఁ డెఱుంగు తా – నిటువోదు ననుచు
మేను విడకమున్నె – మే నెత్తు జీవి
తానట యమరప – దం బొందువాఁడు
చచ్చినవారికి – శ్రాద్ధ కర్మంబు
లిచ్చట తాఁజేయ – నెక్కడ నుండి
వారు వత్తురో తమ – వంటకంబులకు
సారులు నడపించు – బందు కట్లవియు 9910
పరలోక మనుట ని – బ్బడ్డి యూనేని
పరికింపు పుణ్యంబు – పాపంబు చేసి
దివికేఁగి మఱల నే – తెంతురో విడిచి
రవితనయుండు పోయి – రమ్మనఁ గలఁడొ
వొకఁడూరి కేఁగుచో – నున్నట్టి వాని
కొకరు విందమఁడింప – నూరికిఁ బోవు
వానియూఁకలి వోని – వఱువునఁ దెగిన
వానిపేరిడి వృథా – వ్యయము సేయుటలు
కర్మముల్ దెలిపెడు – గ్రంథముల్ వినఁగ
ధర్మంబు గాద బ – ద్ధము విచారింప 9920
ప్రత్యక్ష సౌఖ్యాను – భవము ధర్మముగ
సత్యవాదము సేయు – శాస్త్రముల్ వినుచు
అఖిల సుభావం – బైన సామ్రాజ్య

సుఖములం దేలు మే – ల్లోలియు నేల?
అదిగాక పరలోక – మని యొక్కటించి
యదినమ్మి యచటి సౌ – ఖ్యము లందవేఁడి
అందుకు సాధకం – బీ తండ్రిమాట
విందు నేనని రాజ్య – విభవముల్ వదలి
యిడుములం బడ నీకు – నేలన్న! రామ!
విడుపుము నాబుద్ధి – వినియిట్టి చింత 9930
భరత సంప్రార్థనా – ఫలమైన సకల
ధరణిభారము నీవు – దాల్చి సుఖింపు"
అనవిని కనుశేల – లందు కెంజాయ
జనియింప శ్రీరామ – చంద్రుఁ డిట్లనియె.

-: జాబాలిమతమును నిరాకరించి రాముఁడు నైదికమతమును స్థిరపరచుట :—

"జాబాలి! యిటువంటి – చదువులు చదివి
నీబుద్ధి యొరులకు – నేర్పఁ బూనితివి
హితము పథ్యముగాని – యీమాట లేల
యతు లందరును నవ్వ – నాడితి నిపుడు
ఆగమో క్తములైన – యట్టి కర్మములు
సాగనియ్యక దురా – చారుఁడై పాప 9940
భాజనుం డగు వాఁడు – పాయని నింద
నీ జనావళి చేత – నెప్పుడు నొందు
ఆచారమునఁ దోఁచు – నతని కులంబు
వాచాలతనుఁ దోఁచు – వాని మనీష
తనువు చూచినఁ – దోఁచు ధనికునిజాడ

కనిపించు నడకలఁ – గలుగు నెయ్యములు
కావున సకల ర – క్షణ రక్షితుండు
గోవిదుండు వివేక – కుశలుఁ డుత్తముఁడు
నీమాట వినఁనేర్చు – నే యధర్మంబు?
గామించి ధర్మంబు – గా పలికితివి 9950
చేసిన ప్రతినయుఁ – జెల్లింప లేక
వాసియంతయుఁ బోయి – వంశంబు చెరిచి
యిటువంటి నడకచే – నింద్రుని పురికి
నిటమీఁద నే జాడ – నేఁగెడు వాఁడ?
రాజెట్లు నడచె ధ – రాజనులట్ల
యోజించి నడచుట – యుక్తమై యుండ
జననాయకుండు సత్య – సంధుఁడౌ నేని
జనులెల్ల సత్యంబు – సడల కుండుదురు
సత్యవాదికిఁ గల్గు – సద్గతి యనుచు
నిత్యంబు చదువు ల – న్నియుఁ బల్కుచుండు 9960
బొంకెడు వారలం – బొడగని ప్రజలు
శంకింపుదురు క్రూర – సర్పంబు లనుచు
కావున సత్యంబె – కర్త రాజునకు
భూవరుండగు కర్త – పుడమికి నెల్ల
సత్యంబున వసించు – జలజాక్షు రాణి
సత్యంబె యిహపర – సౌఖ్య సాధనము
సత్యంబు గలిగినఁ – జాలునుఁ గాక
సత్యలోకా వాస – సౌఖ్యమే యరుదు
దానంబు హోమంబు – తపమును జపము
ధ్యానంబు నొండొక్క – సత్యమునందె నిలుచు 9970

హానియైనను వృద్ధి - యైనను నరక
మైనను సురలోక - మైన నొక్కఁడు
వంచించినను మనో - వాక్కాయ కర్మ
సంచిత క్రియలందు - సత్యంబె కాని
యితరంబు నేనొల్ల - నెవ్వండుఁ బొంకు
నతనిపుణ్యము భస్మ - హవ్యమై పోలియు
అటుగాన నిజమున - కై వూనినాఁడ
జటలు వల్కలముల - శైలవాసంబు
యేనె సూనృతవాది - నేని లక్ష్మీయును
భూనుత కీర్తియు - పుడమియుఁ బొందు 9980
పనిలేనిపాట మా - భరతుని మాట
కొనసాగనీ విచ్చ - కుఁడ వౌచు వచ్చి
యిట్టులాడిన - యంతనె నాకు వెట్టి
వట్టికానిమ్మని - పలుక నేరుతునె?
తండ్రిసత్యమె నిల్పఁ - దలంచిన యేను
తండ్రిమాటయె కాక - తమ్ముని మాట
వినఁనేర్తునే చారి - వేకంబులేల?
మునివయ్యఁ బలుక రా - ముని యెడాటమున
యోఁగొంచ పరతునే - యీకైక వరము?
కాఁగల యర్థముల్ - కాకేల మానను 9990
పితృ దేవతావళి - ప్రీతి గావించి
హితమని మునివృత్తి - నిచట నుండుదును
యీకర్మ భూమిలో - నిద్ధ కర్మములు
చేకొని నియతిచేఁ - జేసియె కాదె
యీగాలి యీవహ్ని - యీవరుణుండు

నీగతి సకల లో - కేశ్వరులైరి
యాగంబు లొనరించి - యతఁ డింద్రుఁడయ్యె
యోగంబులను మాను - లున్నారు దివిని
కర్మకాండము నీవు - గాదని విహిత
ధర్మముల్ పోనాడి - తపసి వెళ్లితి?" 10000
అనిపల్క నా స్తికుం - డైన జాబాలి
గని రఘువీరుఁడు - క్రమ్మరఁ బలికె.
"సత్యంబు ధర్మంబు - శమమును దమము
భృత్య రక్షణము - మహీ పాలనంబు
మొదలైన సత్కర్మ - ములు సునాశీర
సదనంబునకు మెట్ల - చందంబు లండ్రు
అరయుదు బోరుఁగా - నా స్తికుండైన
దురితమానసుని బౌ - ద్ధునికైనగాఁగ
భూదేవతలు నీవు - పొడమకమున్ను
వేదోక్తకర్మముల్ - విడవ రెవ్వరును 10010
త్రిభువన దేశ - దేశికకుండైన
శుభమూర్తి మా వసి - ష్ఠుఁడు నీదుమాట
వినియోర్చెఁగాపున - విడనాడరాదు
నినునీదుమాట ల - న్నియు నిన్నె పోలు
వురకయుండుటన్న - నుండక మజీయు
పరమవివేకి జా - బాలియిట్లనియె.
"శ్రీరామ! యేనునా - స్తికుఁడనుఁకాను
పోరానిపని గానఁ బో - సఁగఁ బల్కితిని
ఆస్తికత్వంబు నా - యందుసెల్ల పుడు
శస్తహానది వసి - ష్ఠమునీంద్రుఁడెఱుఁగు 10020

పూనియేనన్యాయ - ములు వచియింప
కానిమార్గములని - ఖండింతు వీవు
అందుచే నీమాట - లందరు నమ్మి
యుందురు ధర్మంబె - యూఁతగా నెపుడు
శాంతమూ ర్తివి దయా - జలరాశివగుట
నింతటి యపరాధమే - జేయునపుడు
కోపగింపక తాళు - కొని యుంటిగాన
నేపుణ్యనిధి నీకు - నున్నారె సములు?"
అన నమ్మునీంద్రుని - యభిమతం బెఱిఁగి
మునివసిష్ఠుండు రా - మునిఁ జూచి పలికె 10030

—: వసిష్ఠుఁడు రాముని కోపమునుదీర్చి హితముపదేశించి రాజ్యముఁ గొనుమని చెప్పుట :—

"అయ్య! జాబాలి మ - హాధర్మ నిరతుఁ
డియ్యడవురికి ని - న్నెలయించు కొఱకు
భరత హితంబుగాఁ - బలికిన మాట
లెఱుఁగ కాడెనటంచు - నెంచెదు సుమ్ము
యీవు సామాన్యుఁ - డవే వంశ మెల్ల
పావనంబుగఁ జేయఁ - బ్రభవించి తీవు
యెటులన్న వంశ - వృత్తాంత మెల్ల
పటుబుద్ధిఁ దెలియు మే - ర్పరతు నెట్లనిన
"అనఘ! మహాప్రళ - యంబు నన్నీట
మునిఁగి విశ్వము సర్వ - ము నణఁగియుండు 10040
అనఁ బవళించు - నబ్జాక్షునాభి
నానంద కరమైన - యబ్జంబు మొలిచె
కమలంబులోఁ బుట్టి - కమలసంభవుండు

కమలాక్షుఁ డపుడు నూ - కరమూర్తితోడ
జలమున మునుఁగు ర - సాతలం బెత్తి
బలుగోర కొననీటఁ - బటిపుగాఁ బటిచె
ఆధాత సృష్టించె - నపుడు విశ్వంబు
వేధకుఁ గలిగెన - వ్వేళ మరీచి
ఆ మరీచికిని కా - శ్యపుఁడు జనించె
నా మహామహునికి - నర్కుండు బుట్టె 10050
భానునకు మను - ప్రభుఁడు జన్మించె
భూనుతుం డిక్ష్వాకు - పుట్టె నాయనకు
నా సత్యనిధి యయో - ధ్యా పట్టణంబు
చేసి కూటస్థుఁడై - ప్రీతి యెల్లఁబ్రోచె
శ్రీరాము నినుఁ బెండ్లి - సేయు నవ్వేళ
మీరాజ జనకుండు - మిగిలినవారు
వినుచుండ మీవంశ - వృత్తాంత మెల్ల
వినిపింపఁగా నీవు - విన్నావె కాదె
ఆ దశరథునకు - నగ్ర నందనుఁడ
వాదిమరాజ న - య ప్రతాపుఁడవు 10060
నీ యయోధ్యకు వచ్చి - నిఖలరాజ్యంబు
శ్రీవెలయంగ ర - క్షింప ధర్మంబు

—: వసిష్ఠుఁడు గురుమతమును విడనాడరాదని రామునకుఁ జెప్పుట :—

తగవు వల్కెద తల్లి - దండ్రులు గురుఁడు
జగతిపై నొకరూపె - జనుల కందటికి

తనదు పుట్టువునకు - తలిదండ్రు లిద్ద
ఱునఁ గారణంబులై - రూఢి మీఱుదురు
జ్ఞానోపదేశమా - చార్యుండు నేయు
గాన యాయన నీవె ! - కర్త యందులకుఁ
గావున తండ్రినిఁ - గడవ నాచార్యుఁ
డేవిధంబునఁ జూడ - నెచ్చెనవాఁడు 10070
నీకు మీతండ్రికి - నీ పితామహుల
కాకడివారికి - నర్క వంశ్యులకు
కులగురుండనుగాన - కోరినమాట
చులకఁజేయక చెవిఁ - జొనుపు మీవేళ
అందు నిన్నెట్టివి - యఘములు వచ్చి
పొందవు మా మీఁదఁ - బూన్పు మాభరము
పూఁటకాఁపుల మేము - పుణ్యంబు లెల్ల
నాటిదుర్దోషముల్ - నరకినై చుటకు
మాయందు విశ్వాస - మతిమున్న వారి
కా యపవర్గంబు - హస్తగతంబు 10080
నేయరానివి యెల్లఁ - జేసి మామాట
నేయువారికి లేవఁ - జేయ లోకములు
చెప్పినయట్లనే - నేయ కర్మములు
దప్పను విధి నిపే - ధము లేల నీకు?
తల్లిచెప్పినఁ జేసి - తండ్రివాక్యములు
పొల్లువుచ్చిన నఘం - బులు దానరావు
కౌసల్య మాటచే - గడవుము తండ్రి
చేసిన కట్టడ - చెప్పితి నదియు

ప్రార్థింపుచున్న యీ - భరతుని మనవి
సార్థంబు సేయు దో - షంబు లేదందు
నీ సత్యమునకు హా - ని యొకింతరాదు
మోసంబువచ్చు ము - మ్మ్రుఁ దృణీకరింప
రాదను నీమాట - గాదు మాకన్న
వేదశాస్త్రములఁ గో - విదుఁడవ నీవు
తలఁచుకొమ్మ" నుమాట - దశరథసుతుఁడు
తలపోసి గురునితోఁ - దా నిట్టులనియె.

—: రాముఁడు గురునిమాటకంటె దండ్రిమాటయే శ్రేష్ఠమని చెప్పుట :—

"అయ్య ! యెందునఁ దీరు - నయ్య ఋణంబు
మియ్యానతులకు నే - మియు నాడరాదు
తనయుల మదిఁగోరి - తపములు చేసి
కని బాల్యదశలందుఁ - గాచి రక్షించి
యింతేసి వారిఁగా - నీ డేర్చుతండ్రి
యంతటివాని వా - క్యము సేయు టరుదె
యిపుడు మీ రానతి - యిచ్చినచెల్ల
నుపమింపు సద్ధర్మ - యుక్తంబు లైన
జనకుని యాజ్ఞకొం - చక దాఁటుబుద్ధి
జనియింప దేమి దో - షంబొ నామదిని"
అనుమాట విని మది - నాస చాలించి
తనమదిలోని కొం - దల మెల్లదీరి
మంతనంబున తా సు - మంత్రునిం బిలిచి
ఘంటంబు చెల్లింప - భరతుఁ డిట్లనియె.

"తడవుసేయక పోయి - దర్భలు దెచ్చి
పుడమినిచ్చటఁ బఱ - పుగ నేర్పరింపు
నందుపై శ్రీరాము - నవ్వుల వాని
చందాన నాకుఁ బ్ర - సన్నుఁడౌటకును
ప్రాయోపవేశన - పరుఁడనై యనువు
లా యనఘున కిత్తు - ననుచు మీఁదెత్తి
యేమియు భుజియింప - కిలఁబడి యున్న
రామునిచిత్త మె - ఱుంగ నయ్యెడును"
అనిచెవిలోఁ బల్క - నాసుమంత్రుండు
జనకజానాయకు - సముఖంబు నందు 10120
పఱచిన దర్భలు - భావించి తెలిసి
భరతునితో రఘు - ప్రవరుఁ డిట్లనియె.
"నీకేమి దోషంబు - నేజేయనట్టి
లోకాపవాదంబు - లోన ముంచెదవు?
అప్పులవాఁడవే - యడ్డపాటేల?
యిప్పుడేఁటికి మాని - తీవు భోజనము?
ప్రాయోపవేశంబు - బ్రాహ్మణు లెందు
జేయుదు రొప్పు నే - క్షితిపాలకులకు?
తగునె? సుమంత్ర! ప్ర - ధానివై యుండి
తెగఁబుద్ధి నేర్పి యీ - తెంపు సేయింప? 10130
మానేర్పు నేరముల్ - మటిచక్కఁజేసి
పూని సింహాసనం - బున కొక్క కొడవ
రాకుండ నడప భా - రము నీదెగాదె
మాకేమి ధర్మంబు - మధ్దిఁజూచుకొనుము

అయ్యా:! వసిష్ఠ మహా! - మానిచంద్ర!
మియ్యాజ్ఞ యెవ్వరు - మీరనోపుదురు?
యినవంశ మెల్ల మీ - రిడినట్టి చెట్టు
నినునందు నొక్కహా - ని జనించెనేని
యెల్లధర్మంబులు - నెఱుంగుదు వీవు
ప్రల్లదం బిపుడు జా - బాలి వల్కినను 10140
విని సమ్మతించి యా - వెంబడి గాఁగ
ననుఁగొంచ పఱచి యా - నతి యొసంగితిరి
రావోయి! భరత! ధ - ర్మంబు వోవిడిచి
యీ విధంబున నన్ను - నింత గైకొనక
పతితునిఁ జేయంగ - ప్రతిన చేసితివి
హితుఁడని నిన్ననే - నెంచి యుండితిని
యిది బుద్ధిగాదు నీ - విందఱిఁగూడి
కదలిపట్టణ మెల్లఁ - గైసేయఁ బనిచి
చేరి సామ్రాజ్యంబు - సేయుము తగదు
మారాడి నీవు నా - మనసు నొప్పింప" 10150
అనవిని వెలవెల - నై భరతుండు
తనచెంత దొరల నం - దఱఁ జూచిపలికె.
"పగవానిఁ దెచ్చిరొ - ప్పున చేసినట్లు
తగుఁదగదని మదిఁ - దలఁచి మీరెల్ల
ననవలసిన మాట - యనక యుపేక్ష
గనుచుండ మర్యాద - గాదు మీకనిన
అందఱు నేకవా - క్యమున నోరాజ
నందన! జలధిలో - నావలాడంగ
తడికె చాటు లడేల? - తమచేత నేమి
గడతేరు నతని నం - కల్పంబె గాక 10160

మాచేతఁ దీయెడు - మాత్రమే మీరు
చూచియు మమ్ము ని - ష్ఠురము లాడుదురె ? ”
అనువేళ భరతుని - యాననాబ్జమునఁ
దనచూపు లునిచి సీ - తాకాంతుఁడనియె.
“ అనఘాత్మ ! యీ పౌరు - లాడిన మాట
వినియైన మదిని వి - వేకించు కొనుము
కాని కార్యము సేయఁ - గడఁగిన యట్టి
నీనేరమునకైన - నిష్కృతి వినుము
విడువు మీప్రాయోప - వేశంబు లేచి
తడయక పోయి మం - చాకినిఁ గ్రుంకి 10170
ననువచ్చియంటుము ” - నావుఁడు భరతుఁ
డనుమానములు మాని - యుల్లనజేసి
“ యేదోషము నెఱుంగ - నేమియు నేను
లేదు నాయెడ నొక్క - లేశంబుఁ గీడు
యింకనేమియు నేల? - యీ రామవిభుని
లెంకనై రాజ్యమే - లినఁ గొల్చియుందు
కానల నున్న ని - క్కడ నుందు నింతె
కానియేమియుఁ బ - లుఁగగా నేలనాకు ? ”
అని యురకున్నచో - నందఱిఁజూచి
మనుకులాభరణంబు - మఱియు నిట్లనియె. 10180

—: భరతునకు సమాధానముచెప్పి రాముఁడయోధ్యకుఁ
బంపుట :—

“ భరతుఁ డెప్పుడు ధర్మ - పథుఁడు వివేకి
పరమకల్యాణాన - పాయసద్గుణుఁడు

తప్పింపనేర్చునే? - తండ్రియే మాట
చెప్పిన నదిపూని - చెల్లించుఁగాక
ననుఁ గాన లందును - నగరంబు లోన
తనునుండ నియమించె - దశరథనృపతి
అది విపరీత మె - ట్లగు? మీరు మాకు
తగవు దేలుపుఁ డగ్ని - తండ్రుల మేము"
అనువేళ నమరవి -ద్యాధరయుక్త
మునిమహర్షులు తమ - మూర్తు లెవ్వరికి 10190
కానరాకుండ న - క్కడఁ బొంచియుండి
దానిచే పంక్తికం - ధర వధమరసి
యపుడు ప్రసన్నులై - నట్టివారలును
కపటంబు మాపి రా - ఘవున కిట్లనిరి.
"భరతకుమార! భూ - పతి మాటసీవు
పరమ ధర్మంబని - భావింతు వేని
ధరణీశుమాటగా - దా రఘూద్వహుఁడు
పరికింపు మీ రామ - భద్రుని మాట
అట్టి చందంబుగా - నాత్మలో ననుపు
మిట్టిచలంబు నీ - కేల? పాలింపు 10200
నుతశౌర్యుండవు కులీ - నుఁడవు ప్రాజ్ఞుఁడవు
చతురుండవు వివేక - శాలివి గాన
మా యభీష్టము విను - మాయన్న రాముఁ
డీ యడవులనున్న - హితమది మాకు
యితఁడు భూవరు ఋణం - బీడేర్చుకొనిన
నతిశయ సంతోష - మగుమాకు నెల్ల"

ననుచు నంతర్హితు - లైనదేవతల
వినయోక్తు లాలించి - వేడ్క-లందేలి
యున్నట్టి యొడఁ దన - యొడలెల్ల వడఁక
విన్నఁబాటున మాట - వెడలక యుండి 10210
తెఱఁగుగానక దిట - దెచ్చుక మతియు
భరతుండు జానకీ - పతికి నిట్లనియె.
"ధర్మజ్ఞ! మనవంశ - ధర్మంబు రాజ
ధర్మంబు నెంచి యీ - తల్లుల మనవి
నావిన్నపము విని - నాకునై సకల
భూవలయము నీవు - ప్రోతువు రమ్ము
యిలయేల నేర మ - హీజనులెల్ల
హాలికుల్ మేఘుంబు - నాశించునటుల
నినఁ గోరియున్నారు - నృపునిఁగా మమ్ము
మనుప నీవే కాని - మరి లేరు దిక్కు- 10220
కరుణింపు" మనుచు లో - కశరణ్యుఁడైన
ధరణిజా రమణు పా - దములపై వ్రాలి
లేవకయున్న నా - ళీకపత్రాక్షు
పావనచరితుని - భరతునిఁజూచి
యెత్తికొఁగిటఁ జేర్చి - యెలవంకతోడ
హత్తించి కరుణచే - నాసీనుఁజేసి
"నిజముగా నీబుద్ధి - నీ కెట్లుగలిగె?
ప్రజల నాలోచించి - పాలింపు ధరణి
అడియాస నీకేల? - యాడినమాట
పుడమి గ్రుంగిన వార్థి - పొరలివచ్చినను 10230

కమలారి బింబము – కళలు మాసినను
హిమవన్నగంబు మం – చెడిలి పోయినను
తప్పదునే మాట – దప్పిన నీకు
దప్పినవాఁడ నెం – తయు విచారింపు
కైకేయి నీమీఁది – కరుణచే నైన
ప్రాకట రాజ్యలో – భము చేతనైన
యిల పుచ్చుకొని నీకు – నిచ్చెనేమిటికిఁ?
గలఁగెదు దీననొ – క్క కొఅంత లేదు
మాయన్న! వీటికి – మరలి పొమ్మనిన
యాయన్నయెదుర మా – టాడంగలేక 10240
భరతుండు రత్నంపు – పావాలుదెచ్చి
ధరణీ భరం బివి – దాలుప నోపు
మోపుము మీపాద – ములు వీటి మీఁద
నీ పాదుకలు రాజ్య – మేలు చుండెడును
బంటనై సేతుఁ ద – త్పరిచర్య నెల్ల
వెంటను మీరలు – విచ్చేయు దనుక''
అనవిని లోకత్ర – యమునకు సౌఖ్య
జనకంబులగు తన – చరణపద్మములు
పాదుకలను మోప – భరతుఁ డుప్పొంగి
యాదరంబున మౌళి – యందుఁ గీలించి 10250
శ్రీరామ పదము లీ – క్షించి సేవించి
''ఓరామ! యిదె యోఁగు – చున్నాఁడఁ దరికి
పదునాలు గేఁడులు – పాదుకా రాజ్య
పదవిచూచుచు మీకుఁ – బలె సేవసేతు

వోయి నందిగ్రాము - మున వసియించి
యా యతి వేషంబు - లిట్లనేయుండ
ఆమేర కందమూ - లాశిని గడువు
నీమది మఱచిన - నిమిషంబు నోర్వ
పదియునేనవ యోఁడు - ప్రాపింప నాఁటి
మొదటి దినంబులో - మొదటి యామమున 10260
ననల ప్రవేశమై - నాచరింపుదును
విను డిందఱును సాక్షి - వీరు వారనక''
అన నట్లయగుఁ గాక - యని రాఘవుండు
కనికరంబున గ్రుచ్చి - కౌగిటం జేర్చి
భరత శత్రుఘ్నుల - పరికించి వారి
శిరములు మూర్కొని - శ్రీరాముఁ డనియె.
''కై కేయి నిపుడాదిఁ - గాఁ గానిమాట
వాఁకొనవలదు కా - వలసిన నన్ను
కౌసల్యతో సరి - గాఁ జెప్పినట్లు
చేసియాత్మకు నింపు - సేయుఁ డిద్దఱును 10270
యేతరి మఱువకుఁ - డీ సీతతోడు
నాతోడు దశరథ - నరపతి తోడు''
అనిపల్కి కన్నుల - నానంద వారి
చినుకఁ బొమ్మనుటయు - శ్రీరామచంద్రు

—: భరతుం డయోధ్యకుఁ జేరుట :—

వలగొని మ్రొక్కి పా - వలు పదిలముగ
తలమీఁద ధరియించి - తమ్మునిఁ గూడి

మఱలి శత్రుంజయ - మదదంతి వరము
శిరముపై పాదుకల్ - చేర్చి యావెంట
నిరువురుఁ గొలిచిరా - హితులు మంత్రులును
గురుఁడు రాజులు సైని - కులు వేహవేర 1028
ననిపించుకొని పోవ - నపుడు కౌసల్య
మునుగాఁగ దశరథు - ముదిత లందఱును
రోదనంబులు సేయ - క్రమొక్కి పొండనుచు
నేదెస నిలువక - యేమియు ననక
సీతాసహాయుఁడై - చెంత సౌమిత్రి
యేతేరఁ దమరున్న - యింటి లోపలికి
తిరిగిచూడక పోవఁ - దెఱవ లందఱును
మఱలి యూభరతాను - మతిఁ దెచ్చినట్టి
చతురంత యానముల్ - సరవితో నెక్కి-
చతురంగ బలములు - చనుదేరఁ గదలి 1029
రథములపై దశ - రథ కుమారకులు
రథనేమి హాయగజా - రావముల్ మీర
చిత్రకూటము ప్రద - క్షిణముగా వచ్చి
చైత్రరథంబు మె - చ్చ నియాశ్రమములు
చూచుచు వచ్చియ - చ్చో భరద్వాజ
వాచంయమీంద్రుని - వాసంబు చేర
నెదురుగా నమ్మాని - యేతేర నతని
పదములు కెరగిన - భరతునిం జూచి
ఆశీర్వదించి మ - హాతపోధనుఁడు
దాశరథికిం బ్రమో - దమున నిట్లనియె. 1080

"అన్న నాచే మీర - లను మతులగుచు
నిన్ననేగిన వాడు - నేడె వచ్చితిరి
సమకూడెనే నీకు - సంకల్ప సిద్ధి
రమణీయమూర్తి లా - రామ లక్ష్మణులు
యెచ్చట నున్నవా - రెఱిఁగింపుమనుచు
నిచ్చ నెతింగియు - నెఱుఁగని యటుల
పలికిన మానితో - భరతుండు మఱల
కలతెరంగెల్ల ని - క్కముగ నిట్లనియె.
"అయ్య! మారామునిం - బ్రార్థించి మఱల
నయ్యయోధ్యకుఁ బిల్వ - నాత్మఁ గైకొనక 10810
ఆచార్య ననుమతి - ప్రాఙ్ముఖుం డగుచు
లేచి పాదములఁ గీ - లించి పాదుకలు
మహిఁయేల నియమించి - మన్నించి నన్ను
బహుమాన మొనరించి - పనిచితా రాక
పదునాలుగేండ్లు భూ - పతి మాటచేసి
తుదివత్తు మనుచు నా - తో నానతిచ్చె"
మఱలివచ్చితి నన్న - మాని వరుండు
భరతుని కామోద - భరితుఁడై పలికె.
"అనఘాత్మ! నీవు జ్యే - ష్ఠామ వర్తనము
మనసున నునిచి యీ - మర్యాద వడచి 10820
పల్లంబులను వారి - వాయని యటుల
యెల్ల సద్గుణముల - కిరవయి నావు
కావున నినువంటి - ఘనుఁడు శ్రీరామ
దేవు పాదుక లిట్లు - దెచ్చుట యరుదె!

యీమాటవినిన నా - హృదయ సంతోష
మేమని వాకొందు - నింతంత గాదు
అడిగెడి దేమి నీ - యంత సత్పుత్రు
బడయు భూపాలుఁ డె - ప్పటికి నున్నాఁడు
పోయి రమ్మన రాజ - పుత్రుఁ డమ్మునికి
జేయెత్తి మ్రొక్కి తా - సేనలు గొలువ 10330
యమునయు గంగయు - నట మీరియెదుర
రమణీయ శృంగిబే - ర పురంబు దాఁటి
తనదు తండ్రినన్నఁ - దమ్ములు లేక
తనకన్నులకు నయో - ధ్యా పట్టణంబు
రహి లేనితెఱఁగు సా - రథి మోముజూచి
బహుళ ఖేదంబుతో - భరతుండు పలికె

—: భరతుఁ డయోధ్యనుజూచి శోకించుట :—

"సూత ! యీపురి దేరి - చూడు మెల్లెడల
గీతవాద్యాది సం - కీర్ణతల్ మాని
మొగదల మార్జాల - ములును ఘూకములు
జగడింపఁ దిమిర మె - చ్చట నిండికొనఁగ 10340
పాములాడఁగఁ గృష్ణ - పక్షంబు నాఁటి
యామినితోడి జో - డై చెలంగెడును
అలరాహు ముఖములో - హరిణాంకుఁ గూడి
నిలుకడ చెడురోహి - ణీ దేవిఁబోలి
పలుచని సీటిలో - పలఁ దపియించు
జలజంతుపుల తోడి - ఝరియునుం బోలె

హవ్యంబు చేఁదేజ - మణఁగిన సవన
హవ్యవాహనునిఁ బా - యని కీలవోలి
కదనంబులో హరుల్ - కడులనుం బాలియ
చెదరి బీడరియున్న - సేనలం బోలె
మొరయుచు జలధిలో - మొలచి నీరంబు
విరియఁ బొంగణఁగిన - వీచియుం బోలె
మహనీయయాగ స - మాప్తి యాజకుల
విహరణం బుడిగిన - వేదిక పోలె
మందలేఁగల భాసి - మరి మేపులుడిగి
బందఁజిక్కిన ధేను - పంక్తియ బోలి
యెందు నాయకమణి - నెనయక చూడ
నందంబులేని ము - క్తావళిం బోలి
వరపుణ్య ఫలమెల్ల - వమ్మయి పోవ
ధరణిపైయిఁ బడియున్న - తారక వోలె
చూడఁ గార్చిచ్చులు - నుడిగొన్న సెగల
వాడిన నవపుష్ప - వల్లియుం బోలె
జలదమాలికలు న - క్షత్రముల్ గప్ప
లలిమాయు నాకాశ - లక్ష్మియుం బోలె
పగిలిన భాండసం - పద చేత మత్తు
లగువారు లేనిపా - నావనిఁ బోలె
కడవ పెంచులును మొ - గ్గరములుం గలిగి
పడిపోవు నడిత్రోవ - ప్రపయునుం బోలె
దొమ్మికయ్యముల రా - తుకుఁగాక నొవ్వి
సొమ్మసిల్లిన యా కి - శోరియుం బోలె

సవరణ లేమియుం - జాలక ధన్యఁడవు పురుషునిగాత్ర - యష్టియుం బోలె
జలదాగమంబున - జలధర శ్రేణి యలమిన మాయు నూ - ర్ధ్వప్రభ వోలె
ఎలమి యేమియులేక - యీపట్టణంబు తలమాసి యున్న చం - దంబు చూచితివె?
మంగళా లంకార - మహిమముల్ లేక సంగీత సాహిత్య - సౌష్ఠవం బెడలి
చతురంగ బలముల - సంకులం బెడలె క్షితిపాల సుతులుకై - చేసిరా రిపుడు 10380
తొలఁగెను సాంబ్రాణి - ధూప వాసనలు వెలయవు పురిలోన - విభవంబు లెచట
ధరణిజ రీతి సీ - తాకాంతు వెనక పురలక్ష్మియునుఁ గూడి - పోయెఁగానోపు
యిదిపుర్దినముఁ బోలి - యిప్పుడు నోఁచె బదునాలుగేఁడులుం - బాసిన వెనక
మండ్రువేసవిఁ నోఁచు - మబ్బుచందమున దండ్రియై రాముఁడే - తరివచ్చు నొక్కో"
అని పలుకుచును పం - చానన హీన ఘనకందరముఁ బోలు - కాకుస్థ విభుని 10390
నర శూన్యమైనట్టి - నగరిలోఁ జొచ్చి తరుణులు తోడుగా - తల్లుల నెల్ల
నచట నుండంగఁజేసి - యాచార్యఁ జూచి ప్రచరించి యొకమాట - భరతుండు పలికెఁ,

—: భరతుఁడు నందిగ్రామమున రామపాదుకల బురస్కరించుకొని రాజ్యమును పాలింపఁబూనుట :—

"ఇదా యయోధ్యాపురం – బిఁక నేల నాకు?
వోయి నందిగ్రామ – మున వసించెదను
రాముఁ బాసిన విచా – రముఁ గాక యున్న
నేమిటం దీరు నిం – కేమియు నొల్ల
రామచంద్రుఁడు నాకు – రాజగుగాన
నామహాత్ముని రాక – నాత్మ నుంచెదను 10400
మీమనంబుల నిది – మేలని యెంచి
నేమింపుఁడ "నిన మం – త్రివరేణ్యు లనిరి.
"అన్నదమ్ముల మీ – ర లన్నియు నీకె
వన్నెగా కితఁ డె – వ్వరు సాటిసేఁకు?
నీచిత్త మెట్లుండె – నీవట్ల చేసి
యీచంద్రతారార్క – మగుకీర్తి గనుము.
సీతా విభుండని – చిత్త మెఱుంగు
నాతని హృదయ మీ – వరసి వచ్చితివి
సరిపోయినట్లు వి – చారించి కొనుము
భరత రాజకుమార! – పలు మాట లేల?" 10410
అన సారథిని రథం – బరిది వేగమువ
గొని తెమ్మనుఁడు మిన్ను – గోరాడు చున్న
తళు తళుక్కున కోవి – దారధ్వజంబు
గల రథంబతఁడు చెం – గటఁ దెచ్చినిలుప
నందరతల్లుల – యనుమతి చేత

నందుతమ్మునిఁ గూడి – యుచలుఁడై యెక్కి
వచ్చిన వారలె – వ్వారు నిండ్లు చొరక
యెచ్చటి కేగిన – నేగుద మనుచు
రామునిఁ బాయువా – రల మిఁకమీఁద
నేమరనేర్తమె యీ – విభు నన్నుచు 10420
వీడెల్ల రఘుపతి – విడిచిన నాఁడు
పాడుగా దిప్పుడు – పాడయ్యె ననుచు
యిల్లని యాండ్రని – యిచ్చట నేల?
యెల్లరు వెంటరం – డిఁకఁ జాలు "ననుచు
గురుపురోహిత మంత్రి – కోవిదామాత్య
పరులుమున్నుఁగ బౌర – వర్గంబు గొలువ
రామచంద్రుని నవ – రత్న పాదుకలు
తామశ్రాళినిడి యర – దము గదిలించి
పోయి నంది గ్రామ – పురిచేరి భరతుఁ
డాయెడ గురుఁడు ము – న్నగు వారిఁబలికెఁ. 10430
"యీయవనీ చక్ర – మెల్ల రామునిది
ఆయన నాచేత – నది డాఁచనుంచె
కర్తయిందుకు పాదు – కా యుగళంబు
కర్తవ్య మిదినాకుఁ – గాచి కొల్చుటకుఁ
గాక యే నెవ్వఁడఁ – గడమకు ననుచు
నాకెలంకుల సుమం – త్రాదుల కనియె.
" పాదుకలను రాజ్య – భార మంతయును
పాదు కొన్నదిగాన – భర్మ పీఠంబు

నుభయ చామరములు – నుచితాతపత్ర
మభిముఖులై మ్రొక్కి – యర్పింపుఁ డివుడు 10440
శ్రీరామవిభుఁడు వ – చ్చిననాఁడు భ క్తి
చేరి యీపాదుకల్ – శ్రీ పాదములను
తొడిగించి చూచు సం – తోషముల్ గాంచి
పుడమి యర్పింత మా – పుణ్యశీలునకు
నాఁడుగదా నామ – నంబులో నున్న
వ్రీడయు పాపంబు – వీడి సుఖంతు
రామాభిషేక సం – భ్రమమునేఁ జూచి
యీ మూఁడు లోకంబు – లేలి నట్లుండు ''
అనుచు పాదుకలు సిం – హాసనాగ్రమున
నునిచి వసిష్ఠు ని – యోగంబుచేత 10450
నభిషేక మొనరించి – యీ పాదుకలకు
నభిముఖుండై మ్రొక్కి – యట కొల్వుచేసి
జడలతో వల్క – ల శాలులతోడ
పుడమియెంతయుఁ దన – భుజశక్తిఁ బ్రోచి
దినమును పొరుప – త్తెములు పాదుకలు
గని విన్నపముచేసి – కాన్క లే మయిన
నెవ్వారు దెచ్చిన – నెచ్చరింపుచును
దప్పులం గనిపించు – దారి యేర్పఱచి
మనవుల వారల – మనవు లాలించి
చనిపాదుకల తోడ – చాలంగ దడవు 10460
యేకతంబున నుండి – యెవ్వారి కెట్లు
వాకొనవలయు స – ర్వమునట్లు దీన

రాముఁడులేని కొ - ఱంత రావిక
సీమ యంతయు సుర - క్షితము గానేలి
తమ్ముండుఁ దాను నా - దశరథ తనయుఁ
డమ్మేర సంతోషి - తాత్ముఁడై యుండె.

—: శ్రీరాముఁడు చిత్రకూటమునువిడిచి వేఱొక
యాశ్రమమున కరుగుట :—

చిత్ర కూటంబున - శ్రీరామ విభుఁడు
మిత్రసన్నిభుఁడు సౌ - మిత్రి సేవింప
శీతల వనతరు - సీమల యందు
శీతాంశు ముఖబింబ - సీతతోఁ గూడి 10470
వసియింప నచటి పా - వన మునిశ్రేణి
పొసఁగదిచ్చట తపం - బులు జపంబులును
వేఱె యెచ్చటనైన - విపిన భూములకుఁ
జేరుదమని చింత - చేసి యందఱును
పయనంబులగు జాడ - భావించి మిగుల
ప్రియముతో నొకమూనిఁ - బోర్కొని పిలిచి
"యేల! యీ మునిగణం - బెల్ల నుల్లముల
చాలంగ కలఁగి వి - చారముల్ సేయ
మామువ్వురందు మీ - మనసులు నొవ్వ
నేమైనఁ జేసితి - మేని వాకొనుఁడు" 10480
అనిన నమ్మునివృద్ధుఁ - డా రాముమాట
విని తమ తెఱఁగెల్ల - వినుమంచుఁ బలికె.
"సీత సుశీల వి - శేషించి మాని

జాతంబునందు వా - త్సల్యంబు వెనుచు
మీయెడగొఱత లే - మియు నేలకల్గు!
నీయెడల ప్రయాణ - హేతువు వినుము
మీర లీశైలంబు - మీఁద వసించు
కారణంబునఁ జేసి - ఖరుఁడను వాఁడు
రావణానుజుఁడైన - రాక్షసుం డొక్కఁ
డీ వనంబునఁగల - ఋషుల నందటిని 10490
వెతఁబెట్టుచును యాగ - వేదులు ద్రవ్వి
ప్రతిదివసంబు యూ - పంబులు విఱిచి
స్రుక్కులు పొడిసేసి - స్రువములు గాల్చి
మొక్కళంబున పాత్ర - ముల్ పాఱవై చి
అగ్నులు చల్లార్చి - యాగ వాటికలు
భగ్నంబులుగఁ జేసి - పశువుల మెసవి
శ్రీరామ! యేమని - చెప్పుదు ఖరుని
జేరిన దైత్యుల - చే దుండగములు
నందుచే నిటనిల్వ - యజ్ఞ గాకున్న
నెండైన గదల వీ - రెంచిన వారు 10500
యిఁకనున్న బ్రతుకుల - కేవచ్చు కొదవ
యిఁకనేల యడియాస - లీ యాశ్రమమున"
అని ప్రాణముల మీఁది - యాసచే నిచటి
మునులిందుకు సమీప - మున మునుపున్న
యడవి యున్నదిగాన - నరిగెద రట్టి
యెడకు మీకును మోస - మిచ్చోట నున్న
ఖరుఁడు జగద్రోహి - కాంతతో వచ్చి

యెఱఁగక యున్నాఁడ - విచటి ఖేదములు
పలసిననీవు మా - వలన వెంబడిని
తొలఁగిరమ్మిదె కత్తి - తో సాము నీకు" 10510
అనిన యేమియును మా - ఱాడక యురక
వినుచున్న తనువారి - వెనక నమ్మాని
కదలి పోయినవెంట - గహన మార్గమున
పదియడుగులు రాఁగ - పరమ సంయములు
దీవించి పనుప ధా - త్రీ సుతాజాని
యావేళవారిఁ బా - యక లేక మఱలి
తన పర్ణశాలకు - తమ్మునిం గూడి
వనిత వెంగటికిఁ తా - వచ్చి యచ్చటను

—: రాముఁ డత్రిముని యాశ్రమము జేరుట :—

"కంటివె లక్ష్మణ! - గహన మార్గమున
నొంటి వీరలు వచ్చి - యున్నారటంచు 10520
మనశక్తి నమ్మక - మాను లందఱును
దనుజులచేతి బా - ధకు నోర్వలేక
తొలఁగి పోయిరి దైత్య - దూషితంబైన
నెలవేల మనకు మా - ని గణంబులున్న
చోటు వేరొకయెడఁ - జూచి వసింత
మీకెంకి మనవార - లిందఱు వచ్చి
రొచ్చుచేసిరి గాన - రుచియించి యుండ
దిచ్చోటు పయనమై - యేతెండు మీరు"

అనుచు లక్ష్మణ సీత - లనుసరింపంగ
మనువంశమణి అత్రి - మూని వసించు 10503
ఆశ్రమంబునకు మ - ధ్యాహ్నంబు నందు
నశ్రములై చేరు - నా తపోధనుఁడు
తనకు మొక్కిన రాజ - తనయులం జూచి
మనుఁడని దీవించి - మహిపుత్రిఁ గాంచి
అమూని తనభార్య - ననసూయఁ జూచి
యీ మానవతి సీత - నీవు లాలించి
ఉపచరింపు మటంచు - నొగి నప్పగించి
యపుడు రాముని జూచి - యతఁ డిట్టులనియె
"సుజనసన్నుత! యన - సూయ ప్రభావ
మజహరాదులకు ని - ట్లని పల్క రాదు 10540
వినుమెట్టులనిన ని - వ్వెలఁది పూర్వమున
వినని కానని యనా - వృ ష్టి దోషమున
పదియేండ్లు మహియెల్ల - బాధల నొంద
నది తా నెఱంగి మ - హా మాతశ క్తి
కందమూల ఫలాది - కములు గల్పించి
మందాకినీ నది - మహిఁబాఱఁ జేసి
వసుమతిజనుల నె - వ్వలు దీర్పఁజూచి
మసలక వేల్పులు - మది మచ్చరించి
పదివేలు వర్షముల్ - పడఁతి తపంబు
పదలక కావింప - వారు విఘ్నములు 10550
చేతనై నట్లు చే - సిన నొకించుకయు
భీతిఁ జలింపక - పెంపుతో నున్న

సిగ్గున దేవతా - స్త్రీశిరోభక్తి
యుగ్గడింపుచు మెచ్చి - యోడిరి గాన
యీసాధ్వి నేమని - యెన్నెనో నీకు
కౌసల్యమాఱు రా - ఘవవంశతిలక !
మేలుగోరిన నీవు - మేదినీతనయ
నా లలనామణి - యండకుఁ బనిచి
స్త్రొక్కింపు మనిన రా - ముఁడు సీతఁజూచి
చిక్కని భక్తితో - సేవింపు మీవు 10560
యీ పుణ్యవతి నన్న - నిలసుత వచ్చి
యీ పురాణినిఁ బర - మాయుసున్నతను
ననునూయఁ జేరి ని - జాభిధానంబు
వినిపించి స్త్రొక్కిన - విని యీవెలంది
పావన చరితను - పరమ కల్యాణి
నావసుధాపుత్రి - నప్పుడు చూచి
"అమ్మ! పాతివ్రత్య - మాత్మ నేమఱక
నమ్మినవారి మనం - బ్రోచినావె?
యిలయెల్ల నేలిన - నీ కానలందు
మెలఁగిన సమబుద్ధి - మెలఁగ నేరుతువె ? 10570
తరుణివై యుండి బాం - ధవులనుఁ బాసి
పరిచర్య లొనరింతుఁ - బతికి నేననుచు
వచ్చిన యప్పుడే - వసుమతి నీవు
నిచ్చట శుభము ల - న్నియు నందఁగలవు
తగినవాఁడైన నను - తగనివాఁడైన
మగఁ డొరపరియైన - మైలఁ బాటీనను

కాముకుండైనను - కానివాఁడైన
లేమిఁజెందిన వీర - లేమఁ బొందినను
పతియైదైవము గాక - పడఁతుల కెందు
గతి వేరెకలదె యే - గతిఁ దలంచినను? 10580
సరకు సేయక పతిఁ - జాల నిందించు
గరితలకెందు స - ద్గతు లేలకల్గు?
నినువంటి సతు లు - ర్వి నెగడంగఁగాదె
యనుపమ ధర్మంబు - లభివృద్ధి నొందె
ఆదిఁ బతివ్రతలై - నట్టి సతుల
వేద శాస్త్రంబులు - వినుతించు గాన
అట్టివారలజూడ ప్రాణ - నాయకుని
పట్టున మెలంగుదే - పతిహితం బెఱిఁగి
పెద్దలమగుటఁ జె - ప్పిన మాటగాక
బుద్ధులు నేర్పనో - వుదుమె నీ కేము 10590
నా తపంబీడేరి - నకతంబు చేత
నాతి నేనిన్ను మ - న్ననజూడఁ గల్గె"
అనియత్రి భామిని - యూడినమాట
వినయంబుతో సీత - విని యిట్టులనియె.

—: సీత యనసూయతోఁ బాతివ్రత్య ధర్మములఁ
గూర్చి ముచ్చటించుట :—

"ఓయమ్మ! నినువంటి - యుత్తమ సాధ్వీ
లీ యర్థములు బల్క - కేల మానుదురు?
ధరణి నీవంటి యు - త్తమసతుల్ నడచు

పరమ ధర్మంబె చే - పట్టిన దాన
నెచ్చట నా నాథు - నిట్టివాఁడనఁగ
వచ్చునే? లోకైక - వర్ణితుండతఁడు 10600
అత్త చేతను తల్లి - యందు నే వినిన
యుత్తమ ధర్మంబు - లుల్లంబు లోన
అమ్మ! నీమాటచే - నవి వ్రేల్లువారి
కొమ్మలు వెట్టి చి - గు ల్లంకురించె
పతిసేవఁ బోలునే - పడఁతుల కెల్ల
వ్రతములుఁ దపములు - వరనియమములు
పతిసేవచేఁ గాదె - భామ సావిత్రి
యతిశయ సౌఖ్యంబు - లందె స్వర్గములు
నినుఁబోలి యల రోహి - ణీదేవి చంద్రు
నెనసి నిత్యానపా - యినియై సుఖించె 10610
నారీతి మతియుఁ గు - లాంగనల్ పతుల
జేరియు తమసుఖ - స్థితులు గైకొనిరి."
అనవిని "యో సీత! - యడుగు మేమైన
మనసునఁ గలయభి - మతము లిచ్చెదను
ఏ మివేడెద వన్న - నేమియు నొల్ల
నో మానవతి! నీ హి - తోక్తులే చాలు
నిన్నికోరికలు నే నం - దితి" ననుచు
విన్నవించి నత్రి - వెలఁది హార్షించి
"అలివేణి యీసొమ్ము - లంబరంబులును
వెలలేని యవి నీవు - వేడ్క-ధరించి 10620

శ్రీమహాలక్ష్మి రాజీ - వాఱుఁబోలి
రాముని చిత్తంబు - రంజిల్లఁజేసి
మనుమని యిచ్చిన - మాఱాడ వెఱచి
అనసూయ చేత న - య్యంగ రాగములు
చేకొని సేవించు - సీతనుఁగాంచి
వాకొని యాపతి - వ్రత యిట్టులయె.
"అతివ! రాఘవుఁడు స్వ- యంవరణమున
అతిశ క్తి నినుఁబెండ్లి - యాడెనటంచు
మునువింటి మది సర్వ - మును దెల్పువిమనిన
జనకనందన పుణ్య - సాధ్వితోబలికె. 10630
"మాతండ్రి నిమివంశ - మండనుండగుచు
నీతివైఖరి ధ - రణీ చక్రమెల్ల
పాలించి కీ ర్తి సం - పన్నుఁడై యూగ
శాల దున్నింప నా - చాలు వెంబడినిఁ
బుట్టితి నేను న - భోవాణి పేర
పెట్టి సీతయటంచుఁ - బేర్కొ-ని నన్ను
బిడ్డల లేనిచోఁ - బ్రేమ నారాజు
గొడ్డువీఁగిన తన - కులకాంతఁ పిలిచి
ననుఁ జేతికిచ్చిన - నాతికి నపుడె
చనుదోయి చేపిపా - లడిగొని కురియ 10640
నన్నుఁబోషింపుచో - నాకు నానాఁట
చిన్నారి పొన్నారి - చిఱుతప్రాయంబు
వచ్చినఁ దగినట్టి - వరునికిఁ దలఁచి
యిచ్చలో మాతండ్రి - యిట్లని యెంచె.

నని పల్కి తనవివా - హ ప్రసంగంబు
తన మఱఁదులకు ను - ద్వాహంబు లగుట
నీవలి కథ తమ - రే తెంచుటయును
గోవగట్టుక పూస - గ్రుచ్చిన యట్లు
పలికిన విని సీత - పైఁ గృపాదృష్టి
వెలయించి పరమసా - ధ్వీ రత్నమనియె. 10650
అతని యీకథవిని - యానందమయ్యె

—: రాముం డత్రి యాశ్రమంబుననుండి దండకా
రణ్యంబునకుం బోవుట :—

శతపత్ర మిత్రుఁడ - స్తనగంబుఁ గదిసె
గూడులు చేరె ప - క్షులు మేపులుడిగి
వాడువారె వికాసి - వనరుహశ్రేణి
మునివరానుష్ఠాన - ములు వేళయయ్యె
గనువిచ్చెఁ గాసార - కైరవశ్రేణి
వెలిఁగె నాహవనీయ - వీతిహోత్రములు
చెలఁగె నుర్వరనిండి - చీకటిపిండు
చరియించె నవె నిశా - చారజంతువులు
హరిణముల్ వేదిక - లందువసించె 10660
మెఱసె చుక్కలగుంపు - మిన్నులనుండి
దోరసె తూరుపుదిశం - దోయజారాతి
నిండెను పండువె - న్నెల యెల్ల యెడల
పండెఁ గోర్కెచకోర - పాళికి నిపుడు

యేనొసంగిన సొమ్ము - లెల్లధరించి
మానిని సొమ్ము ! నీ - మగని చెంగటి కి''
అనవిని యనసూయ - యానతి సీత
యనుపమ దివ్య భూ - షాన్విత యగుచు
రామలక్ష్మణులఁజే - రఁగనేగి యత్రి
భామిని సేయు సం - భావనల్ దెలుప 10670
వినివారు వెఱగంది - వీక్షించి యచట
మునులచే బహుమాన - ములఁ బ్రీతులగుచు
నా రేయి యత్రి పు - ణ్యాశ్రమంబునను
వార లొక్కొఁడఁ దగు - వైఖరినుండి
మఱునాడు విహిత క - ర్మంబులు దీర్చి
మఱలి యయ్యాశ్రమ - మౌనిపుంగవుల
చెంతకుఁజేరిన - శ్రీరాముఁజూచి
సంతసంబున మౌని - సమితి యిట్లనియె,
'' అనఘ ! మా జపతపో - హాని వారించి
యనయంబు కందమూ - లాదులు దేరఁ 10680
జనువారలకు బాధ - సలుపుచుఁగ్రూర
వనమృగంబులు ధై - ర్య వర్గంబు నిచట
నిలువ రాములుచేసె - నీవు మాకొఱకు
నిలిచి యిచ్చట మాకు - నెగులెల్లఁదీర్చి
శరముల సహితులఁ - జక్కఁడి మునుల
గహణించి పుణ్యంబు - గట్టుకో వలయు
యిదియె యాతాయాత - బుషులాశ్రమముల

బ్రదుకుల్ పై యాగం - బాసి నిత్యమును
నడవులకునుఁ బోవు - నట్టి మార్గంబు
చెడకుండ యిందరిఁ - జేపట్టి మీఱు 10690
నీ త్రోవ నడవుల - కేఁగ నిచ్చోటి
దైతేయ బాధలు - దలఁగించి ప్రోచి
యభయ దానమొసంగు - మనిన మానులను
నభిముఖుఁడై రాముఁ - డంజలి సేసె
అటుల కానిండని - యనుమతుండగుచు
పటు శౌర్య నిర్వాహ - బాహుగర్వమున
విలసిల్లెనని వేద - వేద్యుని పేర
నలమేలు మంగాంగ - నాథేశు పేర
నంచితకరుణా క - టాక్షుని పేరఁ
గాంచనమణిమయా - కల్పుని పేర 10700
వేదవేదాం తార్థ - వినుతుని పేర
నాదిత్య కోటిప్ర - భాంగుని పేరఁ
గంకణాంగదరత్న - కటకుని పేర
వెంక టేశుని పేర - విశ్వాత్ము పేర
నంకితంబగు వెంక - టాద్రీ శచరణ
పంకజసేవాను - భావమాననుఁడు
హరిదాసమణి కట్ట - హరిదాసరాజు
వరదరాజు నితాంత - వరదానశాలి
రచియించు వాల్మీకి - రామాయణంబు
ప్రచురభ క్తిని మదిఁ - బాటించి వినిన 10710

జదివిన వ్రాసిన - సభలఁ బేర్కొనిన
మదిదలంచినయెట్టి - మనుజులకైన
ధారుణిమీఁద సీ - తారామచంద్ర
పారిజాతదయా ప్ర - భావంబు వలన
హయమేధరాజ సూ - యాదిమ యాగ
నియత ఫలంబులు - నిరతాన్నదాన
సుకృతంబు నిత్యయ - శో వైభవములు
నకళంక తీర్థయా - త్రాది పుణ్యములు
సత్యవ్రత పదంబు - సకల సౌఖ్యములు
నిత్య మహాదాన - నిరుపమశ్రీలు 10720
కలికాల సంప్రాప్త - కలుష నాశనము
కలుములు హరిభక్తి - గౌరవోన్నతులు
శత్రుజయంబును - స్వామిహితంబు
పుత్రలాభంబును - భోగభాగ్యములు
ననుకూలదాంపత్య - మంగనాప్రియము
ధనధాన్యపశు వస్తు - దాసీసమృద్ధి
మానస హితము ధ - ర్మ ప్రవర్తనము
నానందములు ఖేద - మంద కుండుటయు
నలఘు వివేకంబు - నతుల గౌరవము
వలయుకార్యములు కై - వశము లౌటయును 10730
పావనత్వము దీర్ఘ - పరమాయువులును
కైవల్య సుఖము ని - క్కముగాగల్గు
నెన్నాళ్లు ధారుణి - యెన్నాళ్లు జలధు

లెన్నాళ్లు రవిచంద్రు – లెన్నాళ్లు గిరులు
నెన్నాళ్లు నిగమంబు – లెన్నాళ్లు విశ్వ
మున్నాళ్లు నీకథ – యలరు నార్షంబు
నాదికావ్యం బయో – ధ్యాకాండమనఁగ
వేదసమానమై – విలసిల్లుఁగాత.

ఇది

కట్టా వరదరాజ రచితమైన
వాల్మీకి రామాయణ మందలి
అయోధ్యాకాండము.

సమాప్తము



Printed at the
RATHNAM PRESS
11, Badrian St.,
MADRAS-1